GOVERNMENT OF TAMIL NADU

తొమ్మిదవ తరగతి

STANDARD NINE

సాంఘిక శాస్త్రము

SOCIAL SCIENCE

TELUGU MEDIUM

Department Of School Education

Untouchability is Inhuman and a Crime

9th_History_Telugu_Unit_1.indd 1 16-08-2019 15:45:15

Government of Tamil Nadu

First Edition - 2018

Revised Edition - 2019, 2022, 2023

Reprint - 2020, 2021, 2024

(Published under New Syllabus)

Content Creation

State Council of Educational
Research and Training
© SCERT 2018

Printing & Publishing

Tamil NaduTextbook and
Educational Services Corporation

www.textbooksonline.tn.nic.in

9th_History_Telugu_Unit_1.indd 2 16-08-2019 15:45:15

విషయ సూచిక

చరిత్ర

అధ్యాయము 1	మానవ పరిణామాభివృద్ధి, సమాజము– చరిత్ర పూర్వయుగము	1
అధ్యాయము 2	ప్రాచీన నాగరికతలు	18
అధ్యాయము 3	తొలి తమిళ సమాజము – సంస్కృతి	39
అధ్యాయము 4	మేధావుల జాగృతి మరియు సాంఘిక – రాజకీయ పరిణామములు	60
అధ్యాయము 5	ప్రాచీన ప్రపంచం	75
అధ్యాయము 6	మధ్యయుగ కాలము	86
అధ్యాయము 7	మధ్యయుగ భారతదేశములో రాజ్యము మరియు సమాజము	97
అధ్యాయము 8	ఆధునిక యుగం ప్రారంభం	110
అధ్యాయము 9	విప్లవాల యుగము	122
అధ్యాయము 10	పారిశ్రామిక విప్లవం	139
అధ్యాయము 11	ఆసియా మరియు ఆఫ్రికాలో వలసవాదం	152

భూగోళశాస్త్రం

అధ్యాయము 1	శిలావరణము – I భూమి – అంతర్నిర్మాణ ప్రక్రియలు	168
అధ్యాయము 2	శిలావరణము – II భూమి బాహ్య స్వరూప ప్రక్రియలు	178
అధ్యాయము 3	వాతావరణ మండలము	192
అధ్యాయము 4	జలావరణము	207
అధ్యాయము 5	జీవావరణము	218
అధ్యాయము 6	మానవుడు మరియు పర్యావరణం	227
అధ్యాయము 7	భూపట రచనా నైపుణ్యాలు	238
అధ్యాయము 8	విపత్తు నిర్వహణ విపత్తు ప్రతిస్పందన మార్గాలు	249

9th_History_Telugu_Unit_1.indd 3 16-08-2019 15:45:15

పౌరశాస్త్రము

అధ్యాయము 1	ప్రభుత్వ స్వరూపములు–ప్రజాస్వామ్యము	258
అధ్యాయము 2	ఎన్నికలు,రాజకీయ పక్షములు మరియు ఒత్తిడి వర్గాలు	268
అధ్యాయము 3	మానవ హక్కులు	276
అధ్యాయము 4	ప్రభుత్వ రకములు	289
అధ్యాయము 5	స్థానిక స్వపరిపాలన	295
అధ్యాయము 6	రహదారి భద్రత	303

అర్థశాస్త్రము

అధ్యాయము 1	అభివృద్ధి అవగాహన : దృక్కోణములు, గణనము మరియు స్థిరమైన అభివృద్ధి	310
అధ్యాయము 2	భారతదేశము మరియు తమిళనాడు నందు ఉపాధి అవకాశములు	318
అధ్యాయము 3	ద్రవ్యం మరియు ఋణం	325
అధ్యాయము 4	తమిళనాడులో వ్యవసాయము	333
అధ్యాయము 5	వలసలు	339

SBZJU

అంతర్జాల పుస్తకము

5C0BE

మూల్యాంకనము

9th_History_Telugu_Unit_1.indd 4 16-08-2019 15:45:15

తొమ్మిదవ తరగతి

చరిత్ర

9th_History_Telugu_Unit_1.indd 5 16-08-2019 15:45:15

9th_History_Telugu_Unit_1.indd 6 16-08-2019 15:45:15

అధ్యాయము 1

మానవ పరిణామాభివృద్ధి సమాజము- చరిత్ర పూర్వయుగము

అభ్యసన లక్ష్యాలు

- పాచీన ప్రపంచ చరిత్రను తెలుసుకొనుట.
- మానవ జాతి పరిణామ క్రమమును అర్థము చేసుకొనుట.
- చరిత్ర పూర్వయుగము నుండి ఇనుపయుగము వరకు గల తమిళనాడు చరిత్రను తెలుసుకొనుట.

పరిచయము

మనము సమాచార సాంకేతిక యుగములో నివసించుచున్నాము. చరవాణి వలన ప్రపంచ మంతయు మన అరచేతిలో ఇమిడి యున్నది. మన అభివృద్ధికి తోడ్పడే పలు రంగాల శక్తివంతమైన సాంకేతిక పరిజ్ఞానమంతయూ ఒకే రోజులో ఆవిర్భవించలేదు. ఈ ఆధునిక జీవన విధానమునకు పునాది చరిత్ర పూర్వయుగము నుండి ప్రారంభమై మన పూర్వీకుల క్రమ జ్ఞాన సముపార్జనచే అభివృద్ధి చెందినది.

చరిత్ర పూర్వ యుగపు మానవులు విజ్ఞాన సృష్టికి మూల పురుషులు. వారు అభివృద్ధి పరచిన చేతి పనిముట్లు, భాషల ద్వారా వారు మిక్కిలి తెలివైన వారుగా ఉండిరని తెలియుచున్నది.

1.1 భూమి పుట్టుక మరియు భూ విజ్ఞానశాస్త్ర యుగములు

మానవ చరిత్రకు మరియు భూగోళ చరిత్రకు అవినాభావ సంబంధము కలదు. భూమి ఉపరితల పొరలలో భూవిజ్ఞానశాస్త్ర, పురావస్తు శాస్త్ర మరియు జీవశాస్త్రమునకు సంబంధించిన ఆధారములు కలవు. అవి భూమి యొక్క పునర్నిర్మాణమునకు మరియు వివిధ జీవరాశుల మనుగడకు అత్యంత ముఖ్యమైనది. ప్రాచీన మానవుల శిలాజాలు భూమి పై పొరలలో నిక్షిప్తమై యున్నది.

మానవ పరిణామ శాస్త్రవేత్తలు మరియు పురావస్తు శాస్త్రజ్ఞులు. భూమిపై నున్న నేల మరియు రాతి పొరలను త్రవ్వి తద్వారా మానవులను గురించిన సాక్ష్యాలను సేకరించిరి. ఈ పొరలు మరియు శిలాజాలు మానవ పరిణామం మరియు చరిత్ర పూర్వయుగాన్ని వివిధ దశలలో అధ్యయనం చేయడానికి శాస్త్రీయముగా ఉపయోగ పడతాయి. సేకరించిన ఆధారముల ద్వారా వీరు మానవ చరిత్ర మరియు పరిణామ క్రమాభివృద్ధిని కాలక్రమానుగతముగా అర్థము చేసుకొనుటకు ప్రయత్నించుదురు.

పురావస్తు శాస్త్రము: భౌతిక అవశేషాల విశ్లేషణ మరియు వివరణ ద్వారా మానవ చరిత్ర యొక్క అధ్యయనమే పురావస్తు శాస్త్రము.

మానవ పరిణామ శాస్త్రము: శిలాజ అవశేషాల ద్వారా మానవ పూర్వీకులు మరియు వారి పరిణామ క్రమమును అధ్యయనం చేయు శాస్త్రమునే పురామానవ పరిణామ శాస్త్రం అందురు.

భూమి సుమారు 4.5 మిలియన్ల సం॥ల క్రితం ఏర్పడినట్లు తెలియుచున్నది. క్రమముగా జీవుల పెరుగుదలకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడినవి. అప్పుడు మొక్కలు మరియు జంతువులు ఉద్భవించి తద్వారా మానవ పరిణామానికి పునాది వేయబడినది. భూమి సుదీర్ఘ కాల చరిత్రను యుగములు, కాలములుమరియు శకములుగా భూగర్భ శాస్త్రవేత్తలు విభజించిరి.

1 బిలియన్=100కోట్లు
1 మిలియన్=10 లక్షలు

ఆస్ట్రలోపిథీసియన్లు అను తోక లేని కోతి నుండి నవీన మానవ జాతి ఉద్భవించినది. ప్రస్తుతము ఈ జాతి నశించినవి. అయినప్పటికి ఇవి మానవ జాతికి దగ్గర సంబంధమైన తెగగా పరిగణించబడుచున్నవి.

9th_History_Telugu_Unit_1.indd 1 16-08-2019 15:45:15



భూ విజ్ఞానశాస్త్ర యుగములు

1.2 ప్రపంచ ఆవిర్భావము మరియు ప్రాచీన మానవుని గురించిన పరిశోధన

ఊహాత్మక యుగము (The Age of Speculation)

ప్రపంచము మరియు విశ్వమును గురించి వివరించ గల పరిజ్ఞానము భూమిపై కేవలం ఒక మానవ జాతికి మాత్రమే ఉన్నది. పరిణామ క్రమాభివృద్ధిలో మానవులు తెలివైన వారుగాను పరిజ్ఞానమును కలిగినవారుగాను మార్పు చెందిరి. వారు ప్రకృతిని, తమ చుట్టూ ఉన్న జీవరాశులు మరియు ప్రపంచము గురించి ఆలోచించుటను మరియు చర్చించుటను మొదలు పెట్టిరి. మొట్టమొదట వీరు ప్రకృతిని దైవముగా భావించిరి. వీరు సూర్యుడు మరియు పలు ప్రకృతి శక్తులను పూజించి, తమ స్వయం ఆలోచనాశక్తిని సృష్టించుకొనిరి. వీటిలో కొన్ని శాస్త్ర సమ్మతమైనవి కావు.ప్రపంచ పుట్టుకను గురించిన శాస్త్ర పరిజ్ఞానం కొరవడిన ప్రభావం ప్రాచీన రచనలు మరియు సాహిత్యము నందు కనిపించెను

BCE – Before Common Era
(సాధారణ శకం పూర్వం)

CE - Common Era (సాధారణ శకం)

భూగర్భ శాస్త్రము, జీవశాస్త్రము,పురావస్తు శాస్త్రముల శాస్త్రీయ పునాదులు

చరిత్ర రచన ప్రారంభం గ్రీకుల కాలం నుండి గుర్తించ వచ్చును. మానవీయ కోణంలో మరియు హేతుబద్ధంగా చరిత్రను రచించిన గ్రీకుదేశమునకు చెందిన హెరిడోటస్ (క్రీ.పూ (సా.శ.పూ) 484–425) చరిత్ర పితామహుడుగా పరిగణింపబడుచున్నాడు.

శాస్త్రీయబద్ధమైన పరిశోధనల పురోగతి తర్వాత మానవుల ఆవిర్భావము క్రింద పేర్కొనబడిన కారణములచే సాధ్యమైనదని తెలియుచున్నది

- పునరుజ్జీవన ఉద్యమం తరువాత పురావస్తు అవశేషాల సేకరణ మరియు సంగ్రహాలయాల ఏర్పాటుపై ఆసక్తి పెరిగినది.
- స్తర శాస్త్రము మరియు భూగర్భ శాస్త్రము లందు పురోగతి.
- డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతము.
- మానవ మరియు జంతువుల శిలాజాలు, రాతి పనిముట్లు మరియు ప్రాచీన నాగరికతకు సంబంధించిన కళాకృతులు కనుగొనుట.
- ప్రాచీన కాల లిపిని చదువు సామర్థ్యము.

స్తర శాస్త్రము: సహజసిద్ధంగా మరియు సాంస్కృతిక కార్యకలాపాల వలన ఏర్పడిన రాతి నేల పొరల యొక్క మూలము, స్వభావం మరియు సంబంధాలపై అధ్యయనం.

9th_History_Telugu_Unit_1.indd 2 16-08-2019 15:45:16

పురాతన సంగ్రహాలయం: మెసొపొటోమియా నందు ఎన్నిగల్డి నన్నా మ్యూజియం క్రీ.శ (సా.శ.) 530 లో స్థాపించబడినది. యువరాణి ఎన్నిగల్డి నియో బాబిలోనియన్ రాజు నబోనిడస్ కుమార్తె. ఇటలీ నందు నిర్మించబడిన కాపిటోలిన్ మ్యూజియం (క్రీ.శ (సా.శ.) 1471) ఇప్పటికే కొనసాగుచున్న అతి పురాతనమైన మ్యూజియంగా పరిగణించబడుచున్నది. ప్రపంచములోనే అతిప్రాచీనమైన విశ్వవిద్యాలయం ఇంగ్లాండులోని ఆక్స్‌ఫర్డ్ నందలి ఆష్మోలియన్ మ్యూజియం క్రీ.శ (సా.శ.) 1677లో స్థాపించబడినది.

హెర్బర్ట్ స్పెన్సర్ (క్రీ.శ. (సా.శ.) 1820–1903) యొక్క జీవపరిణామ సిద్ధాంతము, మరియు చార్లెస్ డార్విన్ యొక్క (క్రీ.శ. (సా.శ.) 1809–1882)ల సహజ ఏర్పాటు భావనలు మరియు బలవంతులదే మనుగడ వంటి సిద్ధాంతములు మానవుల పుట్టుకను శాస్త్రీయ పద్ధతిలో అవగాహన చేసుకొనుటకు దోహదపడ్డాయి. చార్లెస్ డార్విన్ జీవరాశుల పుట్టుక అను గ్రంథమును1859లోను, మానవ జాతి ఆవిర్భావము అను గ్రంథమును 1871లో ప్రచురించెను.

సహజ ఏర్పాటు: తమ పిరిస్థితుల కనుగుణముగా జీవనము సాగిస్తున్న జీవులు, తమ మనుగడ సాగించడం మరియు సంతానోత్పత్తి జరిపించు క్రమమునే సహజ ఏర్పాటు అందురు.

బలవంతులదే మనుగడ: తరతరాలుగా తమ సంతతిని అధిక సంఖ్యలో వదలివెళ్ళు తెగను బలవంతులదే మనుగడ అని చెప్పవచ్చును.

శిలాజములు: చరిత్ర పూర్వయుగములో నివశించిన జంతువులు, వృక్షముల వలయములు కాలక్రమంలో మిలియన్‌ల సంవత్సరాలు రసాయన మరియు జాతిక చర్యలవలన శిలలుగా రూపాంతరం చెందును. ఖనిజములవలన జంతువుల ఎముకలు అట్లే సంరక్షించబడుతుంది. శిలాజాల గురించిన అధ్యయనమునే శిలాజ శాస్త్ర అందురు.

శిలాయుగము: పనిముట్లును తయారు చేయడానికి ప్రధానముగా రాతిని ఉపయోగించిన కాలము.

కంచుయుగము: కంచు లోహముతో (ముడిధాతువుల నుండి లోహములను వెలికి తీయుట) పనిముట్లు తయారు చేయబడిన కాలము.

ఇనుప యుగము: ఇనుము కరిగించి పనిముట్లు తయారు చేయబడిన కాలము.

19వ శతాబ్దము నుండి పరిశోధకులు శాస్త్రీయ పద్ధతులలో చరిత్ర పూర్వయుగ మానవుని మూలాలు మరియు ప్రాచీన నాగరికతపై క్రమబద్ధమైన అధ్యయనం చేపట్టిరి. ప్రస్తుతం మానవ పరిణామ సిద్ధాంతము విస్తృతంగా అంగీకరించబడినది.

1.3 చరిత్ర పూర్వ యుగము : ఆస్ట్రోలోపిథికస్ నుండి హోమోఎరెక్టస్ ద్వారా హోమోసెపియన్స్ వరకు.

మనము ఎవరు? మన జాతుల పేరేంటి?
మనము హోమోసెపియన్ జాతికి చెందిన వారము.

మానవ పరిణామక్రమము మరియు వలసలు : (Human Evolution and Migration)

మానవులతో పాటుగా చింపాంజీ, గొరిల్లా మరియు ఆరంగుటన్లను సంయుక్తంగా గ్రేట్ ఏప్స్ అని పిలుస్తారు. వీటిలో చింపాంజీ జన్యుపరంగా మానవులకు దగ్గర సంబంధమును కలిగియున్నది.

మానవ పూర్వీకులను హోమినిన్స్ అని పిలిచిరి. వారి ఆవిర్భావము ఆఫ్రికాలో గుర్తించబడినది. వారు ఈ మూలాల నుండి ఉద్భవించి కాలక్రమంలో ప్రపంచములోని ఇతర ప్రాంతాలకు తరలిపోవడం ప్రారంభించిరి. హోమినిన్స్ ఏడు నుండి ఐదు మిలియన్ల సంవత్సరాల క్రితం ఉద్భవించి యుండిరి. ఈ తెగకు చెందిన తొలి జాతులలో ఒకటైన ఆస్ట్రోలోపిథికస్ యొక్క అస్థిపంజరాలు ఆఫ్రికాలో కనుగొనబడినవి.

ఆఫ్రికాలోని గ్రేట్ రిఫ్ట్ లోయ నందు చరిత్ర పూర్వయుగపు ఆనవాళ్లు అనేక ప్రాంతాలలో కనపించాయి.

మీకు తెలుసా? ఒక చింపాంజీ యొక్క DNA 98% మానవునితో సరిపోలుచున్నది.

గ్రేట్ రిఫ్ట్‌లోయ సిరియా ఉత్తర భాగము నుండి తూర్పు ఆఫ్రికా దక్షిణ మోజాంబిక్ వరకు సుమారు 6400 కిలో మీటర్లు వరకు వ్యాపించి యున్నది. ఇలాంటి భౌగోళిక లక్షణము గల లోయలు గగనతలం నుండి కూడ కనిపించును. చరిత్ర పూర్వయుగపు ప్రదేశాలు పెద్ద సంఖ్యలో తూర్పు ఆఫ్రికాలో కనిపిస్తాయి.

మానవ పూర్వీకులు భౌతిక లక్షణాలు ఆధారంగా వివిధ జాతులుగా విభజింపబడిరి.

హోమినిడ్ : ఆధునిక మరియు అంతరించి పోయిన గొప్ప కోతి జాతులతో పాటు మానవ జాతులను కూడా సూచిస్తున్నది.

9th_History_Telugu_Unit_1.indd 3 16-08-2019 15:45:17



ఆఫ్రికా నందలి చరిత్ర పూర్వయుగపు ఆది మానవుల ప్రాంతాలు



లూసీ నందలి శిలాజములు (ఆస్ట్రోలోపిథికస్)

హోమినిన్స్: హోమినిన్ (ఒక జంతు జాతి) మానవ పూర్వీకులు మరియు వారి సోదర జాతులైన హోమోసెపియన్స్‌లతో పాటు అంతరించి పోయిన నియాండర్తలెన్సిస్, హోమో ఎరక్టస్, హోమో హబిలిస్ మరియు ఆస్ట్రోలోపిథికస్‌లోని వివిధ జాతులకు దగ్గర సంబంధము కలిగి యుండినది. ఈ జాతులలో మానవులు మాత్రమే జీవించి మనుగడ సాగించుచున్నారు. వారు నిటారుగా నిలబడి రెండు కాళ్లతో నడుస్తూ పెద్దమెదడును కలిగియున్నారు. వీరు పనిముట్లను ఉపయోగించిరి. వీరిలో కొందరు భావవ్యక్తీకరణ సామర్థ్యమును కలిగియుండిరి. గొరిల్లాలు వీరి నుండి మినహాయించబడిరి.

హోమో హబిలిస్ (handy human) :

ఆఫ్రికాలో 2.6 మిలియన్ల సంవత్సరాల క్రితం పనిముట్లను తయారుచేసి వినియోగించిన మొట్ట మొదటి ఆది మానవులు. సుమారు 2 మిలియన్ల సంవత్సరాల క్రితం హోమోఎరెక్టస్ లేక ఎర్గాస్టర్ జాతులు ఉద్భవించాయి. ఈ జాతులు రెండు నుండి ఒక మిలియన్ సం॥ల మధ్య చేతి గొడ్డలిని తయారు చేసిరి. వారు ఆ సమయంలో ఆసియా మరియు ఆఫ్రికాలో వివిధ ప్రాంతాలలో విస్తరించడం ప్రారంభించిరి.

శరీర నిర్మాణ పరంగా ఆధునిక మానవుడు (తెలివైన మానవుడు) హోమోసెపియన్స్ జాతికి చెందిన వాడు. మొట్టమొదట సుమారు మూడు లక్షల సంవత్సరాల క్రితం ఆఫ్రికాలో ఈ తెగకు చెందినవారు కనిపించిరి. ఆధునిక మానవులు సుమారు అరవై వేల సంవత్సరాల క్రితం ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు వలస వెళ్లినట్లు భావించబడుచున్నది.

చరిత్ర పూర్వయుగపు సంస్కృతులు (Prehistoric Cultures) :

శిలాజ ఎముకల వర్గీకరణ ఆధారముగా విభజింపబడిన హోమో హెబిలిస్, హోమో ఎరెక్టస్, మరియు నియండర్తలెన్సిస్ వంటి వివిధ జాతులు వినియోగించిన రాతి పనిముట్లు ఆధారంగా సంస్కృతులను ప్రాచీన శిలాయుగము, ఓల్డోవాన్ సాంకేతికత, దిగువ, మధ్య, మరియు ఎగువ ప్రాచీన శిలాయుగపు సంస్కృతులుగా వర్గీకరించబడినది.

మీకు తెలుసా?

చింపాజీ మరియు పిగ్మీ చింపాంజీ (బోనోబో అని కూడా పిలుస్తారు) మనకు సన్నిహిత బంధువులు.

ప్రాచీన శిలాయుగపు ఆదిమానవుల సమూహములు (Earliest Lithic Assemblages of Human Ancestors) :

ఆదిమానవులు తయారు చేసిన మొట్టమొదటి రాతిపనిముట్లు కెన్యాలోని లోయెక్వి అను ప్రాంతంలో లభించినవి. ఇవి 3.3 మిలియన్ల సంవత్సరముల నాటివి. (ఓల్డోవాన్) ప్రాచీన శిలాయుగపు పనిముట్లు ఆఫ్రికాలోని ఓల్డువాయ్‌గోర్జ్ పర్వతాల మధ్య లభించినవి. ఇవి 2 నుండి 2.6 మిలియన్ల సంవత్సరముల ప్రాచీనమైనవి. ఆది మానవులు (ఆస్ట్రోలోపిథిసియన్లు) సుత్తితో మలచిన రాళ్లను ఉపయోగించిరి. వారు పదునైన అంచుగల కత్తెర రాళ్లను తయారుచేసిరి. ఈ పనిముట్లను కత్తిరించుటకు, చీల్చుటకు మరియు ఆహార పరిపక్వతకు వినియోగించిరి.

దిగువ ప్రాచీన శిలాయుగ సంస్కృతి (Lower Palaeolithic Culture) :

హోమోహెబిలిస్ మరియు హోమోఎరెక్టస్ జాతుల ఆది మానవుల కాలాన్ని దిగువ ప్రాచీన శిలాయుగ సంస్కృతిగా గుర్తించిరి. వీరు పెద్ద బండరాళ్లను తొలచి చేతిగొడ్డలి వంటి పలు రకాల పనిముట్లను తయారు చేసిరి. ఈ పనిముట్లు ఆసియా, ఆఫ్రికా మరియు ఐరోపాలలో సుమారు 1.8 మిలియన్ల సంవత్సరాలకు పూర్వమే కనుగొనబడినది. వీరు తమ జీవిత అవసరాల కొరకు చేతి గొడ్డలి, కత్తి వంటి అనేక పనిముట్లను తయారుచేసిరి. ఈ పనిముట్లను 'ద్విముఖ (bi-faces) సాధనములు' అని కూడా పిలుతురు. ఇవి ఇరువైపులా సమానమైన సమ ఆకారాన్ని కలిగియుండెను. పైగా ఇవి మన పూర్వీకుల నైపుణ్యమును, గ్రహణశక్తిని తెలియజేయుచున్నది. ఈ సంస్కృతిని దిగువ ప్రాచీన శిలాయుగ సంస్కృతి అందురు.

9th_History_Telugu_Unit_1.indd 4 16-08-2019 15:45:18



కెన్యాలో లభించిన 2.3 మిలియన్ల కాలం నాటి రాతి పనిముట్లు



ఓల్డ్‌వైలో లభించిన వధ్యశిల.

చేతి గొడ్డలి వంటి పనిముట్లను, అచేలియన్ పనిముట్లు అని కూడా పిలుతురు. భారతదేశంలో ఈ రకపు పనిముట్లు తయారు చేయు సాంప్రదాయం 2,50,000 సం॥ల నుండి 60,000 సం॥ల వరకు కొనసాగినట్లు తెలియుచున్నది.

అచేలియన్ : ఈ రకమైన చేతి గొడ్డళ్ళు మొట్టమొదటి సారిగా ఫ్రాన్స్‌లోని సెయింట్ అచేలియా అను చోట కనుగొనబడినది. కావున వీటిని అచేలియన్ పనిముట్లు – అని పిలుచుచున్నారు.

ద్విముఖ పనిముట్లు : రెండు వైపులా పదును చేయబడినందున ఈ పనిముట్లకు ద్విముఖ పనిముట్లు అని పేరు వచ్చినది.

జీవనాధార నిత్యావసరాలు : చరిత్ర పూర్వయుగపు ప్రజలకు ఆహారము మరియు నీరు మాత్రమే నిత్యావసరాలుగా ఉండేవి.

ప్రస్తుతము మనకు ఉన్నటువంటి సంక్లిష్టమైన భాషానైపుణ్య పరిజ్ఞానము మన పూర్వీకులకు లేదు. బహుశా వారు కొన్ని శబ్దములు లేక పదములను మరియు కొన్ని సైగలను కూడా ఉపయోగించి యుండవచ్చును. వారు పనిముట్లను తయారుచేయుటలో తగినంత పరిజ్ఞానమును కలిగియుండిరి. సుత్తి రాళ్లతో రాతిని విచ్ఛిన్నము చేసి అవసరానుగుణంగా కత్తెర రాళ్ళ పనిముట్లను రూపకల్పన చేసిరి. వీరు జంతువులను వేటాడిరి. వేటాడు జంతువులు తిని వదలి పెట్టిన మాంసమును కూడా భుజించెడి వారు. దుంపలు, కాయగింజెలు, పండ్లు మొదలైన వృక్ష సంబంధిత ఆహారము సేకరించి భుజించిరి. భారత దేశమున అచేలియన్ పనిముట్లు చెన్నైకి సమీపమున మరియు కర్ణాటక లోని ఇసాంపూర్, మధ్యప్రదేశ్‌లోని భీంబెట్కా మొ॥ ప్రాంతములందు దొరికినవి.

రాతి పనిముట్లను తయారు చేయుటకు మానవులు సహజసిద్ధంగా లభించే పెద్ద రాతి బండ్లను లేక గుళకరాళ్లను ముడిశిలలుగా వినియోగించికొనిరి.

క్రేందన్ శిల : పెద్ద రాతిశిలను రాతి సుత్తితో చిన్న రాతి ముక్కలుగా పగులకొట్టి పనిముట్లను తయారు చేసెడివారు.

కత్తెర రాళ్లు : పెద్ద రాతి శిల నుండి పగుల గొట్టిన చిన్న రాతి ముక్కలను కత్తెర రాళ్లు అందురు.

మధ్య ప్రాచీన శిలాయుగ సంస్కృతి (Middle Palaeolithic Culture) :

సుమారు క్రీ.పూ (సా.శ.పూ) 3,98,000 సం॥ క్రితం ఆఫ్రికాలో రాతి పనిముట్ల తయారీలో కొన్ని సాంకేతిక మార్పులు సంభవించినది. ఈ కాలంలో హోమోఎరెక్టస్ తెగ మనుగడ సాగించుచుండెను. శారీరక ఆకృతి రీతిలో నవీన మానవుడు 3,00,000 సం॥ క్రితం ఉద్భవించినట్లు చెప్పబడుచున్నది.

శిలా సాంకేతిక పరిజ్ఞానము : లిత్ (Lith) అనగా రాయి అని అర్థం. రాతి పనిముట్లను తయారు చేయుటలో ఇమిడియున్న పద్ధతులు మరియు సాంకేతిక నైపుణ్యమును శిలా సాంకేతిక పరిజ్ఞానము అందురు.

ఈ కాలములో చేతిగొడ్డలి ఆకృతి అత్యంత ఆకర్షణీయముగా రూపొందించబడినది. అనేక చిన్న పనిముట్లు కూడా తయారు చేయబడినవి. పెద్ద రాతి శిలలను తయారు చేసి తరువాత వాటి నుండి చిన్న చిన్న రాతి పలకలను ఉపకరణములను తయారుచేసిరి. పదునైన మొన కలిగిన రాతిపనిముట్లు, తురుము కత్తి (తురుముడి) వంటి ఉపకరణములను ఉపయోగించిరి. చిన్నచిన్న కత్తులు తయారుచేయబడినవి. ఈ కాలము నందలి రాతి పనిముట్లు ఐరోపా, మధ్య, పశ్చిమాసియా ప్రాంతములలో కనబడుచున్నవి.

లెవొలోసియన్: పెద్ద శిలలను మద్దణము చేసి రూపొందించబడిన పనిముట్లు. వీటిని ఫ్రాన్స్‌లోని లెవెలోసియా అను పట్టణము నందు కనుగొనుట వలన ఈ పేరుపెట్టబడినది.

మధ్య ప్రాచీన శిలాయుగపు సంస్కృతి క్రీ.పూ. (సా.శ) 3,55,000 నుండి 1,98,000 వరకు మధ్య ఐరోపా మరియు పశ్చిమ, దక్షిణాసియా ప్రాంతములలో కనిపించినది. ఈ కాలములో చేసిన ఉపకరణములు క్రీ.పూ. (సా.శ.పూ) 28000 వరకు ఉపయోగములో ఉండినవి.

ఈ కాలమునాటి మానవుల తెగను నియాండర్తల్ అని పిలిచిరి. మృతదేహాలను ఒక క్రమ పద్ధతిలో ఖననం చేసేవారు. బహుశా, మరణించిన వారిని పాతిపెట్టిన మానవ పూర్వీకులు ఈ కాలము వారే అయివుండవచ్చును.

9th_History_Telugu_Unit_1.indd 5 16-08-2019 15:45:18



చేతిగొడ్డలి –లండన్ మ్యూజియం



ఫ్రాన్స్ సెయింట్ అచేలియాలోని ద్విముఖ చకుముకిరాయి



రాతిగొడ్డలి



ఓమోకిబిష్‌మొన



మధ్య ప్రాచీన శిలాయుగపు పనిముట్లు ఇండియా

ఎగువ ప్రాచీన శిలా యుగపు సంస్కృతి (Upper Palaeolithic Culture):

మధ్య ప్రాచీన శిలాయుగపు సంస్కృతి తరువాత వెలసిన సంస్కృతిని ఎగువ ప్రాచీన శిలాయుగపు సంస్కృతి అని పిలిచిరి. రాతి పనిముట్లు తయారీ యందు సాంకేతిక మార్పు కాలములోనే ఆవిష్కరించబడినది. ఈ కాలములో పొడవైన రాతి కత్తులు (Long blades), రాతి ఉలులు (burins) మొదలగు వాటిని రూపొందించిరి. ఈ దశలోని ప్రజలు వివిధ రకములైన సిలికా అధికముగా నుండు రాతి ముడి పదార్థములను ఉపయోగించిరి. అనేక చిత్రలేఖనాలు మరియు కళాకృతులు తయారు చేయబడినవి. కళాకృతుల వైవిధ్యం అభిజ్ఞాన నైపుణ్యాభివృద్ధిని మరియు భాషల అభివృద్ధిని సూచిస్తుంది. ఈ దశలోనే సూక్ష్మరాతి పనిముట్లు కనిపించినవి.

రాతి ఉలులు (Burin) :ఒక పదునైన రాతి అంచుతో కత్తిరించుటకు ఉపయోగపడు రాతి ఉలి.

మానవ పరిణామ క్రమ అభివృద్ధి ఫలితముగా ఆవిర్భవించిన మొదటి నవీన మానవులు సుమారు 3 లక్షల సం॥ క్రితం ఆఫ్రికాలోని ఉపసహారా ప్రాంతమునందు కనిపించిరి. ఈ తెగ సుమారు 60,000 సం॥ క్రితం ఆసియాలోని అనేక ప్రాంతములకు విస్తరించి యుండి, బహుశ వీరు అక్కడ ముందుగానే నివశించిన వారిని తరిమివేసి యుండవచ్చును. ఈ కాలములో ఐరోపాలో క్రోమాగ్నాన్‌లు (Cro-Magnons) అని పిలువబడే మానవులు జీవించి యుండిరి.

పనిముట్లు, కళాకృతులను తయారుచేయుటకు వీరు కొమ్ములు మరియు ఏనుగు దంతములను ఉపయోగించెడివారు. ఎముకలతో సూదులు, చేపకొక్కీలు (గాలములు), ఈటెలు, బళ్ళెము వంటి ఉపకరణముల తయారీ నందు సృజనాత్మకతను పెంపొందించు కొనిరి. ఈ కాలమునందు మానవులు దుస్తులను ధరించిరి. వండిన ఆహారమును భుజించిరి. చనిపోయినవారి చేతులను వారి హృదయ భాగము మీద ఉంచి పాతిపెట్టెడివారు. కర్ణాభరణములు మరియు విలువైన నగిషీ ఉపకరణములు ఉపయోగించి ఉండవచ్చును. ఈ కాలంలో బంకమట్టి శిల్పాలు, చిత్రలేఖనాలు మరియు శిల్పములు చెక్కబడినట్లు ఆధారములు లభించినవి. శిలలపై మరియు ఎముకలపై చెక్కబడిన వీనస్ శిల్పాలు, ఐరోపా మరియు ఆసియాలోని కొన్ని ప్రాంతాలలో కనిపించినవి.



లాస్కాక్స్ – పశ్చిమ ఫ్రాన్స్‌లోని 17,000 సం॥ నాటి పురాతనమైన రాతి చిత్రలేఖనము.

మంచు యుగము (Ice Age)– సుమారు క్రీ.పూ. (సా.శ.పూ) 8,000 సం॥లకు పూర్వం ప్రపంచములోని అనేక ప్రాంతములు మంచు పలకలు మరియు మంచుతో కప్పబడినవి.

మధ్యశిలా యుగ సంస్కృతి (Mesolithic Culture) :

ప్రాచీన శిలాయుగము మరియు నవీన శిలాయుగమునకు మధ్యనున్న కాలము మధ్యరాతి

9th_History_Telugu_Unit_1.indd 6 16-08-2019 15:45:19

యుగముగా పిలువబడుచున్నది. ప్రజలు ఈ కాలములో ప్రధానంగా సూక్ష్మరాతి పనిముట్లను (small stone) వినియోగించిరి. వేటాడుట మరియు ఆహార సేకరణ ప్రజల ముఖ్యవృత్తిగా నుండెను. మంచు యుగము తరువాత భూతాపము వలన ఉష్ణోగ్రత అధికమైనది. ప్రజలు పరిస్థితుల కనుకూలముగా నున్న ప్రాంతములకు, సముద్రతీర కొండప్రాంతాలు, నదీతీర ప్రాంతములకు వలస పోవుటను ప్రారంభించిరి.

మధ్యరాతియుగ ప్రజలు, సాంకేతిక పరమైన సూక్ష్మరాతి పనిముట్లను విరివిగా ఉపయోగించిరి. వీరు సుమారు 5 సెం.మీ కన్నా తక్కువ కొలతలు గల చిన్న చిన్న చేతిపని ముట్లను రూపొందించిరి. వీరు పదునైన మొనలు, తురుముడు, బాణపు మొనలు వంటి పనిముట్లను తయారుచేసిరి. వీరు అర్ధచంద్రాకారము (lunates), త్రిభుజము మరియు చతుర్భుజము వంటి రేఖాగణిత ఆకారము గల ఉపకరణములను తయారుచేసిరి. ఈ ఉపకరణములకు కొయ్య లేదా ఎముకల పిడులను అమర్చి ఉపయోగించిరి.

సూక్ష్మ రాతి పనిముట్లు (Microliths): చేతితో తయారు చేయబడిన అతిచిన్న రాతి పనిముట్లను సూక్ష్మరాతి ఉపకరణములు అందురు.



భీంబెట్కాలోని రాతి చిత్రాలు

నవీన శిలాయుగము మరియు వ్యవసాయ ఆరంభము (Neolithic Culture and the Beginning of Agriculture) :

వ్యవసాయ ఆరంభము మరియు జంతువుల పెంపకము కాలం నుండి నవీన శిలాయుగము ప్రారంభమగును ఇది చరిత్రలో ఒక ముఖ్యమైన దశ. సారవంతపు నెలవంక ప్రాంతములైన ఈజిప్టు మరియు మెసోపోటోమియా, సింధూ ప్రాంతము, గంగానదీ లోయ మరియు చైనా ప్రాంతము క్రీ.పూ. (సా.శ.పూ) 10000 నుండి క్రీ.పూ. (సా.శ.పూ) 5000 మధ్య కాలములో వ్యవసాయము ఆచరణలోకి వచ్చియుండెను.

మీకు తెలుసా?

గోధుమ, బార్లీ మొదలైన పంటలను సుమారు 10,000 సం॥ ముందే పండించుటను ప్రారంభించిరి. పండ్లు, కూరగాయలు మరియు విత్తనములనిచ్చు చెట్లు 4000 సం॥కు మునుపే పండించెడివారు. వీటిలో అత్తి, ఆలివ్, ఖర్జూరము, దానిమ్మ, ద్రాక్ష మొదలైనవి కలవు.

సారవంతపు నెలవంక ప్రాంతము (Fertile Crescent Region) :

ఈజిప్టు, ఇజ్రాయిల్–పాలస్తీనా మరియు ఇరాక్‌లు అర్ధచంద్రాకారపు ఆకృతి కలిగిన ప్రాంతములు. కావున వీటిని సారవంతపు నెలవంక అని పిలిచిరి.

రాతిపనిముట్ల తయారీనందు రాతిని సానబెట్టుట మరియు నునుపు చేయుట వంటి సరికొత్త సాంకేతిక విధానమును ఉపయోగించి నందు వలన, ఈ యుగమును 'నవీన యుగము' అని పిలిచిరి. నవీన శిలాయుగపు ప్రజలు కూడా కత్తెరరాళ్ళతో చేయబడిన పనిముట్లను ఉపయోగించిరి. మధ్యశిలాయుగ కాలము వరకు ప్రజలు ప్రధానముగా వారి జీవనానికి ఆహారమును సేకరించుటకు వేటాడే వారు. కొన్ని నిర్దిష్టమైన ప్రాంతములలో వేటాడి ఆహారమును సేకరించిన ప్రజలు పరిమితమైన ఆహారమును మాత్రమే పొందగలిగిరి. ఫలితముగా నిర్దిష్టమైన ప్రాంతాలలో కొద్దిమంది ప్రజలు మాత్రమే మనుగడ సాగించగలిగిరి.

ఇంటి వద్ద జంతు పోషణ మరియు వ్యవసాయ మొక్కల పెంపకము పెద్ద మొత్తములో ధాన్యము మరియు జంతు మాంసాహార సరఫరాకు దారి తీసినది. నదీ తీర ప్రాంతాలలో నిక్షేపించబడిన సారవంతమైన ఒండలిమన్ను వ్యవసాయ అభివృద్ధికి దోహద పడినది. ప్రజలు ఇటువంటి నదీతీర ప్రాంతాలలో నివసించుటకు ప్రాధాన్యత నిచ్చిరి. జంతువుల పెంపకం మరియు మొక్కల పెంపకము ఫలితముగా అధిక ఆహారోత్పత్తి జరిగినది. ఈ మిగులు ఆహారోత్పత్తి ప్రాచీన నాగరికతల అభివృద్ధికి ప్రధానకారణమైనది. ఫలితంగా శాశ్వత నివాసాలు నిర్మించబడినది. మరియు పెద్ద సంఖ్యలో గ్రామాలు

9th_History_Telugu_Unit_1.indd 7 16-08-2019 15:45:19

ఏర్పడినవి. కావున, ఇటువంటి అభివృద్ధి జరిగిన కాలమును నవీన శిలాయుగపు విప్లవముగా పిలిచిరి.

1.4 చరిత్ర పూర్వయుగములో తమిళనాడు

తమిళనాడులోని దిగువ ప్రాచీన శిలాయుగ సంస్కృతి (Lower Palaeolithic Culture in Tamil Nadu)

సంఘ కాలము యొక్క సాంస్కృతిక అభివృద్ధిని తెలుసుకొనుటకు ముందు (దీనిని మనం 3వ పాఠమందు చర్చించెదము) మనము తమిళనాడులోని చరిత్ర పూర్వయుగ సంస్కృతిని గురించి తెలిసికొనవలసిన అవసరం ఉన్నది. కావున, తమిళ సంస్కృతి ప్రారంభమును గూర్చి తెలుసుకొనుటకు ముందు మానవులు మొట్టమొదలు ఎప్పుడు, ఎలా ఆవిర్భవించారు అన్న విషయాన్ని గురించి తెలుసుకొందాము.

హోమినినులు (hominins)

హోమినినులు అను ఆదిమానవులచే రూపొందించబడిన ప్రాచీన శిలాయుగపు రాతి పనిముట్లు ప్రపంచమునందే అత్యంత ప్రాచీనమైనవి. వీటిని తమిళనాడునందు కూడా తయారుచేసిరి. ఈ రాతిపనిముట్లు చెన్నై పరిసర ప్రాంతాలలో ప్రత్యేకించి అత్తిరంపాక్కం, గుడియం లలో లభ్యమైనవి. అత్తిరంపాక్కంలో జరిగిన పురావస్తు త్రవ్వకాలలో కాస్మిక్ కిరణాల బహిర్గతము (**cosmic-ray exposure dating**) ప్రకారము ఈరాతి పనిముట్లు 1.5 నుండి 2 మిలియన్ సం॥ పూర్వము నివసించిన మానవులదిగా తెలియుచున్నది. ప్రపంచములోని ఆది మానవులు నివశించిన అతిముఖ్యమైన ప్రాంతములలో కుశస్థలీ నదీ ప్రాంతము ఒకటి. ఇచ్చట నివశించిన మానవ పూర్వీకులు హోమోఎరక్టస్ జాతికి చెందినవారు.

పురావస్తు త్రవ్వకములు (Archaeological excavation)

మానవుల గత జీవనశైలి అర్థము చేసుకోవడానికి పురావస్తు త్రవ్వకాలలో బయల్పడిన రాతి పనిముట్లు, మట్టి కుండలు, జంతువుల ఎముకలు మరియు పుప్పొడి వంటివి ముఖ్య ఆధారములు.

కాస్మిక్ కిరణాల ద్వారా కాలబహిర్గతము (Cosmic-ray exposure dating)

పురావస్తు నమూనాల కాలమును లెక్కించుటకు కాస్మోజెనిక్ కిరణములను ఉపయోగించు పద్ధతి

1863 లో ఇంగ్లాండుకు చెందిన భూగర్భ శాస్త్రవేత్త సర్ రాబర్ట్ బ్రూస్ ఫూట్ అనునతడు మొట్టమొదట ప్రాచీన శిలాయుగపు పనిముట్లను చెన్నై దగ్గర నున్న పల్లావరం నందు కనుగొనెను. అవి భారతదేశములోనే మొట్టమొదటగా కనుగొనబడిన పురావస్తు పనిముట్లు. అప్పటి నుండి చేతిగొడ్డలి సమూహములను మద్రాసు రాతి పనిముట్ల పరిశ్రమ (**Madras Stone Tool Industry**) గా గుర్తించుచున్నారు. అతడు కనుగొనిన ఈ రాతి పనిముట్లు చెన్నై సంగ్రహాలయము (**Chennai Museum**) నందు ఉంచబడినవి.

ప్రాచీన శిలాయుగ ప్రజలు అడవి జంతువులను వేటాడుట మరియు సహజ సిద్ధముగా లభించుపండ్లు, దుంపలు, కాయలు, ఆకులు మొ॥ వాటిని సేకరించిరి. వీరికి ఇనుము గురించి తెలియదు మరియు మట్టి పాత్రల తయారీ పరిజ్ఞానము లేకుండెను. ఇవన్నియు తరువాతి కాలములో మాత్రమే కనుగొనబడినవి.

దిగువ ప్రాచీన శిలా యుగపు కాలములో చేతిగొడ్డలి మరియు బాకులు వంటివి మాత్రమే ముఖ్యమైన పనిముట్ల రకములు. ఈ పనిముట్లను కొయ్య మరియు ఎముకలతో చేసిన చేతి పిడులకు అమర్చి కత్తిరించుటకు, పొడుచుటకు, త్రవ్వుటకు ఉపయోగించిరి. ప్రజలు ఈ కాలములో సుత్తిరాళ్ళు మరియు గుండ్రని రాళ్ళను ఉపయోగించిరి. క్వార్ట్జైట్ గులకరాళ్ళు మరియు నునుపైన రాళ్ళను ముడి పదార్థములుగా ఎంపిక చేసిరి. ఈ పనిముట్లు, మట్టి నిక్షేపాలు మరియు నదీ పరీవాహక ప్రాంతాలలో కనిపించినవి. ఇవి పల్లావరం, గుడియంగుహ, అత్తిరంబాక్కం, వడమధురై, ఎరుమైవెట్టిపాలయమ్ మరియు పారికులం ప్రాంతములలో లభ్యమైనవి.

బెసాల్ట్ శిలలు ఒక అగ్నిపర్వత శిలలు (Basalt rocks are igneous rocks): భూ అంతర్భాగము నుండి ఉద్భవించిన లావా ఘనీభవించి ఏర్పడిన శిలలను అగ్ని శిలలు అంటారు.

అత్తిరంబాక్కంలోని దిగువ ప్రాచీన శిలాయుగపు సంస్కృతి సుమారు 1.5 మరియు 2 మిలియన్ సం॥ కాలమునకు చెందినవని లెక్కించబడినది. ఈ సంస్కృతి భారత దేశములోని ఇతర ప్రాంతాలలో 3 లక్షల సం॥ వరకు కొనసాగినది.

తమిళనాడులో మధ్య ప్రాచీన రాతి యుగ సంస్కృతి (Middle Palaeolithic Culture in Tamil Nadu)

కాలక్రమంలో మధ్య ప్రాచీన శిలాయుగ సంస్కృతి 3,85,000 సం॥ నుండి 1,72,000 మధ్య కాలములో

9th_History_Telugu_Unit_1.indd 8 16-08-2019 15:45:19

ఆవిర్భవించినది. ఈ కాలంలో పనిముట్ల రకములలో మార్పు కనిపించును. సూక్ష్మ చేతి పనిముట్లు ఉపయోగములోనికి వచ్చెను. కత్తెరరాళ్ళు తురుమిడి, కత్తి, పిడిసాన, సమతలము చేయు కత్తిరాళ్ళు, చేతిగొడ్డలి, గండ్రగొడ్డలి (మచ్చుకత్తి) వంటి పలురకములైన చేతి పనిముట్లు ఈ కాలమునాటివి. దిగువ ప్రాచీన శిలాయుగముతో పోల్చినట్లయితే ఈ పనిముట్లు చాలా చిన్నవిగా నున్నవి.

మధ్య ప్రాచీన శిలాయుగపు సంస్కృతి లక్షణాలు తమిళనాడులోని కొన్ని ప్రాంతాలలో కనిపించుచున్నవి. తమిళనాడు దక్షిణ భాగంలోని టి.పుదుపట్టి మరియు శివారకోట్టై ప్రాంతాలలో ప్రాచీన శిలాయుగపు పనిముట్లు సేకరించబడినవి. అదేవిధముగా తంజావూరు మరియు అరియలూర్ ప్రాంతాలలో ఇదే రకమైన పోలికలు కలిగిన పనిముట్లు కనుగొనిరి.

తమిళనాడులో మధ్య శిలాయుగ సంస్కృతి (Mesolithic Culture in Tamil Nadu)

ప్రపంచములోని అనేక ప్రాంతాలలోను మరియు భారతదేశములోని కొన్ని ప్రాంతాలలో మధ్య ప్రాచీన రాతియుగ సంస్కృతి తరువాత ఎగువ ప్రాచీన రాతియుగ సంస్కృతి ఏర్పడినది. తమిళనాడులో ఎగువ ప్రాచీన రాతియుగ సంస్కృతి ఆనవాళ్ళు లేదు. అయితే, తమిళనాడులో అనేక ప్రాంతాలలో నివశించిన ప్రజలు **సూక్ష్మరాతి పనిముట్లు** లేక చిన్న చిన్న రాతి కళాకృతులు వినియోగించిరి. ప్రాచీన మరియు నవీన శిలాయుగపు సంస్కృతి మధ్య గల కాలమును మధ్యయుగపు సంస్కృతి లేదా మధ్యరాతి యుగకాలము అందురు.



తమిళనాడులోని సూక్ష్మ కత్తెరరాళ్ళు

మధ్య రాతియుగములో వేటాడు ఆహారము సేకరించిన వారికి సంబంధించిన ఆధారములు చెన్నై, ఉత్తర ఆర్కాడు, ధర్మపురి, కోయంబత్తూరు, సేలం, అరియలూర్, తిరుచిరాపల్లి, పుదుకోట్టై, మధురై, శివగంగై, తిరునల్వేలి మరియు కన్యాకుమారి ప్రాంతాలలో లభ్యమైనవి. తూత్తుకుడి సమీపములో ఉన్న **తెరి** భూ ప్రాంతములలో సూక్ష్మరాతి కళాకృతులు కొన్ని లభ్యమైనట్లు ఆధారములున్నవి. ఈ భూ ప్రాంతములోని ఎర్ర ఇసుక దిబ్బలను తెరి అని పిలుచుదురు.

ఈ కాలపు ప్రజలు చెర్ట్ మరియు క్వార్ట్జ్‌లచే తయారుచేయబడిన సూక్ష్మచేతి పనిముట్లను ఉపయోగించిరి. తురుమిడి పరికరములు అర్ధచంద్రాకారపు, ముక్కోణపు ఆకృతి కలిగిన పనిముట్లనుపయోగించిరి. ప్రజలు తమ జీవనోపాధికి క్రూర జంతువులను వేటాడిరి. పండ్లు కాయలు మరియు దుంపలను సేకరించిరి.

తురుమిడి (Scrapers):

తురుమిడి అనునది వస్తువుల పైభాగమును తురుముటకు ఉపయోగపడు పనిముట్లు. ఇది వంటగదిలో కురగాయల పొట్టుతీయుటకు ఉపయోగించు కత్తిలాంటిది.

త్రిభుజములు (Triangles)

ఇవి త్రిభుజాకారములో నున్న పనిముట్లు.

అర్ధచంద్రాకారపు పనిముట్లు (Lunates)

అర్ధచంద్రాకారపు ఆకృతి కలిగిన పనిముట్లు.

తమిళనాడులో నవీన శిలాయుగపు సంస్కృతి (Neolithic Culture in Tamil Nadu)

జంతువులను మచ్చిక చేసుకొని వ్యవసాయము చేసిన కాలమును నవీన శిలాయుగము అని పిలుతురు. దీనిని కొత్తరాతి కాల యుగము అని కూడా పిలుతురు. నవీన శిలాయుగపు సంస్కృతి ప్రజలు సెల్ట్స్ (celts) అను పదును పెట్టిన రాతి గొడ్డళ్ళను ఉపయోగించిరి. పశువుల పెంపకము వారి ప్రధాన వృత్తిగా నుండెను. వీరు చిన్నచిన్న గ్రామాలలో నివశించిరి. వీరు గడ్డితో ఇంటి పైకప్పులు వేసెడివారు. మట్టి గోడలపై బంకమన్నుతో గచ్చువేసెడి వారు. నవీన శిలాయుగకాలపు గ్రామాలకు సంబంధించిన ఆధారములు వేలూరు జిల్లాలోని పయ్యంపల్లిలోను, ధర్మపురి జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోను లభించినవి.

9th_History_Telugu_Unit_1.indd 9 16-08-2019 15:45:19

కాలమానము: ప్రాచీన తమిళనాడు నందు సాంస్కృతిక గమనము		
సంస్కృతి	**కాలము**	**సంస్కృతి లక్షణాలు**
ప్రాచీన శిలాయుగము (Palaeolithic Period)	దాదాపు క్రీ.పూ. (సా.శ.పూ) 20,00,000 సం॥ నుండి క్రీ.పూ. (సా.శ.పూ) 8,000 వరకు	చేతిగొడ్డలి, వేటకొడవలి, వేటాడుట మరియు ఆహార సేకరణ
మధ్యరాతి యుగము (Mesolithic Period)	దాదాపు క్రీ.పూ. (సా.శ.పూ) 8,000 సం॥ నుండి క్రీ.పూ. (సా.శ.పూ) 1,300 వరకు	సూక్ష్మరాతి పనిముట్లు లోహములను గురించి తెలియదు జంతువులు మరియు పక్షులను వేటాడుట, మొక్కల నుండి లభించు ఆహారమును సేకరించుట
నవీన శిలా యుగము (Neolithic Period)	దాదాపు క్రీ.పూ. (సా.శ.పూ) 2,000 నుండి క్రీ.పూ. (సా.శ.పూ) 1,000 వరకు	సానబెట్టిన రాతిగొడ్డలి సూక్షరాతి పనిముట్లు జంతువుల పెంపకం పంటలు పండించుట బహుళ సమూహాల అభివృద్ధి వేటాడి ఆహారమును సేకరించుటలో సహకారము మరియు నవసంచార సమూహములు
ఇనుప యుగము (Iron Age)	దాదాపు క్రీ.పూ. (సా.శ.పూ) 1,300 నుండి క్రీ.పూ. (సా.శ.పూ) 500 వరకు	బృహత్ శిలాయుగపు దహన సాంప్రదాయాలు ఆహార వేట మరియు పశుపోషణ సమూహాలు సామ్రాజ్యాల అభివృద్ధి ఇనుము, ఎర్రరంగు, నల్లరంగు పాత్రలు, పింగాణి కళాకృతులు కుమ్మరులు, కమ్మరులు వంటి ప్రత్యేక సమూహాలు
తొలి చారిత్రక యుగము సంగకాలము (Early Historic and Sangam Age)	దాదాపు క్రీ.పూ. (సా.శ.పూ) 300 నుండి క్రీ.శ. (సా.శ) 300 వరకు	ఇనుప యుగపు సంస్కృతి సాంప్రదాయాలు చేర,చోళ,పాండ్య సామ్రాజ్యాలు నాయకారాధన/శౌర్యారాధన అభివృద్ధి కావ్య సాహిత్యాలు సముద్రాంతర వాణిజ్యం మరియు ద్రవ్యమారకం

మీకు తెలుసా?

నవీన శిలాయుగపు ప్రజలు మట్టి కుండలను తయారు చేసి యుండవచ్చును. ఈ మట్టికుండలను వీరు చేతితో లేదా నెమ్మదిగా తిరుగుచక్రముతో తయారుచేసిరి. మట్టి పాత్రలను కాల్చుటకు వాటిని గులకరాళ్ళతో నునుపుచేసెడివారు. ఈ ప్రక్రియను మెరుగు పెట్టుట అందురు.

తమిళనాడులోని వేలూరు జిల్లాలో పయ్యంపల్లి అను గ్రామము కలదు. ఇచ్చట భారత ప్రభుత్వము పురావస్తు శాఖ ఆధ్వర్యములో త్రవ్వకములు చేపట్టినది. త్రవ్వకాలలో మొట్టమొదట మానవుడు మచ్చిక చేసుకొన్న జంతువుల మరియు వ్యవసాయ మొక్కలకు సంబంధించిన ఆధారములు లభించినవి. కుండల తయారీ, ఉలవలు మరియు పెసలు సాగు చేసిన ఆనవాళ్ళు ఈ గ్రామములో లభ్యమైనవి.

ఇనుపయుగము – బృహత్ శిలాయుగము
Iron Age/Megalithic period

నవీన శిలాయుగము తరువాత వచ్చిన సాంస్కృతిక కాలాన్ని ఇనుపయుగము అని పిలిచిరి. ఈ పేరును సూచించిన విధంగానే ఇనుపలోహ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిరి. ఇది సంఘకాలము కంటే ముందు కాలము. ఇనుపయుగములో అభివృద్ధి చెందిన

9th_History_Telugu_Unit_1.indd 10 16-08-2019 15:45:19

లెమూరియా మరియు తమిళులు (Lemuria and the Tamils)

కొందరు పరిశోధకులు మునిగిన లెమూరియా ఖండములో తమిళులు ఉద్భవించినట్లు అభిప్రాయపడిరి. లెమూరియా ఖండమును గురించిన సిద్ధాంతము 19వ శతాబ్దములో ప్రతిపాదించబడినది. భూపలకాల చలన సిద్ధాంతంలో (plate tectonics theory) ఏర్పడిన పురోగమనము నేపథ్యములో పరిశోధకులు భిన్నమైన అభిప్రాయములను వెల్లడించిరి.

మనకు లభించిన సాహిత్య సమాచారం ప్రకారము కన్యాకుమారి, దాని చుట్టూ వున్న ప్రాంతాలు సముద్రములో మునిగి యుండినట్లు తెలియుచున్నది. సుమారు క్రీ.పూ. (సా.శ.పూ) 5000 సం॥మునుపు శ్రీలంక, మరియు తమిళనాడులోని కొన్ని ప్రాంతములు భూభాగముతో అనుసంధానించబడినట్లు తెలియుచున్నది. సముద్రపు నీటిమట్టము పెరగడం వల్ల కన్యాకుమారి సమీపంలోని కొన్ని ప్రాంతములు మరియు భారతదేశ తీరప్రాంతం శ్రీలంక అనుసంధాన ప్రాంతములు సముద్రములో మునిగి వుండవచ్చును. కావున ఈ ప్రాంతములో సముద్ర అంతర్భాగ పరిశోధనలు అవసరమైయున్నవి.

తమిళనాడుతో సహా దక్షిణ భారతదేశములో మధ్యరాతియుగము నుండి నవీన శిలాయుగము వరకు మానవులలో కొన్ని తెగలు నిరంతరము జీవించియుండినట్లు పురావస్తు పరిశోధనల ద్వారా తెలియుచున్నది.

నాగరికత సంఘ కాలమునకు పునాదులు వేసెను. ఇనుప యుగములో తమిళనాడులోని అనేక ప్రాంతాలలో ప్రజలు విస్తరించిరి. ప్రజల మధ్య అవినాభావ సంబంధములు ఏర్పడినవి.

ప్రజలు లోహములు మరియు మట్టి పాత్రల తయారీ యందు పరిజ్ఞానమును కలిగియుండిరి. వారు ఇనుము మరియు కంచు వస్తువులను మరియు బంగారు ఆభరణములను ఉపయోగించిరి. వారు గవ్వలతో చేసిన ఆభరణములు, ఎఱ్ఱని పూసలు మరియు స్ఫటికశిలతో చేసిన ఆభరణములను ఉపయోగించిరి. తమిళనాడులోని తిరునల్వేలి జిల్లాలో గల ఆదిచ్చనల్లూరు, మధురాంతకం సమీపంలోనున్న సానూరు, పుదుక్కోట్టై సమీపంలోనున్న సిత్తన్నవాసల్ వంటి పలు ప్రాంతములలో ఇనుప యుగమునకు చెందిన ఆధారములు లభ్యమైనవి. తమిళనాడు అంతటా బృహత్ శిలా యుగకాలపు సమాధులు కనిపించుచున్నవి.



సర్ రాబర్ట్ బ్రూస్ ఫ్రూట్ భారతదేశములో మొదటి ప్రాచీన శిలా యుగకాలపు పనిముట్లను పల్లావరంలో కనుగొనిరి



రాబర్ట్ బ్రూస్ ఫ్రూట్ కనుగొనిన రాతి పనిముట్లు



చెన్నై సమీపములోని గుడియంగుహ

బృహత్ శిలాయుగపు సమాధులు రకములు
Megalithic Burial Types

ఇనుప యుగమును బృహత్ శిలాయుగమని పిలిచిరి. ఈకాలములో మరణించిన వారిని పాతిపెట్టి వాటిపై పెద్ద పెద్ద రాళ్ళను కప్పి ఉంచెడివారు. ఈ సమాధులలో మరణించినవారి అస్థిపంజరములు, ఎముకలు, వారికి సంబంధించిన ఇనుప వస్తువులు, ఎఱ్ఱని పూసలు మరియు కంచువస్తువులు లభించినవి. కొన్ని సమాధులలో వారు వాడిన సమాధి వస్తువులు తప్ప మానవ ఎముకలు లభించలేదు. వీటిని స్మారక సమాధులని పిలిచిరి.

సమాధి వస్తువులు (Grave goods): చనిపోయిన వారి భౌతిక అవశేషాలుతో పాటు సమాధిలో ఉంచు వస్తువులను సమాధి వస్తువులు అందురు. మరుజన్మలో ఇవి ఉపయోగపడవచ్చునని ప్రజల నమ్మకంగా వుండవచ్చు. ఈజిప్టియన్ పిరమిడ్లు యందు కూడా ఇదే రకమైన కళాకృతులు కనిపించును.

9th_History_Telugu_Unit_1.indd 11 16-08-2019 15:45:20



మెన్‌హిర్ నిటారు ఏకశిల



ఆదిచ్చనల్లూరులో లభించిన మూత వేయబడిన మట్టి అస్థిపాత్రలు



రాతి వృత్తములో నిటారు రాయి మరియు టోపీరాయు



శవపేటిక



డోల్మెన్ సమాధికి ఉపయోగించిన రాయి



రాతి పలకలతో చేయబడిన సమాధి



గొడుగు రాయి, కేరళ



టోపీరాయి, కేరళ



మెత్తటి రాయి, కేరళ

ప్రాచీన చారిత్రక కాలములో లేక సంఘ కాలములో కూడా ఇటువంటి సమాధులు నిర్మించబడ్డాయి సంఘ సాహిత్యం కూడా ప్రజలు ఆచరించు పలు రకములైన సంస్కార పద్ధతులను ప్రసాదించుచున్నది. బృహత్ శిలాయుగమునాటి సమాధులను డోలమెన్స్ సమాధులు, సిస్ట్స్, నిటారు రాయి సమాధులు, రాతి గుహల సమాధులు, కలశాకార సమాధులు మరియు రాతి శవపేటికలుగా వర్గీకరించిరి. ఈ సమాధులలో గొడుగు రాయి, టోపిరాయి, మృదువైన రాయి వంటివి కేరళలో కనుగొనబడినవి. డోలమెన్లను మేజా వంటి ఆకృతిలో రాతితో అంత్యక్రియల జ్ఞాపక చిహ్నములుగా నిర్మించిరి. సమాధులకు నాలుగు ప్రక్కల నేలలో గోతిని త్రవ్వి రాతి బండలను అమర్చు పద్ధతిని సిస్ట్స్ అందురు . నాలుగు రాతి పలకలను అమర్చి దానిపై బండరాళ్ళచే మూయునట్లుగా నిర్మించిరి. సిస్ట్స్ మరియు డోలమెన్స్‌కు ఒకవైపున గుండ్రటి రంధ్రము ఏర్పాటు చేసిరి. కుమ్మరి చేసిన మట్టిపాత్రలను మరణించిన వారిని ఖననం చేయుటకు వాడిరి. శవపేటికలను కాల్చినమట్టి (టెర్రకోట)తో తయారు చేసిరి. వీటిని సర్కోఫాగస్ అందురు. ఈ శవపేటికలలో కొన్నింటిని ఎక్కువ సంఖ్యలో కాళ్ళు అమర్చినట్లు తయారు చేసిరి. సమాధిపై లేక స్మారక చిహ్నములపై నిలబెట్టిన శిలాస్తంభములను మెన్‌హిర్లు అంటారు.

పోర్థోలెస్ సిస్ట్ (Portholes): పోర్థోలెస్ సిస్ట్ మరియు డోలమెన్ సమాధులలో రంధ్రము లాంటి ద్వారమును ఒక ప్రక్కన ఏర్పాటు చేసియుండిరి. ఈ ద్వారము గుండా 'ఆత్మ' వచ్చిపోవుటకు వీలుగా నుండునని వారు అభిప్రాయపడిరి.

వ్యవసాయము మరియు పశుపోషణ (Agriculture and Pastoralism)

ఇనుప యుగములోని ప్రజలు వ్యవసాయమును ప్రారంభించి పశువులు మరియు గొఱ్ఱెలను పెంచిరి. కొన్ని వేటగాళ్ళ సమూహములు ఇప్పటికి వేటాడి ఆహారమును సేకరించుచున్నారు. మొక్కజొన్న మరియు వరిని సాగుచేసిరి. ఈ కాలములో నీటి పారుదల నిర్వహణ అభివృద్ధి చెందినది. నదులు మరియు చెరువుల సమీపములో అనేక బృహత్ శిలాయుగపు ప్రాంతములు, డెల్టా ప్రాంతములలో

9th_History_Telugu_Unit_1.indd 12 16-08-2019 15:45:20



నలుపు మరియు ఎరుపు రంగు మట్టిపాత్రలు – ఆదిచ్చనల్లూరు



(a) ఆదిచ్చనల్లూరు–ఇనుప బాకు, ఈటె
(b) పుదుచ్చేరిలోని ఆరోవిల్లి నందలి సమాధిలో లభించిన కంచు పాత్ర

సాంకేతిక పరిజ్ఞానముతో నీటి పారుదలను అభివృద్ధి చేసిరి. తూత్తుకుడి జిల్లాలో ఆదిచ్చనల్లూరు మరియు పళని సమీపములోని పొరుందల్‌నందు బృహత్ శిలా యుగ కాలమునందు వరిని పండించినట్లు ఆధారములు లభించాయి.

ఇనుపయుగ కాలపు సమాజము మరియు రాజకీయ వ్యవస్థ (Iron Age Society and Polity)

ఇనుప యుగకాల సమాజములో వ్యవసాయదారుల సముదాయము ఆవులు, మేకలు పెంచువారు, వేటాడి ఆహారమును సేకరించువారు యుండిరి. ఈ కాలములో కళానైపుణ్య నిపుణులు, కమ్మరి, కుమ్మరి, ఆభరణముల తయారీ వంటి వృత్తివారు యుండిరి. సమాజములో పలు తెగలు వుండినవి. శవపేటికల పరిమాణము సమాధుల కొలతలు మరియు సమాధులలో కనిపించే వస్తువుల వైవిధ్యాలు ఈ కాలమునాటి అనేక సామాజిక సమూహముల ఉనికిని మరియు ఆచారముల వైవిధ్యములను సూచిస్తాయి. వీరిలో కొందరు నాయకులుగా వ్యవహరించేవారు. పశుపోషణ అభివృద్ధి చెందడం యుద్ధములకు దారితీసినది. భూభాగముల ఆక్రమణ మరియు విస్తరణ ఈ కాలములో ప్రారంభమైనది.

మట్టిపాత్రలు (Pottery)

పురావస్తు త్రవ్వకాలు జరిగిన ప్రాంతాలలో లభించిన మట్టి పాత్రలు ముఖ్యమైన ఆధారాలు. ఇనుప యుగము మరియు సంఘకాల ప్రజలు నలుపు మరియు ఎరుపు రంగు గల మట్టి పాత్రలనుపయోగించిరి. ఈ పాత్రలను వంటకు, ఆహారాన్ని నిలువచేయుటకు మరియు త్రాగునీటి అవసరాలకుపయోగించిరి. నలుపు మరియు ఎరుపు మట్టిపాత్రల లోపల నలుపుగాను, వెలుపల ఎరుపుగాను వుండి, వెలుపల భాగం తళతళ మెరుస్తూ వుండెడివి.

ఇనుప సాంకేతిక పరిజ్ఞానము మరియు లోహపు పనిముట్లు (Iron Technology and Metal Tools)

బృహత్ యుగకాల సమాధులలో లభించిన ఇనుప వస్తువులు అత్యధికముగా ఉపయోగములో నున్నట్లు సాక్ష్యములుగా నిలిచినవి. కత్తులు, బాకులు, కొడవలి, గొడ్డలి, దీపములు, మరియు ముక్కాలపీట వంటి పరికరములు విరివిగా లభించినవి. వీటిలో కొన్ని కొయ్య లేక ఎముక మరియు కొమ్ముల పిడులను అమర్చినట్లున్నవి. ఇనుప పనిముట్లు వ్యవసాయమునకు, వేటాడుటకు, ఆహారసేకరణకు మరియు యుద్ధాలకు ఉపయోగించబడ్డాయి. కంచుగిన్నెలు, పాత్రలు, జంతువులు మరియు పక్షుల బొమ్మలతో అలంకరించ బడినవి. అద్దములు, కంచు గంటలు కూడా లభ్యమైనవి.

9th_History_Telugu_Unit_1.indd 13 16-08-2019 15:45:20

సారాంశము

- మానవుల చరిత్ర భూమి యొక్క చరిత్రతో దగ్గర సంబంధం కలిగియున్నది. భూమి సుమారు 4.54 బిలియన్ల సం॥ పూర్వము ఆవిర్భవించినది.
- మానవ పూర్వీకులయిన హోమినిన్‌లు సుమారు 5 మరియు 7 మిలియన్ సం॥ పూర్వము ఆవిర్భవించిరి.
- మానవుల ఆవిర్భావమును గూర్చి ప్రజలు దైవీకమైన వివరణ ఇచ్చినప్పటికి, విజ్ఞాన శాస్త్రప్రకారము మానవులు తోకలేని కోతి నుండి ఆవిర్భవించినట్లు మానవ పరిణామ సిద్ధాంతము ద్వారా నమ్మబడుచున్నది
- మానవులు జంతువులను మచ్చిక చేసికొని పంటలను పండించుట ప్రారంభించిరి. ఈ వ్యవసాయ విప్లవము అనేక మార్పులకు దారితీసినది. మానవులు శాశ్వత గృహాలలో నివశించిరి. కుండలు తయారు చేసిరి, మరియు మిగులు ఉత్పత్తి ద్వారా వారు అనేక రకములైన కళలను అభివృద్ధి చేసిరి.
- తమిళనాడులో మొట్టమొదట మానవులు సుమారు 2 నుండి 1.5 మిలియన్ సం॥కు పూర్వము జీవించియుండినట్లు ఆధారములు లభించినవి.
- తమిళనాడులోని కొన్ని ప్రాంతాలలో మధ్య ప్రాచీన శిలాయుగ సంస్కృతిని చూడవచ్చును.
- తమిళనాడులోని అన్ని ప్రాంతాలలో మధ్య శిలాయుగ ప్రజలు జీవించియుండిరి.
- వ్యవసాయము నందు ఇనుప పనిముట్లను ఉపయోగించిరి.
- ఇనుపయుగ కాలములో ప్రజలు అనేక ఇతర సాంస్కృతిక భూ ప్రాంతాలలో విస్తరించిరి. తరువాత వచ్చిన సంఘ కాలమునకు ఇనుప యుగమునందే పునాది వేయబడినది.

మూల్యాంకనము

CJ5IA

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. _____ జన్యుపరముగా మానవునికి సన్నిహితమైనది.
   అ) గొరిల్లా ఆ) చింపాంజీ
   ఇ) ఆరంగ్-ఉటాన్ ఈ) గ్రేట్ ఏప్స్

2. వ్యవసాయము మరియు జంతువులను మచ్చిక చేసుకొనిన కాలమును _____ అని పిలిచిరి.
   అ) ప్రాచీన శిలాయుగం
   ఆ) మధ్య శిలాయుగం
   ఇ) నవీన శిలాయుగం
   ఈ) బృహత్ శిలాయుగం

3. ఆధునిక మానవుని యొక్క ప్రత్యక్ష పూర్వీకులు_____.
   అ) హోమోహెబిలిస్
   ఆ) హోమోఎరెక్టస్
   ఇ) హోమోసెఫియన్స్
   ఈ) నియాండర్తల్‌మ్యాన్

4. ఈజిప్టు, ఇజ్రాయిల్-పాలస్తీనా మరియు ఇరాక్‌లను కలుపుతున్న ప్రాంతమును _____ సూచించును.
   అ) గ్రేట్ రిఫ్ట్‌లోయ
   ఆ) సారవంతపు నెలవంక
   ఇ) సోలోనది
   ఈ) నియాండర్‌లోయ

5. ఇంగ్లాండ్ భూగర్భ శాస్త్రజ్ఞుడు సర్ రాబర్ట్ బ్రూస్ ఫూట్ చెన్నైకి సమీపములో నున్న పల్లావరములో_____ పనిముట్లను మొదట కనుగొనెను
   అ) శిలాయుగం
   ఆ) ప్రాచీన శిలాయుగ కాలము
   ఇ) మధ్య శిలాయుగ కాలము
   ఈ) నవీన శిలాయుగ కాలము

6. (i) లిపి పరిచయమునకు ముందు కాలమున పూర్వ చరిత్ర అనిపిలుస్తారు
   (ii) చరిత్ర పూర్వయుగ ప్రజలు భాషను అభివృద్ధి చేసిరి. అందమైన చిత్రకళలను మరియు కళారూపాలను అభివృద్ధి చేసిరి.
   (iii) చరిత్ర పూర్వయుగ సమాజ ప్రజలు అక్షరాశ్యులుగా వ్యవహరించిరి
   (iv) చరిత్ర పూర్వయుగకాలమును ప్రాచీన కాలము అనిపిలుస్తారు

9th_History_Telugu_Unit_1.indd 14 16-08-2019 15:45:20

అ) i సరియైనది

ఆ) i మరియు ii సరియైనది

ఇ) i మరియు iv సరియైనది

ఈ) i మరియు iii సరియైనది

7. (i) నవీన శిలాయుగ ప్రజలు ఉపయోగించిన నునుపైన రాతి గొడ్డలిని సెట్స్ అని పిలుతురు.

(ii)నవీన శిలాయుగమునకు సంబంధించిన ఆధారములు చెన్నై జిల్లాలోని పయ్యంపల్లిలో కనిపించినవి

(iii)నవీన శిలాయుగ సంస్కృతి తరువాతి కాలమును కంచుకాలము అనిరి

(iv)జంతువులను పెంచుట మరియు వ్యవసాయ పంటలను పండించు కాలములను మధ్య శిలాయుగ కాలము అనిపిలిచిరి

అ) i సరియైనది

ఆ) ii సరియైనది

ఇ) ii మరియు iii సరియైనది

ఈ) iv సరియైనది

8. కథనం (A) : మధ్య శిలాయుగ ప్రాంతములు అధిక సంఖ్యలో నదులు మరియు చెరువుల సమీపములలో కనుకొనబడినవి

కారణము (R): మధ్య శిలా యుగ కాలములో నీటిపారుదల నిర్వహణ అభివృద్ధి చెందినది

అ) A మరియు R లు సరియైనది. మరియు R, A యొక్క వివరణ

ఆ) A మరియు R లు సరియైనది కానీ A ను గురించి వివరణ R ఇవ్వలేదు

ఇ) A సరియైనది అయితే R సరియైనది కాదు

ఈ) A మరియు R లు సరియైనవి కాదు

II) ఖాళీలను పూరింపుము

1. చేతిగొడ్డళ్ళు మరియు మచ్చుకత్తి _____ సంస్కృతిలో ఉపయోగించిన ముఖ్యమైన రాతి పనిముట్లు.
2. రాతిపనిముట్లు తయారు చేయుటకు ఉపయోగించిన పద్ధతులు మరియు సాంతిక పరిజ్ఞానమును _____అని పిలుతురు.
3. ప్రాచీన శిలాయుగమునకు మరియు నవీన శిలాయుగమునకు మధ్య కాలమును _____అని పిలుతురు.

III. సరియైన వాక్యమును కనుగొనుము.

1. అ) 'బలవంతులదే మనుగడ' అను సిద్ధాంతము మానవుని ఆవిర్భావమును శాస్త్రీయ దృక్పథముతో అర్థము చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.

ఆ) హెర్బర్ట్ స్పెన్సర్, జీవరాశుల పుట్టుక అను గ్రంథమును ప్రచురించెను

ఇ) డార్విన్ జీవపరిణామ సిద్ధాంతము సహజ ఏర్పాటు ప్రక్రియతో సంబంధం కలిగియుంది

ఈ) భూగర్భ శాస్త్రము ఒక శిలాసాంకేతిక అధ్యయన శాస్త్రము

2. అ) గ్రేట్ ఏప్ జాతులలో ఆరంగుటాన్ జన్యుపరముగా మానవులకు దగ్గర సంబంధం కలిగియున్నది .

ఆ) మానవ పూర్వీకులను హోమినిమ్స్ అని పిలుస్తారు. వారి మూలాలు ఆఫ్రికాలో బయల్పడినవి.

ఇ) రెండు వైపులా పదును చేయబడిన రాతి పనిముట్లను కత్తెరరాయి అందురు.

ఈ) అచేలియన్ అను పెద్ద రాతిశిలను కత్తెరించుటకు చేతిగొడ్డళ్ళను ఉపయోగించుట ద్వారా చిన్న కత్తెర రాళ్ళను తయారు చేయుదురు.

IV) జతపరచుము:

1	ప్రాచీన మానవ పరిణామ శాస్త్రము	–	తెరి
2	చేతిగొడ్డలి పనిముట్లు	–	వీనస్
3	రాతి మరియు ఎముకలపై చిత్రములు	–	అచేలియన్
4	ఎర్రమట్టి దిబ్బలు	–	సూక్ష్మ శిలాయుగము
5	చిన్న ఆకారంలో రాతి కళాకృతులు	–	మానవ పూర్వీకుల అధ్యయనము

V) క్లుప్తముగా సమాధానమిమ్ము :

1. ఊహాజనిత కాలపు మానవులు ఏవిధముగా తెలివైన వారుగా మరియు పరిజ్ఞానవంతులుగా మార్పుచెందిరో చర్చించుము.
2. తమిళనాడులో చరిత్ర పూర్వయుగ ప్రజలపై మత సంబంధమైన ప్రభావమును గురించి ఒక వాక్యమును వ్రాయుము.
3. బృహత్ శిలాయుగపు సమాధుల ప్రత్యేకతలను తెలపండి.
4. దిగువ ప్రాచీన శిలాయుగ ప్రజలు సాంకేతిక నైపుణ్యములతో తయారుచేసిన పనిముట్లను పరిశీలించండి.

9th_History_Telugu_Unit_1.indd 15 16-08-2019 15:45:20

VI) క్రింద ఇవ్వబడిన శీర్షికలో అన్ని ప్రశ్నలకు సమాధానమివ్వండి.

1. హోమినిడ్ మరియు హోమినిన్‌లు
   - అ) హోమినిడ్‌లు ఎవరు?
   - ఆ) ఆఫ్రికాలో పనిముట్లను తయారుచేసిన ప్రాచీన మానవ పూర్వీకులు ఎవరు?
   - ఇ) ఆధునిక మానవులను ఎలా పిలుస్తారు?
   - ఈ) ఈ జాతికి చెందిన ఏదేని రెండు పేర్లను తెలుపుము.
2. మానవ పూర్వీకుల ప్రారంభకాలపు రాతి పనిముట్ల సమూహములు
   - అ) అచేలియన్ పనిముట్లు కర్నాటక మరియు మధ్య ప్రదేశ్‌లలో ఎక్కడ కనుగొనబడినది?
   - ఆ) శిలా సాంకేతికత అనగానేమి?
   - ఇ) ద్విముఖ ఉపకరణములు ఏవి?
   - ఈ) మానవ పూర్వీకులు ఉపయోగించిన కొన్ని రాతి పనిముట్ల పేర్లను తెలుపుము

VII) క్రింది ప్రశ్నలకు విపులముగా సమాధానములిమ్ము

1. బృహత్ శిలాయుగ కాలములో వ్యవసాయం, మట్టి కుండల తయారీ మరియు లోహపు పనిముట్ల తయారీ రంగములలో జరిగిన అభివృద్ధి ఒక మైలురాయివంటిది – నిరూపించుము.
2. మానవ చరిత్రకు భూ చరిత్రతో దగ్గర సంబంధము గలదని – విశదీకరించుము.

చరిత్రతో సరదా

విద్యార్థి కృత్యాలు

ప్రపంచ పటములో చారిత్రక పూర్వయుగ ప్రదేశములను గుర్తించుము.

తమిళనాడులోని చారిత్రక పూర్వయుగ ప్రదేశాలు తెలిపే ఒక ప్రదర్శనను నిర్వహించండి.

ఉపాధ్యాయుని మార్గదర్శకత్వములో చేయదగినవి.

మానవ ఆవిర్భావముపై ఒక power-point presentation ను ప్రదర్శించుము.

చారిత్ర పూర్వయుగ పనిముట్లపై ఒక power-point presentation ను ప్రదర్శించుము

ప్రాచీన లిపిపై ఒక power-point presentation ను ప్రదర్శించుము

పరిశీలనా గ్రంథాలు

1. Noboru Karashima. A Concise History of South India: Issues and Interpretations. Oxford University Press.
2. K. Rajan. Iron Age-Early Historic Transition In South India: An Appraisal. Padmashri Amalananda Ghosh Memorial Lecture, New Delhi: Institute of Archaeology.
3. Ralph, Burns and others. World Civilizations (Vol. 1).

అంతర్జాల వనరులు

http://www.sharmaheritage.com

http://humanorigins.si.edu

https://www.nature.com

https://www.britannica.com

http://www.ancient-origins.net

9th_History_Telugu_Unit_1.indd 16 16-08-2019 15:45:20

అంతర్జాల కృత్యము

సంగ్రహాలయములలో చరిత్ర పూర్వయుగ వస్తువులను అన్వేషించండి.
Explore Pre-Historic Objects in Museums

గతకాలము



సోపానాలు

- QR code సంకేతమును ఉపయోగించి అనువర్తనాన్ని అన్వేషించుము.
- మీరు తెర ఎడమ వైపున 3 బార్లను చూడవచ్చు. వాటిని క్లిక్ చేయండి
- సేకరణ ఎంపిక చేయుట ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన సంగ్రహాలయముల యొక్క జాబితా పట్టికను తెరపై చూడవచ్చును. ఇందులో బ్రిటీష్ మ్యూజియం అనునది ఎంపిక చేసుకొని 'పచ్చరంగు" మానవుని గుర్తించి ఎంపిక చేసుకొని మ్యూజియంలను చుట్టి వచ్చుట.
- గడియారము ఎంపిక చేసుకొని కాల మానమును చూడవచ్చును



మెట్టు 1



మెట్టు 2



మెట్టు 3



మెట్టు 4

Website URL:

https://play.google.com/store/apps/details?id=com.google.android.apps.cultural

9th_History_Telugu_Unit_1.indd 17 16-08-2019 15:45:24

అధ్యాయము

2

ప్రాచీన నాగరికతలు

అభ్యసన లక్ష్యాలు

- ప్రాచీన సమాజములు మరియు రాజ్య నిర్మాణములను గూర్చి అభ్యసించుట.
- నాగరికతాభివృద్ధిని గురించి అర్థము చేసుకొనుట.
- ప్రాచీన ఈజిప్టు నాగరికతను గురించి అభ్యసించుట.
- మెసపటోమియా నాగరికతలోని ప్రధానాంశములను గురించి అధ్యయనం చేయుట.
- చైనా నాగరికతను గురించి తెలుసుకొనుట.
- సింధూలోయ నాగరికతను గురించిన పరిజ్ఞానమును పొందుట.

JGCS0

పరిచయము

ప్రాచీనకాలంలో వేట ద్వారా ఆహార సేకరణ మరియు తరువాత ఏర్పడిన వ్యవసాయ సమాజము కంటే సంక్లిష్ట జీవన విధానములను అనుసరించిన నవీన శిలాయుగపు సమాజములు విస్తృతముగా ఏర్పరచబడ్డాయి. నగర సమాజములు సామాజిక స్థిరీకరణను సాధించి ప్రణాళికాబద్ధమైన నగరములను నిర్మించిరి. వీరు వృత్తి నైపుణ్యములను, వాణిజ్యమును మరియు ఎగుమతి దిగుమతుల సాంకేతిక విజ్ఞానముల రాజకీయ వ్యవస్థను (ప్రాచీన రాజ్యము) అవలంబించిరి. కనుక ప్రాచీన సామాజిక వ్యవస్థల నుండి వీరిని వేరుపరచుటకు "నాగరికత" అను పదము వాడబడుచున్నది. దీని వలన వీరు వీరి యొక్క ప్రాచీన సమాజములకంటే ఉన్నతమైనవారని పరిగణించుటకు వీలుకాదు. ఎందుకనగా ప్రతి సంస్కృతి లేక నాగరికత కూడా ఒక విశిష్టమైన లక్షణములను కలిగియున్నవి.

2.1 ప్రాచీన నాగరికతలు (Early Civilisations)

పురోగతిని సాధించిన అధునాతన జీవన విధానము నాగరికతగా పరిగణించబడుతుంది. ఇది ఒక ప్రత్యేకమైన పరిసరములు మరియు సాంస్కృతిక జీవన శైలిని పుణికిపుచ్చుకొన్నవిగా పరిగణించబడినది. అధిక సంఖ్యాక ప్రజలు కలిసి జీవించుటకు అవసరం ఏర్పడినప్పుడు వారు ప్రణాళిక నిర్వహణ మరియు ప్రత్యేక నైపుణ్యమును తీసుకువచ్చిరి. తరువాత ప్రణాళికాబద్ధంగా నివాసములను నిర్మించిరి. ఒక రాజకీయ వ్యవస్థ ఏర్పడి, సంఘటిత పరచబడినది. ఆహారము మరియు చేతి పనిముట్ల ఉత్పత్తులు క్రమబద్ధీకరించబడినవి. నాగరికతలు ఒక రూపాన్ని దిద్దుకోవడంలో భవన నిర్మాణము పెంపొందెను. లిపిని అభివృద్ధి చేసిరి. సమాజ సంక్షేమము కొరకు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానము తోడ్పడినది.

సారవంతమైన ప్రాంతాలలో రైతులు పండించిన ఆహార ఉత్పత్తి అధిక సంఖ్యాక ప్రజలకు జీవనాధారం అయినది. వ్యవసాయము చేయని ప్రజలు కంచు ఉపకరణములు, ఆభరణాలు మరియు కుండల తయారీ వంటి చేతివృత్తులతో నిమగ్నులైరి. మతాధిపతులు, లేఖకులు, ప్రభువులు, పరిపాలన నిర్వాహకులు, చేతివృత్తి కళాకారులు ఈ నాగరికతలో భాగస్వాములైరి.

ఈజిప్టు, మెసపటోమియా, చైనా మరియు సింధూలోయ నాగరికతలు ప్రాచీన నాగరకతలందు ముఖ్యమైనవి. ఈ నాగరికతలు కొన్ని ప్రాంతాలలో వెలసినప్పటికీ ప్రపంచములోని ఇతర ప్రాంతాలలోని ప్రజలు వేట సంగ్రాహకులుగా మరియు సంచారులుగా జీవించిరి. ఈ నాగరికతలలో ప్రజలు అన్యోన్యతతో సంబంధములను పెంపొందించుకొనిరి. వారి చరిత్ర కూడా అంతే సమానమైన ప్రాముఖ్యతను కలిగియుండినది. ఈ నాగరికతలు ఏర్పడిన సమయములో దక్షిణ భారతదేశము నందు నవీన శిలాయుగపు వ్యవసాయ సంచారుల

9th_History_Telugu_Unit_2.indd 18 16-08-2019 15:45:42



ప్రాచీన ప్రపంచ నాగరికతలు

సమాజము మరియు వేట ఆహార సేకరణ వంటి సూక్ష్మ్మరాతియుగపు జీవనము కొనసాగినట్లు ఆధారములున్నవి.

2.2 ఈజిప్టు నాగరికత (Egyption Civiliasation)

అత్యంత ప్రాచీనమైన నాగరికతలలో ఒకటైన ఈజిప్టు నాగరికతయందు భవన నిర్మాణ కళ, వ్యవసాయం, కళలు, విజ్ఞానశాస్త్రము మరియు చేతివృత్తులు అభివృద్ధిలో విరాజిల్లినది.

భౌగోళిక అమరిక (Geography)

ఈజిప్టు, ఆఫ్రికా ఖండము యొక్క ఈశాన్యభాగములో అమరియున్నది. దీనికి తూర్పున ఎర్రసముద్రము, ఉత్తరమున మధ్యధరా సముద్రము సరిహద్దులుగా ఉన్నవి. ఈజిప్టు దేశమున విక్టోరియా సరస్సులో ఉద్భవించే నైలునది ఈజిప్టును సస్యశ్యామలం చేస్తూ మధ్యదరా సముద్రంలో కలియుచున్నది. ఈ నదికి ఇరువైపుల ఎడారులను చూడవచ్చును. ఈజిప్టు నాగరికత పూర్తిగా నైలునదిపై ఆధారపడియున్నందువలన గ్రీకు చారిత్రకారుడైన 'హెరోడోటస్' ఈజిప్టును 'నైలునది వరప్రసాదము' అని పిలిచెను. నైలునది రవాణా సేవలను కూడా అందించుచున్నది. ప్రతి సంవత్సరము నైలునదీలోయ ప్రాంతములో సంభవించు వరదల కారణముగా మిక్కిలి సారవంతమైన ఒండ్రుమట్టి నిక్షేపించబడుచున్నది. ఈ సారవంతమైన ఒండ్రుమట్టి సహజముగా వ్యవసాయము మరియు మిగులు ఆహార ధాన్యాల ఉత్పత్తికి సహకరించడమే కాకుండా ఈజిప్టు నాగరికతాభివృద్ధికి కూడా దోహదపడుచున్నది. నైలునదికి ఇరువైపులాయున్న ప్రాంతములు ఎడారులుగా మిగిలిపోయినవి.

హైక్సాస్ (The Hyksos) – వీరు ఈజిప్టును పరిపాలించిన 15వ రాజవంశము వారు. వీరు పశ్చిమ ఆసియా ప్రాంతము నుండి వచ్చియుండవచ్చును.

పారశీకులు/పర్షియనులు (Persians) – వీరు ప్రాచీన ఇరాన్‌లోని పర్షియా నుండి వచ్చినవారు.

గ్రీకులు (Greek)– ఐరోపాలోని ప్రస్తుత గ్రీకుదేశ ప్రజలను మరియు భాషను సూచిస్తున్నది.

రోము (Rome)– ఇటలీ రాజధానియైన రోమ్ ప్రాచీన రోమను సామ్రాజ్యమునకు చెందినదని తెలియజేయుచున్నది.

ఫారోలు, సమాజము మరియు పరిపాలన (Pharaohs, Society and Adminstration)

ఈజిప్టు రాజును 'ఫారో' అని పిలిచిరి. ఈజిప్టు ప్రజలు ఫారోలను దైవాంశసంభూతులని పరిగణించిరి. ఫారోల నాయకత్వములో వజీరులు (Vizhier), ప్రావిన్సు గవర్నర్లు, స్థానిక మేయర్లు, పన్నులు వసూలు చేయువారు వంటి అధికారగణము వివిధ స్థాయిలలో పనిచేయుచుండిరి. సామాజిక వ్యవస్థ అంతయూ శిల్పులు, తాపీ పనివారు, కుమ్మరి, వడ్రంగి, కమ్మరి (Copper smith), కంసాలి (Gold smith), రైతులు మరియు కార్మికులు వంటి

9th_History_Telugu_Unit_2.indd 19 16-08-2019 15:45:42



ఈజిప్టు నాగరికత కాలము నాటి నగరములు

చేతివృత్తులవారి పని సామర్థ్యముపై ఆధారపడియుండెను. భూమి అంతయూ రాజు ఆధీనములో నుండి ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో యుండిటనది. సాధారణముగా బానిసత్వము లేదు. అయితే బందీలను బానిసలుగా ఉపయోగించుకొనిరి.

వజీరులు (Vizier) వజీరులు ఫారో దిశానిర్దేశముతో పాలిత ప్రాంతాలను పరిపాలించు ఉన్నత అధికారులు.


టుటంకామెన్ కృత్రిమ ముఖము


పదిలపరచిన టుటంకామెన్ మృతదేహము

ఈజిప్టు యందలి మమ్మీలు:

భద్రపరచబడిన మృతదేహములను మమ్మీలని పిలుతురు. సోడియం కార్బోనేట్ మరియు సోడియంబైకార్బోనేట్ మిశ్రమము అయిన నోట్రాన్ ఉప్పు (Notron Salt) తో మృతదేహములను భద్రపరచుట ఈజిప్షియనుల సాంప్రదాయము. ఈవిధంగా మృతదేహములను భద్రపరచు విధానమును మమ్మీఫికేషన్ అందురు. 40 రోజుల తరువాత ఉప్పు మృతదేహములోని తేమనంతయూ పీల్చుకొన్న పిదప మృతదేహమును రంపపు పొడితో నింపి(లైనన్) నారగుడ్డతో చుట్టి తరువాత నాణ్యమైన వస్త్రముతో కప్పి పెట్టేవారు. ఈ శరీరమును రాతి శవపేటికలో భద్రపరచేవారు. దీనిని సర్కోఫోగస్ అని పిలిచిరి.

ఈజిప్టు ప్రజలు మరణం తరువాత పునర్జన్మ కలదని నమ్మిరి. అందువలన వీరు మరణించిన వారి మృతదేహాలను పదిలపరచు పద్ధతిని (మమ్మిఫికేషన్) అనుసరించిరి . మృతదేహాలపై పిరమిడ్లు మరియు సమాధులను నిర్మించిరి.

ఈజిప్టులోని లక్సర్ సమీపమందలి ప్రఖ్యాతిగాంచిన ఈజిప్టు, ఫారో (క్రీ.పూ. (సా.శ.పూ) 1332 నుండి 1322 మధ్య పరిపాలించెను.) టుటంకామెన్ సమాధి నందు అత్యంత విలువైన కానుకలను గుర్తించిరి. బంగారముతో తయారుచేయబడి విలువైన రత్నములచే అలంకరించబడిన టుటంకామెన్ కృత్రిమ ముఖం (మాస్క్ ఆఫ్ మమ్మీ) ఈజిప్టు నాగరికతలోని ఈజిప్టు ఒక విలువైన కళాఖండము.

వ్యవసాయము మరియు వ్యాపారము (Agriculture and Trade)

ఈజిప్టు ప్రజలు గోధుమ, బార్లీ, చిరుధాన్యములు, కూరగాయలు, పండ్లు, పేపిరస్ మరియు ప్రత్తి పంటలను పండించిరి. పేపిరస్‌ను ముడత చాపలు మరియు పాదుకలు తయారీకి, తురవాత కాగితము తయారుచేయుటకు ఉపయోగించిరి. వీరు పశువులు, గొర్రెలు, మేకలు మరియు పందులను మచ్చిక చేసుకొనడమే కాకుండా క్రూరజంతువులను వేటాడిరి. వీరు కుక్కలు, పిల్లులు మరియు కోతులను

9th_History_Telugu_Unit_2.indd 20 16-08-2019 15:45:43



భూమిని దున్ను చిన్న రైతు, క్రీ.పూ 1200.



పంట కోతల చిత్రములు



గొప్పగిజా పిరమిడ్



ఈజిప్టులోని గొప్ప సింహిక పిరమిడ్ దృశ్యము

పెంచుకొనిరి. ఈజిప్టు ప్రజలకు లెబనాన్, క్రీట్, ఫోనీసియా, పాలస్తీనా మరియు సిరియా దేశాలతో వ్యాపార సంబంధములుండెను. బంగారము, వెండి, ఏనుగు దంతములు దిగుమతి చేసుకొనిరి. "లాపిస్ లజులి" అను విలువైన నీలివర్ణ వైఢూర్యమును ఆఫ్ఘనిస్తాన్ నుంచి పొందిరి.

కళ మరియు వాస్తునిర్మాణము (Art and Architecture)

ఈజిప్టు ప్రజలు కళ మరియు వాస్తు నిర్మాణమునందు నైపుణ్యము కలిగియుండిరి. వారి లిపి కూడా కళాత్మకముగానుండినది. ఇచ్చట కనబడే అనేక శిల్పాలు, రంగు చిత్రముల ఆవిష్కరణలు ఈజిప్షియనుల కళాత్మక నైపుణ్యమును ధృవీకరించుచున్నవి.

ఫారోల సమాధులపై కట్టబడిన అద్భుతమైన పెద్ద పెద్ద స్మారక కట్టడాలే పిరమిడ్లు. కైరోకు సమీపంలో నిర్మించిన గొప్ప పిరమిడ్లను గీజా పిరమిడ్లు అని అందురు.

గిజా నందలి గొప్ప సింహిక (స్ఫింక్స్) బ్రహ్మాండమైన సున్నపురాతి విగ్రహము. ఇది సింహపు శరీరము మానవ ముఖ ఆకారము కలిగియున్నది. 'ఫారోకఫ్రే' పరిపాలనా కాలములో నిర్మించబడినది. ఈ నిర్మాణము 73మీ. పొడవు 20మీ. ఎత్తును కలిగియున్న ప్రపంచములోని మిక్కిలి పెద్ద శిల్పములలో ఒకటిగా గుర్తించబడినది.

మతము (Religion)

ఈజిప్టు ప్రజలు బహుదేవతారాధనను అనుసరించిరి. అమోన్, రే, సేత్, తోత్, హోరస్ మరియు అనుబీస్ వంటి కొన్ని దేవతలను ఈజిప్టు ప్రజలు పూజించిరి. వీరు అనేక దేవతలను ఆరాధించినప్పటికీ సూర్యదేవుడైన 'రే' అత్యంత ప్రధానమైన దేవతామూర్తిగానుండెను. తరువాత కాలంలో సూర్యదేవుని 'అమోన్' అని పిలిచిరి.

తత్వము, విజ్ఞానశాస్త్రము సాహిత్యము (Philosophy, Science and Literature)

ఈజిప్టు నాగరికత విజ్ఞానశాస్త్రము, సాహిత్యము, తత్వము, ఖగోళశాస్త్రము, గణితము మరియు కొలతల పద్ధతి రంగములలో అద్భుతమైన ప్రగతిని సాధించినది. ఈజిప్టియన్లు సౌర గడియారము, నీటి గడియారము మరియు అద్దములను అభివృద్ధిపరచిరి. సౌరమాన కేలండర్‌ను కనిపెట్టిరి. దీనిలో 12 నెలలుండి, ఒక్కో నెలలో 30 రోజులు కలిగి చివరి మాసములో 5 రోజులు

9th_History_Telugu_Unit_2.indd 21 16-08-2019 15:45:44

ప్రాచీన ఈజిప్షియన్ దేవుళ్ళు



అమోన్ సేత్ తోత్ హోవర్ విగ్రహము అనుబిస్

చేర్చబడినది. ఈ కేలండర్ క్రీ.పూ. (సా.శ.పూ) 4200లో ప్రవేశపెట్టబడినది. సాహిత్య గ్రంథములో గణితం, ఖగోళం, వైద్యం, ఇంద్రజాల మంత్రములు మరియు మతము గురించి రచించబడినది. ఈజిప్షియనులు చిత్రలేఖనం, కళలు, శిల్పకళ, మట్టిపాత్రల తయారీ, సంగీతం మరియు చేనేత రంగములలో ప్రాముఖ్యతను సాధించిరి.

వ్రాత పద్ధతి (Writing System)

ఈజిప్టియన్లు వ్రాత పద్ధతిలో ప్రఖ్యాతిగాంచిరి. వీరి వ్రాత పద్ధతిని హైరోగ్లైఫిక్ (Hieroglyphic) (ఆకృతి లిపి) అని పిలిచిరి. ముద్రలు (Seals) మరియు ఇతర వస్తువులపై వ్రాత పద్ధతి శాసనములుగా లిఖించబడినది. సాధారణ సమాచార మార్పిడికి హెరిటిక్ అను వ్రాతను ఉపయోగించిరి. ఇది పిక్టోగ్రామ్ అను చిత్రలిపి రూపంలోనుండెను. ఇది సుమారు 3000 క్రీ.పూ. (సా.శ.పూ) లో రూపొందించబడినది. ఈ లిపిని ఉపయోగించి అనేకమైన పుస్తకములు మరియు గ్రంథములు వ్రాయబడినది. ప్రెంచి పరిశోధకుడు ప్రాంకోయిస్ చాంపోలియన్ (క్రీ.శ (సా.శ) 1822) ఈజిప్షియనుల రచన వ్రాత పద్ధతిని కనిపెట్టెను.



రొసెట్టా శిలపై హైరోగ్లైఫిక్ లిపి

ఇతను త్రిభాషా శాసనములు వ్రాయబడిన రొసెట్టా శిల (Rosetta Stone)ను ఉపయోగించి ఈ లిపికి అర్థము కనిపెట్టెను. హైరోగ్లైపిక్ (Hieroglyphic) డెమాటిక్ మరియు గ్రీకు భాషలలో వ్రాయబడిన ఈ శిలాశాసనము నెపోలియన్ ప్రాన్స్‌కు తీసుకొని వెళ్ళిన తరువాత అక్కడి నుండి ఇంగ్లండునకు తరలించిబడి నది. ఇది ప్రస్తుతము లండన్‌లోని బ్రిటీష్ మ్యూజియంనందు ప్రదర్శనకు ఉంచబడినది.

ఈజిప్ట నాగరికతా లక్షణములు మరియు సేవలు

- ఈజిప్టియన్లు సౌరమాన క్యాలెండరును రూపొందించిరి.
- పిరమిడ్లు మరియు వాటి రూపకల్పన వారి భూకొలతలు మరియు గణితశాస్త్ర నైపుణ్యములను తెలుపుచున్నది.
- హైరోగ్లైపిక్స్ వ్రాత పద్ధతి చిహ్నములను ఉపయోగించు నైపుణ్యములను దృవీకరించును.
- మమ్మీల రూపంలో మానవ మృతదేహములను పదిలపరచు ప్రక్రియను తెలియచెప్పినది.
- శాస్త్ర సాంకేతికత పరిజ్ఞానములలో నూతన ఆవిష్కరణల ప్రయత్నములు చేసిరి.

మీకు తెలుసా?

పేపరు అను పదము పాపిరస్ (Papyrus) అను పదమునుండి వచ్చినది. ఈజిప్టియన్లు పాపిరస్ అను చెట్టు ఆకులపై వ్రాసెడివారు. వెదురు వంటి ఈ చెట్టు నైలునదీలోయలో అధికముగా పెరుగుచున్నవి.

2.3 మెసపొటోమియా నాగరికతలు (Mesopotamian Civilisations)

మెసపొటోమియా పశ్చిమాసియాలోని ఇరాక్ మరియు కువైట్ ప్రాంతాలను సూచిస్తున్నది. క్రీ.పూ. (సా.శ.పూ) 3000 సం॥ ప్రారంభములో ఈ ప్రాంతములలో అనేక నగర రాజ్యములు ఏర్పడినవి. ఈ ప్రాంతములో సుమేరియా, అక్కాడియా, బాబిలోనియా, అస్సీరియా నాగరికతలు మెసపొటోమియా నందు వెలసిల్లినది.

భౌగోళిక అమరిక (Geography)

గ్రీకు భాషలో 'మెసో' అనగా మధ్య అనియు, 'పొటోమాస్' అనగా నది అని అర్థము. ఇక్కడ ప్రవహించు యూప్రటీస్ మరియు టైగ్రిస్ నదులు పర్షియన్ అఖాతంలో

9th_History_Telugu_Unit_2.indd 22 16-08-2019 15:45:44



మాగన్, దిల్‌మన్ మరియు మెలుహ్హాలలో ప్రాచీన భూభాగము

కలియుచున్నది. ఈ రెండు నదుల మధ్య ప్రాంతములో ఉన్నందున దీనిని మెసపొటోమియా అని పిలిచిరి. మెసపొటోమియా ఉత్తర భాగమును అస్సీరియా అని, దక్షిణ భాగమును బాబిలోనియా అని పిలిచిరి.

సుమేరియన్లు (The Sumerians)

మెసపొటోమియా ప్రాచీన నాగరికత సుమేరియన్లకు సంబంధించినది. సుమేరియన్లు సింధూ మరియు ఈజిప్టు నాగరికతలకు సమకాలికులు. ఈ నాగరికతల మధ్య వ్యాపార సంబంధములు కొనసాగెను. క్రీ.పూ. (సా.శ.పూ) 5000 – 4000 మధ్య కాలములో సుమేరియన్లు దిగువ టైగ్రిస్ లోయ ప్రాంతములో స్థిరపడిరి. వీరు మధ్య ఆసియానుండి వచ్చినట్లు నమ్ముచున్నారు. వీరు పలు నగరములను నిర్మించిరి. అందులో నిప్పుర్ (Nippur) ఒక ప్రముఖమైన నగరమగును. వీరు 'క్యూనిఫారం' అను వ్రాత పద్ధతిని అభివృద్ధిచేసిరి. సుమేరియన్ నాగరికత ప్రారంభ దశలో రాజులు ప్రధాన మతగురువులుగా వ్యవహరించిరి. క్రీ.పూ. (సా.శ.పూ) 2450 నాటికి వీరి రాజకీయ ఆధిక్యత ముగింపునకు వచ్చినది.

అక్కాడియన్లు (The Akkadians)

క్రీ.పూ. (సా.శ.పూ) 2450 – 2250 వరకు అక్కాడియన్లు సుమేరియాలో ఆధిక్యతను చలాయించిరి. అక్కాడియన్లలో సర్గాన్ ప్రఖ్యాతిగాంచిన పరిపాలకుడు. అతని వారసులు (క్రీ.పూ. (సా.శ.పూ) 2334 –2218) వంద సంవత్సరములకుపైగా మెసపొటోమియాను పరిపాలించిరి. అక్కాడియన్ల క్యూనిఫారమ్ లిపి సింధూనాగరికత గురించి ప్రస్తావించినది. అక్కాడియన్ రాజు సర్గాన్ (క్రీ.పూ. (సా.శ.పూ) 2334 – 2279) లిఖిత ఆధారాల ప్రకారము మెలుహ్హా మాగన్, దిల్‌మన్ ప్రాంతముల నుండి వచ్చిన నౌకలు అక్కడ్ ఓడరేవులలో నిలిచినట్లు తెలియుచున్నది.

మీకు తెలుసా?

అక్కడ్ నగరము తరువాతి కాలములో బాబిలోనియాగా అవతరించినది. ఇది పశ్చిమ ఆసియాలో వ్యాపారము మరియు సాంస్కృతిక కేంద్రంగా విరాజిల్లినది.

బాబిలోనియన్లు (The Babylonians)

అమూరైట్స్ అని పిలువబడు యూదు ప్రజలు అరేబియా ఎడారులనుండి వచ్చి మెసపొటోమియానందు స్థిరపడిరి. వీరు బాబిలోన్ రాజధానిగా ఒక రాజ్యమును ఏర్పాటు చేసుకొన్నందువలన బాబిలోనియన్లుగా ప్రసిద్ధి చెందిరి. బాబిలోనియా రాజు హమ్మురాభి కాలంలో వారి

9th_History_Telugu_Unit_2.indd 23 16-08-2019 15:45:45

ఆధిపత్యం మెసపొటోమియా పశ్చిమప్రాంతము వరకు విస్తరించెను. దీనితోబాటు శక్తివంతమైన రాజ్యములైన 'ఉర్' (క్రీ.పూ. (సా.శ.పూ) 2112 – 2004 వరకు) బాబిలోన్ (క్రీ.పూ. (సా.శ.పూ) 1792 నుండి 1712 వరకు) ఏర్పడినవి. ప్రపంచములో మొదటి ఇతిహాస కథానాయకుడు గిల్‌గమేష్ ఒక సుమేరియా రాజుగా ఉండియుండవచ్చు. మొట్టమొదటి అమోరైట్ రాజవంశమునకు చెందిన బాబిలోనియా 6వ రాజైన హమ్మురాభి (క్రీ.పూ. (సా.శ.పూ) 1792 – 1750) గొప్ప చట్ట క్రోడీకరణకర్తగా ఖ్యాతిగడించెను.

అస్సీరియనులు (Assyrians)



లమాస్సు రాతిప్రతిమ

క్రీ.పూ. (సా.శ.పూ) 1000లో మెసపొటోమియాలో అస్సీరియా సామ్రాజ్యము రాజకీయముగా పటిష్టముగా ఉండెను. అస్సీరియా ప్రధాన దేవతామూర్తి 'అస్సూర్'కు పురోహితునిగా అస్సీరియా రాజులు వ్యవహరించిరి. అస్సీరియా ప్రభుత్వము చక్రవర్తి నియంత్రణలో నుండెను.

ఇతడు మాగాణముల పరిపాలనా వ్యవహారములు చూచుటకు గవర్నర్లను నియమించెను. అస్సీరియా రాజధాని 'అస్సూర్' నియో అస్సీరియన్ సామ్రాజ్యపు చక్రవర్తి అషుర్ బనిపాల్ (క్రీ.పూ. (సా.శ.పూ) 668 – 627) ప్రఖ్యాతి చెందిన పరిపాలకుడు. ఇతడు క్యూనీఫారమ్ లిపిలో వ్రాయబడిన గ్రంథములను పదిలపరచుటకు ఒక సుప్రసిద్ధ గ్రంథాలయమును నిర్వహించెను. అస్సీరియన్‌లు 'లమాస్సు' అను రక్షణ దేవతను పూజించిరి.



మెసపొటోమియా నందలి నగరములు

సమాజము, రాజ్యము మరియు పరిపాలన (Society,state and adminstration)

సుమేరియన్ నాగరికతయందు అనేక నగర రాజ్యములు ఉండినవి. ఒక అసాధారణ సుమేరియన్ నగరము చుట్టూ వ్యవసాయభూములుండెను. పటిష్టమైన సంరక్షణ గోడలు గల సుమేరియన్ నగరాల మధ్య జిగ్గురాత్ అను దేవాలయములుండెను. ఈ దేవాలయములు మతగురువుల ఆధీనములోనుండెను. మతగురువుల లేఖకులుల(Scribes) మరియు ప్రభువులు ప్రభుత్వములో భాగస్వాములైయుండిరి.

పాలకులు మరియు మతగురువులు సమాజములో ఉన్నత స్థానమును ఆక్రమించిరి. పరిపాలకుడే మతాధిపతిగా వ్యవహరించెను. లేఖకులు, వర్తకులు మరియు చేతివృత్తులవారు తరువాత స్థానమునుపొందిరి. లేఖకులు పన్నుల లెక్కలను నిర్వర్తించిరి. మతగురువులు పన్నులను వసూలుచేసిరి. పన్నుల రూపంలో వసూలు చేసిన వస్తువులను నిల్వచేయు గిడ్డంగులుగా దేవాలయములను ఉపయోగించుకొనిరి. ప్రభుత్వ నిర్వహణ కొరకు సభలు ఏర్పాటు చేయబడినవి. పంటలు పండించుటకు అనుకూలమైన భూములు అన్నియు రాజు మరియు ఉన్నత స్థాయి ప్రజల ఆధీనములోనుండెను. మెసపొటోమియా నాగరికత ప్రారంభములో దేవాలయములకు బానిసలుగా నుండిన వ్యవసాయదారులు తరువాత స్వతంత్రులైరి. ప్రజలందరు నగరములో నివసించుటకు అనుమతి లేకుండెను.



ఉర్‌లోని జిగ్గురాత్ దేవాలయము

మీకు తెలుసా?

చరిత్రలో మొట్టమొదటి సైనిక శక్తి కలిగిన సామ్రాజ్యము అస్సీరియన్ సామ్రాజ్యము. వారు ఇనుప సాంకేతికతను సమర్థవంతముగా ఉపయోగించడం వలన గొప్ప సైనిక శక్తిగా ఉద్భవించారు.

9th_History_Telugu_Unit_2.indd 24 16-08-2019 15:45:46

ఆహారము మరియు వ్యవసాయము (Food and agriculture)

మెసపొటోమియన్ల ముఖ్య వృత్తి వ్యవసాయము. వీరు వ్యవసాయము కొరకు నీటి లభ్యతను బట్టి నీటిపారుదల వ్యవస్థలను అభివృద్ధిచేసిరి. వ్యవసాయసాగులో గోధుమ, బార్లీ, ఉల్లి, నూల్‌కోల్, ద్రాక్ష, ఆపిల్ మరియు ఖర్జూరము మొ॥ పంటలను సాగుచేసిరి. పశువులు, గొర్రెలు, మేకలను పెంచిరి. చేపలు వీరి ఆహారములో ఒక భాగమైయుండెను.

వర్తకము మరియు వస్తుమార్పిడి (Trade and Exchange)

వర్తకము మెసపొటోమియా సమాజములో ఒక ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపము. మట్టికుండలు, చేతివృత్తుల వారి ఉత్పత్తుల వస్తుమార్పిడికి వర్తకులు సహాయపడిరి. వీరు పశ్చిమమున సిరియా, ఆసియా మైనరు మరియు తూర్పున ఇరాను మరియు సింధూలోయ నాగరికతలతో వర్తకము చేసిరి. వీరు వర్తకము కోసం సముద్రములపై నౌకలలో ప్రయాణించిరి. దేవాలయములు బ్యాంకరులుగా వ్యవహరించాయి. సొంత ఖాతాలలో ఋణాలు ఇచ్చినవి. వడ్డీతోను మరియు వడ్డీలేకుండా ఋణాలు ఇవ్వడం మరియు తిరిగి చెల్లించుకోవడం మొదలగు అంశములు మెసపొటోమియా లిఖిత ఆధారముల ద్వారా తెలియుచున్నది. ఋణాలకు వడ్డీ చెల్లించడం గురించి బహుశా ఇది మొట్టమొదటి లిఖిత ఆధారమైయుండి ఉండవచ్చును.

నగరములు మరియు నగర ప్రణాళిక (Cities And Town planning)

మెసపొటోమియా నగర గోడలు బంకమట్టి మరియు కాల్చిన ఇటుకలతో నిర్మించి, తలుపులను ఏర్పాటుచేసియుండిరి. కొంతమంది ప్రజలు నగరానికి వెలుపల పూరిగుడిసెలలో నివసించిరి. నగర మధ్యభాగములో వేదికపై జిగ్గురాత్ అను దేవాలయములు నిర్మించిరి. ఇవి నిటారు పిరమిడ్ల వలె శిఖరము పైకెక్కుటకు మెట్లను అమర్చినట్లు కనిపించును. దేవాలయము చుట్టూ ఆచారవ్యవహారాలకుగాను ప్రాంగణాలను; స్త్రీ మరియు పురుష మతగురువులు, సమాధులు మరియు పూజారులకు మందిరాలు, భోజనశాలలు, సమావేశ మందిరాలు, శిక్షణా మందిరములు, ధాన్యముల నిల్వ గృహములు మరియు పరిపాలనా నిర్వహణ భవనాలు ఉండినవి.

మతము (Religion)

సుమేరియా ప్రజలు బహుదేవతా ఆరాధనను అనుసరించిరి. సుమేరియన్లు ఈజిప్టువారి వలె మరణము తరువాత పునర్జన్మ నమ్మకమునకు అధిక ప్రాధాన్యతను ఇవ్వలేదు. కావున, ఈజిప్టువారివలె సుమేరియన్ ప్రజలు పిరమిడ్లను నిర్మించలేదు. సుమేరియనులు గాలి మరియు ఆకాశ దేవత అగు ఎన్‌లిల్‌ను పూజించిరి. ఎన్‌లిల్ దేవతారాధ్య ప్రధానకేంద్రం నిప్పూర్‌లో ఉండినవి. నిన్‌లిల్ ధాన్యమునకు సంబంధించిన స్త్రీ దేవత. బాబిలోనియన్లు మర్థక్ అను దేవుడిని పూజించిరి. అస్సీరియనుల స్త్రీదేవత 'అషుర్ ఇస్తార్' ప్రేమ మరియు శక్తికి మూలము. సముద్ర దేవుడు 'టియోమెట్' మరియు పాపములకు దేవుడు చంద్రుడు. భూమిపై రాజులను దైవాంశసంభూతులుగా అభిప్రాయపడిరి. మెసపొటోమియనులు అనేక కల్పిత పురాణ-ఇతిహాసములను రూపొందించిరి. వీటిలో ఒకటైన 'గిల్‌గమేష్' ఇప్పటికీ ప్రఖ్యాతి గాంచిన ఇతిహాసము. ఇది క్యూనీఫారమ్ లిపిలో వ్రాయబడినది. ఇందులో కూడా బైబిల్‌లో చెప్పబడిన నోహస్ (Noah's Ark) మరియు ఇతర హిందూ పురాణాల్లో ప్రస్తావించినట్లు ప్రపంచ ప్రళయమును గురించి ఒక కల్పిత కథ ఉన్నది.

హమ్మురాభి యొక్క చట్ట క్రోడీకరణ (Hammurabis Law Code)

హమ్మురాభి చట్టక్రోడీకరణ వివిధ నేరాలకు సంబంధించి చట్టాలను పొందుపరచిన ఒక ముఖ్యమైన లిఖిత శాసనం. ఇది కుటుంబ హక్కులు, వర్తకము, బానిసత్వము, పన్నులు మరియు వేతనాలకు సంబంధించిన 282 నిబంధనలను కలిగియున్నది. ఇది ఒక రాయిపై చెక్కబడినది. ఇందులో సూర్యదేవుడు 'షమాస్' నుంచి చట్టక్రోడీకరణను హమ్మురాభి స్వీకరించినట్లుగా చిత్రీకరించబడినది. ప్రతీకార న్యాయసూత్రాల ఆధారంగా పాత చట్టాలను సంగ్రహించేసి, కంటికి కన్ను మరియు పంటికి పన్ను అను సిద్ధాంతమును హమ్మురాభి క్రోడీకరణలో పొందుపరచిరి.



క్యూనిఫారం అక్షరలిపి కల్గిన మట్టి పలకలు

9th_History_Telugu_Unit_2.indd 25 16-08-2019 15:45:46

క్యూనిఫారమ్ సుమేరియనుల వ్రాత పద్ధతి (Cuniciform: The Sumerian writing system)

సుమేరియనుల వ్రాత పద్ధతిని క్యూనిఫారమ్ అని పిలుతురు. అక్షరము యొక్క ఆకారము చీలిక రూపంలో నుండుట వలన దీనిని క్యూనీఫారమ్ అని పిలుచుచున్నారు. ఈ లిపి సుమారు క్రీ.పూ. (సా.శ.పూ) 3000 సం॥ ప్రారంభములో ఏర్పడినది. ఈ లిపి ప్రపంచములో అత్యంత ప్రాచీన లిపులలో ఒకటిగా పరిగణించబడుచున్నది. క్యూనిఫారమ్ లిపితో రచించిన ఇతిహాస గ్రంథము 'గిల్‌గమేష్'. వారు ఈ లిపిని వాణిజ్యలావాదేవీలు మరియు లేఖలు, కథారచనలకోసం ఉపయోగించిరి. మట్టి పలకలపై సుమేరియనుల నాగరికతలకు సంబంధించిన సమాచారము పొందుపరచబడినది.

కళ (Art)

మెసపొటోమియా కళ యందు రాతి మరియు బంకమట్టితో చేయబడిన శిల్పములు కలవు. మెసపొటోమియా కాలమునాటి కొన్ని శిల్పములు మరియు చిత్రలేఖనం ఇప్పటికీ చూడవచ్చును. మెసపొటోమియా శిల్పాలలో మేకలు, పొట్టేలు, ఎద్దులు మరియు సింహములు వంటి జంతువులు విరివిగా కనిపిస్తాయి. మనిషి తల ఉన్న సింహము మరియు ఎద్దులు కళలయందు కనిపించును. అస్సీరియా మరియు బాబిలోనియా సామ్రాజ్యపు కాలములో బ్రహ్మాండమైన శిల్పాలు రూపొందించబడినవి.



దక్షిణ ఇరాక్‌లోని టెల్లో నందలి గొఱ్ఱెలు మరియు మేకల సంఖ్యలను తెలిపే బంకమట్టి పలకము

విజ్ఞానశాస్త్రము (Science)

మెసపొటోమియన్లు గణితం, ఖగోళశాస్త్రం మరియు వైద్యశాస్త్రంలో రాణించిరి. వారు గుణకారం, విభజన మరియు క్యూబిక్ (ఘనమూలీయ) సమీకరణముల వంటి భావనలను రూపొందించిరి. వీరు 60 ఆధారంగా సంఖ్యాపద్ధతిని కనుగొనిరి. దీని ద్వారానే 60 నిమిషములు ఒక గంట, 24 గంటలు ఒక రోజు మరియు 360^0 లతో ఒక వర్తులాకారమును రూపొందించారు. సుమేరియన్ క్యాలెండరులో ఒక వారమునకు 7రోజులు పొందుపరచిరి. వీరి యొక్క సంఖ్యాపద్ధతిలో స్థానవిలువలు గలవు. వీరు నీటి గడియారము, చంద్రుని కదలిక ఆధారముగా చంద్రమాన క్యాలెండరును రూపొందించిరి. వీరు వైశాల్యము మరియు ఘనవస్తువుల కొలతల పద్ధతులను అభివృద్ధి పరచిరి. వీరు అధునాతన తూకములు మరియు కొలతల వ్యవస్థలను కూడా అభివృద్ధిచేసిరి.

చంద్రమాన క్యాలెండరును 12నెలలుగా రూపొందించిరి. వీరి ఆలోచనలు గ్రీకు

లిపి అభివృద్ధి

మానవ చరిత్రలో లిపి అభివృద్ధి ఒక మైలురాయి. క్రీ.పూ. (సా.శ.పూ) 4000 సం॥ చివరిదశలో సుమేరియాలో లిఖిత పద్ధతి రూపొందినది. హైరోగ్లైఫల్ అను ఈజిప్ట్ లిఖిత పద్ధతి క్రీ.పూ. (సా.శ.పూ) 3000సం॥కు ప్రారంభ దశలో రూపొందించబడినది. అదే సమయములో హరప్పా ప్రజలు ఒక వ్రాత పద్ధతిని అనుసరించిరి. కాని ఈ లిపి ఇంకనూ చదివి అర్థము చేసుకొనుటకు వీలుకాకున్నది. చైనీయుల నాగరికత ప్రారంభమునుండే తన కంటూ ఒక వ్రాతపద్ధతిని రూపొందించుకొన్నది.



క్యూనిఫారమ్ లిపి

9th_History_Telugu_Unit_2.indd 26 16-08-2019 15:45:47

ఖగోళశాస్త్రమును ప్రభావితం చేసినది. వీరు ఒక వైద్యవిధానమును కూడా అభివృద్ధిచేసిరి. క్రీ.పూ. (సా.శ.పూ) 11వ శతాబ్దములో బాబిలోనియాకు చెందిన డయాగ్నోస్టిక్ హ్యాండ్‌బుక్ (వ్యాధిని గుర్తించు చేతి పుస్తకం) వ్యాధి లక్షణాలు మరియు రాబోవు వ్యాధులను ముందుగానే సూచించుచున్నది. ఇది మూలికలు మరియు ఖనిజధాతువులపై వారికిగల వైజ్ఞానిక పరిజ్ఞానమును తెలియజేయుచున్నది.

మెసపొటోమియా నాగరికత సేవలు

- కుమ్మరి చక్రం ఆవిష్కరణ సుమేరియన్ల ఘనత.
- వారు 360 రోజుల క్యాలెండరు విధానమును అభివృద్ధిచేసిరి. వృత్తాన్ని 360 యూనిట్లుగా విభజించిరి.
- క్యూనిఫారమ్ వ్రాత పద్ధతి వీరి రూపకల్పన.
- హమ్మురాభి రూపొందించిన న్యాయ నియమావళి క్రోడీకరణ మెసపొటోమియన్ల వారసత్వ సంపద.

2.4 చైనా నాగరికత (The Chinese Civilisations)

చైనాలో రెండు ప్రధాన నదులు కలవు. ఇందులో ఒకటి హొయాంగ్‌హొనది (పసుపునది) మరియొకటి యాంగ్‌స్టికియాంగ్ నది. పసుపునది తరచుగా తన ప్రవాహ దిశను మార్చుకొని వరదలు సృష్టించుట వలన దీనిని "చైనా దుఃఖదాయిని" అని పిలుతురు.

చైనాలో చరిత్ర పూర్వయుగపు పెకింగ్‌మాన్ (7,00,000 మరియు 2,00,000) మరియు యాన్‌మౌమాన్" మానవుల ఆధారములు లభించినవి. క్రీ.పూ. (సా.శ.పూ) 4500 మరియు 3750 ల మధ్య చైనాలో నవీన శిలాయుగపు మానవ సమూహములు జీవించినట్లు తెలియుచున్నది. పసుపు నది మరియు యాంగ్‌స్టీలోయా ప్రాంతమైన హెనన్‌ప్రావిన్సు నందు నవీనశిలాయుగపు గ్రామములు వుండినట్లు ఆధారములు లభించినవి. చైనాలో అనేక నగర రాజ్యములు వుండినవి. కాలక్రమములో ఈ రాజ్యములన్నియు ఒక మహాసామ్రాజ్యములో కలిసిపోయినవి.

రాజకీయ అమరిక మరియు చక్రవర్తులు

షిహువాంగ్ టి (క్విన్-షి-హువాంగ్ అనగా మొదటి చక్రవర్తి అని అర్థము) క్విన్ (చిన్) వంశమును స్థాపించెను. ఈ చక్రవర్తికి స్వర్గములో పుత్రుడు (సన్ ఆఫ్ హెవన్)అనే బిరుదుకలదు. ఇతడు చైనా మొట్టమొదటి చక్రవర్తిగా పరిగణించబడెను. చైనాలో క్రీ.శ. (సా.శ) 221



చైనా నాగరికత పటము

9th_History_Telugu_Unit_2.indd 27 16-08-2019 15:45:47

నుండి 206 వరకు సామ్రాజ్యశకము అని తెలియుచున్నది. ఇతడు చైనాకు సమీపంలో గల ప్రాంతాలు మరియు చిన్న రాజ్యాలను జయించి పెద్ద సామ్రాజ్యమును స్థాపించి క్రీ.శ (సా.శ.పూ) 212 వరకు పరిపాలించెను. ఇతడు భూస్వాముల ప్రాంతములను జయించి బలమైన సామ్రాజ్యమును స్థాపించెను. చైనానంతయు ఒకే రాజ్యముగా మార్చిన ఘనత ఇతనిదే. షి హువాంగ్ టి, పలు రాజ్యముల కోటగోడలు కూల్చివేసి దేశదిమ్మరులైన సంచార జాతి ప్రజలనుండి దేశమును రక్షించుట కొరకు చైనా మహాకుడ్యము (Great wall of China) నిర్మించెను. సామ్రాజ్య సమైక్యత సాధనకొరకు రాజ్యము నలుమూలలనుండి రహదారులను నిర్మాణము చేసెను.

హన్ సామ్రాజ్యము (క్రీ.శ.(సా.శ) 206-220) (The Han Empire)

హన్ సామ్రాజ్య కాల చరిత్రకు సంబంధించిన లిఖిత ఆధారములు చైనాలో లభించినవి. హన్ చక్రవర్తులలో ప్రఖ్యాతిగాంచిన వు-టి (Hun wu the great క్రీ.పూ. 141 నుండి87 వరకు) సామ్రాజ్యమును విస్తరించి నీటి పారుదల కొరకు చెరువులు నిర్మించడమే కాకుండా అనేక ప్రజా సంబంధమైన సౌకర్యములు కల్పించెను. ఇతడు క్రీ.పూ. (సా.శ.పూ) 138లో జాంగ్‌క్వియాన్‌ను పశ్చిమదేశములకు దూతగా పంపెను.క్రీ.పూ. (సా.శ.పూ) 130 లో సిల్క్ రహదారుల నిర్మాణమును ప్రారంభించి వ్యాపార కార్యకలాపములను ప్రోత్సహించెను.

సిల్క్ రహదారుల నిర్మాణము మరియు వాణిజ్య సంబంధాల ఫలితముగా చైనా చక్రవర్తి ఝూంగ్ (క్రీ.శ (సా.శ) 75 -88) పాలనాకాలంలో చైనా విస్తృతమైన ప్రయోజనములను పొందినది. క్రీ.శ (సా.శ) 166లో రోమన్ చక్రవర్తి మార్కస్ ఆరేలియస్ (Marcus Aurelius) కాలంలో రోమనులచే చైనీయులు పట్టు పరిశ్రమపై మిక్కిలి ఆసక్తిని కలిగియుండిరి. చైనాలో పట్టు పరిశ్రమ కొంతభాగము తమిళనాడు ఓడరేవుల ద్వారా రోమనుకు చేరవేయబడినది.

తత్త్వము మరియు సాహిత్యము (Philosophy and Literature)

లావోట్సే, కన్ఫ్యూషియస్, మెన్షియస్, మోటి (మోట్జు) మరియు టావోచిన్ (క్రీ.శ (సా.శ) 365-427) వంటి చైనా

టెర్రాకోట సైన్యము (The Terracotta Army)

చైనాలో పెద్ద మొత్తములో టెర్రాకోట యుద్ధవీరుల ప్రతిమలు బైలుపడినవి. ఇది టెర్రాకోట సైనిక శక్తిని సూచించుచున్నది. చైనా మొట్టమొదటి రాజైన క్విన్‌షిహువాంగ్ సైన్యమునకు సాక్ష్యముగా నిలిచియున్నది. వీటిని క్రీ.పూ. 210-209 మధ్యకాలములో రాజుతో పాటు సమాధి చేసినట్లు తెలియుచున్నది. ఇది సాంఘి ప్రావిన్సులో షియాన్ అను గ్రామమునకు ఈశాన్య భాగమున 35కి.మీ. దూరములోనున్న లిషాన్ పర్వత పాద ప్రాంతమునకు ఉత్తరభాగములో రాజు సమాధితోపాటు లభ్యమయినది.



టెర్రాకోట సైన్యము – చైనా

కవులు మరియు తత్త్వవేత్తలు చైనా నాగరికతాభివృద్ధికి ముఖ్యభూమిక పోషించిరి. చైనా యుద్ధవ్యూహకర్త (సన్‌ట్జు) యుద్ధకళ (Art of war) అను గ్రంథమును రచించెను. (The Spring and Autumn Annals) వసంతకాలం మరియు శరదృతుకాలపు వార్షిక సంఘటనలు చైనా దీర్ఘకాలిక అధికారపూర్వక గ్రంథముగా అంగీకరించబడినది. పసుపు చక్రవర్తి రచించిన 'వైద్య ప్రామాణిక సూత్రము' Cannon of Medicine అను గ్రంథము చైనా యొక్క ప్రాచీన వైద్య గ్రంథముగా పరిగణించబడినది. ఇది హన్‌వంశకాలంలో క్రోడీకరించబడినది. లావోట్జ్ (క్రీ.పూ. (సా.శ.పూ) 604-521) రాజ్యవంశంలో ప్రాచీన దస్తావేజుల భద్రతకు రక్షకుడిగా వుండెను. ఇతడు 'టావోయిజం'ను స్థాపించెను. కోరికలు దుఃఖమునకు కారణమని ఇతడు భోదించెను.



కన్ఫ్యూషియస్

9th_History_Telugu_Unit_2.indd 28 16-08-2019 15:45:48

చైనా తత్వవేత్తలలో కన్ఫ్యూషియస్ (క్రీ.పూ. (సా.శ.పూ) 551-490) సుప్రసిద్ధుడు. ఇతడు ఒక గొప్ప రాజకీయ సంస్కర్త. కుంగ్‌నాయకుడు (Kung the Master) అని అతని పేరుకు అర్థము. ఇతడు వ్యక్తిగత జీవితమును సంస్కరించినట్లు అయితే వారి కుటుంబమును క్రమబద్ధీకరించవచ్చును. ఒక కుటుంబమును క్రమబద్ధీకరించినట్లయితే ఒక దేశమును క్రమబద్ధీకరించవచ్చునని అతను చెప్పెను.

మెన్సియస్ (క్రీ.పూ. (సా.శ.పూ) 372-289) ప్రఖ్యాతిగాంచిన మరియొక చైనా తత్వజ్ఞాని. ఇతను చైనా అంతటా ప్రయాణించి పరిపాలకులకు తన సలహానందించెను.

చైనీయుల లిపి (Chinese Script)

ప్రాచీన కాలములోనే చైనీయులు ఒక వ్రాత పద్ధతిని రూపొందించిరి. ప్రారంభకాలంలో అది చిత్రలిపి పద్ధతిగా ఉండెను. తరువాత చిహ్నముల పద్ధతిగా మారెను.



ఎముకలపై కనిపించు చైనా లిపి

చైనా నాగరికత సేవలు

- వ్రాత పద్ధతిలో పురోగతి
- కాగితము కనుగొనుట
- పట్టు రహదారుల ప్రారంభము
- తుపాకీ మందు కనుగొనుట

2.5 సింధూనాగరికత (Indus Civilisation)

సింధూనాగరికతను హరప్పా నాగరికత అని కూడా పిలుస్తారు. ఈ నాగరికత భారతదేశము మరియు పాకిస్తానులో సుమారు 1.5 మిలియన్ల చ.కి.మీ. వరకు విస్తరించియున్నది. పశ్చిమ పాకిస్తాన్ ఇరాన్ సరిహద్దులోనున్న సుట్కాన్‌జన్‌డోర్ (Sutkagen-dor) ఉత్తరమున షోర్టుగై (ఆఫ్ఘనిస్తాన్) తూర్పున ఆలంఘీర్‌పూర్ (భారతదేశములోని ఉత్తరప్రదేశ్) దక్షిణమున డైమైబాద్ (భారతదేశంలోని మహారాష్ట్ర ప్రాంతం) సరిహద్దులుగా హరప్పా సంస్కృతి వెలసిల్లినది. ఈ నాగరికత ప్రధానంగా గుజరాత్, రాజస్థాన్, హర్యానా మరియు పాకిస్తాన్ ప్రాంతములలో విస్తరించబడియున్నది.

ప్రణాళికాబద్ధమైన నగరములు (నగర ప్రణాళిక) (Planned Towns)

హరప్పా (పంజాబ్-పాకిస్తాన్) మొహంజొదారో (సింధ్-పాకిస్తాన్) డోలవీర (గుజరాత్-భారతదేశము) ,కాలిబంగన్ (రాజస్థాన్-భారతదేశము), లోథాల్ (గుజరాత్-భారతదేశము), బనవాలి (రాజస్థాన్ -భారతదేశము) రాకీగర్హి (హర్యానా-భారతదేశము) సూర్‌కొటడ (గుజరాత్-భారతదేశము) మొ॥నవి సింధూనాగరికతలోని ముఖ్యమైన నగరాలు. హరప్పా నాగరికతలో కోటలు, ప్రణాళికాబద్ధమైన వీధులు, రహదారులు, మురుకి నీటి కాలువలు మొదలగువాటిని చూడవచ్చును హరప్పా ప్రజలు పచ్చి ఇటుకలు మరియు కాల్చిన ఇటుకలను, రాళ్ళను కట్టడ నిర్మాణమునకు ఉపయోగించిరి. నగర ప్రణాళిక అంతయూ పౌరసంబంధాల యంత్రాగం నియంత్రణలోనుండెను.



గొప్ప స్నాన వాటిక

కొన్ని ఇండ్లు మాత్రమే ఒకటికంటే ఎక్కువ అంతస్థులు కలిగియుండెను. మొహంజోధారోలోని గొప్ప స్నాన వాటిక ఒక సుప్రసిద్ధ నిర్మాణము. స్నానవాటిక చుట్టూ అనేక గదుల నిర్మాణము చేయబడెను. త్రవ్వకాలలో ధాన్యాగారంవంటి నిర్మాణములు బయల్పడినవి. హరప్పాలోని ప్రభుత్వ అమరిక లేక రాజ్య స్వభావమును గురించిన వివరములు తెలియరాలేదు. కాని వీరు ప్రాచీన నగర రాజ్యం వంటి ఒక రాజకీయ వ్యవస్థను కలిగియున్నట్లు తెలియుచున్నది. మొహంజోధారాలో బయల్పడిన పురుష ప్రతిమలను మతగురువులుగా భావించిరి. కాని ఇది సరియైనదని నిర్ధారించుటకు వీలుకాకున్నది.

ధాన్యాగారముగా గుర్తింపబడిన నిర్మాణమును పురావస్తు శాస్త్రవేత్తలు నిర్ధారించిరి.

9th_History_Telugu_Unit_2.indd 29 16-08-2019 15:45:48


చైనా
ఆఫ్ఘనిస్తాన్
ఇరాన్
పాకిస్తాన్
ఇండియా
హరప్పా
మొహంజొదారో
రాఖి గర్హి
గన్వేరి వాలా
ఉ
ప
తూ
ద
యూలూర్
కావేరి
పాండియర్
పాండి
కొర్మై
చేరన్
పొదినే
పోర్తమిళ్
మోశి
పనై
తముల్
కుదం
నల్లి
తొండి
కుంద్రు
అమూర్
కాంచి
కుట్ట
వేన్
కకురో
కండిర్
వంజి
కొంగర్
పాండియేత్
కుర్మా
కచ్చి
పన్ని
పొత్తి
కుట్టువన్ నలా
ఉదియన్
కొంగ్
కిల్లి
సెలియన్‌వాలా
సేరన్‌వాలి
వల్లర్
కుర్మై
కుదం
మజై
కుర్మై
కుర్మై
కుర్మ

లోహము, పనిముట్లు మరియు ఆయుధములు (Metal, Tools and Weapons)

హరప్పా ప్రజలు చెర్ట్ బ్లేడ్లు (Chert blades) రాగి వస్తువులు, ఎముకలు మరియు ఏనుగు దంతముల పనిముట్లను ఉపయోగించిరి. వీరికి ఇనుమును గురించి పరిజ్ఞానములేదు. వీరు కంచుతో చేయబడిన వాడి మొనకలిగిన పరికరము, ఉలులు, సూదులు, చేపల గాలములు, క్షవరము చేసుకొను కత్తులు, తూకపు త్రాసులు, అద్దములు, కాటుకరాయి వంటి పనిముట్లు మరియు ఉపకరణములను ఉపయోగించిరి. రోహ్రి రాగితో తయారుచేసిన బాణములు, ఈటెలు, ఉలి, గొడ్డలి మొదలైనవాటిని హరప్పనులు ఉపయోగించిరి. మొహంజోధారోలో లభించిన కంచు విగ్రహము ద్వారా వారికి లక్క (Wax) కరగదీసి అచ్చులుపోసి విగ్రహమును తయారుచేయు నైపుణ్యము కలదని తెలియుచున్నది.

రోహ్రి చెర్ట్ (Rohri chert)

పాకిస్తాన్‌లోని రోహ్రి నుండి సేకరించబడిన చెర్ట్ అను ముడిపదార్థములను రోహ్రి చెర్ట్ అనిరి. దీనిని బ్లేడ్లు, తయారీకి హరప్పా ప్రజలు ఉపయోగించిరి. వీరు రాతి మరియు కంచుతో పనిముట్లు తయారుచేసి ఉపయోగించిరి.



రోహ్రిచెర్ట్ బ్లేడులు – గుజరాత్‌లోని షికర్పూర్ హరప్పా ప్రాంతము

వస్త్రములు మరియు ఆభరణములు (Textiles and Ornaments)

హరప్పా సంస్కృతి ప్రజలు లోహము మరియు రాతితో తయారుచేయబడిన ఆభరణములను అలంకరించుకొనిరి. వారు ప్రత్తి మరియు పట్టు గురించిన పరిజ్ఞానమును కలిగియుండిరి. ఎరుపు రంగు రాయి, రాగి మరియు బంగారముతో ఆభరణములు తయారుచేసిరి. పింగాణి, రాతి మరియు గవ్వలతో తయారుచేసిన గాజులను ఉపయోగించిరి. వీటిలో కొన్నింటి నమూనాలను హర్పనులు మెసపొటోమియాకు ఎగుమతిచేసిరి.

వర్తకము మరియు వస్తు మార్పిడి (Trade and Exchange)

హరప్పా ప్రజలకు మెసపొటోమియా ప్రజలతో మంచి వర్తక సంబంధములుండినవి. పశ్చిమ ఆసియా ప్రాంతమైన ఓమన్, బహరైన్, ఇరాక్ మరియు ఇరాన్‌లలో హరప్పా కాలం నాటి ముద్రలు (seals) లభ్యమైనవి. క్యూనిఫారమ్ శాసనములు మెసపొటోమియనులకు, హరప్పనులకు మధ్యనున్న వ్యాపారసంబంధాలను తెలుపుచున్నది. క్యూనిఫారమ్ శాసన లిపిలో కనిపించు మెలుహ్హా (Meluha) చిహ్నము సింధూ ప్రాంతమునకు సంబంధించినదిగా భావించుచున్నారు.



సింధు నాగరికత ఆభరణాలు

తూకములు మరియు కొలతలు (Weight and Measures)

హరప్పా ప్రజలు సక్రమైన తూకములు మరియు కొలతల పద్ధతులను అభివృద్ధి చేసిరి. వ్యాపార సంబంధాలు కొనసాగించునందున వారికి క్రమబద్ధమైన ప్రమాణిక కొలతలు అవసరమైయుండెను. హరప్పా నాగరికతా ప్రాంతములలో ఘనాకార 'చెర్ట్' తూనిక రాళ్ళు దొరికినవి. రాగి తట్టల త్రాసులు లభ్యమైనవి. ఈ తూనిక పద్ధతులు వారి తూనికల లెక్కింపు పరిజ్ఞానమును తెలియజేస్తున్నది. తూనికల నిష్పత్తిని రెండింతలు అనగా 1:2, 4:8, 16:32 అని తెలిపిరి.



హరప్పా నాగరికత – తూనికరాళ్ళు

9th_History_Telugu_Unit_2.indd 31 16-08-2019 15:45:50



రాగి త్రాసు, మొహంజోదారో

ముద్రలు మరియు ముద్రాక్షర లిపి (Seals, Sealings and Scripts)



అక్షరలిపి కల్గిన ముద్ర

హరప్పా సంస్కృతి ప్రాంతములలో సురగరాయి (Steatite), రాగి, టెర్రకోట మరియు ఏనుగు దంతాలతో చేయబడిన ముద్రలు బయల్పడినవి. వీరు దీనిని వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగించిరి. హరప్పా ప్రజల లిపిని చదువుటకు ఇప్పటి వరకు వీలుకాకున్నది. హరప్పా ప్రాంతములో సుమారు 5000 లిఖిత అక్షర లిపి భాగాలను కనుగొనిరి. ఈ లిపి ద్రావిడ భాషా లిపిగా నిర్ధారించిరి.



కాల్చిన మట్టి బొ

కళలు మరియు వినోదము (Arts and Amusement)



మతగురువు/రాజు చిత్రం – మొహంజోదారో

హరప్పా ప్రాంతములలో లభించిన టెర్రకోట మట్టి బొమ్మలు, చిన్న శిల్పములు, మట్టి పాత్రలపై చిత్రీకరించిన చిత్రలేఖనలు మరియు కంచు ప్రతిమలు వారి కళానైపుణ్యమునకు నిదర్శనములు. నురుగురాతి (Steatite) తో చేయబడిన మతగురువు మరియు కంచుతో తయారుచేయబడిన నాట్యకత్తెల శిల్పాలు (ఈ రెండు మొహంజోదారోలో లభ్యమైనవి) హరప్పా, మొహంజోధారో మరియు డోలవీరాలో లభ్యమైన రాతిశిల్పాలు. ముఖ్యమైన కళాఖండాలు, బండి బొమ్మలు, గిలకలు మరియు ఒంటికాల ఆట వంటి టెర్రాకోట ఆట బొమ్మలు హరప్పా ప్రజలకు వినోదముపై గల ఆసక్తిని తెలుపుచున్నది.



నాట్యకత్తెల కంచు ప్రతిమలు – మొహంజోదారో

మతము (Religion)

సింధూ ప్రజలు ప్రకృతితో సహసంబంధమును కలిగియుండిరి. వీరు రావి చెట్టును పూజించిరి. కొన్ని టెర్రాకోట మట్టిబొమ్మలు మాతృదేవతా మూర్తులును పోలియున్నవి. కాలిభంగన్‌లో అగ్నిగుండములను గుర్తించిరి. సింధూ ప్రజలు మృతదేహములను పాతిపెట్టిరి. సమాధులను విస్తృతముగా నిర్మించి అంత్యక్రియలు నిర్వహించినట్లు ఆధారములు లభ్యమైనవి.

స్థానిక ప్రజలు మరియు వారి సంస్కృతి (Original Inhabitants and their Culture)

హరప్పా ప్రజల లిపిని అవగతంచేసుకొనుటకు వీలుకానందున హరప్పా నాగరికత రచయితలను గురించి పరిపూర్ణముగా తెలుసుకొనుటకు వీలుకాకున్నది. వారు ద్రావిడ భాషలలో సంభాషించినట్లు కొంతమంది విద్వాంసులు అభిప్రాయపడిరి. సింధూనాగరికత పతనం తరువాత హరప్పా ప్రజలు తూర్పు మరియు దక్షిణ దిశలవైపు పయనించినట్లు పురావస్తు ఆధారములు తెలుపుచున్నది. హరప్పా ప్రజలలో కొందరు భారతదేశములోని వివిధ ప్రాంతాలకు తరలి వెళ్ళినట్లు తెలియుచున్నది. కేవలం వీరి లిపిని అవగతం చేసుకొన్నప్పుడే దీనికి ఖచ్చితమైన సమాధానం దొరుకుతుంది.

9th_History_Telugu_Unit_2.indd 32 16-08-2019 15:45:50

సింధూ నాగరికతా ప్రజలలో ఒకటికన్నా అధికంగా సమూహములుండినవి. సింధూ ప్రాంతములో వ్యవసాయదారులు, పశుపోషకులు మరియు వేటాడి ఆహారమును సేకరించువారు వంటి పలు సమూహములు నివసించినవి. సింధూలోయ ప్రాంతములో పలు గ్రామములు మరియు పెద్ద పట్టణము ఉండినవి. మిశ్రమ జనజీవనం కనిపించెను.

సింధూలోయలో నాగరికతను ప్రాచీన హరప్పా నాగరికత క్రీ.పూ. (సా.శ.పూ) 3000 నుండి 2600 వరకు పరిణితి చెందిన హరప్పా నాగరికత అనగా చివరిదశ నాగరికత క్రీ.పూ. (సా.శ.పూ) 2600 నుండి 1900 వరకు విభజించిరి. చివరగా హరప్పా నాగరికత ఉనికి క్రీ.పూ. (సా.శ.పూ) 1700 వరకు కొనసాగివుండవచ్చును.

సింధూలోయ నాగరికత క్షీణత
(Decline of Indus Culture)

సుమారు క్రీ.పూ. (సా.శ.పూ) 1900 సం।ల నుండి సింధూలోయ నాగరికత క్షీణించుట ప్రారంభమయ్యెను. వాతావరణ మార్పులు, మెసపొటోమియాతో వ్యాపార పతనము, సింధూనది ప్రవాహం వలన మరదలు మరియు విదేశీదండయాత్ర సింధూనాగరికత క్షీణతకు కారణములై ఉండవచ్చును. తూర్పు మరియు దక్షిణదిశల వైపు ప్రజలు వలస వెళ్ళుట వలన కూడా ఈ నాగరికత పతనము చెందియుండవచ్చును. ఈ నాగరికత పూర్తిగా కనుమరుగుకాలేదు. ఇది గ్రామీణ సంస్కృతిగా కొనసాగినది.

సింధూ లిపి – విషయ సేకరణ

- హరప్పా ప్రజలకు లిపి మరియు వ్రాత కళ పరిచయం ఉండెను.
- ఈ లిపి అచ్చుపోసిన టెర్రకోట బొమ్మలపై, కుండలపై మరియు ముద్రణలలో కనుగొనబడినది.
- దీనిని ఇప్పటి వరకు అవగతం చేసుకొనుటకు వీలుకాకున్నది. సింధూ అక్షర లిపి చాలా చిన్నవిగా ఉన్నందున శాసనముల యొక్క సగటు పొడవు ఐదు సంకేతాలకన్నా తక్కువగా వున్నది.
- ఇది ద్విభాషా అక్షర లిపి లేకుండెను, (ఈజిప్ట మరియు గ్రీకు భాషలలో లభించబడిన రోసెట్టా శిలాశాసనం వంటిది).
- ఇందులో సాధారణంగా కుడి నుండి ఎడమకు వ్రాయబడినది.
- కంప్యూటరు విశ్లేషణ ఆధారంగా రష్యా పండితుడు యూరినోరోజాయ్, సింధూశాసనాలు, ద్రావిడ భాషా పదక్రమములో ఉన్నదని సూచించెను.
- సింధూ నాగరికత పై విస్తృతమైన పరిశోధన చేసిన పరిశోధకుడు ఐరావతం మహాదేవన్ ఇలా చెప్పెను. "ప్రాచీన ద్రావిడ మూలాలు గల హరప్పా భాష మరియు దక్షిణ భారతీయ ద్రావిడ భాషలు ఒకే విధముగానున్నదని నమ్ముటకు అవకాశమున్నది."
- మహాదేవన్ అభిప్రాయము ప్రకారము మయిలాడుదురై (తమిళనాడు)లో లభ్యమైన రాతి గొడ్డలిపై గల చిహ్నము సింధూలిపి చిహ్నమువలే నున్నది.
- 2007 మే, లో తమిళనాడు పురావస్తుశాఖ పూంబుహార్ సమీపంలోని మేలపెరుంపల్లం వద్ద కనుగొనబడిన కుండలపై గల బాణం తల చిహ్నములు మొహంజోదారో ముద్రలపై గల చిహ్నములను పోలియున్నది.
- పర్పోలా అభిప్రాయం ప్రకారం సింధూ లిపి సంకేతం ద్రావిడ ఏకాక్షర మూలాలను సూచిస్తుంది.





9th_History_Telugu_Unit_2.indd 33 16-08-2019 15:45:50

చిహ్నం	గుర్తింపు (పోలిక)	పఠన పద్ధతి	అర్థం	చిహ్నం	గుర్తింపు (పోలిక)	పఠన పద్ధతి	అర్థం
1. 	సగానికి + చేప	చేప	పచ్చనక్షత్రం (బుధుడు)	1. 	చేప	పచ్చని మీనం	1 చేప 2 నక్షత్రం
2. 	పైకప్పు + చేప	ముమ్మీనం	నల్లనక్షత్రం (శని)	2. 	3 + చేప	నిజ మీనం	మూడు నక్షత్రాలు (మృగశిరాలు)
3. 	మధ్య ఖాళీ+ చేప	ఆరు మీనములు	తెల్ల నక్షత్రం (వీనస్)	3. 	6 + చేప	వెండి మీనం	6 నక్షత్రాలు నక్షత్రచేప
4. 	చుక్కలు/చేప	ఏడు మీనములు	1. ఎర్రచేప గుండ్రటి చేప 2. ఎర్రనక్షత్రం (రోహిణి)	4. 	7 + చేప	తిలక మీనం	ఏడు నక్షత్రాలు సప్తర్షుల మండలం
చరిత్రకారుడు 'పర్పోలా' అభిప్రాయం ప్రకారం, సింధు ప్రజల అక్షర లిపి మూలంద్రావిడ భాషా లిపిని పోలియున్నది.							

సారాంశము

- నవీన శిలాయుగం తరువాత కంచు యుగకాలములో నాగరికత ఉద్భవించినది.
- ప్రణాళికబద్ధమైన నగరములలో ప్రజలు సుస్థిర జీవనమును ప్రారంభించిరి. వారు వాణిజ్యము మరియు వస్తు మార్పిడిల కార్యకలాపములను ప్రారంభించిరి. శాస్త్రసాంకేతిక రంగములు అభివృద్ధిచెందినది.
- నాగరికతలు సంక్లిష్ట సామాజిక వ్యవస్థలకు సహసంబంధమును కలిగియుండెను.
- ఈజిప్టు నాగరికత భవన నిర్మాణకళయందు విశిష్టతను కలిగియుండెను. పిరమిడ్లు వారి వాస్తుకళా నైపుణ్యమునకు నిదర్శనములు.
- మెసపొటోమియా నాగరికత క్యాలండరు మరియు ఖగోళశాస్త్రాభివృద్ధికి దోహదపడినది.
- చైనా నాగరికత, తత్త్వము మరియు ఆవిష్కరణల యందు ప్రముఖపాత్రను పోషించినది.
- సింధూలోయ నాగరికత నూతన సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించి పలురకములైన వస్తూత్పత్తికి సహకరించినది. ఇది పశ్చిమ ఆసియా దేశాలతో సాంస్కృతిక సంబంధాలను పెంపొందించినది.

9th_History_Telugu_Unit_2.indd 34 16-08-2019 15:45:50

మూల్యాంకనము

I. సరియైన సమాధానములిమ్ము

1. చిత్రములు ద్వారా పదాలు గుర్తించడానికి ఉపయోగించిన ప్రారంభ చిహ్నములు
   అ) లోగోగ్రాఫిక్
   ఆ) పిక్టోగ్రాఫిక్
   ఇ) ఐడియోగ్రాఫిక్
   ఈ) స్ట్రాటిగ్రాఫిక్

2. ప్రాచీన ఈజిప్టులో మృతదేహాలను పదిలపరచు ప్రక్రియ
   అ) శవపేటిక
   ఆ) హైక్సోస్
   ఇ) మమ్మిఫికేషన్
   ఈ) బహుదేవతారాధన

3. సుమేరియనుల ప్రాత పద్ధతి
   అ) ఫిక్టోగ్రాఫ్
   ఆ) పైరోగ్లైఫిక్
   ఇ) సోనోగ్రామ్
   ఈ) క్యూనీఫారమ్

4. హరప్పా ప్రజలకు తెలియనది
   అ) బంగారం మరియు ఏనుగు
   ఆ) గుఱ్ఱము మరియు ఇనుము
   ఇ) గొఱ్ఱెలు మరియు వెండి
   ఈ) ఎద్దు మరియు ప్లాటినం

5. సింధూ ప్రజలు మైనమును కరిగించు ప్రక్రియ ద్వారా రూపొందించిన కంచు ప్రతిమలు
   అ) జాడీ ఆ) మతగురువు – రాజు
   ఇ) నాట్యకత్తె ఈ) పక్షి

6. i) మెసపొటోమియా ప్రాచీన నాగరికత అక్కాడియనులకు చెందినది.
   ii) చైనీయులు "హైరోగ్లైఫిక్" లిపిని అభివృద్ధి చేసిరి.
   iii) యూప్రటీస్ మరియు టైగ్రిస్ నదులు మన్నారు అఖాతములో కలియుచున్నది.
   iv) బాబిలోనియారాజు హమ్మురాభి గొప్పన్యాయ నియమావళి రూపకర్త
   అ) (i) సరైనది ఆ) (i) మరియు (ii) సరైనది
   ఇ) (iii) సరైనది ఈ) (iv) సరైనది.

7. i) యాంగ్‌స్టీనదిని చైనా దుఖదాయిని అని పిలుతురు.
   ii) వు–టి (WU–Ti) చైనా మహాకుడ్యమును నిర్మించెను.
   iii) చైనీయులు తుపాకి మందును కనుగొనిరి.
   iv) ప్రాచీన ఇతిహాసముల ప్రకారం టావోయిజంను మెన్సియాస్ స్థాపించెను.
   అ) (i) సరైనది ఆ) (ii) సరైనది
   ఇ) (iii) సరైనది ఈ) (iii) మరియు (iv) సరైనది.

8. మెసపొటోమియా యందలి నాలుగు నాగరికతల సరియైన కాలక్రమానుగత వరుస ఏది?
   అ) సుమేరియన్లు–అస్సీరియన్లు – అక్కాడియన్లు –బాబిలోనియన్లు
   ఆ) బాబిలోనియన్లు–సుమేరియన్లు– అస్సీరియన్లు – అక్కాడియన్లు
   ఇ) సుమేరియన్లు– అక్కాడియన్లు– బాబిలోనియన్లు–అస్సీరియన్లు
   ఈ) బాబిలోనియన్లు–అస్సీరియన్లు – అక్కాడియన్లు–సుమేరియన్లు

9. కథనం (A): మెసపొటోమియా నారగకతలోని అస్సీరియన్లు సింధూనాగరికత సమకాలీకులు
   కారణము(R): అస్సీరియన్ పరిపాలకుని లిఖిత ఆధారములు మెలుహా నందలి నౌకలను సూచిస్తున్నాయు.
   అ) "A" మరియు "R" లు సరైనది. మరియు "R" ను "A" వివరించును.
   ఆ) A" మరియు "R" లు సరైనది. అయితే "R" ను "A" వివరించలేదు.
   ఇ) A" సరైనది కాదు అయితే "R" సరైనది.
   ఈ) A" మరియు "R" లు రెండునూ సరైనది కాదు.

II. ఖాళీలను పూరింపుము

1. మానవ శిరస్సు సింహపు శరీర ప్రతిమతో నుండు సున్నపు రాతి చిత్రం _____

9th_History_Telugu_Unit_2.indd 35 16-08-2019 15:45:50

2. ఈజిప్టు ప్రజల ప్రాచీన లిపిని _____ అందురు.
3. ప్రాచీన బాబిలోనియా నందు పలు నేరములకు సంబంధించిన న్యాయ సూత్రములను _____ తెలియచెప్పుచున్నది.
4. ఇతిహాసం ప్రకారం 'చౌ'రాజు _____ నాయకత్వంలో దస్తావేజులను సంరక్షించెను.
5. హరప్పా నాగరికత ప్రాంతములలో లభ్యమైన మట్టి పాత్రలపై నుండు _____ ఆకారముల చిత్రములు వారి కళానైపుణ్యములను తెలుపుచున్నది.

III. సరియైన వాక్యమును ఎన్నుకొనుము

1. అ) హరప్పాలోని గొప్ప స్నానవాటిక చుట్టూ అనేక గదులు చక్కగా నిర్మించబడినవి.

   ఆ) క్యూనీఫారమ్ శాసనములకు గిల్‌గమేష్ ఇతిహాసమునకు సంబంధమున్నది.

   ఇ) టెర్రాకోట ప్రతిమలను, రాతితో రూపొందించిన నాట్యకత్తె ప్రతిమలు ఈజిప్టియన్ల కళానైపుణ్యమును తెలుపుతున్నది.

   ఈ) మెసపొటోమియనులు సౌరమాన క్యాలెండరు పద్ధతిని రూపొందించిరి.

2. అ) ప్రాచీన ఈజిప్టు ప్రజలు 'అమోన్' ను దేవదేవునిగా అభిప్రాయపడిరి.

   ఆ) హరప్పా నగర ఆవరణలో దేవాలయములు గలవు.

   ఇ) ప్రాచీన మెసపొటోమియా నందు గొప్ప సింహిక (Sphinx) పిరమిడ్ ఆకారములో కనిపించు ఒక స్మారక చిహ్నం

   ఈ) మట్టిపాత్రల తయారీ చక్రము ఆవిష్కరణ ఈజిప్టియన్ల యొక్క ఘనత.

IV. జతపరచుము

1. ఫారో	–	ఒక రకమైన గడ్డి
2. పాపిరస్	–	భూమిపై మిక్కిలి ప్రాచీన రచనా కావ్యము
3. గొప్పన్యాయ రూపకర్త	–	మొహంజోదారో
4. గిల్‌గమేష్	–	హమ్మురాభి
5. గొప్ప స్నాన వాటిక	–	ఈజిప్టు రాజు

V. క్లుప్తముగా సమాధానములిమ్ము

1. ఈజిప్టు ప్రజలు కళలు మరియు భవన నిర్మాణములలో నైపుణ్యము గలవారు. వర్ణించుము.
2. జిగ్గురాటు యొక్క విశిష్టాంశములను తెల్పుము.
3. హమ్మురాభి క్రోడీకరణలోని ముఖ్యమైన లిఖిత న్యాయనియమావళిని వివరించుము.

VI. ప్రధాన ప్రశ్నలు

ఇవ్వబడిన శీర్షికల క్రిందనున్న ప్రశ్నలన్నింటికి సమాధానములిమ్ము

1. ప్రాచీన నాగరికత

   అ) నాగరికత అనగానేమి?

   ఆ) ప్రాచీనకాలపు నాగరికతల పేర్లను తెలుపుము.

   ఇ) ఎక్కువ మంది ప్రజల జీవనాధారములుగా ఏమి ఉండినది?

   ఈ) నాగరికత రూపుదిద్దుకొను దశలో ఏమి జరిగినది?
2. ఈజిప్టు నాగరికతా లక్షణములు

   అ) పిరమిడ్లను ఎవరు నిర్మించిరి? ఎందులకు?

   ఆ) మృతదేహములను భద్రపరచు విధానము ఎట్టిది?

   ఇ) ప్రాచీన ఈజిప్టు ప్రజల నమ్మకములు ఏమి?

   ఈ) గొప్ప సింహిక (*Sphinx*) యొక్క ముఖ్యత్వమును తెల్పుము

VII. క్రింది ప్రశ్నలకు విపులముగా సమాధానములిమ్ము

1. హైరోగ్లైఫిక్స్ మరియు క్యూనీఫారమ్‌లను నిర్వచించి వాటి ముఖ్యలక్షణములను తెల్పుము.
2. తత్త్వము మరియు సాహిత్యరంగములలో చైనీయుల ప్రభావము ఎట్లు ప్రతిబింబించెను?

9th_History_Telugu_Unit_2.indd 36 16-08-2019 15:45:50

చరిత్రతో సరదా

విద్యార్థుల కృత్యములు

ప్రపంచ పటములో కంచుయుగ నాగరికత ప్రాంతములను గుర్తించుము

పిరమిడ్లు మరియు మమ్మీల చార్టును తయారుచేయుము

సింధూప్రజల మట్టిపాత్రలు మరియు ముద్రల చిత్రములను సేకరించుము.

ఉపాధ్యాయుని మార్గదర్శకములో చేయదగినవి

ప్రాచీన ప్రపంచ నాగరికతలను పోల్చి ఒక పట్టికను వ్రాయుము.

అంతర్జాలము ద్వారా సింధూనాగరికతా చిత్రములను సేకరించి స్క్రాప్ పుస్తకమును తయారుచేయుము.

పరిశీలనా గ్రంథాలు

1. Chris Scarre. The Human Past: World Prehistory and the Development of Human Societies. Thames and Hudson.
2. G.L. Possehl. Indus Age–The Beginnings. Oxford and IBH Publications.
3. J.M. Kenoyer. Ancient Cities of the Indus Valley Civilisation. American Institute of Pakistan Studies.

అంతర్జాల వనరులు

1. https://www.britannica.com
2. http://www.ancient–origins.net
3. http://humanorigins.si.edu

9th_History_Telugu_Unit_2.indd 37 16-08-2019 15:45:50

అంతర్జాల కృత్యము

ప్రాచీన వాస్తు నిర్మాణ అన్వేషణ

గాలిలో ఎగురుదాం



సోపానాలు

మెట్టు 1 క్రింద ఇవ్వబడిన URL లేక QR Code ను అన్వేషించు. తరువాత ప్రవేశిక 'కీ' (Key) ని నొక్కుము.

మెట్టు 2 మీటను నొక్కిన భవన నిర్మాణమును పూర్తి తెరపై వీక్షించుటకు వీలగును.

మెట్టు 3 ఎగువ దిగువ భాగంలో యిచ్చిన ఎంపికలను విశ్లేషించండి. 360° వీక్షణలో ఈ ప్రాంతాన్ని చూడడానికి లేదా బాణం కీ లను తెరిచేందుకు మౌస్ ను నొక్కుము మరియు ఎర్ర నీడ ప్రాంతమును త్రిప్పి క్లిక్ చేయుము.

మెట్టు 4 అదే విశ్లేషణకోసం బాణం మీటలను ఉపయోగించండి. ఆస్థలము గురించి వివరాలను పొందండి.

మెట్టు 1





మెట్టు 2

మెట్టు 3





మెట్టు 4

URL

http://www.airpano.com/files/Ancient-World/2-2

9th_History_Telugu_Unit_2.indd 38 16-08-2019 15:46:08

అధ్యాయము 3

తొలి తమిళ సమాజము – సంస్కృతి

అభ్యసన లక్ష్యాలు

ఈ పాఠ్య అభ్యసనం ద్వారా విద్యార్థులు క్రింది లక్ష్యాలను సాధించుదురు.

- తొలి తమిళ సమాజాన్ని గూర్చిన తమిళ సాహిత్య, పురావస్తు,శాసన మరియు తమిళేతర సాహిత్య ఆధారాలను అధ్యయనం చేయుట.
- 'తిణై' సంబంధిత సాంఘిక జీవన విధానాలను గూర్చి గ్రహించుట.
- సంఘకాల సాహిత్యం, రాజకీయం / పరిపాలన, సమాజము, ఆర్థికస్థితిగతులు మరియు పట్టణీకరణ వంటి అంశాలను అవగాహన చేసికొనుట.

పరిచయం

క్రీస్తు పూర్వం (సా.శ.పూ) 300 సంవత్సరాలకు పూర్వమే తమిళ నాగరికత ఏర్పడినది. తమిళ వర్తకులు సముద్రాంతర వాణిజ్య సంబంధాలను కలిగియుండిరి. ఇటువంటి విదేశీ వాణిజ్య సంబంధాల ఫలితంగా తమిళ రాజ్యమునందు పట్టణీకరణ రూపొందెను. ముఖ్య పట్టణాలు మరియు రేవు పట్టణాలు ఏర్పడి, నాణెములు మరియు ద్రవ్య మారకం చలామణిలోకి వచ్చెను. తమిళభాష మొదటగా 'తమిళ బ్రాహ్మి' లిపి రూపంలో లిఖింపబడి, పెక్కు తమిళ సాహిత్య గ్రంథాలు రచింపబడెను.

3.1 తొలి తమిళ సమాజము – ఆధారాలు (Sources for the study of early Tamil Society)

ప్రాచీన తమిళ చరిత్రను గూర్చి తెలుసుకొనుటకు శాస్త్రీయ ఆధారాల :

1. శాస్త్రీయ తమిళ సాహిత్యం.
2. శాసనాలు (Epigraphy)
3. పురావస్తు త్రవ్వకాలు మరియు వస్తు సంస్కృతి
4. తమిళేతర మరియు విదేశీ సాహిత్యం.

ప్రాచీన తమిళ సంఘం సాహిత్యం (Classical Sangam Tamil Literature)

తొల్కాప్పియం, పదినెన్ మేల్కనక్కు (18 Major works), పదినెన్ కీల్కనక్కు (18 Minor works) మరియు ఐంపెరుం కాప్పియంగల్ యొక్క సంకలనమే సంఘకాల తమిళ సాహిత్యం.

తొల్కాప్పియం :

తొల్కాప్పియర్‌చే రచించబడిన 'తొల్కాప్పియం' తమిళ సాహిత్యంలో తొలి వ్యాకరణగ్రంథం. ఈగ్రంథంలోని తొలి రెండు భాగాలు తమిళ భాషా వ్యాకరణాన్ని, మూడవ భాగం తమిళ సామాజిక జీవనం యొక్క సాంప్రదాయ కవితాధోరణిని గూర్చి వివరించుచున్నది.

పత్తుప్పాట్టు (Ten Idylls) మరియు ఎట్టుత్తొగై (The eight anthologies) యొక్క సంకలనమే "పదినెన్ మేల్కనక్కు" గ్రంథం. తమిళ సాహిత్యంలో ఇవి అత్యంత ప్రాచీనమైనవి. 'పదినెన్‌కీల్కనక్కు' తర్వాత కాలంలోనిది.

'ఎట్టుత్తొగై' గ్రంథ రచనలు

1. నట్రిణై
2. కురుంతొగై
3. పరిపాడల్
4. పదిట్రుప్పత్తు
5. ఐంగురునూరు
6. కలిత్తొగై
7. అగనానూరు
8. పురనానూరు

పత్తుప్పాట్టు – పది పెద్ద పాటలతో కూడిన గ్రామీణ శృంగార కావ్యములు:

1. తిరుమురుగాట్రుప్పడై
2. పొరునరాట్రుప్పడై
3. పెరుంపానాట్రుప్పడై
4. ముల్లైపాట్టు
5. నెడునల్వాడై
6. మధురైక్కాంజి
7. కురింజిపాట్టు
8. పట్టినప్పాలై
9. మలైపడుకడాం

పదినెన్ కీల్‌కనక్కు (18 చిన్న గ్రంథాలు):

నైతిక జీవన విలువలను గూర్చి వ్యాఖ్యానించెడి పద్దెనిమిది గ్రంథాల సంకలనమే "పదినెన్‌కీల్‌కనక్కు". ఇందులోని ముఖ్య గ్రంథం 'తిరువళ్ళువర్' రచించిన 'తిరుక్కురళ్'. ధర్మం, రాజనీతి, ప్రేమ అనెడి మూడు

9th History Chapter-3 Telugu Medium.indd 39 23/04/2022 14:54:46

సంశయాలతో, 1330 శ్రీ సూక్తులతో తిరుక్కురళ్ గ్రంథం రచింపబడియున్నది.

ఐంపెరుంకాప్పియంగల్ (The Five Epics) పంచ మహాకావ్యాలు :

కావ్యబద్ధంగా సాగునట్టి పద్యరూప రచనా సాహిత్యమే "కాప్పియంగల్" (మహాకావ్యాలు). ఇవి అయిదు.

1. శిలప్పధికారం
2. మణిమేఖలై
3. సీవక చింతామణి
4. వలైయాపతి
5. కుండలకేశి

శాసన లిపి (Epigraphy):

శాసనాలను గూర్చి అధ్యయనం చేయుటయే "శాసన లిపి శాస్త్రం". శిలలు, రాగి ఫలకాలు, నాణెములు, ముద్రికలు వంటి లిఖిత ఆధారాలను 'శాసనాలు' అంటారు. లిపిని ఉపయోగించుట చారిత్రక యుగ ప్రారంభాన్ని తెలియజేయుచున్నది.

తమిళ-బ్రాహ్మి శాసనాలు:

తమిళనాడులో తమిళ-బ్రాహ్మి లిపిని గూర్చిన ఆధారాలు గుహాలయాలు మరియు శిలామందిరాలు వంటి దాదాపు 30 ప్రదేశాలలో లభ్యమైనవి. ఈ గుహాలయాలను భిక్షువులు చాలా వరకు జైన సన్యాసులు తమ నివాసాలుగా ఏర్పరచుకొని జీవించిరి. సహజంగా ఏర్పడిన గుహల శిలలను రేఖలాగ తొలిచి, వర్షపు నీరు వెలుపలికి వెళ్ళేటట్లుగా చేసిరి. గుహల అడుగు భాగమును చదునుగా చేసి నివసించుటకు అనువుగా రూపొందించుకొనిరి. రాజులు మరియు వ్యాపారులు ఈ సహజసిద్ధ గుహలను భిక్షువుల నివాసాలు ఉండేటట్లుగా తీర్చిదిద్దిరి. తమిళనాడులోని మాంగుళం, ముత్తుపట్టి, పుగలూరు, అరచ్చలూరు, జంబై, కొంగర్ పులియంగుళం మరియు మధురై వంటి ప్రదేశాల్లోని గుహాలయాలలో తమిళ-బ్రాహ్మి లిపిని నేటికీ చూడవచ్చును. ఇటువంటి గుహలు ప్రధానంగా ప్రాచీన వాణిజ్య మార్గాలయందు రూపొంది ఉండెను.



తమిళ – బ్రాహ్మి శిలాశాసనంలో లిఖింపబడినట్టి శిలాగుహ

జ్ఞాపిక: కొన్ని ప్రాచీన శాసనాలను కొందరు ప్రజలు (స్థానికులు, యాత్రికులు) చెరిపివేసి, అక్కడ తమ పేర్లను వ్రాయుటను మీరు కొన్నిచోట్ల చూసియుందురు.

ఈ విధంగా సాంస్కృతిక వారసత్వం లేదా ఇతరులకు చెందిన ఆస్తులను నాశనం గావించుటను 'విధ్వంసవాదం (Vandalism) అని అంటారు.

వీరుల స్మారక శిలలు (Hero Stones):



యుద్ధాలు మరియు పశు పోరాటాలలో పాల్గొని ప్రాణత్యాగం చేసిన వ్యక్తుల స్మృతి చిహ్నాలుగా రూపొందింపబడు శిలలకు 'వీరుల స్మారక శిలలు' అని పేరు. నాటి ప్రజల ప్రధాన వృత్తి పశుపోషణ. కొన్ని తెగలు, వంశములు తమకు సమీపంలో ఉన్న పశువులను ఆక్రమించుటకు జరిగిన పోరాటాలలో, వాటిని కాపాడడానికి నాయకులు శత్రువులతో పోరాడి మరణించు సందర్భంలో, వారి జ్ఞాపకార్థంగా ఇలాంటి 'వీరశిలలు' నిర్మించారు. ఇటువంటి యుద్ధ పోరాట దృశ్యాలు, యోధ శిలలు, వాటిని పూజించు పద్ధతులు వంటి అంశాలు సంఘకాల సాహిత్యంలో స్పష్టంగా చెప్పబడినది. 'వీరశిలలు' ఏర్పరచెడి పద్ధతులను గూర్చి "తొల్కాప్పియం" నందు వివరింపబడియున్నది.



అరచ్చలూరులోని తమిళ – బ్రాహ్మి శాసనం



అరచ్చలూరులోని తమిళ – బ్రాహ్మి శాసనం యొక్క ముద్రిత ప్రతి



కొంగర్ పులియంగుళం నందలి పీఠము

9th History Chapter-3 Telugu Medium.indd 40 23/04/2022 14:54:46

సంఘకాలమునందలి బ్రాహ్మి–లిపితో కూడిన 'వీరశిలలు' శాసన ఆధారాలు తేని జిల్లాలోని పులిమాన్ కొంబై, దాదపట్టి మరియు పుదుకోట్టై జిల్లాలోని పొర్పనైకోట్టై అను ప్రదేశాలలో చూడవచ్చును. సంఘకాల వీరుల స్మారక శిలలందు ప్రతిమ లేదా శిల్పం వంటివేవీ రూపొందింపబడలేదు.

పులిమాన్‌కోంబై – వీర స్మారక శిల :

"పులిమాన్‌కోంబై" తేని జిల్లాలోని వైగై నదీ పరివాహిక ప్రాంతాలలోనున్న ఒక గ్రామం. ఈ గ్రామంలో 2006 సం॥ నందు ఒక అరుదైన 'వీర స్మారకశిలా' శాసనం లభించెను.

పులిమాన్‌కోంబై శిలాశాసనంలోని ఒక వాక్యము : **"కూడల్ఊర్ ఆకోల్ పెదు తియన్ అందవన్ కల్"** అనగా కూడలూరు గ్రామంలో జరిగిన పశురక్షణ పోరాటంలో మరణించిన 'తీయన్ అందవన్ స్మారక శిల' అని అర్థం.

సంఘ కాలానికి అనంతరం, పల్లవుల కాలంలోనూ నాటబడిన వీరస్మారక శిలలు తిరువణ్ణామలై జిల్లాలోని 'సెంగం' అను గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా లభ్యమైనవి. ఈ వీర స్మారక శిలలందు ప్రాణ త్యాగం చేసిన వీరుల రూపం, వారి పేర్లు లిఖింపబడి ఉండెను.



పులిమాన్ కోంబై – వీర స్మారక శిల

శాసనాలు:

పూర్వ చారిత్రక యుగానికి చెందిన మట్టి పాత్రలపై ప్రజల పేర్లు తమిళ బ్రాహ్మి లిపిలో లిఖింపబడెను. తమిళనాడులో అరిక్కమేడు, అళగన్‌కుళం, కొడుమనల్, కీళడి మొదలగు ప్రాంతాలందు కాల్చిన మట్టి పాత్రలు లభించాయి. తమిళ–బ్రాహ్మి లిపిలో పేర్లు లిఖింపబడిన మట్టిపాత్రలు ఈజిప్టునందలి బెరెనిక్ (Berenike), ఖుసిర్ అల్ ఖాదిం (Quseir al Qadhim) స్థలాల్లోను, ఒమన్ నందలి ఖోర్‌రోరి



పులిమాన్ కోంబై – వీర స్మారక శిల

(Khor Rori) ప్రదేశంలోను లభ్యమైనది. తద్వారా ప్రాచీన తమిళులకు పశ్చిమ ఆసియా మరియు ఎర్ర సముద్రతీర దేశాలతో వాణిజ్య సంబంధాలు ఉండెనని స్పష్టంగా తెలియుచున్నది. ఇక్కడ లభించిన మట్టి పాత్రలపై సంబంధిత ప్రజల పేర్లు ఎక్కువగా తమిళంలోను, కొన్ని 'ప్రాకృతం' లోనూ వ్రాయబడి ఉండెను.

ప్రాకృతం (Prakrit):

మౌర్యుల పరిపాలనా కాలంలో ఉత్తర భారతదేశమునందలి సామాన్య ప్రజలు ఉపయోగించిన భాషకు 'ప్రాకృతం' అని పేరు.

పురావస్తు ప్రదేశాలు (Archaeological Sites):

ప్రాచీన సమాజము యొక్క జీవన విధానాలను గ్రహించడానికి ఒక నిర్ణీత ప్రాంతంలో భూగర్భ త్రవ్వకాలను జరిపి, రుజువులుగా లభించిన ఆధారాలను ఏకరించి క్రమబద్ధీకరించి పరిశోధించెడి ప్రక్రియకు 'భూగర్భ పరిశోధన' అని పేరు.



అరిక్కమేడులో లభించిన వలయాకార బావి

చారిత్రక ప్రారంభ యుగమునకు చెందిన ప్రదేశాలందు జరిపిన పురావస్తు త్రవ్వకాల ద్వారా సంఘకాల ప్రజా జీవనమును గూర్చిన ఆధారాలు లభించినవి. తమిళనాడులోని అరిక్కమేడు, అళగన్‌కుళం, కీళడి, కొడుమనల్, ఉరైయూరు, కరూరు, కాంచిపురం, కావిరిపూంపట్టణం, కొర్కై, వశవ సముద్రం మొదలగు ప్రాంతాల్లోను, కేరళలోని 'పట్టణం' ప్రాంతంలోను జరిపిన పురావస్తు త్రవ్వకాలలో సంఘకాల ప్రజల జీవన విధానాన్ని తెలియజేయు పలు ఆధారాలు లభించియున్నవి.

9th History Chapter-3 Telugu Medium.indd 41 23/04/2022 14:54:46

భారత పురావస్తు శాఖ (ASI) జరిపిన పురావస్తు త్రవ్వకాలలో పుదుచ్చేరి దగ్గర్లోని 'అరిక్కమేడు' నందు సంఘకాలానికి చెందిన ఓడ రేవు ఒకటి కనుగొనబడెను. బ్రిటన్‌కు చెందిన సర్ రాబర్ట్ ఎరిక్ మాటిమర్ వీల్, ఫ్రాన్సుకు చెందిన జె.ఎం.కసాల్, మన దేశానికి చెందిన ఎ. ఘోష్ మరియు కృష్ణదేవా వంటి పురావస్తు నిపుణులు నేతృత్వం వహించిన ఈ త్రవ్వకాలందు ధాన్యపు గిడ్డంగి, వీధులు, క్రమబద్ధీకరించిన పట్టణం, నీటి తొట్టెలు వంటి ఆధారాలు బయల్పడినవి. ప్రాచీన ప్రజల జీవన విధానాలు, నిర్మాణాలు మరియు పురావస్తు చిహ్నాలను నిర్వహణ చేయు కేంద్రప్రభుత్వ సంస్థ భారత పురావస్తు పరిశోధనా (ASI). తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో 'తమిళనాడు పురావస్తు శాఖ' పనిచేయుచున్నది. భారతదేశంలో నున్న పురావస్తు ప్రదేశాలను పరిరక్షించుట కొరకు 'కోశాగార గుప్తనిధుల చట్టం (Indian Treasure Trove Act 1878) పురావస్తు ఆధారాలు మరియు పురావస్తు ప్రదేశాల పరిరక్షణా చట్టం (1958) వంటి చట్టాలు అమలు చేయబడుతున్నది.

వస్తు సంస్కృతి (Material Culture):

పురావస్తు పరిశోధకులు చేపట్టినత్రవ్వకాలలోఇటుకలతో నిర్మించిన కట్టడాలు, పూసలు, శంఖాలు, గాజులు, ఆభరణ రత్నాలు, నగిషీ పనితనం నిండిన అలంకరణ వస్తువులు వంటివి బయల్పడినవి. తమిళ బ్రాహ్మి లిపి కల్గిన మట్టి పాత్రలు బ్రాహ్మి లిపి కల్గిన మట్టి పాత్రలు వివిధ రకాల నాణెములు వంటి ఆధారాలు నాటి కాలపు ప్రజల జీవన విధానం, కళలు, హస్త కళా నైపుణ్యం, కుటీర పరిశ్రమలు వంటి అంశాలను స్పష్టంగా అవగాహన చేసుకోవడానికి ఎంతగానో తోడ్పడుచున్నవి.



కరళలోని పట్టణంలో లభించిన నగిషీ చిత్రం

ఆభరణ రత్నములు (Cameo) అనునవి నగిషీ పనితనంతో నిండిన నవరత్నపు రాళ్ళు.

నగిషీ చిత్రాలు (Intalgio) వస్తువులపై వివిధ ఆకారాలను లోతుగా చెక్కుట.

నాణెములు (Coins):

ద్రవ్య చెలామణి కొరకు మొట్టమొదటిగా "నాణెములు" సంఘకాలమునందు ఉపయోగింపబడినవి. చేర, చోళ, పాండ్య రాజుల నాణెములు, ముద్రిత నాణెములు మరియు రోమను నాణెములు వంటివి సంఘకాలమునకు చెందిన ఆధారాలు. ముద్రిత నాణెములు గ్రీబఅఎష్ట్ర ఎుతీఎవఎ


రోమను నాణెములు – పుదుక్కోట్టై

ఎశీఅఅం) కొడుమనల్ మరియు బోడినాయకనూరు నందు లభించినవి. రోమను నాణెములు కోయంబత్తూరు, అళగన్‌కుళం, కరూరు మరియు మధురై వంటి ప్రాంతాల్లో లభించినవి. ఈ నాణెములు, వాటి లోహ విలువ వలన ఆభరణములుగాను, ఆభరణకడ్డీలుగాను (దీబశ్రీశ్రీఅశీఅ) వినియోగింపబడును.

బులియన్ (Bullion): కడ్డీల రూపంలోని బంగారం, వెండి వంటి విలువ కల్గిన లోహములను "బులియన్" అంటారు.

ముద్రిత-నాణెములు (Punch-marked coins): ప్రాచీన కాలంలో భారతదేశం నందు మొట్టమొదటగా వినియోగించిన నాణెములు ముద్రిత నాణెములు. ఇవి వెండితో చేయబడి, వీటిపై సంఖ్యాగుర్తులు ముద్రింపబడెను.


ముద్రిత నాణెములు

తమిళేతర ఆధారాలు (విదేశీ రచనలు):

ప్రాచీన తమిళ సమాజాన్ని గూర్చి పలు విదేశీ రచనల ద్వారా కూడా తెలుసుకోవచ్చును. బాహ్య ప్రపంచంతో తమిళుల సన్నిహిత సంబంధాలను తెలుసుకొనడానికి విదేశీ రచనలు చక్కగా తోడ్పడుతున్నవి.

అర్థశాస్త్రం:

మౌర్యులకాలం నాటి పరిపాలన మరియు ఆర్థిక రంగములను గూర్చి "కౌటిల్యుడు" (చాణుక్యుడు) వ్రాసిన గ్రంథం "అర్థశాస్త్రం" ఇందులో "పాండ్యకవాటక" నామము బహుశా నాటి పాండ్య దేశంలో లభించిన ముత్యాలు, పగడాలు వంటి సముద్ర వస్తువులను సూచించునది కావచ్చును.

9th History Chapter-3 Telugu Medium.indd 42 23/04/2022 14:54:47

మహావంశం:

శ్రీలంక బౌద్ధ మతస్థుల చరిత్రను తెలియజేయు "మహావంశం" గ్రంథం 'పాళి' భాషలో వ్రాయబడినది. దక్షిణ భారతదేశం మరియు తమిళనాడు ప్రాంతపు వర్తకులు, గుర్రాల వ్యాపారులను గూర్చి ఈ గ్రంథంలో పేర్కొనబడి యున్నది.

చారిత్రక వృత్తాంతం (Cronicle):

ముఖ్యమైన చారిత్రక సంఘటనలను కాలక్రమ వరుస పద్ధతిలో తెలియజేయునట్టి చారిత్రక గ్రంథమునకు "చారిత్రక వృత్తాంతం" (క్రానికల్) అని పేరు.

పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ (Priplus of Erythrean Sea):

"పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ" ఒక ప్రాచీన గ్రీకు గ్రంథము. 'పెరిప్లస్' అనగా నావికులు వినియోగించెడి నౌకా దిక్సూచి అని అర్థం. 'ఎరిత్రియన్ సీ' అను పదము ఎర్ర సముద్రమును ఆవరించిన సముద్ర జలాలు అను అర్థము నిచ్చును. సంఘ కాలమునందలి ఓడ రేవులైన ముసిరి, తొండి, కోర్కై, కుమరి అనువాటితోబాటు, చేరులు మరియు పాండ్యులను గూర్చి ఈ గ్రంథమునందు ప్రస్తావన చేయబడియున్నది.

ప్లిని ప్రకృతి చరిత్ర (Piny's Natural History):

"ప్రకృతి చరిత్రను" రోమనుల మత పెద్ద "ప్లిని" రచించెను. రోమను సామ్రాజ్యపు ప్రకృతీ రమణీయతను వర్ణించెడి ఈ గ్రంథం 'లాటిన్' భాషలో వ్రాయబడెను. ఇందులో భారతదేశములో మిరియాల వ్యాపారం గూర్చి తెలియజేస్తూ, ఋతుపవనాలు సరియైన దిశలో వీచునపుడు ఈశాన్య ఆఫ్రికాలోని ఓషలిస్ ఓడ రేవు నుండి నలభై రోజులలో భారతదేశానికి చేరుకోడానికి వీలగును' అని ప్రస్తావించియుండెను. కేరళ తీరంలోని 'బకారే' ఓడరేవును తమ అధీనంలో ఉంచుకొన్న మధురై పాండ్యరాజులను గూర్చియు ప్రస్తావించెను. 'బకారే' ఓడరేవు యొక్క నేటి పేరేమిటో తెలియరాలేదు. భారతదేశంతో ఉండిన మిరియాల భారీ వ్యాపారం వల్ల రోమను ఆర్థిక వ్యవస్థ దిగజారెనని 'ప్లిని' వాపోయెను. దీనిద్వారా మిరియాల ప్రాముఖ్యతను, తమిళనాడు నుంచి జరిగిన మిరియాల ఎగుమతులను గూర్చి తెలుసుకోవచ్చును.

టోలమీ భూగోళశాస్త్రము (Ptolemy's Geography):

క్రీ.శ. (సా.శ.) రెండవ శతాబ్దంలోని రోమను సామ్రాజ్యపు భౌగోళిక నిర్మాణము, మరియు రచించిన రేఖా చిత్రాలతో కూడిన గ్రంథమే "టాలమీ యొక్క భూగోళశాస్త్రం." టాలమీ రచించిన జియోగ్రఫీనందు కావేరి పూంపట్టిణం (Khaberis Emporium) కోర్కై (Korkoi), కన్యాకుమారి (Komaria) మరియు ముసిరి (Muziris) వంటి ప్రాంతాల పేర్లు ప్రస్తావింపబడియున్నది.

ప్యూటింగేరియన్ జాబితా (Peutingerian table):

రోమను సామ్రాజ్యంలోని రహదారులను గూర్చిన సంపూర్ణ వివరణను అందించెడి భూపట పుస్తకమే "ప్యూటింగేరియన్ జాబితా". ఇందులో ప్రాచీన తమిళ ప్రాంతములు మరియు "ముసిరి" ఓడరేవు చూపబడియున్నది.



ప్యూటింగేరియన్ జాబితా భూపటము

జ్ఞాపిక: 'Taprobane' అను ప్రాంతము శ్రీలంక దీవిని; 'Muziris' అను ప్రాంతము 'ముసిరి' రేవును సూచించును.

వియన్నా పాపిరస్ (Vienna Papyrus):

క్రీ.శ. (సా.శ.) రెండవ శతాబ్దానికి చెందిన "వియన్నా పాపిరస్" పత్రమునందు ప్రాచీన కాలంలో ముసిరి రేవునందలి వాణిజ్యమును గూర్చి పేర్కొనబడియున్నది. ఈ పత్రము ఆస్ట్రియాలోని వియన్నాలోగల ఆస్ట్రియన్ జాతీయ గ్రంథాలయమునందు కలదు. వ్యాపారుల మధ్య ఏర్పడిన లిఖిత ఒప్పంద పత్రమైన వియన్నా పాపిరస్ నందు "హెర్మాపోలాన్" అను నౌకను గూర్చి, మిరియాలు, దంతాలు మొదలగు సరుకులను గూర్చియు జాబితా ఇవ్వబడియున్నది.

"పాపిరస్" అనునది ప్రాచీన ఈజిప్టు ప్రజలు వ్రాత కొరకు పాపిరస్ అను వృక్షము నుండి తయారుచేసిన కాగితము.

3.2 సంఘం కాలము (The sangam age)

దక్షిణ భారతదేశ చరిత్రలో ఒక విశిష్ట స్థానమును పొందియున్న కాలం "సంఘం యుగము" లేదా తొలి చారిత్రక యుగం సంఘం సాహిత్యం మరియు తమిళ-బ్రాహ్మి శాసనములు పరిశీలిస్తే పూర్వ చారిత్రక యుగమునకు విభిన్నంగా సంఘం యుగం రూపొందియుండుటను స్పష్టీకరించుచున్నవి. ఇవి

9th History Chapter-3 Telugu Medium.indd 43 23/04/2022 14:54:47

సంగకాల సాహిత్య సంకలనాలు, ప్రజల జీవన విధానాలు, సామాజిక వ్యవస్థ వంటి అంశాలను గూర్చి ఆసక్తికరమైన విషయాలను తెలియజేయు ఆధారములుగా నున్నది.

చారిత్రక కాలగణనం (Chronology):

సంఘం యుగ కాలము మరియు కాలగణనమును గూర్చి చరిత్రకారుల మధ్య భిన్నాభిప్రాయాలు కలవు. పెక్కుమంది నిపుణుల అభిప్రాయాలను అనుసరించి క్రీ.పూ. (సా.శ.పూ) 3వ శతాబ్దానికి, క్రీ.శ.(సా.శ) 3వ శతాబ్దానికి మధ్య కాలం సంఘంయుగంగా నిర్ణయించబడెను. అశోకుని శిలాశాసనము నందలి చేర, చోళ, పాండ్య రాజులను గూర్చిన అంశాలు, తమిళ–బ్రాహ్మి శిలాశాసనాలు; గ్రీకు, రోమను రచనలు ఈ కాలాన్నే సంఘకాలంగా ధృవీకరించుచున్నది. సంఘకాల కీర్తనలు / సంఘ కావ్యాలు చారిత్రక ప్రారంభ యుగమునందే రచింపబడినవని, ఆ తర్వాతనే అవి గ్రంథాలుగా సంకలనం గావింపబడినవి అని భావింపబడుచున్నది.

అశోకుని బ్రాహ్మి లిపి (Ashokan Brahmi):

బ్రాహ్మి లిపినిఅశోకుని శిలాశాసనా శిలా ఫలకాలలో ఉపయోగింపబడినవి.

'తినై' (The Thinai):

తొలి తమిళ వ్యాకరణ గ్రంథమైన 'తొల్కాప్పియం' నందలి 'తినై' అను అంశము శాస్త్రీయ తమిళ ప్రబంధాలను గూర్చి చక్కగా అర్థం చేసుకోవడానికి తోడ్పడుచున్నది. ప్రకృతి స్వరూప స్వభావాలను, తదనుగుణమైన జీవన విధానాలను గూర్చి తెలియచేయునదియే "తినై". సంఘకాల కావ్యాలన్నియూ "తినై" ఆధారంగానే రచింపబడినది. ఇవి మానవ జీవనానికి, ప్రకృతితో మమేకమైన మానవుల సంబంధాలకు ప్రతిబింబాలు.

సంఘకాల రచనలు కథావస్తువును ఆధారంగా చేసికొని అగం (interior) మరియు పురం (exterior) అను రెండు ప్రధాన విభాగాలుగా చేయబడినది. "అగత్తినై" అనునది అనురాగ జీవితాన్ని, కుటుంబ జీవనాన్ని గూర్చిబీ "పురత్తినై" అనునది పోరాటం మరియు శౌర్య పరాక్రమము వంటి ఇతర జీవనాంశాలను గూర్చి తెలియజేయుచున్నది.

ఐందినై: (ఐదు తినైలు): ప్రాచీన తమిళరాజ్యము ఐదు ప్రధాన భూభాగాలుగా విభజింపబడియుండెను. ఒక్కో భూభాగము ఒక్కో ప్రత్యేకతను – ప్రత్యేక వృత్తి, దైవారాధన, ప్రజా జీవనం మరియు సాంస్కృతిక అలవాట్లు వంటి పరిసరానుగుణమైన అంశాలను కలిగియుండెను. ఈ నివాస ప్రాంతాల వర్గీకరణ నాటి ప్రజల నిజ జీవిత పరిస్థితులను ప్రతిబంబించేటట్లుగా ఉన్నవని చరిత్రకారుల ఉన్నతాభిప్రాయము.

ఐదు నివాస ప్రాంతాలు / తినైలు : కురింజి, ముల్లై, మరుదం, నెయ్దల్, పాలై.

కురింజి – పర్వతం, పర్వత సంబంధిత ప్రాంతాలు
ముల్లై – అడవులు, అడవుల సంబంధిత ప్రాంతాలు
మరుదం – నదీ పరీవాహక ప్రాంతాలు
నెయ్దల్ – సముద్రం, సముద్రతీర ప్రాంతాలు
పాలై – ఎడారి ప్రాంతములు

3.3 తొలి తమిళ సమాజము – ఆధారాలు (Sangam Age Polity): ప్రాచీన తమిళుల రాజకీయ ప్రాబల్యము

లోహయుగము సంఘకాల అభివృద్ధికి వేదికగా నుండెను. లోహయుగమునందు ప్రజలు సమూహాలుగా జీవించిరి. సమూహాలకు ఒక నాయకుడు (Chiefdoms) నాయకత్వం వహించెను. ఇట్టి నాయకుల నుండియే చారిత్రక ప్రారంభయుగంలో "వేందర్" (ప్రభువు)లు ఏర్పడిరి. సంఘకాల సామంత రాజులకు "వేలిర్లు" (Velirs) అని పేరు.

మౌర్య చక్రవర్తి అశోకుడు కళింగం (ఒడిస్సా), ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక ప్రాంతాలపై దండెత్తి జయించెను.

మూవేందర్ (The Muvendhar):

సంఘకాల రాజుల రాజకీయ ప్రాబల్యము వలన చేర, చోళ మరియు పాండ్య రాజులు అధిక శక్తివంతులుగా నుండి ప్రధానమైన ఓడరేవులను మరియు పట్టణాలను తమ ఆధీనంలోకి తెచ్చుకొని పరిపాలించిరి. చేర, చోళ, పాండ్య రాజులను "మూవేందర్" (ముగ్గురు ప్రభువులు) అంటారు.

చేరులు (The Cheras):

అశోకుని శిలాశాసనాలలో 'కేరళపుత్రులు'గా పేర్కొనబడిన "చేరులు", నేటి కేరళ మరియు తమిళనాడులోని పశ్చిమ ప్రాంతాలను పాలించిరి. వీరి రాజధాని నగరం వంజి. ముసిరి మరియు తొండి అనునవి ప్రధాన రేవు పట్టణాలు. "వంజి" ప్రస్తుత తమిళనాడులోని కరూరు అని కొందరు, కేరళలోని తిరువంజైక్కలం అని మరికొందరి అభిప్రాయం. చేర రాజులు, చేర రాజ్యపు సరిహద్దులను గూర్చి "పదిట్రుపత్తు" తమిళ సాహిత్య గ్రంథం వివరించుచున్నది. కరూరుకు ప్రక్కనున్న పుగలూరులో కనుగొనబడిన శాసనాలు చేరరాజుల మూడు వంశాలను గూర్చి తెలియజేయుచున్నది. నాటి చేర రాజుల నాణెములుకరూరులో లభ్యమైనవి. చేరులు "తాటిపువ్వు"ల దండను ధరించిరి.

9th History Chapter-3 Telugu Medium.indd 44 23/04/2022 14:54:47



ఒక వైపు ఏనుగు, మరోవైపు అంకుశం,
విల్లంబులు ముద్రింపబడిన చేరరాజుల నాణెము

"శిలప్పధికారం" నాయిక "కణ్ణగి"కి దేవాలయాన్ని నిర్మించిన "చేరన్ సెంగుట్టువన్" ను గూర్చి శిలప్పధికారం గ్రంథం తెలియజేయుచున్నది. "శిలప్పధికారంను" రచించిన "ఇళంగో అడిగళ్" చేరన్ సెంగుట్టువన్ యొక్క తమ్ముడు. "విల్లంబులు" చేరరాజుల పతాక చిహ్నం.

చోళులు (The Cholas):

కావేరీ పరీవాహక మైదాన ప్రాంతాలు మరియు తమిళనాడులోని ఉత్తర ప్రాంతాలను పరిపాలించిన రాజ వంశము 'చోళులు'. చోళుల రాజధాని ఉరైయూరు. వారి ముఖ్య రేవు పట్టణం కావేరిపూంపట్టణం లేదా పూంపుహార్. ఇది కావేరి నది బంగాళాఖాతంలోనికి కలియు చోట ఉన్నది. 'కడియలూర్ ఉరుత్తిరన్ కణ్ణనార్' కావేరిపూంపట్టిణమును వర్ణిస్తూ 'పట్టినపాలై' అను కావ్యమును రచించెను. కావేరి పూంపట్టణం నందలి వ్యాపారమును గూర్చి 'శిలప్పధికారం' తెలియజేయుచున్నది. చోళ రాజులలో గొప్పవాడైన



ఒక వైపు పులి మరోవైపు ఏనుగు మరియు
ఆధ్యాత్మిక చిహ్నాలు కల్గిన చోళుల నాణెం

కరికాళచోళుడు కావేరీ నదీ జలాలను వినియోగించి సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులను అభివృద్ధి చేయడం ద్వారా వ్యవసాయాభివృద్ధికి ఎంతగానో కృషి చేసెను. తర్వాతి చోళుల పాలనలో (క్రీ.శ. (సా.శ) 10 నుండి 12 వ శతాబ్దం వరకు) విశిష్టతను సంతరించుకున్న నీటిపారుదల పద్ధతికి ఆద్యుడు కరికాళచోళుడు. ఇతను చేర, పాండ్య రాజులను మరియు సామంత రాజులను యుద్ధంలో ఎదుర్కొని పోరాడెను. చోళుల రాజ చిహ్నము 'పులి'. చోళులు ఒకవైపు పులి, మరోవైపు ఏనుగు మరియు ఆధ్యాత్మిక గుర్తులు ముద్రింపబడిన చతురస్రాకార రాగి నాణెములను చలామణిలోకి తెచ్చారు.



సంఘకాలానికి చెందిన ప్రధాన ప్రాంతాలు

పాండ్యులు (The Pandyas):

తమిళనాడులోని దక్షిణ భూభాగాలను పరిపాలించినవారు "పాండ్యులు" అను విషయాన్ని అశోకుని శాసనాలు ధృవీకరించుచున్నవి. పాండ్యుల రాజధాని "మధురై". "తమిళ సంఘమును" ఏర్పరచిన రాజులు పాండ్యులు అని తమిళ సాహిత్యాలు పాండ్య రాజులను శ్లాఘిస్తున్నాయి. పాండ్య రాజైన "నెడుంజెళియన్" గూర్చి తమిళ–బ్రాహ్మి శాసనాలలో చెప్పబడియున్నది. నెడియోన్, ముడత్తిరుమారన్, పలయాగశాలై, ముదుకుడుమి పెరువళుది మొదలగువారు పాండ్య రాజులలో గొప్పవారు. పాండ్యుల రాజ చిహ్నము "చేప".



చేప చిహ్నం ముద్రింపబడిన
సంఘకాల పాండ్యుల నాణెము

వేలిర్లు/సామంత రాజులు (Chieftains/Velirs)):

తమిళ దేశాన్ని మూవేందర్‌లే కాకుండా, పలు సమూహ నాయకులు / సామంత రాజులు పరిపాలించిరి. చిన్న చిన్న భూభాగాన్ని రాజ్యంగా చేసికొని, ఆ ప్రాంత ప్రజలను (జాతి, తెగ) నాయకునిగా ఉండిన ఈ సామంత రాజులకు "వేలిర్లు" అని పేరు. వేలిర్లు యందు పారి, కారి, ఓరి, నల్లి, పేగన్, ఆయ్, అదియమాన్ అనబడు ఏడుమంది గొప్ప రాజులు ఉండిరి. వీరి దానగుణాన్ని సంఘకాల కవులతోటి వారి సత్సంబంధాలను గూర్చి సంఘ సాహిత్యం వేనోళ్ళ పొగడుచున్నది. మూవేందర్ రాజులకు పలువురు

9th History Chapter-3 Telugu Medium.indd 45 23/04/2022 14:54:47

వేలిర్ రాజులు మద్ధతు పలికి, వారితో కలిసి ఇతర వేందర్ రాజులను ఎదిరించి యుద్ధాలు చేసిరి.

3.4 సంఘకాల సమాజము (Society in Sangam Age):

ఇనుప యుగ సమాజంలో పలు ప్రజా సమూహాలు, పలు గిరిజన తెగలుగా జీవించినవి. కొన్ని సమూహాలన్నీ ఒక్కటిగా కలిసి ఒకే తెగగా ఏర్పడినవి. నాటి సంఘకాల సమాజములో చిన్న చిన్న గిరిజన తెగల నాయకత్వం నుండి పెద్ద సామ్రాజ్యమును పరిపాలించెడి రాజుల పాలనలోకి మార్పు చెందెను.

సామాజిక నిర్మాణం (Composition of the Society):

సంఘకాల తమిళ సమాజమునందు సామాజిక విభజనలు వ్రేళ్ళూనుటకు ప్రారంభించెను. పానర్, పరటవర్, ఐయినర్, ఉళవర్, కానవర్, వేట్టువర్, మరవర్ వంటి కులప్రాతిపదికగా గల సమూహాలు (Clan based Communities) రూపొందెను. వేందర్లు, సామంతరాజులు, నాయకులు, ఉన్నత వర్గముగా భావింపబడిరి. పూజారులు/ బ్రాహ్మణులు అందనారులు అని పిలువబడిరి.

కుమ్మరి, కమ్మరి, వడ్రంగి వంటి చేతి వృత్తుల వారు కూడా నాటి సమాజంలో నుండిన కుల వ్యవస్థ తమిళ సమాజంలో కనబడలేదు. బదులుగా ఐదు రకములైన నివాస ప్రాంతాలు మరియు వృత్తులు ఆధారంగా చేసికొన్న సామాజిక సమూహాలు రూపొందియుండెను. సంఘకాల ప్రజలు పరిమిత పరిధిలోనే వస్తు మార్పిడిని కొనసాగించిరి. అయినను, రాజులు, నాయకులు, వర్తకులు సంపన్న జీవితమును అనుభవించిరి. సామాజికంగా వెనుకబడిన వర్గాలు కడు పేదరికాన్ని అనుభవించాయి. పానర్‌లు దేశాటన చేస్తూ, సంగీతాలాపనతో సంపన్నులను మెప్పించి, వారిచ్చిన కానుకలతో జీవించిరి.

వ్యవసాయాభివృద్ధి, పశు పెంపకం వంటివి ప్రకృతి వనరులను వన్యమృగాలను కొంతమేర బాధించినవి. కొందరు జీవనానికై వేటను, శారీరకశ్రమను నమ్ముకొనిరి. పంట భూములందు ఒక నిర్ణీత సమూహానికి చెందిన ప్రజలు శ్రామికులుగా అంకితమై జీవించిరి.

స్త్రీలు (Women):

సంఘ సాహిత్యంలో అక్కడక్కడా తల్లి, నాయిక, పెంపుడు తల్లి, చెలికత్తె వంటి పదాలు, ప్రస్తావించబడినవి. ఇంకనూ పానన్ కులస్త్రీలు, నాట్యకత్తెలు, కవయిత్రులు, రాచరికపు స్త్రీలు మరియు అయిదు భూభాగాలను గూర్చిన విషయాలు కూడా సంఘసాహిత్యంలో వర్ణింపబడియున్నది. ఉదాహరణకు, వెన్ని-కుయత్తియార్ అనెడి కవయిత్రి "వెన్ని" గ్రామానికి చెందినట్లుగా చెప్పబడినది. స్త్రీలు పక్షులను సంరక్షించినట్లు, ఉమనర్ జాతి స్త్రీలు ఉప్పును విక్రయించినట్లు వర్ణింపబడియున్నది. నాటి స్త్రీలు "సతీ సహగమనము" చేసి మరణించినట్లు సంఘ సాహిత్యంలో కొన్ని చోట్ల చెప్పబడియున్నది.

3.5 ఆర్థిక వ్యవస్థ (Economy):

"తినై" సిద్ధాంతము వలె సంఘకాలంలో మిశ్రమ ఆర్థిక విధానము కొనసాగినది. ప్రజలు నివసించిన భూభాగానికి తగినట్లుగా వ్యవసాయం, పశుపెంపకం, వ్యాపారం, వస్తు మార్పిడి, ద్రవ్యమార్పిడి, వేట, చేపల వేట వంటి పలు వృత్తులను చేపట్టిరి. సముద్రాంతర వాణిజ్యము కొనసాగినది.

వ్యవసాయ ఉత్పత్తులు (Agricultural Production):

సంఘకాల ప్రజల ముఖ్యమైన జీవన వృత్తి వ్యవసాయం. వరి, చెఱకు, చిరుధాన్యాలు ప్రధాన పంటలు. సారవంత భూములు, మెట్టభూముల్లోను సాగు చేయబడెను. ఆయకట్టు ప్రాంతాల్లో చెరువు, నీటి కుంటలు ద్వారా సాగునీరు అందింపబడెను. ఎర్రబియ్యం (Sennel) తెల్ల బియ్యం (Vennel) మరియు 'ఐవననెల్' (ఒక రకమైన బియ్యం) వంటి పలు రకాల వరి ధాన్యాలను సాగు చేసినట్లు సంఘ సాహిత్యంలో చెప్పబడినది. ఆదిచ్చనల్లూరు మరియు పొరుందల్ నందు జరిగిన త్రవ్వకాలలో ధాన్యపు గాదెలు (Burial urns) లభించాయి. అటవీ ప్రదేశాలందు 'పునం' అనబడు పంట మార్పిడి వ్యవసాయ విధానము అనుసరింపబడెను.

పశుపోషణ (Pastoralism) సంచార ప్రజలు :

ఆవు, ఎనుము, ఎద్దు, మేక, గొర్రె వంటి పశువులను పోషించుట ద్వారా జీవనము సాగించును.

సంఘకాల చేతి వృత్తులు మరియు పరిశ్రమలు (Crafts and Industries):

చేతి వృత్తులు మరియు కుటీర పరిశ్రమలు నాగరిక జీవనం యొక్క ప్రధానాంశాలు. సంఘ కాలమునందు పలురకాల వస్తువులను తయారుచేయగల హస్తకళానైపుణ్యం గల కార్మికులు జీవించిరి. వస్తువులను తయారీచేయు స్థలమునకు "పరిశ్రమ" అని పేరు.

మట్టి పాత్రల తయారీ (Pottery):

సంఘకాలమునందు మట్టి పాత్రల తయారీ వృత్తి విస్తృతంగా వ్యాపించియుండెను. ప్రజల అవసరాలకు తగినట్లు 'కలంసీకో' (కుమ్మరులు) మట్టి పాత్రలను అధిక సంఖ్యలో తయారించిరి. ఎరుపు గోధుమ రంగు, నలుపు రంగు వంటి వివిధ వర్ణాలలో మట్టి పాత్రలు తయారీ చేయబడినవి.

9th History Chapter-3 Telugu Medium.indd 46 23/04/2022 14:54:47

ఇనుము కరిగించు పరిశ్రమ (Iron Smelting Industry):

ఇనుమును కరిగించి పనిముట్లుగా చేయుట నాటి ప్రధాన వృత్తులలో ఒకటి. ఇనుమును కరిగించుటకైన కొలిమి, కొలిమి గొట్టము వంటివి పురావస్తు పరిశోధనలో బయల్పడినవి. కొడుమనల్ మరియు గుట్టూరు నందు ఇటువంటి ఇనుప కొలిమిలు కనుగొనబడెను. ఇనుప పనిముట్లు చేయువారిని (కమ్మరి) గూర్చి సంఘ సాహిత్యంలో ప్రస్తావింపబడి యున్నది. వ్యవసాయ పనిముట్లు మరియు కత్తి, ఈటె, డాలు వంటి యుద్ధ పరికరాలు తయారీ చేయబడెను.



వివిధ ఆకారాల్లోనున్న మట్టి పాత్రలు – పొరుందల్



ఎరుపు గోధుమ వర్ణం మట్టిపాత్రలపై తరంగాల వలె చెక్కబడిన అలంకారాలు



పుదుచ్చేరిలో లభించిన ఇనుప కత్తులు

రాతి ఆభరణాలు (Stone Ornaments):

సంఘకాల ప్రజలు వివిధ రకాలైన ఆభరణాలను అలంకరించుకొనిరి. పేద ప్రజలు బంకమట్టి, టెర్రకోట మట్టి, ఇనుము, చెట్ల ఆకులు మరియు పుష్పాలతో చేసిన ఆభరణాలను, సంపన్నులు అత్యంత విలువైన రాళ్ళు, రాగి మరియు బంగారంతో చేసిన నగలను ధరించిరి.

క్వార్ట్జ్ (శిలాస్ఫటికం), కురువిందరాయి (amethyst) మరియు ఎర్రరాయి (carnelian) వంటి కొన్ని విలువైన రాళ్ళను ఆభరణములుగా అలంకరించుకొనిరి. వజ్రమును వినియోగించి ఆభరణ రాళ్ళకు రంధ్రములు చేసి దండలుగా కూర్చి ధరించిరి. శిలాయుగపు చిహ్నాలతో నగిషీ చేయబడిన ఎర్రరాళ్ళు కనబడుచున్నవి.



సంఘకాలానికి చెందిన ఎర్రమట్టి పూసలు



సంఘకాలపు కూర్చిన ఎర్రపూసల నగ



గొడ్డలి ఆకారపు ఆభరణాలు



పొరుందల్‌లో లభించిన వ్రేలాడు బంగారు ఆభరణం



పట్టణంలో లభించిన బంగారు ఆభరణాలు

బంగారు ఆభరణాలు (Gold Jewellery):

సంఘకాలమునందు బంగారు నగలను మహిళలు అధికంగా ధరించారు. రోమను నాణెములతో కూడా ఆభరణాలు చేయబడినవి. కేరళలోని 'పట్టణం' అను ప్రాంతంలో వెండిని కరిగించు కొలిమి కనుగొనబడెను. లోహయుగపురావస్తు ప్రాంతాలైనసుత్తుక్కేని,ఆదిచ్చనల్లూరు, కొడుమనల్ వంటి ప్రాంతాల్లోను అరిక్కిమేడు, కీళడి వంటి ప్రాచీన నగరాల్లోను; కేరళలోని 'పట్టణం'లోను సంఘకాలపు బంగారు ఆభరణాలు లభించాయి.

గాజు పూసలు (Glass Beads):

సంఘకాల ప్రజలు గాజు పూసలు తయారుచేయు పద్ధతులను గూర్చి తెలిసికొనియుండిరి. ముడిగాజును (సిలికా) కొలిమిలో కరిగించి, పొడవాటి గొట్టాలలో నింపి, వాటిని చిన్న చిన్న పూసలుగా కత్తిరించిరి. ఇవి వేర్వేరు ఆకారాలు, వేర్వేరు రంగులలో చేయబడినవి. అరిక్కమేడు మరియు కడలూరు దగ్గర్లోని కుడిక్కాడు నందు గాజు పూసల పరిశ్రమ కనుగొనబడినది. విలువైన రాళ్ళు, లోహాలతో చేసిన ఆభరణాలను కొనడానికి స్తోమత లేని ప్రజలు ఇటువంటి గాజు పూసలను ఆభరణాలుగా ధరించినట్లు భావింపబడుచున్నది.

9th History Chapter-3 Telugu Medium.indd 47 23/04/2022 14:54:48

ముత్యాలవేట మరియు శంఖుగాజులు (Pearl Fishery and Shell Bangle):

పాంబన్ రేవు పట్టణం ముత్యాలవేటకు ప్రసిద్ధి. 'కీళడి' నందు ఒక ముత్యమును గుర్తించిరి. సంఘ కాల ప్రజలు శంఖు కర్పరము / గవ్వలతో చేసిన ఆభరణాలను ధరించుట సర్వసాధారణం. 'పరదవర్' ప్రజలు పాంబన్ దీవి నుండి శంఖువులు, గవ్వలను సేకరించి తెచ్చి, వాటిని కత్తిరించి, గాజులుగా తయారు చేసి ధరించిరి. ఇటువంటి శంఖువులు లేదా శంఖు భాగాలు వివిధ ప్రాంతాలలో లభ్యమైనవి. సంఘకాల స్త్రీలు శంఖాలతో తయారు చేసిన గాజులను ధరించినట్లు సంఘ సాహిత్యంలో చెప్పబడినది.



వరిగింజలచే ఒత్తబడిన కాల్చిన మట్టి ముద్రిక

వస్త్ర పరిశ్రమ (Textiles):

సంఘ కాల ప్రజల మరో ముఖ్యమైన వృత్తి దుస్తులు నేయుట. దీనికి సంబంధించిన నూలు కండెము, దుస్తుల ముక్కలు కొన్ని 'కొడుమనల్' నందు త్రవ్వకాల్లో కనుగొనబడెను. సంఘం సాహిత్యమునందు 'కళింగం' మరియు ఇతర దుస్తుల రకాలను గూర్చి చెప్పబడియున్నది. తమిళ భూభాగంలో ఖరీదైన దుస్తులు తయారీ చేశారని 'పెరిప్లస్' నందు పేర్కొనబడియున్నది.

నూలుకండెం (Spindle Whorls) ను ప్రత్తి నుండి నూలు పోగులను తయారు చేయుటకు ఉపయోగించిరి.

ద్రవ్యమారకం, వ్యాపారం, వర్తకులు మరియు వ్యాపార మార్గాలు (Exchange, Trade, Merchants and Trade Routes):

ప్రాథమిక ఉత్పత్తులైన ఆహార ధాన్యాలు పశుపోషణ వృత్తులను ప్రజలందరూ చేపట్టలేదు. వనరులు మరియు సరుకులు అన్ని ప్రాంతాల్లోను ఉండేవి కావు. ఉదాహరణకు కొండ ప్రాంతాల్లో చేపలు లేదా ఉప్పు దొరుకుట లేదు. అదేలాగ విధంగా తీరప్రాంతాల్లో వరి ధాన్యం సాగు చేయుట వీలుకాదు. ఈకారణాల వల్ల ప్రజలు ద్రవ్యమార్పిడి మరియు వర్తకం ద్వారా కావలసిన సరుకులను తీసికొనిరి. 'వణిగర్' (వ్యాపారులు) లు బృందాలుగా పలు రాజ్యాలకు పయనించి, వస్తువులు మరియు సరుకులను సరఫరా చేసిరి.

వర్తకులు (Traders):

తమిళ బ్రాహ్మి శాసనాలలో వనిగన్ మరియు నిగమ అను పేర్లు కలవు. బంగారం వ్యాపారులు, బట్టల వ్యాపారులు, ఉప్పు వ్యాపారులు వంటి పలురకాల వ్యాపారులు ఉండిరి. ఉప్పును విక్రయించెడివారిని 'ఉమనర్' అనిరి. వీరు కుటుంబ సమేతముగా ఎడ్లబండ్లపై సరుకులను నింపుకొని సంచార వర్తకాన్ని నిర్వహించారు.

రవాణా మార్గాలు (Means of Transport):

ఎడ్లబండ్లు మరియు జంతువులను సరుకుల రవాణాకు వినియోగించిరి. తమిళ ప్రాంతమంతటా వ్యాపార మార్గాలు ఉండెను. కలం, పలి, పడవ, తెప్ప, ఓడ, లాంచీ వంటివి సముద్రమార్గ రవాణాకు ఉపయోగింపబడెనని తమిళ సాహిత్యం స్పష్టీకరించుచున్నది.



ఎర్రరాళ్ళు పొదగబడి కంచుతో రూపొందించిన పులి – కొడుమనల్



గాజు పూసలు – 'పొరుందల్' త్రవ్వకాలలో లభ్యమైనవి



ఆరోవిల్లి నందు త్రవ్వకాలలో బయల్పడిన కంచుపాత్ర



కొడుమనల్ నందు లభించిన వస్త్రం మరియు నూలు కండెము



నూలు వడికెడి కండెము (కుదురు) – పట్టణం



గాజుల తయారీలో మిగిలిన శంఖుగాజు ముక్కలు

వస్తుమార్పిడి మరియు నాణెములు (Barter and Coins):

ఆర్థిక లావాదేవీలు ప్రధానంగా వస్తుమార్పిడి పద్ధతిలోనే జరిగాయి. ధాన్యాన్ని అందించి, చేపలను తీసుకున్నారు. ఉప్పు అత్యంత విలువైన వస్తువుగా ఉండెను. కావున ఒక నిర్ణీత పరిమాణం కల్గిన ధాన్యాన్ని ఇచ్చి,

9th History Chapter-3 Telugu Medium.indd 48 23/04/2022 14:54:48

బదులుగా అదే పరిమాణంలో ఉప్పును పుచ్చుకున్నారు. సంఘ కాల చేర, చోళ, పాండ్య, మలయాళ రాజుల కాలంలో నాణెములు విరివిగా వాడుకలో ఉండెను.

తమిళ విదేశీ సంబంధాలు (Tamilagam and Overseas Interactions):

ప్రాచీన తమిళులు తూర్పు మరియు పశ్చిమ దేశాలతో సత్సంబంధాలను కల్గియుండిరి. రోమను నౌకలు అరేబియా సముద్రాన్ని దాటి, తమిళ రాజ్య సముద్ర తీరాలకు వ్యాపార నిమిత్తంగా వచ్చాయి. బంగారం, వెండి, రాగి వంటివి దిగుమతి చేసికొనబడెను. మిరియాలు వంటి సుగంధద్రవ్యాలు, ఏనుగుదంతాలు, నవరత్నాలు వంటివి విదేశాలకు ఎగుమతి చేయబడెను.

గ్రీకు, రోమను, పశ్చిమాసియా వంటి పశ్చిమ దేశాల ప్రజలను 'యవనులు' (Yavanas) అని పిలుస్తారు. 'యవనులు' అను పదము గ్రీకు పదమైన 'అయోనియా' నుండి వచ్చినది.

'ముసిరి' రేవు పట్టణ వ్యాపారమును గూర్చి అగనానూరు గ్రంథంలో 149వ పద్యమందు క్రింది విధంగా చెప్పబడి ఉన్నది.

"యవనుల ఓడలు ముసిరి రేవులో బంగారాన్ని దింపి మిరియాలను తీసుకువెళ్ళాయి."



తమిళ రోమను వ్యాపార రవాణాప్రాంతాలు

తమిళనాడు నుండి ఎఱ్ఱ సముద్రతీరానికి (Tamilnadu to Red Sea Coast):

ఈజిప్టు దేశంలోని "బెరెనికే" అను ఓడ రేవు వద్ద 7.5 కి.గ్రా మిరియాలతో కూడిన ఒక భారతీయ జాడీ, టేకు కలప, తమిళ బ్రాహ్మి లిపి కలిగిన ఒక కుండ పెంకు లభించాయి. ఎర్ర సముద్రతీరంలోని బెరెనికే ఓడ రేవుకు ఉత్తర దిశయందు "ఖాసిర్ అల్ ఖాదిం" అని పిలువబడు ఇంకొక ఓడరేవు వద్ద లభించిన మూడు కాల్చిన మట్టి పాత్రలపై తమిళ–బ్రాహ్మి లిపిలో పనైయోరి, కనన్, సాతన్ అని లిఖింపబడియుండెను.

థాయ్‌లాండ్‌లోని 'ఖుయన్ లుక్ పాట్' అను చోట 'పెరుంపత్తన్‌కల్' అని వ్రాయబడిన శిల లభించెను. తమిళ



ఈజిప్టు దేశం 'బెరెనికే'లో మిరియాలు నింపబడిన తమిళుల కుండలు బయల్పడినవి.



'సాతన్' అని వ్రాయబడిన కాల్చిన మట్టి పాత్ర



పెరుంపత్తన్‌శిల, కువాన్ లుక్‌పాట్ – థాయ్‌లాండ్

సాహిత్యంలో దక్షిణాసియా పేరును 'సువర్ణభూమి"గా చెప్పబడియుండెను. 'పెరుంపత్తన్‌కల్' శిలను పెరుంపత్తన్ అను స్వర్ణకారుడు ఉపయోగించెను. బంగారు యొక్క స్వచ్ఛతను (Purity of Gold) నిర్ధారించుటకై ఈ శిల వాడబడెను.

పాలై – ఎడారి ప్రాంతములు

3.6 నగరాలు మరియు నౌకాశ్రయాలు (ఓడ రేవుల) అభివృద్ధి (Emergence of Towns and Ports):

తమిళనాడులో పట్టణీకరణం మొట్టమొదటగా సంఘం కాలంలోనే ప్రారంభమయ్యెను. కాల్చిన ఇటుకల నుపయోగించి కట్టడాలను, నివాస ప్రాంతాలను,

9th History Chapter-3 Telugu Medium.indd 49 23/04/2022 14:54:49

రహదారులను ప్రణాళికాబద్ధంగా నిర్మించారు. ఇంటి పై కప్పులకు పెంకులు వాడబడెను. ధాన్య గిడ్డంగులు, నీటి తొట్టెలు కట్టబడెను. కొన్ని నగరాలు ఓడ రేవులుగాను, హస్త కళా పరిశ్రమలుగాను ఉపయోగింపబడెను. తూర్పు తీరంలోని అరిక్కమేడు, కావేరీపూంపట్టణం, అళగన్‌కుళం మరియు కోర్కై ; కేరళలోని 'పట్టణం' వంటి నగరాలు ఓడ రేవులుగా ప్రసిద్ధిగాంచి యుండెను. కాంచీపురం, ఉరైయూరు, కరూరు, మధురై మరియు కొడుమనల్ నగరాలు స్వదేశీ వాణిజ్య కేంద్రాలుగా ఉండెను.

పట్టణ కేంద్రం / నగర కేంద్రము (Urban Centre) అంటే ఏమిటి?

ప్రణాళికాబద్ధమైన అమరిక, ఇటుక నిర్మాణాలతో పకడ్బంధీగా రూపొందింపబడిన నివాసస్థలమునే "నగర కేంద్రము" అందురు. వ్యవసాయేతర, వ్యాపార మరియు రాజకీయ వృత్తులను ఆధారంగా చేసికొనిన అధిక జనాభా నగరాలందు నివసిస్తారు. వివిధ రకాలైన ఉత్పత్తి కార్యకలాపాలకు నిలయాలు నగరాలే.

ఈ రేవు పట్టణాలందు అధిక స్థాయిలో వ్యాపార వస్తువులు మరియు సరుకులు వివిధ దేశాలకు, ప్రాంతాలకు ఎగుమతి చేయబడెను. ఇటువంటి మహానగరాలలోనే కాకుండా వందలకొలదీ గ్రామాల్లో ప్రజలు నివసించారు. కాంస్య వస్తువులు, పూసలు, శంఖు గాజులు, గాజు పూసలు, తమిళ బ్రాహ్మి లిపిలో పేర్లు ముద్రింపబడిన మట్టి పాత్రలు వంటివి రేవు పట్టణాలందు త్రవ్వకాలలో లభించాయి.

3.7 మతము, భక్తి విశ్వాసము (Faith and Belief Systems):

సంఘకాల సమాజం మరియు ఆర్థిక వ్యవస్థలందు వైవిధ్యం ఉన్నట్లే సంఘ ప్రజల మత విశ్వాసాల్లోను భిన్నత్వం ఉండెను. ఆత్మారాధన, పూర్వీకుల ఆరాధన, శౌర్యారాధన, అశ్వనీ దేవతారాధన వంటి పద్ధతులను సంగకాలపు ప్రజలు అనుసరించారు.

తొల్కాప్పియం నందు సంఘకాలపు ఐదు భూభాగాల్లో నివసించు ప్రజలు దైవారాధన విధానం

పట్టణం – కేరళ

కేరళ రాష్ట్రం, ఎర్నాకులం జిల్లా, వడక్కేకర గ్రామంలోని 'ఉత్తర పరవూర్' దగ్గర 'పట్టణం' అను ఊరు కలదు. ఇది తూర్పు మరియు పశ్చిమ దేశాలతో విదేశీ వాణిజ్య సంబంధాలను కలిగియుండిన ఒక ప్రాచీన రేవు పట్టణం.



పశ్చిమాసియాలో లభించిన కాల్చిన మట్టికుండ ఎంకులు


ఒకే కొయ్యతో చేయబడిన పడవ భాగం – పట్టణం



పచ్చ మరియు నీలి రంగు మిశ్రమ పూత పూయబడిన కుండ పెంకులు


ఆభరణ రాళ్ళగా పొందుపరచే ఎర్రపూసలు



బంగారు ఆభరణాలు – పట్టణం

9th History Chapter-3 Telugu Medium.indd 50 23/04/2022 14:54:49

కొడుమనల్ – తమిళనాడు

తమిళనాడు నందలి ఈరోడ్ నగరానికి ప్రక్కన 'కొడుమనల్' కలదు. పదిత్రుపత్తులో చెప్పబడిన 'కొడుమనం' ఇదియే. ఈ ప్రదేశంలో లోహయుగపు ప్రజల గాదెలు, ఇనుము, పూసల రాళ్ళు, శంఖుగాజులు సంబంధిత అవశేషాలు లభించాయి. ఇక్కడ 300 పైచిలుకు తమిళ – బ్రాహ్మి లిపితో వ్రాయబడిన మట్టి ముద్రలు లభించాయి.



లోహయుగపు ధాన్యపు గాదె – కొడుమనల్



గుర్రాల కొరకు చేయబడిన ఇనుప వలయాలు – కొడుమనల్



గవ్వలతో చేసిన గాజుల ముక్కలు మరియు శంఖం – కొడుమనల్





తమిళ–బ్రాహ్మి లిపి వ్రాయబడిన జాడీ



ఎర్రరంగు రాళ్ళతో చేసిన పూసలు – కొడుమనల్



కొడుమనల్ నందు లభించిన మానవ అస్థిపంజరం

తమిళనాడు – మధురై దగ్గరలోని కీళడి

మధురై నుండి తూర్పువైపు రామేశ్వరం వెళ్ళే జాతీయ రహదారి యందు "సిలైమాన్" గ్రామానికి దగ్గర్లోనే 'కీళడి' అను ప్రదేశం కలదు. ఇక్కడ ఉన్న 'పల్లి సందై తిడల్' అనబడు పెద్ద కొబ్బరితోట యందు భారత పురావస్తు శాఖ త్రవ్వకాలు జరిపెను. ఈ త్రవ్వకాల్లో సంఘకాల నగరం ఒకటి బయల్పడెను. ఇటుకరాతి కట్టడాలు, మురుగు నీటి కాలువలు, తమిళ–బ్రాహ్మి లిపి కలిగిన మట్టి పాత్రలు, ఎర్రరాయి పూసలు, ముత్యాలు, ఇనుప పరికరాలు, క్రీడా పరికరాలు, కాటుకను దిద్దెడి కంచు కడ్డీలు మొదలైన పురాతన వస్తువులు లభించాయి. ఇంకను పరిశోధిస్తే హస్తకళాకృతులు, సాంస్కృతిక వినియోగాలను గూర్చిన విషయాలు తెలియగలవు.



కీళడి నందలి ఇటుక రాతి నిర్మాణాలు



ఇటుకలతో నిర్మించిన కట్టడము – కీళడి

9th History Chapter-3 Telugu Medium.indd 51 23/04/2022 14:54:49



కొలిమి – కీళడి



ఇటుకలతో నిర్మించిన నీటి తొట్టి – కీళడి



స్ఫటికరాయితో చేసిన కర్ణాభరణాలు – కీళడి



కీళడిలో లభించిన వివిధ వస్తువులు మరియు ఆభరణాలు

చెప్పబడినది. కురింజి–మురుగన్; ముల్లై – తిరుమాల్; మరుదం–ఇంద్రన్; నెయిదల్ – వరుణన్; పాలై – కొట్రవై వంటి దేవతలను ఆరాధించినట్లుగా 'తొల్కాప్పియం' సూచించుచున్నది.

అయిననూ ప్రజలు ప్రకృతిని, మరణించిన వీరులను, తమ పూర్వీకులను పూజించారు. ప్రకృతిని మించిన శక్తిగా 'అనంగు' అనే ఒక శక్తి ఉండినట్లుగా సంఘ–సాహిత్యం తెలియజేయుచున్నది.

గుహల్లో లభించిన తమిళ–బ్రాహ్మి శాసనాల ద్వారా 'జైనమతం' అనుసరింపబడినట్లుగా తెలియుచున్నది. యజ్ఞ యాగాది క్రతువులు చేసినట్లుగా ఆధారాలు లభించాయి. ఒక్కో తెగ/ సమూహం ఒక్కో దైవారాధన పద్ధతులను భక్తి విశ్వాసాలను అనుసరించిరి.

3.8 సాంస్కృతిక కళలు (Culture of Arts):

సంఘ కాలమునందు వివిధ రకాలైన కళలు పోషింపబడినవి. మతపరమైన సాంప్రదాయాలలో 'వెరియాట్టం' అనెడి ఒక నాట్యం చేసెడివారు. కావ్యరచన, సంగీతం, నాట్యం వంటి కళలను అధిక సంఖ్యలో తెలిసికొనియుండిరి. సంఘకాల ఆహార పద్ధతులను గూర్చి సంఘ సాహిత్యంలో చెప్పబడియున్నది. స్త్రీలు కళ్ళకు, కనురెప్పలకు కాటుకను దిద్దుటకై కంచుతో తయారుచేసిన సన్నటి కడ్డీలను వినియోగించారు.



కాటుకను దిద్దెడి రాగికడ్డీ



కనురెప్పల అలంకరణకు ఉపయోగించిన రాగి కడ్డీ

9th History Chapter-3 Telugu Medium.indd 52 23/04/2022 14:54:49

కీళడి రాత లిపి మరియు సింధు రాత లిపి మధ్య సారూప్యతలు





వైగై నదీతీరంలోని కీళడి ప్రాంతమందు పురావస్తు త్రవ్వకాల్లో లభించిన ఆనవాళ్ళు సింధు నది నాగరికత వలే, 6వ శతాబ్దంలో తమిళనాడులో నగర నాగరికత ఉండెనని స్పష్టం చేస్తున్నాయి.



పొరునై: తమిళనాగరికతకు ఊయల తొట్టి: తమిళనాడులో ప్రవహిస్తున్న ఒకేఒక జీవనది పొరునై (తామ్రపర్ణి). ఇది తిరునల్వేలి మరియు తూత్తుకుడి జిల్లాలగుండా ప్రవహిస్తుంది. పొరునై నదీ పరివాహక ప్రాంతంలోని ఆదిచ్చనల్లూరులో జర్మన్ అన్వేషకుడు డా॥జాగోర్ మొట్టమొదటగా 1876లో పురావస్తు త్రవ్వకాలను చేపట్టెను. తర్వాత 1899–1905సం॥ కాలంలో ఆంగ్ల పురావస్తుశాస్త్రవేత్తయగు అలెగాండర్ రియా త్రవ్వకాలను చేపట్టెను. త్రవ్వకాల్లో లభించిన పురాతన వస్తువులను ఇతడు మద్రాసు గవర్నమెంటు మ్యూజియంలో భద్రపరిచెను. ఒక శతాబ్దానికి తర్వాత 2004వ సం॥ భారత పురావస్తుశాఖ త్రవ్వకాలను చేపట్టి; పరిశోధనా వివరాలను ఇటీవలే ప్రచురించింది. తదనంతరం తమిళనాడు పురావస్తుశాఖ ఆధ్వర్యంలో (2019–2021) ఆదిచ్చనల్లూరులోని ప్రాచీన శశ్మానవాటికలు మరియు నివాస శిథిలాల ప్రాంతంలో పురావస్తు త్రవ్వకాలు ప్రారంభమయ్యెను. సంగసాహిత్యం మరియు గ్రీకు సాహిత్యాల్లో కాననగు ప్రాచీన ఓడరేవు 'కొర్కై' నందు తమిళనాడు పురావస్తుశాఖ 1968లో త్రవ్వకాలు జరిపెను. కొర్కై వద్ద ప్రస్తుతం కొనసాగుతున్న (2020–21) త్రవ్వకాల్లో లభిస్తున్న ఆనవాళ్ళు కొర్కై ఓడరేవు మరియు దాని విదేశీ సంబంధాలను గురించి ఆసక్తికరమైన అంశాలను తెలియజేస్తున్నాయి.

ఆదిచ్చనల్లూరుకు కొద్ది మైళ్ళ దూరంలోనే ఉన్న 'శివకాలై' ప్రాంతంలో 2019వ సం॥ తమిళనాడు పురావస్తుశాఖ త్రవ్వకాలను చేపట్టగా, ఒక శిథిలమైన మట్టిపాత్రలో పొట్టు తీసిన (దంపుడు) వరిబియ్యం లభించెను. కాలాన్ని లెక్కించుటకొరకు ఈ శిథిలాల నమూనా అమెరికా దేశంలోని ఫ్లోరిడా రాష్ట్రంలోయున్న మియామి ఆధారిత బీటా అనలిటిక్ లేబరేటరీకి పంపించిరి. ఈ పరిశోధనాశాలలో చేపట్టిన రేడియోకార్బన్ డేటింగ్ విశ్లేషణలో ఆ శిథిలాలు సా.శ.పూ. 1155కు ముందు కాలంనాటిదని తేలింది. అంటే తామ్రపర్ణి నాగరికత 3200 సం॥ కాలంనాటిదని అర్థము.



ఆదిచ్చనల్లూరు, శివకాలై మరియు కొర్కై పురావస్తు త్రవ్వకాల్లో లభించిన వస్తువులు

సమాధులు: – 3 నుండి 12 అడుగుల లోతులో రాగిగచ్చుపై పూడ్చిపెట్టిన శవాల శిలాజాలు లభించాయి. వాటితోబాటు లభించిన మానవ ఎముకలు, పాత్రలు, బంగారం, అధిక తగరం కల్గిన కంచు మరియు ఇనుముతో చేసిన వస్తువులు బహుశా మరణించిన వ్యక్తికి చెందినవిగా ఉండవచ్చును.

9th History Chapter-3 Telugu Medium.indd 53 23/04/2022 14:54:52

బంగారు తలపట్టీ: చిన్న రంధ్రాలు మందమైన రేకులతో చేయబడి, చివరిలో ఒక తీగతో సంధానంపబడిన, చిన్న త్రిభుజాకార రంధ్రాలను కల్గియున్న వెడల్పాటి వృత్తాకార బంగారు తలపట్టీ (శిరోభరణం, కిరీటం, మకుటం).



అధిక తగరం కల్గిన కంచు: అధికస్థాయిలో తగరాన్ని కల్గిన కంచుతో చేయబడిన చిన్న మరియు పెద్ద పరిమాణంలోని పాత్రలు.





సింధు త్రవ్వకాల్లో లభించినది.



ఆదిచ్చనల్లూరు త్రవ్వకాల్లో లభించినది.

స్త్రీమూర్తి ప్రతిమలు: ఆదిచ్చనల్లూరులో లభించిన స్త్రీమూర్తి ప్రతిమలు సింధు నాగరికత కాలానికి చెందిన స్త్రీమూర్తి ప్రతిమలను పోలియున్నది.



ఇనుప పనిముట్లు: ఈటెలు, బల్లెములు, పొడవాటి బాకులు మొత్తం 32 లభించాయి.



కాల్చిన మట్టిపాత్రలు (నలుపు మరియు ఎరుపు): 500 కంటే ఎక్కువైన తమిళి (తమిళ్–బ్రాహ్మి) లిపిరాతను కలిగియున్న వివిధ ఆకారాల్లోని ఎరుపు రంగు మరియు నలుపు రంగులోని కాల్చిన మట్టిపాత్రలు.





ఆభరణాలు: రాగి మరియు ఇనుముతో చేయబడిన ఉంగరాలు; బంగారం, గాజు, దంతం, ఎముక మరియు గవ్వలతో చేయబడిన పూసలు మరియు గాజులు.



నీరు మరియు మురుగు కాల్వల నిర్వహణ: 29 ఇటుకల వరుసలతో మధ్యభాగంలో పెద్ద నీటితొట్టిని ఉంచి, దాని నుండి 9 టెర్రాకోట పైపుల చివరలు ఇంటి లోపలికి అనుసంధానించబడిన కటింగ్–ఎడ్జ్ సాంకేతిక పరిజ్ఞానం.



గవ్వ గాజుల పరిశ్రమ: పూర్తి గవ్వలు, పాక్షిక గవ్వలతో చేసిన గాజులు వంటివి కొర్కైలో ఉండిన గవ్వల పరిశ్రమకు ఆధారాలుగా ఉన్నాయి. సంఘ సాహిత్య పద్యాల్లో గవ్వగాజుల తయారీదారుల నివాసాలను గురించి చెప్పబడినది.

విదేశీ వాణిజ్యం గురించి తెలియజేయు మట్టిపాత్రలు మరియు నాణెములు.

విదేశాలకు చెందిన పింగాణి పాత్రలు, నలుపు రంగు మట్టిపాత్రలు సా.శ.పూ. 6వ శతాబ్దానికి ముందు కాలంలో విదేశీ వాణిజ్యంలో తమిళుల సంబంధాలను స్పష్టం చేస్తున్నాయి.

9th History Chapter-3 Telugu Medium.indd 54 23/04/2022 14:55:00

తమిళ – బ్రాహ్మి అక్షర లిపి

సంఘకాలంలో తమిళ భాషను వ్రాయుటకు తమిళ–బ్రాహ్మి లిపిని ఉపయోగించారు.



సారాంశము

- సంఘకాలమునందు వ్యవసాయ ఉత్పత్తి, సంఘ సమూహాల మధ్య సామాజిక బంధాలు, సముద్రాంతర వ్యాపారాలవలన పట్టణీకరణం ప్రారంభయ్యెను. తద్వారా సంస్కృతి అభివృద్ధి చెంది సంఘసాహిత్యం రూపొందెను.
- తర్వాత కాలంలో తమిళ సాహిత్యం 'తమిళ సంఘం' ద్వారా సంకలనం చేయబడెను.
- 'తొల్కాప్పియం' సూచించిన 'తినై' జీవనము తమిళదేశానికే చెందిన ఒక ప్రత్యేక జీవన విధానం.
- జాతి, తెగ, సమూహం అను విధానం నుండి రాజుల పాలనకు సంఘకాలంలోనే అంకురార్పణ జరిగెను.
- హిందూమహా సముద్ర ప్రాంతాల్లో సముద్రాంతర వ్యాపారం జరిగెను.
- తమిళనాడులో కాల్చిన ఇటుక నిర్మాణాలు, కట్టడాలు రూపుదిద్దుకున్నాయి.

9th History Chapter-3 Telugu Medium.indd 55 23/04/2022 14:55:00

కాలక్రమము

క్రీ.పూ. (సా.శ.పూ) 1300 నుండి క్రీ.పూ (సా.శ.పూ) 300 వరకు	లోహయుగము లేదా బృహత్‌శిలాయుగం
క్రీ.పూ. (సా.శ.పూ) 300 నుండి క్రీ.పూ (సా.శ.పూ) 300 వరకు	తొలి చారిత్రక యుగం / సంఘం యుగం సంఘం సాహిత్య యుగం
క్రీ.పూ. (సా.శ.పూ) 400 నుండి క్రీ.పూ (సా.శ.పూ) 300 వరకు	తమిళబ్రాహ్మి లిపి రూపకల్పన
క్రీ.శ (సా.శ.) 1వ శతాబ్దం	పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ
కీ.శ (సా.శ.) 1వ శతాబ్దం	ప్లిని యొక్క ప్రకృతీ చరిత్ర
కీ.శ (సా.శ.) 2వ శతాబ్దం	టాలమీ "జియోగ్రఫీ"
కీ.శ (సా.శ.) 2వ శతాబ్దం	వియన్నా పాపిరస్
కీ.శ (సా.శ.) 300 నుండి క్రీ.శ. (సా.శ.) 500 వరకు	సంఘం యుగం అనంతరం

మూల్యాంకనము

43G1V

I. సరియైన సమాధానాన్ని ఎన్నుకొనుము:

1. ప్రంఘం యుగమునందు వినియోగించిన అక్షర లిపి
   అ. ఆంగ్లం ఆ) దేవనాగరి
   ఆ. తమిళ–బ్రాహ్మి ఈ) గ్రంథ

2. తమిళనాడు నుండి శ్రీలంకకు పయనించిన వర్తకులు, గుర్రం వ్యాపారులను గూర్చి తెలియజేయు పాళి భాషలో రచించబడిన గ్రంథం.
   అ. దీపవంశం ఆ. అర్థశాస్త్రం
   ఇ. మహావంశం ఈ. ఇండికా

3. అటవీ భూములను వ్యవసాయ సాగులోనికి తెచ్చిన ప్రముఖ చోళరాజు.
   అ. కరికాలుడు ఆ. మొదటి రాజరాజు
   ఇ. కులోత్తుంగుడు ఈ. మొదటి రాజేంద్రుడు

4. చేరులను గూర్చి తెలియజేయు శిలాశాసనం.
   అ) పుగలూరు ఆ) గిర్నార్
   ఇ) పులిమాన్ కోంబె ఈ) మధురై

5. 'కయల్ ఒక గొప్ప పట్టణం' అని పేర్కొనిన వెనీస్ యాత్రికుడు.
   అ) వాస్కోడాగామా ఆ) అల్‌బెరూని
   ఇ) మార్కోపోలో ఈ) మెగస్తనీసు

6. (i) సంఘకాలంలోనే మొట్టమొదట నాణెములు ద్రవ్య చెలామణి కొరకు ప్రవేశపెట్టబడినవి.
   (ii) మౌర్య సామ్రాజ్య కాలంలో ఉత్తర భారతదేశీయు 'ప్రాకృత భాషను' ఉపయోగించిరి.
   (iii) ముసిరి' వాణిజ్యాన్ని గూర్చి 'వియన్నా పాపిరస్' అనబడు రోమను పత్రము తెలియజేయుచున్నది.
   (iv) తినై" అను అంశం తమిళ వ్యాకరణ గ్రంథమైన "పత్తుపాట్టు" నందు రచింపబడినది.
   అ) (i) సరి
   ఆ) (ii) సరి
   ఇ) (i) మరియు (ii) సరి
   ఈ) (iii) మరియు (iv) సరి

7. (i) పాండ్యులు, పాండ్య రాజ్యమును గూర్చి 'పదిట్రుపత్తు' గ్రంథం తెలియజేయుచున్నది.
   (ii) కావేరి పూంపట్టణంలోని వాణిజ్య ప్రక్రియలను గూర్చి అగనానూరు గ్రంథం తెలియజేయుచున్నది.
   (iii) చోళుల రాజ చిహ్నం పులి, చోళులు 'పులి' బొమ్మ ముద్రింపబడిన చతురస్రాకార రాగి నాణెములను పరిచయం చేశారు.

9th History Chapter-3 Telugu Medium.indd 56 23/04/2022 14:55:00

(iv) 'నెయిదల్' ఇసుకతో నిండిన ఎడారి ప్రాంతము.

అ) (i) సరి ఆ) (ii) మరియు (iii) సరి

ఇ) (iii) సరి ఈ) (iv) సరి

II. ఖాళీలను పూరింపుము:

1. శిలలు, తామ్రరేకులు, నాణెములు మరియు లోహ వలయాలపై ముద్రింపబడిన ఆధారాలకు _____ అని పేరు.
2. ఒక నిర్ణీత ప్రదేశాన్ని క్రమపద్ధతిలో త్రవ్వి, బయల్పడిన ఆధారాల ఆధారంగా ప్రాచీన ప్రజలను గూర్చి తెలుసుకొనుటను _____ అందురు.
3. మౌర్యుల కాలం నాటి ప్రభుత్వ వ్యవస్థ మరియు ఆర్థిక స్థితులను గూర్చి కౌటిల్యుడు వ్రాసిన గ్రంథం _____.
4. _____ అనునది తెగ లేదా సమూహం అనెడి అర్థంతో కావ్యాలందు ఉపయోగింపబడెను. ఇది ఒక నివాస ప్రాంతాన్ని, ప్రకృతి వ్యవస్థను గూర్చి ప్రత్యేకంగా వర్ణించును.
5. గ్రీకులు, రోమనులు మరియు పశ్చిమాసియా దేశాలకు చెందిన వారికి _____ అని పేరు.

III. సరియైన కథనమును గుర్తించుము:

1. (అ) కొడుమనల్ మరియు గుట్టూరు నందు ఇనుమును కరిగించిన ఆధారాలు లభించాయి.
   (ఆ) భారతదేశంతో రోమనులు మిరియాల వ్యాపారాన్ని గూర్చి తెలియజేయునది 'పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ'
   (ఇ) భారతదేశమునందు బంగారంతో చేసిన ప్రాచీన ముద్రిత నాణెములు లభించాయి.
   (ఈ) కంచు యుగము నందే సంఘ యుగానికి బీజం వేయబడెను.

2. (అ) చేరులు 'ఉరైయూరు'ను రాజధానిగా చేసికొని కావేరీ నదీ మైదాన ప్రాంతాలను పరిపాలించిరి.
   (ఆ) కరికాలచోళునిగూర్చి'మాంగులం'తమిళ–బ్రాపి శిలా శాసనాలు తెలియజేస్తున్నాయి.
   (ఇ) తమిళ బ్రాహ్మి శాసనాలలో 'వణిగన్' మరియు 'నిగమ' అనెడి వర్తకులను గూర్చి ప్రస్తావన యున్నది.
   (ఈ) 'ఉప్పు వ్యాపారులు' (వణిగర్స్) వ్యాపారానికై కుటుంబాలతో కలసి, ఎడ్లబండ్లపై ప్రయాణించిరి.

IV. జతపరచుము:

1. శాసన లిపి శాస్త్రం – ముఖ్యమైన చారిత్రక సంఘటనల గ్రంథం
2. చారిత్రక వృత్తాంతం – సంఘ యుగపు ఓడరేవు
3. పశుపోషణ – అత్యంత విలువైన రాతితో చేసిన ఆభరణం
4. నగిషీపని అచ్చు – శాసనాల అధ్యయనం
5. అరిక్కమేడు – పశువులను పోషించి, జీవనం సాగించెడి సంచార ప్రజలు

V. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములిమ్ము:

1. పురావస్తు ప్రదేశాలు గత చరిత్రకు నిదర్శనాలు – చర్చింపుము.
2. సంఘకాలమును గూర్చి తెలిసికొనుటకు నాణెములు ఒక ప్రముఖ ఆధారాలుగా ఎట్లు తోడ్పడుచున్నవి?
3. తమిళ పాలకులు మౌర్య సామ్రాజ్య ఆధిపత్యం క్రింద లేకుండా స్వతంత్రంగా వ్యవహరించారు. దీనిపై వ్యాఖ్యానించుము.
4. సంఘకాల ప్రజల ప్రధాన జీవనాధారము "వ్యవసాయం" కారణాలను పేర్కొనుము.
5. విదేశీ వాణిజ్య సంబంధాలు ప్రాచీన తమిళులకు గొప్పతనాన్ని అందించినది. తగిన ఉదాహరణలను తెల్పుము.

VI. క్రింది శీర్షికలోని ప్రశ్నలన్నిటికీ జవాబులనిమ్ము:

1. వీరుల స్మారక శిలలు.
   అ) పశుపోషణ ఆధారిత సమూహాల మధ్య కనిపించు సాధారణ ఆచరణ ఏది?
   ఆ) శత్రువుల పశు సంపదను అపహరించుటకు ప్రయత్నించినదెవరు?
   ఇ) మరణించిన వీరులు ఎలా గౌరవింపబడిరి?
   ఈ) వీరస్మారక శిలలు రూపొందించు విధానాన్ని గూర్చి వర్ణించిన తమిళ సాహిత్య గ్రంథం ఏది?
2. తమిళేతర ఆధారాలు (విదేశీ రచనలు)
   అ) తమిళేతర ఆధారాల ద్వారా మనం గ్రహించినదేమి?
   ఆ) పాండ్యరాజ్యము నుండి ముత్యాలు మరియు శంఖాలు ఎగుమతి చేయబడినవని తెలిపెడి మౌర్యకాల శాస్త్రీయ రచన ఏది?

9th History Chapter-3 Telugu Medium.indd 57 23/04/2022 14:55:00

ఇ) చారిత్రక వృత్తాంతం (Chronicle) అంటే ఏమిటి?

ఈ) భారతదేశము మరియు రోమను సామ్రాజ్యం మధ్య మిరియాల వ్యాపారం ఉండెనని చెప్పినదెవరు?

3. సంఘకాల చేతి వృత్తులు మరియు పరిశ్రమలు

అ) పట్టణీకరణం (urbanisation) యొక్క ప్రధానాంశాలు ఏవి?

ఆ) సంఘకాలంలో మట్టిపాత్రలు తయారు చేయు ప్రజలను ఏమని పిలిచిరి?

ఇ) సంఘ ప్రజలు ఉపయోగించిన వివిధ రకాల మట్టి పాత్రలను తెల్పుము.

ఈ)వ్యవసాయం మరియు యుద్ధములందు అవసరమైన ఇనుప వస్తువులను గుర్తించుము?

VI. క్రింది ప్రశ్నలకు విపులంగా జవాబులనిమ్ము:

1. సంఘకాల పాలనా వ్యవస్థపై రాజకీయశక్తుల ప్రాబల్యం ఎట్టిది?
2. వృత్తులు మరియు పరిశ్రమలు సంఘకాల ప్రజల ఆర్థిక స్తోమతను పెంచుటకు ఎట్లు తోడ్పడెను?

పరిశీలనా సరదా

విద్యార్థుల కృత్యాలు

సంఘకాల తమిళ రాజ్యం మరియు తమిళ భూభాగాలను దక్షిణ భారతదేశ పటమునందు గుర్తించుము:

ఒక పురావస్తు సంగ్రహాలయమును (Museum) సందర్శించి, ప్రాచీన ప్రజలకు చెందిన శాసనాలు, నాణెములు, పనిముట్లు వంటి వాటిని గూర్చిన సమాచారాన్ని సేకరించుము.

అరిక్కమేడు, కావేరిపూంపట్టణం, కీళడి మొదలగు ప్రాచీన చారిత్రక ప్రదేశాలను సందర్శింపుము.

ప్రాచీన ప్రదేశాలనుండి లభించిన పురావస్తు పరికరాలు మరియు తమిళ-బ్రాహ్మి లిపిపై ఒక అధ్యయనం / పరిశోధన చేయుము.

ఉపాధ్యాయుని మార్గదర్శక కార్యాచరణ (Assignments)

ఆదిమానవుల జీవితమును గూర్చి ఒక పవర్-పాయింట్ ప్రజంటేషన్‌ను అందించుము.

పరిశీలనా గ్రంథాలు

1. క. రాజన్, పురావస్తు దృష్టిలో సంగయుగం, ప్రపంచ తమిళ పరిశోధనా సంస్థ.
2. Champakalakshmi, R. Archaeology and Tamil Literary Tradition, Puratattva.
3. Rajan Gurukkal. Social formation in South India. Oxford University Press.

అంతర్జాల వనరులు

1. https: //www.britannica.com
2. https: //sangamtamilliterature.wordpress.com
3. https: //www.archeologia.univ

9th History Chapter-3 Telugu Medium.indd 58 23/04/2022 14:55:00



అంతర్జాల కృత్యం

'అరిక్కమేడు'ను కనుగొందాం

కనుగొందాం రండి...!



సోపానములు:

సోపానము 1. బ్రౌజర్ నందు ఇవ్వబడిన URL ను టైపు చేయుము. QR Code ను స్కాన్ చేయుము.

సోపానము 2. 'Bhuvan 2D' అనుదానిపై 'క్లిక్' చేయుము.

సోపానము 3. Search Box నందు 'అరిక్కమేడు'ను టైప్ చేయుము. 'Search' బటన్ నొక్కుము లేదా 'Enter key' ను నొక్కుము.

సోపానము 4. కుడిచేతి వైపున Satellite ఐచ్ఛికాన్ని ఎంపిక చేసి, ఉపగ్రహ చిత్రం నందు కనిపించు (అరిక్కమేడు) ప్రాంతాన్ని చూడుము. ఎడమవైపున నున్న ఃంః మరియు ఃౖఃలను క్లిక్ చేయడం ద్వారా దృశ్యాలను మరింత పెద్దదిగనో మరింత చిన్నదిగనో చూడవచ్చును.

సోపానము 1



సోపానము 2



సోపానము 3



సోపానము 4



Website URL
http://bhuran.nrsc.gov.in / .....
Website URL
https://playgoogle.com/store/apps/details?id.com.prajwal.history.science.isro.bhuvan.earth.map.satellite.

9th History Chapter-3 Telugu Medium.indd 59 23/04/2022 14:55:01

అధ్యాయము

4

మేధావుల జాగృతి సాంఘిక – రాజకీయ పరిణామములు

అభ్యసన లక్ష్యాలు

- క్రీ.పూ. (సా.శ.పూ) 6వ శతాబ్ధము నుండి క్రీ.పూ. (సా.శ.పూ) రెండవ శతాబ్దము వరకు ఏర్పడిన సామాజిక మార్పులను గూర్చి తెలుసుకొనుట.
- భారతదేశము లోని బౌద్ధ, జైన మరియు అజీవకం, పర్షియా లోని యొక్క జొరాస్ట్రియన్, చైనా లోని కన్ఫ్యూషియస్, టావోయిజం వంటి నూతన మత విశ్వాసముల సారాంశమును అర్థము చేసుకొనుట.
- రాజ్యముల ఆవిర్భావమునకు దారితీసిన అనుకూల పరిస్థితులను, ప్రత్యేకించి మగధ సామ్రాజ్యమును గురించి తెలుసుకొనుట.
- మౌర్యుల కాలమునకు పూర్వం మరియు మౌర్యుల పాలనలో సంభవించిన సాంఘిక – రాజకీయ మార్పులను గురించి తెలుసుకొనుట.

పరిచయము

క్రీ.పూ. (సా.శ.పూ) 6 వ శతాబ్ధములో వాణిజ్యము, పట్టణాభివృద్ధి పునర్జీవనము చెంది, ఉత్తర భారతదేశములో ఒక నూతన నాగరికత అభివృద్ధి చెందుటకు కారణమయినది. ముఖ్యమైన సాంఘిక, రాజకీయ మార్పులు సంభవించిన ఈ కాలములో బుద్దుడు – మహావీరుడు జన్మించిరి. వారి మరణానంతరము బౌద్ధ, జైన మతములు భారతదేశములో ముఖ్యమైన మతములుగా వ్యాప్తిచెందినవి. ఈ నూతన మత విశ్వాసములు, తత్వములను పెద్ద సంఖ్యలో అనుచరులు ప్రచారంచేయడంతో ఇవి గొప్ప మతములుగా వ్యాప్తి చెందినవి. ఈ కాలములో బౌద్ధ,జైన మతముల వలె పాలస్తీనాలో జొరాస్ట్రియనిజం, చైనాలో కన్ఫ్యూషియనిజం, టావోయిజం ఆవిర్భవించినవి.

4.1 క్రీ.పూ. (సా.శ.పూ) 6 వ శతాబ్ధములో మతము

కొత్త ఇనుప యుగములో ఏర్పడిన నూతన నాగరికతలన్నింటిలోను కొన్ని సాధారణ అంశములే కన్పించుచున్నవి. సరిక్రొత్త కళానైపుణ్యం, సుదూర వాణిజ్య అభివృద్ధి, చిన్న పట్టణములు, నగరముల అభివృద్ధి, విశ్వవ్యాప్త మతముల పుట్టుక సత్ప్రవర్తనా నియమావళి వికాసం మొదలైనవి వీటిలో ముఖ్యాంశములు. కావున క్రీ.పూ. (సా.శ.పూ) 6వ శతాబ్దము ఆర్థిక, సాంస్కృతిక మేధోసంపత్తికి సంబంధించిన ప్రత్యేక అంశములు అబివృద్ధి చెందిన కాలముగా విలసిల్లినది. ఈ కాలములోనే అనేక గొప్ప మేధావులు, తత్వవేత్తలు, నూతన మతములను స్థాపించి ఆకాలాన్ని గొప్ప చారిత్రక ప్రాధాన్యతను పొందునట్లుగా చేసిరి. చైనాలో కన్ఫ్యూషియస్ ఇరాన్‌లో జొరాస్టర్, భారతదేశములో మహావీరుడు, బుద్దుడు క్రీ.పూ (సా.శ.పూ) 6వ శతాబ్దంలో సుప్రసిద్ధులు.

4.2 కన్ఫ్యూషియనిజం మరియు టావోయిజం

క్రీ.పూ. (సా.శ.పూ) 6వ శతాబ్దములో చైనాలో కన్ఫ్యూషియస్ మరియు లావోట్సే వంటి గొప్ప తత్వవేత్తలిద్దరు జన్మించిరి. వీరిద్దరు మానవ సమాజమునకు సత్ప్రవర్తన మరియు క్రమశిక్షణను రూపొందించిరి నిర్మించబడినవి. వీరి మరణానంతరము వీరి జ్ఞాపకార్థముగా దేవాలయాలు నిర్మించబడినవి. వీరు భోధించిన భోధనలు మతములుగా మార్పు చెందినవి. ఇవి కన్‌ఫ్యూషియజం, టావోయిజం అని పిలువబడినవి. వీరు రచించిన గ్రంథములు చైనాలో చాలా

9th_History_Telugu_Unit_4.indd 60 16-08-2019 15:46:52



క్రీ.పూ. (సా.శ.పూ) 6వ శతాబ్దములో మేధావుల మేలుకొలుపుకు సంబంధించిన ప్రాంతములు

గొప్ప గౌరవాన్ని. కన్ఫ్యూషియిజం చైనా పాలకవర్గంపై మాత్రమే కాక సాధారణ ప్రజలపై కూడా తన ఆధిక్యతను చలాయించినది.

కన్ఫ్యూషియస్ (క్రీ.పూ. (సా.శ.పూ) 551 – 478)

కన్ఫ్యూషియస్ చైనాలో షాన్‌టంగ్ అను ప్రాంతములో క్రీ.పూ. (సా.శ.పూ) 551 లో జన్మించెను. ఇతను చరిత్ర, కవిత్వము, తత్వశాస్త్రము మరియు సంగీతమును అభ్యసించెను. ఇతను ఐదు ముఖ్యమైన గ్రంథములను రచించెను. 1. రికార్డు గ్రంథము – ఇది మానవ సమాజమునకు నైతిక విలువలు నియమాలను తెలియజేయుచున్నది. 2. సంగీత పాఠ్య గ్రంథము– నైతిక విలువలను కవితా రూపంలో వివరించును. 3. పరిణామ గ్రంథం – తత్వ జ్ఞానాన్ని గూర్చి తెలియజేయును. 4. వసంత ఋతువు, శరదృతువు: చారిత్రిక కథనం రాజకీయ నైతిక సూత్రాలను వివరించును. 5. చారిత్రక ఉద్గ్రంథం – ప్రాచీన చైనా దేశపు మతాలకు చెందిన సంఘటనలు, పౌరాణిక గాథలను తెల్పును.

కన్ఫ్యూషియస్ నైతిక పంచ మహాసూత్రములు (Five Cardinal Principles of Confucius' Ethics)

1. మానవత్వము
2. ధర్మము
3. సత్ప్రవర్తన
4. జ్ఞానము
5. నమ్మకము.


కన్ఫ్యూషియస్

జ్ఞానము కుటుంబము నుంచి మాత్రమే అభివృద్ధి చెందును. ఒక మంచి ప్రవర్తన కలిగిన కుటుంబము, క్రమశిక్షణ కలిగిన పౌరుడే సమాజమునకు పునాది. ఇతని దృష్టిలో ఉన్నతమైన మనిషి అనగా తెలివికలిగినవాడు, జ్ఞానిగా మాత్రమే వుండక సత్ప్రవర్తన కలిగి ఇతరులకు మార్గదర్శిగా యుండవలెను. బుద్ధి కుశలత, ధైర్యము, మంచిమనస్సు కలిగియుండవలెను.

9th_History_Telugu_Unit_4.indd 61 16-08-2019 15:46:55

పిల్లలు తమ తల్లిదండ్రులకు అణిగిమణిగి యుండవలెను. భార్య భర్త మాటకు కట్టుబడియుండవలెనని కన్ఫ్యూషియస్ తెలిపెను. తండ్రి ఆజ్ఞ తప్పు అయినప్పుడు కుమారుడు తన తండ్రికి ఎదురు చెప్పాలి తప్పని తెలిసినపుడు ఒక మంత్రి తన రాజు ఆజ్ఞను ధిక్కరించాలి అని తెలియజేసెను. రాజ్యపాలన గురించి ఒక రాజ్యమునకు మూడు ముఖ్యమైన అంశములు అత్యంత ఆవశ్యకరం. అవి : రాజ్యప్రజలకు తగినంత ఆహార వసతి, తగినంత సైనిక బలగం మరియు పాలకులపై ప్రజలకు దృఢ విశ్వాసం అవసరమని ప్రజలకు ఉద్బోధించెను.

టావోయిజం

కన్ఫ్యూషియస్ కాలమునకు ముందువుండిన తత్త్వజ్ఞానులలో చాలా గొప్ప తత్త్వజ్ఞాని లావోట్సే. ఇతను కన్ఫ్యూషియస్ కన్నా వయస్సులో 53 సంవత్సరములు పెద్దవాడు. లావోట్సే క్రీ.పూ. (సా.శ.పూ) 604 లో జన్మించెను. ఆ కాలములో రాజకీయ నాయకుల లంచగొండితనము, కుట్రలు కుతంత్రాలను చూచి మనస్సు చాలా కలతచెంది తన మాతృభూమి చైనాను వదలి ఒక ప్రశాంతమైన నిలయంలో జీవించెను. ఇతను 5000 పదములు కలిగిన ఒక గ్రంథమును రెండు భాగములుగా వ్రాసెను. తరువాత ఇతను ఆ ప్రాంతమును వదలి వెళ్ళిపోగా అతడు ఎక్కడ మరణించినది ఏ ఒక్కరికీ తెలియదు. అతను రచించిన టావో-టే-చింగ్ గ్రంథము నైతిక జీవితమునకు మార్గదర్శకముగా మిగిలెను.

లావోట్సే భోధనలు (టావోయిజమ్) (Teachings of Lao-Tse (Taoism))

- ప్రపంచములో మానవుల దుఃఖమునకు కారణము మానవుల యొక్క స్వార్థ బుద్ధి. స్వార్థము అమితమైన కోరికలను పుట్టించును. ఆ కోరికలను సంతృప్తిపరచుటకు వీలుకాదు.
- ప్రకృతిలో అన్నియూ సహజంగానే సంభవించును. మానవ ప్రవర్తన ప్రకృతికి అనుకూలంగా ఉండవలెను.
- మానవుడు ఎవరో ఒకరు క్రమబద్ధీకరించిన జీవితమును కొనసాగించుచున్నారు. జ్ఞానమును పొందిన మానవుడు వారి యొక్క నిష్కలంకమైన జీవితమును త్యజించుటయే ఇందుకు కారణము. వారు సంపాదించిన జ్ఞానముతో వారు ఒక పట్టణ నాగరికతను ఏర్పరచి తమకు తామే సంతోషము లేనిజీవితాన్ని గడుపుచున్నారు.



లావోట్సే

4.3 జొరాస్ట్రియనిజం (Zoroastrianism)

మనకు తెలిసిన చాలా పురాతనమైన ప్రపంచ మతాలలో జొరాస్ట్రియనిజం ఒకటి. క్రీ.పూ. (సా.శ.పూ) 6వ శతాబ్దములో అభివృద్ధి చెంది మధ్య ప్రాచ్య భాగములో ఆధిక్యతను చలాయించిన మూడు మహా పారశీక సామ్రాజ్యములకు జాతీయ మతముగా ఇది ఉండినది. జొరాస్ట్రియనిజంను స్థాపించినవారు పర్షియా చెందిన "జొరాస్టర్". తమ దేశ ప్రజలు ప్రాచీన కాలదేవుళ్ళను కొలుచుట చూచి బాధపడి ఈ పద్ధతికి వ్యతిరేకంగా జొరాస్టర్ విప్లవమును రేకెత్తించెను. వెలుతురునిచ్చు దేవుడు; ప్రపంచానికి ఒకే ఒక దేవుడు అతనే "అహురమజ్దా" అని ప్రకటించెను.

జొరాస్ట్రియన్స్ యొక్క పవిత్ర గ్రంథము "జంద్అవెస్తా". ఇది వివిధ కాలాలలోని పవిత్ర గ్రంథాల నుండి గ్రహించిన మత కీర్తనలు, ప్రార్థనా గీతాలు, చట్టాలు, పురాణాలు, పవిత్ర గాథల యొక్క సంకలనము. జొరాస్ట్రియన్ తత్వములు ఆచార క్రియలు వేదాలలో పేర్కొన్న తత్వముల ఆచారక్రియలతో పోలి యున్నవి.

భోధనలు

ఒక మతము లేదా ఒక రాజ్యము లేదా ఒక సమాజము యొక్క ప్రాథమిక ఉద్దేశ్యము క్రమశిక్షణను అభివృద్ధిచేయుట అని జొరాస్టర్ భోధించెను. మనసా, వాచా, కర్మ లందు పవిత్రత కలిగియుండుటయే ఒక గొప్ప మతము యొక్క సిద్ధాంతము. అహురమజ్దా యొక్క ముఖ్యమైన గుణములు 1. వెలుతురు 2. మంచి మనస్సు 3. మంచితనము 4. రాజ్యపాలన 5. భక్తి 6. ఆరోగ్యము 7. శాశ్వతత్వము కలిగియున్నారని జొరాస్టర్ భోధించెను. అహురమస్తా సత్యమును ఎరిగినవాడు, సర్వశక్తులు కలిగినవాడు,

9th_History_Telugu_Unit_4.indd 62 16-08-2019 15:46:55

సర్యాంతర్యామి, జొరాస్టియ మతములో జంతు బలి మరియు విగ్రహారాధన లేవు. దేవుని రూపమనగా అగ్నిదేవుడిని పూజించుటయే గొప్ప ప్రార్థనగా భావించబడినది. దానము చేయుటకు, పేదలకు సేవ చేయుటకు అధిక ప్రాముఖ్యత ఇవ్వబడినది. మానవ సుగుణాలు అనునది ప్రార్థన, ధ్యానము, యాగముల ఆచారవ్యవహారములు మాత్రమే కాదు; చెడును ఎదురించి పోరాడుట మంచి చేయుటకు ప్రయత్నించుట అహురమజ్దా యొక్క కార్యకలాపములకు సహాయపడుట కూడా సత్కార్యములగును.

4.4 భారతదేశములో ఇనుప సాంకేతిక పరిజ్ఞానము ప్రభావము (Impact of Iron Technology in India)

గంగా మైదాన ప్రాంతములోని ప్రజలు వారి అవసరములకు మించి ఆహార పంటలను పండించుటను తెలుసుకొన్నారు. కావున ఇతర ప్రాంతములలో జీవించు ప్రజలు చేతి వృత్తులను నేర్చుకొనుటకు అవకాశము దొరికినది. వ్యవసాయదారులవలె చేతి వృత్తి కళాకారులు తమకు ముడి పదార్థములను సేకరించి యిచ్చుటకు, తమ వస్తువుల సరఫరా కొరకు కొందరిని నమ్మి జీవించవలసివచ్చినది. ప్రారంభ దశ పట్టణాభివృద్ధి రెండు దశలుగా జరిగినది. మొదటిది కొన్ని గ్రామములు ఇనుప పరికరములను తయారుచేయుట, మట్టి కుండలను తయారుచేయుట, వడ్రంగము, చేనేత పనులలో పాల్గొనుట వలన పట్టణాభివృద్ధి జరిగినది. మరొకటి గ్రామాలలో ప్రత్యేక నైపుణ్యము కలిగిన చేతివృత్తి, కార్మిక సంఘములు ముడిపదార్థములు దొరుకు ప్రాంతములు మరియు వస్తువిక్రయ కేంద్రాలు (విపణిలు)ను అనుసంధానము చేయుట వలన ఈ అభివృద్ధి జరిగినది. ఈవిధముగా ప్రజలు ఒకే ప్రాంతములో చేరి గ్రామములు, పట్టణాలు, వస్తువిక్రయ కేంద్రములను ఒకటిగాచేయుట వలన పట్టణాభివృద్ధికి అవకాశము ఏర్పడినది. వైశాలి, శ్రవస్తి, రాజగృహ కౌశాంబి మరియు కాశి గంగా మైదానములో కొన్ని ముఖ్యమైన వ్యాపార కేంద్రములుగా వెలసినవి.

4.5 మతము: మలి ఋగ్వేద కాలం(Religion: Post-Rig Vedic)

ఋగ్వేదము వ్రాయబడిన తరువాతనే యజుర్, సామ, అధర్వణ వేదములు వ్రాయబడినవి. కర్మకాండల కావ్యము బ్రాహ్మణాలు; సంగీతపు పాటల పదములు ఋగ్వేద పాటల రెండు వ్యాఖ్యానాలు అరణ్యకములు; అడవులలో రహస్యముగా అభ్యసించు జ్ఞానము మరియు ఉపనిషత్తులు, క్రీ.పూ. (సా.శ.పూ) 1000 – 600 మధ్య కాలములో గంగా మైదాన ప్రాంతములో రచించబడినవి.

4.6 జైన మతము మరియు బౌద్ధ మతము (Jainism and Buddhism)

గంగా మైదాన ప్రాంత వ్యవసాయంలో ఇనుప నాగళ్ళకు ఎద్దుల ఉపయోగము ఆవశ్యకముగా వుండినది. కావున, వేద క్రతువులు, యాగముల కొరకు అనేక జంతువులను బలి ఇచ్చేవారు. ఈ చర్య ప్రజల మధ్యలో కోపాగ్నిని రగిల్చినది. జైనులు, బౌద్ధుల మత స్థాపకులు, యాగముల కొరకు జంతువులను బలియిచ్చుటను వ్యతిరేకించిరి. బ్రహ్మచర్యము, కోరికలను వీరు చాలా వరకు భిక్షువులుగానే జీవించిరి. త్యజించుట, ధన ఆస్తులపై విరక్తి వంటి సత్ప్రవర్తన కారణంగా ఈ క్రొత్త మత భోధకులను ప్రజలకు చేరువ చేసింది. కాలక్రమములో వేద క్రతువుల ఆడంబర ఖర్చు, జంతుబలి, ఆస్తులపై వ్యామోహము మొదలగు చర్యలు ప్రజలను కాలక్రమములో జైన, బౌద్ధ మతముల వైపు ఆకర్షించునట్లు చేసెను.

బుద్ధుడు మరియు మహావీరుడు పవిత్రమైన మరియు సాధారణ ఆదర్శ జీవితమును గడిపిరి. మగధ సామ్రాజ్య రాజులు బింబిసారుడు మరియు అజాతశత్రువులకు వీరు సమకాలికులు. వాణిజ్యపరముగా అభివృద్ధి చెందిన ఉత్తరభారతదేశ నగరములైన కౌశంభి, కుశీనగరము, బెనారస్, వైశాలి మరియు రాజగృహ వైశ్యుల ప్రాధాన్యతను పెంపొందించినది. వైశ్యులు వారియొక్క సామాజిక హోదాను పెంచుకొను కోరికతో జైన మరియు బౌద్ధ మతము వైపు ఆకర్షితులైరి.

జైన మతము:

మహావీరుడు: జననము మరియు జీవితము

వర్ధమాన మహావీరుడు క్రీ.పూ. (సా.శ.పూ) 599లో వైశాలి నగర సమీపములో కుంద గ్రామములో జన్మించెను. ఇతని తల్లి త్రిశల, లిచ్ఛావి వంశ యువరాణి. ఇతను తన ప్రారంభ జీవితమును యువరాజుగా గడిపి 'యశోద' అను యువరాణిని వివాహమాడెను. ఈ జంటకు ఒక కుమార్తె జన్మించినది. తన 30 వ ఏట తాను రాజభవనమును విడిచి సన్యాసిగా మారిపోయెను. సుమారు 12 సంవత్సరములు మహావీరుడు ఒక ప్రాంతము నుండి

9th_History_Telugu_Unit_4.indd 63 16-08-2019 15:46:55

మరొక ప్రాంతమునకు సంచారము చేయుచు, కఠిన తపస్సు చేయుచు తన శరీరమును శుష్కింప చేసుకొనెను. తాను సన్యసించిన పదమూడవ ఏట గొప్ప జ్ఞానము (కైవల్యము)ను పొంది అప్పటి నుంచి జీనుడు (ప్రపంచమును జయించిన వాడు) అని పిలువబడెను.


మహావీరుడు

ఇతను తీర్థంకరుల పారంపర్యములో 24వ తీర్థంకరుడు మరియు చివరి తీర్థంకరుడని అభిప్రాయపడిరి. ఋషభ మొదటి తీర్థంకరుడు, పార్శ్వనాథుడు 23వ తీర్థంకరుడు. మహావీరుడు మగధ, విదేహ మరియు అంగరాజ్యములలో విస్తారముగా తన భోధనలను ఉపదేశించెను. మగధ రాజులైన బింబిసారుడు, అజాతశత్రువు ఇతని యొక్క భోధనలకు ఆకర్షితులైనారు. వేలకొలది ప్రజలు మహావీరుని అనుసరించిరి. 30 సంవత్సరములు తన భోధనలు ప్రచారము చేసిన తరువాత క్రీ.పూ. (సా.శ.పూ) 527 లో తన 72వ ఏట రాజగృహమునకు సమీపమున ఉన్న 'పావపురి'లో మరణించెను.

మహావీరుని బోధనలు

త్రిరత్నములు (మూడు రత్నములు) అని పిలువబడు జైనమత ముఖ్యమైన మూడు సిద్ధాంతములేమనగా

1. మంచి నమ్మకము: మహావీరుని బోధనలు మరియు జ్ఞానముపై నమ్మకమును వుంచుట.
2. మంచి జ్ఞానము: దేవుడు లేడు, ప్రపంచం సృష్టికర్త లేకుండానే ప్రపంచం వున్నది. ప్రతి వస్తువుకు ఆత్మ వుంది అని తెలుసుకొనుట.
3. సత్ప్రవర్తన: ఇది మహావీరుని యొక్క పంచ మహాప్రతములు అహింస, నిజాయితీ, దయ, సత్యముగా ఉండుట, ఇతరుల ఆస్తులపై ఆశపడకుండా జీవించుట.

జైన మత వ్యాప్తి

జైన మత విశ్వాసములను వ్యాప్తి చేయుటకు మహావీరుడు మఠములను స్థాపించెను మరియు జైన సన్యాసులు నిష్ఠయైన కఠోర జీవితమును గడిపిరి. ఉత్తర భారతదేశములో ఈ మతమును ధననందుడు, చంద్రగుప్తమౌర్యుడు, ఖారవేలుడు మొదలగు రాజులు ఆదరించిరి. క్రీ.పూ. (సా.శ.పూ) 4వ శతాబ్దములో కర్ణాటకలో పశ్చిమ భారతదేశములో ఈ మతమునకు ఎక్కువ ప్రజాదరణ లభించినది. జైన మతము ప్రజలందరిలోను ఒక ఉత్తేజమును కలుగునట్లు చేసినది. బ్రాహ్మణుల వర్ణాశ్రమ ధర్మమును వ్యతిరేకించినది. ఈ మతమును అనుసరించినవారు వ్యయముతో కూడుకొనిన క్రతువులు మరియు జంతుబలులను చేయుట మానుకొనిరి. ప్రాణమున్న మరియు ప్రాణములేని ప్రతి వస్తువుకు ఆత్మ మరియు చైతన్యమున్నది, అవి బాధను వెలువరించగలవని మహావీరుడు భోధించెను.

జైన మత విభజన

కాలగమనములో జైనమతము దిగంబరులు (వస్త్రమును ధరించనివారు), శ్వేతంబరులు (తెల్లని వస్త్రమును ధరించువారు) అను రెండు శాఖలుగా విడిపోయెను.

జైనమత పతనము

రాజ్యాదరణ లేకపోవుట, కఠినత్వము, శాఖలుగా విభజన మరియు బౌద్ధమతరాక భారతదేశములో జైన మత పతనమునకు కారణమైనవి.



భారతదేశంలో అతి ఎత్తైన జైన శిల కర్ణాటక రాష్ట్రంలోని శ్రావణబెళగొళ యందున్న బాహుబలి (గోమఠేశ్వరుడు) విగ్రహము. దీని ఎత్తు 57 అడుగులు.



9th_History_Telugu_Unit_4.indd 64 16-08-2019 15:46:56

మీకు తెలుసా?

జైన కంచి: క్రీ.శ. (సా.శ) 7వ శతాబ్దములో తమిళనాట వున్న ముఖ్యమైన మతములలో జైనమతము ఒకటి. పల్లవరాజైన మహేంద్రవర్మ "అప్పర్" అని పిలువబడిన "తిరునావుక్కరసర్" యొక్క ప్రేరణతో జైన మతమునకు మారెను. ప్రస్తుత కంచి నగరమునకు సమీపమున "జైన కంచి" యున్నది. అక్కడ మీరు జైన మఠాలను దర్శించవచ్చును. వాటిలో చాలా ముఖ్యమైనది "తిరుపరుత్తుకుండ్రం" అను జైన దేవాలయము. ఈ దేవాలయ గోడలపై మహావీరుని యొక్క జీవిత చరిత్ర కథారూపంలో చిత్రించబడియున్నది.

బౌద్ధ మతము

గౌతమ బుద్ధుడు జననము మరియు జీవితము

గౌతమ బుద్ధుడు ప్రస్తుత నేపాల్‌లో క్రీ.పూ. (సా.శ.పూ) 567లో కపిలవస్తు నగరమునకు సమీపమున వున్న లుంబిని వనములో జన్మించెను. ఇతని తండ్రి శుద్ధోధనుడు శాక్య క్షత్రియ వంశమునకు చెందిన రాజు. గౌతమ బుద్ధుని యొక్క నిజ నామము సిద్ధార్థుడు. ఇతను శాక్య తెగకు చెందినవాడు. కావున ఇతనిని "శాక్యముని" అని కూడా పిలిచిరి. ఇతని తల్లి మాయాదేవి (మహామాయ), ఇతను జన్మించిన కొన్ని రోజులకే మరణించినది. ఇతను తన పిన తల్లి (గౌతమి)చే పెంచిపోషించబడెను. ప్రాపంచిక వ్యవహారములనుంచి తన ఆలోచనను వేరుచేయుటకుగాను ఇతనికి పదహారవ ఏటనే యశోధర అను యువరాణితో వివాహము జరిపించిరి. సిద్ధార్థుడు తన సహచారిణి యశోధరతో కొంతకాలము విలాసవంతమైన దాంపత్య జీవితమును గడిపెను. ఈ దంపతులకు "రాహులుడు" అను కుమారుడు జన్మించెను.

ఒక రోజు సాయంత్రం సిద్ధార్థుడు నగరములో సంచారము చేయుచుండు సమయములో తన బంధువులచే వదలిపెట్టబడిన ఒక ముదుసలి, శరీర బాధలతో శోకించుచున్న ఒక రోగి, ఒక మృతదేహము చుట్టు కూర్చొని విలపించు బంధువులు వంటి దృశ్యములు చూసిన సిద్ధార్థుని మనస్సు చాలా కలత చెందినది. ప్రపంచమును త్యజించిన సన్యాసి ఎటువంటి కష్టాలు లేకుండా సంతోషముగా జీవించుటను చూసెను. ఈ నాలుగు మహాదృశ్యములు అతనిని ప్రపంచమును త్యజించి దుఃఖమునకు మూలకారణమును వెదుకుటకు పురికొల్పెను. క్రీ.పూ. (సా.శ.పూ) 537లో తన 30వ ఏట తన భార్యను, కుమారుని వదలి, అంతఃపురమును వీడి సత్యాన్వేషియై అడవులకు వెళ్ళెను. ఒక రావి చెట్టు క్రింద చాలా రోజులుగా కూర్చొని తపస్సు చేసి జ్ఞానోదయమును పొందెను. తాను జ్ఞానోదయము పొందిన ఆ ప్రాంతము ప్రస్తుతం బీహార్‌లోవున్న "బుద్ధగయ" ఇది మహాబోధి దేవాలయం అని పిలువబడుచున్నది.



గౌతమ బుద్ధుడు

జ్ఞానోదయము కలిగిన పిమ్మట తాను పొందిన జ్ఞానమును ప్రజలకు తెలియజెప్పాలని బుద్ధుడు నిర్ణయించెను. బుద్ధుడు వారణాశికి వెళ్ళి తన మొదటి బౌద్ధ ప్రసంగమును సారనాథ్‌లో ప్రసంగించెను. వేలమంది ప్రజలు తమ కుటుంబసభ్యులతో సహా ఇతని అనుచరులైరి. 45 సంవత్సరముల మత ప్రచారము తర్వాత క్రీ.పూ. (సా.శ.పూ) 487లో తన 80వ ఏట ఉత్తరప్రదేశ్‌లోని గోరక్‌పూర్ సమీపములో కుసినగరములో నిర్యాణము చెందెను.

బుద్ధుని బోధనలు:

(i) నాలుగు మహా సత్యాలు: 1. ప్రపంచము కష్టాలు, దుఃఖాలతో కూడుకొన్నది. 2. అత్యాస, కోరికలు దుఃఖమునకు మూలకారణము. 3. ఆశను, కోరికలను త్యజించుటవలన దుఃఖమును జయించవచ్చును. 4. క్రమశిక్షణ కలిగిన జీవితమును గడుపుట వలన లేక బుద్ధుడు భోధించిన "అష్టాంగ మార్గములను" అనుసరించుట ద్వారా దీనిని సాధించవచ్చును.

(ii) నిర్వాణము పొందుట: బుద్ధుని బోధనల ప్రకారము ఒక మానవుడు మహా ఆనందము లేక నిర్వాణమును క్రమశిక్షణతో జీవించుటచేతను, బుద్ధుని అష్టాంగ మార్గములను అనుసరించుటచేతను పొందవచ్చును.

(iii) ఉన్నతమైన అష్టాంగ మార్గము: నిర్మలమైన మనోపరిపక్వత పొందుటకుగాను బుద్ధుడు 8 సూత్రములను భోధించెను. 1. మంచి నమ్మకం 2. మంచి ఆసక్తి 3. మంచి సంభాషణ 4. మంచి క్రియ 5. మంచి జీవన విధానము 6. మంచి ప్రయత్నము 7. మంచి ఆలోచన 8. మంచి ధ్యానము ఈ అష్టాంగమార్గములను ఆచరించిన వారు స్వచ్ఛ మనోస్థితిని పొందుదురని బుద్ధుడు తెల్పెను.

9th_History_Telugu_Unit_4.indd 65 16-08-2019 15:46:57



బౌద్ధమత వ్యాప్తి

తనబోధనలనుభారతదేశంలోవ్యాపింపజేయుటకు బుద్దుడు బౌద్ధ సంఘమును స్థాపించెను. బౌద్ధ మతమును వ్యాప్తి చేయు భిక్షువులు (పురుష సన్యాసులు), భిక్షిణిలు (స్త్రీ సన్యాసులు) నియమించబడిరి. వీరు స్వచ్ఛమైన, నిరాడంబర సన్యాస జీవితమును జీవించిరి. బౌద్ధ మతము మధ్య ఆసియా, శ్రీలంక, టిబెట్, ఆగ్నేయాసియా, తూర్పు దేశములైన చైనా, మంగోలియా, కొరియా, జపాన్, వియత్నాం దేశములలోను వ్యాప్తిచెందినది.

బౌద్ధమత విభజన

క్రీ.పూ. (సా.శ.పూ) 2వ శతాబ్దములో కనిష్కుని పరిపాలనా కాలములో బౌద్ధ సన్యాసి నాగార్జునుడు బౌద్ధ మతములో ఒక సంస్కరణను తీసుకువచ్చెను. బౌద్ధమతము హీనయానము, మహాయానము అను రెండుగా విడిపోయెను.

1. హీనయానము (చిన్న మార్గము) –ఇది బుద్దుడు బోధించిన నిజమైన బోధనలు. ఈ బోధనలను అనుసరించినవారు బుద్దుని గురువుగా అంగీకరించిరి. బుద్దుని దేవుడిగా పూజించలేదు. వీరు విగ్రహారాధనను వ్యతిరేకించిరి. సాధారణ ప్రజల భాష అయిన "పాళి" భాషను ఉపయోగించిరి.

2. మహాయానము (పెద్ద మార్గము) – బుద్దుని దేవునిగా పూజించిరి. భోదిసత్వుడు బుద్దుని యొక్క పూర్వ అవతారముగా భావించిరి. మహాయానమును అనుసరించినవారు బుద్దుని మరియు భోదిసత్వుని విగ్రహాలను ఏర్పరచి వారి గొప్పతనమును చెప్పి పూజించిరి, మంత్రములను పఠించిరి. వీరు తమ మత గ్రంథములను సంస్కృతములో లిఖించిరి. ఈ మహాయాన శాఖను కనిష్కుడు ఆదరించెను.

మీకు తెలుసా?

బుద్దుని యొక్క అనుంగు శిష్యుడిగా వుండిన "ఆనందుడు" ఒకసారి బుద్దునితో స్త్రీలు సన్యాసమును స్వీకరించ వచ్చునా? అని ప్రశ్నించెను. దానికి బుద్దుడు స్త్రీలు ప్రాపంచిక సుఖములను, ఆడంబర జీవితమును త్యజించినట్లయితే వాళ్ళుకూడా పురుషుల వలె సన్యసించవచ్చును, నిర్యాణము పొందవచ్చునని తెలిపెను.

బౌద్ధమత క్షీణత

బౌద్ధమతము ఈ క్రింది కారణములచే పతనావస్థకు చేరుకొన్నది.

1. బౌద్ధ మతము ప్రజలు మాట్లాడుకొనే పాళీ భాషలో ప్రచారము చేసినందువలన మంచి పేరును ప్రజల మధ్యలో మంచి పేరును పొందియుండినది. తర్వాత కాలములో బౌద్ధ గ్రంథాలు సంస్కృత భాషలో వ్రాసినందువలన సామాన్య ప్రజలకు ఆ భాషను అర్థము చేసుకొనుటకు కష్టతరమైనది.
2. బౌద్ధమతము హీనయానము, మహాయానము అని రెండు శాఖలుగా విడిపోయినది. వేరొక ముఖ్యమైన కారణము మహాయానములో విగ్రహారాధన వున్నందున బౌద్ధమతమునకు హిందు మతమునకు

9th_History_Telugu_Unit_4.indd 66 16-08-2019 15:46:57

భేదములేకుండా పోయినది.

3. గుప్తుల కాలములో బౌద్ధమతము రాజుల ఆదరణను పొందలేదు.

4. హూణులు మరియు తురుష్కుల దండయాత్రలు బౌద్ధమతమును ఇంచుమించు అంతమొందించెను.

4.7 ఇతర మత శాఖలు (Other Heterodox Sect)

అజీవకం: బౌద్ధమతము, జైనమతము ఆవిర్భవించిన కాలములో "అజీవకం" అను ఒక క్రొత్త శాఖ ఉద్భవించినది. ఈ మతమును స్థాపించిన వాడు "గోసలుడు" (మస్కరి పుత్ర గోసలుడు) ఇతను మహావీరుని స్నేహితుడు. కొంతకాలము వరకు వీరిరువురును కలిసియుండిరి. తర్వాత గోసలుడు విడిపోయి "అజీవిక" శాఖను స్థాపించెను. నాస్తిక శాఖయైన "అజీవకం" మానవుల ప్రస్తుత స్థితి పూర్వకర్మక్రియల ఫలితము (కర్మసిద్ధాంతము) అనుటను నిరాకరించెను. గోసలుడు ధర్మము భక్తి ఏవిధముగను మానవుని చివరి దశను నిర్ణయించదని వాదించెను.

"అజీవకులు" దక్షిణ భారతదేశములో తక్కువ సంఖ్యలో వుండిరి. చోళుల కాలములో వీరిపై ఒక ప్రత్యేక సుంకము (పన్ను) విధించబడినది. బౌద్ధ కావ్యము "మణిమేఘులై", జైన కావ్యము "నీలకేశి", శైవకావ్యము "శివజ్ఞానసిద్ధియర్" తమిళ కావ్యములలో అజీవిక తత్వమును గురించిన అంశములు కొంతవరకు ఉన్నవి.

గణ –సంఘములు

బుద్ధుడు మరియు మహావీరుని కాలంలో రెండు రకాల ప్రభుత్వాలు ఉండినవి. అవి: రాచరిక ప్రభుత్వం మరియు తెగల పెద్దల పాలన లేదా గణ – సంఘములు. గణ – సంఘములు రాజ్యములకు సమాంతరముగా రాజకీయ వ్యవస్థను ఏర్పరచెను. వైదిక ఆచారములు మరియు వర్ణ నిబంధనలు పాటించవు. గణ – సంఘములు శాక్య, కొలియ, మల్ల వంటి ఏక తెగగా గాని వ్రిజ్జి, విష్ణి (సమాఖ్య వైశాలిలో ఉండెను) వంటి సమాఖ్య తెగలుగా కాని ఏర్పడియుండెను. అవి క్షత్రియ రాజకుల మరియు బానిసలు, కార్మికులతో కూడిన దశకర్మకార.

4.8 సామ్రాజ్యముల ఆవిర్భావము (Rise of Kingdoms)

క్రీ.పూ. (సా.శ.పూ) 6వ శతాబ్ధములో సామ్రాజ్యములు, తెగల పెద్దల పరిపాలన, నాయక పరిపాలన, మరియు నగరముల ఆవిర్భావము కనిపించును. పెద్దల నాయక పరిపాలన నుంచి సామ్రాజ్యములు ఏర్పడినవి. ఋగ్వేదకాలమునాటి భరతులు, పశులు, విస్టులు మరియు దూర్వాసులు వంటి తెగలు అంతరించి, కురు,పాంచాల వంటి నూతన తెగలు ఆవిర్భవించినవి. బౌద్ధగ్రంథములు 16 మహాజనపదాల పట్టికను యిచ్చినది. జనపదాలలో భాష మరియు సంస్కృతిలో ఒక సాధారణత్వము వుండెను. కానీ మహాజనపదాలలో అనేక సామాజిక సాంస్కృతిక అంశములు ఒకే విధంగా ఉండెను. సామ్రాజ్యములు ఏర్పడిన తర్వాత అనేక రాజ్యముల మధ్య రాజ్యాధికారమునకు యుద్ధములు తరుచుగా జరిగెను. శత్రువులపై రారాజుకు వున్న అధికారమును తెలుపుటకు రాజసూయ, అశ్వమేధ యాగములు జరిపించబడెను. ఋగ్వేదకాలములో యిచ్చిన బిరుదు "రాజన్‌కు బదులుగా సామ్రాట్, ఏక్రాట్, విరాట్ లేక భోజ వంటి బిరుదములను రాజులు ఉపయోగించుకొనిరి.

ఉత్తర భారతదేశము ఉత్తరమున కాబుల్ లోయ నుంచి దక్షిణమున గోదావరి నది వరకు విస్తరించి వుండినది. ఇక్కడ కాశీ, కోసల, అంగ, మగధ,వజ్జి, మల్ల, చేది, వత్స. కురు, పాంచాల, మత్స్య, సూరసేన, అసక, అవంతి, గాంధార, కాంభోజ అను పదహారు మహా జనపదాలు ఏర్పడినవి.

రాజ్యాధికారము అభివృద్ధి

రాజు పూర్తి అధికారమును చలాయించెను. ఋగ్వేదకాలము నాటి "సభ" ఈ కాలములో లేకుండెను. యుద్ధము, సంధి, ద్రవ్య సంబంధ ప్రణాళికలకు "సమితి" సహాయమును రాజు ఆశించెను. సభలు వుండినప్పటికి కూడా రాజు యొక్క అధికారము పెరుగుతూ పోయినది. శతపథ బ్రాహ్మణ ప్రకారము రాజు నిజాయితీ పరుడై దండనల నుండి విముక్తి పొందియుండెను అని తెలియజేయుచున్నది. రాజ్యాధికారము పెరుగుదల విస్తరించబడిన పరిపాలన వ్యవస్థలో ప్రతిబింబించినది. రాజుకు పరిపాలనలో సహాయము చేయు పన్ను వసూలు

9th_History_Telugu_Unit_4.indd 67 16-08-2019 15:46:57

అధికారి భుగదుగ, సూత (రథసారధి), అక్షరప (జూద క్రీడా పర్యవేక్షకుడు), క్షత్రి (అంతపుర వ్యవహారములను గమనించు ఉద్యోగి), గోరికర్తన (రాజుకు సహాయ వేటగాడు) పలోగోల (న్యాయాధిపతి), తక్షణ్ (వడ్రంగి) మరియు రథాకర (రథమును తయారుచేయువారు) మొదలగువారు వుండిరి. దేవాలయము సైన్యసంబంధమైన అధికారులను పురోహితుడు (శేప్లన్) సేనాధిపతి (సేనాని) మరియు గ్రామణి (గ్రామ అధికారి) కూడా వుండిరి. మలి వేద కాలములో గ్రామ అధ్యక్షుడుగా, సైన్యాధికారిగా ఉన్న గ్రామిణియే గ్రామములో పాలనాధికారమును చలాయించుటకు వారధిగా వున్నారు. రాజే న్యాయమును చెప్పెను. కొన్ని సందర్భాలలో తీర్పుయిచ్చు బాధ్యత అధ్యక్షులు (రాజ్యాధికారుల)కు అప్పగించిరి.. గ్రామములలో గ్రామ్యవాదిన్ అని పిలువబడు గ్రామన్యాయాధిపతి మరియు సభ అను గ్రామన్యాయ సభ తీర్పునుయిచ్చెను. నేరములకు శిక్ష చాలా కఠినముగా ఉండెను.

మగధ సామ్రాజ్య అవిర్భావము

రాజుల పరిపాలనలో అనుసరించబడిన రాజకీయ వ్యవస్థకు గణ సంఘములకు వ్యత్యాసము యుండినది. రాజరిక ప్రభుత్వములు రాజు అధికార కేంద్రముగా నిర్వహించబడెను. రాజకీయ అధికారము రాజ కుటుంబ సభ్యుల మధ్య నిక్షిప్తమైయుండినది. ఇది వంశపారంపర్యముగా వచ్చినందువలన అవి రాజ్య వంశములుగా మారిపోయినవి. పరిషత్ (మంత్రులు) సభ (సలహా మండలి) సలహా సంఘములుండెను. సభ పన్ను వసూలు చేసి, రాజధానిలో వున్న కోశాగారములో చెల్లించును. అక్కడ నుండి సైనిక ఖర్చులు, రాజ్యాధికారులకు జీతభత్యములు మొదలగు ప్రభుత్వ ఖర్చులకు వినియోగించబడినది.

ఆకాలమునాటి సాహిత్యంలో పేర్కొన్న కాశీ, కోసల, మగధ శక్తివంతమైన రాజ్యములుగా ఉద్భవించెను. ఈ సామ్రాజ్యములతో పోటీ పడిన ఒక గణతంత్ర రాజ్యము వైశాలిని రాజధానిగా వుండిన వ్రిజ్జి సైనికపరముగాను, అర్థికపరంగాను బలంగా ఉండినది. ముఖ్యముగా గంగా మైదాన ప్రాంతమును ఆక్రమించుటకు జరిగిన పోరాటములో మగధ సామ్రాజ్యము విజయము సాధించినది. దీని మొదటి ముఖ్యమైన రాజు బింబిసారుడు. ఇతను వైశాలి యొక్క ప్రఖ్యాతి గాంచిన లిచ్ఛవి వంశ రాజకుటుంబముతో వివాహాభాంధవ్యముతో అంగ రాజ్యమును కైవశము జేసుకొనెను. (ఇప్పటి పశ్చిమ బెంగాల్) ఇది అతడు గంగా మైదాన ప్రాంతమును కైవసం చేసుకొనుటకు సహాయపడినది.

ఒక విస్తృతమైన పరిపాలన పద్ధతిని ఏర్పరచుటలో బింబిసారుడు విజయం సాధించెను. అతని పరిపాలనలో గ్రామము ప్రాథమిక విభాగము. గ్రామములు తప్ప వ్యవసాయ భూములు, పశుగ్రాసములు, మెట్టభూములు, అడవులు (అరణ్యము, క్షేత్రం, వనం) ఉండెను. యున్నది. ఒక్కొక్క గ్రామము గ్రామణి అను అధ్యక్షుడు యొక్క అధికారము క్రింద యుండినది. పన్ను వసూలు చేయుట, కోశాగారములో చెల్లించుట ఇతని బాధ్యత. సాగుబడి చేయబడిన భూములను కొలిచి పంట దిగుబడిని మదింపు వేయుటకు గ్రామణికి సహాయము చేయుటకు అధికారులుండిరి. భూమి శిస్తు (బలి) ప్రభుత్వపు ప్రధాన ఆదాయ వనరు. పంట దిగుబడిలో ప్రభుత్వపు వంతు అనుసరించి సాగుబడి చేయు భూమి యొక్క విస్తీర్ణమునకు తగిన విధముగా నిర్ణయించబడెను.షట్‌బాగిన్ అను పదము రాజుకు చెల్లించవలసిన 1/6 వ వంతు పన్నును సూచించును. ఈ విధంగా మగధలో వ్యవసాయ ఆర్థిక విధానం ప్రాచుర్యంలో ఉండినది.

బింబిసారుని కుమారుడైన అజాతశత్రువు క్రీ.పూ. (సా.శ.పూ) 493 లో తన తండ్రిని వధించి సింహాసనమును అధిష్టించెనని తెలియుచున్నది. సైనిక విజయముల ద్వారా రాజ్యమును విస్తరించు తన తండ్రి సిద్ధాంతమును ఇతను కూడా అనుసరించెను. మగధ రాజధానియైన రాజగృహం ఐదు కొండల మధ్య వుండినందువలన వెలుపలనుండి వచ్చు ఆపదల నుండి తగిన రక్షణకవచముగా వుండినది. అజాతశత్రువు ఈ రాజగృహ కోటను పటిష్ఠము చేసెను. గంగా తీర ప్రాంతములో మరొక కోటను పాటలీ గ్రామములో నిర్మించెను. ఇది ప్రాంతీయ ఉత్పత్తి వస్తుమారక కేంద్రముగా తర్వాత మౌర్యులు రాజధాని పాటలీపుత్రముగా మారినది.

మీకు తెలుసా?

ఇరాన్‌లో అస్సిరియా సామ్రాజ్యము, భారతదేశములో మగధ సామ్రాజ్యము ఏర్పడుటకు ఇనుప నాగలితో వ్యవసాయము చేయుటయే ముఖ్య కారణము.

అజాతశత్రువు క్రీ.పూ. (సా.శ.పూ) 461లో మరణించెను. ఇతని తర్వాత 5 మంది రాజులు పరిపాలన సాగించిరి. వీరందరును తండ్రిని వధించి సింహాసమును అధిష్ఠించిన అజాతశత్రువును ఆదర్శంగా ఎంచుకొనిరి. ఈవిధముగా వరుసగా తండ్రిని వధించినందువలన

9th_History_Telugu_Unit_4.indd 68 16-08-2019 15:46:57

మనోవిరక్తి చెందిన మగధ ప్రజలు చివరి పరిపాలకుని రాజప్రతినిధియైన శిశునాగుని రాజుగా నియమించిరి. సుమారు అర్ధశతాబ్ద కాలము రాజ్యపాలన చేసిన తరువాత శిశునాగ వంశ పరిపాలన మహాపద్మనందురాక ముగిసినది. ఇతనే నంద వంశమును స్థాపించినవాడు. నందవంశము మాత్రమే ఉత్తర భారతదేశములో క్షత్రియేతర వంశము.

4.9 మౌర్య సామ్రాజ్యము: రాజ్యము మరియు సమాజము (Mauryan Empire: State and Society)

మౌర్యవంశపు రాజులు

చాణక్యుడు లేక కౌటిల్యుడు అని పిలువబడు విష్ణుగుప్తునకు నందవంశపు రాజుతో వైరము ఏర్పడిన పిమ్మట ఆయన నందవంశమును సింహాసనమునుంచి కూలత్రోయుటకు శపథము చేసెను. మాసిడోనియా చక్రవర్తి అలగ్జాండర్‌ను స్ఫూర్తిగా తీసుకొని చంద్రగుప్తుడు ఒక రాజ్యమును స్థాపించు ఉద్దేశముతో సైన్యమును సిద్ధముచేసుకొని అవకాశము కోసం ఎదురుచూచుచుండెను. అలెగ్జాండర్ మరణవార్త వినగానే చంద్రగుప్తుడు ప్రజలను పురిగొల్పి ప్రజల సహాయముతో అలెగ్జాండర్ తక్షశిలలో వదలి వెళ్ళిన సైన్యమును పారద్రోలెను. తర్వాత తన కూటమి రాజులతో పాటలీపుత్రమునకు సైన్యముతో వచ్చి క్రీ.పూ. (సా.శ.పూ) 321లో నందవంశపు రాజులను ఓడించెను. ఈవిధముగా మౌర్యవంశము ఆవిర్భవించెను.

చంద్రగుప్తుని పరిపాలనా సమయములో ఆసియామైనర్ నుండి భారతదేశము వరకు తన ఆధీనంలో ఉంచుకున్న అలెగ్జాండర్ యొక్క దళపతి సెల్యూకస్ నికేటర్ సింధునదిని దాటి భారతదేశముపై దండెత్తివచ్చినప్పుడు చంద్రగుప్తుని చేతిలో ఓడిపోయెను.


చంద్రగుప్తమౌర్యుడు


అశోకుడు

సెల్యూకస్ యొక్క రాయబారియైన మెగస్తనిస్ భారతదేశములోనే స్థిర నివాసము ఏర్పరచుకొనెనని తెలియుచున్నది. అతడు రచించిన "ఇండికా" గ్రంథము మౌర్యుల కాలము నాటి రాజకీయ సామాజిక పరిస్థితులను గూర్చి తెలుసుకొనుటకు సహాయపడుచున్నది.

గంగా మైదానములో తన ఆధిక్యతను బలపరచుకొనిన తర్వాత అలెగ్జాండర్ మరణముతో ఏర్పడిన ఖాళీని భర్తీచేయు ఉద్దేశ్యముతో చంద్రగుప్తుడు తన ఆలోచనను వాయువ్య ప్రాంతములపై ఉంచెను. ఇప్పటి ఆఫ్ఘనిస్తాన్, బెలుచిస్తాన్, మాక్రాన్ ప్రాంతములను కలిసిన వాయువ్య ప్రాంతము ఎటువంటి వ్యతిరేకత లేకుండా శరణుజొచ్చెను.ఆ తర్వాత చంద్రగుప్తుడు మధ్య భారతదేశము వైపు వెళ్ళెను. జీవిత చివరికాలమున జైనమతములోనికి మారిన అనంతరము తన కుమారుడైన బిందుసారుని కొరకు తన పదవిని త్యజించినాడని జైన కావ్యములు తెలుపుచున్నవి.

బిందుసారుడు తన పరిపాలనలో మౌర్య సామ్రాజ్యమును కర్ణాటక వరకు వ్యాప్తి చేసెను. ఇతని మరణ సమయములో భారతదేశములోని ఎక్కువ ప్రాంతములు మౌర్యుల అధికారములో ఉండినవి. బిందుసారుని తర్వాత క్రీ.పూ. (సా.శ.పూ) 268 లో అశోకుడు రాజయ్యెను. దక్షిణ భారతదేశములో మిగిలియున్న ప్రాంతములను తన సామ్రాజ్యములో కలుపుకోవాలని భావించి తనపాలనా కాలములో 8వ సంవత్సరం కళింగపై దండయాత్ర చేసెను. కళింగ ప్రజలు వీరోచితముగా పోరాడిరి. కాని పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టం తర్వాత వారు పరాజితులైరి. ఈ యుద్ధ మారణకాండ అశోకుని చాలా బాధించినది. తాను యిక యుద్ధము చేయుటను వదలి పెట్టుటకు నిర్ణయించుకొనెను. బౌద్ధ సన్యాసి ఉపగుప్తుని కలిసిన తర్వాత అశోకుడు తీవ్రమైన బౌద్ధ ప్రచారకుడుగా మారి బౌద్ధ ధర్మములను ప్రచారము చేయుటకు ప్రారంభించెను. ఆత్మను జయించుట మరియు ప్రజల హృదయాలను ధర్మముచే (దమ్మ-పాళీ; ధర్మం సంస్కృతము) జయించుటయే నిజమైన విజయమని ప్రకటించెను. తాను ప్రచారము చేసిన ధర్మమును శాసనములుగా చేయించెను.

జంతువులను రక్షించాలనే అశోకుని తపన వలన జంతువులను సంరక్షణ బాధ్యత వ్యాప్తిచెందెను. జంతుబలి నిషేధించబడినది. జంతువుల కొరకు వైద్యశాలలు ప్రారంభించబడినవి. అశోకుడు తన కుమారుడైన మహేంద్రుని, కుమార్తె సంఘమిత్రను "దమ్మ"ను ప్రచారము

9th_History_Telugu_Unit_4.indd 69 16-08-2019 15:46:58

చేయుటకు శ్రీలంకకు పంపించెను. అశోకుడు 38 సంవత్సరములు పరిపాలించి ఆ పిమ్మట మరణించెను.

అశోకుని 33 శాసనములలో 14 ముఖ్యమైన శిలా ఫలక శాసనములు 7 స్తంభశాసనాలు 2 కళింగ శిలాశాసనములు కలవు. ఇంకనూ చిన్న శిలాఫలక శాసనములు, స్తంభశాసనాలు కూడా వున్నవి. మౌర్యసామ్రాజ్యమును గూర్చి ముఖ్యముగా అశోకుని ధర్మపరిపాలనను గురించి తెలుసుకొనుటకు ఇవి చాలా ముఖ్యమైన ఆధారములుగా మిగిలియున్నవి.

అశోకుడు కళింగ శిలాశాసనములలో తాను యుద్ధము మరియు విజయము కొరకు సృష్టించిన యుద్ధభీభత్సమును చూచి తాను పొందిన మనోవేదనను తెలియజేసెను. వేరొక శిలాశాసనములో తాను ఇకపై కళింగ యుద్ధములో సంభవించిన హత్యాకాండలలో నూటికి ఒక వంతు కూడా అంతెందుకు వెయ్యిలో ఒక భాగము కూడా అనుమతించేది లేదని తెలిపెను.

నాలుగు సింహములను కలిగియున్న మన జాతీయ చిహ్నము సారనాథ్‌లోని అశోకుని స్తంభం రూపమును ప్రతిబింబించు విధముగా యున్నది.

మౌర్యుల పరిపాలన

ప్రారంభ దశలో మౌర్య ప్రభుత్వము తీసుకొన్న కొన్ని పరిపాలనా నిర్ణయములు సామాజికాభివృద్ధికి ఎక్కువగా సహాయపడినది. ఒక గొప్ప స్థిరమైన సైన్యమును ఏర్పరచి నిర్వహించుటకు ప్రభుత్వం పన్నులను పెంచెను. మౌర్యులు మిక్కిలి చక్కటి పరిపాలనా విధానమును రూపొందించిరి. పరిపాలన అధినేత రాజు. అతనికి మంత్రి మంత్రిమండలి సహాయపడినది. "మహామాత్రులు" అను అధికారులు మంత్రులకు కార్యనిర్వాహకులుగా పనిచేసిరి. ఆదాయ వ్యయములకు సంబంధించిన అధికారి సమహర్త పిలిచిరి. సామ్రాజ్యము నాలుగు మండలములుగా విభజింపబడినది. వాటిని గవర్నర్లు పరిపాలన చేసిరి. ఇంచుమించు యువరాజులే గవర్నర్లుగా వ్యవహరించిరి.



అశోకుని శిలాస్తంభం
అలహాబాద్

జిల్లా పరిపాలన "స్థానిక" అను అధికారి పర్యవేక్షణలో కొనసాగినది. ఐదు నుండి పది గ్రామముల వరకు పరిపాలకునిగా "గోపుడు" అను అధికారి నిర్వహించెను. నగర పరిపాలనను "నాగరిక" పర్యవేక్షించెను. ఇతని అధ్యక్షతన 5 మంది సభ్యులుగల 6 సంఘములు వారి బాధ్యతను నిర్వహించినవి. 1.విదేశీయులను బాధ్యత 2.దేశప్రజల జనన-మరణ లెక్కలను నమోదు చేయుట, 3.వ్యాపార వాణిజ్యమును పర్యవేక్షించుట, 4.వివిధ ఉత్పత్తి పరిశ్రమలను పర్యవేక్షించుట 5. ఎగుమతి దిగుమతి పన్ను వసూలుచేయుట మొదలగు కార్యములను నిర్వహించిరి. 6. నగర పరిపాలన వలె సైన్య పరిపాలనను చూచుటకు 30 మంది సభ్యులు కలిగిన ఆరు కమిటీలు ఏర్పాటుచేయబడినవి. ఒక్కొక్క కమిటీలో ఐదుగురు సభ్యులు ఉండిరి. ఈ సంఘములో ఐదుగురు సభ్యులు కలిగిన ఆరు ఉపసంఘములుండినవి. గ్రామ పరిధిలో సరిహద్దులను కాపాడుట, భూమికి సంబంధించిన పత్రములను పర్యవేక్షించుట, ప్రజలు మరియు జంతువుల జనాభా సంఖ్యను లెక్కించుట మొదలగు కార్యములను "గ్రామణి" నిర్వహించెను. అధికారులందరిపనులను పర్యవేక్షించుటకు ప్రత్యేక పర్యవేక్షణ బృందముండినది. అన్ని గ్రామములలో మరియు నగరములలోను "న్యాయము" పరిపాలన కొరకు న్యాయస్థానములు ఏర్పాటు చేయబడినవి. నేరములకు కఠినమైన శిక్షలు విధించబడెను.

మీకు తెలుసా?

చంద్రగుప్తుని మంత్రియైన "చాణక్యుడు" "అర్థశాస్త్రము" అను గ్రంథమును రచించెను. ఇది మౌర్యుల ప్రభుత్వపరిపాలనను గురించి వివరంగా తెలియజేయుచున్నది.

నూతన నివాస స్థలములను ఏర్పరచుట, ప్రజలకు భూమిని ఒసగి వ్యవసాయదారుడిగా జీవించ ప్రోత్సహించుట, నీటిపారుదల వసతులను ఏర్పాటు చేయుట, నీటి ఉపయోగమును కట్టుదిట్టము చేయుట మొదలగు గ్రామీణ ఆర్థిక కార్యకలాపములకు ప్రభుత్వము మిగులు ఆదాయమును ఉపయోగించెను. వ్యవసాయము, ఖనిజముల త్రవ్వకము, పరిశ్రమలు, వాణిజ్యం ప్రభుత్వ ఆధీనంలో వుండినవి. భూమిపై వ్యక్తిగత యజమాన్యమ ఉండుటను ప్రభుత్వము ప్రోత్సాహించలేదు.

9th_History_Telugu_Unit_4.indd 70 16-08-2019 15:46:58



నలందా విశ్వవిద్యాలయము

భూవిక్రయమును ప్రభుత్వము నిషేధించినది. మౌర్య సామ్రాజ్యము నగర విస్తరణకు ప్రోత్సాహమును అందించినది. అది ఇరాన్, మెసపటోమియా, ఉత్తరచైనా దేశములకు భూమార్గము ద్వారా వర్తక రహదారులను ఏర్పరచెను. కాశి, వంగ (బెంగాల్), కాయరూప (అస్సాం), మధుర మొదలగు ప్రాంతములను వస్త్ర తయారీ కేంద్రముగా అర్థశాస్త్రం పేర్కొన్నది. ఉత్తరభారతదేశపు నల్లటి మట్టిపాత్రలు సుదూరంలోవున్న దక్షిణ భారతదేశము వరకు వ్యాపించెను. ఇది మౌర్యుల కాలమునాటి వ్యాపారము దక్షిణము వరకు విస్తరించియుండుటను తెలియజేయుచున్నది. పట్టణీకరణకు వాణిజ్యము పెద్దగా ఉపయోగపడినది. కౌశంభి, బిటా, వైశాలి మరియు రాజగృహ వంటి నూతన నగరములు అంతర్వేది (దోబ్) ప్రాంతములో రూపొందెను.

విద్యాకేంద్రములు

మఠాలయములు, దేవాలయములు విద్యను భోధించాయి. అతిపెద్ద మఠాలయమైన "నలందా" మగధ రాజుల కాలములో నిర్మించబడినది. విద్యాకేంద్రములలో బౌద్ధ, వేద సాహిత్యాలు, వాఙ్మయము, వ్యాకరణము, వైద్యము, తత్వము, ఖగోళశాస్త్రము, యుద్ధశాస్త్రము నేర్పించబడెను. కాలగమనములో "నలందా" విశ్వవిద్యాలయం గొప్పగా గుర్తింపు పొందిన విద్యాకేంద్రముగా వెలసినది. దాని నిర్వహణ ఖర్చునకు గాను నూరు గ్రామముల ఆదాయము కేటాయించబడినది. విద్యార్థుల దగ్గర విద్యారుసుమును వసూలుచేయలేదు. విద్యార్థులకు ఉచిత నివాసము, ఆహారము కల్పించబడెను.

I. సరైన సమాధానమును ఎన్నుకొనుము.

సారాంశము

- క్రీ.పూ. (సా.శ.పూ) 6వ శతాబ్దం ఆర్థిక, సాంస్కృతిక మరియు మేధోసంపత్తి అభివృద్ధి కాలముగా వుండినది.
- చైనాలో కన్ఫ్యూషియస్ నీతి భోధనలు, పర్షియాలో జొరాస్టర్ మతము, భారతదేశములో మహావీరుని త్రిరత్నములు, బుద్ధుని అష్టాంగ మార్గములు మానవజాతికి నూతన కనువిప్పును, మేలైన క్రమశిక్షణ సూక్తులను రూపొందించెను.
- క్రీ.పూ. (సా.శ.పూ) 6వ శతాబ్దములో మహాజనపదాల రూపకల్పన జరిగెను. పదహారు మహాజనపదాలలో మగధ రాజ్యము శక్తివంతమైన సామ్రాజ్యముగా రూపొందినది.
- చంద్రగుప్త మౌర్యుడు చాణక్యుని సహాయముతో మౌర్య వంశమును స్థాపించెను.
- మౌర్యుల పరిపాలనా విధానము మరియు అశోకుని గొప్పతనం అతడు అనుసరించిన "ధమ్మ" ద్వారా తెలియుచున్నది.

9th_History_Telugu_Unit_4.indd 71 16-08-2019 15:46:59

మూల్యాంకనము

69DME

1. ఒక నూతన మతమును స్థాపించిన _____ నిరాడంబరత మరియు నిస్వార్థము నకు ఉదాహరణముగా నిలిచెను.

అ) బుద్దుడు ఆ) లావోట్సే

ఇ) కన్ఫ్యూషియస్ ఈ) జొరాస్టర్

2. మహావీరుని భోధనలచే ప్రభావితమైన మగధ రాజు _____.

అ) ధననందుడు ఆ) బింబిసారుడు

ఇ) చంద్రగుప్తుడు ఈ) శిశునాగుడు

3. ఉత్తర దిశలో కాబుల్ లోయ నుంచి దక్షిణ దిశలో గోదావరి వరకు వ్యాపించిన ఉత్తరభారతదేశము నందలి డిన పదహారు రాజ్యముల పుట్టుక _____.

అ) మహాజనపదాలు ఆ) గణసంఘములు

ఇ) ద్రావిడులు ఈ) దక్షిణపదాలు

4. "త్రిరత్నములు" అను మూడు సిద్ధాంతాలను బోధించినవారు _____.

అ) బుద్దుడు ఆ) మహావీరుడు

ఇ) లావోట్సే ఈ) కన్ఫ్యూషియస్

5. మౌర్యుల పరిపాలనా వ్యవస్థ మరియు సమాజమును గురించిన విషయములను తన గ్రంధములో తెలిపినవాడు _____.

అ) మార్కోపోలో ఆ) ఫాహియాన్

ఇ) మెగస్తనీసు ఈ) మహామాత్రులు

6. (i) మగధ రాజుల ఆధీనములో మహామాత్రేయులు మంత్రులకు కార్యనిర్వాహకులుగా పనిచేసిరి

(ii) మెగస్తనీస్ వ్రాసిన "ఇండికా" చారిత్రక గ్రంథము మౌర్యుల పరిపాలనా వ్యవస్థ, సమాజమునకు సంబంధించి ఆధారముగా నున్నది.

(iii) ఒక సామ్రాజ్యమును నిర్మించుటకు నందులు చేసిన ప్రయత్నమును అశోకుడు అడ్డగించి నిలిపివేసెను.

(iv) ఐతిహ్యము ప్రకారము చంద్రగుప్తుడు తన జీవిత చివరిదశలో బౌద్దమత ఆరాధకుడిగా వుండెను.

అ) (i) సరి

ఆ) (ii) సరి

ఇ) (i) మరియు (ii) సరి

ఈ) (iii) మరియు (iv) సరి

II. ఖాళీలను పూరింపుము.

1. వివిధ కాలములకు చెందిన ప్రార్థనలు, కీర్తనలు కీర్తనలు పురాణగాథలు కలిగిన పవిత్ర కావ్య గ్రంథము _____

2. గంగా మైదానములో _____ వ్యవసాయమునకు ఎద్దులు అవసరమైనవి.

3. _____ ను తీర్థంకరుల వరుసలో 24వ మరియు చివరి తీర్థంకరుడని జైనులు విశ్వసించిరి.

4. బుద్దునికి జ్ఞానోదయము కలిగిన ప్రాంతములో నిర్మించబడిన మహాబోధి దేవాలయము ఇప్పటికిని _____ లో ఉన్నది.

5. మౌర్యసామ్రాజ్యమును గురించి, "ధర్మ"సమ్మతమైన పరిపాలన గురించి తెలుసుకొనుటకు _____ శిలాశాసనములు ఉపయోగపడుచున్నవి.

III. సరైన వాక్యమును ఎంచుకొనుము.

1. అ) కంచు పరికరముల రాకతో గంగా తీర మైదానములలో నుంచి దట్టమైన అడవులను నిర్మూలించుట సులభతరమైనది.

ఆ) "ఆజీవకం" పశ్చిమ భారతదేశములో తక్కువ పరిధిలో వ్యాప్తి చెందియుండినది.

ఇ) నిర్దిష్టమైన తెగలు ఆధిక్యత చలాయించిన ప్రాంతములు మౌర్యులకు పూర్వీక రాజ్యాలు అని పిలువబడెను.

ఈ) సాహిత్య గ్రంథములలో చెప్పబడిన రాజ్యములలో కాశీ, కోసల, మగధ బలమైన రాజ్యములుగా వుండెను.

2. అ) మగధ యొక్క మొట్టమొదటి ముఖ్యమైన రాజు అజాతశత్రువు

ఆ) పరిపాలనలో ఒక విస్తారమైన వ్యవస్థను ఏర్పాటుచేయుటలో బింబిసారుడు విజయం సాధించెను.

ఇ) ఉత్తరభారతదేశమును పాలించిన క్షత్రియేతర

9th_History_Telugu_Unit_4.indd 72 16-08-2019 15:46:59

రాజవంశస్థులలో మొట్టమొదటివారు మౌర్యులు

ఈ) ఒక సామ్రాజ్యమును రూపొందించుటకు నందులు గైకొనిన ప్రయత్నమును అశోకుడు ఆటంకపరచి నిలిపివేసెను.

IV.. జతపరచుము

1.	అష్టాంగ మార్గము	–	ఎత్తైన జైన విగ్రహం
2.	బాహుబలి	–	రాజకీయ నైతిక సూత్రములు
3.	వసంత, గ్రీష్మఋతు చారిత్రిక కథనం	–	చట్టములు పురాణగాథలు కలిగిన పవిత్రకావ్యము
4.	జండ్‌అవెస్తా	–	మొదటి తీర్థంకరుడు
5.	ఋషభ	–	నిష్కలంక మనోస్థితిని పొందు మార్గము

V. క్లుప్తముగా సమాధానములిమ్ము

1. హీనయానం మహాయానం గురించి వ్రాయుము.
2. "త్రిరత్నములు" పదమును విశదీకరించుము.
3. అజాతశత్రువును గురించి నీకేమి తెలియును?
4. "కళింగ శిలాశాసనము" ఏమి తెలుపుచున్నది?
5. బౌద్ధమత ప్రచారమునకై అశోకుడు గైకొనిన చర్యలేవి?

VI. ప్రతిశీర్షికలో క్రిందయివ్వబడిన ప్రశ్నలకు జవాబులిమ్ము

1. జొరాస్ట్రియనిజం
   - అ) దీనిని ఎవరు స్థాపించిరి?
   - ఆ) ఇతను ప్రకటించిన దేవుని పేరేమి?
   - ఇ) జొరాస్టర్ ఏమి భోధించెను?
   - ఈ) ప్రార్థనలో ఉన్నతమైన రూపమేది?
2. గౌతమ బుద్ధుడు
   - అ) గౌతమ బుద్ధుని నిజమైన పేరేమి?
   - ఆ) బుద్ధుడు జన్మించిన ప్రాంతమేది?
   - ఇ) బుద్ధునికి ఎక్కడ జ్ఞానోదయమయ్యెను?
   - ఈ) బుద్ధుడు మొదటి ఉపదేశమును ఎక్కడ ఇచ్చెను?

VII. విశదముగా సమాధానములిమ్ము

1. కన్ఫ్యూషియస్ యొక్క ఐదు ముఖ్యమైన సిద్ధాంతములను వివరింపుము.
2. జైన, బౌద్ధమత సిద్ధాంతముల మధ్య భేధములను మరియు సారూప్యములను వ్రాయుము.

చరిత్రతో సరదా

విద్యార్థుల కృత్యములు

అశోకుని శిలాశాసనములను గురించి ఒక పరిశోధన పట్టికను తయారుచేయుము,

బుద్ధుని జీవితము మరియు బోధనలు చిత్రించు విధముగా ఒక నాటికను స్నేహితులతో కలసి నిర్వహించుము.

ఉపాధ్యాయుని పర్యవేక్షణలో చేయవలసిన కృత్యములు

బౌద్ధమతమును అనుసరించు దేశముల పట్టికను తయారుచేసి దానిని ప్రపంచ పటములో గుర్తించుము.

9th_History_Telugu_Unit_4.indd 73 16-08-2019 15:46:59

పరిశీలనా గ్రంథాలు

1. A. Shah, Glimpses of World Religions. Jaico Books
2. Romila Thapar, Early India, Penguin
3. Jawaharlal Nehru, Glimpses of World History. Penguin
4. A.L. Basham, History and Doctrines of the Ajivikas: A Vanished Indian Religion. Oxford University Press
5. V.A. Smith, Oxford History of India. Oxford University Press



అంతర్జాల కృత్యము

సదృశ్య విహార యాత్ర

సారనాథ్‌కు మనము విహారయాత్రకు వెళదామా!



పద్ధతులు

మెట్టు 1: ఇవ్వబడిన సంకేతపదములను ఉపయోగించి **'Google earth'** పుటకు వెళ్ళుము.

మెట్టు 2: వెదుకు పెట్టెలో **'Ashokan pillar, Saranath'** అను చిరునామాను గుర్తు సూచించి వెదుకుము.

మెటు 3: "పసుపురంగు మనిషి" ఐకాన్‌ను లాగి **'Ashokan pillar'** పైన పెట్టి ఆ స్థలమునకు విహారయాత్రకు వెళ్ళుము.

మెట్టు 4: "మౌస్" ను పసుపు గీతపై జరిపి ఆ ప్రదేశమునకు విహారయాత్రకు వెళ్ళుము.



మెట్టు 1



మెట్టు 2



మెట్టు 3



మెట్టు 4



మెట్టు 5

Website URL:
https://earth.google.com/web/

9th_History_Telugu_Unit_4.indd 74 16-08-2019 15:47:00

అధ్యాయము

5

ప్రాచీన ప్రపంచం



అభ్యసన లక్ష్యాలు

- ప్రాచీన గ్రీకు నాగరికతకు సంబంధించిన పరిజ్ఞానాన్ని పొందుట.
- ఏథెన్స్ నగర ప్రజాస్వామ్యము మరియు పెరిక్లిస్ యుగమును గురించి తెలుసుకొనుట.
- చిన్న నగరంగా వెలసిన రోము తర్వాతి కాలంలో గణతంత్ర రాజ్యంగా, తదనంతరం సామ్రజ్యముగా విస్తరించిన విధానమును అవగాహన చేసికొనుట.
- ప్రపంచ నాగరికతకు రోము చేసిన సేవలను తెలుసుకొనుట.
- ప్రాచీన చైనా దేశ సాధనలను గురించి పరిజ్ఞానమును పొందుట.
- క్రైస్తవ మత పుట్టుక మరియు తూర్పు రోమను సామ్రాజ్యంలో క్రైస్తవ మత వ్యాప్తిని గురించి అధ్యయనం చేయుట.

OUD8S

పరిచయం

అమెరికా, ఆస్ట్రేలియా మరియు ఆఫ్రికా ఖండాలు ప్రపంచ చరిత్రగతికి దూరంగా ఉన్న కాలంలో యురేసియా అని పిలువబడిన ఆసియా, ఐరోపా ఖండముల భూభాగముపై పలు నాగరికతలు విలసిల్లాయి. అందులో కొన్ని నాగరికతలు ప్రాచీన విశిష్టతను సంతరించుకొని ప్రసిద్ధి చెందాయి. ఈ కాలము నందు 'రోము' నుండి 'పర్షియా' వరకు, పర్షియా నుండి పెషావర్ వరకు పలు సామ్రాజ్యాలు గొలుసుకట్టులా అభివృద్ధి చెందాయి. నాగరికతల అభివృద్ధి ఫలితంగా భూగోళిక సరిహద్దులు తొలిగి ప్రాంతీయ వాణిజ్య సంబంధాలు, సాంస్కృతిక సహసంబంధాల అభివృద్ధికి దోహదపడెను. కాలక్రమేణా ఈ సంబంధాలు విజ్ఞానం, వినోదం, కళా సాంకేతిక రంగాల మార్పిడికి దారితీసినది. ఇటువంటి నేపథ్యంలోనే బౌద్ధం, క్రైస్తవం, ఇస్లాం మతాలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించెనని గ్రహింపవచ్చును.

ప్రాచీన గ్రీకు మరియు రోమను సామ్రాజ్యాల కలయికను ప్రాచీన ప్రపంచం అని; ప్రాచీన గ్రీకు మరియు రోమను సామ్రాజ్య నాగరికతల కాలాన్ని 'ప్రాచీన యుగం' లేదా 'గ్రీకు – రోమను యుగం' అని చెప్పబడుతున్నది.

5.1 గ్రీకు : హెలెనిక్ ప్రపంచం

క్రీ.పూ (సా.శ.పూ) 8వ శతాబ్దం వరకు గ్రీకు దేశం ప్రపంచ దేశాలకు విభిన్నంగా ఉండలేదు. ప్రజలలో నిరక్షరాస్యత, ప్రాచీన ఉత్పత్తి విధానాలు వంటివి ప్రజా జీవితాలను అస్తవ్యస్తం గావించెను. 'స్పార్టా' మినహా మిగిలిన ప్రాంతాలు పర్వతాలలో ఉన్నందువలన వ్యవసాయం అభివృద్ధి చెందలేదు. అయిననూ తీరప్రాంతాలలో నివాసాలను ఏర్పరచుకొనుటలో గ్రీకులు సఫలీకృతులై నందు వలన వాణిజ్యం ద్వారా ఆర్థికంగా అభివృద్ధిని సాధించారు. తత్ఫలితంగా క్రీ.పూ (సా.శ.పూ) 6 వ

9th_History_Telugu_Unit_5.indd 75 16-08-2019 15:47:05

శతాబ్దం నందు గ్రీకు దేశము పలు నగరాలను కల్గినదిగా రూపొందెను. ఏథెన్స్ నగర పర్వతంపై గ్రీకులు నిర్మించిన 'అక్రోపోలిస్' కోటకు చుట్టూ ఉన్న నగరం గ్రీకుల అభివృద్ధికి తార్కాణంగా చెప్పవచ్చును. ఈ నగర రాజ్యాలు ఒక దానితో మరొకటి యుద్ధాలు చేసిననూ, వాణిజ్యం, ఉమ్మడి లిపి, మత విధానాలు మరియు పండుగలు వంటివి ఈ రాజ్యాల మధ్య పరస్పర అనుబంధాన్ని ఏర్పరచియుండెను. ఈ అన్యోన్యతకు గొప్ప ఉదాహరణ "ఒలింపిక్ క్రీడలు".



అక్రోపోలిస్

గ్రీకు రాజ్యంలో పాలక వర్గం భూములను పర్యవేక్షించెను. బానిసలు భూములందు కృషి చేసిరి. నాగరిక జీవనానికి బానిస వ్యవస్థ ఆవశ్యకరమని గ్రీకు తత్వవేత్తలు, జ్ఞానులు విశ్వసించారు. ప్రభువుకు, బానిసకు మధ్య గల బంధాన్ని భార్యాభర్తల అనుబంధంగా, తండ్రీ బిడ్డల అనుబంధంగా 'అర్టిస్టాటిల్' వర్ణించెను.

పారశీకులపై గ్రీకుల విజయం

పారశీక సామ్రాజ్య చక్రవర్తి డేరియస్ (క్రీ.పూ (సా.శ.పూ) 500–486) గ్రీకు నగర రాజ్యాలను ఆక్రమించాలని తలచి గ్రీకుపై దండెత్తెను. గ్రీకుపై పారశీకుల మొదటి దండయాత్ర అపజయంతో ముగిసెను. దండయాత్ర సందర్భంగా ఏర్పడిన ఆహార కొరత, రోగాలు వంటివి పారశీకుల అపజయానికి ప్రధాన కారణాలు. కావున, రెండవ దండయాత్రను భూ భాగంపై నివారించి ప్రణాళికా బద్ధంగా సముద్ర మార్గం ద్వారా చేపట్టెను. జాతీయతా భావంతో ప్రేరేపింపబడిన గ్రీకు వీరులు/ హెలెనియన్లు ధైర్య సాహసాలతో పోరాడి, క్రీ.పూ (సా.శ.పూ) 490 నందు 'మారథాన్' అను చోట పారశీక సైన్యాలను ఓడించారు. డేరియస్ తర్వాత చక్రవర్తియైన జెర్క్సెస్ మరోసారి పారశీకంపై దండయాత్ర చేసెను. స్పార్టా సేనలతో కలిసి ఏథెన్స్ నగర ప్రజలు, పారశీక సేనలను ఎదుర్కొన ఈ యుద్ధంలో కొన్ని నగరాలు పారశీకుల వశమైననూ గ్రీకులు వెనుకంజ వేయలేదు. "సలామిస్" అను చోట జరిగిన ఆఖరి పోరాటంలో పారశీక ఓడలు ముంచబడ్డాయి. తన లక్ష్యం నెరవేరకపోవడంతో, జెర్క్సెస్ విచారంతో తన రాజ్యానికి మరలెను.

హెలెనిక్ గ్రీకు రాజ్యంలో ప్రజాస్వామ్యం

మొట్టమొదట గ్రీకు నగర రాజ్యాలు రూపొందినపుడు, వారి పూర్వీకుల సాంప్రదాయాలను కొన్నింటిని అనుసరించుచుండెను. పాలకులు వంశపారంపర్యంగా పాలన చేయుచుండిరి. వర్తకం ద్వారా ఆర్థికంగా మెరుగుపడిన సంపన్నులు రాజకుటుంబీకుల హక్కులను అధికారాలను ద్వేషించారు. తత్ఫలితంగా పలు నగరాలందు వారసత్వ రాచరిక పరిపాలన (Monarchy) తొలగింపబడి, సంపన్న సమూహాల పరిపాలన (Oligarchy) రూపొందెను. అల్పజన పాలనలో సంపన్నులు రైతులను దోచుకొనిరి. కావున, ఈ అల్పజన పాలన కూడా అంతమొందినది. అత్యాశతో కొందరు వ్యక్తులు కలిసి రాజ్యాన్ని ఆక్రమించి, నిరంకుశ ప్రభుత్వాన్ని ఏర్పరచిరి. అయిననూ, నిరంకుశ పాలన జరిగిన కాలంలో గ్రీకు దేశం (క్రీ.పూ (సా.శ.పూ) 6 వ శతాబ్దం నుండి 4 వ శతాబ్దం వరకు) ఆధునిక కట్టడాలతో, పెద్ద పెద్ద దేవాలయములతో కూడిన నగరాలు రూపొంది అభివృద్ధి చెందెను. ఉదా: ఏథెన్స్ నందలి ఒలింపియా జీయస్ దేవాలయం.

ఏథెన్స్ నగర ప్రజాస్వామ్యం

ఏథెన్స్ నగరము నందు అట్టడుగు వర్గాల ప్రజా ఒత్తిడి వలన అల్పజన పాలన, నిరంకుశ పాలన అంతమొంది ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడినది. సాధారణ ప్రజలు సభ్యత్వాన్ని కల్గియుండిన 'ప్రజాసభ' ఏథెన్స్ నగర పాలనా చట్టాలను రూపొందించెడి అధికారాన్ని కల్గియుండెను. న్యాయాధిపతులు, క్రిందిస్థాయి అధికారులు 'చీటి ఎంపిక' పద్ధతి ద్వారా ఎన్నుకొనబడిరి. ఈ విధానము సమాజమునందలి ఉన్నత వర్గ ప్రజలచే వ్యతిరేకింపబడెను. వీరు ప్రజా ప్రభుత్వాన్ని 'మూకల పాలన' (Rule of mob) అని పిలిచిరి.

పారశీకుల దండయాత్ర గ్రీకుల యందు ఐక్యతను పెంపొందించెను. ఈ ఆపద నుండి గట్టెక్కిన వెంటనే మరలా తమలో తాము కలహించుకొనిరి. పలు గ్రీకు నగర రాజ్యాల చరిత్ర పుటలు సంపన్నులు ప్రజా ప్రభుత్వాన్ని ఎదిరించి జరిపిన పోరాటాలతోనే నిండియున్నది. ఇందులో మినహాయింపబడినది 'ఏథెన్స్' నగరం మాత్రమే. ఏథెన్స్ నందు ప్రజాస్వామ్య ప్రభుత్వం 200 సంవత్సరాలు కొనసాగెను.

9th_History_Telugu_Unit_5.indd 76 16-08-2019 15:47:06

'ప్రజాస్వామ్యం' (Democracy) అను పదానికి 'ప్రజలే పాలన చేయుట' అని అర్థం. కానీ ఆచరణలో 'మెటిక్స్' (metics) గా పిలువబడు బానిసలు, మహిళలు, వర్తకులు, చేతివృత్తుల పనివారు ఇంకనూ ప్రజా ప్రభుత్వానికి దూరంగానే ఉంచబడుతున్నారు.

పెరిక్లిస్ (క్రీ.పూ. (సా.శ.పూ) 461- 429)


పెరిక్లిస్

ఏథెన్స్‌ను 'పెరిక్లిస్' అనబడు ఒక గొప్ప నాయకుడు 30 సంవత్సరాలు పరిపాలించెను. ఇతని పరిపాలనా కాలంలో 'ఏథెన్స్' మరియు 'స్పార్టా' రాజ్యాలు పరస్పరం యుద్ధాలను చేసెను. ఈ యుద్ధాలు "పెలప్పోనేసియా యుద్ధాలు"గా పిలువబడినవి. స్పార్టా రాజ్యంతో వైరం, ఆటంకాలు ఉన్నప్పటికీ అద్భుత నిర్మాణాలతో విశిష్ట నగరంగా రూపొందెను. గొప్ప గొప్ప తత్త్వవేత్తలు, జ్ఞానులు జీవించిన నాటి ఏథెన్స్ నగర కాలాన్ని "పెరిక్లిస్ యుగముగా" చారిత్రకులు వర్ణించిరి.


సోక్రటీస్

పెరిక్లిస్ తర్వాత ఎథీనియన్ ప్రభుత్వ పాలకులు సోక్రటిస్ ప్రతిపాదించిన సత్య నిర్ధారణా సిద్ధాంతాలను తిరస్కరించిరి. ప్రభుత్వం అంగీకరించిన దేవతలను తిరస్కరించాడని, యువతను తప్పుదోవ పట్టిస్తున్నాడు. అని సోక్రటీసుపై ప్రభుత్వం అభియోగాలను మోపి ఖైదు చేసెను. న్యాయాధిపతి విచారణ చేసి, సోక్రటీసును నేరస్థుడుగా నిర్ధారించి, అతనికి విషం (hemlock) ఇచ్చి చంపవలసిందిగా తీర్పునిచ్చెను.

హెలినిస్టిక్ నాగరికత ప్రారంభం

గ్రీకు నగర రాజ్యాలు విస్తృత అధికారాలను కల్గియుండకపోవడం చేత, అధికార గణం ఆధిక్యతా బలాన్ని ప్రదర్శింపగలిగాయి. గ్రీకులు అలెగ్జాండర్ నేతృత్వంలో గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించారు. ఈ సామ్రాజ్యం చారిత్రక ప్రసిద్ధి చెందిన ఈజిప్టు, మధ్య ప్రాచ్య దేశాలను తన సామ్రాజ్యంలో చేర్చుకొనుటలో విజయం సాధించిననూ, అలెగ్జాండర్ జీవితమంతా యుద్ధాలు చేయడంతోటే గడిచిపోయెను.

క్రీ.పూ (సా.శ.పూ) 323 లో అలెగ్జాండర్ మరణించిన తర్వాత గ్రీకులో అతివేగంగా రూపొందిన సాంస్కృతిక అభివృద్ధి "హెలెనిస్టిక్ సంస్కృతి" గా చారిత్రకారులు అభివర్ణించారు.

గ్రీకుల విజ్ఞానం, గణితం మరియు తత్త్వశాస్త్ర అభివృద్ధి, గ్రీకు- ఈజిప్ట నగరమైన 'అలెగ్జాండ్రియా' నందు పతాక స్థాయికి చేరుకొనెను. 'యూక్లిడ్' రేఖాగణిత సిద్ధాంతాలను (geometry) ప్రతిపాదించెను. 'ఎరటోస్థనిస్' భూవ్యాసాన్ని ఖచ్చితంగా గణించెను. 'హిప్పార్కస్' త్రికోణమితిని (Trigonometric) కనుగొనెను. హిప్పార్కస్ యొక్క త్రికోణమితి సిద్ధాంతాలను ఆధారంగా చేసికొని గ్రహాలు మరియు నక్షత్రాల గమనమును గురించిన నమూనాను 'టాలమీ' రూపొందించెను.

5.2 రోము : హెలినిస్టిక్ ప్రపంచం

రోమను గణతంత్రం

ప్రారంభ కాలంలో రోము నగరము భూస్వామ్య కుటుంబ వారసుల చేత రూపొందింపబడి, తదనంతరం రాజవంశపాలన ఏర్పరచబడెను. రోమను ప్రజలు రెండు వర్గాలుగా చీలియుండిరి. అవి: పాట్రీషియన్లు (Patricians) అనబడు సంపన్న వర్గము 'ప్లెబియన్లు' అనే సాధారణ ప్రజా వర్గము.

రోము నగరము ఉత్తర - దక్షిణం, తూర్పు- పడమర దిశలలో వ్యాపించిన వాణిజ్య రహదారులకు కేంద్ర భాగంలో అమరియుండెను. కావున, ఈ దారులలో పయనించెడి వ్యాపారుల వద్ద వసూలు చేయబడిన వ్యాపార సుంకం, వ్యవసాయ ఆదాయం కంటే ఎక్కువగా లభించుట వలన, క్రీ.పూ (సా.శ.పూ) 6వ శతాబ్దం చివరి కాలంలో రోము నగరం ఆర్థిక పరిపుష్టితో కళకళలాడెను.

పాట్రీషియన్లు - ప్లెబియన్లు మధ్య వర్గపోరు

రోము నగరము నందు యుద్ధ ఖైదీలు 'బానిసలుగా' చేయబడిరి. తద్వారా రోము సంపన్నులకు దోపిడీకి సహకరించే విధంగా శ్రామిక వర్గాలను అధికంగా రూపొందించెను. భుస్వాములు పెద్ద సంఖ్యలో బానిసలను తెచ్చి తమ పంట పొలాలలో నియమించిరి. బానిసల సంఖ్య క్రమేపీ పెరిగెను. క్రీ.పూ (సా.శ.పూ) 1వ శతాబ్దంలో రోము

రోమను సామ్రాజ్యానికి ప్రధాన ఆధాయ వనరు బానిస పన్ను. డెలోస్ దీవి గొప్ప బానిస వ్యాపార కేంద్రముగా ఉండెను.

9th_History_Telugu_Unit_5.indd 77 16-08-2019 15:47:07

ప్యూనిక్ యుద్దాలు – నిరంకుశ రోమను సామ్రాజ్య ఆవిర్భావం:

ఇటలీ నందు రోమును ప్రభుత్వం అభివృద్ధి చెందుతున్న తరుణంలో, ఉత్తర ఆఫ్రికా నందు హన్నిబాల్ కార్తాజియన్ల ప్రాబల్యం పెంపొందెను. సముద్ర ప్రయాణాలు వ్యాపారాలలో ఆరితేరిన ఫొనీషియన్ల వారసులే కార్తాజియన్లు. రోమనులు, కార్తాజియన్లు ఒక్కటిగా కలిసి గ్రీకులను తరిమివేసిరి. తదనంతరం, 'సిసిలీ' నగరాన్ని కార్తేజు చేపట్టడంతో రోమనులకు కార్తాజియన్లకు మధ్య జరిగిన మూడు ఆధిపత్య యుద్ధాలు ప్యూనిక్ యుద్ధాలుగా ప్రసిద్ధి చెందాయి. ఇతడు రోమను సైన్యాధ్యక్షుడు హన్నీబాల్ నాయకత్వంలో కార్తాజు సైన్యాన్ని పంపెను. కార్తేజుల సైన్యాన్ని ఓడించి, ఇటలీలోని ఎక్కువ ప్రాంతాలను ఎడారిగా మార్చివేసెను. అయితే రోమను సైన్యాధిపతియైన ఫెబియస్ మనోస్థైర్యాన్ని విడనాడలేదు. రెండవ ప్యూనిక్ యుద్ధంలో 'జామా' అను చోట హన్నీబాల్‌ను ఫేబియస్ ఓడించెను. రోమను సేనల బారి నుండి తప్పించుకోలేక హన్నిబాల్ విషం తాగి మరణించెను. ఈ యద్ధంలో కార్తాజు విధ్వంసమై పరాజయం పొందడంతో పాశ్చాత్య ప్రపంచంతో రోమ్ ఒక ప్రబలమైన శక్తిగా అవతరించెను.



హన్నీబాల్

నందు సామాన్య ప్రజల సంఖ్య 3.25 మిలియన్లు ఉండగా బానిసల సంఖ్య 2 మిలియన్లుగా ఉండెను. బానిసల వలన సామాన్య ప్రజలు ఉపాధిని కోల్పోయిరి. కొందరు పేద వ్యవసాయదారులు దారిద్ర్యం వలన కన్న బిడ్డలను బానిస సంతలలో విక్రయించిరి. తత్ఫలితంగా పాట్రీషియన్లు మరియు ప్లెబియన్ల మధ్య వర్గపోరు రక్తపుటేరులను పారించెను.

టైబిరియస్ గ్రాక్చస్ మరియు గేరియస్ డోగ్రాక్చస్ అను ఇరువురునూ సంపన్న వర్గాల ప్రతినిదులైననూ, పేద రైతులకు అనుకూలంగా తమ వాదనలను తెలియజేయడం చేత సెనేటర్లు వారిరువురినీ చంపివేసిరి. రోమను ప్రజా ప్రభుత్వం రోమను సామ్రాజ్యంగా రూపొందడంతో గ్రాక్చస్ సోదరులు ప్రధాన పాత్రను పోషించిరి.

కాన్సుల్ నుండి చక్రవర్తికి అధికార మార్పిడి

మారియస్ అనునతడు ఈక్విటిస్‌ల (సెనేటర్ల వర్గాని కంటే క్రింది స్థాయిలోని క్రొత్త సంపన్నుల వర్గం లేక అత్యంత సంపన్నులు) ఆదరణతో 'కాన్సుల్' గా నియమితులైన తర్వాత, సెనేట్ సభలో ఒక భూసంస్కరణ ముసాయిదాను ప్రవేశపెట్టెను. దీని వలన హింస ప్రజ్వరిల్లి, మారియస్ అనుచరులు చంపబడిరి. ఈ సంఘటన వల్ల మారియస్ వర్గీయులు మరియు 'సుల్లా' వర్గీయుల మధ్య ఆధిపత్య పోరు తీవ్రమైనది. చివరికి మారియస్ తొలగింపబడి 'సుల్లా' అధికారాన్ని హస్తగతం చేసికొని మూడు సంవత్సరాలు నిరంకుశ పాలన సాగించెను. ఇతను కూడా హత్య గావింపబడిన తర్వాత సిన్నా మరియు కాటలినాలు పాలించిరి.

చక్రవర్తి పరిపాలన స్థాపన

సామాజిక సమస్యల వలన రూపొందిన ప్రజాయుద్దాలు ముగిసిన పిదప, సైన్యాధిపతులకు మధ్య వర్గపోరు ప్రారంభమైనది. సుల్లాకు వ్యతిరేఖంగా మారియస్ మరియు సిన్నాలు, జూలియస్ సీజర్‌కు వ్యతిరేఖంగా పాంపే, మార్క్ ఆంటోని మరియు ఆక్టేవియన్ సీజర్ మరణానంతరం సీజర్ మేనల్లుడుకు వ్యతిరేఖంగా బ్రూటస్ మరియు కాసియస్ చివరగా ఆక్టేవియన్ మార్క్ ఆంటోనిని ఎదిరించి ఆధిపత్య పోరు సాగించిరి. చివరికి కొందరు వారసత్వ సంపన్న వర్గాలు మరియు క్రొత్త సంపన్నులు చర్చించి చక్రవర్తి నియామకమే ఈ రాజకీయ అనిశ్చితికి సరైన పరిష్కారమని నిర్ణయించిరి. అగస్టస్ నుండి



అగస్టస్

బానిసల తిరుగుబాటు:

గ్రీకు రాజ్యంలో కంటే రోము నందు బానిసల తిరుగుబాట్లు ఎక్కువగా జరిగాయి. ఇందులో అత్యంత ప్రసిద్ధి చెందినది "స్పార్టాకస్ తిరుగుబాటు". క్రీ.పూ (సా.శ.పూ) 73 న జరిగిన ఈ తిరుగుబాటు నందు 70,000 మంది బానిసలు పాల్గొనిరి. రోమను సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఈ తిరుగుబాటు నందు స్పార్టాకస్ హత్య గావింపబడి విప్లవము అణచి వేయబడెను. స్పార్టాకస్ ను అనుసరించిన 6000 మంది విప్లవకారులు చంపబడిరి.

9th_History_Telugu_Unit_5.indd 78 16-08-2019 15:47:09



ప్రారంభమైన పరిపాలన కాలాన్ని, పరిపాలన ప్రారంభ కాలం (క్రీ.పూ (సా.శ.పూ) 27) చక్రవర్తి పాలనగా కాలం / ప్రభువుల పాలనా కాలంగా పిలువబడెను. అగస్టస్ తనను బ్రిటీష్ చక్రవర్తికి సమానమైన చక్రవర్తి / సార్వభౌముడుగా ప్రకటించుకొనెను.

చక్రవర్తుల పాలనలో సమాజం

చక్రవర్తుల పరిపాలనా కాలంలో రాజరిక పాలనా వర్గాలన్నియూ గణతంత్ర రాజ్యాల కంటే సంపన్నతతో ఆధిక్యతను ప్రదర్శించెను. ఈ కాలంలో తూర్పు దేశాల నుండి పట్టు, సుగంధ ద్రవ్యాలు, మిరియాలు, ఆభరణ రత్నాలు వంటి విలువైన వస్తువులు అధికంగా దిగుమతి చేసుకోబడెను. దేవాలయాలు, కళామందిరాలు, క్రీడా



కొలోజియం

మైదానాలు, దేహధారుడ్య కేంద్రాలు, నీటి కాలువలు, స్నాన వాటికలు, విపణి కేంద్రాలు మరియు వర్తులాకార వినోద కేంద్రాలు వంటి నిర్మాణాలు కలిగిన నగరాలు నిర్మించబడెను. పేదల దృష్టిని మళ్ళించడానికై సంపన్నులు క్రీడలను ప్రారంభించి, క్రీడా పోటీలను నిర్వహించిరి. ప్రజా వినోద కేంద్రాలందు 'గ్లాడియేటర్' అనబడు మల్లయోధుల మధ్య నిర్భంద మల్లయుద్ధం, కత్తిసాము వంటి పోటీలను నిర్వహించిరి. ఈ పోటీలలో ఎవరో ఒక యోధుడు మరణించుటతో ముగిసేది.

అగస్టస్ కాలంలో కొందరు సుప్రసిద్ధ రచయితలు తమ సృజనాత్మకత ద్వారా కీర్తినార్జించిరి. ప్లినిని విజ్ఞాన సర్వస్వంను రచించెను. దీనిని 'ప్రకృతి చరిత్ర'గా అభివర్ణించెను. సెనేకా మరియొక విజ్ఞాన సర్వస్వంను రచించెను. "స్టాయిక్" తత్వాలను మేళవించి, ఎపిక్యూరిస్ తత్వాలను సమర్థించి "హేరిస్" అనునతడు సమస్యా పరిష్కార వైఖరులను గూర్చి 'ఓడ్స్' అను గ్రంథంలో రచించెను. 'లివీ' చారిత్రకారుని గా కంటే వ్యాసకర్తగా సుప్రసిద్ధుడు. సుప్రసిద్ధ చరిత్రకారుడు "టాసిటస్" ఈ కాలంలో జీవించెను. 'వర్జిల్' రచించిన 'ఏనెయిడ్' రోమను నియంతృత్వాన్ని ప్రశంసించి వ్రాయబడిన గ్రంథం. "రోమను శిక్షాస్మృతి" చక్రవర్తుల కాలంలోని ప్రఖ్యాతి గాంచిన శాసనం ప్రకరణము.

క్రీ.పూ (సా.శ.పూ) 14వ సం॥న అగస్టస్ మరణం తర్వాత గ్రీకును పాలించిన కొందరు చక్రవర్తులు, సమర్థులుగా, జ్ఞాన సంపన్నులుగా ఉండిరి. ట్రాజన్ (క్రీ.పూ

9th_History_Telugu_Unit_5.indd 79 16-08-2019 15:47:10

(సా.శ.పూ) 98 – 117), ఆంటోనినస్ పయస్ క్రీ.శ (సా.శ) (138–161), మార్కస్ అరిలియస్ (161–181) మినహా, తక్కిన చక్రవర్తులంతా నిరంకుశలే. వీరిలో మార్కస్ అరిలియస్ కాస్త విభిన్నమైనవాడు. తత్వవేత్త అయిన ఇతడు పలు గ్రంథాలను రచించెను. చైనాకు దూతను పంపిండం ద్వారా ఆసియా దేశంతో సంబంధాలను ఏర్పరచిన మొట్టమొదటి గ్రీకు చక్రవర్తిగా ఖ్యాతి గడించెను.

విదేశీయ దండయాత్రలు – రోమను సామ్రాజ్య పతనం

బార్బేరియన్ (అనాగరికులు) ఆకస్మిక దండయాత్రల నుండి రక్షించుకొనడానికై రోమను సామ్రాజ్యం ఎక్కువ సైన్యభారాన్ని, ఆర్థికభారాన్ని భరించవలసి వచ్చెను. క్రీ.శ (సా.శ) 330 వ సం॥ రాజధాన్ని కేంద్రం ఇటలీ నుండి గ్రీకు భాషాధిక్యత కల్గిన 'బైజాంటియం' నకు మార్చబడెను. రాజధాని దూరంగా ఉండుట వలన పశ్చిమ ప్రాంతాలను పరిపాలించుట కష్టతరమయ్యెను. క్రీ.శ (సా.శ) 410 వ సం॥ రోమను పై 'గోత్ అలారిక్' తన సైన్యంతో దండెత్తెను. 'ఫ్రాంక్ క్లోవిస్' 'గౌల్' ను వశపరచుకొనెను. ఆస్ట్రోగోత్ థియాడెరిక్ తనను రోమను చక్రవర్తిగా ప్రకటించుకొనెను. చివరికి "వాండల్స్" దండెత్తి అధిక నష్టాన్ని కల్గించిరి. క్రీ.శ (సా.శ) 476 లో రోములస్ అగస్టస్ చక్రవర్తి పాలనపై విరక్తి చెందిన రోమను సైన్యం ఓడోవాసర్ అధ్యక్షతన తిరుగుబాటు చేసి చక్రవర్తిని పదవీ భ్రష్టుని గావించెను. దీనితో పాశ్చాత్య రోమను సామ్రాజ్యం అంతరించినది.

5.3 చిన్ వంశ పతనం:

తూర్పు ఆసియాలో సామ్రాజ్యాల ఆవిర్భావం చైనా

'షి హువాంగ్ టి' (మొదటి చక్రవర్తి అని అర్థం) గా పిలువబడిన 'వాంగ్ చెంగ్' చైనాలోని చిన్న చిన్న రాజ్యముల మధ్య నెలకొనిన అంతర్యుద్ధాలను ముగింపు దశకు

పట్టువస్త్ర రహదారి

చైనాను పాశ్చాత్య దేశాలకు అనుసంధానించుటకై చైనా నుండి ఆసియామైనర్ మరియు ఇండియా వరకు నిర్మించిన వాణిజ్య మార్గమునకు 'పట్టువస్త్ర రహదారి' అని పేరు. ఈ రహదారి ద్వారా చైనా మరియు రోమను నాగరికతల మధ్య వస్తువులు, సాంస్కృతిక భావనలు పరస్పర మార్పిడి జరిగెను. పట్టు పశ్చిమం వైపు ఉన్ని, బంగారం, వెండి వంటివి తూర్పు వైపు రవాణా చేయబడెను. ఈ రహదారి ద్వారా చైనా బౌద్ధమతమును ఇండియా నుండి స్వీకరించెను.



నేత పట్టు వస్త్రం



9th_History_Telugu_Unit_5.indd 80 16-08-2019 15:47:10

తెచ్చెను. ఇతను ప్రాంతీయ రాజ్యాలను అణచి, ఒక పటిష్టమైన కేంద్ర ప్రభుత్వాన్ని నిర్మించెను. అయిననూ ఇతర సంస్కృతులలో వలె చైనాలో రైతు పోరాటాలు నిరంతరంగా సాగుట వలన 'చిన్' వంశ పాలన అంతమొందెను.

హన్ వంశము – చైనా రాజ్యాల విస్తరణ:

లీయు పాంగ్ చే స్థాపించబడిన హన్ వంశము (క్రీ.పూ (సా.శ.పూ) 206 – క్రీ.శ.(సా.శ) 220) 400 సంవత్సరాలు చైనాను పరిపాలించెను. 'హన్' రాజవంశ రాజధాని 'చాంగ్–అన్'. ఈ వంశంలోని ప్రసిద్ధి చెందిన రాజు 'ఉ–టి'. ఇతని సైన్యాధిపతులు ఉత్తరమున హూణులను ఓడించడం ద్వారా, హన్ వంశము మరోసారి పట్టు వస్త్ర వాణిజ్యానికి దారులు తెరచెను. భారీ ఎగుమతులలో ప్రత్యేకించి పట్టు రోము నగరానికి ఎక్కువగా ఎగుమతి చేయబడెను.

చైనాకు ఉత్తర దిశలో శిల్పులు, పశుకాపరులు వంటి "బార్బేరియన్" వంశస్థులు కొన్ని ఆధునిక పద్ధతులను, సాంకేతికతను రూపొందిచారు. గుర్రపు స్వారీ జీనులువినియోగం రౌతులు పాదాలుంచెడి గుర్రపు రికాబుల తయారీ, పర్వత రహదారులు, వంతెనలు నిర్మాణం మరియు సముద్ర ప్రయాణాలందు పలు సాంకేతికతలను వినియోగించుట వలన,హన్ సామ్రాజ్యం ఆర్థిక పరిపుష్టితో తులతూగెను. క్రీస్తు శకం ప్రారంభంలో హన్ సామ్రాజ్యము, విస్తీర్ణంలోను, సంపదలోను రోమను సామ్రాజ్యంతో సరిసమానంగా తులతూగెను.

హన్ వంశ పాలనలోనే బౌద్ధమతం భారతదేశం నుండి చైనాకు వ్యాప్తి చెందెను. బౌద్ధంతో పాటు చైనాకు చేరిన భారతీయ కళలు తదనంతరం కొరియా, జపాను దేశాలకు వ్యాపించినది. ఈ కాలానికి చెందిన బౌద్ధ కళలందు హెలెస్టిక్ కళల శైలి మిళితమై ఉండడాన్ని చూడవచ్చును.



బుద్దుడు (చైనా)

అతి విశాలమైన భూభాగాలను నియంత్రించి, పరిపాలన సాగించుట క్లిష్టమైన సమస్య అనుటను హన్ వంశ చక్రవర్తులు గ్రహించిరి. చైనా ఏకీకరణ జరిగిన పది సంవత్సరాల తర్వాత ఉత్తరదిశలో అంతర్యుద్ధం జరిగి, కొన్ని తిరుగుబాటు రాజ్యాలు ఏర్పడినవి. ప్రజలు తమ ఇళ్ళను, భూములను వదలి యాంగ్‌స్టీ మరియు యాంగ్‌సీకి అవతల ఉన్న ప్రాంతాలకు తరలివెళ్ళిరి. హన్ వంశ పాలనాంతరం చైనా దేశంలో రాజకీయ అస్థిరత్వం, అనిశ్చితి ఏర్పడెను.

5.4 క్రైస్తవ మత జాగృతి

డేవిడ్ మరియు సోలోమన్‌ల పరిపాలనలో యూదులు పలు సమస్యలను, కష్టనష్టాలను ఎదుర్కొనిరి. రోమను సామ్రాజ్యంతో పాటు పలు ఇతర రాజ్యాలలో వ్యాపించియుండిన యూదులు తమను కష్టాల కడలి నుండి గట్టెక్కించడానికి ఒక దేవదూత వస్తాడని విశ్వసించియుండిరి. తొలుత వారు ఏసుక్రీస్తు (జీసస్)పై నమ్మకముంచిరి. ఏసుక్రీస్తు సంపన్నులను, వంచకులను ఎదిరించెను. కొన్ని ఆచారాలను, సాంప్రదాయాలను వ్యతిరేకించెను. ఇటువంటి చర్యలను కొందరు మతాధిపతులు ఖండించి, ఏసుక్రీస్తును బంధించి, రోమను గవర్నరు 'పాంటియస్ పిలాట్ ముందు హాజరు పరిచారు. రోమను పాలకులు ఏసుక్రీస్తును ఒక రాజకీయ విప్లవ కారునిగా భావించి, అతడిని శిలువపై బంధించి చంపివేసిరి.



ఏసుక్రీస్తు ఉపదేశాలు

ఏసుక్రీస్తును శిలువ వేసిన తదనంతరం 'సెయింట్ పాల్' క్రైస్తవ మత సిద్ధాంతాలను ప్రచారం చేసెను. తత్ఫలితంగా క్రైస్తవ మతం అంచెలంచెలుగా వృద్ధి చెందినది. రోమను ప్రజలు క్రైస్తవ మతాన్ని స్వీకరించిరి. కానీ, క్రైస్తవ మతస్థులు చక్రవర్తి ఔన్నత్యాన్ని గౌరవించకపోవడం ఒక రాజకీయ ద్రోహంగా భావించిరి ఫలితంగా క్రైస్తవులు పలు చిత్రహింసలకు గురియైరి. సింహాలకు ఆహారంగా వేయబడిరి. అయిననూ,క్రైస్తవులను అణచివేయుటలో రోమను ప్రభుత్వం సఫలీకృతం కాలేదు. తదనంతర కాలంలో రోమను చక్రవర్తులలో ఒకడైన 'కాంస్టాన్‌టైన్' క్రైస్తవ మతాన్ని స్వీకరించడంతో, క్రైస్తవ మతము రోమనుల అధికారిక మతంగా రూపొందెను.

9th_History_Telugu_Unit_5.indd 81 16-08-2019 15:47:10

5.5 బైజాంటియం

కాన్‌స్టాంటినోపుల్ రాజధానిగా చేసికొని 1000 సంవత్సరాల పాటు రోమను సామ్రాజ్యాన్ని పాలించిన బైజాంటిన్ చక్రవర్తులు తమను 'రోమనులు' గా ప్రకటించుకొనిరి. కానీ వీరి భాష 'గ్రీకు'. విలాస వంతమైన రాజభవంతులు, గ్రంథాలయాలు, గ్రీకు మరియు రోమను గ్రంథ కర్తలు మరియు సెయింట్ సోఫియా కెథడ్రల్ దేవాలయం వంటివి బైజాంటియన్లు అందించిన అపురూపమైన వారసత్వ చిహ్నాలు.

కానీ బైజాంటియన్ల కాలంలో శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎటువంటి ప్రగతి కానరాలేదు. చక్రవర్తులు ఆదాయానికై స్థానిక భూస్వాముల పైనే ఆధారపడియుండిరి. సన్నకారు రైతులు పేదరికంలోనే జీవించిరి. నాలుగవ శిలువ (క్రూసేడు) యుద్ధంలో శత్రుసైన్యాలు రోమును ముట్టడించి పరిపాలించిన కాలంలో బైజాంటియన్ల బలహీనత బహిర్గతమయ్యెను. క్రీ.శ (సా.శ) 1453న జరిగిన ఒట్టోమాన్ తురుష్కుల దండయాత్రతో రోమను సామ్రాజ్యం పతనం చెందెను.

సెయింట్ సోఫియా కెథడ్రల్ దేవాలయం

సెయింట్ సోఫియా కెథడ్రల్ దేవాలయము క్రీ.శ (సా.శ.)6వ శతాబ్దపు మధ్య కాలంలో నిర్మించబడెను. ఐరోపాలో ఆ కాలపు అద్భుత నిర్మాణమైన ఈ చర్చి ఆధునిక సాంకేతిక నిర్మాణశైలికి ఒక మచ్చుతునక. తదనంతరం కాలంలో కాన్‌స్టాంటినోపుల్ వశపరచుకొన్న తురుష్కులు ఈ క్రైస్తవ దేవాలయాన్ని మసీదుగా మార్చివేసిరి.



సెయింట్ సోఫియా కెథడ్రల్ చర్చి

ప్రాచీన యుగంలోని భారతదేశం



భారతదేశంలో కుషాణుల పాలనా కాలం, రోమను సామ్రాజ్య చివరి జూలియస్ సీజర్ పరిపాలనా కాలము రెండునూ సమకాలీన మైనవి. జూలియస్ సీజర్ తర్వాత అధికారంలోకి వచ్చిన అగస్టస్ సీజర్ రాజ సభకు కుషాణులు ఒక రాయబార బృందాన్ని పంపినట్లుగా తెలియుచున్నది.



సంఘ కాలంనాటి 8 ప్రధాన కావ్యాలలో 8 చాటు పద్య కావ్యాలు (ఎట్టుతొగై), పది శృంగార గ్రామీణ కావ్యాలు (పత్తుపాట్టు) సాధారణ శకం మొదటి మూడు శతాబ్దాలలో సంకలనం చేయబడినది. 'భారతదేశపు మొదటి లౌకిక సాహిత్యం' అని సంఘసాహిత్యం శ్లాఘింపబడుచున్నది.



దక్షిణ భారత దేశంలో క్రీ.శ. (సా.శ) 4 మరియు 5 శతాబ్దాలు కలభ్రాల కాలానికి సమకాలీనమైనది. బాబిలోనియా, ఈజిప్టు, గ్రీకు మరియు రోము దేశాలతో మలబార్ తీరం ద్వారా సముద్రాంతర వాణిజ్యం చేయబడి టేకు, మిరియాలు, దంతాలు మరియు ఆభరణ రత్నాలు ఎగుమతి చేయబడినవి. రోముతో వ్యాపారం తరువాత కూడా విరాజిల్లినది.

9th_History_Telugu_Unit_5.indd 82 16-08-2019 15:47:11

సారాంశము

- గ్రీకులు జాతీమతా భావంతో పారశీక దండయాత్రను అణచివేసిరి.
- ఏథెన్స్ ప్రజలు రాచరిక ప్రభుత్వాన్ని, సంపన్న వర్గాల ప్రభుత్వాన్ని పారద్రోలి, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిరి.
- పెరిక్లిస్ పరిపాలనా కాలంలో ఏథెన్స్ నాగరికత పతాకస్థాయిలో ఉండెను.
- అలెగ్జాండర్ మరణించిన తర్వాత, గ్రీకు – ఈజిప్టు నగరమైన అలెగ్జాండ్రియా నందు విజ్ఞానం, గణితం, తత్వజ్ఞాన రంగాలు శిఖరాగ్ర స్థాయిని అందుకొని, నూతన హెలెనిస్టిక్ శతాబ్దానికి దారులు వేసినది.
- క్రీ.పూ (సా.శ.పూ) 6వ శతాబ్దం చివరిలో రోము సామ్రాజ్యం సంపదతో అలరారిన ప్రజస్వామ్య రాజ్యంగా అభివృద్ధి చెందెను.
- పాట్రీషియన్లు మరియు ప్లెబియన్లకు మధ్య రూపొందిన వర్గపోరు, బానిసల తిరుగుబాటు వంటివి రోమను సామ్రాజ్య అవతరణకు దోహదపడెను.
- చక్రవర్తి పాలనా కాలంలో ముఖ్యంగా అగస్టస్ పరిపాలనా కాలంలో విజ్ఞానం, వాస్తు నిర్మాణం, కట్టడ కళ మరియు శిల్పకళారంగాలకు రోమనులు విశిష్ట సేవలను అందించిరి.
- రోమను సామ్రాజ్య ఆవిర్భావంతో అంతర్యుద్దాలు ఫ్రాంక్, గోత్ మరియు వాండల్స్ ల దండయాత్రలు అంతరించాయి.
- రోమనులు ఈశాన్య ప్రాంతంలోని కాన్స్టాంటినోపుల్ నందు తమ నూతన నాగరిక సంస్కృతిని పెంపొందించిరి. దీనికి 'బైజాంటిన్ నాగరికత' అని పేరు.
- క్రైస్తవ మతం బైజాంటియన్ల మతముగా మార్పు చెందిన తర్వాత, ఐరోపా దేశాలలో వ్యాప్తి చెందుటకు ప్రారంభించెను.

మూల్యాంకనము

PK3HY

I. సరియైన జవాబును ఎన్నుకొనుము

1. _____ పారశీకులను ఆఖరి వరకు ఎదిరించి పోరాడిన గ్రీకు రాజ్యం.
   (అ) అక్రోపొలిస్ (ఆ) స్పార్టా
   (ఇ) ఏథెన్స్ (ఈ) రోము

2. గ్రీకులకు గల మరో పేరు _____
   (అ) హెలెనిస్టులు (ఆ) హెలెనియన్లు
   (ఇ) ఫినీషియన్లు (ఈ) స్పార్టన్‌లు

3. హన్ వంశమును స్థాపించినవారు._____
   (అ) ఉ – తై (ఆ) హంగ్ చోవ్
   (ఇ) లీయు పాంగ్ (ఈ) మంగుఖాన్

4. ఏసుక్రీస్తును శిలువ వేయుటకు కారణమైన రోమను గవర్నరు._____
   (అ) మొదటి ఇన్నసెంట్ (ఆ) హిల్డబ్రాండ్
   (ఇ) మొదటి లియో (ఈ) పాంటియస్ పిలాట్

5. పెలఫ్పోనేషియన్ యుద్ధము _____మరియు _____లకు మధ్య జరిగెను.
   (అ) గ్రీకులు మరియు పారశీకులు
   (ఆ) ప్లెబియన్లు మరయు పాట్రిషియన్లు
   (ఇ) స్పార్టా మరియు ఏథెన్స్ ప్రజలు
   (ఈ) గ్రీకులు మరియు రోమన్లు

II. ఖాళీలను పూరింపుము

1. గ్రీకులు పారశీకులను _____ అను చోట ఓడించిరి.
2. రోమను ప్రజాప్రభుత్వంలో రైతులకు దన్నుగా నిలచినవారు _____
3. _____ వంశ పాలనలో బౌద్దమతం భారతదేశం నుండి చైనాకు వ్యాపించెను.
4. _____ ఐరోపా లోని ఒక అద్భుత నిర్మాణము.
5. రోమను న్యాయాధిపతులు _____మరియు _____

III. సరియైన కథనమును ఎన్నుకొనుము

1. (i) గ్రీకు రాజ్యంపై పారశీకుల మొదటి దండయాత్ర అపజయంతో ముగిసెను.

9th_History_Telugu_Unit_5.indd 83 16-08-2019 15:47:12

(ii) రోమను సామ్రాజ్య పతనానికి జూలియస్ సీజర్ కూడా ఒక కారణము.

(iii) రోమునుపై దండెత్తిన బార్బేరియన్లు ఉన్నత సంస్కృతికి చెందిన వారుగా భావింపబడిరి.

(iv) బౌద్ధమతము రోమను సామ్రాజ్యాన్ని క్షీణింపచేసెను.

(i) సరి (ii) సరి

(ii) మరియు (iii) సరి (iv) సరి

2. (i) యూక్లిడ్ గ్రహాలు మరియు నక్షత్ర గమనానికి చెందిన నమూనాను రూపొందించెను.

(ii) రోమనులు ఎట్రూస్కన్ లను ఓడించి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పరచిరి.

(iii) అక్రోపోలిస్ ప్రఖ్యాతి చెందిన బానిసల విక్రయ విపణిగా ఉండెను.

(iv) గ్రీకులను పారద్రోలుటకై రోమన్లు, కార్తాజులు ఏకమయ్యారు.

(అ)(i) సరి (ఆ)(ii) సరి

(ఇ) (iii) మరియు 4 సరి (ఈ) (iv) సరి

3. (i) పట్టువస్త్ర రహదారి హన్ వంశపాలనలో మూసివేయబడెను.

(ii) రైతు ప్రజా విప్లవము, ఏథెన్స్ ప్రజాప్రభుత్వానికి భయాన్ని కల్పించెను.

(iii) వర్జిల్ రచించిన ఏనెయిడ్ గ్రంథం రోమును నిరంకుశ ప్రభుత్వాన్ని ప్రశంసించెను.

(iv) స్పార్టాకన్, జూలియస్ సీజరును సంహరించెను.

(అ) 1 సరి (ఆ) 2 సరి

(ఇ) 2 మరియు 4 సరి (ఈ) 3 సరి

4. (i) రోమను చక్రవర్తియైన మార్కస్ అరిలియస్ ఒక నిరంకుశుడు.

(ii) రోమను చక్రవర్తులలో గొప్పవాడు 'రోములస్ అరిలియస్'.

(iii) ఫేబియస్ ఒక గొప్ప కార్తాజు సైన్యాధిపతి.

(iv) చారిత్రకారునిగా 'లివి' కంటే 'టాసిటస్' గొప్పవాడు.

(అ) (i) సరి (ఆ) (ii) సరి

(ఇ)(iii) మరియు (iv) సరి (ఈ) (iii) సరి

5. (i) బౌద్ధమతము జపాను నుండి చైనాకు వ్యాపించెను.

(ii) క్రీస్తు శిలువ వేయబడిన తర్వాత సెయింట్ థామస్ క్రైస్తవ మత సిద్ధాంతాలను వ్యాపింపజేసెను.

(iii) ఐరోపాలోని సెంయిట్ సోఫియా కెథడ్రల్ చర్చి అత్యంత ఆకర్షణీయమైన గొప్ప నిర్మాణము.

(iv) రోమును సామ్రాజ్య పరిపాలకులందు 'ట్రాజన్' ఒక నియంత.

(అ)(i) సరి (ఆ) (ii) సరి

(ఇ) (iii) సరి (ఈ) (iv) సరి

IV. జతపరుచుము.

1.	అక్రోపోలిస్	–	కాన్సుల్
2.	ప్లేటో	–	ఏథెన్స్
3.	మారియస్	–	తత్వజ్ఞాని
4.	జీయస్	–	భౌతికవాది
5.	ఎపిక్యూరస్	–	సురక్షిత నగరం

V. క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులిమ్ము

1. రోములో బానిసల పద్ధతిని గురించి తెల్పుము.
2. కాన్స్టాంటైన్ చేసిన సేవ గురించి పేర్కొనుము
3. కార్తేజుల నాయకుడు హన్నిబాల్‌ను గురించి నీకు తెలిసినదేమి?
4. హన్ సామ్రాజ్య ఆర్థిక సంపత్తికి కారణమేమి?
5. సెయింట్ సోఫియా కెథడ్రల్ చర్చి గురించి వ్రాయుము.

VI. క్రింది శీర్షికల యందలి ప్రశ్నలకు జవాబులివ్వండి.

1. రోమను సామ్రాజ్య పుట్టుక.

(అ) గ్రాక్చస్ సోదరులు ఎవరు?

(ఆ) వారి సేవలను పేర్కొనుము.

(ఇ) వాటి త్యాగఫలితమెట్టిది?

(ఈ) మొదటి రోమను చక్రవర్తి ఎవరు?

2. హన్ సామ్రాజ్యం

(అ) హన్ సామ్రాజ్యాన్ని స్థాపించినదెవరు?

(ఆ) హన్ సామ్రాజ్యపు రాజధాని ఏది?

(ఇ) హన్ సామ్రాజ్య క్రొత్త రాజధాని ఎక్కడ ఉన్నది?

(ఈ) హన్ సామ్రాజ్యపు ప్రఖ్యాతి చెందిన గొప్ప చక్రవర్తి ఎవరు?

VII. క్రింది ప్రశ్నలకు విపులంగా జవాబులనిమ్ము

1. ఏథెన్స్ జాగృతి, అభివృద్ధిని మరియు దాని వారసత్వ, విశిష్టతను గురించి చర్చించుము.
2. ప్రపంచ నాగరికతకు రోము చేసిన సేవలను పేర్కొనుము.

9th_History_Telugu_Unit_5.indd 84 16-08-2019 15:47:12

విద్యార్థుల కార్యకలాపాలు

ఐరోపా భూపటము నందు తూర్పు మరియు పశ్చిమ రోమను సామ్రాజ్యాల సరిహద్దులను గుర్తించండి.

ఉపాధ్యాయుని సహాయంతో విద్యార్థులు "గూగుల్" అంతర్జాలంలోనికి ప్రవేశించి గ్రీకు, రోము మరియు చైనా వాస్తు నిర్మాణ కళాసౌందర్యాన్ని చూచి ఆస్వాదించండి.

ఉపాధ్యాయుని మార్గనిర్దేశంతో కృత్యం:

గ్రీకు, రోమను బైజాంటియన్ మరియు చైనా సామ్రాజ్యాల విశిష్ట సృజనాత్మకత సంబంధించిన చిత్ర సంపుటి రూపొందించుము.

ప్రసిద్ధి చెందిన రోమను చక్రవర్తుల చరిత్రను సంక్షిప్త రూపంలో వ్రాయుము.

పరిశీలనా గ్రంథాలు

1. Chris Harman, *People's History of the World*, Verso, 1999.
2. Philip Ralph and Edward McNail Burns, *The World Civilizations: From the Stone Age to the New Millennium*, Library of Congress, 1968.
3. Richard Overy (ed.), *Complete History of the World*, Harper Collins Publishers, 2007.
4. Jawaharlal Nehru, *Glimpses of World History*, Penguin.



అంతర్జాల కృత్యం

ప్రాచీన ప్రపంచం

గ్రీకు నాగరికతను గురించి తెలుసుకుందామా



సోపానం-1: ఇవ్వబడిన URL/QR కోడ్‌ను ఉపయోగించి Adventures in Ancient Greece పుటను తెరిచి బటన్ పై క్లిక్ చేసినచో, పాఠ్య కృత్యాచరణ దృశ్యం తెరపై కనబడును.

సోపానం-2: కుడివైపు నందలి Note scroll నందు గల Timeline, Map, Athens అను ఐచ్చికాలలో ఏది కావలెనో ఎంపిక చేసికొనుము.

సోపానం-3: Timeline ను క్లిక్ చేసినచో, క్రీడాపత్రం ప్రత్యక్షమగును. సరియైన ఐచ్చికాలను పూరించి చేయుము. గ్రీకు సామ్రాజ్యంలోని ముఖ్యమైన కొన్ని నగరాలు గ్రీకులు జీవనశైలికి సంబంధించిన అంశాలు కల్గిన Map ప్రదర్శింపబడును.

సోపానము-4: Quiz ఐచ్చికాన్ని క్లిక్ చేసి తెరపై కనబడు ప్రశ్నలకు జవాబులనిమ్ము

బ్రౌన్ చేయుటకు లింకు:

http://mystery-productions.com/hyper/Hypermedia_2003/Miller/AM_hypermedia/Artifact/go.htm

*పటములు గుర్తుల కొరకు మాత్రమే.

9th_History_Telugu_Unit_5.indd 85 16-08-2019 15:47:13

అధ్యాయము
6

మధ్యయుగ కాలము



అభ్యసన లక్ష్యాలు

- త్సాంగ్, సుంగ్ మరియు యువాన్ వంశముల పాలనా కాలంలోని చైనా సామ్రాజ్యాలను గురించి అధ్యయనం చేయుట.
- ప్యూజివరా వంశం మరియు కమకురా షోగునేట్ వంశాల పాలనలో జపాన్ సమాజం యొక్క అభివృద్ధిని అర్థం చేసుకొనుట.
- ఇస్లాం మత ఆవిర్భావానికి గల నేపథ్యాన్ని గుర్తించుట.
- అరబ్బు మరియు ఒట్టోమాన్ సామ్రాజ్యాలు మరియు ఇస్లాం మత అభివృద్ధికి వారి సేవలను గురించి పరిజ్ఞానాన్ని పొందుట.
- మధ్య యుగ కాలమునందు భూస్వామ్య వ్యవస్థ యొక్క లక్షణాలను విశ్లేషించుట.
- మధ్యయుగ కాలమునందలి రాజ్యాలకు చర్చిలకు మధ్యగల సంబంధాలను గురించి అవగాహన చేసుకొనుట.

6WF2Q

పరిచయం

చరిత్రకారులు రోమను సామ్రాజ్యం పతనం చెందిన క్రీస్తుశకం (సా.శ.) 476 సంవత్సరం నుండి తురుష్కులు కాన్‌స్టాంటినోపిల్‌ను చేపట్టిన క్రీస్తుశకం (సా.శ.) 1453 వరకు మధ్య గల కాలాన్ని "మధ్యయుగము"గా వర్ణించిరి. మధ్యయుగ కాలాన్ని తొలి, నడుమ/ ఉన్నత మరియు మలి మధ్యయుగ కాలం అని ప్రధానంగా వర్గీకరించవచ్చును. తొలి మధ్యయుగమునందు (5–10 వ శతాబ్దం) క్రైస్తవ మతం, ఇస్లాం మతాలు రూపొంది ఐరోపా ఖండమునందు ఆధిక్యతను చెలాయించాయి.

నడిమి లేక ఉన్నత మధ్యయుగ కాలం శీఘ్ర పురోగతి, భౌగోళిక విస్తరణ, నగరాల అభివృద్ధి మరియు లౌకిక, క్రైస్తవ మత సంస్కరణలకు వేదికగా నిలిచెను. మలి మధ్యయుగ కాలము భూస్వామ్య వ్యవస్థ అభివృద్ధికి చిరునామాగా నిలిచెను. దీనికి తదనంతర కాలంలో పతనావస్థకు చేరి శిథిలమయ్యెను

బైజాంటిన్ సామ్రాజ్య పతనానికి కొంతకాలం తర్వాత క్రీ.శ. (సా.శ.) 630 నుండి క్రీ.శ. (సా.శ.) 1300 వరకు అరబ్బు నాగరికత కాలం విరాజిల్లెను. సారా – సెనిక్ నాగరికతగా వర్ణింపబడిన ఈ నాగరికత కాలము

9th_History_Telugu_Unit_6.indd 86 16-08-2019 15:50:11

నందు క్రైస్తవ మతాన్ని ప్రభావితం చేస్తూ రూపొందిన ఒక నూతన మతం ఐరోపాలో పలు సామాజిక, జ్ఞానాత్మక విప్లవ మార్పులకు కారణమయ్యెను.

మధ్య ఆసియా నుండి వచ్చిన "తార్తార్" సంచార తెగకు చెందినవారే "సెల్‌జుక్ తురుష్కులు". వీరు పర్షియాలో ఒక బలమైన సామ్రాజ్యాన్ని ఏర్పరచిరి. వీరి కాలము సాహిత్యం, కళలు మరియు వాస్తు నిర్మాణ అభివృద్ధికి ప్రఖ్యాతి చెందెను. అదేవిధంగా అన్నటోనియా (ఆసియా మైనర్) నందు స్వతంత్ర సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేసి విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధిని పతాకస్థాయిలో అభివృద్ధిచేసినవారు ఒట్టోమన్ తురుష్కులు.

మధ్యయుగ కాలంలో తూర్పు ఆసియా

6.1 చైనా: త్సాంగ్ రాజవంశం (క్రీ.శ.) (సా.శ) 618 - 907)

చైనాను పరిపాలించిన సూయీ రాజవంశం 40 సంవత్సరాల్లో పతనం చెందెను. గొప్ప నీటి కాలువ (Grand Canal) నిర్మాణాల్లో తలెత్తిన ఆర్థిక భారం, ఉత్తర కొరియా ప్రాంతాలపై దండయాత్రల వలన కలిగిన యుద్ధ భారం వంటివి సూయీ వంశ పతనానికి గల ప్రధాన కారణాలు. స్థిరమైన, బలమైన సామ్రాజ్య స్థాపనకై జరిగిన ఉద్యమాలు, విప్లవాల ఫలితంగా 'త్సాంగ్' వంశం రూపొందెను. ఈ విప్లవాలను ముందుండి నడిపించిన లీ యువాన్, 'యంగ్-యు' ను చైనా సామ్రాజ్య అధిపతిగా నియమించెను. కానీ యంగ్ యు తన అధికార బృందంలోని ఒకతని చేత హత్యకు గురైన తర్వాత రాజగురువు (చాన్సలర్) గా ఉండిన లీ-యువాన్ తనను తానే చక్రవర్తిగా ప్రకటించుకొనెను. వాయువ్య సరిహద్దు నందు పలు వందల కిలోమీటర్ల దూరం 'చైనా మహకుడ్యము' పునర్నిర్మించబడెను. సైనిక చర్యల ఫలితంగా తూర్పున కొరియా వరకు, పడమర పారశీకం మరియు ఇండో-చైనా సరిహద్దు వరకు చైనా కీర్తి ప్రతిష్టలు వ్యాపించెను.

త్సాంగ్ రాజవంశం భారీ స్థాయిలో ప్రజా పనులను చేపట్టెను. బోయాంగ్ మరియు చంగ్-అన్ పేరుతో రెండు రాజధాని నగరాలు నిర్మించబడెను. భూస్వామ్య వర్గాలలో సమతాస్థితిని సాధించుటకు కన్ఫ్యూషియన్ తత్వాన్ని శిక్షణ పొందిన జ్ఞానులు, విద్యాధికులు నియమించబడిరి. భూమి చిన్న చిన్న కమతాలు చేయబడి, రైతులందరికీ ఇవ్వబడిన ఫలితంగా వ్యవసాయ మిగులు ఉత్పత్తి నేరుగా ప్రభుత్వానికి చేరెను. ఉప్పు మరియు తేయాకు ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండడం వలన ప్రభుత్వానికి అధిక ఆదాయం లభించెను.

చైనా మహా కుడ్యం:



క్రీ.పూ. (సా.శ.పూ) 8-7వ శతాబ్దాల మధ్య కాలంలో తమలో తామే కలహించుకొనిన చైనా రాజ్యాలు, తమ రాజ్యాన్నిఉత్తరాది శత్రు దేశాల నుండి కాపాడుకోడానికి రక్షణ గోడను నిర్మించుకొనెను. విడివిడిగా నిర్మించబడిన ఈ రక్షణ గోడలన్నీయు 'చిన్' వంశ పరిపాలనా కాలంలో ఒక్కటిగా అనుసంధానింపబడెను. తత్ఫలితంగా,తూర్పు నుండి పడమర వరకు 5000 కిలో మీటర్లు పొడవు కలిగిన గొప్ప గోడ రూపొందెను. చైనా గొప్ప గోడ ప్రపంచ వింతలలో ఒకటిగా పరిగణించబడినది. సంచార జాతులు చైనా లోపలికి ప్రవేశించడానికి వీలుకాని విధంగా ఈ గోడ నిర్మించబడినది. తర్వాత పాలించిన వంశాలు గోడను మరింతగా సంస్కరించి, బలోపేతం గావించాయి. చైనా మహా కుడ్యం యొక్క ప్రస్తుత పొడవు 6700 కిలోమీటర్లు.

సుంగ్ రాజవంశం (క్రీ.శ. (సా.శ.) 960 నుండి 1279)

హాంగ్ చావో యొక్క నాయకత్వంలో పీడింపబడిన రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుట వలన అసలే సంకట స్థితిలో ఉన్న త్సాంగ్ సామ్రాజ్యం మరింత పతనాన్ని పొందెను. త్సాంగ్ సామ్రాజ్యం ఐదు తిరుగుబాటు రాజ్యాలుగా చీలెను. తదనంతరం "సుంగ్" వంశ పాలనలో ఏకమయ్యెను. సుంగ్ వంశ పాలనలో వాణిజ్యము, పరిశ్రమలు పురోగతి చెందెను. ఇనుము ఉక్కు పరిశ్రమలు అత్యంత పకడ్బందీగా ఏర్పాటు చేయబడెను.

9th_History_Telugu_Unit_6.indd 87 16-08-2019 15:50:12

క్రీ.శ. (సా.శ.) 1078 వ శతాబ్దంలో చైనా ఉత్పత్తి చేసిన ఇనుము యొక్క పరిమాణం 1,14,000 టన్నులు దాటెను. (క్రీ.శ. (సా.శ.) 1788 లో ఇంగ్లాండు ఉత్పత్తి చేసినది 68,000 టన్నులు మాత్రమే. సిరామిక్ మరియు పింగాణీ పాత్రల తయారీకి చైనా ప్రసిద్ధి చెందెను. ఈ సాంకేతికతను గురించి మరో 700 సంవత్సరాల వరకు ఐరోపాకు తెలియదు. క్రీ.శ. 1044 లోనే చైనాలో మందుగుండును (Gun powder) వినియోగించిరి. ఐరోపా కంటే ఐదు వందల సంవత్సరాల ముందుగానే చైనాలో ముద్రిత పుస్తకాలు ఉండెను. (ఆధారం: క్రిస్‌హార్మన్ ప్రపంచ ప్రజల చరిత్ర పుట111)



సుంగ్ వంశ పతనం

సుంగ్ వంశ పాలనా కాలంలో భూస్వాములు, ప్రభుత్వాధికారులు, సంపన్న వ్యాపారులు రాజభోగాలను అనుభవించారు. కానీ రైతులు, సామాన్య ప్రజలు కడు పేదరికంలో జీవించారు. దేశ అంతర్యుద్ధానికి ముందుగానే ఉత్తరం నుండి జరిగిన శత్రువుల దండయాత్రలు సుంగ్ వంశ పాలనకు చరమగీతం పాడెను. తదనంతరం యువాన్ వంశస్థులైన 'మంగోలులు' అధికారం చేపట్టిరి.

యువాన్ వంశం (క్రీ.శ. (సా.శ.) 1279 - 1368)

పారశీకం, మధ్య ఆసియాను ఆక్రమించిన 'మంగోలియన్లు' చైనాను క్రీ.శ. (సా.శ.) 1252 లో చేజిక్కించుకొనిరి. గొప్ప ఖాన్‌గా అవతరించిన 'మంగు ఖాన్' చైనా గవర్నరుగా 'కుబ్లాయి ఖాన్'ను నియమించెను. యురేసియా అంతటా వ్యాపించిన మంగోలియన్ల ఆధిక్యత, చైనా సాంకేతికను వెనుకబడిన ఇతర రంగాల అభివృద్ధికి వినియోగించుటకు తోడ్పడెను. 'బీజింగ్' నందలి మంగోలుల రాజదర్బారు 'మార్కోపోలో' వంటి విదేశీ రాయబారి మెప్పును పొందిననూ, రైతులు పేదరికంలో జీవించిరి. కొన్ని మత వర్గాలు, రహస్య సమూహాలు విప్లవాలను, తిరుగుబాట్లను చేపట్టెను. చివరికి 'ఎర్ర తలపాగా' (**Red Turbans**) తెగకు నాయకుడైన 'చూ-యువాన్-చాంగ్' అనునతడు క్రీ.శ. (సా.శ.) 1369 లో బీజింగ్‌ను చేజిక్కించుకొని, తనను చక్రవర్తిగా ప్రకటించుకొనెను.



కుబ్లాయి ఖాన్



మంగోలియన్ల రాజదర్బారు

మింగ్ సామ్రాజ్యం (Ming Empire) (క్రీ.శ. (సా.శ.) 1368-1644)

మంగోలులను పతనం గావించి అధికారానికి వచ్చిన మింగ్ వంశ రాజులు వ్యవసాయముపై పూర్తి శ్రద్ధనుంచి, పరిశ్రమలను మరియు విదేశీ వాణిజ్యాన్ని నిర్లక్ష్యం చేశారు. తత్ఫలితంగా 16వ శతాబ్దంలో చైనా ఆర్థికంగా వెనుకబడెను. యూరేషియా నందలి ఇతర ప్రాంతాలు చైనా సాంకేతికతను వాడుకొని పురోగమించెను.

6.2 జపాను

జపనీయుల పూర్వీకులు చాలావరకు కొరియా మరియు మలేషియా నుండి వలస వచ్చిన వారే. కొరియా ద్వారా చైనా నాగరికత 'యమటో'కు చేరెను. (జపాను దేశపు నిజమైన పేరు 'యమటో') జపాను దేశ వాస్తవిక నివాసితులకు ఐనన్ (Aborigines) అని పేరు. జపాను దేశపు అసలైన మతము 'షింటో'. షింటో అనునది ప్రకృతి మరియు పితృదేవతల మిశ్రమ ఆరాధన కలగలిసినది.

కొన్ని శతాబ్దాల కాలం జపాను ఏకాకిగానే ఉండెను. దీనివలన విదేశీ దురాక్రమణలకు దూరంగా స్వతంత్రంగా ఉండెను. కొరియా ద్వారా బౌద్ధమతం జపానులోకి పరిచయమయ్యెను.



9th_History_Telugu_Unit_6.indd 88 16-08-2019 15:50:14

జపానులో కూడా ఆధిక్యతలో నుండిన సంపన్న కుటుంబాలు రాజ్యాధికారం కొరకు తమలో తాము కలహించుకొనెను. జపాను చక్రవర్తి 'మికాడో' ఒక నియంత. అయిననూ అతడు కొన్ని అధికార వర్గాల చేతిలో కీలుబొమ్మ. జపాను దేశాన్ని నియంత్రించిన మొదటి పెద్ద కుటుంబం సోగా కుటుంబం. వీరి నాయకుడు 'షోటుకు-తైషీ'. ఇతను కేంద్ర ప్రభుత్వాన్ని అత్యంత శక్తివంతంగా రూపొందించెను.

'షోటుకు-తైషీ మరణానంతరం అతని కుటుంబాన్ని, అధికారం నుండి ప్యుజివారా వంశాన్ని స్థాపించిన 'నకటోం-నొ-కమతారి' తొలగించెను. పలు చైనీస్ పద్ధతులను వినియోగించి, రాజ్యాన్ని శక్తివంతంగా రూపుదిద్దెను. ఇతని రాజధాని నగరం 'నారా'. క్రీ.శ. (సా.శ.) 794 నుండి సుమారు 1000 సంవత్సరాలకు పైగా రాజధానిగా ఉండిన 'క్యోటో' తదనంతరం 'టోక్యో'గా మార్పుచెందెను. తర్వాతి కాలంలో, ప్యుజివారా కుటుంబ చక్రవర్తులు రాజ్య పాలనను త్యజించి భౌద్ధ బిక్షువులుగా జీవించారు. అయిననూ వారు తమ అధికారాన్ని మాత్రం వదులుకోలేదు.

ప్యుజివారా కుటుంబీకులు 200 సంవత్సరాల పాలనా కాలంలో ఎక్కువ భూములను కలిగియున్న భూస్వాములు, యుద్ధవీరులు పలుకుబడి కలిగిన వర్గంగా ఎదిగి డైంయాన్ డెంయాన్ అనగా గొప్ప పేర్లు-ప్రభువులు అని అర్థం) అని పిలువబడిరి. కాలక్రమేణా తమ సైనిక బలంతో అధికార వర్గం గా మారిరి.

ఆధిక్యతా కుటుంబాల మధ్య ఏర్పడిన వర్గ కలహాల వలన క్యోటోలోని ప్రభుత్వాన్ని పట్టించుకోలేదు. చివరిగా 'తారా' మరియు మినమోటా కుటుంబాల మధ్య జరిగిన పోరులో 'మోరిటోమో' అనునతడు విజయం సాధించాడు. క్రీ.శ. (సా.శ.) 1192లో చక్రవర్తి ఇతడిని సె-యి-తై-షోగన్ (బార్బేరియన్లను ఓడించిన గొప్ప సైన్యాధిపతి) అను బిరుదుతో సత్కరించెను. ఇది వంశపారంపర్యంగా రాజ్యాన్ని పాలించెడి అధికారాన్ని షోగునేలకు కల్పించెను. 'షోగన్' వాస్తవ పరిపాలకునిగా ఉండెను. ఈ విధంగా 'షోగునేటుల పరిపాలన' ప్రారంభమైనది.

యోరిటోమో సైనిక రాజధానిగా 'కమకురా'ను రూపొందించెను. కావున, మొదటి షోగునేట్ "కమకురా షోగునేట్" అని పిలువబడెను. జపాను తన జీవన శైలిలన్నింటిలోనూ చైనాను అనుసరించెను. చక్రవర్తి ఒక నామమాత్రపు అలంకారంగా మాత్రమే ఉండెను. భూస్వామ్య సైనిక ప్రభుత్వమును "సమురాయ్" లేదా "యుద్ధ వీరులు" నిర్వహించిరి. ఆసియా చరిత్రను తిరగరాసి ఐరోపాను వణికించిన మంగోలియన్లను జపాను దేశం షోగునేటుల నేతృత్వంలో ఓడించెను. అయిననూ, షోగునేటుల వంశం పతనం ప్రారంభమై. క్రీ.శ. (సా.శ.) 1338లో కమకురా షోగునేటు కనుమరుగైనది. షోగునేటులలో మరో వర్గమైన "అషికాగా" షోగునేటులు అధికారాన్ని చేపట్టి, 235 సంవత్సరాలు పాలన చేశారు. ఈ కాలంలో రాజకీయ అస్థిరత, అధికార వైషమ్యాలు వంటి అంతర్యుద్ధాలతో దేశం సతమతమయ్యెను. చివరికి 'బార్బునాగ' అనే ప్రభువు 'హిడియోషి' అనే రైతు మరియు "టొకుగవా ఇయెయాసు" అనే మతగురువు ముగ్గురు కలిసి, దీర్ఘకాలం అంతర్యుద్ధంతో కొట్టుమిట్టాడిన జపాన్‌ను యుద్ధాల బారి నుండి కాపాడిరి. 16వ శతాబ్దపు చివరి దశలో జపాను మరలా ఏకీకరణ చెందినది.

6.3 ఇస్లాం మతము - ఇస్లాం సామ్రాజ్యాల ఆవిర్భావం.

మహమ్మదు ప్రవక్త ఇస్లాం మతాన్ని స్థాపించెను. ఇస్లాం మతము "సహోదర భావము"ను ప్రస్తావించెను. ఇస్లాం మతస్థులందరూ సమానులే అని మహమ్మదు నొక్కివక్కానించెను. 'సహోదరత్వం -సమానత్వం' అనే విభిన్న భావజాలంతో పరస్పర యుద్ధాలు చేస్తున్న అరబ్బు తెగలకు, ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించిన ఇతర సంచార తెగలకు మధ్య ప్రవక్త బోధనలు ఆమోద యోగ్యంగా కనబడెను. అయిననూ, తన మాతృ భూమిలో పలు సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కొన్న మహమ్మదు ప్రవక్త తన శిష్యులతోపాటు 'ఎత్రిబ్' నగరానికి చేరుకొనెను.

మహమ్మదు ప్రవక్త మక్కాను విడిచి వెళ్ళిన క్రీ.శ. (సా.శ.) 622వ సంవత్సరాన్ని అరబిక్ భాషలో "హిజ్రత్" అని పిలిచిరి. ప్రవక్త రాకను గౌరవించెడి రీతిలో ఎత్రిబ్ నగర ప్రజలు తమ నగరానికి మదీనత్-అన్-నబి (ప్రవక్త నగరము) అని నామకరణం చేసిరి. అది ప్రస్తుతం 'మదీనా' అని పిలువబడుతున్నది. "హిజ్రత్" కు 10 సంవత్సరాల తరువాత క్రీ.శ. (సా.శ.) 632 లో మహమ్మదు ప్రవక్త మరణించెను. మరణించునాటికి ఇస్లాం భావనలచే ఆకర్షింపబడిన ముస్లింలందరూ ఐక్యతను పొందడం ద్వారా ముస్లిం మతం తిరుగులేని శక్తిగా రూపొందెను.

9th_History_Telugu_Unit_6.indd 89 16-08-2019 15:50:14



మక్కా

6.3 (అ) అరబ్బులు

మహమ్మదు ప్రవక్త మరణం తరవాత "ఖలీఫా లేదా ఖాలిఫ్" (మత లేదా రాజకీయ గురువు)గా నియమితులైన 'అబుబక్కర్' మరియు 'ఒమర్' లు ముస్లిం సామ్రాజ్య నిర్మాణానికి పునాదులు వేసిరి. అరబ్బులు అనతికాలంలోనే తూర్పు రోమన్ రాజ్యాన్ని, పారశీక చక్రవర్తి 'శశానిదలను జయించి, యూదులు మరియు క్రైస్తవుల పవిత్రస్థలమగు 'జెరూసలేం'ను వశపరచుకొనిరి. స్పానిష్ మరియు పారశీక దేశాలు పూర్తిగా అరబ్బు సామ్రాజ్య పాలనలోకి తేబడెను.

ఇస్లాం మతం సమానత్వం నిరాడంబరతలను ప్రబోధించెను. పూర్వపు నిరంకుశ పాలకులచే హక్కులు కాలరాయబడిన సామాన్య ప్రజలు, ఇస్లాం ప్రభోదించిన భావనల పట్ల ఆకర్షితులై ఇస్లాం మతాన్ని అనుసరించిరి. పలు రాజ్యాలు, పర్వత ప్రదేశాలను అరబ్బులు వశపరచుకొనిరి. రోమను చక్రవర్తుల పాలనలో అణచివేతకు గురియైన ఈజిప్ట ప్రజలు అరబ్బుల ఆధిక్యతను స్వాగతించిరి.

సున్నీ మరియు షియా ముస్లింల పుట్టుక

అరబ్బు పాలకుల మధ్య ఏర్పడిన నాయకత్వపోరుల ఫలితంగా ఇస్లాం మతమునందు 'సున్నీ ముస్లింలు" మరియు "షియా ముస్లింలు" అనే రెండు వర్గాలు/తెగలు రూపొందాయి. సున్నీ ముస్లింలు ఇస్లాం దేశాల పాలకులు, మహమ్మద్ ప్రవక్తకు తర్వాత ఆ స్థానాన్ని అలంకరించేవారు. ఇస్లాంపై విశ్వాసముంచిన ప్రతినిధులచే ఎన్నుకొనబడవలెనని విశ్వసించారు. తద్భిన్నంగా, షియా ముస్లింలు మత గురువులుగా వచ్చేవారు మహమ్మదు ప్రవక్తతో కుటుంబ బాంధవ్యం లేదా మానసిక అనుబంధం కల్గియుండవలెనని ఇతరులకు అనుమతి లేదని విశ్వసించారు.

అరబ్బులు సైన్యాధ్యక్షుడు 'తారిక్' నేతృత్వంలో పలు దండయాత్రలు చేసి మొరాకో, ఆఫ్రికా మరియు ఐరోపానందలి 'స్పానిష్ 'ను ఆక్రమించి, పలు వందల సంవత్సరాలు పరిపాలించిరి. అంతవరకు ఎడారుల యందు సంచార తెగలుగా జీవించిన ఒక శక్తివంతమైన సామ్రాజ్యానికి పరిపాలకులైరి. అరబ్బులు 'సారాసెన్స్' అని పిలువబడిరి. (సారా మరియు నాసిన్ ఎడారులందు నివసించు ప్రజలు అని అర్థం.)

ఒమ్మియాద్ లేదా ఉమయ్యాద్ వంశ పరిపాలన



సారాసెనిక్ నిర్మాణ శైలి.

మహమ్మదు వంశంలోని ఒక శాఖకు చెందిన ఖలీపాలను ఒమ్మియాదులు లేదా ఉమయ్యాదులు అందురు. వీరు డమస్కస్ రాజధానిగా 100 సం॥ పాలన చేసిరి. వీరు 'సారాసెనిక్ నిర్మాణశైలి' అను నూతన వాస్తుశైలిని పరిచయం చేసిరి. తర్వాతికాలంలో ఈ నిర్మాణశైలికి భారతీయ శైలిని జోడించి భారతదేశంలో పలు స్థూపాలు, గుమ్మటాలు, మినార్లు మరియు బురుజులు నిర్మింపబడెను.

అరబ్బులు ఇస్లాం మతాన్ని ప్రపంచపు సుదూర తీరాలకు వ్యాపింపజేశారు. ఒకవైపు విదేశీయులతో పోరాడుతున్న సమయంలోనే మరోవైపు అరబ్బులు స్వస్థలంలో తమలో తామే కలహించుకొనుచుండిరి. మహమ్మద్ ప్రవక్త మేనల్లుడు 'అలీ' మరియు అతని కుమారుడైన 'హుస్సేన్'లు హత్య చేయబడిరి. 'అబ్బాసిడ్'లచే ఉమయ్యాదులు పదవీభ్రష్టులు గావింపబడిరి. మహమ్మద్ ప్రవక్తకు మామగారైన అబ్బాస్ వారసులే 'అబ్బాసిడ్లు' అనబడిరి.

అబ్బాసిడ్ల పరిపాలన

క్రీ.శ. (సా.శ.) 750 నందు "విశ్వసనీయుడైన సైన్యాధ్యక్షుడు" అను బిరుదముతో అబ్బాసిడ్లు పరిపాలనకు వచ్చిరి.



బాగ్దాద్ నగరం

9th_History_Telugu_Unit_6.indd 90 16-08-2019 15:50:15

అయిననూ, వీరు పూర్వపు పరిపాలకుల వలెనే పాలన సాగించిరి. వీరు రాజధానిని 'డమస్కస్ ' నుండి ఇరాక్‌లోని 'బాగ్దాద్'కు మార్చిరి.

బాగ్దాద్ అరేబియన్ రాత్రుల నగరంగా కీర్తింపబడిన నగరం 'బాగ్దాద్'. ఇది పాఠశాలలు, రాజ భవంతులు, ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, విపణులు, ఉద్యానవనాలు మరియు పచ్చిక మైదానాలతో విస్తరించియుండిన విశిష్ట నగరము. బాగ్దాద్ నగర వ్యాపారులు తూర్పు మరియు పశ్చిమ దేశాలతో విస్తారమైన వాణిజ్య సంబంధాలను కలిగి యుండిరి. ప్రపంచం నలుమూలల నుండి యాత్రికులు, ప్రత్యేకించి విద్యాధికులు, విద్యార్థులు మరియు చిత్రకారులు బాగ్దాద్‌ను సందర్శించారు నెహ్రూ రచించిన గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ నుండి గ్రహించబడినది.

అరబ్బుల విద్యా పాండిత్యం

అబ్బాసిడ్ ఖలీఫాలు ఇతర రాజ్యాలపై దండెత్తి ఆక్రమించుకొనెడి ప్రయత్నాలేవీ చేయలేదు. అయిననూ తమ సామ్రాజ్య సుస్థిరతకు పలు చర్యలను చేపట్టిరి. అరబ్బులు జ్ఞానాన్వేషణ మేధస్సుపై ఆసక్తిని కలిగియుండిరి. శాస్త్రీయ పాండిత్యాన్ని కలిగియుండిరి. వైద్యం, విజ్ఞాన సంబంధిత పలు శాస్త్రాలను భారతీయుల నుండి అభ్యసించారు. ఎంతో మంది అరబ్బు విద్యార్థులు తక్షశిల విశ్వవిద్యాలయంనందు వైద్య విద్యను అభ్యసించారు. భారతీయ నిపుణులు, వైద్య శాస్త్రజ్ఞులు ఎందరో బాగ్దాద్‌ను సందర్శించారు. సంస్కృత భాషలోని వైద్య శాస్త్రం మరియు ఇతర శాస్త్ర గ్రంథాలు అరబ్బు భాషలోకి తర్జుమా చేయబడినవి. వైద్యం మరియు శస్త్రచికిత్సనందు అరబ్బు వైద్యులు, శస్త్ర నిపుణులు పేరు ప్రఖ్యాతులను గడించిరి.

6.3 (ఆ): అరబ్ సామ్రాజ్య (క్రూసేడులు) -సెల్జుక్ తురుష్కుల పతనం

'హరున్ – అల్ – రషీద్' పరిపాలనలో అబ్బాసిడ్ సామ్రాజ్య కీర్తిప్రతిష్టలు తారాస్థాయిని చేరుకున్నది. తదనంతరం మెల్లమెల్లగా క్షీణించుటకు ప్రారంభించెను. పలు స్వతంత్ర సామంత రాజ్యాలు ఏర్పడినవి. బలహీనమైన 'ఖాలీపా' పాలకులు సామంత రాజ్యాలను నియంత్రించలేక పోయిరి. ముస్లింలుగా మతమార్పిడి చెందిన సెల్‌జుక్ తురుష్కులు బాగ్దాద్‌ను వశపరచుకొనిరి. వారు కాన్‌స్టాంటి నోపుల్ నందలి బైజాంటియం సైన్యాన్నిఓడించి, ఐరోపా దేశాలకు పెనుసవాలుగా మారిరి. 'జెరూసలేం' ను సందర్శించెడి క్రైస్తవ యాత్రికులకు తురుష్కులు పలు ఇబ్బందులను కలుగజేసిరి. దీని ఫలితంగా క్రైస్తవులు, తురుష్కుల మధ్య 'శిలువ యుద్ధాలు' (క్రూసేడులు) సంభవించెను.

6.3 (ఇ) శిలువ యుద్ధాలు, సెల్జుక్ తురుష్కుల పతనము

పోప్ మరియు క్రైస్తవ మత సభలు పవిత్ర నగరమైన 'జెరూసలెం'ను దక్కించుకోవడానికి జెరూసలేం వైపు పయనించుము అని క్రైస్తవులకు పిలుపునిచ్చెను. జెరూసలేంను నియంత్రణలో ఉంచుకొనిన సెల్జుక్ తురుష్కులపై క్రైస్తవులు పవిత్ర యుద్ధమును ప్రకటించిరి. క్రైస్తవులకు ఇస్లాం మతస్తులకు మధ్య ఏర్పడిన శిలువ యుద్ధాలు (క్రూసేడులు) క్రీ.శ. 1095 లో ప్రారంభమై దాదాపుగా 200 సంవత్సరాలు కొనసాగెను.

కానీ, క్రైస్తవులు శిలువ యుద్ధాల ద్వారా ఏమీ సాధించలేకపోయారు. 'జెరూసలేం' 700 సంవత్సరాల పాటు ఒట్టోమాన్ తురుష్కుల ఆధీనంలోనే ఉండినది. నిరంతరంగా కొనసాగిన శిలువ యుద్ధాల వలన సెల్జుక్ తురుష్కులు బలహీనమైరి. ఇదిలా ఉండగా, తూర్పు నుండి 'చెంఘిజ్ ఖాన్' నేతృత్వంలో మంగోలులు దండెత్తి, క్రీ.శ. 1258న 'బాగ్దాద్' నగరాన్ని హస్తగతం చేసుకున్నారు. తద్వారా బాగ్దాద్ నాశనం చేయబడి,అబ్బాసిడ్ సామ్రాజ్యం పతనం చెందినది.



జెరూసలేం

6.3 (ఈ) శిలువ యుద్ధాల ప్రభావం

శిలువ యుద్ధములు భూస్వామ్య వ్యవస్థకు చరమగీతం పాడింది. శిలువ యుద్ధాలలో పాల్గొనడానికి తూర్పుప్రాంతాలకు వెళ్ళిన భూస్వామ్య

9th_History_Telugu_Unit_6.indd 91 16-08-2019 15:50:16

ప్రభువులు కొందరు దీర్ఘకాలంపాటు అక్కడే ఉండిపోయిరి. మరికొందరు తిరిగిరాలేకపోయిరి. ఈ సందర్భాన్ని అనుకూలంగా మలుచుకొన్న వ్యవసాయ బానిసలు, బానిస సంకెళ్ల నుండి విడుదల పొందిరి. తూర్పు దేశాల వస్తువులకు గిరాకీ పెరగడంతో వ్యాపారాలు పుంజుకొన్నాయి. మధ్యధరా సముద్ర ప్రాంతాలైన వెనీసు, జెనోవా, పైసా నగరాలు ప్రముఖ వ్యాపార కేంద్రాలుగా మారాయి. తూర్పు మరియు పశ్చిమ దేశాలకు వ్యాపార ప్రతినిధిగా ఉండిన 'కాన్‌స్టాంటినోపుల్' నగర ప్రాభవం పూర్తిగా క్షీణించెను. భూస్వామ్య వ్యవస్థ పతనం ఒక రకంగా ఇంగ్లాండ్ మరియు ఫ్రాన్స్‌లందు రాచరిక పాలనకు అంకురార్పణం చేసెను. పోప్ మరియు అతని పాలనా విధానంపై ప్రజలకు ఉండిన గౌరవ మర్యాదలు పూర్తిగా అంతరించిపోవుట శిలువ యుద్ధాల యొక్క అత్యంత ప్రభావశీల ఫలితము.

మంగోలులు మరియు చెంఘిజ్ ఖాన్



చెంఘిజ్ ఖాన్

మంగోలులు ఆసియా ఖండపు రష్యాలోని స్టెప్పీస్ పచ్చిక మైదానాల నుండి ఐరోపాలోకి వలన వచ్చిన ఒక సంచార తెగకు చెందినవారు. వీరి ప్రధాన వృత్తి పశుపోషణ. యుద్ధ ప్రావీణ్యత కలిగిన మంగోలుల గొప్పనాయకుడు చెంఘిజ్‌ఖాన్. ఇతడొక గొప్ప యుద్ధ వీరుడు. ఇతని మతం 'షామనిజం'. "శాశ్వతంగా నీలాకాశాన్ని ఆరాధించుట" షామనిజం యొక్క ప్రధాన మత భావన. మంగోలులు రష్యాను 300 సంవత్సరాలు ఆధిపత్యంలో ఉంచుకొనిరి. తత్ఫలితంగా మధ్య యుగాంతము వరకు రష్యా ఎటువంటి సాంకేతిక అభివృద్ధికీ నోచుకోకుండా వెనకబడియుండెను.



6.4 ఒట్టోమాన్ సామ్రాజ్యం (Ottoman Empire)

మంగోలులు ఆసియా అంతటిని ఆక్రమించుకుంటున్న తరుణంలో ఒట్టోమాన్ తురుష్కులు తప్పించుకొని పశ్చిమాసియాలోని సెల్జుక్ తురుష్కుల ఆశ్రయాన్ని పొందిరి. సెల్జుక్ తురుష్కుల ప్రాభవం క్షీణించగా, ఒట్టోమాన్ తురుష్కులు తమ అధికార పరిధిని విస్తరించుకొనిరి. వీరు పశ్చిమాసియాను దాటి యూరప్‌లోనికి ప్రవేశించి బల్గేరియా, సెర్బియాలను జయించి, అడ్రియానోపుల్‌ను రాజధానిగా

9th_History_Telugu_Unit_6.indd 92 16-08-2019 15:50:16

చేసుకొనిరి. కాన్‌స్టాంటినోపుల్‌ను జయించడానికై సరైన సమయం కోసం వేచి చూస్తూ, ఆ నగరం చుట్టూ ఒట్టోమాన్ తురుష్క సేనలు మోహరించాయి. క్రీ.శ (సా.శ.) 1453 నందు రెండవ మహమ్మదు కాన్‌స్టాంటినోపుల్‌ను వశపరచుకొనెను. తద్వారా బాల్కన్ దీవులు నల్ల సముద్రం మరియు మధ్య ప్రాచ్యదేశాలలో ఒట్టోమాన్ సామ్రాజ్యం తమ సార్వభౌమత్వాన్ని సుస్థిరపరచుకొన్నది. ఒట్టోమాన్ తురుష్కులు కొంతకాలం మాత్రమే బలీయంగా నుండిరి. ఐరోపా దేశ క్రైస్తవులు తురుష్కులను చూసి భయంతో గజగజ వణికిరి. ఈజిప్టును జయించిన ఒట్టోమాన్ తురుష్కులు 'ఖలీఫా' బిరుదును పొందిరి. నాటి అంతర్జాతీయ రాజకీయాల్లో చురుకైన పాత్రను పోషించిరి. కాలక్రమేణా ప్రాభవం తగ్గి, 19 వ శతాబ్దంలో జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం చివరినాటికి ఒట్టోమాన్ సామ్రాజ్యం పూర్తిగా పతనమైనది.

6.5 భూస్వామ్య వ్యవస్థ

6.5 (అ) రాజ్యము

మధ్యయుగ ప్రజలపై క్రైస్తవం, ఇస్లాం వంటి బలమైన మతాలు ఆధిక్యత చెలాయించిననూ, ప్రజల ఆర్థిక స్థితిగతులు భూస్వామ్య వ్యవస్థపై ఆధారపడి యుండును.



భూస్వామ్య వ్యవస్థ

రాజకీయ అస్థిరత, హింస, దోపిడీలకు నెలవైన నాటి మధ్యయుగ కాలంలో సంపన్నులు కట్టుదిట్టమైన భద్రత కల్గిన రాజభవనాలందు నివసించిరి. పేదరైతులు, కార్మికులు పలు కష్టాలను అనుభవించిరి.కార్మికుల సంక్షేమాన్ని కాపాడడానికి ఎటువంటి వ్యవస్థలు లేకుండెను. పేదలను రక్షించగలిగెడి సామర్థ్యం ప్రభుత్వానికి లేకుండెను. ఇటువంటి సందిగ్ధత, రాజకీయ అస్థిరత కారణాలవలన భూస్వామ్య వ్యవస్థ రూపొందెను.

భూమిపై దేవుని ప్రతినిధిగా భావింపబడిన చక్రవర్తి /రాజు భూస్వామ్య వ్యవస్థకు అధిపతిగా ఉండెను. రాజుకు తర్వాతి స్థానంలో సంస్థానాధీశులు, కులీనులుగా చెప్పబడిన డ్యూక్స్, కాంట్సు, ఇయల్స్ వంటి వారుండిరి. రాజు మరియు సంస్థానాధిపతుల మధ్య ఒక రకంగా సామంతుల (దాసత్వం) వంటి సంబంధం కొనసాగెను. రాజు నుండి సంస్థానాధీశులు భూములను పొంది, వాటిని మాన్యపు భూములుగా విభజించి, తమక్రింది స్థాయిలోని విన్ కౌంట్సు లేదా జమీందార్లకు పంచి ఇచ్చెడివారు. ఈ శ్రేణిలోని చివరి వర్గం నైట్స్ అనబడిరి. వీరు తమకు లభించిన భూములను విభజించుటకు వీలులేదు. వీరందరి కంటే అట్టడుగు స్థాయిలో ఉండినవారు 'భృత్యులు' లేదా దాసులు అనబడు బానిసలు.

'దాసత్వం ప్రాతిపదికగా కల్గిన భూస్వామ్య వ్యవస్థలో సమానత్వం, స్వాతంత్రం వంటి అంశాలకు తావులేదు. నిర్బంధ బాధ్యతలు మాత్రమే ఉండెను. బిషప్ (క్రైస్తవ మత గురువు), అబాట్ (మత గురువుల నాయకుడు), కార్డినల్ (–పోప్ కు తర్వాతి స్థానంలోని మత గురువు) మరియు చర్చిలపై సామాజిక రాజకీయ వ్యవస్థలో ఒక అంగంగా ఉండెను.

సంస్థానాధీశులు మరియు మతగురువులు ఎటువంటి శరీరశ్రమ చేయాల్సిన పని లేకుండెను. కావున, వారి నిత్యజీవన అవసరాలైన ఆహారం మరియు ఇతర సదుపాయాలు అన్నింటినీ అందించవలసిన భారం, పేదరైతులపై మోపబడెను.

6.5 (ఆ) క్రైస్తవ మందిరం (చర్చి)

చివరి మధ్యయుగ కాలము నందు క్రైస్తవ మతం పలురకాల అభివృద్ధి సాధించింది. ఇందులో ప్రధానమైనవి మతగురువుల బోధనలు మరియు పవిత్ర ఆచారాలకు సంబంధించినవి. ఈ రెండు అంశాలు మత గురువుల అధికారం పెంపొందుటకు దోహదపడెను.

> చర్చి బహిష్కరణ అనునది ఒక క్రైస్తవ మతస్థునికి తన మతపరమైన సమస్త హక్కులు నిరాకరింపబడుటను సూచించును. ఆ వ్యక్తి చర్చిలో మతాచారాలను నిర్వహించుటకు, చర్చికి చెందిన శ్మశాన వాటికలో ఖననం చేయబడుటకు అనర్హుడు. మతనిధాజ్ఞ అనగా ఒక వ్యక్తి తన మతపరమైన ప్రయోజనాలు పొందకుండా ఉంచేటట్లు రాజు విధించే నిషేధం. తద్వారా ఆ వ్యక్తి రాజద్రోహిగా లెక్కింపబడును.

9th_History_Telugu_Unit_6.indd 93 16-08-2019 15:50:17

చివరి మధ్యయుగ కాలమునందు క్రైస్తవ మందిరం (చర్చి) లతో పాటు దురాశాపరులైన రాజకీయ నాయకులు కూడా అభివృద్ధి చెందిరి. మతాధికారులు మరియు లౌకికవాదులు మధ్య పలు సంఘర్షణలు నిత్యకృత్యంగా ఉండెను. జర్మను చక్రవర్తి నాలుగవ హెన్రీని, ఏడవ పోప్ గ్రెగరీ మత నిషేదాజ్ఞను ఉపయోగించి పదవీచ్యుతిని గావించెను. దీనిని అవకాశంగా తీసుకున్న మూడవ పోప్ ఇన్నోసెంట్, ఇంగ్లాండ్ మరియు ఐర్లాండులు క్రైస్తవ చర్చి అధీన దేశాలని జాన్ చక్రవర్తిచే అంగీకరింపచేసెను. దీని ఫలితంగా, పోప్ దేశ వ్యవహారాలలో తలదూర్చుటను పలువురు క్రైస్తవ మతాధిపతులు వ్యతిరేకించిరి.

మధ్యయుగ కాలంలో భారతదేశం

హూణుల వంశం

రోమన్ సామ్రాజ్య పతనం తర్వాత ఐరోపా చిన్న చిన్న జర్మను రాజ్యాలుగా విడిపోయినవి. ఈ కాలంలో హుణులు (తెల్లవారు) యుద్ధ పిసాసులైన మధ్య ఆసియా ప్రజలు భారతదేశంపై దండయాత్ర చేశారు. స్కంధగుప్తునిచే వీరు ఓడించబడినప్పటికీ అతని మరణానంతరం భారతదేశం అంతటా నివాసం ఏర్పరుచుకొనిరి. హుణ వంశ రాజులలో ప్రసిద్ధులైన వారు తోరమానుడు మరియు మిహిరకులుడు. వీరు బౌద్ధ మతస్తులను ద్వేషించి బౌద్ధారామాలను తగులబెట్టిరి. క్రీస్తు శకం (సా.శ.) 528 వ సంవత్సరం మాళ్వా రాజు యశోదవర్మన్ భారతదేశంలో హుణుల పాలనకు చరమగీతం పాడెను.



స్కంధగుప్తుని బంగారు నాణెము



స్కంధగుప్తుని వెండి నాణెము



యశోధర్మన్ విజయ స్తంభము, మండసార్

చాళుక్యులు (బాదామి లేక వాతాపి) పర్షియాలో సంబంధాలు

పారశీకంలోని ససానిడ్ సామ్రాజ్యం భారతదేశంలోని చాళుక్యులు సామ్రాజ్య సమకాలికులు. చైనా చక్రవర్తి లూంగ్ తో సస్సానిడ్ వంశ చక్రవర్తి రెండవ ఖుస్రూ సంబంధాలను కలిగి ఉండెను. చాళుక్య చక్రవర్తి రెండవ పులకేశి సస్సానిడ్ రాయబారులను తమ ఆస్థానంలో నియమించెను. మహారాష్ట్ర తో కూడిన చాళుక్య సామ్రాజ్య రాజధాని బాదామి ధైర్య సాహసాలను గురించి చైనా యాత్రికుడు హుయాన్ త్సాంగ్ వివరించెను. యుద్ధం చేయుటను గొప్ప కార్యంగా భావించి, నేరాలకు కఠిన శిక్షలను విధించే వారని అతడు కీర్తించెను.



9th_History_Telugu_Unit_6.indd 94 16-08-2019 15:50:17

సారాంశము

- క్రీస్తు శకమునందు 'రోము'కు పెను సవాలుగా నిలిచిన చైనా, రాజకీయ అనిశ్చితితో కొట్టుమిట్టాడి, తర్వాత ఏకీకరణ చెంది, సుంగ్ వంశం 300 సంవత్సరాలు పరిపాలించెను.
- మంగోలులు చైనాలో సుంగ్ వంశ రాజ్యాన్ని కూలదోసి, 'యువాన్' వంశ పాలనను స్థాపించిరి.
- ఏకాకిగా మనుగడ సాగించిన జపాను క్రీ.శ. (సా.శ.) 6వ శతాబ్దం 'మికాడో' చక్రవర్తి కాలంలో సామ్రాజ్యాల సరసన చేరెను. జపాను అన్ని విధములుగా చైనాను అనుసరించెను.
- చక్రవర్తుల అధికారం క్షీణించిన తరుణంలో ప్రభుత్వాన్ని సర్వసైన్యాధ్యక్షుడు కమకురా షోగనేట్ స్వాధీనపరచుకొనెను.
- కమకురా షోగనేట్ స్థానంలో ఆషికాగ షోగనేట్‌లూలనకు వచ్చెను.
- కమకురా షోగునేట్ పాలన స్థాపించెను.
- ఇస్లాం మతము మహమ్మదు ప్రవక్తచే స్థాపించబడి అభివృద్ధి చెందెను.
- అరబ్బులు స్పెయిన్‌లో మొదటి ఇస్లాం మత సామ్రాజ్యాన్ని ఏర్పరిచి, తదనంతరం ఐరోపాలోని కొన్ని ప్రాంతాలకు విస్తరింపజేసిరి.
- ఉమ్మయాడ్‌లు డమస్కస్‌ను అబ్బాసిడ్‌లు 'బాగ్దాద్'ను రాజధానిగా చేసుకొని పరిపాలించిరి.
- మహమ్మదు ప్రవక్త మరణానంతరం అరేబియా నాయకత్వం కోసం ఏర్పడిన ఆధిపత్య పోరాటాల ఫలితంగా ఇస్లాం మత ప్రజలు సున్నీ ముస్లిం, షియా ముస్లిం అను రెండు తెగలుగా చీలిపోయిరి.
- అరబ్బుల వాస్తు నిర్మాణ శైలికి 'సారాసెనిక్ శైలి' అని పేరు.
- జెరూసలేంను సెల్జుక్ తురుష్కులు ఆక్రమించిన ఫలితంగా శిలువ యుద్ధాలు ఏర్పడెను.
- సెల్జుక్ తురుష్కులు బలహీనమగుటచే, ఒట్టోమాన్ తురుష్కులు అధికారాన్ని చేపట్టిరి.
- ఒట్టోమాన్ తురుష్కులు కాన్‌స్టాంటినోపుల్‌ను వశపరచుకోవడంతో మధ్యయుగ కాలము అంతమైనది.

మూల్యాంకనము

Y8W7L

I. సరియైన జవాబును ఎంపిక చేయము.

1. జపాన్ దేశపు ప్రాచీన మతం _____ అనగా గొప్ప పేరు అని అర్థం
   ఆ) షింటో ఆ) కన్ఫ్యూషియనిజం
   ఇ) టావోయిజం ఈ) అనిమిజం
2. _____ అనగా గొప్ప పేరు అని అర్థం
   అ) డమంయో ఆ) షోగన్
   ఇ) ప్యుజివారా ఈ) తోకుగవా
3. స్పెయిన్‌ను వశపరుచుకున్న అరబ్బు సైన్యాధిపతి _____
   ఆ) తారిక్ ఆ) అలారిక్
   ఇ) సలాడిన్ ఈ) మొహమ్మద్
4. _____ వంశం యొక్క సమర్థుడైన చక్రవర్తి హరున్-అల్-రషీద్.
   ఆ) అబ్బాసిద్ వంశం ఆ) ఉమ్మయద్
   ఇ) ససానిడ్ ఈ) మంగోలు
5. భూస్వామ్య వ్యవస్థ ప్రాతిపదికగా యుండినది.
   ఆ) దాసత్వం ఆ) బానిసత్వం
   ఇ) వ్యవసాయ బానిసత్వం ఈ) భూమి

II ఖాళీలను పూరింపుము

1. జపాన్ దేశపు అసలైన నివాసితులు _____
2. జపాన్ దేశపు అసలు పేరు _____
3. మదీనా యొక్క అసలు పేరు _____
4. ఉత్తర చైనా ప్రజలకు _____ అనాగరిక తెగ వలన భయాందోళనలు కలిగినవి
5. బాల్కన్ ప్రాంతంలో ఒట్టోమాన్ సామ్రాజ్యాన్ని స్థాపించిన వారు _____

III సరియైన కథనంను గుర్తించుము

1. (i) చెంఘీజ్ ఖాన్ ఒక మత సహనశీలి
   (ii) మంగోలులు జెరూసలేంను నాశనం గావించిరి
   (iii) శిలువ యుద్ధాలు ఒట్టోమాన్ సామ్రాజ్యాన్ని బలహీన పరిచాయి.
   (iv) పోప్ గ్రెగరీ నిషేధాజ్ఞలు ఉపయోగించి నాల్గవ హెన్రీని పదవీచ్యుతుని గావించెను.
   అ) (i) సరి ఆ) (ii) సరి
   ఇ) (ii) మరియు ఈ) (iv) సరి

9th_History_Telugu_Unit_6.indd 95 16-08-2019 15:50:17

2. (i) మంగుఖాన్ అనునతడు చైనా గవర్నరు
(ii) చైనాలోని మంగోలు దర్బారు మార్కోపోలో మెప్పును పొందెను.
(iii) ఎర్ర తలపాగా తెగకు నాయకుడు హంగ్‌చావో
(iv) మంగోలులు చైనాలో యువాన్ వంశ పాలనను స్థాపించిరి.
అ) (i) సరి ఆ) (ii) సరి
ఇ) (ii) మరియు (iv) సరి ఈ) (iv) సరి

3. (i) సుంగ్ వంశ పాలకులచే బోయాంగ్ మరియు చాంగోన్ నిర్మింపబడినవి
(ii) రైతు ఉద్యమాలు తురుష్కులు వంశ పతనానికి దారితీసినది
(iii) సెల్జుక్ తుర్కులు టార్టార్ తెగకు చెందినవాడు.
(iv) మంగోలులు చైనాలో యువాన్ వంశ పాలనను స్థాపించిరి.
అ) (i) సరి ఆ) (ii) సరి
ఇ) (iii) సరి ఈ) (iv) సరి

4. కథనం (A) బౌద్ధమతం ఇండియా నుండి చైనాకు వ్యాపించెను.
కారణం (R) చైనాకు వలస వెళ్లిన ప్రాచీన భారతీయులు బౌద్ధ మతాన్ని అనుసరించిరి.
అ) A సరి R సరికాదు
ఆ) A మరియు R లు సరికావు
ఇ) A మరియు R లు రెండూ సరియైనవి.
ఈ) A సరికాదు. A కు R సంబంధించినది కాదు.

5. కథనం (A): బెరూసలెంను సెల్జుక్ తురుష్కులు ఆక్రమించుకొనుట వలన శిలువ యుద్ధాలకు దారితీసినది.
కారణం (R): ఐరోపా క్రైస్తవ యాత్రికులను జెరూసలెంకు అనుమతించ లేదు.
అ) A సరి. R అనునది A కు సరియైన వివరణ కాదు
ఆ) A మరియు R లు రెండూ సరి.
ఇ) A మరియు R లు రెండూ సరికావు.
ఈ) A సరి, R, A కు సరియైన వివరణ.

IV జతపరుచుము

1. ఎర్ర తలపాగాలు	– కమకురా
2. సెల్జుక్ తురుష్కులు	– రెండవ మహమ్మద్
3. మొదటి షోగునేట్	– అరేబియన్ రాత్రుల నగరం
4. బాగ్దాద్	– చు యువాన్ చంగ్
5. కాన్‌స్టాంటి నోపుల్	– మధ్య ఆసియా ఆక్రమణ

V సంక్షిప్త రూప జవాబులు ఇమ్ము

1. చైనా మహాకుడ్యం
2. శిలువ యుద్ధాల ప్రభావం
3. మధ్యయుగ కాలపు భూస్వామ్య వ్యవస్థ ఎట్లు అమరియుండెను?
4. మధ్య యుగంలో క్రైస్తవ మతాధిపతులు తమ ఆధిపత్యం కొరకు వినియోగించిన రెండు ఆయుధాలేవి?

VI క్రింది శీర్షికలోని ప్రశ్నలన్నింటికీ జవాబులిమ్ము

1. జపానులోని షోగునేట్
అ) జపాన్‌లో అధికారం కైవసం చేసుకొనుట కొరకు పోరాటం చేసిన రెండు డయాంయో కుటుంబాలను పేర్కొనుము?
ఆ) ఈ యుద్ధంలో విజయం పొందిన వారు ఎవరు?
ఇ) విజేతకు చక్రవర్తి ఇచ్చిన బిరుదు ఏది?
ఈ) మొదటి షోగునేట్ రాజధాని నగరం ఏది?

2. అబ్బాసిడ్ల పరిపాలన
అ) అబ్బాసిడ్లు ఎవరు?
ఆ) అబ్బాసిడ్ కలీఫ్ ప్రకటించుకున్న బిరుదు ఏది?
ఇ) నూతన రాజధానిని ఎక్కడ ఏర్పరిచిరి?
ఈ) ఎవరి పాలనా కాలంలో అబ్బాసిడ్ సామ్రాజ్య కీర్తిప్రతిష్టలు పతాక స్థాయికి చేరెను?

VII విపులంగా జవాబులిమ్ము.

1. క్రూసేడు యుద్ధాలు మరియు వాటి ఫలితాలను వివరించుము.
2. మంగోలులు ఎవరు? వారు చైనాను ఏవిధంగా పరిపాలించిరి?

చరిత్రతో సరదా

విద్యార్థుల కృత్యములు

ఐరోపా పటమునందు ఒట్టోమాన్ సామ్రాజ్యం సరిహద్దులను గుర్తించండి.

ఉపాధ్యాయుని సాయంతో సారాసెనిక్ వాస్తుశిల్ప నైపుణ్యాన్ని అధ్యయనం చేయండి

ఉపాధ్యాయుని పర్యవేక్షణలో చేయవలసిన కృత్యములు

ఒట్టోమాన్ వంశ వృక్షాన్ని తయారు చేయుము. ఈజిప్టుకు చెందిన సలాడిన్ మరియు ఒట్టోమాన్ సామ్రాజ్యానికి చెందిన సులేమాన్ జీవిత చరిత్రను గురించి వ్రాయుము. ఇంగ్లాండ్‌కు చెందిన సింహపు హృదయుడు మరియు జర్మన్ చక్రవర్తి ఫ్రెడరిక్ బార్బరోసా చేపట్టిన యుద్ధాలను గురించి రాయుము.

9th_History_Telugu_Unit_6.indd 96 16-08-2019 15:50:17

అధ్యాయము 7

మధ్యయుగ భారతదేశములో రాజ్యము మరియు సమాజము

చోళుల నుండి మొగలుల వరకు



అభ్యసన లక్ష్యాలు

క్రింది వాటిపై పరిజ్ఞానము పొందుట

- చోళుల కాలము నుండి మొగలుల వరకు క్రమానుగత రాజ్య వంశములు మరియు రాజకీయ పరిణామ ఫలితములు
- ప్రజల సామాజిక, సాంస్కృతిక జీవనంలో ఇస్లాం మతము మరియు ముస్లిం రాజ్యాల ప్రభావం
- దక్షిణ భారతదేశంలో చోళ, పాండ్య, విజయనగర సామ్రాజ్య కాలాలలో సంస్థాగత మరియు పరిపాలనా మార్పులు
- ఐరోపా మత సంఘాల రాకతో చోటు చేసుకొన్న కుడి ఎడమ పక్షాల మత ఘర్షణలు మరియు మతప రమైన మార్పులు
- సాహిత్యం, కళలు మరియు నిర్మాణ రంగాలలో మార్పులు
- సముద్రయాన వ్యాపారం, వాణిజ్యము మరియు పట్టణీకరణ పురోభివృద్ధి
- వ్యవసాయం మరియు ఉత్పత్తి రంగాలందు ఏర్పడిన మార్పులు.

YPBAK

పరిచయం

క్రీ.శ. (సా.శ) 7వ శతాబ్ధము ప్రారంభం (హర్షుడు – చాళుక్యులు) నుండి 16వ శతాబ్ధం లో మొగలు సామ్రాజ్య ప్రారంభం వరకు గల కాలాన్ని భారతదేశ చరిత్రలో మధ్యయుగముగా వర్ణించారు. 16 నుండి 18వ శతాబ్ధపు మొగలుల కాలాన్ని ఆధునిక యుగం ప్రారంభంగా పేర్కొనిరి.

ఈ కాలంలో భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో చెప్పుకోదగిన రాజకీయ మార్పులు చోటు చేసుకున్నవి. ఈ మార్పులు సామాజిక, ఆర్థిక అంశాలు మరియు దేశాభివృద్ధిపై పెను ప్రభావాన్ని చూపినవి.

ప్రధాన రాజకీయ మార్పులు :

మొదటి రాజరాజ చోళుని కాలంలో ప్రారంభమైన చోళ సామ్రాజ్య విస్తరణ పాండ్య మరియు పల్లవ రాజ్యాల అంతానికి దారి తీసినది. ఫలితంగా చోళ సామ్రాజ్యం ఉత్తరాన ఒరిస్సా వరకు విస్తరించబడినది.

12వ శతాబ్ధంలో ఢిల్లీలో ప్రారంభమైన ముస్లింల పరిపాలన కొన్ని శతాబ్ధాల పాటు కొనసాగి ఉత్తర భారతదేశమంతటా విస్తరించింది. ఫలితంగా ఇస్లాం మతము దేశంలోని వివిధ ప్రాంతాలకు వ్యాప్తి చెందినది.

9th_History_Telugu_Unit_7.indd 97 16-08-2019 15:50:34

13వ శతాబ్ధం చివరినాటికి మహా చోళ సామ్రాజ్యం పతనంతో దక్షిణ భారతదేశంలో అనేక మతపరమైన రాజ్యాలు ఏర్పడినవి. దీని ఫలితంగా విజయనగర సామ్రాజ్యము అవతరించి దక్షిణ భారత దేశం మొత్తాన్ని తమ ఆధిపత్యంలో ఉంచుకొన్నది. ఈ కాలాన్ని దక్షిణ భారతదేశ చరిత్రలో మతపాలన ఉచ్ఛస్థితికి చేరినదిగా పరిగణించిరి.

క్రీ.శ. (సా.శ.) 1526లో బాబరు ఇబ్రహీంలోడిని జయించి ఉత్తర భారతదేశంలో మొగలు సామ్రాజ్యాన్ని స్థాపించి వారి ఆధిపత్యాన్ని సుస్థిరపరచెను. మొగలు సామ్రాజ్యము కాబూల్ నుండి గుజరాత్ మరియు బెంగాల్ వరకు, కాశ్మీర్ నుండి దక్షిణ భారతదేశం వరకు విస్తరించెను.

క్రీ.శ. (సా.శ.) 1498లో భారతదేశం పశ్చిమతీరానికి ఐరోపా వారి రాక పోర్చుగీసువారితో ప్రారంభమయ్యెను.

7.1 రాజకీయ మార్పులు క్రీ.శ. (సా.శ.) 1000 - 1700

7.1. (అ) ఉత్తర భారతదేశం : ఇస్లాం రాక

12వ శతాబ్ధం చివరినాటికి ఢిల్లీ నందు మొహమ్మద్ ఘోరీ ముస్లిం రాజ్యాన్ని స్థాపించెను. 9వ శతాబ్ధం ప్రారంభంలో అరబ్ ముస్లిం వ్యాపారులు పశ్చిమ తీర ఓడ రేవుల ద్వారా ప్రత్యేకించి కేరళతో వ్యాపారాన్ని చేయుచుండిరి. అదేవిధంగా 8వ శతాబ్ధంప్రారంభం



9th_History_Telugu_Unit_7.indd 98 16-08-2019 15:50:34

నుండి పశ్చిమ ఆసియా ముస్లిం దండయాత్రికులు గుజరాత్ మరియు సింధు ప్రాంతంలో సుల్తానుల పాలనను ఏర్పరచిరి.

ముస్లిం పరిపాలన ప్రభావం అల్లావుద్దీన్ ఖిల్జీ పాలన (క్రీ.శ. (సా.శ.) 1296 – 1316) లో కనిపించెను. ఇతడు దక్షిణ భారతదేశం వైపు సైనిక దాడులను చేపట్టెను. ఈ దాడుల ప్రధానలక్ష్యం సంపదను కొల్లగొట్టడమే కానీ రాజ్య విస్తరణ కాదు. అల్లావుద్దీన్ ఖిల్జీ దేవగిరిని (ఔరంగాబాద్ సమీపంలో) ఆక్రమించుకొని దానికి దౌలతాబాద్‌గా పేరు మార్చెను. విస్తరించుచున్నతన సామ్రాజ్యంలో ఇది రెండవ పటిష్టమైన ప్రాంతంగా ఏర్పడినది. క్రీ.శ.(సా.శ.)1300 మొదటి దశాబ్ధంలో అల్లావుద్దీన్ ఖిల్జీ తన బానిస మరియు సైన్యాధ్యక్షుడైన మాలిక్ కపూర్ ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశం వైపు సైనిక దండయాత్రను చేయించెను.

అల్లావుద్దీన్ ఖిల్జీ తరువాత పరిపాలనకు వచ్చిన తుగ్లక్ వంశ రాజులు కూడా దక్షిణ భారతదేశం వైపు దండయాత్రను కొనసాగించిరి. ఫలితంగా, సాధారణంగానే ఒంటరిగా ఉన్న దేశ దక్షిణ భాగం, ఉత్తర భారత ముస్లిం పాలకుల పరిధిలోకి వచ్చి చేరినది. దక్కను ప్రాంతంలోని వివిధ మాగాణాలకు గవర్నర్లను నియమించిరి. మదురై నందు కూడా సుల్తానుల పరిపాలన ప్రారంభించబడినది.



మహమ్మద్ బీన్ తుగ్లక్ పరిపాలనలో దౌలతాబాదు నందు తిరుగుబాటు ప్రారంభమయ్యెను. అల్లావుద్దీన్ బహమాన్ షా క్రీ.శ. (సా.శ.) 1347లో బీదర్ రాజధానిగా బహమనీ సుల్తాను సామ్రాజ్యమును స్థాపించెను. మహమ్మద్ బీన్ తుగ్లక్ బహమనీ సామ్రాజ్యము సుమారు ఒకటిన్నర శతాబ్ధ కాలంపాటు కొనసాగినది. గొప్ప రాజనీతిజ్ఞుడు మరియు విశ్వాసపాత్రుడైన మంత్రి మహమ్మద్ గవాన్ సమర్ధవంతమైన పరిపాలనే దీనికి ముఖ్య కారణము. ఇతని మరణము తరువాత అనేకమంది రాజ ప్రతినిధులు స్వతంత్ర్యమును ప్రకటించుకొనిరి. 15వ శతాబ్ధం చివరి నాటికి దక్కనునందు ఐదు సుల్తాన్ రాజ్యములు ఏర్పడినవి: అవి బీజాపూర్, గోల్కొండ, అహమ్మద్ నగర్, బీరర్ మరియు బీదర్. వీటిలో బీజాపూర్ మరియు గోల్కొండ పెద్ద ముస్లిం రాజ్యములుగా అవతరించి గొప్ప ఆర్థిక ప్రగతిని మరియు వ్యాపార పురోగతిని సాధించినవి. (క్రీ.శ. (సా.శ.) 1660లో ఔరంగజేబు దక్కను సుల్తాను రాజ్యములన్నింటినీ ఆక్రమించుకొని దక్షిణాన మద్రాసు (చెన్నై)తో బాటు అన్ని ప్రాంతాలను మొగలు సామ్రాజ్యంతో కలుపుకొనెను.

7.1 (ఆ). దక్షిణ భారతదేశంలో చోళ సామ్రాజ్యము

చోళ సామ్రాజ్య విస్తరణ మొదటి రాజ రాజు పరిపాలనా కాలంలో ప్రారంభమైనది. అప్పటికే పల్లవ రాజ్యము చోళ సామ్రాజ్యములో ఒక భాగమై ఉండెను. పాండ్య రాజ్యము స్వతంత్రంగా ఉన్నప్పటికీ చోళులకు సామంతులుగా ఉండిరి. మొదటి రాజేంద్ర చోళుని పాలనలో సామ్రాజ్యము మరింత విస్తరించినది. ఇతడు తన సైన్యమును ఈశాన్య భారతదేశం గంగానది వరకు విజయవంతంగా నడిపించెను. ఇతను శైలేంద్ర రాజ్యాధిపతియైన శ్రీ విజయుని (ఇండోనేషియా) పైకి, కడారం (కేదా) మరియు శ్రీలంక పైకి నావికా దళమును పంపెను. ఇతడు గంగా మరియు కడారం ప్రాంతాలను జయించి "గంగై కడారం కొండ చోళన్" అను బిరుదమును పొందెను. కొన్ని దశాబ్దాల పాటు శ్రీలంక చోళ సామ్రాజ్యములో ఒక భాగముగా ఉండెను. రాజేంద్ర చోళుని మనుమడు మొదటి కులోత్తుంగుని కాలంలో తూర్పు చాళుక్యులతో వివాహ సంబంధముల ద్వారా చోళ సామ్రాజ్యము మరింత సుస్థిరమయ్యెను. ఒరిస్సా సరిహద్దుల వరకు సామ్రాజ్యము విస్తరించెను.



రాజరాజచోళుడు

చోళుల కాలంలో ఆగ్నేయాసియా మరియు చైనా దేశాలతో సముద్ర వ్యాపారము గొప్పగా జరిగెను. తమిళ వర్తకులతో నిరంతర సంబంధాల ఫలితముగా ఆగ్నేయాసియా దేశాలలో భారతీయ సంస్కృతి మరియు కళల ప్రభావము కనిపించెను. కాంబోడియాలోని 'అంకోరా వాట్' నందు అద్భుతమైన దేవాలయాలను నేటికీ చూడవచ్చును.

7.1 (ఇ) విజయనగర సామ్రాజ్యము మరియు చోళుల తరువాత దక్షిణ భారతదేశము

13వ శతాబ్ధ ద్వితీయార్ధంలో చోళ సామ్రాజ్య పతనము ప్రారంభమయ్యెను. చోళ చక్రవర్తులలో మూడవ రాజేంద్రుడు ప్రఖ్యాతి గాంచిన చివరి పాలకుడు.

FC5KY

9th_History_Telugu_Unit_7.indd 99 16-08-2019 15:50:35

(క్రీ.శ. (సా.శ.) 1279లో చోళ సామ్రాజ్యము అంతమయ్యెను. ఈ ప్రాంతములో అనేక చిన్న చిన్న రాజ్యాలు ఏర్పడినవి. దక్షిణ భాగంలో చోళుల పరిపాలన కాలములో తమ ప్రతిష్ట కోల్పోయిన పాండ్యులు తిరిగి బలం పుంజుకొనిరి. జటావర్మ సుందర పాండ్యుడు వంటి గొప్ప పాండ్య రాజులు 13వ శతాబ్దం చివరి వరకు పరిపాలించిరి. ఉత్తర భాగాన హోయసాలులు, మొదటగా బేలూరును తర్వాత హళేబీడును రాజధానిగా చేసుకొని పాలించిరి. ఈ రాజ్యము ప్రస్తుత కర్ణాటక రాష్ట్రంలో చాలా భాగం వరకు విస్తరించి యుండెను. కాకతీయులు ఓరుగల్లు నుండి (వరంగల్ – తెలంగాణా) పరిపాలన సాగించిరి. 13వ శతాబ్ధము చివరినాటికి అల్లావుద్దీన్ ఖిల్జీ సైన్యము చేతిలో పరాజయము పొందేంత వరకు దేవగిరిని యాదవరాజులు పరిపాలించిరి. ఈ రాజ్యముల మధ్య శాంతియుత సంబంధములు లేవు. ఈ ప్రాంతమంతటా అంతర్గత పోరాటాలు మరియు యుద్ధాలు కొనసాగుచుండెను.

విజయనగర రాజ్యము (తరువాత సామ్రాజ్యము) గా అవతరించినది స్థాపన మధ్యయుగ దక్షిణ భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య చారిత్రక సంఘటనగా పేర్కొనవచ్చును. విజయనగర రాజ్యమును హరిహర మరియు బుక్క అను ఇరువురు సోదరులు స్థాపించిరి. వీరు సంగమ వంశానికి చెందిన మొదటి పాలకులు. వీరు తుంగభద్రా నది దక్షిణ ఒడ్డున విజయనగరం (విజయాన్ని సాధించే నగరము) అను పేరుతో ఒక క్రొత్త రాజధానికి పునాది వేసిరి. హరిహరుడు క్రీ.శ. (సా.శ.) 1336లో సింహాసనమధిష్టించెను. సంగమ వంశము విజయనగర సామ్రాజ్యమును ఒకటిన్నర దశాబ్దాల పాటు పరిపాలించెను. దీని తరువాత సాళువ వంశము రాజ్యానికి వచ్చెను. వీరు కొంతకాలము పాటు అధికారములో ఉండిరి. తరువాత తుళువ వంశము అధికారములోనికి వచ్చెను. విజయనగర సామ్రాజ్య గొప్ప చక్రవర్తియైన శ్రీకృష్ణదేవరాయలు ఈ వంశమునకు చెందినవాడే.

రాజ్యము: ఒక దేశాన్ని రాజు లేక రాణి పరిపాలన చేయుట. **సామ్రాజ్యము:** అనేక రాజ్యాలు ఒకే పరిపాలకుని క్రిందవుండుట

సామ్రాజ్య విస్తరణ తరువాత దక్షిణ రాజ్యాలైన హోయసాలుల మరియు తమిళ ప్రాంతమంతయు విజయనగర సామ్రాజ్యములో అంతర్భాగమయ్యెను. విజయనగర పరిపాలకులు బహమని సుల్తానులతో పాటు, మతరాజ్యాలైన కొండవీడు మరియు ఒరిస్సాలతో నిరంతరంగా యుద్ధములు చేయుచుండిరి. చివరకు ఐదు దక్కను సుల్తాను రాజ్యముల సంయుక్త సైన్యము విజయనగర సామ్రాజ్యమును క్రీ.శ. (సా.శ.) 1565లో తళ్ళికోట యుద్ధము, నందు ఓడించిరి. విజయనగర చక్రవర్తులు తరువాత తమ రాజధానిని దక్షిణవైపున వున్న పెనుగొండకు, తరువాత తిరుపతి సమీపములోని చంద్రగిరికి తరలించిరి. సామ్రాజ్యము (మిగిలిన ప్రాంతాలు) పదిహేడవ శతాబ్ధము మధ్యకాలము నాటికి కనుమరుగయ్యెను.

7.1. (ఈ). మొగలులు (క్రీ.శ. (సా.శ.) (1526 – 1707):

బాబరు (క్రీ.శ. – సా.శ.) 1526లో పానిపట్టు యుద్ధము నందు ఇబ్రహీం లోఢిని ఓడించి మొగలు సామ్రాజ్యాన్ని స్థాపించెను. మొదటి ఆరుగురు మొగలు చక్రవర్తులను "గొప్ప మొగలులుగా" పేర్కొనిరి. గొప్ప మొగలులలో ఔరంగజేబు చివరివాడు. అక్బరు మొగలు సామ్రాజ్యాన్ని యుద్ధముల ద్వారా మరియు మతపర రాజపుత్ర రాజ్యాలను సత్సంబంధాల ద్వారా సుస్థిరపరచెను. ఔరంగజేబు మరణానంతరం చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోయిన మొగల్ సామ్రాజ్యము క్రీ.శ.(సా.శ.) 1857 వరకు కూడా నిమిత్తమాత్రముగానే కొనసాగినది. చివరకు ఆంగ్లేయులు దీనిని పూర్తిగా కనుమరుగు చేసిరి.

17వ శతాబ్ధములో మహారాష్ట్ర నందు శివాజీ నాయకత్వములో మరాఠాలు ఒక క్రొత్త అధికార కేంద్రాన్ని ఏర్పరచిరి. వీరు పశ్చిమ భారతదేశములో మొగలుల ఆధిపత్యాన్ని తీవ్రంగా ప్రతిఘటించిరి. మొగలు సామ్రాజ్యము ఉచ్ఛస్థితిలో వున్నప్పుడు భారత ఉపఖండమంతటా విస్తరించెను. నైఋతి ప్రాంతములోని కేరళ, దక్షిణ తమిళనాడు మాత్రము మొగలుల ప్రత్యక్ష పరిపాలన క్రిందలేదు.

7.1 (ఉ) ఐరోపావారి రాక :

15వ శతాబ్ధములో ఐరోపావారు భారతదేశానికి పశ్చిమ ఆసియా మరియు మధ్యధరా ప్రాంతాల ద్వారా గల భూమార్గమునకు బదులుగా క్రొత్త సముద్రమార్గాన్ని కనుగొనుటకు ప్రయత్నించిరి. ముస్లింలు భారతదేశము నందలి సుగంధద్రవ్యాల వ్యాపారం ద్వారా అలెగ్జాండ్రియా వరకు తమ ఆధీనములో వుంచుకొనిరి. ఐరోపావారికి భారతదేశముతో ప్రత్యక్ష సంబంధాలు వుండుట వలన, సుగంధద్రవ్యాల వ్యాపారంపై పూర్తి నియంత్రణను గలిగియుండి సరసమైన ధరలకు పొందెడివారు. క్రీ.శ.(సా.శ.) 1498లో వాస్కోడిగామా దక్షిణాఫ్రికా గుడ్‌హోప్ అగ్రము ద్వారా సముద్రయానము చేసి కేరళ తీరమునకు వచ్చి చేరెను. ఐదు సంవత్సరముల తరువాత క్రీ.శ.(సా.శ.) 1503లో పోర్చుగీసువారు కొచ్చిన్ నందు

9th_History_Telugu_Unit_7.indd 100 16-08-2019 15:50:35

మొదటి కోటను నిర్మించిరి. క్రీ.శ.(సా.శ.) 1510లో పోర్చుగీసువారు గోవాను ఆక్రమించుకొని భారతదేశములో పోర్చుగీసు స్థావరములకు దానిని కేంద్రముగా చేసిరి. పోర్చుగీసువారికి గల నౌకాబలముచే వారు తూర్పు ఆఫ్రికా నుండి మలక్కా వరకు గల అనేక ఓడరేవులను జయించి, ఆ ప్రాంతమంతటా సముద్రయాన వ్యాపారాన్ని తమ ఆధీనములో వుంచుకొనిరి.



మచిలీపట్నము నందు వ్యాపారం

డచ్చి, ఇంగ్లీష్, ఫ్రెంచ్ వంటి ఇతర ఐరోపా దేశాలు త్వరితగతిన పోర్చుగీసువారిని అనుసరించిరి. వీరు తమ తూర్పు ఇండియా వర్తకసంఘాల ద్వారా, తమ వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించిరి. ఇవి అన్నియు ప్రైవేటు వ్యాపార కంపెనీలు అయినప్పటికీ, వీరికి ఒక స్థిరమైన రాజకీయ ఎజెండా వుండెను. 17వ శతాబ్దములో మొఘలులు అధికారము శక్తివంతముగాఉన్నప్పుడు, ఐరోపా కంపెనీలు మొఘలు సామ్రాజ్యముతో వ్యాపారం చేయగలిగిరే గానీ, రాజ్యసరిహద్దు లోపల ఎటువంటి సొంత వ్యాపార కేంద్రాలను నిర్మించుకోలేకపోయిరి. అయితే, దక్షిణ భారతదేశములో రాజకీయ ఆధిపత్యము బలహీనమయి వారిలో అనైక్యత వలన, ఐరోపావారు తమ స్వంత కేంద్రాలను ఏర్పరచుకొని పూర్తి ఆధిపత్యాన్ని కొనసాగించిరి. డచ్చి వారు పులికాట్ నందు (తరువాత నాగపట్టణం), ఆంగ్లేయులు మద్రాసు నందు, ఫ్రెంచి వారు పాండిచ్చేరి నందు, డేనులు తరంగంబాడి (ట్రాంక్యుబార్) నందు వ్యాపార కేంద్రాలను ఏర్పరచిరి.

7.2 రాజకీయ వ్యవస్థపై ప్రభావము

భారతదేశ చరిత్రలో పైన పేర్కొనిన రాజకీయ మార్పులు భారత ఉపఖండమంతటా పరిపాలనా వ్యవస్థలు, సమాజము, ఆర్థిక పరిస్థితులపై పెను ప్రభావాన్ని చూపినది. చోళుల కాలంలో వ్యాపారం మరియు ఆర్థిక స్థితిగతులు పురోగతిని సాధించి, పట్టణీకరణ వేగవంతమై వర్తక వ్యాపార కాలంగా ఖ్యాతి గడించినది. చోళుల కాలంలో పరిపాలనా యంత్రాంగము పునర్వ్యవస్థీకరించబడెను. బడెను. స్థానిక పరిపాలనలో ప్రాథమిక విభాగము గ్రామము (ఊర్). దీని తరువాత ఉపవిభాగములు నాడు మరియు జిల్లా (కొట్టమ్) వుండినవి. బ్రాహ్మణులకు దానముగా ఇచ్చిన పన్ను మినహాయింపు గ్రామాలను బ్రహ్మదేయములు అందురు. వాణిజ్యకేంద్రాలు మరియు పట్టణములను నగరములందురు. ప్రతి ఊర్, నాడు, బ్రహ్మదేయ, నగరములకు సొంత సభలు వుండెను. నీటి వనరులు మరియు భూముల నిర్వహణ, స్థానిక ఆలయాలు, స్థానిక సమస్యలు మరియు వివాదాల పరిష్కరణ, పన్నుల వసూలు వీరి ముఖ్య బాధ్యతలు.

దేవాలయ నిర్మాణముల పురోగతి గుర్తింపదగిన రెండవ అంశము. ఇందులో రెండు కోణాలు కలవు. క్రొత్త దేవాలయాలు నిర్మించబడినవి. అప్పటికే వున్న ఆలయాలు సాంఘిక – ఆర్థిక వ్యవహారాలు వంటి బహుళ కార్యకలాపాల కేంద్రాలుగా రూపొందినవి. గొప్ప దేవాలయాల నిర్మాణాలు అధిక ఖర్చుతో కూడుకొన్నదైనప్పటికీ, అవి దేశ సంపద పురోగతిని ప్రతిబింబింప చేయుచున్నవి. దేవాలయం కేవలం ఒక ప్రార్థనాస్థలమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలలో యజమానిగాను, వినియోగదారునిగాను, భూ యజమానిగాను ముఖ్య భూమికను పోషించినది.

ఢిల్లీ నందు ఇస్లాం అధికార స్థాపన భారతీయ సమాజంపై పెను ప్రభావాన్ని చూపినది. ప్రారంభంలో ఇస్లాం మతం ఎటువంటి సామాజిక ఉద్రిక్తలను కలిగించలేదు. ఉదాహరణకు అరబ్బు వర్తకులు కేరళ తీరానికి వచ్చి స్థిరపడి, అక్కడి స్త్రీలను వివాహము చేసుకొని ప్రశాంత జీవనం గడిపిరి. అయితే, ముస్లింలు రాజ్యాధికారాన్ని చేపట్టిన తరువాత పరిస్థితులు పూర్తిగా మారిపోయెను. మధ్యయుగంలో ఒక పరిపాలకుడు శత్రువుల ప్రార్థనా స్థలాన్ని ధ్వంసం చేసి, తద్వారా సామ్రాజ్యం మీద ఆధిపత్యాన్ని ప్రదర్శించుటకు ఒక మార్గంగా ఎంచుకొనెను. కాకపోతే ఏక దైవారాధనను అనుసరించే ఇస్లాం మతము భారతీయ సమాజంపై అనుకూల ప్రభావాన్నే చూపినది. మిశ్రమ సంస్కృతి ఆవిర్భావానికి ఇది ఒక ముఖ్య భూమికను పోషించినది.

ఢిల్లీ మరియు దక్కనులోని ముస్లిం రాజ్యములు పర్షియా మరియు అరేబియా నుండి వలసలను ఆకర్షించినవి. భారతదేశానికి వచ్చిన వీరిలో అనేకమంది ఈ రాజ్యంలో తమ సేవలను అందించడమే కాకుండా గొప్ప రాజనీతిజ్ఞులుగా పేరు గడించిరి. దీనివలన భారతదేశానికి పశ్చిమ ఆసియాతో నిరంతరం సంబంధాలు కొనసాగినది. ఫలితంగా సాంస్కృతిక మరియు సాంకేతిక అంశాలు బదిలీ అయినవి. సైనిక దండయాత్రలు మొదలు కావడంతో ముస్లిం వ్యాపారులు మరియు వృత్తి పనివారు కూడా ఉత్తర భారతదేశం నుండి

9th_History_Telugu_Unit_7.indd 101 16-08-2019 15:50:35

దక్షిణం వైపు వలస దారి పట్టిరి. సమాజము విభిన్న మిశ్రమ స్వభావాన్ని రూపుదిద్దుకొన్నది. ఒక క్రొత్త తరహా మిశ్రమ సంస్కృతి పుట్టుకొచ్చినది. దీనిని మనం దక్కను నందు అత్యంత విశాలభావాలు, లౌకిక ఆలోచనలు గల బీజాపూరు మరియు గోల్కొండ సుల్తాను రాజ్యాలలో చూడవచ్చును.

అరబ్బు మరియు పర్షియా చరిత్రకారులచే రచింపబడిన అపరిమితమైన ముస్లిమ్ సుల్తానుల సమకాలీన చారిత్రక గ్రంథాలు గుర్తింపదగిన పురోగతి గా భావించవచ్చును. ఆల్బెరుని, ఇబిన్ బ్యాటుటా మరియు ఫెరిస్టా వంటి ముస్లిం చరిత్రకారులు వారిలో ప్రముఖులు. ఈ చరిత్రకారులు మధ్యయుగ కాలంనాటి పరిపాలకుల మరియు సంఘటనలకు సంబంధించిన విలువైన సమాచారమును అందించిరి. ముస్లిం రచయితల దృశ్యకోణం నుండి వెలువడిన భారతదేశంలోని ఇస్లాం పరిపాలనను ఈ చరిత్రకారులు మరొక చారిత్రక కోణంలో తెలియచెప్పిరి.

విజయనగర సామ్రాజ్య స్థాపనతో దక్షిణ భారతదేశంలో ప్రత్యేకించి తమిళనాడునందు పరిపాలన మరియు సామాజిక వ్యవస్థల నిర్మాణమునందు పెనుమార్పులు సంభవించినది. బహుశా ఉత్తరాన వున్న బహమనీ సామ్రాజ్యంతో గల శత్రుత్వ భయముతో ప్రారంభం నుండి విజయనగర సామ్రాజ్యము ఒక సైనిక రాజ్యముగా ఆవిర్భవించి యుండవచ్చును. బలమైన సైనిక వ్యవస్థను నిర్మించడానికి ఈ రాజ్యానికి రెండు రకాల వనరులు అవసరమైయుండెను. అవి ఆదాయము మరియు మానవ వనరులు. జయించిన రాజ్యాలలో ప్రత్యేకించి తమిళనాడు ప్రాంతంలో పరిపాలను పునర్‌వ్యవస్థీకరించడం ద్వారానే ఇది సాధ్యమయ్యింది. తమిళనాడులోని వివిధ ప్రాంతాలలో 'నాయకులు' అనెడి మిలటరీ అధికారులను నియమించిరి. వీరు రాజు నుండి భూములను బహుమానముగా పొందిరి. పాలెగార్లు అనే చిన్న సైనిక అధికారులు సైన్యానికి అవసరమైన సైనికులను అందించిరి. అనేక కోటలను నిర్మించి వాటిని బ్రాహ్మణ సైన్యాధ్యక్షుల ఆధీనములో ఉంచిరి.

క్రీ.శ. (సా.శ.) 1500 మరియు క్రీ.శ. (సా.శ.) 1550 మధ్యలో మూడు ప్రధాన రాజ్యములు విజయనగర సామ్రాజ్య ఆజ్ఞను శిరసావహించినవి. అవి మదురై, తంజావూరు మరియు జింజి (సెంజి). విజయనగర సామ్రాజ్యంలో జరిగే ఉత్సవాలలో వీరికి అధికారిక ఆహ్వానం వుండేది. ఇది పదహారవ శతాబ్దంలో తమిళనాడు నందు ఒక క్రొత్త రాజకీయ ఒరవడి ఏర్పరచినది. నాయక రాజ్యాలతో పాటుగా ముగ్గురు ప్రధాన నాయక రాజులు హిందూదేవాలయాలకు గొప్ప సహకారాన్ని అందించిరి. నాయక రాజుల పోషణలో మూడు రాజధాని నగరాలు గొప్ప సాంస్కృతిక కళాకేంద్రాలుగా రూపొందినవి. వీరు సాహిత్యము మరియు ప్రదర్శనా కళలను ప్రోత్సహించిరి.

నాయక రాజులు పొందిన భూ వనరులకు ప్రతిఫలంగా విజయనగర సామ్రాజ్యానికి పన్నుల రూపంలో కాకుండా కప్పం చెల్లించేవారు. ఈ విధంగా ప్రధాన ప్రాంతాల నుండి ప్రత్యేకించి తమిళప్రాంతం నుండి లభించే ఆదాయ వనరులను సైన్యానికి వెచ్చించిరి. దీనితో చోళుల కాలంలో అద్భుతంగా ఏర్పడిన పరిపాలనా వికేంద్రీకరణ, స్థానిక వనరులతో నిర్వహించే స్థానిక సంస్థలు, దేవాలయాల వ్యవహారములు పూర్తిగా నిర్వీర్యమైనవి. తెలుగు వారిని నాయకులుగా నియమించడము వలన ఉత్తరము నుండి అనేక మంది తెలుగు మాట్లాడే ప్రజలు వలస వచ్చిరి. వీరిలో సైనికులు, వ్యవసాయదారులు, వృత్తి పనివారు, బ్రాహ్మణులు వుండిరి.

మొగలు సామ్రాజ్యము ఉత్తర భారతదేశములో ఆర్థిక, సామాజిక రూపురేఖలను మార్చివేసినది. అక్బరు మొగలు సామ్రాజ్యమును సుస్థిరపరచెను. అతడు రాజపుత్ర రాజ్యాలతో స్నేహ సంబంధాల ద్వారా మొగలుల ఏకఛత్రాధిపత్య పాలనకు పునాది వేసెను. అతడు హిందూ వ్యతిరేక విధానములకు స్వస్తి చెప్పెను. ఉచ్ఛస్థితికి చేరుకున్న మొగలు సామ్రాజ్యం ప్రపంచంలోని సువిశాల, సుసంపన్న, శక్తివంతమైన రాజ్యాలలో ఒకటిగా కీర్తి గడించినది.

ఈ విధానాలకు వ్యతిరేకంగా, ఔరంగజేబు సాంప్రదాయ ఇస్లాం సిద్ధాంతాలను అనుసరించి పాలనను కొనసాగించడంతో, రాజపుత్ర రాజుల మరియు హిందువుల మనోభావాలు దెబ్బతిన్నది. 18వ శతాబ్దము ప్రారంభానికి సువిశాలంగా విస్తరించిన మొగలు సామ్రాజ్య పునాదులు కదలడం ప్రారంభం అయినది.

చివరకు ఐరోపా వారి రాకతో భారతదేశంలో వలస పాలనకు బీజం పడింది. బ్రిటీషువారు భారతదేశంలో వలస పాలనను ఉన్నత స్థితికి చేర్చిరి. ఐరోపావారి ప్రభావం గురించి చర్చించినపుడు ఇదియే ప్రాథమిక అంశముగా నిలుచును. ఐరోపా వారు మొదట సుగంధ ద్రవ్యాల కోసం భారతదేశానికి వచ్చిరి. కానీ కొంతకాలానికి ఐరోపా మార్కెట్‌లలో భారతీయ వస్త్రాలకు విపరీతమైన గిరాకీ (దీనిని భారతీయ మోజుగా చూసిరి) ఏర్పడినది. దీనితో

9th_History_Telugu_Unit_7.indd 102 16-08-2019 15:50:35

భారతదేశంలో వస్త్ర ఉత్పత్తి వేగం పుంజుకోవడానికి దారి తీసింది. ఫలితంగా భారతదేశంలో ప్రత్తి, నీలిమందు మరియు ఇతర అద్దకముల వంటి వాణిజ్య పంటలను విస్తృతంగా సాగు చేయబడినవి.

7.3 సమాజము

7.3. (అ) కుల వ్యవస్థ

భారత సమాజములో కులము చాలా ముఖ్యమైన (చర్చించదగిన) అంశము. కులము అను పదాన్ని మనం ముందుగా రెండు కోణాలలో అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది. మొదటగా మత గ్రంథాలలో తెలిపియున్న నాలుగు సామాజిక వర్గాలను చతుర్ వర్ణములుగా పేర్కొనిరి.అన్ని కుల సంఘాలలో వారి జాతి ఔన్నత్యాన్ని పెంపొందించుకోవడమే వారి ముందున్న ప్రధాన కర్తవ్యముగా నున్నది. ఇది ప్రత్యేకించి 14వ శతాబ్ధం తరువాత ఎప్పుడైతే సాంప్రదాయ స్థానిక సభలు వనరులను తమ గుప్పెట్లో వుంచుకొని సామాజిక సహసంబంధాలు బలహీనపరచినవో, అప్పుడు ప్రారంభమయినది.

సాంప్రదాయ సమాజము నందు అనేక కులాల వారి సామాజిక హక్కులు మరియు అధికారాలు నిరాకరించబడినవి. ప్రతి కులం కూడా వారి పుట్టుకను గొప్పతనాన్ని చెప్పడానికి కల్పిత వంశవృక్షాన్ని ముందుకు తెచ్చేవి. దీనిద్వారా వారు గొప్ప వంశస్థులుగా గుర్తింపు పొందుటకు ప్రయత్నించిరి. కోలిన్ మెకంజీ సేకరించిన అనేక వ్రాత ప్రతులలో ఇటువంటి వంశ చరిత్ర కనిపిస్తుంది.

7.3. (ఆ) మతము



రాబర్ట్ డి నొబిలి

మధ్యయుగంలో భక్తి ఉద్యమ కాలంలో విభిన్న కులాలు వివిధ సిద్ధాంతాలతో పుట్టుకొచ్చింది. 14వ శతాబ్ధంలో విద్యారణ్య స్వామి వంటి అనేక మత గురువులు లేక మతాధిపతులు మఠాలను స్థాపించిరి. తమిళ శైవ సిద్ధాంతం, కర్ణాటకం నందు వీరశైవము, మహారాష్ట్రనందు విఠోబా భక్తులు వర్కారి సాంప్రదాయమును ఆచరించిరి.

భారతదేశములో బౌద్ధమతం క్షీణించినది. రామానుజాచార్యులు మరియు శంకరాచార్యుల ఆధ్వర్యంలో భక్తి ఉద్యమం ప్రారంభం కావడంతో భారతదేశంలోని చాలా ప్రాంతాలలో జైన మతం కూడా ప్రాధ్యాన్యతను కోల్పోయింది. అయితే, గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాలు మరియు మార్వార్‌లలో ప్రత్యేకించి వ్యాపార వర్గాలలో జైన మతం ఉనికి కొనసాగినది. క్రైస్తవ మతానికి సంబంధించి జీసస్ క్రీస్తు శిష్యుడైన సెయింట్ థామస్ కాలంలో కేరళ నందు పరిమిత సంఖ్యలోని కొన్ని క్రైస్తవ సంఘాలు వారి ఉనికిని చాటుకున్నవి. అయితే పోర్చుగీసువారు కేరళలో అడుగుపెట్టి, గోవా నందు స్థిరపడిన తరువాత క్రైస్తవ మతం వేళ్ళూడినది. గోవా నందు క్రైస్తవ మత మార్పిడికై ప్రత్యేకించి మతాధిపతుల దౌర్జన్యం స్థానిక ప్రజలపై అధిక ఒత్తిడి ఏర్పడినది. జెస్యూట్ మత సంఘాలు ఇతర ప్రాంతాలలో కూడా ప్రత్యేకించి పాండ్యన్ తీరంలోని మత్స్యకారులతో మతమార్పిడికై చురుకుగా వ్యవహరించిరి. జెస్యూట్ మత సంఘాలలో సెయింట్ ఫ్రాన్సిస్ క్సేవియర్ ప్రముఖమైనది. ఇది తూత్తుకుడి ప్రాంతంలో మత్స్యకారులను క్రైస్తవ మతమార్పిడి చేయుటలో ముఖ్యపాత్రను పోషించినది. మరొక సుప్రసిద్ధ జెస్యూట్ గొప్ప మేధావి రాబర్ట్ డి నొబిలి మధురై స్థావరంగా క్రైస్తవ మతానికి సేవలందించెను.

ఉత్తర భారతదేశములో గురునానక్ సిక్కు మతం పేరుతో ఒక కొత్త మతమును స్థాపించెను. ఇతను 15 మరియు 16వ శతాబ్ధముల మధ్య జీవించెను. ఔరంగజేబు దౌర్జన్యకాండను వ్యతిరేకిస్తూ సిక్కు మతము నూతన ఉత్తేజముతో బలపడెను. ఈ విధంగా 18వ శతాబ్ధం ప్రారంభం నాటికి భారతదేశమంతటా అనేక మతాలు కలగలిసియున్నాయి. యూదులు మరియు జొరాస్టర్‌లు (పారశీకులు) వలస రావడంతో భారతదేశానికి విదేశీ మతాలు కూడా వచ్చి చేరినవి. పర్షియానందు పారశీకులు మతవిద్వేష హింస నుండి తప్పించుకొని వచ్చి గుజరాత్‌నందు స్థిరపడిరి. యూదులు కేరళనందు స్థిరపడిరి. పారశీక వ్యాపారులతో అత్యంత ధనవంతులు మరియు ప్రముఖులు సూరత్ ఓడరేవు వచ్చి, తరువాత కాలంలో ఆంగ్లేయుల ఆధ్వర్యంలోని బాంబే వద్ద స్థిరపడిరి.

7.4 సంస్కృతి

సాహిత్యము, కళలు, వాస్తు శిల్పం

చోళుల కాలం సాంస్కృతిక కార్యకలాపాలయందు ఒక విశిష్ట యుగంగా గుర్తింపుపొందినది. శతాబ్ధాలకు పూర్వమే అనేక ప్రధాన సాహిత్య గ్రంథాలు లిఖించబడినవి. సుప్రసిద్ధ మహాకవి కంబర్ తమిళంలో రామాయణాన్ని రచించెను. దీనిని అధికారికంగా శ్రీరంగం ఆలయంనందు ఆవిష్కరణ (అరంగేట్రము) చేసిరి. అదేవిధంగా సేక్కిళార్ రచించిన పెరియ పురాణము చిదంబరం దేవాలయము నందు ఆవిష్కరణ చేయబడినది. ఇతర ముఖ్య గ్రంథాలలో కళింగత్తుపరణి మరియు మువరుల ఈ కాలానికి చెందినవే.

9th_History_Telugu_Unit_7.indd 103 16-08-2019 15:50:36

చోళుల శిల్పకళా వైభవాన్ని తంజావూరు, గంగై–కొండ–చోళపురం, దారాసురం దేవాలయములో చూడవచ్చును. దేవాలయాల గోడలు, స్తంభాలపై శిల్పాలను అద్భుతంగా మలచియున్నారు. అత్యంత అద్భుతంగా కళాత్మక రీతిలో కంచు విగ్రహాలను మైనం అచ్చు పద్ధతిలో (lost -wax) రూపొందించిరి. శివుడు ప్రదర్శించే విశ్వనాట్యం నటరాజు విగ్రహాలు వీటిలో ప్రసిద్ధి గాంచినవి.

ముస్లిం పరిపాలన ప్రారంభంతో వైవిధ్యమైన ఇస్లాం సాంస్కృతిక సాంప్రదాయాలు భారతదేశంలో అభివృద్ధి చెందాయి. సుల్తానులు ఢిల్లీలోను వారి పాలన క్రింద గల దక్షిణ భారత ప్రాంతంలో కోటలు, ఘోరీలు, మసీదులు వంటి అనేక కళాత్మక నిర్మాణాలను చేపట్టిరి. మొగలుల కాలం ప్రత్యేకంగా భారత సాంస్కృతిక చరిత్రతో అద్భుత శకంగా నిలిచినది. మొగలులు కళారసజ్ఞులుగా, కళాపోషకులుగా ప్రసిద్ధిగాంచిరి. వారు లెక్కకుమించిన జ్ఞాపకాలను వదిలి వెళ్ళిరి. వాటిలో షాజహానాబాద్ (ఢిల్లీ), ఫతేపూర్ సిక్రి వంటి నగరాలు, మొగల్ గార్డెన్స్, మసీదులు, కోటలు వంటివి ముఖ్యమైనవి. నగిషీ కళలు ప్రత్యేకించి విలువైన రత్న, మణి మాణిక్యాలతో అలంకరణలకు తయారు చేసిన ఆభరణాలు, రాజకుటుంబాలు మరియు పట్టణాలలలోని ఉన్నత వర్గాల ఆదరణతో విరాజిల్లినది. చిత్రలేఖనం కూడా మొగలుల కాలంలో ఆదరణ పొందింది. పాక్షిక రూపంలోని మొగలు చిత్రాలు గ్రంథం వివరణ కొరకు లేక చిత్రపుస్తకము (ఆల్బం)ను దృష్టిలో వుంచుకొని చిత్రించబడినది. పెద్ద సాహిత్య గ్రంథాలు ప్రత్యేకించి పర్షియా భాషలోను మరియు ఉర్దూ, హిందీ ఇతర ప్రాంతీయ భాషలలో వెలువడించిరి. ప్రదర్శనా కళలలో తాన్‌సేన్ హిందూస్థానీ సంగీతం ప్రసిద్ధి గాంచినది. అక్బరు కాలంలో సాంప్రదాయ సంగీతం గొప్పగా ఆదరణ పొందినది.



ఫతేపూర్ సిక్రి కోట

దక్షిణ భారతదేశంలో విజయనగర రాజులు మరియు వారి సైనికాధిపతులు దేవాలయ నిర్మాణములందు పూర్తి సహకారము నందించిరి. వారు అనేక క్రొత్త దేవాలయాలను నిర్మించిరి. దీనికి తోడు అప్పటికే ఉన్న దేవాలయాలలో అనేక స్తంభాలతో కూడిన మండపాలు నిర్మించిరి. ఈ స్తంభాలపై గొప్ప కళాత్మక శిల్ప నైపుణ్యం కనిపిస్తుంది. విజయనగర కాలం నాటి దేవాలయ వాస్తు శిల్పాన్ని ఒక విశిష్టమైన శైలిగా కళాశాస్త్ర చరిత్రకారులు వ్యక్తపరిచిరి. దేవాలయాల ప్రవేశ ద్వారం వద్ద అతిపెద్దదైన గోపురాలను నిండైన శిల్ప సౌందర్యముతో నిర్మించిరి. దేవాలయాల గోడలు చిత్రలేఖనం అలంకరణతో కనిపించును.



హంపి

విజయనగర రాజులు మరియు నాయక రాజుల ఆదరణతో పెద్దసంఖ్యలో మత సాహిత్యం ప్రత్యేకించి సంస్కృతంనందు వెలువడినది. రాజుల ఆదరణతో తెలుగు సాహిత్యం కూడా విరాజిల్లినది. ప్రబంధం అని పిలువబడే క్రొత్త తరహా తమిళ సాహిత్యం ఈ కాలంలోనే వెలుగు చూసినది. శిలప్పధికారం ఇతిహాసం మరియు తిరుక్కురళ్‌లపై గొప్ప వ్యాఖ్యానాలు ఈ కాలంలో రచించబడినవి. కర్ణాటక సంగీతానికి రాగాలను కూర్చిన గోవిందు దీక్షితులు కుమారుడు వెంకటమహి ఈ కాలంలో నివసించియుండెను.

7.5 ఆర్థిక పరిస్థితులు

7.5 (అ) వ్యవసాయం

భారతదేశం ప్రధానంగా వ్యవసాయక దేశం. జనాభాలో ఎక్కువ భాగం గ్రామాలలో నివసిస్తూ, వారి జీవనోపాధికి వ్యవసాయంపై ఆధారపడియుండిరి. ఉత్తర భారతదేశంతో పాటు దక్షిణ భారతదేశంనందు కూడా వ్యవసాయం ఎక్కువగా నీటి పారుదలపై ఆధారపడియుండెను. వర్షపాతం, నదులతో పాటు నీటి వనరుల

9th_History_Telugu_Unit_7.indd 104 16-08-2019 15:50:37

కోసం కాలువలు బావులపై ఆధారపడివుండిరి. భారతదేశంలో 14వ శతాబ్దంలో ఢిల్లీ యందు ఫిరోజ్‌షా తుగ్లక్ నిర్మించిన జలాశయం అతిపెద్ద కాలువ నిర్మాణముగా ప్రసిద్ధి పొందినది. తటాకములు, చెరువులు, జలాశయములు నిర్మించి తూములు ఏర్పాటు చేయటంతో నీటి పారుదల సౌకర్యములు మెరుగైనవి. వీటితోపాటు చెక్ డ్యామ్‌ల నిర్మాణాల వలన కూడా వ్యవసాయానికి నీటి వసతులు లభ్యత పెరిగినది. బావుల త్రవ్వకానికి రైతులను ప్రోత్సహించిరి. ఎత్తిపోతల పద్ధతి ద్వారా నీటిని తోడి సాగు చేసిరి. ఉత్తర భారతదేశంలో పర్షియా రాట్నమునుపయోగించి బావుల నుండి నీటిని తోడిరి. తమిళ ప్రాంతంలో చోళులు కావేరీ ఉపనదుల నుండి కాలువల నిర్మాణం చేపట్టి నీటిపారుదల సౌకర్యములు కల్పించిరి. తటాకములు మరియు చెరువులు కూడా నీటిపారుదల ప్రధాన వనరులుగా యుండినవి.



పర్షియా రాట్నము

పెద్దసంఖ్యలో పంటలు సాగుబడి చేయటమే భారత వ్యవసాయ రంగం యొక్క ప్రత్యేకత. ఆ కాలంలో ప్రపంచంలోని ఇతర ప్రాంతాల రైతులలో పోల్చినట్లయితే భారతదేశ రైతులు అనేక రకాల పంటలు పండించు పరిజ్ఞానమును కలిగియుండిరి. గోధుమ, వరి, చిరుదాన్యాలు వంటి ప్రత్యేక ఆహార ధాన్యాలతో పాటు పెసలు, అలసందలు, ఉలవలు వంటి కాయధాన్యాలు, నూనె గింజలు పండించిరి. చెరకు, ప్రత్తి, నీలిమందు వంటి అనేక రకాల వాణిజ్య పంటలను కూడా సాగు చేసిరి. సాధారణ ఆహార పంటలతో పాటు దక్షిణ భారతదేశంలో మిరియాలు, లవంగాలు, సుగంధ ద్రవ్యాలు, కొబ్బరి వంటి ప్రత్యేక ప్రాంతీయ పంటలు సాగుబడి చేసిరి.

సాధారణంగా సంవత్సరంలో వివిధ ఋతువులలో రెండు విభిన్నమైన పంటలు పండించేవారు. దీనివలన భూసారము సంరక్షించబడుతుంది. ఐరోపావారి రాక తరువాత, రెండు క్రొత్త పంటలు మొక్కజొన్న మరియు పొగాకు పరిచయం చేయబడినవి. పశ్చిమ దేశాల నుండి, ప్రత్యేకించి అమెరికా నుండి బొప్పాయి, అనాస (పైనాపిల్), జామ, జీడిమామిడి వంటి పండ్ల తోటల పంటలు పరిచయం అయినవి. బంగాళాదుంప, మిరప, టమోటా భారతీయుల ఆహారంలో భాగమైపోయినవి.

7.5 (ఆ) వ్యవసాయేతర ఉత్పత్తులు

17వ శతాబ్దం చివరినాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయ ఆధారితమైనప్పటికీ, ప్రపంచములోనే ఒక పెద్ద ఉత్పాదక దేశంగా గుర్తింపు పొందినది. వ్యవసాయేతర ఉత్పత్తులలో తయారీ ప్రక్రియలోని వ్యవసాయ ఉత్పత్తులు మరియు కళానైపుణ్యం ఉత్పత్తులు రెండు ఉన్నవి. ప్రాథమికంగా ఉత్పత్తులను క్రింది విధంగా వర్గీకరించిరి. పంచదార, చమురు, వస్త్రములు వంటి తయారీ ప్రక్రియ వ్యవసాయ ఉత్పత్తులు. లోహపని, విలువైన రత్న వైడూర్యములు, ఆభరణాలు, నౌకల నిర్మాణము, కొయ్య అలంకరణలు, తోలు ఉత్పత్తులు మరియు ఇతర చిన్న ఉత్పత్తులు.

సాధారణంగా వస్తువుకున్న గిరాకీ ఆధారంగానే వస్తూత్పత్తి చేయబడు వ్యవస్థలు ఏర్పడతాయి. గ్రామీణ ప్రాంతాలలోని స్థానిక అవసరాల కోసమే ఎక్కువ భాగం ఉత్పత్తి చేయబడేది. వీటిలో ప్రాథమిక అవసరాలకు ఉపయోగపడే కుండలు, వంటపాత్రలు, నాగళ్ళు, కొయ్య వస్తువులు, నేత వస్త్రములు వంటివి ముఖ్యమైనవి. సాధారణంగా ఉత్పత్తి చేయువారే వస్తువులను అమ్మకం చేసేవారు. వస్తు మార్పిడి కూడ కొన్ని జరుగుతుండేవి.

ఆర్థిక కోణంలో చూస్తే అధిక ఆదాయమున్న గ్రామీణ మరియు పట్టణాలలోని ఉన్నత వర్గాల అభిరుచిని దృష్టిలో వుంచుకొని నైపుణ్యం గల వృత్తి పనివారు ప్రత్యేక ఉత్పత్తులను చేపట్టినట్లు గుర్తించవచ్చును. ఇటువంటి కళాత్మక ఉత్పత్తులు సాధారణంగా నగరాలలోనే గాక, నగరాలకు సమీపంలోని గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా జరిగేవి. ఈ పనివారు సొంతంగానే లేక కుంటుంబ సభ్యులతో కలిసి వారి ఇంటిలోనే ఉత్పత్తి చేసేవారు. మొగలుల కాలంలో ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద తయారీ కేంద్రాలలో (కార్ఖానాలు) అనేకమంది వృత్తి నైపుణ్య పనివారు పనిచేసేవారు.

7.5 (ఇ) వస్త్ర పరిశ్రమ

చాలావరకు నూలు వస్త్రములు ఉత్పత్తి గుజరాత్ మరియు బెంగాల్‌లో జరిగేది. అయితే బెంగాలులో పట్టు ఉత్పత్తి జరగడం వలన పట్టు నేత వస్త్రాల అభివృద్ధి జరిగింది. భారతదేశంలోని ప్రతి ప్రాంతంలోను 'అత్యున్నత ప్రత్యేకత గల స్థానిక నూలు వస్త్రాలు, ముతక రకం నుండి అత్యంత విలువైన రకం వరకు ఉత్పత్తి అయ్యేవి. చాలావరకు ఇవి విదేశీ మార్కెట్లకు ఎగుమతి అయ్యేవి. కూరగాయల రంగులను వస్త్రాల అద్దకం మరియు అచ్చు వస్త్రాలకు ఉపయోగించిరి. భారతదేశంలో వస్త్రాలు నేయడానికి

9th_History_Telugu_Unit_7.indd 105 16-08-2019 15:50:37

సహజంగానే రెండు అంశాలు అనుకూలించినవి. మొదటిది, భారతదేశములో దాదాపు అన్ని ప్రాంతాలలో పత్తి ఉత్పత్తి అయ్యేది. కావున దీనికి కావలసిన ముడి సరుకు సులభంగా లభించేది.

రెండవది భారతదేశంలో ప్రాచీన కాలం నుండి కూరగాయల నుండి తయారుచేసే రంగుల ద్వారా శాశ్వత రంగు అద్దకానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం కొనసాగుతూ వచ్చినది. తీవ్రమైన ప్రక్రియ ద్వారా మాత్రమే నూలు వస్త్రాలు రంగు గ్రహిస్తాయి. ప్రపంచంలోని ఇతర దేశాలకు ఇది తెలియదు. నీలిమందు భారతదేశంలో పండించే ముఖ్యమైన అద్దకం పంట. ఇతర అద్దకం పంటలు (ఎరుపు రంగు కొరకు చాయ వేరు) కూడా భారతదేశంలో పండించేవారు. రంగు కలప మరియు లక్క వంటి జిగురు పదార్థాలు దిగుమతి చేసుకోబడేది. పండ్లు, పూలను ఉపయోగించి మరియు పసుపును వివిధ మిశ్రమాలతో కలిపి రంగులను తయారు చేసిరి



చేనేత వస్త్ర ఉత్పత్తులు

7.5 (ఈ) వాణిజ్యం

పెద్ద ఉత్పత్తి రంగాలు వ్యక్తిగత వినియోగం కొరకు కాకుండా మారక ద్రవ్యం కొరకే ఉత్పత్తి చేస్తాయి. కావున భారతదేశం ఈ వస్తు విక్రయానికి విస్తృత వాణిజ్య సంబంధాలను కలిగియుండినది. ఉత్పత్తియందు గ్రామాలు ప్రాథమిక భౌగోళిక విభాగాలుగా యుండి, తప్పనిసరియై జీవనాధార ఆర్థిక విధానాన్ని కొనసాగించినది. వస్తు మార్పిడి ద్వారా వస్తువులు బదిలీలు జరిగేవి.

పెద్దనగరాలు సాధారణంగా బజారులు, దుకాణములతో ప్రధాన వాణిజ్య కేంద్రాలుగా విరాజిల్లినవి. ప్రాంతీయ వ్యాపార కేంద్రాలు దేశంలోని ఇతర వ్యాపార కేంద్రాలతో కలుపుతూ రహదారుల ద్వారా అనుసంధానం చేయబడినది. ఇటువంటి భూ ఉపరితల వ్యాపారమే కాకుండా దేశంలోని తూర్పు, పడమర తీరంలో చిన్న చిన్న నౌకలు మరియు ఓడల ద్వారా కూడా వ్యాపారం కొనసాగినది. సంచార వ్యాపారులు, సాధారణంగా దేశదిమ్మరులైన బంజారాలు పెద్ద సంఖ్యలో పయనించే సైన్యానికి సరుకులు సరఫరా చేసేవారు. ప్రధాన ఓడరేవులు సూరత్, మచిలీపట్నము, కాలికట్ మొ॥ అంతర్జాతీయ సముద్ర వ్యాపారానికి ముఖ్యకేంద్రాలుగా నుండినవి.

హిందూ మహా సముద్రము ద్వారా తూర్పున చైనా నుండి పశ్చిమాన ఆఫ్రికా వరకు సముద్ర వ్యాపారము శతాబ్దాల పాటు విరాజిల్లినది. మలక్కా, కాలికట్ వంటి ఓడరేవులు ప్రాంతీయ వ్యాపారానికి మధ్యస్థ కేంద్రాలుగా ఉండినవి. 17వ శతాబ్దంలో గుజరాత్‌లోని సూరత్, గోల్కొండ రాజ్యంలోని మచిలీపట్నం, బెంగాల్‌లోని చిట్టగాంగ్, చోళమండళ తీరంలోని పులికాట్ (పళవర్ కాడు) నాగపట్టణం, కేరళలోని కాలికట్ ఆసియా వ్యాపారం నందు ప్రధాన ఓడరేవులుగా ఉండెను.

భారతదేశం నుండి వస్త్రములు, మిరియాలు, అత్యంత విలువైన మరియు పాక్షిక విలువైన రత్నాలు ఎగుమతి అయ్యేవి. ప్రత్యేకించి భారతదేశంలో మాత్రమే లభ్యమయ్యే వజ్రాలు కూడా ప్రధాన ఎగుమతులుగా నుండేవి. ఇక్కడి ఇనుము, ఉక్కుకు ఆసియా ప్రాంతమంతటా గిరాకీ యుండెను. భారతదేశ ఎగుమతులలో 90% వరకు వస్త్రములే అగ్రస్థానమాక్రమించినది. ప్రధాన దిగుమతులలో చైనా పట్టు, పింగాణీ వస్తువులు, బంగారం, పరిమళ ద్రవ్యాలు, గంధపు చెక్కలు, కర్పూరం ముఖ్యమైనవి. పట్టు, ఔషదాలు, అద్దకం రంగులు, పంచదార వంటి వాటిని పర్షియా నుండి, బంగారం, దంతపు వస్తువులు, బానిసలను తూర్పు ఆఫ్రికా నుండి దిగుమతి చేసుకొనేవారు.

7.6 పట్టణీకరణ

మధ్యయుగంలో భారతదేశంలో పర్యటించిన విదేశీ యాత్రీకులు, ప్రధానంగా గ్రామీణ ఆధారితమైన మనదేశంలో పెద్ద సంఖ్యలో మహానగరాల నుండి చిన్న వ్యాపార పట్టణాల వరకు అనేకం వున్నట్లు గుర్తించారు. జనాభాలో చూసినట్లయితే పట్టణ జనాభా చాలా తక్కువగా యుండినట్లు తెలియుచున్నది. అయితే, పట్టణాలను వాటి పరిమాణంతో పోల్చితే, వాటి ఆర్థిక సాంస్కృతిక ప్రాముఖ్యత గొప్పగా యుండినది.

పట్టణీకరణ ఏర్పడటానికి ఏయే అంశాలు అనుకూలించాయి? నగరాలు మరియు పట్టణాలు ఆర్థికాంశాలలో విభిన్న, విస్తృత పాత్రను పోషించాయి. పెద్ద నగరాలు ఉత్పత్తి అమ్మకాలు, బ్యాంకులు, ఆర్థిక లావాదేవీలకు ప్రధాన కేంద్రాలుగా పనిచేసాయి. సాధారణంగా పట్టణాలు, దేశంలోని ప్రధాన ఓడరేవులను ఇతర ప్రాంతాలకు కలిపే

9th_History_Telugu_Unit_7.indd 106 16-08-2019 15:50:37

సుదూర రహదారుల కూడళ్ళతో విరాజిల్లినవి.

దక్షిణ భారతదేశంలో ప్రత్యేకించి తమిళ ప్రాంతంలో దేవాలయాల వలన పట్టణీకరణ వేగం పుంజుకున్నది. దేవాలయాల నిర్వహణకు అవసరమయ్యే వస్తు సామాగ్రి, సేవల వలన ఇవి పెద్ద ఆర్థిక వ్యాపార సంస్థలుగా రూపొందినవి. ఆలయాలు మత సేవలకు, వంట పనులకు మరియు ఇతర పనులకు అవసరమయ్యే అనేకమంది ఉద్యోగులను నియమించుకోవలసిన అవసరం ఏర్పడినది. దేవాలయంలో దేవుని ఆరాధనకు వచ్చే భక్తులకు వివిధ వస్తు సామాగ్రి, సేవలు అవసరమయ్యేవి. దీనితో ఆలయ పట్టణాలు విపణి (మార్కెట్) కేంద్రాలుగా రూపుదిద్దుకొన్నవి.

ముగింపు:

భారతదేశ చరిత్రలో మధ్యయుగం సుమారు ఏడు శతాబ్దాలు కొనసాగినది. ఈ కాలంలో రాజకీయ భూభాగంలో అనేక మార్పులు చోటు చేసుకున్న ఫలితంగా దేశ సామాజిక, ఆర్థిక అంశాలలో కూడా పెను మార్పులు జరిగినవి.

మధ్యయుగ కాలంలో ఐరోపాలో జరిగిన సంఘటనలు

పవిత్ర రోమను సామ్రాజ్యం మరియు చార్లె మాగ్నె చక్రవర్తి



చార్లె మాగ్నె మరియు పోప్ అడ్రియాన్ I

క్రీ.శ. (సా.శ.) 9వ శతాబ్దం ప్రాంతంలో ఐరోపా ఖండంలో పవిత్ర రోమను సామ్రాజ్యం అనే ఒక క్రొత్త వ్యవస్థ ఆవిర్భవించినది. క్రీ.శ. (సా.శ.) 476 నాటి నుండి కొనసాగిన ప్రాచీన రోమను సామ్రాజ్యము క్రైస్తవానికి మరియు క్రైస్తవ మతానికి ప్రతీకగా నిలవడంతో ఇది పవిత్ర రోమను సామ్రాజ్యంగా ఖ్యాతి గడించినది. భూమిపై పోపు వలె చక్రవర్తిని కూడా దేవుని ప్రతినిధిగా భావించిరి. చక్రవర్తి రాజకీయ వ్యవహారాలను చూడగా, పోపు మత వ్యవహారాలను చూసేవాడు. పోపు మినహాయించి ప్రపంచములో ప్రతి ఒక్కరికి చక్రవర్తే ఉన్నతోన్నతుడు. ఫ్రాంక్ రాజు చార్లెమాగ్నె క్రీ.శ. (సా.శ.) 800లో పవిత్ర రోమను సామ్రాజ్య మొదటి చక్రవర్తిగా ఖ్యాతిని పొందెను. చార్లెమాగ్నె పల్లవరాజు రెండవ నరసింహ వర్మ మరియు ప్రతిహార వంశ పరిపాలకుడు మొదటి నాగభట్టుని సమకాలికుడు.

జాన్ చక్రవర్తి మరియు మాగ్నాకార్టా



జాన్ చక్రవర్తి మాగ్నా కార్టాపై సంతకం చేయుట

క్రీ.శ. (సా.శ.) 1215లో ఇంగ్లండునందు ప్రభువులు చార్టర్ ఆఫ్ లిబర్టీపై సంతకం చేయమని రెండవ జాన్ చక్రవర్తిపై ఒత్తిడి చేసిరి. ఈ చట్టమునందు రాజు కొన్ని అంశాలతో, ఇంగ్లండులోని ప్రభువులు మరియు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించే ప్రమాణం పొందు పరచబడియున్నది. రాజు మాత్రమే ఉన్నతోన్నతుడు అనే పవిత్ర రోమను సామ్రాజ్య సిద్ధాంతమును ఇంగ్లండు అంగీకరించలేదు. ఇంగ్లండు రాజు జాన్ భారతదేశ పరిపాలకుడు సుల్తాన్ ఇల్ టుట్ మిష్ సమకాలికుడు. ఈ విధంగా ఇంగ్లండునందు రాజు అధికారాన్ని ముందుగానే నిలువరించడమైనది.

9th_History_Telugu_Unit_7.indd 107 16-08-2019 15:50:38

సారాంశము

- ఢిల్లీలో ముస్లిం పరిపాలన స్థాపనతో ఏర్పడిన ప్రధాన రాజకీయ మార్పులు అధ్యయన చేయబడినది.
- దక్షిణ భారతదేశంలో చోళుల కాలం నాటి వ్యాపారం మరియు విజయనగర సామ్రాజ్య వైభవాన్ని విశ్లేషించబడినది.
- సుల్తానుల మరియు మొగలుల కాలం నాటి ఆర్థిక, సామాజిక పరిస్థితులపై ప్రముఖంగా ప్రస్తావించబడినది.
- వృత్తిపరమైన కులాలు మరియు కుడి ఎడమ కులాల ఘర్షణలు వివరించడినది.
- కళలు, సంగీతం, సాహిత్య రంగాల అభివృద్ధి చర్చించబడినది.
- వ్యవసాయం, వ్యాపారం, వాణిజ్యం మరియు పట్టణీకరణ పరిస్థితులు పరిశీలించబడినది.

మూల్యాంకనము

I సరియైన జవాబును ఎంపిక చేయము.

1. విస్తరిస్తున్న అల్లావుద్దీన్ ఖిల్జీ సామ్రాజ్య రెండవ పటిష్ట పట్టణము _____
ఎ) దౌలతాబాద్ బి) ఢిల్లీ
సి) మదురై డి) బీదర్

2. దక్కను సుల్తానులను జయించినవారు _____
ఎ) అల్లావుద్దీన్ ఖిల్జీ బి) అల్లావుద్దీన్ బహమన్ షా
సి) ఔరంగజేబు డి) మాలిక్ కఫూర్

3. దక్షిణ భారతదేశంలో _____ సామ్రాజ్య స్థాపనతో పరిపాలన మరియు వ్యవస్థల రూపురేఖలతో పెనుమార్పులు సంభవించినవి.
ఎ) బహమని బి) విజయనగర
సి) మొగల్ డి) నాయక

4. కృష్ణదేవరాయలు _____ కు సమకాలికుడు
ఎ) బాబర్ బి) హుమయూన్
సి) అక్బర్ డి) పేర్షా

II. ఖాళీలను పూరింపుము

1. భారతదేశ పశ్చిమ తీరానికి వచ్చిన ఐరోపావారు _____

2. ఐదు దక్కను సుల్తానుల ఉమ్మడి సైన్యం, విజయనగర సైన్యాన్ని క్రీ.శ. (సా.శ.) 1565లో _____ యుద్ధములో ఓడించెను.

3. విజయనగర సామ్రాజ్యము ఒక _____ గా ఆవిర్భవించినది.

4. పట్టణీకరణ పురోగతి _____ కాలంలో ప్రారంభమయినది.

5. తమిళనాడు చరిత్రలో _____ పరిపాలన, వర్తక వ్యాపార అభివృద్ధి కాలంగా ఖ్యాతి గడించినది.

II. సరి అయిన కథనం గుర్తించుము

1. i) విజయనగర సామ్రాజ్య స్థాపన దక్షిణ భారతదేశ చరిత్రలోనే ఒక మరుపురాని ఘట్టంగా నిలిచినది.
   ii) సాళువ వంశం ఎక్కువ కాలం పరిపాలించినది
   iii) బహమనీ సుల్తానులతో విజయనగర రాజులు మంచి సంబంధాలను కలిగియుండిరి.
   iv) రాజపుత్ర రాజ్యాలు పర్షియా మరియు అరేబియా నుండి వలసలను ఆకర్షించాయి.
2. i) సెంజి నందు నాయక రాజ్యం స్థాపించబడినది.
   ii) తెలుగు నాయక రాజుల నియామకం వలన తెలుగు మాట్లాడు ప్రజలు మధురైకు వలస వచ్చిరి.
   iii) మొగలు సామ్రాజ్య పతనం జహంగీర్ కాలం నుండి ప్రారంభమయ్యెను.
   iv) ఐరోపావారు బానిసల కోసం భారతదేశానికి వచ్చిరి.
3. i) కల్పిత వంశ వృక్ష విషయాలను కల్నల్ మెకంజీ సేకరించెను.
   ii) భారతదేశంలో పండించే పానీయ పంటలలో నీలిమందు ప్రధానమైనది.
   iii) అల్లావుద్దీన్ ఖిల్జీ రాజ్యములో మహమ్మద్ గవాన్ మంత్రిగా యుండెను.
   iv) పోర్చుగీసువారు తమ మొదటి కోటను గోవాలో నిర్మించిరి.
4. ప్రకటన (A): సముద్రయాన వ్యాపారం భారతదేశంలో అంతర్భాగమైయుండి తూర్పున చైనా నుండి పడమర ఆఫ్రికా వరకు విస్తరించి యుండెను.
   కారణం (B): భారతదేశ భౌగోళిక ఉనికి హిందూ మహాసముద్రం మధ్యలో యున్నది.
   ఎ) ఒప్పు; (A) ని గురించి (b): వివరించుచున్నది.
   బి) (A) తప్పు; (B): ఒప్పు

9th_History_Telugu_Unit_7.indd 108 16-08-2019 15:50:38

సి) (A) మరియు (B) తప్పు

డి) (A) ఒప్పు; (A) ని గురించి (B) వివరించుట లేదు.

5. i) చోళులు గొప్ప సొగసైన కళాత్మక బంగారు విగ్రహాలను తయారు చేసిరి.

ii) శివుడు నటరాజు రూపంలో ప్రదర్శించే విశ్వనాట్యం చోళుల వాస్తు శిల్పానికి చక్కటి ఉదాహరణ

ఎ) (i) ఒప్పు (ii) తప్పు

బి) (i) మరియు (ii) సరియైనవే

సి) (i) మరియు (ii) తప్పులే

డి) (i) తప్పు (ii) ఒప్పు

III. జతపరుచుము.

1.	పోర్చుగీసు	–	బెంగాలు
2.	తాన్‌సేన్	–	కొట్టం
3.	పట్టు పరిశ్రమ	–	అక్బర్ ఆస్థానం
4.	అంకోర్ వాట్	–	గోవా
5.	జిల్లా	–	కాంబోడియా

V. క్రింది శీర్షికలోని అన్ని ప్రశ్నలకు సమాధానాలిమ్ము

1. ఐరోపావారి రాక

ఎ) భారతదేశంలో సుగంధద్రవ్యాల వ్యాపారాన్ని ఎవరు నియంత్రించిరి?

బి) భారతదేశమంతటా సముద్రయాన వ్యాపారాన్ని నియంత్రించడానికి పోర్చుగీసువారికి ఎట్లు సాధ్యమయ్యెను?

సి) భారతదేశంలో ఐరోపావారు వ్యాపార కార్యకలాపాలను ఎట్లు నిర్వహించిరి?

డి) భారతదేశంలో డచ్చి, ఆంగ్లేయ, ఫ్రెంచి, డేనుల వ్యాపార స్థావరాలను తెలుపుము

VI. క్లుప్తంగా సమాధానాలిమ్ము

1. మాలిక్ కఫూర్ చేపట్టిన సైనిక దండయాత్రలను వ్రాయుము

2. విజయనగర సామ్రాజ్యమును ఎవరు స్థాపించిరి? ఈ సామ్రాజ్యమును పరిపాలించిన వంశములను తెలుపుము.

3. భారతదేశంలో ప్రత్తినేత అభివృద్ధికి అనుకూలించిన రెండు అంశాలను తెలుపుము.

4. పట్టణీకరణ అభివృద్ధికి తోడ్పడిన అంశాలేవి?

5. పట్టు పరిశ్రమ అనగానేమి?

VII. వివరంగా సమాధానాలిమ్ము

1. క్రీ.శ. (సా.శ.) 1526 – 1707 మధ్యకాలంలో జరిగిన రాజకీయ మార్పులను చర్చింపుము.

2. మధ్యయుగ భారతదేశంలో జరిగిన వాణిజ్యాభివృద్ధిని వివరింపుము.

3. "తమిళనాడు చరిత్రలో చోళుల పరిపాలన వర్తక వ్యాపార కాలంగా ఖ్యాతి గడించినది" – విశ్లేషించుము.

చరిత్రతో సరదా

విద్యార్థి కృత్యాలు

భారతదేశపటములో మధ్యయుగ కాలం నాటి ముఖ్య ప్రాంతాలను గుర్తింపుము.

చోళుల వాస్తు శిల్పానికి సంబంధించిన చిత్రములను సేకరించుము.

నియోజన కృత్యము

కాంబోడియా నందలి అంకోర్ వాట్ చిత్రపటమును సేకరించుము.

పట్టణీకరణ వలన లాభ నష్టాలను తరగతి గదిలో ఒక చర్చను చేపట్టుము.

పరిశీలనా గ్రంథాలు

1. K.A. Nilakanta Sastri, *A History of South India*, 1966.
2. Appadorai, *Economic Conditions in Southern India 1000–1500.* 2 vols., 1990.
3. Tapan Raychaudhuri and Irfan Habib (ed.). *The Cambridge Economic History of India*, vol.1, 1984.
4. Kanakalatha Mukund, *The Trading World of the Tamil Merchant,* 1999.
5. Burton Stein, *A History of India*, 2012.

9th_History_Telugu_Unit_7.indd 109 16-08-2019 15:50:38

అధ్యాయము

8

ఆధునిక యుగం ప్రారంభం



అభ్యసన లక్ష్యాలు

ఈ పాఠ్యంశములో మనం తెలుసుకోవలసినవి.

- సాంస్కృతిక, మత, ఆర్థిక పరిస్థితులలో వచ్చిన మార్పుల ద్వారా ఆధునిక ప్రపంచం ఎట్లు రూపుదిద్దుకొన్నది.
- మధ్యయుగంలో మానవతావాదం అనే భావన ప్రజలలో ఎట్లు వ్యాప్తి చెందినది.
- మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రొటెస్టెంట్ మత సంస్కరణలు విశ్వాసాన్ని కలిగించుట
- అమెరికాను కనుగొనుట మరియు తూర్పు దేశాలకు క్రొత్త సముద్రమార్గాల అన్వేషణ ఫలితంగా జరిగిన వాణిజ్య మరియు వలస స్థావరాల ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులు

K3LBI

పరిచయం

14 మరియు 15వ శతాబ్దాలలో పశ్చిమ ఐరోపాయందు రాజకీయ, సామాజిక, సాంస్కృ తిక, మత, ఆర్థిక రంగాలలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకొన్నవి. ఇటాలియన్ మానవతావాది పెట్రార్క్ రచన కాంజోనియెర్, జర్మనీకి చెందిన సిద్ధాంత కర్త మార్టిన్ లూథర్ కింగ్ 95 అంశాలు మరియు పోర్చుగ ల్ యువరాజు స్థాపించిన నౌకాయాన పాఠశాల ఆధునిక యుగం ఆరంభానికి మార్గదర్శకంగా నిలిచాయి. పవిత్ర రోమను సామ్రాజ్యం మరియు రోమను చర్చి బలహీనమై విలువలేకుండా పోయినవి. వాటి స్థానంలో కొత్త రాజ్యాలు, వ్యక్తిగత నమ్మకాలను చాటిచెప్పిన క్రొత్త చర్చిలు, వర్తకం ఆధారిత వాణిజ్య విప్లవం ఆవిర్భవించాయి. వ్యక్తిగత ఆలోచన, వ్యక్తిగత స్వేచ్ఛ, హేతువాదం మరియు ఆర్థిక, వైజ్ఞానిక పురోగతి ఆధునిక యుగ లక్షణాలు. ఈ పాఠ్యాంశంలో పునరుజ్జీవనం, సంస్కరణలు మరియు భౌగోళిక ఆవిష్కరణలు ఎటువంటి మార్పులు తీసుకొచ్చినవో తెలుసుకొనెదము.

8.1 కారణాలు

8.1 (ఎ) వ్యాపార అభివృద్ధి మరియు పట్టణాల పురోగతి

భూస్వామ్య వ్యవస్థ పతనంతో ఐరోపా క్రమంగా పట్టణీకరణ వైపు అడుగులు వేసింది. ముందుగా ఇది ఇటలీలో ప్రారంభం అయింది. మధ్యదరా సముద్ర

9th_History_Telugu_Unit_8.indd 110 16-08-2019 15:50:48

వ్యాపారం వర్ధిల్లడమే దీనికి ప్రధాన కారణం. అరబ్బులు సుగంధ ద్రవ్యాలను తూర్పు దేశాల నుండి తీసుకొని వచ్చి భూమార్గం ద్వారా రవాణా చేసి మధ్యదరా ప్రాంతంలోని ఓడరేవులకు చేరవేసిరి. వెన్నీస్, జెనోవా వంటి ఇటలీ నగర రాజ్యాలు ఈ వ్యాపారం ద్వారా విపరీతమైన లాభాలు ఆర్జించాయి. ఇటలీలో వ్యాపార విస్తరణతో పాటు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు కూడా ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పరచుకొన్నవి. ఈ విధంగా పునరుజ్జీవనం, సంస్కరణోద్యమం మరియు సముద్రమార్గాల అన్వేషణ వంటి కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చినవి.

8.1(బి) ముద్రణా యంత్రం ఆవిష్కరణ

ముద్రణా యంత్రం ఆవిష్కరణ ఆధునిక యుగారంభాన్ని త్వరిత గతిన పూర్తి చేసినది. పూర్వం రాతప్రతులను వెల్లం అనే జంతు చర్మంపై చేతితో వ్రాసెడివారు. కొద్దిమంది అధికారులకు మాత్రమే ఇవి లభించేవి. జొహన్నెస్ గూటెన్ బర్గ్ (క్రీ.శ. (సా.శ.) 1394 – 1468) జర్మనీ యందు 15వ శతాబ్ధం మధ్యలో ముద్రణాయంత్రాన్ని ఆవిష్కరించెను. ముద్రణా యంత్రం ద్వారా వ్రాతప్రతులను పెద్ద సంఖ్యలో ముద్రించి పశ్చిమ ఐరోపా అంతటా చేరవేసిరి. గూటెన్ బర్గ్ ముద్రణా యంత్రం కనుగొన్న 50 సంవత్సరాల లోపే సుమారు ఆరు మిలియన్ల పుస్తకాలను ముద్రించిరి. ముద్రణా యంత్రం ఆవిష్కరణ కేవలం మేధో సంపత్తి వ్యాప్తి చెందడమే కాకుండా శాస్త్రీయమైన ఆలోచనలను కూడా ముందుకు తెచ్చింది.



గూటెన్ బర్గ్ ముద్రణా యంత్రం

8.1 (సి) కాన్‌స్టాంట్ నోపుల్ పతనం

క్రీ.శ. (సా.శ.) 1453లో బైజాంటైన్ సామ్రాజ్య రాజధాని కాన్‌స్టాంటినోపుల్‌ను ఒట్టోమాన్ తురుష్కులు ఆక్రమించిరి. ఇది పునరుజ్జీవనం ఉద్యమానికి ఉత్ప్రేరకంగా పనిచేసింది. ఇది కొత్త సముద్ర మార్గాల అన్వేషణకు కూడా దారి చూపింది. తురుష్కులు కాన్‌స్టాంట్‌నోపుల్ ఆక్రమణ తరువాత అనేక మంది విద్వాంసులు, కళాకారులు, వృత్తినైపుణ్యమువారు, అనేక శతాబ్ధాల పాటు పశ్చిమ ప్రపంచానికి సాంస్కృతిక కేంద్రంగా వున్న కాన్‌స్టాంట్‌నోపుల్‌ను వదలిపెట్టి ఇటలీ నగర రాజ్యాలకు వలస వచ్చిరి. వారి రాకతో గ్రీకు, రోమను సాంప్రదాయ సాహిత్యము మరియు కళలు మరింత ప్రోత్సహించబడినవి. అదేవిధంగా అప్పటికే సముద్ర మార్గాల అన్వేషణ ప్రారంభమయినప్పటికీ ఐరోపావారు తక్షణమే నూతన సముద్ర మార్గాన్ని అన్వేషించవలసిన ఆవశ్యకత ఏర్పడినది. ఒట్టోమాన్ తురుష్కులు భూమార్గాన్ని తమ ఆధీనంలో ఉంచుకోడమే దీనికి కారణము.

8.2 పునరుజ్జీవనం

14వ శతాబ్ధం వరకు ఇటలీ నగర రాజ్యాలు సాంస్కృతిక కార్యకలాపాలకు కేంద్రాలుగా వుండేవి. కాన్‌స్టాంటినోపుల్ నుండి విద్వాంసులు మరియు కళాకారుల రాకతో ఇటలీ నగర రాజ్యాలలో గ్రీకు మరియు ఇటలీ సాంప్రదాయ సాహిత్యం, కళలు అధ్యయనంపై అభిమానం మరియు ఆసక్తి పెరిగినది. ఇటువంటి సృజనాత్మక సృష్టి వారి రచనలు, కళలు, వాస్తు కళలు, సంగీతంనందు ప్రతిబింబించినది. ఈ సాంస్కృతిక వికాసమును పునరుజ్జీవనం అందురు. పునరుజ్జీవనం (రినైస్సాన్స్) అను పదము ఇటాలియన్ పదము 'రెనాస్టికా' నుండి పుట్టినది. రెనాస్టికా అనగా పునర్జన్మ అని అర్థము. దీనిని పునరుజ్జీవనం అని పిలువడానికి కారణము సనాతన గ్రీకు మరియు లాటిన్ సాహిత్యానికి పునర్జన్మ లభించినది. ఇటలీకి చెందిన అనేకమంది పండితులు ఇటలీ వెళ్ళి సనాతన సాహిత్య వ్రాత ప్రతులను పరిశోధించిరి. గ్రీకు పండితుడు మాన్యుయెల్ క్రైసోలార్స్ ఇటలీనందు గ్రీకు గ్రంథాలను బోధించెను. గ్వారినో మరియు జివాన్ని బొరిస్సా వంటి కొద్దిమంది కాన్‌స్టాంటినోపుల్‌కు అనేకసార్లు వెళ్ళి గ్రీకు వ్రాతప్రతులను సేకరించిరి. తరువాత వారు సేకరించిన ప్రతులను ముద్రించిరి. ఇది పునరుజ్జీవన వికాసానికి ఉత్తేజాన్ని నింపినది.

8.2 (ఎ) ఇటలీ ఎందులకు పునరుజ్జీవనానికి పుట్టినిల్లు అయినది?

ఫ్లోరెన్స్, మిలాన్, వెన్నీస్, రోమ్ వంటి ఇటాలియన్ నగర రాజ్యాలు మధ్యదరా వ్యాపారంతో అధికా లాభాలను అందించినది. దీనితో మహత్తరమైన మరియు

9th_History_Telugu_Unit_8.indd 111 16-08-2019 15:50:48

ఉత్సాహభరితమైన సంస్కృతి ఆవిర్భావానికి మార్గం ఏర్పడింది.

ఈ నగర రాజ్యాలలోని మెడిసిన్ ఆఫ్ ఫ్లోరెన్స్ వంటి ధనిక కుటుంబాలు సాహిత్యం, కళలు, సంగీతాన్ని ఆదరించినవి. ఇది క్రీ.శ. (సా.శ.) 1475 నుండి క్రీ.శ. (సా.శ.) 1525 వరకు ఉచ్ఛస్థితిలో కొనసాగినది. ఇటాలియన్ విశ్వవిద్యాలయాలు మానవీయశాస్త్రాలను బోధించింది. అవి విద్యార్థులకు ప్రజా జీవితానికుపయోగపడే భాషలు, వ్యాకరణం, సాహిత్యం, చరిత్ర, నీతిశాస్త్రం, వాణిజ్య శాస్త్రం, పరిపాలనా శాస్త్రం బోధించాయి. ఇటాలియన్ విశ్వవిద్యాలయాలలో మానవీయ శాస్త్ర అధ్యాయం బాగా ప్రసిద్ధి చెందటంతో ఐరోపాలోని విద్యార్థులు వీటికి ఆకర్షితులై విద్యనభ్యసించిరి. సనాతన గ్రీకు మరియు లాటిన్ సాహిత్యం పరిచయం చేసిన మానవతావాదం భావన ఆకాలంనాటి చిత్రలేఖనం, శిల్పాలు, వాస్తుకళ, సంగీతం, రచనలలో ప్రతిబింబిస్తాయి.

8.2 (బి) సాహిత్యంలో మానవతావాదం

మానవతావాదం అనే భావన ముందుగా సాహిత్యంలో వ్యక్తీకరించబడినది. మానవతావాదులు మధ్యయుగపు భావాలను మరియు వ్యవస్థలను వారి రచనలలో ఆక్షేపించి, పరిహాసం చేస్తూ విమర్శించిరి. మనిషి వివేకమును కలిగియుంటే ఉన్నత జ్ఞానాన్ని, గొప్పతనాన్ని సాధించగలడని వీరు వాదించిరి. పెట్రార్క్ (క్రీ.శ. (సా.శ.) 1304 – 1374) మొట్టమొదటగా ఉన్నత మానవతావాద భావాన్ని తన రచనలలో పొందు పరచాడు. కావున ఇతడు 'మానవతావాద పితామహుడు'గా ఖ్యాతిని పొందెను. ఇతని కంటె ముందు డాంటే గొప్ప సాహిత్య రచనల నుండి ప్రభావితుడై 'డివైన్ కామెడీ' (Divine Comedy)ని రచించెను. 'ప్రిన్స్' (Prince) అనే రాజకీయ గ్రంథాన్ని మాకియా వెల్లి రచించెను. ఈ గ్రంథంలో అతడు ఒక పాలకునికుండవలసిన నీతి ధర్మాలను రచించెను. ఒక పరిపాలకుడు ఒకే సమయంలో సింహంగాను, నక్కగాను వ్యవహరించవలెనని ప్రకటించెను. అర్థం కంటె అంతం అత్యంత ముఖ్యమైనది అని ఇతని భావన. ఎరాస్మస్ (క్రీ.శ. (సా.శ.) 1466 – 1536) 'మానవతావాదులలో యువరాజు' గా కీర్తిని గడించెను. ఇతడు రచించిన ప్రైస్ ఆఫ్ ఫోలి (Praise of folly) గ్రంథంలో చర్చి కార్యకలాపాలు మరియు మూఢనమ్మకాలను అపహాస్యం చేసెను. ఇంగ్లండుకు చెందిన సర్ థామస్ మోర్ యుతోపియా (Utopia) గ్రంథంలో ఆనాటి రాజకీయ దుర్మార్గాలను దూషించెను. స్పెయిన్‌కు చెందిన సెర్వెంటీస్ (Cervantes) రచించిన డాన్ క్విక్సాట్ (Don Quixote) యందు మధ్యయుగం నాటి శౌర్యం మరియు పరాక్రమాన్ని నిందించెను.

మానవతావాదం

మానవతావాదం అనే భావన పునరుజ్జీవనానికి కేంద్ర బిందువు. ఇది మనిషి గౌరవం మరియు స్వభావం అతి ముఖ్యమైనదని నొక్కి చెప్పెను. మధ్యయుగంలో మనిషిని భూమిపై కేవలం దేవుని అభీష్టం ప్రకారం నడుచుకునే ఒక కార్యకర్తగా పరిగణించిరి. పునరుజ్జీవనం, మానవతావాదం, మానవులు మంచి గుణాలు కలిగియుండి తద్వారా గొప్పతనాన్ని సాధించవచ్చునని వాదించెను. ఇది ప్రజల తదేక దృష్టిని మరో ప్రపంచం నుండి మన ప్రపంచానికి, ఐహిక ప్రపంచం నుండి భౌతిక ప్రపంచానికి మరల్చెను. మరణం తరువాత జీవితం భావన నుండి ప్రస్తుత ప్రపంచంలోనే జీవితం అను భావన వైపు దృష్టిని సారించెను.

8.2 (సి) కళలపై ప్రభావం

పునరుజ్జీవన కాలం నాటి చిత్రలేఖనం మరియు శిల్పకళ సహజ సిద్ధమైన వాస్తవిక దృక్పథంతో కూడుకొన్నది. వారు మధ్యయుగం నాటి చిత్రలేఖనం మరియు శిల్పకళలోని అవాస్తవిక శైలిని రెండు కోణాలలో మార్పుచేసి అభివృద్ధిపరిచిరి. వారు సహజ సిద్ధమైన భూస్వరూపాలను, మానవ శరీర నిర్మాణం, భావోద్వేగాలు మరియు ఆలోచనలను చిత్రించిరి.కళారంగంలో లియోనార్డో డావిన్సీ, మైఖెలాంజీలో, రాఫెల్ వంటి గొప్ప కళాకారులు కొన్ని అద్భుత కళాత్మక చిత్రాలను చిత్రించిరి. లియోనార్డోడావిన్సీ (క్రీ.శ. (సా.శ.) 1452 – 1519) బహుముఖ ప్రజ్ఞాశాలి.



మోనోలిసా

9th_History_Telugu_Unit_8.indd 112 16-08-2019 15:50:49

అతడు ఒక చిత్రకారుడు, శిల్పి, వాస్తు శిల్పి, సైనిక ఇంజనీర్, శరీర అవయవ నిర్మాణ వైద్యుడు, కవిగా సుప్రసిద్ధుడు. ఇతని చిత్రలేఖనం 'మోనోలిసా' (లా జియాకొండా), 'దిలాస్ట్ సప్పర్' మరియు శిలలపై రూపొందించిన 'ది వర్జిన్' అతని కళా నైపుణ్యానికి నిదర్శనాలు.



మడోన్నా

మైఖెలాంజిలో (క్రీ.శ. (సా.శ.) 1475 – 1564) ఒక గొప్ప చిత్రకారుడు, శిల్పి, వాస్తు శిల్పి, కవి. ఇతడు రూపొందించిన చలువరాతి 'రాక్షస సంహారి' శిల్పం యువత బలాన్ని మరియు శక్తిని వర్ణించుచున్నవి. ఇతడు రోమ్‌లోని సిస్టైన్ చాపెల్ పై కప్పులపై చిత్రించిన చిత్రలేఖనం వర్ణనాతీతమైనది. రాఫెల్ (క్రీ.శ. (సా.శ.) 1483 – 1520) సౌందర్యరూపం మడోన్నా (కన్య మరియు పసిపాప)ను అద్భుతంగా చిత్రించెను. ఇతని ఏథెన్స్ చిత్రలేఖనం శైలి ఆకాలం నాటి ఆధ్యాత్మిక భావానికి మరియు మానవతావాదానికి మధ్య పోరాటం వంటి సైద్ధాంతిక చర్చలను బహిర్గతం చేస్తాయి.

8 .2 (డి) పునర్జీవన కాలంలో విజ్ఞాన శాస్త్రం

విజ్ఞాన శాస్త్ర పురోగతిని టోలెమి, ఆర్కిమెడిస్, యూక్లిడ్ మరియు ఇతరులు ఈ కాలంలో ప్రభావితం చేసారు. మధ్యయుగంలో అరిస్టోటెలియన్ విశ్వంలో భూమి కేంద్రం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ప్రజల కోసం చర్చిలు సొంతంగా సృష్టించిన ఈ సిద్ధాంతాన్ని బలపరచి యుండవచ్చును. అయితే ప్లాటో మరియు ఇతర రచనల ప్రభావంతో దీనిని సవాలు చేస్తూ ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి పునాది పడినది. విలియం హార్వే రక్త ప్రసరణ విధానాన్ని కనుగొనెను. కోపర్నికస్ గణిత శాస్త్ర సిద్ధాంతం ద్వారా భూమి సూర్యుని చుట్టూ పరిభ్రమించుచున్నదని నిరూపించెను. గెలిలీయో టెలిస్కోపును కనుగొని దాని ద్వారా ఖగోళ శాస్త్రాన్ని సాక్ష్యాలతో నిరూపించి ప్రోద్బలాన్నిచ్చెను. అయితే ఇతడు చర్చి విచారణ ఒత్తిడికి తలవంచి, మరణశిక్షకు భయపడి తన నిరూపణలను ఉపసంహరించుకొనెను. ఈ విధంగా చర్చిలు శాస్త్ర పురోభివృద్ధికి, శాస్త్ర నిరూపణలను, ప్రాధాన్యతను అడ్డుకొనుటను కొనసాగించెను. ఐనప్పటికీ వైజ్ఞానిక ఆవిష్కరణలు, అన్వేషణలు కొనసాగి వైజ్ఞానిక విప్లవానికి మార్గం ఏర్పడినది.

8.2 (ఇ) పునరుజ్జీవన ఫలితాలు

పునరుజ్జీవనం చాలా లోతైన మరియు సుదూరమైన ప్రభావాన్ని చూపించింది. మానవతావాదం అనే భావనకు ఇది అత్యంత ప్రాధాన్యత నిచ్చినది. ఇది వ్యక్తిత్వవాదము, లౌకిక వాదము, జాతీయ వాదము వైపు మార్పుకు ఒక నిర్దిష్టమైన గురుతును ఏర్పరచింది.డాంటే ఆకాలంలో ప్రవేశపెట్టి ఆచరించిన ప్రాంతీయ భాషల రాతలు, ప్రాంతీయ భాషా పురోభివృద్ధికి తోడ్పడినది. తరువాత ఇది మేధోసంపత్తి వైపు దృష్టిని మరల్చి నగర రాజ్యాల ఆవిర్భావానికి దారి చూపినది.

పునరుజ్జీవనం ప్రపంచవ్యాప్తంగా చర్చిలలో జరిగే లంచగొండితనాన్ని ప్రశ్నించడం ప్రారంభించెను. ఎరాస్మస్ మరియు థామస్ మోర్ పరోక్షంగా సంస్కరణోద్యమాన్ని ప్రోత్సహించిరి.పునరుజ్జీవనం అందించిన ఉత్సాహం ఫలితంగా క్రొత్త భూమార్గాల అన్వేషణలు ప్రారంభమై ప్రపంచ పటానికి తిరిగి కొత్తరూపాన్ని ఇచ్చినది.

అదేవిధంగా శాస్త్రీయ విజ్ఞానంనందు మేధస్సుతో కూడిన ప్రశ్నలు మరియు అనుభవం ద్వారా పునరుజ్జీవనం సరికొత్త వైజ్ఞానిక ఆవిష్కరణలకు నాంది పలికింది. కోపర్నికస్ ఖగోళశాస్త్రంనందు విప్లవం మరియు విలియం హార్వే మానవ అవయవ నిర్మాణ శాస్త్రానికి చేసిన సేవలు పునరుజ్జీవన ఫలితములే.

8.3 సంస్కరణోద్యమం

మధ్యయుగంలో రోమన్ కాథలిక్ చర్చిలు శక్తివంతమైన వ్యవస్థలుగా కొనసాగినవి. చర్చిలు ఆధ్యాత్మిక మరియు ఐహిక అధికారాలు రెండింటిని (పోపు రాజ్యాలు వంటి కొన్ని వ్యవస్థలలో ఇవి మతాధికారాలతో పాటు రాజకీయ ఆధిపత్యాన్ని ప్రదర్శించినది) తన గుప్పెట్లో

9th_History_Telugu_Unit_8.indd 113 16-08-2019 15:50:49

వుంచుకొని యుండెను. పోపు దీనికి అధిపతి. ఇతని కార్యాలయమును పపాసీ అని పిలిచిరి. నిర్ణీత సరిహద్దులో క్రైస్తవ ఐరోపా అంటూ పోపు ఆధ్యాత్మిక ఆధిపత్యాన్ని కలిగియుండెను. రాజు వలె ఇతడు కూడా విలాసవంతమైన జీవితాన్ని గడుపుచుండెను. ఇతని వద్ద పనిచేసే అనేకమంది అధికారులు లంచగొండులై వుండిరి. చర్చి కార్యాలయాలు డబ్బుకు అమ్ముడుపోయినవి. ప్రజలు వారి పాపముల వలన నరక లోకం చేరి శిక్షింపబడుదురని చర్చిలు నమ్మించినవి. అయితే ప్రజలు వారి పాపాలకు పశ్చాత్తాపముతో ప్రాయశ్చిత్తము చేసినట్లయితే వారు పాపాల నుండి విముక్తి పొంది స్వర్గము చేరుదురని చర్చిలు ప్రబోధించినవి. లేకుంటే వారు నరకము చేరి బాధింపబడుదురని ప్రకటించినవి. చర్చిలు వివిధ రకాల పాపాలకు వివిధ రకాల ప్రాయశ్చిత్తములను నిర్ణయించింది. ప్రజలందరూ ఒక సమూహముగా పాల్గొనట్లయితే (క్రైస్తవమతంలోని ఒక వేడుక) పాపములు తగ్గించబడుతాయి అని నమ్మించెను. చర్చిలు డబ్బులు వసూలు చేసి పాపపరిహార పత్రాలను అమ్మి క్షమాభిక్ష ప్రసాదించు స్థాయికి కూడా వెళ్ళినవి.

విచారణ సంస్థ

కాథలిక్ చర్చిలోని విచారణ సంస్థ, క్యాథలిక్ విశ్వాసాలకు వ్యతిరేకంగా విరుద్ధ సిద్ధాంతాలను అనుసరించేవారి వ్యవహారాలను విచారిస్తుంది. నేరస్తులుగా పట్టుబడి తమ తప్పును బహిరంగంగా అంగీకరించేవారికి చిన్న శిక్షలు మరియు జైలు శిక్ష వేసేవి. నేరాన్ని అంగీకరించని వారిని కర్రమేకుకు బంధించి నిప్పంటించిరి. స్పానిష్ విచారణ సంస్థ సుప్రసిద్ధ విచారణ సంస్థగా గుర్తింపు పొందినది.

8.3 (ఎ) మార్టిన్ లూథర్ క్రీ.శ. (సా.శ.) 1483 – 1556


మార్టిన్ లూథర్

మార్టిన్ లూథర్ అగస్టీనియన్ సిద్ధాంతాలను అనుసరించే క్రైస్తవ సన్యాసిగా, విట్టెన్ బర్గ్ విశ్వవిద్యాలయంలో వేదాంత శాస్త్ర ఆచార్యునిగా, క్రైస్తవ మత భక్తునిగా, కాథలిక్ విశ్వాసాలపై నమ్మకం గల అనుచరునిగా సుప్రసిద్ధుడు. అయితే ఇతడు తన రోము పర్యటనలో చర్చిలోని అధికారుల విలాసవంతమైన జీవితాన్ని చూసి నిర్ఘాంతపోయెను. అదే సమయంలో జోహెన్ టెటల్ పాపపరిహార పత్రములను అమ్ముటకు విట్టెన్ బర్గ్ రాగా, చర్చి అధికారులు వేలము వేసిరి. మార్టిన్ లూథర్ పాపపరిహార పత్రాల అమ్మకం, చర్చి కార్యాలయాలు అమ్ముడుపోవుట మరియు ఇతర లంచగొండి కార్యకలాపాలకు వ్యతిరేకంగా కరపత్రం వ్రాసెను. ఇతడు 95 అంశాల జాబితాను రూపొందించి విట్టెన్ బర్గ్ చర్చి గోడపై అంటించెను. తరువాత ఇతడు లేవనెత్తిన 95 అంశాలు 95 సిద్ధాంతాలుగా ప్రఖ్యాతి పొందినవి. త్వరితగతినే వీటిని ముద్రించి విస్తృతంగా వ్యాప్తి చేసిరి. ఇతడు చేసిన విమర్శలను ఉపసంహరించుకోమని చర్చిలు చేసిన ప్రయత్నములు విఫలమైనవి. పోప్ లియో – X ఒక అధికార ప్రకటన (Papal Bull) విడుదల చేసి ఇతనిని బహిష్కరించెను. మార్టిన్ లూథర్ అధికార ప్రకటనను బహిరంగంగా కాల్చివేసి తన తిరుగుబాటు సంకేతాలను పంపించెను. తరువాత ఇతనికి తాఖీదులు జారీచేసి క్రీ.శ. (సా.శ.) 1521లో వార్మ్స్ నందు సమావేశమయ్యే శాసనసభకు (Imperial Diet) హాజరు కమ్మనిరి. మార్టిన్ లూథర్ తన మిత్రుల హెచ్చరికలను లెక్కచేయకుండా శాసనసభ (Diet) కు హాజరయ్యెను. అదృష్టం కొలది లూథర్‌ను తన హితుడు, సక్సోనికి ఎన్నికైన సభ్యుడు మేధావి ఫ్రెడరిక్ రక్షించెను. ఫ్రెడరిక్ తన వార్ట్‌బర్గ్ దివ్య గృహంలో లూథర్‌ను దాచిపెట్టెను. అక్కడే మార్టిన్ లూథర్ బైబిల్‌ను జర్మనీ భాషలో అనువదించెను.

తరువాత లూథర్ చర్చితో తన విభేదాలను విపులీకరించెను. మతాచారములు మరియు ప్రాయశ్చిత్తములు మోక్షమునకు దారి చూపునను సిద్ధాంతమును లూథర్ తిరస్కరించెను. విశ్వాసము ద్వారా మాత్రమే మోక్షమును పొందవచ్చునని ఇతడు వాదించెను. విశ్వాసము ద్వారా న్యాయము (Justifiation By faith) అను సిద్ధాంతమును ముందుకు తెచ్చెను. భగవంతుని దయను భగవంతుడు మాత్రమే ప్రసాదించగలడు కానీ అది ప్రజలు చేసే పనులలో లేదు. బైబిల్‌ను చర్చిలు మాత్రమే కాకుండా అందరూ చదువవచ్చును. అందరూ వ్యాఖ్యానించవచ్చును. ఈ విధంగా వ్యక్తికి, దేవునికి మధ్య వ్యవహారాలను నడిపే చర్చిలను తిరస్కరించెను. ఇతని బోధనలు జర్మనీ అంతటా ప్రాచుర్యము పొందెను. లూథర్ సిద్ధాంతములకు రాజులే కాకుండా రైతులు కూడా మద్ధతు తెలిపిరి. ఈ విధంగా లూథర్ సంస్కరణోద్యమం చర్చిలను అడ్డుకోవడంలో తొలి విజయాన్ని సాధించి, ప్రొటెస్టెంట్ చర్చిస్థాపనకు నాంది పలికినది. కొంతమంది జర్మన్ రాజులు తమ విశ్వాసాలకు వంచనకు వ్యతిరేకంగా వారి శాసన సభ స్పైర్స్ నందు నిరసనను తెలియచేయడంతో

9th_History_Telugu_Unit_8.indd 114 16-08-2019 15:50:49

వారిని ప్రొటెస్టెంటుగా పిలిచిరి. వారు అనుసరించిన సంస్కరణలు ప్రొటెస్టెంటు సంస్కరణోద్యమంగా ప్రసిద్ధి గాంచినది.

8.3 (బి) ఇతర ప్రొటెస్టెంటు సంస్కరణలు

లూథర్ సంస్కరణోద్యమము ఇతర ప్రొటెస్టెంటు సంస్కరణలకు ద్వారాలు తెరిచినవి. లూథర్ సంస్కరణోద్యమం వలె ఇంచుమించు అవే కారణాలకు ప్రేరేపితులై వారు, తమ సైద్ధాంతిక విధానంలో మార్పులు చేపట్టిరి.

స్విట్జర్లాండ్‌కు చెందిన హుల్డ్రిచ్ జ్వింగ్లీ (క్రీ.శ. (సా.శ.) 1484 – 1531) మరియు జెనీవాకు చెందిన జాన్ కాల్విన్ (క్రీ.శ. (సా.శ.) 1509 –1564) చర్చిలకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపి మార్టిన్ లూథర్‌ను అనుసరించి లూథర్ వలె వీరు కూడా చర్చిల పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేసి, పాప పరిహార పత్రముల అమ్మకాన్ని మరియు చర్చి కార్యాలయమును ప్రశ్నించిరి. జ్వింగ్లీ, జ్యూరిచ్ నుండి పనిచేస్తూ అన్ని రకాల మూఢ ఆచారాలను వ్యతిరేకించెను. జ్వింగ్లీ వలె జాన్ కాల్విన్ రచించిన "క్రైస్తవ మత సంస్థలు" నందు తన అభిప్రాయాలను వెలిబుచ్చెను. ఇతడు జెనీవా ప్రభుత్వాన్ని క్రీ.శ. (సా.శ.) 1541 నుండి క్రీ.శ. (సా.శ.) 1564 వరకు నియంత్రించెను. అన్ని రకాల వేడుకలు మరియు వినోదాలను జెనీవా నందు రద్దు చేసెను. మత విషయాలలో చర్చిలు రాజకీయ నియంత్రణ లేకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని భావించెను. కాల్వన్ సిద్ధాంతం అత్యంత ప్రఖ్యాతిని పొంది స్విటర్లాండు మరియు ఫ్రాన్సు, నెదర్లాండు, ఇంగ్లండులోని కొన్ని ప్రాంతాలలో వ్యాప్తి చెందెను.

ఇంగ్లండు నందు హెన్రీ రాజు VIII వ్యక్తిగత కారణాల వలన సంస్కరణోద్యమము తీసుకురాబడినది. హెన్రీ VIII పుత్రుడు పుడితే సింహాసనానికి వారసునిగా ప్రకటించాలని చాలాకాలంగా వేచి చూస్తుండెను. దీనికోసం ఇతడు మళ్ళీ పెళ్ళి చేసుకోవడానికి అనుమతికై పోపుకు విన్నవించి, కాథరిన్‌తో వివాహం విషయాన్ని బయటపెట్టెను. అయితే పవిత్ర రోమను చక్రవర్తి, కాథరిన్ మేనల్లుడు కావడంతో అతడు పోపుపై వత్తిడి తెచ్చి వివాహ విన్నపాన్ని అడ్డుకొనెను. తన నిర్ణయాన్ని పోపు తిరస్కరించి నందుకు హెన్రీ రాజు VIII సహనం కోల్పోయి రోముతో సంబంధాలను తెంచుకొనెను. ఈ వరుస పరిణామాలతో ఇతడు ఒక ప్రత్యేక ఆంగ్లీకన్ చర్చిని స్థాపించెను. ఇతడు ఇంగ్లండు లోని కాథలిక్ చర్చి ఆస్తులు, క్రైస్తవ మఠాలను జప్తు చేసి, ఆంగ్లీకన్ చర్చికి అధిపతిగా తనను ప్రకటించుకొనెను.

8.4 ప్రతి సంస్కరణోద్యమము

సంస్కరణోద్యమం కాథలిక్ చర్చిలకు భయాందోళనలను కల్గించినవి. ఈ సవాళ్ళను ఎదుర్కొనడానికి పోప్ పాల్ III అతని అనుచరులు చర్చిలో అనేక మత సంస్కరణలను ప్రవేశపెట్టిరి. వారు లంచగొండితనాన్ని తీవ్రంగా అడ్డుకొని చర్చి కార్యాలయాలు చేపట్టే అమ్మకాలను నిలుపుదల చేసిరి. ట్రెంట్ కౌన్సిల్, మత ఆచారాల ప్రాధాన్యతను మరియు చర్చి వేడుకల ప్రాముఖ్యతను నొక్కి చెప్పినది. చర్చిలు మాత్రమే బైబిల్‌ను వ్యాఖ్యానించాలని ఇది ప్రకటించింది. తరువాత ఇది చర్చిని ఎదురించే వారిని ప్రశ్నించడం కొరకు విచారణ సంస్థకు ప్రాణం పోసినది. ఇది జీసస్ సంఘానికి అధికారిక అనుమతినిచ్చింది. కాథలిక్ చర్చిలో తీసుకువచ్చిన సంస్కరణలు ప్రతి సంస్కరణోద్యమంగా పేరు పొందినది.

సెయింట్ ఇగ్నేషియస్ లయోలా మరియు జీసస్ సంఘం

సెయింట్ ఇగ్నేషియస్ లయోలా జీసస్ సంఘాన్ని స్థాపించి క్రైస్తవ మతాన్ని వ్యాప్తి చేసెను. అనాధలకు విద్యనందించి సేవ చేయడమే దీని ముఖ్య లక్ష్యం. ఇది పెద్ద సంఖ్యలో విద్యాలయాలు, అనాధ ఆశ్రమాలను ప్రారంభించెను. త్వరితగతికే వీరి సేవా సంఘాలు ప్రపంచ మంతటా విస్తరించి కాథలిక్ మతాన్ని వ్యాప్తి చేసెను.



సెయింట్ ఇగ్నేషియస్ లయోలా

9th_History_Telugu_Unit_8.indd 115 16-08-2019 15:50:49

8.5 భౌగోళిక ఆవిష్కరణలు

8.5 (ఎ) కారణాలు

పోర్చుగల్‌కు చెందిన హెన్రీ నావికుడు సుదూర సముద్రయానానికి ముందగుడు వేసెను. ఇతడు నౌకాయానం చేసేవారికి రక్షణ కొరకు ఒక నౌకా పాఠశాలను స్థాపించెను. ఈ పాఠశాలలలో అతడు శిక్షణ పొందేవారికి నౌకాయాన దిక్సూచి, నక్షత్ర యంత్రము వంటి నౌకా యాన పరికరాలను ఉపయోగించే విధానాన్ని బోధించెను.

సముద్రయానం చేయడానికి ప్రేరణను మరియు సముద్రజలాలలో తెలియని వాటిని అన్వేషించాలనే సాహసోపేతమైన తపనను పునరుజ్జీవనం మరియు మార్కోపోలో, ఇబిన్ బాట్యూట యాత్రల రచనలు స్ఫూర్తిని, ఉత్సాహాన్ని కలిగించాయి. దీనికి పోరాట పటిమను కలిగిన క్రైస్తవ సంఘాలు, వారు సుదూర భూభాగంలోని మత నమ్మకంలేని వారిలో మత భోదనల వ్యాప్తికి చేపట్టిన ప్రమాదకర సముద్ర యానాలు మరింత ఆజ్యం పోసాయి

కానీ ఆర్థికాంశమే దీనికి ప్రధాన కారణం. ఎప్పుడైతే ఒట్టోమాన్ తురుష్కులు తూర్పు పడమరల మధ్య భూమార్గాన్ని మూసివుంచారో సుగంధ ద్రవ్యాలు మరియు ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినవి. ఐరోపా వర్తకులు సుగంధ ద్రవ్యాల వ్యాపారం ద్వారా అధిక లాభాలను ఆర్జించేవారు. ఇవి వారిలో ఆసియాకు క్రొత్త సముద్రమార్గాన్ని కనుగొనాలనే కోరికను తీవ్రతరం చేసింది.

14 వ శతాబ్ధంలో బైజాంటైన్ సామ్రాజ్యం నుండి టాలమీ రచించిన భూగోళ శాస్త్రం ప్రతిని ఒకదానిని పశ్చిమానికి తీసుకురావటం ఒక పెద్ద మలుపు. 14వ శతాబ్ధం మధ్యలో అనేక ప్రతులు ముద్రించి విస్తృతంగా పంపిణీ చేసిన ముద్రణా యంత్రాలకు కృతజ్ఞతలు చెప్పుకోవాలి. దీనితో సముద్ర మార్గాలపై పరిజ్ఞానం మరింత గొప్పగా పెరిగింది.

8.5 (బి) పోర్చుగీసువారి అన్వేషణలు



హెన్రీ నావికుడు

హెన్రీ రాజు పంపిన నావికులు అట్లాంటిక్ సముద్రంలో అజోరిస్ మరియు మడైరా ద్వీపాల వరకు ప్రయాణించిరి. వారు పశ్చిమ ఆఫ్రికా తీరాన్ని అన్వేషించిరి. లోపో గాంజౌల్స్ నావికుడు మొదటిసారిగా భూమధ్యరేఖను దాటెను. అప్పటివరకు నావికులు మరిగే జలాలు, సముద్రపు క్రూర జంతువుల భయంతో దీనిని దాటడానికి సాహసం చేయలేదు. తరువాత బర్తొలోమియా డియాజ్ సాహసయాత్ర చేపట్టి ఆఫ్రికా తీరం వెంట మరింత దూరం ప్రయాణించి ఆఫ్రికా దక్షిణాగ్రమును



సముద్రమార్గాలు

9th_History_Telugu_Unit_8.indd 116 16-08-2019 15:50:51

క్రీ.శ. (సా.శ.) 1487లో చేరుకొనెను. అతడు అక్కడ తీవ్ర తుఫానుల తాకిడిని ఎదుర్కొనిన కారణంగా దానికి తుపాను అగ్రము అని పేరు పెట్టెను. అయితే సముద్రం ద్వారా భారతదేశానికి చేరవచ్చుననే ఆశాభావాన్ని ఇది కలిగించినందున పోర్చుగల్ రాజు జాన్ II దీనికి గుడ్‌హోప్ అగ్రము అని పేరు మార్చెను.

పోర్చుగీసువారు ఆఫ్రికా పశ్చిమ తీరం వెంబడి కలప, దంతాలు, బానిసలు వంటి వ్యాపారాన్ని ప్రారంభించిరి. వ్యాపార కేంద్రాల స్థాపనతో వారికి బానిసలను కొని నేరుగా పోర్చుగల్‌కు రవాణా చేయడానికి అవకాశం ఏర్పడింది. బానిసలను చెరకు తోటలలో పనులకు నియమించి, చక్కెరను ఐరోపాకు ఎగుమతి చేసేవారు. ఆఫ్రికా బానిస విపణి (మార్కెట్)లలో కొనుగోలు చేసిన బానిసలను వలస కేంద్రాలకు మానవత్వం లేకుండా బానిస నౌకలలో పంపేవారు. వారిని సంకెళ్ళతో బంధించి, గాలిలేని ఊపిరాడని ఇరుకైన ప్రదేశంలో నెట్టి వుంచిరి.ప్రయాణంలో అనేకమంది చనిపోయేవారు. ప్రాణాలతో బయటపడినవారు తోటపనులలో తీవ్రమైన బాధలను అనుభవించిరి. అమెరికాను కనుగొని వలస స్థావరాలను ఏర్పరచిన తరువాత బానిస వ్యాపారం మరింత తీవ్రమయ్యెను.

8.5 (సి) స్పెయిన్ మరియు కొత్త ప్రపంచం ఆవిష్కరణ

కొలంబస్ క్రీ.శ. (సా.శ.) 1492లో స్పెయిన్ రాజు ఫెడ్రినాండ్ మరియు రాణి ఇసబెల్ల సహాయంతో సముద్రయానానికి మూడు నౌకలను సిద్ధం చేసెను. ఇతడు అట్లాంటిక్ సముద్రం దాటి బహామా ద్వీపం, క్యూబా, హైతికి చేరుకొనెను. కొలంబస్ ఆసియా సరిహద్దు ప్రాంతాలకు చేరుకొనెనని భావించెను. కావున ఇతడు స్థానికంగా ఇక్కడ చూసిన వారిని ఇండియన్లు అని భావించెను. అమెరికో వెస్పుకి అనే మరొక నావికుడు మూడు, నాలుగుసార్లు సముద్రయానం చేసి అమెరికా ప్రధాన భూభాగంలో కాలుపెట్టెను. అది ఆసియా కాదని, మరొక కొత్త ఖండానికి వచ్చి చేరామని తెలుసుకొనెను. తరువాత జర్మనీ చిత్రపట చిత్రకారుడు అమెరికో వెస్పుకి కనుగొన్న నూతన ప్రపంచం పేరును అమెరికా అని ప్రకటించెను.

8.5 (డి) పోర్చుగీసు – స్పెయిన్ పోటీ

కొలంబస్ కనుగొన్న ప్రాంతాలు తమవని పోర్చుగీసు వాదించెను. ఈ వివాదాన్ని పోపు అలెగ్జాండర్‌కు అప్పగించిరి. అతడు అజోరిస్‌కు ఉత్తరం మరియు నైఋతి దిక్కుగా ఒక ఊహా రేఖను గీచి దీనికి పశ్చిమాన వున్న ప్రాంతాలను స్పెయిన్‌కు, తూర్పున వున్న ప్రాంతాలను పోర్చుగీసుకు చెందునని ప్రకటించెను.

క్రీ.శ. (సా.శ.) 1497లో పోర్చుగల్ నావికుడు వాస్కోడిగామా నాయకత్వంలో నాలుగు నౌకలతో ఆఫ్రికాను చుట్టి, ఇండియాకు సముద్ర మార్గాన్ని కనుగొనాలనే ఉద్దేశంతో సముద్రయానం చేపట్టెను. గుడ్‌హోప్ అగ్రము చేరిన తరువాత ఇతడు ఒక అరబ్బు నావికుని సహాయంతో భారతదేశం వైపు ప్రయాణించెను ఇతడు క్రీ.శ. (సా.శ.) 1498 మే నెల 20వ తేదీనమలబార్ తీరంలోని కాలికట్ చేరుకొనెను. కాలికట్ నందు అతి తక్కువ ధరలకు లభించే మిరియాలు మరియు ఇతర సుగంధ ద్రవ్యాలను చూచిన వాస్కోడిగామా ఆశ్చర్యచకితుడయ్యెను.



వాస్కోడిగామా

ఈ వస్తువులు పోర్చుగల్ నందు అత్యంత విలువైనవి. ఇతడు వీలైనంత ఎక్కువగా సుగంధ ద్రవ్యాలను కొనుగోలు చేసెను. స్వదేశానికి తిరిగి వెళ్ళి పెద్ద మొత్తంలో లాభాలను గడించెను. తరువాత పోర్చుగీసు నౌకాదళాలు కాలికట్ రాజు జమోరిన్‌ను ఓడించి గోవాను ఆక్రమించి, దీనిని తమ తూర్పు ప్రాంతాలన్నింటికీ ప్రధాన కేంద్రంగా చేసిరి. ఈవిధంగా తూర్పున పోర్చుగీసు వారి సామ్రాజ్య స్థాపనకు పునాది వేయబడినది.

క్రీ.శ. (సా.శ.) 1519లో ఫెడ్రినాండ్ మాజిలాన్ పశ్చిమం వైపు సముద్రయానం చేపట్టి ఇరుకైన మార్గాలలో ప్రయాణించెను. తరువాత ఈ మార్గాలకు మాజిలాన్ మార్గం అను పేరు పెట్టిరి. ప్రశాంతంగా వుండు సముద్రానికి ఇతడు పసిఫిక్ మహాసముద్రమని పేరు పెట్టెను. ఒక ద్వీపానికి చేరిన పిమ్మట దానికి స్పెయిన్ యువరాజు ఫిలిప్ పేరుతో ఫిలిపైన్స్ అని నామకరణం చేసెను. స్థానికులతో జరిగిన ఒక యుద్ధంలో ఇతడు మరణించెను. అయినప్పటికీ ఇతడు ప్రయాణించిన నౌక స్పెయిన్‌కు తిరిగి చేరుకొన్నది.

9th_History_Telugu_Unit_8.indd 117 16-08-2019 15:50:52

ఈవిధంగా మొదటిసారిగా ప్రపంచాన్ని చుట్టి వచ్చే ఒక నౌకాయానం ముగిసింది.

8.6 భౌగోళిక ఆవిష్కరణల ప్రభావం

భౌగోళిక ఆవిష్కరణల ద్వారా ప్రపంచం యొక్క అర్థాన్ని ఐరోపా చాటి చెప్పింది. ఇది ప్రపంచ పటాన్ని తిరిగి లిఖించింది. క్రొత్త ప్రదేశాలు మరియు క్రొత్త సముద్ర మార్గాల ఆవిష్కరణల ఫలితంగా ఐరోపా ఆర్థిక వ్యవస్థ కేంద్రం ఇటలీ నగర రాజ్యాల నుండి పోర్చుగల్ మరియు స్పెయిన్‌కు బదిలీ అయినది. స్పెయిన్ మరియు పోర్చుగల్ వలస కేంద్రాలను ఏర్పరచి తద్వారా ఆర్థిక సంపదతో విరాజిల్లింది.

ఐరోపా వలస రాజ్యాలు అమెరికాను ఆక్రమించడం వలన కలిగిన ఫలితాలలో మొక్కలు, జంతువులు, సాంకేతికత, సంస్కృతి, భయానక వ్యాధులు అత్యంత ముఖ్యమైనవి. ఇవి అమెరికా నుండి ఐరోపాకు లేక క్రొత్త ప్రపంచం నుండి పాత ప్రపంచానికి పరిచయం అయినవి. దీనిని 'కొలంబియన్ మార్పిడి' అని అందురు.

మొక్కజొన్నలు, బంగాళాదుంపలు, గెనుసుగడ్డ (చిలగడ దుంప), తక్కాలి పండు (టమోటా) అనాస పండు, బీన్సు, కోకో గింజలు వంటి మొక్కలు, టర్కీ మరియు గినియో పందులు వంటి జంతువులు అమెరికా నుండి తీసుకువచ్చి ఐరోపాకు పరిచయం చేసిరి. ఐరోపా నుండి చెరకు, గోధుమలు, వరి, గుర్రములు, పశువులు, గొర్రెలు, మేకలు అమెరికాకు తీసుకువెళ్ళిరి. ప్రాణాంతక వ్యాధులైన మశూచి, తట్టమ్మవారు (చిన్నమ్మోరు), ఆటలమ్మ, మలేరియా, విషజ్వరం (టైఫస్)ను అమెరికాకు వ్యాపింపచేసిరి.అపాయకరమైన ఆయుధాలు, తుపాకులు, గుర్రములలో పాటు స్థానికులు ఈ ప్రాణాంతకర వ్యాధుల బారి నుండి రక్షించుకొనలేక ఎదురొడ్డిరి. ఇది అమెరికాలోని అనేక ప్రాంతాలలో స్థానికులు విధ్వంసానికి దారి తీసింది

చెరకును పరిచయం చేసిన తరువాత కరేబియన్ దీవులు మరియు దక్షిణ అమెరికాలో చెరుకు తోటల పంట సాగును ప్రారంభించిరి. ఈ తోటలలో పనిచేయడానికి స్థానికులను నియమించిరి. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో అంతరించి పోవడంతో ఆఫ్రికా నుండి బానిసలను దిగుమతి చేసుకొనిరి. గాంబియా, సెనెగల్, గోరీ,ఎల్‌మినా, కాంగో ఆఫ్రికాలోని ముఖ్య బానిస వ్యాపార కేంద్రాలు. ట్రాన్స్ – అట్లాంటిక్ వ్యాపారం త్రిముఖ వ్యాపారంగా కొనసాగింది. ఐరోపా దేశాలు ఆఫ్రికా నుండి బానిసలను కొనుగోలు చేసి అమెరికాకు రవాణా చేసిరి. దీనికి బదులుగా వారు పంచదార మరియు ఇతర ముడి సరుకులను పొందిరి. ఈ వ్యాపారం ద్వారా ఐరోపావారు అపరిమితమైన లాభాలను ఆర్జించిరి.



బానిసలను తీసుకువెళ్ళుతున్న నౌక

భౌగోళిక ఆవిష్కరణలు వాణిజ్య విప్లవానికి దారిచూపినది. వాణిజ్య విప్లవంలో బ్యాంకులు, ఉమ్మడి వాటా కంపెనీలు, వ్యాపారాభివృద్ధి ముఖ్యమైన అంశాలు.ఈ కాలంలో అనుసరించిన ఆర్థిక విధానాన్ని వాణిజ్యవాదంగా వర్ణించిరి. ఈ విధానంలో రాజ్య నియంత్రణ వుండేది. దీనిలో ఏకస్వామ్య వ్యాపారం ద్వారా వాణిజ్య లాభాలను ఆర్జించాలనే ఉద్దేశ్యం ఉండేది.

భౌగోళిక ఆవిష్కరణల ఫలితంగా ఏడవ శతాబ్దంలో ఆంగ్ల తూర్పు ఇండియా వర్తక సంఘం, డచ్చి తూర్పు ఇండియా వర్తక సంఘం, ఫ్రెంచి తూర్పు ఇండియా వర్తక సంఘం వంటి అనేక తూర్పు ఇండియా వర్తక సంఘాలు ఏర్పడినవి.

పోర్చుగీసువారు భారతదేశానికి కొత్త సముద్ర మార్గాన్ని కనుగొనిన తరువాత తూర్పు ఇండియాతో ఏకస్వామ్య సుగంధ ద్రవ్యాల వ్యాపారాన్ని అమలు చేసి, తమ సైనిక బలం ద్వారా అరబ్బులు, ఈజిప్టియన్లు, వెనిస్ వారిని పోటీ నుండి అడ్డు తొలగించుకొనిరి. స్పెయిన్ మూల్యంకనము కొత్త ప్రపంచంలోని తమ స్థావరాలలో బంగారం, వెండి గనుల త్రవ్వకం, వాటి రవాణాలో తిరుగులేని శక్తిగా నిలిచింది.

ఆంగ్ల తూర్పు ఇండియా వర్తక సంఘం భారతదేశంలో ఏకస్వామ్య వ్యాపారాన్ని ఏర్పరచుకొని అపార సంపదను కొల్లగొట్టింది. కావున, వాణిజ్యవాదంలో వలస రాజ్యాల నుండి వనరులను దోచుకొని వలసదారులకు లాభాన్ని చేకూర్చడమే ముఖ్యమైన అంశము. ఇది ఆధునిక పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి దశకు ఒక ముఖ్య సూచికగా నిలుస్తున్నది.

9th_History_Telugu_Unit_8.indd 118 16-08-2019 15:50:52

సారాంశము

- పునరుజ్జీవనం, సంస్కరణోద్యమం మరియు భౌగోళిక ఆవిష్కరణలు ఆధునిక యుగారంభానికి సూచికలు
- మానవతావాదం, వ్యక్తివాదం, హేతువాదం, జాతీయవాదం వంటి కొత్త భావాలు జ్ఞానోదయ సమాజ యుగారంభానికి అవకాశం కల్పించింది.
- వైజ్ఞానికి అభివృద్ధి సరికొత్త పరికరాల ఆవిష్కరణకు, కొత్త సముద్ర మార్గాల అన్వేషణకు దారి చూపింది.
- రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకొన్నవి.

ఆధునిక యుగారంభంలో భారతదేశం

భారతదేశంలో మొగలుల పరిపాలన క్రీ.శ. (సా.శ.) 1526లో ప్రారంభమయ్యెను. క్రీ.శ. (సా.శ.) 1336లో స్థాపించబడిన విజయనగర సామ్రాజ్యము కృష్ణదేవరాయల కాలంలో (క్రీ.శ. (సా.శ.) 1509 – 1529) శక్తివంతమైన రాజ్యంగా అవతరించెను. పోర్చుగీసువారు తమ స్థావరాలను తూర్పు నందు (భారతదేశం, మలక్కా, శ్రీలంక) ఏర్పరచి గోవాను ముఖ్య కేంద్రంగా చేసుకొని సముద్రయానంలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించిరి. తమిళనాడులో పాండ్య రాజ్యము డైబ్భై రెండు పాలయంలుగా విడిపోయి మధురై నుండి నాయక రాజ్య పాలన ప్రారంభమైనది. క్రైస్తవ సంఘాల రాక తరువాత జీసస్ సంఘ సభ్యుడైన సెయింట్ ఫ్రాన్సిస్ క్సేవియర్ తూత్తుకుడి ప్రాంతంలో మత్స్యకారులను క్రైస్తవ మతంలోనికి మార్చుటకు ప్రయత్నించెను.



తిరుమల నాయకుని మహల్

మూల్యాంకనము

I. సరియైన సమాధానం ఎన్నుకొనుము

1. క్రిందివారిలో మానవతావాద పితామహుడుగా ఎవరు ప్రసిద్ధి గాంచిరి?

   అ) లియోనార్డో డావిన్సీ ఆ) ఫ్రాన్సిస్కో పెట్రార్క్
   ఇ) ఎరాస్మస్ ఈ) థామస్ మోర్

2. స్కూల్ ఆఫ్ ఏథెన్స్ చిత్రలేఖనం చిత్రించిన వారు _____

   అ) రాఫెల్ సాంజియో ఆ) మైఖెలాంజిలో
   ఇ) ఆల్బర్ట్ డ్యూసెర్ ఈ) లియోనార్డో డావిన్సీ

3. విలియం హార్వే _____ ను ఆవిష్కరించెను

   అ) హీలియో కేంద్రక సిద్ధాంతము
   ఆ) భూకేంద్రక సిద్ధాంతము
   ఇ) గురుత్వాకర్షణ శక్తి
   ఈ) రక్త ప్రసరణము

4. 95 సిద్ధాంతములను ఎవరు రచించిరి?

   అ) మార్టిన్ లూథర్ ఆ) జ్వింగ్లి
   ఇ) జాన్ కాల్విన్ ఈ) థామస్ మోర్

5. క్రైస్తవ మత సంస్థలు అనే గ్రంథాన్ని రచించినవారు_____

   అ) మార్టిన్ లూథర్ ఆ) జ్వింగ్లి
   ఇ) జాన్ కాల్విన్ ఈ) సెర్వెంటస్

6. భూమధ్యరేఖను దాటిన మొదటి నావికుడెవరు?

   అ) హెన్రీ నావికుడు
   ఆ) లోపో గాంజౌల్స్

9th_History_Telugu_Unit_8.indd 119 20-08-2019 12:12:12

ఇ) బర్తొలోమియా డియాజ్
ఈ) క్రిస్టోఫర్ కొలంబస్

7. ప్రశాంతంగా ఉన్న సముద్రాన్ని చూసి పసిఫిక్ మహా సముద్రంగా పేరు పెట్టినవారు_____

అ) కొలంబస్ ఆ) అమెరికో వెస్పుకి
ఇ) పెర్డినాండ్ మాజిలాన్ ఈ) వాస్కోడిగామా

8. _____ పేరుతో అమెరికా ఖండానికి ఆ పేరు పెట్టిరి.

అ) అమెరికో వెస్పుకి ఆ) క్రిస్టోఫర్ కొలంబస్
ఇ) వాస్కోడిగామా ఈ) హెర్నాండో కోర్టెజ్

9. తూర్పున పోర్చుగీసు స్థావరాలకు ముఖ్య కేంద్రము _____

అ) మనీలా ఆ) బొంబాయి
ఇ) పాండిచ్చేరి ఈ) గోవా

10. క్రిందివానిలో అమెరికా నుండి ఐరోపాకు పరిచయం అయిన పంటమొక్కలు ఏవి?

అ) చెరకు ఆ) గెనుసుగడ్డ
ఇ) వరి ఈ) గోధుమ

II. ఖాళీలను పూరింపుము.

1. 1453 సం॥లో కాన్స్టాంటి నోపుల్‌ను ఆక్రమించినవారు _____
2. మానవతావాదులలో యువరాజుగా _____ ఖ్యాతిని పొందెను.
3. సిస్టైన్ చాపెల్ పైకప్పుల చిత్రలేఖనం నందు ప్రసిద్ధి చెందినవారు _____
4. కాథలిక్ చర్చి నందలి సంస్కరణలను _____ అందురు.
5. వాణిజ్య విప్లవం నందలి ముఖ్యాంశములు _____,_____ మరియు _____

III. సరియైన ప్రకటనను గుర్తించుము

1. ఎ) మార్టిన్ లూథర్ పక్షపాతంతో వ్యవహరించడం వలన ఇతనిని కాథలిక్ చర్చి నుండి బహిష్కరించిరి.

బి) జెనీవాలోని జాన్ కెల్విన్ ప్రభుత్వం స్వేచ్ఛగా, సరదాగా వ్యవహరించెను.

సి) హెన్రీరాజు VIII కు కాథలిక్ చర్చితో లోతైన సైద్ధాంతిక భేదాభిప్రాయములుండెను..

డి) ట్రెంట్ కౌన్సిల్ మతాచారముల ప్రాధాన్యత మరియు చర్చి వేడుకల ప్రాముఖ్యతను నొక్కి చెప్పెను.

2. ఎ) క్రొత్త ప్రదేశాలు మరియు సముద్ర మార్గాల ఆవిష్కరణల తరువాత ఆర్థిక వ్యాపార కేంద్రాలు ఇటలీ నగర రాజ్యాల నుండి పోర్చుగల్ మరియు స్పెయిన్‌కు బదిలీ అయినాయి.

అ) గుర్రముల స్వ్రప్రదేశం అమెరికా.

ఆ) ఆధునిక యుగం ఆరంభంలో రాజ్యము ఆర్థిక వ్యవహారాలలో జోక్యం చేసుకోనేదికాదు.

ఇ) పోర్చుగీసువారు అరబ్బులతో కలిసి భారతదేశంతో వ్యాపార వ్యవహారాలు నడిపేవారు.

IV. జతపరుచుము

1. భూస్వామ్య విధానం	– ఏకస్వామ్య వ్యాపారం
2. మానవతావాదం	– మత వ్యతిరేకుల విచారణ
3. విచారణ సంస్థ	– అమెరికా మరియు ఐరోపాల మధ్య సరుకు రవాణా
4. వాణిజ్యవాదం	– క్రమానుగత సామాజిక – ఆర్థిక నిర్మాణం
5. కొలంబియన్ మార్పిడి	–వ్యక్తిత్వ గౌరవం

V. క్లుప్తంగా సమాధానములిమ్ము

1. అచ్చుయంత్రం ఆవిష్కరణ పునరుజ్జీవనం, సంస్కరణోద్యమం, భౌగోళిక ఆవిష్కరణలపై ఏవిధంగా ప్రభావాన్ని చూపింది?
2. పునరుజ్జీవనం ప్రభావంపై లఘు వ్యాఖ్యను వ్రాయండి.
3. కాథలిక్ చర్చితో మార్టిన్ లూథర్‌కు గల భేదాభిప్రాయాలను తెలపండి.
4. ప్రతి సంస్కరణోద్యమంపై లఘు వ్యాఖ్యను వ్రాయుము.
5. కొలంబియన్ మార్పిడి అనగానేమి?

VI. క్రింది శీర్షికలలోని అన్ని ప్రశ్నలకు జవాబులిమ్ము.

1. పునరుజ్జీవనం

ఎ) ఇటలీ నగర రాజ్యాలలో పునరుజ్జీవనం ఎందుకు ఆవర్భవించినదో కారణములను తెలుపుము.

బి) ముఖ్యమైన కొందరు మానవతావాదుల పేర్లు మరియు వారి రచనలను తెలుపుము.

9th_History_Telugu_Unit_8.indd 120 16-08-2019 15:50:53

సి) మధ్యయుగం నాటి కళలు మరియు పునరుజ్జీవనం నాటి కళల మధ్య భేదములను తెలుపుము.

డి) మానవతావాదమును వివరించుము.

2. సంస్కరణోద్యమం

ఎ) మార్టిన్ లూథర్ చర్చికి వ్యతిరేకంగా ఎందుకు నిరసన తెలిపెను?

బి) విశ్వాసము ద్వారా న్యాయం సిద్ధాంతము అనగానేమి?

సి) హెన్రీ VIII ఆంగ్లికన్ చర్చిని ఎందుకు స్థాపించెను?

డి) ఇగ్నేషియస్ లయోలా చేసిన సేవలను తెలుపుము.

3. భౌగోళిక ఆవిష్కరణలు

ఎ) హెన్రీ నావికుడు ఎవరు?

బి) భౌగోళిక అన్వేషణలు చేపట్టుటకు కారణములేవి?

సి) అమెరికాలోని స్థానికులు అంతరించి పోవడానికి కారణములేవి?

డి) త్రిముఖ వ్యాపారం అనగానేమి?

VII. వివరముగా సమాధానములిమ్ము.

1. పునర్జుజీవనము, సంస్కరణోద్యమము మరియు భౌగోళిక ఆవిష్కరణలు ఆధునిక యుగాన్ని ఏ విధంగా చాటి చెప్పింది?
2. భౌగోళిక ఆవిష్కరణల ఫలితాలను పరిశిలించుము.

చరిత్రతో సరదా

విద్యార్థి కృత్యాలు

పునరుజ్జీవనం, సంస్కరణోద్యమం మరియు భౌగోళిక ఆవిష్కరణలు ఆధునిక యుగాన్ని ఏవిధంగా చాటిచెప్పింది?

భౌగోళిక ఆవిష్కరణల ఫలితాలను పరిశీలింపుము.

చరిత్రతో సరదా విద్యార్థుల కృత్యములు

ప్రపంచ ఆకార పటంలో క్రింది వారి సముద్రయాన మార్గములను గుర్తించుము.

ఎ) బర్తొలోమియా డియాజ్ బి) వాస్కోడిగామా

సి) కొలంబస్ డి) మాజిలాన్

ఐరోపా అన్వేషకుల చిత్రములను సేకరింపుము.

నౌకాయాన దిక్సూచి నమూనాను తయారు చేయుము.

మధ్యయుగం నాటి నౌకా నమూనాను రూపొందించుము.

నియోజన కృత్యము

ఇటలీ కళల యందలి అద్భుత ఖళా ఖండాల చిత్రములను సేకరించి పుస్తకమును (ఆల్బమ్) తయారు చేయుము.

మార్టిన్ లూథర్ జీవిత చరిత్రను సంక్షిప్తంగా వ్రాయుము.

దగ్గరలోని ముద్రణాలయాన్ని సందర్శించి దీనిని పాత అచ్చు యంత్రంతో పోల్చుచూడుము.

పరిశీలనా గ్రంథాలు

1. Eugene F. Rice Jr., & Anthony Grafton, *The Foundations of Early Modern Europe, 1460-1559*, W.W. Norton & Company: New York, 2004
2. Edward MacNall Burns, et al., ed., *World Civilizations: Their History and Their Culture*, Vol. B, W.W. Norton & Company: New York, New Delhi, 1991
3. Euan Cameron, ed., *Early Modern Europe: An Oxford History*, OUP: New Delhi, 2004
4. H.G. Koenigsberger, *Early Modern Europe, 1500 – 1789*, Longman: London, 1989

అంతర్జాల వనరులు

1. https://www.italian-renaissance-art.com/
2. https://www.louvre.fr/en/routes/italian-renaissance
3. https://www.nationalgeographic.com/archaeology-and-history/magazine/2017/09-10/history-martin-luther-religious-revolution/
4. http://www.loc.gov/rr/hispanic/portam/role.html

9th_History_Telugu_Unit_8.indd 121 16-08-2019 15:50:53

అధ్యాయము
9

విప్లవాల యుగము



అభ్యసనా లక్ష్యాలు

పరిజ్ఞానమును పొందుట

I అమెరికా స్వాతంత్ర్య యుద్ధము

- అమెరికాలో ఐరోపా శక్తులు వలస స్థావరాలను ఏర్పరుచుట. తరువాత బ్రిటన్ ఆధ్వర్యంలో వలస స్థావారలన్నింటిని సమ్మిళితం చేసి 13 కాలనీలగా ఏర్పరుచుట.
- ఇంగ్లాండు మరియు వలస స్థావరాల మధ్య సంఘర్షణలు ఏర్పడుటకు దారి తీసిన కారణాలు
- "ప్రాతినిధ్యంలేని పన్నుల వసూలు" ను కాలనీలు వ్యతిరేకించడం ద్వారా అమెరికా స్వాతంత్ర్య యుద్ధానికి దారి తీసినది.
- అమెరికా స్వాతంత్ర్య యుద్ధక్రమము మరియు ఫలితాలు.
- ఆధునిక ప్రపంచములో అమెరికా విప్లవము మరియు ప్రజాస్వామ్యము అనే భావన.

II ఫ్రెంచి విప్లవము

- ఫ్రెంచి విప్లవము ప్రారంభానికి కారణాలు– రాజకీయ, సామాజిక, ఆర్థిక కారణాలు మరియు వివేకవంతులు పాత్ర
- ఫ్రెంచి నిరంకుశ చక్రవర్తి 16 వ లూయీ అధికారాన్ని మూడవ సాధారణ సభ ధిక్కరించి, ఫ్రెంచి పార్లమెంటు సాధారణ సభను సమావేశపరుచుటకు దారి తీసిన పరిస్థితులు
- టెన్నీస్ కోర్టు ప్రమాణము మరియు బాస్టిల్ కోట పతనం ఫలితంగా నిరంకుశ రాచరికము తొలంగించబడి జాతీయ సభ ఏర్పడుట.
- జాతీయ సభ మరియు ఇతర ఐరోపా శక్తులతో కలసి రాజ్యభ్రష్టుడైన రాజు కుట్ర ఫలితంగా విప్లవాన్ని అణచివేసి తద్వారా ఆస్ట్రియా మరియు ప్రష్యా కలసి ఫ్రాన్స్‌పై దండెత్తుట.

9th_History_Telugu_Unit_9.indd 122 16-08-2019 15:51:09

- జాతీయ కూటమిగా విప్లవ ప్రభుత్వం ఏర్పడుట. 16వ లూయీకి మరణదండన అమలు చేసి ఫ్రాన్సును గణతంత్ర దేశంగా ప్రకటించుట
- భూస్వామ్య వ్యవస్థ రద్దు, చర్చీల ఆస్తులను జప్తుచేయుట, పౌరహక్కుల ప్రకటన, రాజ్యాంగమును ప్రవేశపెట్టుట
- జాకోబిన్లు అధికారాన్ని హస్తగతం చేసుకొనుట మరియు రాబిస్పియర్ నిరంకుశ పరిపాలనా విధానము.
- రాబిస్పియర్ పతనము మరియు విప్లవం అంతం.

I

9.1 అమెరికా స్వాతంత్ర్య యుద్ధము

పరిచయము

18వ శతాబ్దములో పాశ్చాత్య సమాజమునందు జరిగిన మూడు మహా విప్లవాలు పెను మార్పులను తీసుకువచ్చినది. అవి: అమెరికా విప్లవము, ఫ్రెంచి విప్లవము, పారిశ్రామిక విప్లవము. అమెరికా విప్లవము మొదటి రాజకీయ విప్లవము. ఐరోపాలో సామాజిక పునాదులను కదలించిన ఫ్రెంచి విప్లవము అంత ప్రధానమైనది కానప్పటికీ అమెరికా విప్లవము రాజకీయ మార్పులను సృష్టించి తద్వారా వలస వాద వ్యతిరేక పోరాట శక్తులకు స్ఫూర్తిని కలిగించినది.

"స్వాతంత్ర ప్రకటన" ను రూపొందించిన థామస్ జఫర్సన్, అమెరికన్లకు 1776 సం॥ము ప్రారంభమునాటికి కూడా " ఇంగ్లాండు రాచరికం నుండి విడిపోవాలనే కోరిక గాని ఆసక్తిగాని లేకుండెను" అని నిర్ధిష్టంగా చెప్పెను. అదే జఫర్సన్ 1776 జూలైలో 13 వలస స్థావరాల 'ఖండాంతర సభ' నుండి స్వీకరించిన స్వాతంత్ర్య ప్రకటనలో 'మానవ సృష్టి అంతా సమానమే' అని పేర్కొనెను. విశ్వవ్యాప్తంగా రాజులు మరియు ప్రభువులను అత్యంత గౌరవంగా చూసే ఆ రోజులలో ఇది ఒక విప్లవాత్మకమైన ప్రకటన. ఈపాఠ్యాంశములో అమెరికాలో ఆంగ్లేయుల వలస స్థావరాల ఏర్పాటు మరియు వలస స్థావరాల తిరుగుబాటును అధ్యయనం చేసెదము.

ఐరోపా శక్తుల వలస స్థావరాలు

భౌగోళిక ఆవిష్కరణల ద్వారా వలస స్థావరాలు ఏర్పాటుచేయుటలో పోర్చుగీసు మరియు స్పెయిను వారు ఆద్యులు. ఆంగ్లేయులు వలస ఏర్పాటులో చాలా వెనుకబడియుండిరి. జాన్‌కభట్ 1497 సం॥లో నోవాస్కాటియా తీరప్రాంతానికి చేపట్టిన సముద్ర యానాన్ని దృష్టిలో ఉంచుకొని ఆంగ్లేయులు ఉత్తర అమెరికా ప్రధాన భూభాగము తమకే చెందునని వాదించిరి. అయితే వారు 16వ శతాబ్దము వరకు కూడా దీనిని పొందాలనే కోరికను వెలుబుచ్చలేదు లేక ఎటువంటి మార్గమునుగానీ వెతక లేదు. అమెరికాలో మొదటి ఆంగ్ల వలస స్థావరం జేమ్స్‌టౌన్ (1607). ఇంగ్లాండులోని ప్లైమౌత్ నుండి ప్యూరిటిన్‌కు చెందిన ఒక సమూహాన్ని మేఫ్లవర్ నౌక 1620 సం॥లో అమెరికాకు చేర్చినది. వారు అడుగుపెట్టిన ఇతర భూభాగ ప్రాంతాన్ని న్యూప్లైమౌత్ అని పిలిచిరి. జాన్ లిన్‌త్రోప్ నాయకత్వంలో మరొక ప్యూరిటన్ సమూహము మెస్సాచూసెట్స్ అఖాతం వద్ద స్థావరాన్ని ఏర్పరచిరి.



మేఫ్లవర్ నౌక

ఇంగ్లాండు చర్చీలో మత సంస్కరణ ఉద్యమాన్ని చేపట్టి రోమన్ కాథలిక్ చర్చీ సిద్ధాంతాలను బోధించు సంస్కర్తలను ప్యూరిటన్‌లు అందురు. ఇంగ్లాండు చర్చీలో చేపట్టిన సంస్కరణలను స్టూవర్టు రాజులు మొదటి జేమ్స్ మరియు మొదటి చార్లెస్ సహించలేక పోయిరి. ప్యూరిటన్లపై చేపట్టిన అణచివేత కార్యకలాపాల వలన వారు ఇంగ్లాండును వదలి, వారు స్థాపించిన వలస స్థావరములలో స్థిరపడి ప్యూరిటన్ జీవన విధానాన్ని కొనసాగించిరి.

ప్యూరిటనుల కంటే ముందుగానే అనేక ఇతర సమూహాలు ఉత్తర అమెరికా తీర ప్రాంతాలకు చేరుకొనగా అనేక మంది వీరిని అనుసరించిరి. అప్పటికే అనేక వలస స్థావరాలు తూర్పు తీరంలో ఉత్తరం నుండి దక్షిణం వరకు ఏర్పడియుండెను. వీటిలో కాథలిక్ స్థావరాలు మరియు ఇంగ్లాండునకు చెందిన కాథలీయర్ ప్రభువులు స్థాపించిన స్థావరాలు మరియు



ప్యూరిటిన్ ప్రబోధకులు

9th_History_Telugu_Unit_9.indd 123 16-08-2019 15:51:09

క్వాకెర్ స్థావరాలు (క్వాకెర్ పెన్ పేరు మీద పెన్సిల్వేనియా ఏర్పడినవి). ముఖ్యమైనవి.



జార్జ్‌ఫాక్స్

క్రైస్తవ సంఘ సభ్యులైన క్వాకెర్‌లను మిత్ర సంఘంగా పిలిచే వారు. వీరు ఆచార వ్యవహారాలను మరియు ఆజ్ఞాపించే మతాధిపతులను తిరస్కరించి పవిత్ర భక్తిభావాన్ని నొక్కిచెప్పిరి. ఇంగ్లాండు నందు జార్జ్‌ఫాక్స్ క్రైస్తవ సంఘాన్ని స్థాపించెను. క్వాకెర్లు యుద్ధవ్యతిరేక కార్యకలాపములలో మరియు శాంతి స్థాపనయందు ప్రముఖ పాత్రను పోషించిరి.

డచ్చివారు న్యూ ఆమ్ స్టర్‌డామ్ అనే ఒక క్రొత్త పట్టణాన్ని నిర్మించిరి. ఆంగ్లేయులు తరువాత దీనికి న్యూయార్క్ అని పేరు మార్చిరి. ఇక్కడ జర్మన్‌లు, డేనులు, ఫ్రెంచి వారు కూడా వుండిరి. 18వ శతాబ్దము చివరినాటికి తూర్పు తీరంలోని 13 వలస స్థావరాలు ఆంగ్లేయుల ఆధిపత్యంలోకి వచ్చెను. 13 వలస స్థావరాలు (ఉత్తరం నుండి దక్షిణానికి) రోడ్ ఐలాండ్, న్యూహాంప్‌షైర్, మెస్సాచుసెట్స్, కొన్నెక్టికట్, న్యూయార్క్, నూజెర్సీ, పెన్సిల్‌వేనియా, డెలవారే, మేరీల్యాండ్, వర్జీనియా, ఉత్తర కరోలినా, దక్షిణ కరోలినా మరియు జార్జియా. 1775 నాటికి 13 వలస స్థావరాల జనాభా క్రమంగా పెరిగి సుమారు 3 మిలియన్లకు చేరుకొన్నది.ఇది బ్రిటన్ జనాభాలో 3వ వంతుగా నుండెను.



తోట పంటలు మరియు బానిస కూలీలు

స్థానిక అమెరికన్లు తోటపంటలలో పనిచేయుటకు నిరాకరించడంతో ఐరోపా తోటపంటల యజమానులు ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాలైన వర్జీనియా, కరోలినా మరియు జార్జియాలలో పొగాకు తోటపంట యజమానులు కూలీల కొరకు ఆఫ్రికాలో లభించే బానిసలను వెతుకుట ప్రారంభించిరి. అమాయకులైన ఆఫ్రికా ప్రజలను వేటాడి బంధించి, క్రూరంగా, మానవత్వం లేకుండా సముద్రాలను దాటించిరి. ఉత్తర రాష్ట్రాలలో పరిస్థితులు భిన్నంగా వుంటాయి. ఇక్కడి తోటలు దక్షిణాన గల అతిపెద్ద తోటలవలె కాక చిన్నవిగా ఉంటాయి. ఈ తోటలలో పనిచేయుటకు పెద్ద సంఖ్యల్లో కూలీలు అవసరంలేదు. ఈ విధంగా ఈ స్థావరాలలో రెండు రకాల ఆర్థిక వ్యవస్థలు అభివృద్ధిచెందాయి. స్థానిక అమెరికన్లకు ఈ రెండింటిలోనూ స్థానం లేకుండెను. కావున ఇక్కడి ప్రజలు క్రమంగా పశ్చిమం వైపు పయనించిరి. ఇది స్థానిక అమెరికన్ల తెగల మధ్య అనైక్యతకు మరియు విభజనకు దారితీసినది.

అధిక పన్నుల విధింపు

ప్రతి వలసస్థావరంలో ఒక గవర్నరు వుండెను. అతని అధికారాలకు శాసనమండళ్ళు అభ్యంతరం చెప్పేవి. ఈ విధంగా ప్రారంభంలో ఆంగ్లేయులు మరియు అమెరికన్ల ఇష్టాయిష్టాల మధ్య సంఘర్షణలు తలత్తెలేదు. ఆంగ్లేయ రాజు మరియు ఇంగ్లండులోని అనేక మంది పెద్ద భూస్వాములు ఈ వలస స్థావరాలలోని ఆర్థిక లాభాలపై ఆసక్తి కనపరిచిరి. 1756-63 మధ్యలో ఆంగ్లేయులు మరియు ఫ్రెంచి వారి మధ్య జరిగిన సప్తవర్ష యుద్ధము వలస స్థావరాలు కేంద్రంగా ప్రత్యేకించి ఉత్తర అమెరికాలో కొనసాగినది. అయితే ఆంగ్లేయులు యుద్ధానికి భారీ మొత్తంలో ఖర్చు చేసిరి. యుద్ధ ఖర్చులో కొంతభాగాన్ని అమెరికా వలస ప్రజలు భరించవలయునని ఆంగ్లేయ మంత్రిమండలి ప్రతిపాదించెను. ఈ విధంగా వలస ప్రజలపై పన్నుల భారాన్ని క్రమంగా విధించిరి. ఇంగ్లాండు పార్లమెంటులో అమెరికన్లకు ప్రాతినిధ్యం లేకుండుట ఇక్కడ గుర్తించవలసిన అంశము.

1764 నాటి పంచదార చట్టం విదేశీ మద్యం దిగుమతిని రద్దుచేసి, మొలాసిస్, మద్యము,పట్టు, కాఫీ ఇతర విలాస వస్తువులపై పన్నులను విధించెను. ఈ చట్టాన్ని కనికరం లేకుండా అమలు చేయడంతో వ్యాపారవేత్తలు శాసన మండళ్ళు మరియు నగర సమావేశాలలో నిరసనను తెలియజేసిరి. పంచదార చట్టము ప్రవేశికలోనే ప్రాతినిధ్యం లేనిదే పన్ను చెల్లింపులేదు' అను నినాదమును

9th_History_Telugu_Unit_9.indd 124 16-08-2019 15:51:09

పొందుపరిచిరి. నగదు చట్టము అమలు చేసి తద్వారా వలస ప్రజలు అప్పులను బంగారం మరియు వెండి ద్వారా మాత్రమే చెల్లింపమని కోరిరి. ఇది వలస ఆర్థిక వ్యవస్థకు అత్యంత భారముగా మారెను. 1765 నాటి క్వార్టరింగ్ చట్టము అమెరికాలోని ఆంగ్ల సైన్యానికి అయ్యే ఖర్చును వలస స్థావరాలు చెల్లించవలయునని ప్రతిపాదించెను. 1765 నాటి స్టాంపు చట్టం ప్రకారము లండన్‌లో ముద్రితమైన గుబకలు గల స్టాంపు పేపర్లను మాత్రమే వలస ప్రజలు ఉపయోగించాలి.

ఐరోపా వారు అమెరికాకు రాక పూర్వమే 'స్థానిక అమెరికన్లు" గా పిలువబడే ఆదేశ ప్రజలు (వీరిని రెడ్ ఇండియన్లుగా పిలిచిరి; ప్రస్తుతం అర్థరహితంగా పరిగణించబడిన ఈ పదాన్ని చరిత్రకారులు ఎక్కడకూడా ఉపయోగించడంలేదు) సువిశాల అమెరికా ఖండము అంతటా విస్తరించియుండిరి. వీరు అనేక తెగలుగా వుండి తమలో తాము పోరాటాలు చేసుకొనేవారు. అంతేకాక వీరు బానిసలుగా పని చేయుటకు నిరాకరించిరి. ఐరోపావారు తమ రాజకీయతంత్రం ద్వారా మరియు హింసాత్మక ఏకీభావం ద్వారా వీరిలో అనేక తెగలను ఓడించిరి. భారీ సంఖ్యలో తగ్గిపోయిన ఈ తెగల ప్రజలు ప్రస్తుతము వివిధ రిజర్వు ప్రాంతాలలో నివశిస్తున్నారు.



స్థానిక అమెరికనులు

టౌన్ షెండ్ చట్టములు

ఆంగ్లేయ ఆర్థిక మత్రి చార్లెస్ టౌన్‌షెండ్ 1767లో దిగుమతులపై కొత్త పన్నులను విధించెను. దీనిని టౌన్‌షెండ్ చట్టము అందురు. ఈ చట్టములో వలస స్థావరాలకు దిగుమతి చేసుకొనే గాజు కాగితం, రంగులు, సీసము, తేయాకు వంటి వస్తువులపై పన్నులు విధించెను. అంతేకాక ఆంగ్లేయ అధికారులకు ఇళ్ళు మరియు వ్యాపార పన్ను చెల్లింపని దొంగ సరుకులు లేక చట్ట విరుద్ధ సరుకులు సోదా చేయు అధికారమును యిచ్చెను.

టౌన్ షెండ్ చట్టమునకు వ్యతిరేకంగా నిరసనలు విస్తృతంగా వ్యాప్తిచెందెను. బోస్టన్ సంస్థ వ్యాపారులు ఆంగ్ల వస్తువులను బహిష్కరించిరి. వెనువెంటనే ఇతర వలస స్థావరాలు కూడా నిరసనకారులతో కలిసెను. మహిళలు కూడా స్వేచ్ఛాపుత్రికల పేరుతో సొంతంగా ఒక సంస్థను ఏర్పరుచుకొనిరి. నాయకులు రాజ్యాంగ పద్ధతిలో ఉత్తేజపరచి ప్రజలు శాంతియుతంగా నడుచుకోమని కోరిరి.ఆంగ్లేయులు పెద్ద సంఖ్యలో సైనికులను నిరసన కారులకు వ్యతిరేకంగా మోహరించెను. ఇది ప్రజలకు మరింత కోపము తెప్పించెను. 1770 మార్చి నెలలో బోస్టన్ నందు నిరసనకారులు సైన్యంపై మంచుగడ్డలను విసరగా సైనికులు ఆగ్రహంతో ప్రజలపై కాల్పులు జరిపిరి. ఈ కాల్పుల ఫలితంగా అనేక మంది మరణించిరి. ఈ సంఘటనను 'బోస్టన్ మారణకాండ'గా వర్ణించిరి. ఇది వార్తాపత్రికలు, గోడపత్రికలు, కరపత్రములలో బ్రిటిష్ వ్యతిరేకప్రచారానికి మార్గాన్ని ఏర్పరచినది.

నిరసనలు మరియు బహిష్కరణల ఫలితంగా ఆంగ్లపార్లమెంటు టౌన్ షెండ్ చట్టాలలో మార్పులు తెచ్చెను. అయినప్పటికీ తేయాకును అమెరికాకు తీసుకువెళ్ళి అమ్మకాన్నిచేపట్టి తద్వారా తూర్పు ఇండియా వర్తక సంఘం వ్యాపారాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఇది తేయాకుపై పన్నును కొనసాగించింది. ఇది స్థానిక తేయాకు వ్యాపారానికి నష్టాన్ని కలిగించెను. కావున, వీరు విదేశీ తేయాకును బహిష్కరించాలని నిర్ణయించిరి.

బోస్టన్ టీ పార్టీ



అనేక వలసస్థావరాలలో తేయాకు దిగుమతిని అడ్డుకొనిరి. చార్లెస్ టౌనులో వారు తేయాకును దింపుకొని రేవులలోనే నాశనం చేసిరి. న్యూయార్కు మరియు ఫిలెడెల్ఫియాలో తేయాకు తీసుకువస్తున్న ఓడలను అడ్డుకొనిరి. 1773 డిసెంబరులో స్థానిక అమెరికనులుగా చెప్పుకొన్న ఒక మారు వేష సమూహము ఓడలలోనికి ప్రవేశించి తేయాకును సముద్రములోనికి విసిరిరి. బోస్టన్ టీ పార్టీగా పేరుగాంచిన ఈ సంఘటన పెద్ద సంఖ్యలో జనసమూహం ముందే జరిగినది. ఈ ప్రతిఘటన ఇంగ్లాండు మరియు తిరుగుబాటు వలసల మధ్య యుద్ధానికి దారి తీసినది.

అమెరికా స్వాతంత్ర్య యుద్ధము

1774లో ఆంగ్లేయులు మరియు వలస స్థావరాల మధ్య యుద్ధం ప్రారంభానికి కొంతకాలం పూర్వం, ఉత్తర

9th_History_Telugu_Unit_9.indd 125 16-08-2019 15:51:10

అమెరికాలోని ఆలోచనాపరులు ఎవ్వరు కుడా స్వతంత్రాన్ని ఆకాంక్షించలేదని జార్జ్‌వాషింగ్‌టన్ పేర్కొనెను. అయినప్పటికీ ఇతడు వలసల సైన్యాధ్యక్షుడిగా సేవలను అందించి, తరువాత అమెరికా గణతంత్ర దేశానికి మొదటి అధ్యక్షుడయ్యెను. కావున, వలస ప్రజలు ఎవ్వరూ స్వతంత్రము కొరకు పోరాటాన్ని ప్రారంభించలేదు. వారి కోరికలన్నియూ పన్నులు మరియు వ్యాపార నిబంధనలపై మాత్రమే ఉండెను. వారు తమకు అంగీకారంలేని పన్నులను విధించే బ్రిటిష్ పార్లమెంటు అధికారాన్ని ప్రతిఘటించిరి. "ప్రాతినిధ్యం లేనిదే పన్నుల చెల్లింపు లేదు" అనునది ముఖ్య పోరాట నినాదముగా నుండెను.


జార్జ్ వాషింగ్‌టన్

ఖండాంతర సభ, 5 సెప్టంబరు 1744

బోస్టన్ రేవులో జరిగిన పరిణామాలకు కలవరపడిన బ్రిటిష్ ప్రభుత్వము జనరల్ గేజ్‌ను మెస్సాచ్చుసెట్స్‌కు గవర్నరుగా నియమించి తిరుగుబాటును అణచివేయమని ఆజ్ఞాపించెను. బ్రిటిష్ ప్రభుత్వము బోస్టన్‌కు సైన్యాన్ని పంపి సహింపరాని చట్టాలను జారీచేసి, ఎవరైతే చట్ట ధిక్కరణ చేస్తారో వారిని బ్రిటన్‌కు తీసుకువెళ్ళి విచారణ చేపట్టిరి. 1744మే నెలలో వర్జీనియా అసంబ్లీలో థామస్ జెఫర్సన్, 1774 జూన్ 1వ తేదిని నిరాహారదీక్ష మరియు ప్రార్థన దినముగా ప్రకటించెను. ఈ ప్రకటనకు ప్రతిస్పందిస్తూ వలసస్థావరాల గవర్నరు అసంబ్లీని రద్దుపరిచెను. తరువాత సభ్యులు ఖండాంతర సభ తీర్మానమును రూపొందించిరి. త్వరితగతినే ఇతర వలస స్థావరాల సభ్యులందరూ జత చేరిరి. 1744 సెప్టంబరు 5వ తేదిన మొదటి ఖండాంతర సభ ఫిలడెల్ఫియా నందు సమావేశమయ్యెను. వలసస్థావరాల ప్రతినిధులు ఓటును సభ అంగీకరించి, సహింపరాని చట్టాలన్ని చెల్లవని ప్రకటించి తీర్మానము చేసెను. ఇది ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఆర్థిక ఆంక్షలకు పిలుపునిచ్చెను. సభ అమెరికనుల హక్కుల ప్రకటనలను అమోదించెను.


థామస్ జెఫర్సన్

రెండవ ఖండాంతర సభ

రెండవ ఖండాంతర సభ 1755 సం॥ మే నెల 10వ తేదిన ఫిలడెల్ఫియాలో సమావేశమయ్యెను. జాన్ ఆడమ్స్, సామ్ ఆడమ్స్, రిచ్చర్డ్ హెన్రీలీ, థామస్ జెఫర్సన్ మొదలైన వారు ఈ సభలో ముఖ్య సభ్యులు. ఇది ఖండాంతర సైన్యం పేరుతో ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి బోస్టన్ నగరం చుట్టూ మోహరించెను. దీనికి జార్జ్ వాషింగ్‌టన్ సైన్యాధ్యక్షుడుగా వ్యవహరించెను. ఈ సభ ఇప్పటికీ సంధిపై నమ్మకంతో ఇంగ్లాండు రాజుకు "మైత్రి సందేశం విన్నపము" పంపి హక్కుల ప్రకటనకు కారణాలను, ఆయుధములను చేపట్టవలసిన అవసరాన్ని తెలియజెప్పిరి.

యుద్ధము కొనసాగుచుండగానే ఖండాంతర సభ ప్రభుత్వ విధులను చేపట్టెను. 1755 జూలైలో ఇది స్థానిక అమెరికనులతో చర్చల కొరకు కమిషనర్లను నియమించెను. సభ బెంజమిన్ ఫ్రాంక్లిన్‌ను తపాలా అధికారిగా నియమించి తపాలా శాఖను ఏర్పాటు చేసెను. అన్యదేశాల సహాయార్థ అవకాశాలను అన్వేషించుటకు ఒక కమిటీని ఏర్పరచెను.

బంకర్ హిల్ యుద్ధము

1775 జూన్ 17 నాటి బంకర్ యుద్ధము మెస్సాచు సెట్స్‌లో జరిగిన మొదటి పెద్ద పోరాటము. 2,200 బలమైన బ్రిటిష్ సైనిక దళాలు రెండుసార్లు వెనుదిరిగినవి. మూడవ ప్రయత్నంలో బ్రిటిష్ సైనిక దళాలు విజయం సాధించినప్పటికీ, సుమారు 1000 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయిరి. యుద్ధానంతరము వాషింగ్‌టన్ అమెరికా సేనలకు నాయకత్వం వహించెను. వెనువెంటనే ఆంగ్లేయ సేనలు బోస్టన్ నుండి వెనుదిరిగిరి.

స్వాతంత్ర్య ప్రకటన

1776 జనవరిలో 'లోకజ్ఞానం' (కామన్‌సెన్స్) పేరుతో ఒక అనామధేయ కరపత్రంను విడుదల. దీనిని అప్పుడే ఇంగ్లాండు నుండి అమెరికాకు వలస వచ్చిన థామస్ పయిన్ రచించెను. ఇది రాజాజ్ఞను ధిక్కరించి పూర్తిస్వాతంత్ర్యం కొరకు పిలుపునిచ్చెను. సుమారు 100,000 కరపత్ర కాపీలు త్వరితగతిన అమ్ముడుపోయెను. "లోకజ్ఞానం ప్రజల మనస్సులలో బలమైన మార్పులను తీసుకువచ్చినది" అని జార్జ్ వాషింగ్‌టన్ అభిప్రాయపడెను. 1776 జూన్ 7వ తేదిన వర్జీనియాకు చెందిన రిచర్డ్ హెన్రీలీ స్వతంత్ర్య తీర్మానమును ప్రతిపాదించెను. థామస్ జెఫర్సన్ రూపొందించిన స్వతంత్ర్య ప్రకటనపై పెద్ద చర్చను చేపట్టిన తరువాత కాంగ్రెస్ 1776 జూలై 4న దీనిని ఆమోదించెను. ఈ రోజును అమెరికనులు స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకొంటున్నారు.

యుద్ధము

1776 జూలై 2న బ్రిటిష్ జనరల్ హోవ్ నాయకత్వంలో ఆంగ్లేయులు వారు కోల్పోయిన ప్రాంతాలను తిరిగి పొందుటకు ప్రయత్నించిరి. లాంగ్ దీవిని వదలిపెట్టమని

9th_History_Telugu_Unit_9.indd 126 16-08-2019 15:51:10



అమెరికా స్వాతంత్ర్య యుద్ధము

వాషింగ్‌టన్‌పై ఒత్తిడి పెరిగింది. అమెరికా ముఖ్య సేనలు పెన్సిల్‌వేనియా చేరుటలో సఫలమైనవి. హోవ్ శీతాకాలం వెళ్ళేంత వరకు న్యూయార్కు నందు వేచివుండగా వాషింగ్‌టన్ క్రిస్‌మస్ రాత్రి ట్రెంటన్ వద్ద సాహసోపేతంతో దాడి చేసెను. బ్రిటిష్ సేనలు ప్రిన్స్‌స్టన్ వద్ద పరాజితులైరి.

ఫ్రెంచి కూటమి.

1772లో వలస స్థావరాలను రెండుగా విభజించాలని బ్రిటిష్ సైన్యం ఉత్తరం నుండి చేసిన ప్రయత్నములు విఫలమైనది. అయితే, వారు ఫిలడెల్ఫియాను ఆక్రమించుటలో సఫలమైరి. ఫిలడెల్ఫియా సమీపంలోని పట్టణాన్ని పొందుటకు వాషింగ్‌టన్ చేసిన ప్రయత్నాలను కారన్‌వాలిస్ ప్రభువు భగ్నము చేసెను.కాని ఆంగ్లేయులు సరటోగ వద్ద ఓడింపబడిరి. ఈ ఓటమి ఫ్రెంచి మరియు అమెరికనుల మధ్య కూటమి ఏర్పడడానికి మార్గము ఏర్పరచింది. 1778 ఫిబ్రవరి 6న ఫ్రాన్స్ మరియు అమెరికా రెండు ఒప్పందాలపై సంతకాలు చేసినవి. దీని ప్రకారం అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఫ్రాన్స్‌ను అధికారికంగా గుర్తించి వ్యాపార రాయితీలను కల్పించిరి. 1778 జూన్ నాటికి ఇంగ్లాండు మరియు ఫ్రాన్స్ యుద్ధంలో తలమునకలైరి.

యార్క్‌టౌన్ విజయం

సెప్టంబరు నెలలో వాషింగ్‌టన్, అమెరికా మరియు ఫ్రెంచి సంయుక్త సైన్యంతో యార్క్‌టౌన్‌పై దాడి చెసెను. 1781 అక్టోబరు 19న కారన్‌వాలీస్ లొంగిపోయెను. గ్రేట్ బ్రిటన్, అమెరికా రాష్ట్రాల స్వతంత్రమునకు అంగీకరించెను. ప్రపంచం తలక్రిందులయ్యెను అని సైనిక మేళాలు రాగం ఆలాపించగా ఆంగ్లసేనలు 1781లో యార్క్‌టౌన్ నుండి నిష్క్రమించెను.

ఫలితాలు

యుద్ధము యొక్క తక్షణ ఫలితము అమెరికా స్వాతంత్ర్యము. మొట్టమొదటిసారిగా వలసస్థావరాలు ఒక వలసాధిపత్య అధికారాన్ని నిష్క్రమింపజేసినవి. ఫలితంగా అమెరికాలో ఒక గణతంత్ర్య రాజ్యము ఏర్పడినది. వలస ప్రజలు ఐరోపాలోని భూస్వామ్య అసమానతలను తొలగించుటలో విజయం సాధించిరి. ఐరోపాలోని విద్వత్సమాజాన్ని అనుసరించిన అనేక మంది స్వాతంత్ర్య ప్రకటన భాషను చూసిన తరువాత వారి ఆదర్శాల జీవితాశయం నెరవేరినట్లు భావించిరి. 1776 నాటి స్వాతంత్ర్య ప్రకటన “మానవులందరూ సమానంగా జన్మించిరి” అని పేర్కొనెను. అయితే, వాస్తవంగా పేద నల్లజాతి బానిసలు దీనికి అర్హులు కాలేదు. తరువాత శతాబ్దము పాటు అమెరికనులు బానిసత్వ నిషేధానికి ఒక అతి పెద్ద పౌర యుద్ధం చేయవలసి వచ్చెను.

1777 నాటికి దాదాపుగా అన్నీ వలస స్థావరాలు లిఖిత రాజ్యాంగాన్ని నిర్మించుకొన్నది. ఈ రాజ్యాంగాలు వ్యక్తిగత హక్కులు, పత్రికాస్వేచ్ఛ, మతస్వాతంత్ర్యానికి రక్షణ కల్పించినవి. ఖండాంతర సభ సమాఖ్య నిబంధనలను

9th_History_Telugu_Unit_9.indd 127 16-08-2019 15:51:10

కారన్‌వాలీస్: ఒక సంపన్న కుటుంబంలో జన్మించిన కారన్‌వాలిస్ ఇటన్ మరియు కేంబ్రిడ్జిలలో విద్యను అభ్యసించెను. ఇతడు 1757లో సైన్యంలో చేరెను. 1762లో అతని తండ్రి మరణానంతరం కారన్‌వాలీస్ ప్రభువుగా బ్రిటన్ ఎగువ సభ అయిన ప్రభువుల సభకు ఎన్నికయ్యెను. అమెరికా స్వాతంత్ర్య యుద్ధంలో ఇతని సైనిక చర్యలు అమోఘమైనవి. కొన్ని యుద్ధాలలో అమెరికా సైన్యాన్ని ఓడించినప్పటికీ, చివరికి ఇతడు తన సైన్యంతో యార్క్‌టౌన్ వద్ద లొంగిపోయెను. కారన్‌వాలీస్ ఈ ఓటమితో పనిలేకుండా తరువాత వచ్చిన ఆంగ్ల ప్రభుత్వాల విశ్వాసమును పొంది తన పనిని ఉత్సాహంతో కొనసాగించెను. 1786లో నైట్ అను బిరుదును పొంది, భారతదేశంలో తూర్పు ఇండియా వర్తక సంఘానికి గవర్నరు జనరల్‌గా నియమితులయ్యెను.



కారన్‌వాలీస్

రూపొందించుకొన్నది. చర్చీలు మరియు ప్రభుత్వాలు వేరుచేయబడినవి. థామస్ జెఫర్సన్ తన వర్జీనియా మత స్వాతంత్ర్య ప్రతిమలో మత స్వాతంత్ర్యాన్ని చొప్పించెను. తరువాత దీనిని అమెరికా రాజ్యాంగంలో పొందుపరిచిరి.

ఆంగ్లేయులకు వ్యతిరేకంగా వాషింగ్‌టన్ పక్షాన లాఫియట్ 1781లో యార్క్‌టౌన్ ముగింపు యుద్ధంలో పోరాడెను. తరువాత ఫ్రెంచి విప్లవకాలంలో ఫ్రెంచి జాతీయ రక్షణ వ్యవస్థలో సైన్యాధ్యక్షుడుగా సేవలు అందించెను. ఇతడు జెఫర్సన్ సహాయంతో రూపొందించిన పౌర మరియు మానవ హక్కుల ప్రకటనను 1789 ఆగష్టు 27న జాతీయ అసెంబ్లీ స్వీకరించెను.



లాఫియట్

II

9.2 ఫ్రెంచి విప్లవము

పరిచయం

ఫ్రెంచి విప్లవము 1789 సం॥లో ప్రారంభమైనది. ఫ్రాన్స్‌లో ప్రాచీన నిరంకుశ పరిపాలనకు (1789 విప్లవానికి పూర్వం ఫ్రాన్స్ నందు గల రాజకీయ మరియు సామాజిక వ్యవస్థలు) సుమారు 140 సంవత్సరాలు తిరుగలేని అధికారాన్ని చలాయించిరి. వర్సైల్స్ నందు 14వ, లూయీ నివశించే రాజభవనం అతని రాచరిక నిరంకుశత్వానికి గుర్తుగా మరియు ఫ్రాన్స్ గొప్పతనానికి ప్రతీకగా ఉండెను. అయితే 1789లో వేసవికాలంనాటికి అధికార పీఠం కదలడం ప్రారంభమైనది. 16వ లూయీ 1789 మే నెలలో ఎస్టేట్ జనరల్‌ను సమావేశపరచెను. దీనిలో మూడు వర్గాలు లేదా 'ఎస్టేట్స్' ప్రతినిధులు ఉండిరి. వారిని మతాధి పతులు (మతపరమైన విధులను నిర్వర్తించే స్త్రీ పురుషులు), ప్రభువులు మరియు సాధారణ ప్రజలు (న్యాయవాదులు ధనిక వర్తకులు, బ్యాంకువారు, వ్యాపారులు మరియు ధనిక భూయజమానులు) గా పిలిచేవారు. అయితే మూడవ వర్గానికి చెందిన సాధారణ ప్రజలు ప్రభువులను ప్రశ్నించడానికి కాని లేక రాజు ఆజ్ఞలను తిరస్కరించడానికి కాని వీలు లేదు. రాజు, వారినిసభ నుండి బహిష్కరించిన తరువాత వారు తమకు తాముగా ఒక జాతియ అసెంబ్లీని ప్రకటించు కొని 'టెన్నిస్ కోర్టులో' సమావేశమై రాజ్యాంగమును ప్రసాదించునంతవరకు నిష్క్రమించకూడదని ప్రమాణం చేసిరి. ఈ విధంగా ఫ్రాన్స్‌లో 1789 సం॥ ఫ్రెంచి విప్లవము ప్రారంభమయ్యెను.



టెన్నిస్ కోర్టు ప్రమాణము

ఫ్రెంచి విప్లవం ప్రారంభానికి కారణాలు

రాజకీయ కారణాలు

14వ లూయీ ముని మనుమడు 15వ లూయీ అధికారాన్ని చేపట్టి యాభైతొమ్మిది సంవత్సరాలు పరిపాలించెను. ఇతడు చట్టము కంటే రాజు ఉన్నతుడు కాదని, ఆంగ్లేయ విప్లవములో మరణదండన పొందిన మొదటి చార్లెస్‌ను చూసికూడా పాఠము నేర్చుకోలేదు. 1774లో ఇతని మనవడు 16వ లూయీ రాజ్యానికి వచ్చెను. ఇతడు పూర్తిగా తన భార్య మేరీ ఆంటోయినేట్ పై పూర్తిగా ప్రభావితుడైవుండెను. వీరు రాజు దైవాంశసంభూతుడు అను సిద్ధాంతమును నమ్మిరి. ఈ సిద్ధాంతము ప్రకారము రాజు భూమిపై దేవునికి ప్రతినిధి, అతని చర్యలన్నియూ

9th_History_Telugu_Unit_9.indd 128 16-08-2019 15:51:10

దేవునికి మాత్రమే జవాబుదారి కానీ, ఇతరులు ఎవ్వరికి కాదు. రాజు, రాణి ఇరువరిని ప్రజలు అసహ్యించు కొనిరి.

ఆర్థిక కారణాలు

ఫ్రెంచి విప్లవము వలన ఫ్రాన్స్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. సప్తవర్షయుద్ధములో పాల్గొని పరాజయం పొందిన ఫ్రాన్స్ ఖజానా ఖాళీ అయ్యెను. అమెరికా స్వాతంత్ర్య యుద్ధంలో పాలుపంచుకొన్న ఫ్రాన్స్ ఆర్థిక పరిస్థితి దుర్భరంగా తయారైంది. పేదరికంతో నలిగిపోయిన సాధారణ ప్రజలకు వ్యతిరేకంగా వర్సైల్స్ రాజ దర్బారులో రాజులు మరియు ప్రభువులు విలాసవంతమైన జీవితాన్ని గడిపిరి. ఇది సాధారణ ప్రజలను 18వ శతాబ్దంనాటి ఫ్రెంచి తత్వవేత్తల సరికొత్త భావనల వైపు మళ్ళించింది. రాజు యొక్క ఆర్థిక మంత్రులు టర్గాట్, నెక్కర్, కలోనే మరియు బ్రియెన్ ఒకరి తరువాత ఒకరు రాజ్య దుబారా ఖర్చును మరియు మొదటి రెండు ఎస్టేట్లు ప్రభువులు మరియు మతాధిపతుల పన్నులను తగ్గించమని సూచించిరి. వారి సలహాలను గౌరవించకపోవడమే కాకుండా వారిని పదవుల నుండి తొలగించెను. ప్రభుత్వానికి అవసరమయ్యే వనరులను సమీకరించడానికి పెద్ద మొత్తంలో అప్పులు చేయడంతో పెద్ద ఆర్థిక లోటు ఏర్పడింది. ఆదాయంలో సుమారుగా సగభాగం ఋణాలపై వడ్డీల చెల్లింపుకు సరిపోయేవి. ఈ పరిస్థితుల్లో ఫ్రెంచి రాజు 16వ లూయీ ప్రభువులు, మతాధిపతులు, సాధారణ ప్రజలు కూడిన ఎస్టేట్ జనరలును సమావేశపరిచెను.


16వ లూయీ

సామాజిక కారణాలు

వరుసగా ఏర్పడిన కరువుల వలన అప్పటికే రైతులు పరిస్థితి కడు దయనీయంగా ఉండినది. దీని ఫలితంగా రొట్టె ధరలు విపరీతంగా పెరిగినది. గ్రామీణ రైతులు మరియు కూలీలు పట్టణాలలోని కార్మీకులు ధుర్భర పరిస్థితులను ఎదుర్కొనిరి. 16వ లూయీ పరిపాలన ప్రారంభంలో ఆకలి అల్లర్లు ప్రారంభమైనది. తరువాత వీరితోపాటు కొత్తగా రైతులు వచ్చిచేరిరి. పెద్ద సంఖ్యలో ప్రజలు యాచకులుగా మారిరి. 1777 నాటికి ఫ్రాన్స్ నందు సుమారు 11లక్షల మంది యాచకులు ఉన్నట్లు అధికారికంగా ప్రకటించిరి. రైతులు ఆహారం కొరకు అలమటించడం కాకుండా భూమికోసం కూడా ఆకలితో ఎదురుచూసిరి. వారు ప్రత్యేక సదుపాయాలను, ప్రత్యేకించి పన్నుల మినహాయింపు పొందిన ప్రభువులు మరియు మతాధిపతులను ద్వేషించిరి.

ఫ్రాన్సులో మతాధిపతులు సుమారు 130,000 సంఖ్యతో అల్పసంఖ్యాక వర్గంగా ఉన్నప్పటికీ ఉన్నతస్థానమును పొందియుండిరి. వారు టితే (వార్షిక ఉత్పత్తిలో పదవ వంతు) ను సాధారణ ప్రజలనుండి వసూలు చేసిరి. ప్రభువులు కూడా సుమారు 110,000 సంఖ్యతో అల్పసంఖ్యాక వర్గము ఉన్నప్పటికీ భూయజమానులుగా భూస్వామ్య హక్కులను అనుభవించు చుండిరి. వారి భూములను రైతులు దున్ని సాగుచేసేవారు. రైతులు ఉత్పత్తి చేసిన పంటలను భూస్వాములకు చెందిన మిల్లులలోనే పంట నూర్పిడి చేయవలసిఉండెను. 'కత్తిపట్టిన ప్రభువులు'గా పిలువబడిన వంశపారంపర్య సాంప్రదాయ ప్రభువులు వేటాడే హక్కులును అనుభవించుచుండిరి. వారు పురోగతి చెందుతున్న మధ్య తరగతి (బూర్జువా వర్గం) లేదా కొత్త ప్రభువుల వర్గాలను వ్యతిరేకించిరి. ఈ వర్గాలు రాజు వద్ద తమ సేవల హోదాను సుస్థిరపరుచుకోవడమే దీనికి కారణము. ఈ ప్రభువులను వేషధారణ ప్రభువులుగా సంభోదించిరి.

మధ్యతరగతి వర్గము మరియు రైతులు కలసి మూడవ ఎస్టేట్ గా ఏర్పడినది. మూడవ ఎస్టేట్‌లో బూర్జువా వర్గము (పెట్టుబడిదారి వర్గము) పరిమితి సంఖ్యలో ఉండగా రైతు ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో ఉండిరి. రైతులు ప్రభుత్వానికి టైల్లే (భూమిశిస్తు), గాబెల్లే (ఉప్పు పన్ను) వంటి పన్నులను చెల్లించడమే కాక ప్రభుత్వ రహదారుల నిర్మాణానికి అవసరమైన కూలీలుగా ఉచితం సేవలు (కార్వీ) అందించిరి. ప్రభుత్వం, ప్రభువులు మరియు మతాధిపతుల కొర్కెల భారాన్ని భరించలేక రైతులు భవిష్యత్తుపై నిరాశచెంది ఆకలితో అలమటించి మరణించిరి.

ఫ్రెంచి తత్వవేత్తల ప్రేరణ

18వ శతాబ్దంలో ఫ్రాన్సు నందు అనేక మంది, సుప్రసిద్ధులైన మేధావులు మరియు రచయితలు ఉండిరి. ప్రసిద్ధ హేతువాద మరియు శాస్త్రీయ రచయిత వాల్టేర్ (1694-1778) వీరిలో ముఖ్యులు. ఇతనిని ఖైదుచేసి బహిష్కరించినప్పుడు జెనీవా సమీపంలోని ఫెర్నె వద్ద నివశించెను. వాల్టేర్,మాంటె స్క్యూ మరియు రూసో అప్పటి ఫ్రాన్సులోని పరిస్థితులపై విమర్శలు చేసిరి. క్రియాశీలా మరియు పుంఖాను పుంఖాలుగా వ్రాసే రచయిత అయిన వాల్టేర్ చర్చిలపై తీవ్రమైన విమర్శనాదాడి చేసెను. ఇతని సుప్రసిద్ధరచన 'కాన్‌డైడ్'. అతని ప్రసిద్ధ


మాంటెస్క్యూ

9th_History_Telugu_Unit_9.indd 129 16-08-2019 15:51:10

ఉదహరింపు" ఎవరైతే మూఢత్వంపై మీకు నమ్మకాన్ని కలిగిస్తారో వారు మిమ్మల్ని దుర్మార్గాలకు పాల్పడునట్లు చేస్తారు". అతను ఒకానొక సారి "మీరు చెప్పే దానిని నేను నిరాకరించవచ్చు,కానీ నేను చెప్పేవి మీ హక్కులును కాపాడుతుంది".

వాల్టేర్ సమకాలీకుడు మరియు ఇతని కంటే చిన్నవాడైన జీన్ జాక్వెస్ రూసో (1712–78) మరొక సుప్రసిద్ధరచయిత. ఇతని రాజకీయ సిద్ధాంతాలు ప్రజల మనస్సులలో కొత్త భావాలను మరియు సంకల్పాన్ని యేర్పరచినది. ఇతడు తన సుప్రసిద్ధ గ్రంథం 'సోషల్ కాంట్రాక్ట్' నందు "మానవులు స్వేచ్ఛగా జన్మించారు.కానీ ఎల్లప్పుడూ సంకెళ్ళలో బంధింపబడి ఉన్నారు" అని పేర్కొనెను. "ప్రజల అభీష్టానికి మద్దతును యిచ్చే విధంగానే చట్టాలు కట్టబడి వుండాలి" అని ఇతడు వాదించెను.


వాల్టేర్

ది పర్షియన్ లెటర్స్ మరియు ది స్పిరిట్ ఆఫ్‌లాస్' గ్రంథాలను రచించిన మాంటెస్క్యూ (1689–1755) కూడా స్వేచ్ఛను గురించి సమర్థించెను. ఇతడు అధికార వికేంద్రకరణ సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చెను. ప్రభుత్వంలోని మూడు శాఖలు; శాసననిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ ల అధికారం వేర్వేరుగా ఉన్నప్పుడే ప్రభుత్వం వ్యక్తిగత స్వేచ్ఛను కాపాడగలదు. వీటిలో ఏదేని ఒక శాఖ అధికార హద్దును దాటినప్పుడు మిగిలిన శాఖలు అవసరమైన అభ్యంతరాలను వ్యక్తం చేసి సమతుల్యం చేస్తాయి.

అదేకాలంలో పారీస్ నందు వెలువడిన విజ్ఞాన సర్వశ్వం నందు డిదేరాట్ మరియు జీన్–ధ–అలెమ్‌బెర్ట్ రచించిన అనేక వ్యాసాలు ముద్రించబడినవి. ఈ మేధావులు మత విద్వేషాన్ని, రాజకీయ, మరియు సాంఘీక అసాధారణ అధికారాల్ని వ్యతిరేకించి, పెద్దసంఖ్యలో గల సాధారణ ప్రజలను దీనిపై ఆలోచింపచేసి పోరాటంలో పాల్గొనుటకు ప్రేరణ కలిగించి విజయం సాధించెను.


రూసో

అమెరికా స్వాతంత్ర్య యుద్ధము

1776 లో ప్రారంభమైన అమెరికా విప్లవము అమెరికా గణతంత్ర రాజ్య స్థాపనతో ముగిసింది. ఈ విప్లవము ఫ్రెంచి విప్లవానికి స్ఫూర్తిని కలిగించి ప్రతి రూపంగా నిలిచింది. అమెరికా స్వాతంత్ర్య యుద్ధానికి మద్దతునిస్తూ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా యుద్ధంలో పాల్గొన్న ఫ్రెంచివారికి ప్రత్యక్షంగా రెండు రకాల నష్టాలు కలిగినది. ఒకటి; ఇది ఫ్రెంచి ఖజానాకు భారీనష్టాన్ని మిగల్చగా, రెండవది అమెరికా స్వాతంత్ర్య యుద్ధంలో పాల్గొన్న లాఫయెట్టే వంటి వారు ప్రజాస్వామ్య సిద్ధాంతాలతో వెనుకకు వచ్చి ఫ్రెంచి విప్లవములో ప్రముఖ పాత్రను పోషించిరి.

ఫ్రెంచి విప్లవ గమనం

బాస్టిల్ పతనము

రాజు సామాన్య ప్రతినిధులను బహిష్కరించిన తరువాత వారు టెన్నిస్ కోర్టులో సమావేశమై తమ సమస్యలకు పరిష్కారం లభించునంత వరకు అక్కడి నుండి కదలకూడదని ప్రమాణం చేయడంలో రాజుకు ఆపత్కాలం ప్రారంభమయ్యెను. రాజు సైన్యాన్ని ఉపయోగించడానికి ప్రయత్నించగా సొంత సైనికులే అతని ఆజ్ఞను ధిక్కరించిరి. ఆప్పుడు లూయీ విదేశీ సైనిక దళాన్ని రప్పించి సొంత ప్రజలపై కాల్పులు జరిపించెను. ఆగ్రహించిన ప్రజలు 1789 జూలై 14న పారిస్‌లో తిరుగుబాటు చేసిరి. వారు బాస్టిల్ జైలును ధ్వంసంచేసి ఖైదీలందరిని విడుదల చేసిరి. బాస్టిల్ పతనము విప్లవము నందు మొదటి గొప్ప మలుపుగా నిలిచెను. ఈనాటికి కూడా జూలై 14ను ఫ్రాన్స్ జాతీయ దినోత్సవంగా జరుపుకొంటున్నది. వెనువెంటనే దేశవ్యాప్తంగా జరిగిన అనేక గొప్పపోరాటాలు జాతీయ అసెంబ్లీకి త్వరగా చర్యలు చేపట్టే ధైర్యాన్ని కల్పించినది.

జాతీయ సభ

మితవాద స్వేచ్ఛావాదులును కలిగియున్న ఈ సభ ఇంగ్లాండు మరియు అమెరికా రాజ్యాంగ స్వరూపం వలె ఉండాలని ఆకాంక్షించిరి. వారి నాయకుడు "మిరాబు". ఈ సభను మధ్యతరగతి వర్గాలు నియంత్రించినవి. రైతులు మరియు సాధారణ ప్రజలకు దీనిలో ప్రాతినిధ్యము


బాస్టిల్ పతనము

9th_History_Telugu_Unit_9.indd 130 16-08-2019 15:51:10

లేకుండెను. జాతీయ సభ బానిసత్వాన్ని, భూస్వామ్య ప్రత్యేక వసతులును, ప్రభువులు మరియు మతాధిపతులకు మినహాయింపును ఇచ్చిన పన్నులు, బిరుదులు మరియు భూస్వామ్య న్యాయస్థానాలను రద్దుపరిచెను. ఈ సభ తరువాత మానవ హక్కులు మరియు పౌరహక్కుల ప్రకటనను ఆమోదించెను.

అమెరికా స్వాతంత్ర్య ప్రకటన నుండి ఈ భావాన్ని తీసుకొనిరి. అయితే అమెరికా ప్రకటన చిన్నదిగా నుండగా, ఫ్రెంచి ప్రకటన సుధీర్ఘంగానున్నది. మానవ హక్కులలో స్వేచ్ఛ, సమానత్వం సంతోషంతో కూడిన హక్కులుగా భరోసా కల్పించాలి. జాతీయ సభ ఇతర అనేక సంస్కరణలను తీసుకు వచ్చింది. చర్చీలకు చెందిన అపరిమిత ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది. 80 విభాగాలతో కూడిన ఒక సరికొత్త ఫ్రాన్స్ తీర్చిదిద్దబడినది. ప్రాచీన భూస్వామ్య న్యాయస్థానములను తొలగించి చక్కటి న్యాయస్థానాలను స్థాపించిరి.

వర్సైల్స్ వైపు పయనం

పారిస్ నగరంలో విపరీతంగా పెరిగిన ఆహార(రొట్టె) ధరలు సమస్యను తీవ్రతరం చేసింది. తిరుగుబాటు దారులు విరుచుకు పడిరి. పారిస్ మహిళలు వర్సైల్స్ వైపు పయనించిరొట్టెను అందించమని రాజును డిమాండు చేసిరి. ప్రజలు ఆగ్రహావేశాలతో ఊగిపోయిరి. ప్రజలందరూ రొట్టలందించమని కోరిరి. రాజుతో బాటు రాజకుటుంబాన్ని కూడా ప్రజలు చుట్టు ముట్టిరి. వారు తమతోపాటు రాజు మరియు రాజకుటుంబాన్ని కూడా పారిస్ నగరమునకు రమ్మని ఒత్తిడి చేసిరి.



వర్సైల్స్ వైపు పయనం



మిరాబు

మానవ మరియు పౌరహక్కుల ప్రకటన:– ఈ ప్రకటనను ఫాయెట్, థామస్ జఫర్సన్ మరియు మిరాబు రూపొందించిరి. సహజ సూత్రం ప్రకారం మానవ సహజ ధర్మాన్ని అనుసరించి కొన్ని హక్కులు సిద్ధించినవి. ఈ మానవ హక్కులు విశ్వవ్యాప్తమైనవి. ఇవి అన్ని సమయాలలో అన్ని ప్రాంతాలలో చెల్లుబాటు అవుతాయి. జాగృతి తత్త్వవేత్తల ప్రేరణతో ఫ్రెంచి విప్లవ విలువల అధారంగా ఒక సంయుక్త ప్రకటన చేయబడింది. ఇది ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మరియు ప్రజాసామ్య పురోభివృద్ధిపై పెను ప్రభావాన్ని చూపింది.

వెర్సీస్‌కు పారిపోవుట

రాజు పిరిస్థితి క్రమంగా అదుపు తప్పింది. జాతీయ సభ అమోదించిన చట్టాలను ఇతడు ఎదుర్కొనలేక పోయెను. ఇతడు పారిస్‌ను వదలి పారిపోవుటకు ప్రయత్నించెను. రాజు ఒక నౌకరు వేషధారణతో తన కుటుంబంతో కలిసి సరిహద్దు పట్టణం వెరీస్‌కు తప్పించుకొని పారిపోయెను. అయితే అక్కడ ఇతనిని ఒక తపాలా ఉద్యోగి గుర్తించెను. ఇతనిని దేశ రక్షణ దళాలు ఖైదు చేసి పారిస్ తీసుకు వచ్చిరి. అప్పటినుండి ఇతడు పారిస్ నగరంలో చెరసాలలో బంధీగా ఉండెను.

జిరోన్డియన్లు మరియు జాకోబిన్లు

విప్లవము ప్రారంభ రోజులలో అనేక పార్టీలు మరియు గ్రూపులు అధికారం హస్తగతం చేసుకోవడానికి పోరాటంచేసాయి. అప్పటికి కొంతమంది ప్రభుభక్తులు 16వ లూయీని తిరుగులేని రాజుగా పునఃప్రతిష్టించాలని భావించాయి. మితవాద స్వేచ్ఛావాదులు రాజును పరిమిత అధికారాలతో చక్రవర్తిగా ఉంచాలని భావించిరి. వీరు తమను జిరోన్డియన్ పక్షాలుగా పిలుచుకొనిరి. విదేశాలలో ప్రత్యేకించి ఇంగ్లాండునందు, ఫ్రెంచి విప్లవముకాలంలో పారిపోయివచ్చి స్థిరపడిన ఫ్రెంచి ప్రభువుల వర్గము నిరంతరం దీనికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుచుండిరి. ఐరోపాలో గల రాజులు మరియు చక్రవర్తులు అందరు ఈ ఆకస్మిక ప్రజావిప్లవానికి భయపడి ఫ్రెంచి విప్లవానికి వ్యతిరేకంగా గుమిగూడిరి.

9th_History_Telugu_Unit_9.indd 131 16-08-2019 15:51:10

1791 నాటి రాజ్యాంగం


మారట్

1791 సెప్టంబరులో జాతీయసభ మొదటి రాజ్యాంగాన్ని రూపొందించింది. ఇది రాజ్యాంగ రాచరికానికి అవకాశం కల్పించింది. శాసన నిర్మాణ శాఖ 750 మంది సభ్యులతో కూడిన ఒకే సభగా యేర్పడినది. కొంత మొత్తంలో ఆస్తులను కలిగియున్న వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించబడినది. రాజు కార్యనిర్వాహక అధిపతిగా కొనసాగినప్పటికీ ఇతని అధికారాలు మాత్రము పరిమితం చేయబడినది. బాస్టిల్ సంఘటనలో కోపోద్రేకులైన సాధారణ ప్రజలకు జరిగిన పరిణామాలతో భ్రమలు తొలిగిపోయినవి. వారి కోపోద్రేకము మరొక విప్లవ శక్తిగా వెలుపలికి వచ్చినది. ఇదియే పారిస్ కమ్యూన్. ఇది ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను కొనసాగించెను. ఈ కమ్యూన్ జాతీయ సభకు వ్యతిరేకంగా మితవాద మధ్యతరగతి వర్గాలుగా రూపుదిద్దుకొనెను.

ప్రవాసులు మరియు విప్లవ యుద్ధము

1792 ఆగష్టులో రాజ ప్రాసాదంపై దాడికి ఆజ్ఞాపించిరి. రాజు ఎప్పుడైతే తన స్విస్ రక్షకభటులకు కాల్పులు జరపమని ఆజ్ఞాపించెనో అతనిని పదవి నుంచి తొలగించి చివరికి చెరసాలలో బంధించిరి. స్విస్‌భటులు చెపట్టిన కాల్పులలో అనేకమంది ప్రాణాలు కోల్పోగా కోపంతో రగిలిపోయిన ఫారిస్ ప్రజలు మారట్ నాయకత్వంలో రాజు మద్దతు దారులను వేటాడిరి. సెప్టంబరు 2వ తేది నుండి 3రోజులు లోపలే సుమారు 1500 మంది అనుమానిత వ్యతిరేకులను చెరసాలలో పెట్టిరి. విచారణ తరువాత వారికి మరణదండన విధించిరి. ఈ సంఘటనను "సెప్టంబర్ మారణకాండ" అని పిలిచిరి. సెప్టంబరు నెలలోనే ఫ్రెంచి సేనలు ఆస్ట్రియా మరియు ప్రష్యాసేనలపై వాల్మీయుద్ధంలో మొదటి విజయాన్ని సాధించెను. ఇది విప్లవాన్ని కాపాడినది. 1792 సెప్టంబరు 21న జాతీయసభ సమావేశమైనది.

జాతీయసభ మరియు భీతావహ పాలన జూన్ 1793–జూలై 1794

జాతీయ సభ చేపట్టిన మొదటిచర్య గణతంత్ర్య రాజ్య ఏర్పాటు ప్రకటన. 16వ లూయీపై వెంటనే విచారణ చేపట్టి అతనికి మరణదండన విధించిరి. అతనికి శిరచ్ఛేదక యంత్రం (గిలోటైన్) ద్వారా శిరచ్ఛేదనం చేసిరి. శిరచ్ఛేదనం అమలుచేసిన వెంటనే విప్లవకాల గొప్పనాయకుడు డాంటన్ సమావేశమైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఇతర ఐరోపా రాజులకు బహిరంగంగా సవాలు విసెరెను. కొత్త గణతంత్ర ఫ్రాన్స్ తప్పని సరిగా సైన్యంలో చేరాలనే నిబంధనను విధించి, తద్వారా బలమైన సైన్యాన్ని ఏర్పరిచెను. గణతంత్ర ఫ్రాన్స్ ప్రత్యేకించి ఆస్ట్రియా, ప్రష్యా తరువాత ఇంగ్లాండుతో యుద్ధాలలో తలమునకలయ్యెను. దీని ఫలితంగా స్థానిక సామాజిక సమస్యలను పరిష్కరించుటకు అవకాశము లేకుండా పోయెను.

ప్రాచీన రాజ్య పాలనను పూర్తిగా సాగనంపే ప్రయత్నంలో జాతీయ సభ ఫ్రాన్స్ కొరకు ఒక కొత్త గణతంత్ర క్యాలెండర్‌ను రూపొందించెను. పాత క్యాలెండర్‌లోని మత సంబంధిత పేర్లన్నింటిని తొలగించిరి. వారానికి పదిరోజుల విధానాన్ని అనుసరించిరి. ఈ లౌకిక క్యాలెండర్‌లో సంవత్సరానికి 12 నెలలుగా చూపి వాటికి ప్రకృతి మూలకాల పేర్లను పెట్టిరి. క్రైస్తవ సన్యాసులు రోజు పేర్లు మరియు క్రైస్తవ పండుగల పేర్లను తొలగించి, ప్రతి రోజుకి విత్తనం, వృక్షం, పుష్పం, ఫలం, జంతువు లేదా వస్తువుల పేర్లను పెట్టిరి. (గణతంత్ర క్యాలెండర్‌ను నెపోలియన్ 1806 జనవరి 1న రద్దుపరిచెను.) ఆచరణలో ఉన్న కొలతల విధానాన్ని తొలగించి మెట్రిక్ పద్ధతి ఆధారితమైన కిలోగ్రాం మరియు మీటరు విధానాన్ని ప్రవేశ పెట్టిరి.

1793 సెప్టంబరులో సభ 'అనుమానిత చట్టాన్ని' అమలు చేసి, తిరుగుబాటును వ్యతిరేకించే అనుమానిత వ్యక్తులను ఖైదు చేయు అధికారాన్ని కల్పించెను. ఒక నెలకు తరువాత 22 మంది గిరోడియన్ ప్రతినిధులను విప్లవ న్యాయస్థానం విచారణ జరిపి వారికి మరణ దండన విధించెను. ఈ విధంగా 'భీతావహ పాలన' ప్రారంభమయ్యెను.

డాంటన్, హెర్బర్ట్, రాబిస్పియర్ జాతీయసభలో ప్రముఖ నాయకులుగా ఆవిర్భవించిరి. అయినప్పటికీ అనేక విషయాలలో వారి మధ్య భేదాభిప్రాయాలుండెను. రాబిస్పియర్ ప్రజాభద్రత కమిటినీ తన ఆధీనంలో ఉంచుకొని తన శత్రువులందరిని తొలగించెను. సైన్యంలో తప్పనిసరిగా చేరవలెననే నిబంధనము రైతులు అంగీకరించిక వెండీవద్ద ఒక పెద్ద రైతు పోరాటాన్ని ప్రారంభించిరి.


డాంటన్

అతిక్రూరంగ వెండీ తిరుగుబాటు అణచి వేయబడెను. క్రైస్తవానికి వ్యతిరేకంగా ఒక బలమైన ఉద్యయం ప్రారంభమయ్యెను. ఈ ఉద్యమ మద్దతుదారులు మేధోసంపత్తిని అనుసరించాలని ప్రతిపాదించిరి. పారిస్‌లోని

9th_History_Telugu_Unit_9.indd 132 16-08-2019 15:51:10

నోట్రేడ్యామ్ క్రైస్తవ ఆలయంలో స్వేచ్ఛా మరియు మేధో సంపత్తిపై గొప్పఉత్సవాన్ని నిర్వహించిరి. అయితే మత విధానాల సంరక్షకుడైన రాబిస్పియర్ మరియు అతని సహచరుడు డాంటన్ ఈ ఉత్సవాన్ని ఆంగీకరించలేదు. ఉత్సవాన్ని నిర్వహించిన హెర్బర్ట్ అతని మద్దతు దారులను శిరచ్ఛేదనమునకు (గిలోటిన్) పంపిరి. ఇది జాకోబిన్ పార్టీలో మొదటి విభజనకు కారణమయ్యెను.

అనేక మంది ప్రజలను శిరచ్ఛేదనమునకు పంపిన రాబిస్పియర్‌కు వ్యతిరేకంగా డాంటన్ మరియు ఇతరులు ఎదిరించిరి. అయితే వారిని కూడా హతమార్చిరి. శత్రువులచే చుట్టుముట్టబడి పూర్తిగా ప్రజల ఆధీనములోకి వచ్చిన వెంటనే, రాబిస్పియర్ మరియు అతని అనుచరులు భయానక పరిస్థితులను తీవ్రతరం చేసిరి.

తప్పుడు సమాచారములను వ్యాప్తిచేయుట ద్వారా ప్రజలను విడగొట్టుట లేదా పురిగొల్పుట వంటి వాటిని అనుమానిత చట్టం శిక్షాపరమైన నేరంగా పరిగణించింది. ఈ చట్టం క్రింద పెద్ద సంఖ్యలో ప్రజలు విచారణను ఎదుర్కొని మరణశిక్షను పొందిరి. ఈ భయానక పరిస్థితులు 46రోజులు కొనసాగెను. 1794 జూలై 27న జాతీయ సభ హఠాత్తుగా రాబిస్పియర్ మరియు అతని మద్దతు దారులను వ్యతిరేకించెను. మరుసటి దినమే రాబిస్పియర్ ను శిరచ్ఛేదనము (గిలోటైన్) చేసిరి.



రాబిస్పియర్



గిలోటైన్

రాబిస్పియర్ పతనంతో భీతావహపాలన అంతమయ్యెను. రాబిస్పియర్ ఒక నిజాయితీపరుడు, దేశభక్తిగలవాడు మరియు సమగ్రతా భావం కలిగిన వాడైనప్పటికీ అనేక మంది తన సహచరులను శిరచ్ఛేదనం (గిలోటైన్) కు గురిచేసి ఒక నిరంకుశుడుగా ఖ్యాతిపొందెను. 1795 అక్టోబరులో జాతీయ సభ విచ్ఛిన్నమై 5మంది సభ్యుల డైరెక్టరీ అధికారాన్ని చేపెట్టెను.



అధినేతగా నెపోలియన్

కొంత కాలంపాటే కొనసాగిన డైరెక్టరీ స్థానాన్ని కాన్సులేట్ భర్తిచేసెను. దీనికి నెపోలియన్ మొదటి అధినేత అయ్యెను. ఈ కాన్సులేట్‌ని నెపోలియన్ బోనాపార్టె రద్దుచేసి, తరువాత తనను ఫ్రాన్స్ చక్రవర్తిగా ప్రకటించు కొనెను. ఈ విధంగా విప్లవము విఫలమై, ఆదర్శవాదుల కలలు చెదిరిపోయి పేద ప్రజల ఆశలు అడియాశలు అయ్యెను. ఇప్పటికీ గణతంత్ర భావాలు మరియు స్వేచ్ఛ, సమానత్వము, సౌభ్రాతృత్వ సిద్ధాంతములు కొనసాగుతూ దాని ఔన్నత్యము రాబోవుతరాలకు చాటిచెప్పుచున్నది.

ఫ్రెంచి విప్లవ ప్రభావం

ఫ్రెంచి విప్లవము అనేక శాశ్వతమైన ఫలితాలను మిగిల్చింది. ఇది ఫ్రాన్స్‌లో నిరంకుశ రాచరిక విధానాన్ని అంతంచేసింది. భూస్వాముల అసాధారణ అధికారములను రద్దుపరచి, మతాధిపతుల అధికారానికి కళ్ళెం వేసింది. ఈ విప్లవము వివిధ వర్గాల ప్రజలను ఐక్యతపరచి, ప్రభుత్వ అధికారాన్ని పెంపొందించుటకు మార్గాన్ని ఏర్పరచినది. ఇది జాతీయ భావాన్ని పెంపొందించి మధ్యతరగతి వర్గం ఆవిర్భావానికి దారి చూపింది.

ఈ విప్లవము ప్రజాసార్వభౌమాధికార సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చి, ఐరోపాలో స్వేచ్ఛారాజ్యాంగ ప్రభుత్వాల ఆవిర్భావానికి పునాది వేసింది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రపంచమంతటా స్వేచ్ఛను ప్రేమించే ప్రజలకు తారకమంత్రంగా మారింది. ఈ విప్లవము తరువాతి కాలంలో ఐరోపా మరియు ఇతర ప్రాంతాల్లో రాజాకీయ ఉద్యమాలకు స్ఫూర్తిని కలిగించి స్వేచ్ఛా ప్రజాస్వామ్యస్థాపనకు మార్గదర్శకంగా నిలిచింది.

9th_History_Telugu_Unit_9.indd 133 16-08-2019 15:51:11

సారాంశము

I అమెరికా స్వాతంత్ర్య యుద్ధము

- అమెరికా ఆవిష్కరణ ఐరోపా వలస స్థావరాల స్థాపనకు మేల్కొలుపు కలిగించినది. ఇతర ఐరోపా రాజ్యాలపై విజయాన్ని సాధించిన బ్రిటన్ 13 వలస స్థావరాలను తమ అధీనంలోనికి తెచ్చుటను వివరించబడినది.
- పన్నుల భారము మరియు వలస స్థావరాలను దోపిడి చేసే ఇంగ్లాండు విధానాలు,వలస స్థావరాల స్వయం ప్రతిపత్తి మరియు స్వాతంత్ర్యాన్ని లేకుండా చేయుట చర్చించబడినది.
- "ప్రాతినిధ్యము లేనిదే పన్నుల చెల్లింపు లేదు" అనే వలస ప్రజల ప్రకటనకు ఆంగ్లేయులు వలసలపై యుద్ధాన్ని ప్రకటించడాన్ని వివరించబడినది.
- తేయాకు దిగుమతికి వ్యతిరేకంగా వలస ప్రజలు చేపట్టిన నిరసన, బోస్టన్ విప్లవం ఊపందుకొని అమెరికా స్వాతంత్ర్య యుద్ధం ప్రారంభానికి దారి తీసింది.
- వలస స్థావరాలకు మరియు బ్రిటీష్ సేనలకు మధ్య జరిగిన లెగ్జింగ్‌టన్, బంకర్‌హిల్, యార్క్‌టౌన్ వంటి ముఖ్యమైన యుద్ధాలు ప్రముఖంగా ప్రస్తావించబడినవి.
- 1744 లో సమావేశమైన ఖండాంతర సభ అమెరికన్ల హక్కుల ప్రకటనను స్వీకరించింది దీనితో బాటు రెండవ ఖండాంతర సభ జార్జ్ వాషింగ్‌టన్‌కు అప్పగించిన సైన్యాధ్యక్ష పదవి గురించి వివరించబడింది.
- బ్రిటీష్ సేనల సైన్యాధ్యక్షుడు కారన్ వాలీస్ ప్రభువు లొంగిపోవుట, 1783లో పారిస్ సంధిపై సంతకం చేయుట, అది అమెరికా సంయుక్త రాష్ట్రాల స్వాతంత్ర్యాన్ని గుర్తించుట విపులీకరించబడినది.

II ఫ్రెంచి విప్లవము

- 16వ లూయీ ఎస్టేట్ జనరల్‌ను సమావేశ పరచడంతో ఫ్రెంచ్ విప్లవం ప్రారంభానికి నాంది పలికినది.
- విశేష అధికారాలను కలిగి ఉన్న ప్రభువులు మరియు మతాధిపతులకు పూర్తి వ్యతిరేకంగా మూడవ ఎస్టేట్‌గా ఏర్పడిన రైతులు, వృత్తిపనివారు మరియు ఇతర వర్గాల సామాన్యుల పరిస్థితి కడు దయనీయంగా ఉండినది.
- అప్రతిష్ట పాలైన రాచరికానికి వ్యతిరేకంగా విప్లవకారులు తిరుగుబాటు చేయడానికి ప్రేరణను మరియు జాగృతిని కల్పించుటకు ఫ్రెంచి తత్వవేత్తల పాత్ర ప్రముఖంగా ప్రస్తాదించబడినది.
- మూడవ ఎస్టేట్ సభ్యుల టెన్నిస్ కోర్టు ప్రమాణం తర్వాత సంభవించిన బాస్టిల్ కోట ముట్టడి మరియు వర్సైల్స్‌కు స్త్రీలు చేపట్టిన చారిత్రకయాత్ర వంటి సంఘటనలు వివరించబడినవి.
- జాతీయ సభ రాబిస్పియర్‌కు వ్యతిరేకంగా తిరగబడి అతనికి శిరచ్ఛేదనమును (గిలోటైన్) విధించుట వివరించబడినది.
- డైరెక్టరీ ఏర్పాటు చేయుట తదనంతరం కాన్సులేట్ ఏర్పడి నెపోలియన్ బోనాపార్టె అధికారాన్ని హస్తగతం చేసుకొనుట, తరువాత అతడు తనకు తానే ఫ్రాన్సు చక్రవర్తిగా ప్రకటించుకొనుట వివరించబడినవి.
- నెపోలియన్ పురోగమనంతో విప్లవం అంతమైనప్పటికీ విప్లవ ఆదర్శాలైన 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' కొనసాగి ఐరోపా మరియు ఇతర ప్రాంతాలలో ఏర్పడిన రాజకీయ ఉద్యమాలకు స్ఫూర్తిని కలగించి,స్వేచ్ఛా ప్రజాస్వామ్య ఆవిర్భావానికి పునాదులను వేసినది.

కాలమానము

5 మే 1789	ఎస్టేట్ జనరల్ సమావేశం
17 జూన్ 1789	మూడవ ఎస్టేట్ జాతీయ సభగా ఏర్పడుట
20 జూన్ 1789	టెన్నిస్ కోర్టు ప్రమాణము
9 జూలై 1789	జాతీయ సభ రాజ్యాంగ సభగా మారుట.

9th_History_Telugu_Unit_9.indd 134 16-08-2019 15:51:11

14 జూలై 1789	బాస్టిల్ కోట ముట్టడి
27 ఆగష్టు 1789	మానవ మరియు పౌర హక్కుల ప్రకటన
5 & 6, అక్టోబరు 1789	పారిస్ జన సందోహం వర్సైల్స్ వైపు కదులుట
20 & 21, జూన్ 1790	రాజు వెర్సీస్‌కు పారిపోవుట
10 ఆగస్టు 1792	జాతీయ సభ సమావేశం
2 & 3, సెప్టంబరు 1792	సెప్టంబరు మారణకాండ
21 జనవరి 1793	16వ లూయి కి మరణదండన అమలు
27 జూలై 1794	రాబిస్పియర్‌కు మరణ శిక్ష అమలు

మూల్యాంకనము

9M3JG

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. అమెరికాలో మొదటి బ్రిటిష్ వలసస్థావరం _____

అ) న్యూయార్క్ ఆ) పిలడెల్ఫియా
ఇ) జేమ్స్ టౌన్ ఈ) ఆమ్‌స్టర్ డామ్

2. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా వాషింగ్‌టన్‌తో కలసి పోరాడిన ఫ్రెంచి విప్లవ మార్గదర్శకుడు _____

అ) మిరాబు ఆ) లఫాయెట్
ఇ) నెపోలియన్ ఈ) డాంటన్

3. లఫాయెట్, థామస్ జఫర్సన్, మరియు మిరాబు _____ రచించిరి.

అ) స్వాతంత్ర్య ప్రకటన
ఆ) పిల్‌నిడ్జ్ ప్రకటన
ఇ) పౌర మరియు మానవ హక్కుల ప్రకటన
ఈ) మానవ హక్కుల చట్టము

4. _____ వద్ద జరిగిన ఆంగ్లేయుల ఓటమి ఫ్రాన్స్ మరియు అమెరికాల మధ్య స్నేహ సంబంధాలకు దారి తీసినది.

అ) ట్రెంటాన్ ఆ) సరటోగా
ఇ) ఫెన్సిల్ వేనియా ఈ) న్యూయార్కు

5. ఫ్రాన్స్‌లో రాచరిక నిరంకుశత్వానికి _____ ప్రతీకగా నిలిచియుండెను.

అ) వర్సైల్స్ కోట ఆ) బాస్టిల్ జైలు
ఇ) పారిస్ కమ్యూన్ ఈ) ఎస్టేట్స్ జనరల్

6. ఆస్ట్రియా మరియు ప్రష్యాసేనలను ఫ్రెంచి విప్లవకారులు _____ వద్ద ఓడించిరి.

అ) వెర్సా ఆ) వర్సైల్స్
ఇ) పిల్‌నిడ్జ్ ఈ) వాల్మీ

7. 'కాన్‌డైడ్' ను రచించిన వారు _____

అ) వాల్టేర్ ఆ) రూసో
ఇ) మాంటెస్క్యూ ఈ) డాంటన్

8. 16వ లూయాని పరిమిత రాచరిక అధికారాలతో తిరిగి పున:ప్రతిష్టించాలని కోరుకొన్న మితవాద స్వేచ్ఛా వాదులను _____ అని పిలిచిరి

అ) గిరోండియన్లు ఆ) జాకోబియన్లు
ఇ) వలసదారులు ఈ) రాజ విశ్వాసులు

9. అమెరికా స్వాతంత్ర్య యుద్ధము _____ సంవత్సరంలో పారిస్ శాంతి ఒప్పందముతో ముగిసెను.

అ) 1776 ఆ) 1779
ఇ) 1781 ఈ) 1783

10. థామస్ పైనే యొక్క ప్రసిద్ధ కరపత్రము _____

అ) లోకజ్ఞానం ఆ) మానవహక్కులు
ఇ) హక్కుల పత్రం ఈ) బానిసత్వ రద్దు

9th_History_Telugu_Unit_9.indd 135 16-08-2019 15:51:11

II. ఖాళీలను పూరింపుము

1. ఖండాంతర సభ ప్రభుత్వపు తపాలా శాఖ యొక్క తపాలా ఉన్నతాధికారి _____
2. బంకర్ హిల్ యుద్ధము జరిగిన సంవత్సరము _____
3. _____ చట్టము అప్పులను బంగారము లేదా వెండి రూపంలో తిరిగి చెల్లించమని పట్టుపట్టినది.
4. ఫ్రాన్స్ జాతీయసభ నాయకుడు _____
5. స్వేచ్ఛా ఉత్సవాన్ని నిర్వహించిన _____ కు శిరచ్ఛేదనం (గిలోటైన్) విధించిరి.
6. 16 వ లూయీ తనకుటుంబంలో కలసి ఫ్రాన్స్ నుండి తప్పించుకొనే ప్రయత్నంలో _____ వద్ద ఖైదుచేయబడెను.

III. సరైన ప్రకటనను ఎన్నుకొనుము

1. i) నౌకాయానంలో పోర్చుగీసు వారు మార్గదర్శకులు
   ii) క్వాకర్‌పెన్ పేరు మీద న్యూహైమౌత్ ఏర్పడినది.
   iii) క్వాకర్‌లు యుద్ధాలను ప్రోత్సహించే వారు.
   iv) ఆంగ్లేయులు న్యూ ఆమ్‌స్టర్ డామ్ పేరును న్యూయార్క్ గా మార్చిరి.
   (అ) i) మరియు ii) సరైనవి (ఆ) iii) సరైనది
   (ఇ) iv) సరైనది (ఈ) i) మరియు iv) సరైనవి.
2. i) అమెరికా స్వాతంత్ర్య యుద్ధము ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటము కంటే కూడా పౌర యుద్ధంగానే ఎక్కువగా గుర్తింపు పొందినది.
   ii) బ్రిటిషు సేనలు యార్క్‌టౌన్ నందు విజేతలుగా నిలిచాయి.
   iii) ఫ్రాన్స్‌లోని ప్రభువులు అభివృద్ధిచెందుతున్న మధ్యతరగతి వర్గాలకు మద్దతు తెలిపిరి.
   iv) కాగితపన్ను తప్ప, తక్కిన వస్తువులపై పన్ను విధించిన టౌన్ షెండ్ చట్టాన్ని బ్రిటిషు పార్లమెంటు రద్దుపరిచెను.
   (అ) i) మరియు ii) సరైనవి (ఆ) iii) సరైనది
   (ఇ) iv) సరైనది (ఈ) i) మరియు iv) సరైనవి.
3. **ప్రకటన (A)**: బోస్టన్ నగర వర్తకులు బ్రిటిషు వారి వస్తువులను బహిష్కరించిరి.
   కారణము (R) : బ్రిటిషు ఆర్థిక మంత్రి అమెరికా వలసస్థావరాల దిగుమతులపై కొత్త పన్నులను విధించెను.
   (అ) A సరైనది మరియు A కు R సరైన వివరణ కాదు
   (ఆ) A సరైనది కాదు మరియు A కు R సరైన వివరణకాదు
   (ఇ) A సరైనది మరియు A కు R సరైన వివరణ
   (ఈ) A మరియు R రెండునూ సరైనవి కాదు
4. **ప్రకటన (A)**: నిర్బంధ సైనిక సేవలకు వ్యతిరేకంగా వెండి నందు రైతులు ఒక పెద్ద తిరుగుబాటును ప్రారంభించిరి.
   కారణము (R) : రాజుకు మద్దతుగా నిలిచిన రైతులు అతనికి వ్యతిరేకంగా పోరాడుటగు సిద్ధముగా లేరు
   (అ) A మరియు R రెండునూ సరైనవి కాదు
   (ఆ) A మరియు R రెండునూ సరైనవి.
   (ఇ) A సరైనది మరియు R సరైనది కాదు
   (ఈ) A సరైనది కాదు మరియు R సరైనది.

IV జతపరుచుము

1. జాన్ విన్‌త్రోప్ – ఫ్రాన్స్ ఆర్థిక మంత్రి
2. టర్గాట్ – జూలై 4
3. ది స్పిరిట్ అఫ్ లాస్ – బ్రిటన్ మరియు ఫ్రాన్స్
4. మేరీ ఆంటోనెట్ – మెస్సాచుసెట్స్ అఖాతము
5. సప్తవర్ష యుద్ధము - 16వ లూయీ
6. అమెరికా స్వాతంత్ర్యదినము – మాంటెస్క్యూ

V క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము

1. ప్యూరిటనులు ఏవరు? వారెందుకు ఇంగ్లాండును వదిలి వెళ్ళిరి.
2. క్వాకర్స్ గురించి నీకేమి తెలియును?
3. .'బోస్టన్ టీ పార్టీ' ప్రాముఖ్యతను తెలుపుము
4. సెప్టంబరు మారణకాండపై ఒక వ్యాఖ్యను వ్రాయము
5. ఫ్రాన్స్‌లోని మూడు ఎస్టేట్‌ల మేళవింపును వివరించుము.
6. ఫ్రెంచి విప్లవములో లఫాయెట్ పాత్రను విశదీకరింపుము.
7. బాస్టిల్ కోట ముట్టడికి వెనుక గల కారణములేవి?

9th_History_Telugu_Unit_9.indd 136 16-08-2019 15:51:11

8. ఫ్రెంచి విప్లవకాలంలో ప్రజలు ఎటువంటి పన్నులు చెల్లించవలసి యుండెను?

VI క్రింది ఇవ్వబడిన శీర్షికలలోని ప్రశ్నలకు జవాబులిమ్ము

1. టౌన్‌షెండ్ చట్టము:
   (అ) టౌన్‌షెండ్ చట్టమును ఎవరు ప్రవేశపెట్టిరి?
   (ఆ) ఈ చట్టము ఏ సంవత్సరంలో అమలు చేయబడినది.?
   (ఇ) ఈ చట్టమును వలస ప్రజలు ఎందుకు వ్యతిరేకించిరి?
   (ఈ) బోస్టన్ నగర వర్తకులు బ్రిటిషు వస్తువులను ఎందుకు వ్యతిరేకించిరి?
2. ఫ్రాన్స్ నందు సాంఘిక జీవనం:
   (అ) ఫ్రాన్స్‌లోని చర్చిలు ఎటువంటి పన్నును వసూలు చెసెను?
   (ఆ) డాంటన్ ఏవరు?
   (ఇ) 18వ శతాబ్దములో ఫ్రాన్స్‌నందలి మేధావులు ఎవరు?
   (ఈ) ప్రభుత్వ రహదారుల నిర్మాణానికి ఉచిత కూలీలను ఎవరు అందించిరి?

VII వివరంగా జవాబులిమ్ము

1. 'ప్రాతినిధ్యం లేనిదే పన్నుల చెల్లింపు లేదు' నివాదము అమెరికా స్వాతంత్ర్య యుద్ధానికి దారితీసెను. వివరించుము.
2. 1789 నాటి విప్లవానికి ఫ్రెంచి తత్వవేత్తలు ఎటువంటి తోడ్పాటును అందించిరి?

చరిత్రతో సరదా

విద్యార్థి కృత్యాలు

16 వ లూయీ ప్రభుత్వం వలె ఏదైనా ప్రభుత్వము దివాలా తీసిన యెడల ఆ సంక్షోభాన్ని అధిగమించడానికి నీవు ఎటువంటి చర్యలను తీసుకొనెదవు?

అమెరికా స్వాతంత్ర్య యుద్ధము మరియు భారతస్వాతంత్ర్య ఉద్యమం మధ్యగల భేదాలను అధ్యయనం చేయుము.

నియోజన కృత్యం

బాస్టిల్ జైలు సంఘటన గురించి వివరించుము.

'లెమిసరబుల్' (విక్టర్ హ్యుగో చారిత్రక నవల) లోని సారాంశమును అధ్యయనం చేయుము.

పరిశీలనా గ్రంథాలు

1. George Brown Tindall and David E. Shi, *America: A Narrative History,* Vol. I, W.W. Norton, New York, 1993.
2. John A. Garraty, A Short History of the American Nation, Harper Collins College Publishers, New York, 1993.
3. James A. Henrietta, et al., America's History, Vol. 1, Worth Publishers, New York, 1997.
4. Jawaharlal Nehru, Glimpses of World History, Penguin, 2004.
5. Chris Harman, The People's History of the World, Orient Longman, 2007.
6. Eric Hobsbawm, The Age of Revolution, 1789-1848, Vintage Books, New York, 1996.
7. Edward MacNall Burns, World Civilizations, Vol. II, W.W. Norton, 1968.
8. David Thomson, Europe Since Napoleon, Penguin Books, New Delhi, 1990.
9. C.D.M. Ketelbey, A History of Modern Times since 1789, OUP, New Delhi, 1997

9th_History_Telugu_Unit_9.indd 137 16-08-2019 15:51:11



అంతర్జాల కృత్యము

విప్లవాల యుగము



ఈ కృత్యము ద్వారా నీవు అమెరికా సంయుక్త రాష్ట్రాలు పటములోని రాష్ట్రాలను వాటి సరైన స్థానంలో గుర్తించ గలవు.

విధానం

సోపానం-1: URL ను ఉపయోగించి లేదా QR కోడ్‌ను స్కాన్ చేసి ఈ కృత్యం పేజిని ఓపెన్‌చేయుము.

సోపానం-2: ఆట చిత్రాన్ని క్లిక్ చేసి ఆట పేజీలోకి వెళ్ళుము.

సోపానం-3: "Place of States game" ఆటను క్లిక్ చేయుము

సోపానం-4: పటములో సంబంధిత రాష్ట్రాల స్థానములో క్లిక్ మీట సహాయంతో జతచేయుము.

URL:

https://bensguide.gpo.gov/ (or) scan the QR Code

పటములు సూచన కొరకు మాత్రమే.

9th_History_Telugu_Unit_9.indd 138 16-08-2019 15:51:11

అధ్యాయము
10

పారిశ్రామిక విప్లవం



అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు తెలుసుకోవలసినవి

- 18వ శతాబ్దంలో ఇంగ్లాండులో జరిగిన పారిశ్రామిక విప్లవ సారాంశం మరియు ముఖ్య లక్షణాలు ద్వితీయార్ధంలో.
- ఇంగ్లాండు పారిశ్రామిక విప్లవానికి దోహదపడిన అంశాలు.
- వస్త్రపరిశ్రమ ఉత్పత్తిలో విప్లవానికి దోహదమైన ఆవిష్కరణలు.
- ఇంగ్లాండునందు ఉక్కు పరిశ్రమ స్థాపన మిగతా పరిశ్రమల స్థాపనను వేగవంతం చేసింది.
- శ్రామికవర్గ ఉద్యమాలు, ఇంగ్లాండునందు తదనంతర పరిణామాలు .
- ఫ్రాన్స్, జర్మని, అమెరికా దేశాల్లో రెండవ పారిశ్రామిక విప్లవం.
- అమెరికా నందు రైల్వే కార్మికులు బృహత్తర సమ్మె మరియు హేమార్కెట్ ఊచకోత,
- భారతదేశంలో పారిశ్రామిక విప్లవ ప్రభావం.

Q8J7O

పరిచయం

18వ శతాబ్దపు ద్వితీయార్ధంలో ఉత్పత్తి రంగం పెను మార్పులకు లోనై మానవ చారిత్రక గతిని మార్చి వేసింది. ఇలాంటి పారిశ్రామిక మరియు ఉత్పత్తి రంగంలోని మార్పులను పారిశ్రామిక విప్లవం అంటారు. వస్తువులు చేతితో కాకుండా యంత్ర సహాయంతో తయారు చేయబడ్డాయి. ఈ విధంగా అధిక పరిమాణంలో అనేక రెట్లు వస్తువులు ఉత్పత్తి చేయబడ్డాయి. ఈ మార్పులు ఆర్థిక రంగంలోనే కాకుండా సామాజిక, రాజకీయ రంగాల్లోకూడా ప్రభావితంచేసినవి. సమాజంనందు వ్యవసాయ పనులలో మాత్రమే కాకుండా, పరిశ్రమలు, యంత్రాల వినియోగంపై ఆసక్తి, ప్రాముఖ్యతను సంతరించు కొన్నది. ఈ విప్లవం తొలుత ఇంగ్లాండులో ప్రారంభమయింది. తర్వాత ప్రపంచంలో చాలా దేశాలకు విస్తరించింది. 'పారిశ్రామిక విప్లవం' అనే పదాన్ని తొలుత ఫ్రెంచి రచయితలు వాడిననూ, ఇంగ్లీషు ఆర్థిక చరిత్రకారులే దీనిని వ్యాప్తిలోకి తెచ్చారు. ఇది 1760 నుండి 1840 వరకు ఉన్న బ్రిటిష్ ఆర్థిక రంగ అభివృద్ధిని సూచిస్తుంది.

9th_History_Telugu_Unit_10.indd 139 16-08-2019 15:51:18

10.1 పారిశ్రామిక విప్లవం - లక్షణాలు

పారిశ్రామిక విప్లవం సాంకేతిక, సాంఘిక, ఆర్థిక మరియు సాంస్కృతిక లక్షణాలను ఆధారంగా చేసుకొని ఉన్నది.

- నూతన ముడిపదార్థాలు వినియోగం: ఇనుము మరియు ఉక్కు.
- నూతన ఇంధనశక్తి మూలపదార్థాలు వినియోగం: నేలబొగ్గు, విద్యుత్తు, పెట్రోలియం.
- నూలు వడికే యంత్రం (spinning jenny) నేత నేయు యంత్రం మొదలగు నూతన యంత్ర ఆవిష్కరణలు, మానవశక్తిని కనీసంగా వాడుకొని ఉత్పత్తి పరిమాణాన్ని గణనీయంగా పెంచడానికి దోహదపడ్డాయి.
- పారిశ్రామిక వ్యవస్థ అనే కొత్త సంస్థ ఆవిర్భావంతో పని విభజన, ప్రత్యేక నైపుణ్యాల అభివృద్ధి జరిగింది.
- రవాణా మరియు సమాచార వ్యవస్థ అభివృద్ధి.
- విజ్ఞానమును అధిక మొత్తంలో పరిశ్రమల అభివృద్ధికి వినియోగించడం.

ప్రారంభ దశ

ఇంగ్లాండు దేశంలో నెలకొన్న స్థానిక సానుకూల అంశాలే ఆదేశంలో పారిశ్రామిక విప్లవానికి దారితీసింది.

- ఇంగ్లాండుకు విరివిగా ఉన్న వనరులు, వలస దేశాలు, పారిశ్రామిక అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించాయి. అలాంటి దేశాల్లో భారతదేశం, ఇంగ్లాండు యొక్క అభివృద్ధి అనే రత్నకిరీటంలో మెరిసే విలువైన రత్నం".
- వలస దేశాల నుండి నేలబొగ్గు, ఇనుము, ప్రత్తి మొదలైన ముడి పదార్థాలు లభించాయి.
- నెదర్లాండు దేశం నుండి ఇంగ్లాండుకు వలస వచ్చిన చేనేత నిపుణులు, జౌళి పరిశ్రమకు అవసరమైన నిర్మాణ సామగ్రిని, అంతకు ముందే రూపొందించి యుండిరి.
- ఇంగ్లాండు అభివృద్ధి చెందిన బ్యాంకింగ్ వ్యవస్థ, సంపన్నులైన వ్యవస్థాపకులు, స్థితిమంతులైన పెట్టుబడిదారులను కలిగి ఉండింది.
- ఇంగ్లాండు రాజవంశీయులు విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలకు అధిక ప్రోత్సాహమునిచ్చిరి.
- ఆనాడు ఇంగ్లాండులో నెలకొన్న రాజకీయ సుస్థిరత పారిశ్రామికాభివృద్ధిలో ప్రాధాన్యత సంతరించుకొన్నది.

ఆవిరియంత్ర ఆవిష్కరణ

18వ శతాబ్దంలో నేలబొగ్గు గనులలో నిల్వయున్న నీటి వల్ల యాజమాన్యానికి పెద్ద సమస్య తలెత్తింది. నేల బొగ్గు తవ్వి తీయాలంటే ఈ నీరు అడ్డంకిగా మారింది. నీటిని తోడి వేయడానికి అదనపు కూలీలను నియమించాల్సి వచ్చేది. దీని వల్ల అదనపు ఖర్చు భరించాల్సి వచ్చేది. ఈ సమయంలోనే "థామస్ న్యూ కొమెన్" అనే బ్రిటిష్ ఇంజనీరు నీటి ఆవిరి, నేలబొగ్గు మొదలైనవాటిని ఉపయోగించి గనులలో నుండి నీటిని తోడివేసే యంత్రాన్ని కనిపెట్టాడు. ఐతే ఈ యంత్ర వినియోగానికి అధిక మొత్తంలో బొగ్గు, నీటి ఆవిరి ఖర్చయ్యేది. ఈ పరిస్థితుల్లో స్కాట్లాండు దేశానికి చెందిన 'జేమ్స్ వాట్' అనే ఇంజనీరు స్థిరంగా అమర్చబడిన నీటి ఆవిరి యంత్రాన్ని పరిభ్రమించే యంత్రంగా మార్చాడు. పైగా దీనిని పనిచేయించుటకు తక్కువ ఇంధనమే అవసరమయ్యేది.



ఒక ఆంగ్లేయ పరిశ్రమ దృశ్యం

వస్త్ర పరిశ్రమల అభివృద్ధి

పారిశ్రామికాభివృద్ధికి ముందు నూలు వడకడం, బట్టలు నేయడం సొంత లేదా స్థానిక అవసరాలకు మాత్రమే ఉండేది. ఇంట్లోగాని, తక్కువ అద్దె స్థలంలోనే చేనేత వృత్తి కొనసాగేది. ఒక చేనేత కార్మికుడు నేత నేయాలంటే నలుగురు నుండి ఎనిమిది మంది పనివాళ్ళు నూలును చక్రంపై వడికి ఇయ్యాల్సి వచ్చేది. 1733లో 'జాన్ కే' కనిపెట్టిన చేతులతో నూలు వడికే సాధనం ఫ్లయింగ్ షటిల్, నూలు వడికే వేగాన్ని అనేక రెట్లు పెంచింది.

9th_History_Telugu_Unit_10.indd 140 16-08-2019 15:51:18

1767లో 'జేమ్స్ హార్‌గ్రీవ్స్' స్పిన్నింగ్ జెన్నీ యంత్రాన్ని ఆవిష్కరించాడు. ఇది ఒకేసారి ఎనిమిది నూలు దారాలను వడికేది. తర్వాత రెండేళ్లకు 'రిచర్డ్ ఆర్క్ రైట్' నీటి ఛట్రాన్ని (Water Frame) రూపొందించాడు. ఇది మానవ శక్తికి బదులు జలశక్తి ఉపయోగంతో పని చేసేది. ఇది ఇళ్లలో ఉంచి పనిచేయించ వీలుకానంత పెద్దదిగా ఉండేది. ఎక్కువ స్థలం కావాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితులే చిన్న పరిశ్రమలు స్థాపనకు దారితీసింది. 1779లో శామ్యూల్ క్రాంప్టన్ నూలువడికే యంత్రాన్ని, నీటి ఛట్రాన్ని సంధానపరిచి "స్పిన్నింగ్ మ్యూల్" అనే కృత్రిమ నూలు వడికే యంత్రాన్ని రూపొందించాడు. ఇది ఒకేసారి వందలాది నూలు దారాలను, ఎనిమిది సన్నని మరియు లావైన దారాలను వడికింది. 1793లో 'ఎలివిట్నీ' ప్రత్తి నుండి గింజలను వేరు చేసే పరికరాన్ని కనుగొన్నాడు. ఇది మనుషుల కంటే వేగంగా ప్రత్తి నుండి గింజల్ని వేరుచేసేది. దీని వలన ప్రత్తి ఉత్పత్తి వేగం పెరిగింది.



జాన్ కే



జేమ్స్ హార్‌గ్రీవ్స్

'వస్త్ర పరిశ్రమల స్థాపన' పారిశ్రామిక విప్లవానికి హృదయం వంటిది. బ్రిటన్ కేవలం యాభై సంవత్సరాలలో చేనేత ఉత్పత్తుల నుండి యాంత్రిక వస్త్ర ఉత్పత్తికి పూర్తిగా మారిపోయింది. క్రొత్త యంత్రాల ఆవిష్కరణలవల్ల కర్మాగారాలలో వస్త్ర ఉత్పత్తి అత్యధికంగా పెరిగింది. 'డెర్బిషైర్', 'లాంక్‌షైర్', 'చెషైర్', 'స్టాఫోర్డ్‌షైర్', 'నాటింగ్‌హామ్ షైర్', 'యార్క్‌షైర్' ముఖ్య పారిశ్రామిక ప్రాంతాలుగా మారినవి. వీటిలో అతి ముఖ్యమైనది 'మాంచెష్టర్'. ఇక్కడ 1802 వ సం॥లో 50కిపైగా వస్త్ర పరిశ్రమలు ఉండేవి. చాలావరకు ఉత్పత్తి రంగంలో ఉన్న పరిశ్రమలు పని విభజన సూత్రాన్ని అనుసరించి పనిచేసేవి.



లాంక్‌షైర్

ఇనుము, ఉక్కు

ఇనుము, ఉక్కు పరిశ్రమలు పారిశ్రామికీకరణను వేగవంతం చేశాయి. ఇనుమును సమతల రేకులుగా, షీట్లుగా మార్చే "రోలింగ్ మిల్" రూపొందించబడింది. ఈ పద్ధతి సుత్తితో కొట్టి రేకులుగా మార్చే పద్ధతి కంటే 15 రెట్లు వేగంగాను, నాణ్యమైనదిగాను ఉండింది. అధికఉష్ణోగ్రతను తట్టుకొనే కొలిమి ఇనుము ఉత్పత్తిలో ఇంధన సామర్థ్యాన్ని పెంచింది. 1856లో 'హెన్రి బెస్సిమర్' ఉక్కు తయారీలో వేగవంతమైన, చౌకైన పద్ధతిని కనిపెట్టాడు. కాలక్రమేణా ఇనుము, ఉక్కు అన్ని పరిశ్రమలకు యంత్రాలు, విడిభాగాల తయారీకి మూలాధారంగా మారింది.



ఇనుము, ఉక్కు పరిశ్రమ

గనులు తవ్వకం

జేమ్స్‌వాట్ ఆవిరి యంత్రాలకే కాకుండా, ఆర్క్ రైట్ కర్మాగారాల అభివృద్ధి వలన కూడా నేల బొగ్గు ఆవశ్యకత పెరిగిపోయింది. దీని ఫలితంగా నేలబొగ్గు గనులు మరింత లోతుకు తవ్వేస్తూ ప్రమాదకరస్థితికి తీసుకురాబడినవి. గని లోపల పనిచేసేటప్పుడు కార్మికులు నూనె దీపాలు వాడటం వల్ల ప్రేలుళ్లు జరిగేవి. దీనివల్ల కార్మికులకు గాయాలు మరియు ప్రాణభయం పెరిగిపోయింది. 1815లో 'సర్ హంప్రి డెవి' ఆవిష్కరించిన "రక్షణ దీపం (Safety Lamp)" వల్ల ఈ భయం తొలిగిపోయింది.

9th_History_Telugu_Unit_10.indd 141 16-08-2019 15:51:18

ఇంగ్లాండు నందు 1750 సం॥లో 4.7 మిలియన్ టన్నులుగా ఉన్న నేల బొగ్గు ఉత్పత్తి, 1900 సం॥లో 250 మిలియన్ టన్నులకు పెరిగింది.



బొగ్గు గనులు

రవాణా మరియు సమాచార వ్యవస్థ

రవాణా సౌకర్యాలు ఎంత చక్కగా ఉంటే అంతే చక్కగా పరిశ్రమలు వృద్ధి చెందుతాయి. ఉత్పత్తి పెరగాలంటే ముడి పదార్థాల రవాణా చాలా అవసరం. దూర ప్రాంతాల నుండి ముడి పదార్థాలు తీసుకురావడానికి, ఉత్పత్తియైన వస్తుసామగ్రిని మార్కెట్‌కు తరలించడానికి రవాణా చాలా ముఖ్యం. కాబట్టి కొత్తగా కాలువల తవ్వకం, రోడ్లు, రైలు మార్గాల నిర్మాణం ఏర్పాటు చేయబడ్డాయి. 'మెక్ ఆడమైస్డ్' రోడ్ల నిర్మాణాన్ని, 'జార్జ్ స్టీఫెన్‌సన్' నీటి ఆవిరి యంత్రరైళ్లను ప్రవేశపెట్టడం ద్వారా ఇంగ్లాండు నందు రవాణా సదుపాయాలు అభివృద్ధిపరచబడ్డాయి. "జాన్ లౌడన్ మెక్ ఆడమ్" అనే స్కాట్‌లాండుకు చెందిన ఆదర్శ ఇంజనీరు రూపొందించిన రహదారి నిర్మాణపద్ధతి, ప్రపంచం రహదారి నిర్మాణ వ్యవస్థనే మార్చి వేసింది.

పురాతన రైలు మార్గం క్రీ. పూ (సా.శకం) ఆరవ శతాబ్దంలో గ్రీస్ దేశంలో 'కోరింత్' నందు నిర్మించబడింది. ఆనాడు రైలు బండి మానవులు, జంతువులచే లాగబడింది. జర్మనీలో గుర్రాలచే లాగబడే రైలు రవాణా ఉండేది. ఆధునిక రైలు 19వ శతాబ్దం ఆరంభకాలంలో, ఆవిరి ఇంజన్‌ను అభివృద్ధి పరచిన తర్వాత ప్రారంభించబడింది. ఇంగ్లాండు నందు మొదటి రైలు మార్గం 1825 లో స్టాక్‌టన్, డార్లింగ్‌టన్ నగరాల మధ్య వేయబడింది. ఆ తర్వాత నలభై సంవత్సరాలలోనే 15,000 మైళ్లు రైలు మార్గాలు అనుసంధాన పరచబడ్డాయి. అమెరికాకు చెందిన 'రాబర్ట్ ఫుల్టన్' 1807 లో 'క్లెర్‌మోంట్' అనే నీటి ఆవిరితో నడిచే పడవను కనుగొన్నాడు. ఈ పడవ న్యూయార్క్, ఆల్బని నగరాల మధ్య150 మైళ్ల రవాణాకు ఏర్పాటు చేయబడింది. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలలోనే కాలువలు, సాగర తీర ప్రాంతాల్లో సరుకు రవాణాకు ఈ స్టీమ్ బోట్స్ ఉపయోగించబడ్డాయి. 1830వ సంవత్సరంలో మాంచెష్టర్, లివర్‌పూల్ నగరాలకు మధ్యగల 40 మైళ్ల దూరాన్ని $1\frac{1}{2}$ గంటల సమయంలోనే చేరుకోవడానికి వీలయింది.



రైలు రవాణా

10.2 ఇంగ్లాండు నందు పారిశ్రామిక విప్లవం, దాని ఫలితాలు

పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండు దేశంలో వ్యాపార విస్తరణ, అధిక ఆహారోత్పత్తితో పాటు శ్రామిక వర్గం అనే కొత్త తరగతి ప్రజలు ఏర్పడడం, జనాభా పెరిగి నగరీకరణ చెందడం వంటి పెను మార్పులకు లోనైంది. శ్రామిక సంఘాలు ఏర్పడ్డాయి. శ్రామికులకు ఓటు హక్కు కల్పించడం, పరిశ్రమలు కర్మాగారాలలో పనిచేసే శ్రామికులకు వృత్తి నిబంధనల క్రమబద్ధీకరణ కోరడం వంటి ప్రక్రియలు రాజకీయ పరంగా కూడా ఓ కొత్త శక్తిని ఏర్పరిచింది.

పర్యావరణం, జీవన స్థితిగతులపై పారిశ్రామికీకరణ ప్రభావం

గాలి, నీరు, కలప మొదలైన వాటికి బదులుగా రసాయన మరియు భూగర్భ ఇంధనాలు ఉపయోగించడం వల్ల సహజమైన గాలి, నీరు అధిక మొత్తంలో కాలుష్యానికి గురి అయింది. పారిశ్రామిక విప్లవం,ఈ భూమి మీద నెలకొన్న సహజ జీవావరణానికి, మానవునికి గల సంబంధంపై గొప్ప మలుపును ఏర్పరిచింది.

కుటుంబంలోని సభ్యులందరికీ ఉపాధి లభించడానికి పారిశ్రామిక విప్లవం ఉపయోగపడింది. ఐనప్పటికీ శ్రామిక వర్గాల జీవనస్థితిగతులు దారుణంగా ఉండేవి. చిన్న పిల్లలకు తక్కువ కూలి ఇస్తే సరిపోతుంది అనే దృక్పథంతో చాలా మంది పిల్లలను పనులలో చేర్పించారు. నేలబొగ్గు గనులు-వాటి స్థితిగతులను

9th_History_Telugu_Unit_10.indd 142 16-08-2019 15:51:19

గురించి 1842లో బ్రిటిష్ పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు. దీనికి 'గనుల ప్రకటన' అని పేరు. అందులో 5 సం॥ కంటే తక్కువ వయస్సున్న పిల్లలతో రహస్యంగా పనులు చేయించేవారని, ఈ విధంగా 12 గంటలు పనిచేస్తే 2 పెన్నీలు మాత్రమే కూలిగా ఇచ్చేవారని తెలుపబడింది. కొంచెం ఎక్కువ వయసున్న బాలికలతో నేల బొగ్గు బుట్టలను మోయించేవారని, దీని వల్ల వారి శారీరక పెరుగుదల లోపించేదని తెలుపబడింది.

ప్రారంభ కాలంలో గనులు, కర్మాగారాలలో పనిచేసే కార్మికులకు భద్రతాపరమైన ఏర్పాట్లు చాలా దారుణంగా ఉండేవి. యంత్రాలవల్ల గాయాలు ఏర్పడడం నిప్పువల్ల ఏర్పడు గాయాలు, వేళ్లు, కాళ్లు, చేతులు కోల్పోవడం లేదా గాయాల మూలంగా అవయవాలు తీసివేయడం, చివరకు మరణాలు కూడా సంభవించేవి.

కార్మికులు చాలా చిన్న చిన్న ఇళ్లలో అపరిశుభ్రమైన, అనారోగ్య వాతావరణంలో జీవించేవారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడానికి కూడా వారికి సమయం ఉండేది కాదు. దీని వల్ల టైఫాయిడ్, కలరా, మశూచి మొదలైన వ్యాధులు వ్యాపించాయి.

పట్టణీకరణ

పారిశ్రామిక విప్లవం రాకతో ఇంగ్లాండు ప్రపంచ కర్మాగారంగా మారిపోయింది. వ్యవసాయ రంగ క్షీణత ప్రారంభమవడంతో గ్రామీణ ప్రజలు నగరాలకు వలసలు ప్రారంభించారు. ఇలాంటి వలసలు జనాభా పెరుగుదల, నగరీకరణ మొదలైనవి పారిశ్రామిక విప్లవం ఏర్పడిన రోజుల్లోని ముఖ్యమైన సామాజిక మార్పులుగా చెప్పవచ్చు. పారిశ్రామిక విప్లవానికి ముందు 80 శాతం ప్రజలు గ్రామాల్లో నివసించేవారు. గ్రామాల నుండి వలసలు క్రమంగా పెరుగుతూ పోవడం వల్ల చిన్న చిన్న నగరాలు మహానగరాలుగా మారాయి. 1840లో 20 లక్షలుగా ఉన్న లండన్ మహానగర జనాభా నలభై సంవత్సరాలలోనే 50 లక్షలకు పెరిగింది. మాంచెష్టర్ నగరంలో ఉన్న శీతల వాతావరణం వస్త్రముల ఉత్పత్తికి అనుకూలంగా ఉండింది. అంతేగాక లివర్‌పూల్ ఓడరేవు, లాంక్‌షైర్ నేల బొగ్గు గని సమీపంలో ఉండడం కూడా అనుకూల అంశం. ఇలాంటి అనుకూలతల వల్ల మాంచెష్టర్ "ప్రపంచ వస్త్ర ఉత్పత్తి రాజధాని"గా మారింది. ఈ నగరం చాలా మంది ప్రజలను తనవైపుకు ఆకర్షించింది. 1771లో 22 వేల మంది జనాభా మాత్రమే ఉన్న ఈ నిద్రాణనగరం, యాభై సంవత్సరాలలో 1 లక్ష 80 వేల జనాభాకు పెరిగింది.



జనాభా పెరుగుదల మరియు నగరీకరణ

సామాజిక - ఆర్థిక పరిణామాలు

వ్యవసాయదారులు పేదరికంతో, శ్రామికులు దుఃఖంలో మునిగి ఉంటే మధ్యతరగతి వర్గం వృత్తి, వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టి సంపన్న వర్గంగా మారారు. ఈ తరగతి వర్గం ఆ కాలపు ప్రభుత్వాల మీద ఆధిక్యత ప్రదర్శించేవారు. ప్రభుత్వ శాసనాలన్నీ ఆ వర్గానికి అనుకూలంగానే ఉండేవి. కార్మికులకు కార్మిక సంఘాలను ఏర్పరచుకొనే అనుమతి లేదు. ఇలాంటి పరిస్థితులలో ఐరోపాలో మౌలిక సిద్ధాంతాలతో కూడిన కొత్త సోషలిజం ఉద్భవించింది. యజమానులు లేదా పెట్టుబడిదారుల దోపిడీ విధానాల నుండి శ్రామిక వర్గాన్ని కాపాడడానికి 'కార్ల్‌మార్క్స్' శాస్త్రీయ సామ్యవాదం (సోషలిజం) అనే సిద్ధాంతమును ప్రతిపాదించాడు. 19 వ శతాబ్దం మలి అర్ధభాగంలో పశ్చిమ ఐరోపా మొత్తం ఆర్థిక, రాజకీయ హక్కులను కోరుతూ బలమైన శ్రామిక ఉద్యమాలు ఉద్భవించాయి.

శ్రామిక ఉద్యమాలు

ఇంగ్లండు నందు 1832లో ప్రవేశపెట్టిన సంస్కరణల బిల్లు సొంతంగా ఆస్తులు కలిగియున్న మధ్య తరగతి వర్గాలకు మాత్రమే ఓటు హక్కు కల్పించింది. దీంతో ఓటు హక్కు లేని శ్రామికులు లక్షలాది మంది ఒకేచోట చేరి తమ కోరికలతో కూడిన ఒక సంఘువ్యవహార నిబంధనల పత్రం తయారు చేసి అందరిచేత సంతకం తీయించారు. ఈ శాసన పత్రం ఇంగ్లాండు పార్లమెంటు దిగువ సభలో (House of commons) ప్రవేశపెట్టబడింది. అందులో తెలియజేసివున్న కోరికలను శ్రామిక సంఘం బలపరచింది కాబట్టి దానిని "శాసన సంఘం" (Chartism) అని, అందులో పాల్గొన్న వారిని శాసనోద్యమకారులుగా పిలిచిరి. ఈ సంఘం 1836 నుండి 1848 వరకు కొనసాగింది. 21 సం॥ నిండిన అందరికీ ఓటు హక్కు, రహస్య ఓటు ద్వారా పార్లమెంటు ఎన్నికల నిర్వహణ, పార్లమెంట్ సభ్యుల అర్హతలలో ఆస్తిహక్కు తొలగింపు, ప్రతి ఏడాది పార్లమెంటు ఎన్నికలు నిర్వహించడం, సమమైన ప్రతినిధిత్వము మొదలగు కోరికలను ఈ సంఘ సభ్యులు పేర్కొనిరి.

9th_History_Telugu_Unit_10.indd 143 16-08-2019 15:51:19

10.3 పారిశ్రామిక విప్లవ వ్యాప్తి

ఫ్రాన్స్ దేశంలో పారిశ్రామిక విప్లవం:

ఇంగ్లాండు దేశంలో ఉన్నట్లు ఫ్రాన్స్ దేశానికి సహజ వనరులు లేవు. ఫ్రెంచి విప్లవం, నెపోలియన్ ఎడతెగని యుద్ధాలు వలన ఏర్పడిన రాజకీయ అస్థిరత దేశాన్ని కోలుకోని విధంగా చేసింది. విప్లవ సమయంలో ఫ్రాన్స్ దేశపు వ్యాపారస్తులు చాలా మంది ఇంగ్లాండులో తలదాచుకున్నారు. నెపోలియన్ పోరాటాలు ముగిసిన పిదప స్వదేశానికి వచ్చారు. వారితో పాటు పారిశ్రామిక సాంకేతికత కూడా తీసుకురాబడింది. ఈ సాంకేతిక పరిజ్ఞానం ఫ్రాన్స్ దేశపు పారిశ్రామిక విప్లవానికి చాలా తోడ్పడింది. బ్రిటన్‌లో ఫ్రాంకొయిస్-డి-వెండల్ తయారైన నూలు చుట్టలు (కుదుర్లు) ఉపయోగించసాగారు. 1830 - 1860 సంవత్సరాల కాలంలో ఫ్రాన్సు నందు జౌళి ఉత్పత్తి రెండింతలు పెరిగింది.



ఫ్రాంకొయిస్-డి-వెండల్ కుటుంబీకులు బ్రిటిష్ సాంకేతిక పరిజ్ఞానాన్ని 'లోరైన్' నగరానికి తీసుకువచ్చారు. ఈ కుటుంబం నీటి ఆవిరి యంత్రాన్ని బొగ్గు గనుల్లో, ఇనుమును కరిగించే "పడ్లింగ్ బట్టీ"ని పరిచయం చేశారు. 1860లో వెండల్ కుటుంబం వద్ద పదివేలుకు పైగా కార్మికులు పనిచేస్తూ ఉండేవారు. వ్యాపారాన్ని పలుశాఖలకు విస్తరింపజేశారు. ఇనుప మార్గాల నిర్మాణం, ఓడల నిర్మాణం మొదలైన భారీ పరిశ్రమల స్థాపన కూడా చేశారు.

'అల్సాస్ ప్రావిన్సు'లోని 'ముల్‌హౌస్' నగరం యంత్ర నిర్మాణంలో ఉపయోగించే అచ్చులు తయారీకి ప్రసిద్ధి చెందింది. ప్రపంచం పలుప్రాంతాల నుండి నిర్మాణదారులు ఈ నగరానికి వచ్చేవారు. ఈ అవకాశాలను ఆధారంగా చేసుకొని ముల్‌హౌస్ సంస్థాపకులు పలు శాఖలుగా విస్తరించి, పలు వృత్తులలో ప్రవేశించి భారీ యంత్రాల నిర్మాణదారులుగా వృద్ధి చెందారు. సెయింట్ సామోండ్ నందు ఇనుము ఉత్పత్తిలో అభివృద్ధి ఏర్పడింది. 1820 లో ఇనుమును శుద్ధి చేసే బ్రిటిష్ సాంకేతిక పరిజ్ఞానం ఈ నగరంలో ఉపయోగించబడింది.

1832 లో ఫ్రాన్స్ నందు సెయింట్ ఇటియన్ - ఆండ్రెజియుర్స్ నగరాల మధ్య మొదటి రైలు మార్గం నిర్మించబడింది. దీనిననుసరించి చాలా ప్రాంతాల్లో రైలు మార్గాలు నిర్మించబడ్డాయి. 19 వ శతాబ్దం చివరి నాటికి వాహనాల ఉత్పత్తిలో ఫ్రాన్స్ దేశం ప్రముఖ స్థానాన్ని సంపాదించుకొన్నది. ఈ నాటికీ ప్రసిద్ధిచెందిన రెండు ఫ్రాన్స్ దేశపు వాహన నిర్మాణ సంస్థలు 1891 లోనే స్థాపింపబడినాయి అనేది గమనించాల్సిన విషయం. అర్మాన్ ప్యూగాట్ సంస్థ తమ మొదటి బ్యాచ్ వాహనాలను ఉత్పత్తి చేసింది. 1898 లో 'లూయి రెనాల్ట్' అనే వ్యక్తి నాలుగు చక్రాల వాహనాన్ని రూపొందించాడు. క్రమంగా 'సొసైటీ రెనాల్ట్' (రెనాల్ట్ సోదరుల కంపెని) అధిక పరిమాణంలో వాహనాల్ని ఉత్పత్తి చేయ ఆరంభించారు.





పాత రెనాల్ట్ కారు.

1806 లో ఫ్రాన్స్ నందు వ్యవసాయ రంగంలో ఉన్న జనాభా 65.1 శాతం. 1896 లో ఈ శాతం 42.5% కి పడిపోయింది. అదే సమయంలో పరిశ్రమల రంగంలో ఉపాధి పొందుతున్నవారి శాతం 20.4 నుండి 31.4% కి పెరిగింది.

జర్మనీలో పారిశ్రామిక విప్లవం

పారిశ్రామిక విప్లవానికి అనుకూలమైన సహజ వనరులు జర్మనీలో అమరి ఉండినవి. సార్, రూర్, పశ్చిమ సిలేసియా, సక్సోని ప్రాంతాల్లో బొగ్గు నిల్వలు ఉండేవి. ఎర్జ్‌బిర్జ్, హార్జ్ పర్వతాలు, పశ్చిమ సిలేసియాలో ఇనుప ఖనిజ నిక్షేపాలు లభించేవి. ఐనప్పటికి జర్మని అభివృద్ధికి సవాలుగా నిలిచిన శాశ్వత కట్టుబానిసత్వ పద్ధతి కలిగిన భూస్వామ్య సామాజిక, రాజకీయ వ్యవస్థ మరియు పరిశ్రమల స్థాపనకు అనుసరించబడిన కఠినమైన హక్కుల విధానము ముఖ్యమైనవిగా చెప్పగలం.

ఉత్తర సముద్రంలో ఉన్న బ్రెమన్, హాంబర్గ్ అనే రెండు ఓడరేవులు మాత్రమే సురక్షితమైనవి. ఐతే వీటన్నిటి కంటే పారిశ్రామిక విప్లవానికి ప్రధాన అడ్డంకి జర్మనీ రాజకీయ వ్యవస్థే. 1871 సం॥కి ముందువరకు జర్మనీ పలు రాష్ట్రాలు గా విడిపోయి ఉండేది వీటిలో 'ప్రష్యా' అతి పెద్ద రాష్ట్రం.

9th_History_Telugu_Unit_10.indd 144 16-08-2019 15:51:19

పోటీని నియంత్రించడానికి, ధరల పెరుగుదలను దక్కించుకోవడానికి ఉత్పత్తిదారులు, సరఫరాదారులు ఏర్పరచుకున్న సమ్మిళిత సంఘమే "కార్టెల్".

జర్మనీలో పారిశ్రామిక విప్లవం ఏర్పడడానికి, జర్మనీ ఏకీకరణకు రైలు మార్గాలు ముఖ్య పాత్ర వహించాయి. 1835 డిసెంబర్‌లో న్యూరెంబర్గ్, ఫర్త్ నగరాల మధ్య మొదటి రైలు మార్గం నిర్మించబడింది. రైలు మార్గాల నిర్మాణంలో ప్రైవేటు యాజమాన్యం ముందే ప్రయత్నాలు జరిపింది, అయితే మూలధనంలేమి ఏర్పడినప్పుడు ప్రభుత్వం సహకరించింది. కొన్ని ప్రాంతాల్లో రైలు మార్గాల నిర్మాణ పనులు జాతీయం చేయబడ్డాయి. ప్రష్యానందు రైలు మార్గాలను అనుసంధానించే పనులను ప్రభుత్వమే ప్రైవేటు యాజమాన్యాలతో కలసి చేపట్టింది. 1842లో రైలు మార్గాల నిర్మాణ ప్రణాళిక కొరకు 'రైల్వే నిధి' అనే ప్రత్యేక నిధిని కేటాయించింది. ప్రష్యాలో అనుసంధానిత రైలు మార్గాల కేంద్రంగా బెర్లిన్ నగరం ఏర్పడింది. జొల్ వెరెయిన్ సమితి సభ్య దేశాలు రైలు మార్గాలతో కలుపబడినందువల్ల వ్యాపార, వర్తక పనులు వేగవంతమైనాయి.

చివరగా 1871లో వేర్వేరుగా ఉన్న జర్మనీ ప్రభుత్వాలు ఒకటిగా చేరి ఒకే రాజ్యంగా ఆవిర్భావం చెందాయి. ఇదే విధంగా 19వ శతాబ్దం చివరి నాటికి అతిపెద్ద పారిశ్రామికీకరణ జరిగిన దేశంగా జర్మనీ ఏర్పడింది. పారిశ్రామిక విప్లవానికి నాంది పలికిన ఇంగ్లాండ్‌ను అధిగమించి, అమెరికా దేశానికే పోటీగా తయారయ్యింది. విద్యుత్ సాధనాల ఉత్పత్తికి సీమెన్స్ మొదలైన సంస్థలకు అవకాశం ఇవ్వబడింది. పొటాషియం ఉప్పు, రంగులు, మందులు, సామగ్రి, సింథటిక్స్ మొదలైన రసాయన పదార్థాల తయారీలో జర్మనీ రాణించింది. రసాయన పదార్థాల తయారీలో బేయర్, హెస్ట్ మొదలైన సంస్థలు పేరుపొందాయి. వాహన తయారీ పరిశ్రమ జర్మనీని ఒక నాయకత్వ దేశంగా మార్చింది. ప్రపంచంలో జర్మనీ దేశపు డైమ్లర్, బెంజ్ వాహనాలు ప్రసిద్ధి పొందాయి.

ఆవిరి యంత్రం ఉపయోగం వల్ల 1837లో 419 గా ఉన్న ప్రష్యాలోని పరిశ్రమలు సంఖ్య 1849 లో 1444 కు పెరిగాయి. 1820 లో 10 లక్షల టన్నులుగా ఉన్న నేల బొగ్గు ఉత్పత్తి ఆ తర్వాత 30 సంవత్సరాలలో అరవై లక్షల టన్నులకు పైగా పెరిగింది. 1810లో 46,000 టన్నులుగా ఉన్న ఇనుము ఉత్పత్తి 1850 నాటికి 5,29,000 టన్నులకు పెరిగింది. 1850లో 3,638 మైళ్ళ దూరం ఉన్న రైలు మార్గాలు 1870లో 11,600 మైళ్లకు పెరిగాయి.



డైమ్లర్ కర్మాగారం

10.4 అమెరికా దేశంలో రెండవ పారిశ్రామిక విప్లవం

శారీరక శ్రమ నుండి యాంత్రిక మరియు సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తిని పెంచడం అమెరికా పారిశ్రామిక విప్లవపు ఆరంభ దశ. ఇంగ్లాండ్‌కు చెందిన శామ్యూల్ స్లేటర్ పదేళ్ల వయసు నుండి వస్త్ర పరిశ్రమలో పని చేసి సొంతంగా పరిశ్రమ నెలకొల్పేటంత అనుభవాన్ని గడించాడు. అమెరికా వాళ్ళు కొత్త సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఆసక్తి కలిగి ఉంటారని విని, ఎలాంటి అనుమతి లేకుండా 1789లో న్యూయార్క్ నగరానికి చేరుకొని జీవించసాగాడు. రోట్స్ దీవిలోని ప్రసిద్ధ పారిశ్రామికవేత్త 'మోసస్ బ్రౌన్' దగ్గరికి వెళ్లి ఉపాధి అడిగాడు. బ్రౌన్ ముందే వస్త్ర పరిశ్రమ స్థాపించి నష్టపోయాడు. ఈసారి శామ్యూల్ స్లేటర్ పనిలో పెట్టుకున్నాడు.



శామ్యూల్ స్లేటర్



ఆండ్రూ జాక్సన్

9th_History_Telugu_Unit_10.indd 145 16-08-2019 15:51:19

1793లో మరలా ప్రారంభమైన వస్త్ర పరిశ్రమ, నీటి ఆవిరి యంత్ర సహాయంతో నడిచే ఏకైక అమెరికా దేశపు వస్త్ర పరిశ్రమగా మారింది. 1800 ప్రాంతంలో స్లేటర్ యొక్క బట్టల పరిశ్రమను పరిశీలించిన చాలామంది వస్త్ర పారిశ్రామిక వేత్తలు తమ పరిశ్రమలలో కూడా సాంకేతికతను ప్రవేశపెట్టనారంభించారు. స్లేటర్ ఎంత ప్రసిద్ధుడయ్యాడంటే అమెరికా అధ్యక్షుడు "ఆండ్రూ జాక్సన్" స్లేటర్‌ను "అమెరికా పారిశ్రామిక విప్లవపిత" గా పొగిడాడు.

19వ శతాబ్దంలో అమెరికా కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఆవిష్కరణలు మొదలు పెట్టింది. రాబర్ట్ ఫుల్టన్, హడ్సన్ నదిలో నీటి ఆవిరి పడవ (స్టీమ్ బోట్) రవాణా ప్రారంభించాడు. సామ్యూల్ మోర్స్ టెలిగ్రాఫ్ కనిపెట్టాడు. ఎలియాస్ హోవే "కుట్టు మిషన్" కనిపెట్టడం అమెరికా అంతర్యుద్ధం ముందే జరిగిపోయింది.

> 1846లో ఎలియాస్ హోవే అనే అమెరికన్ శాస్త్రవేత్త బట్టలు కుట్టే యంత్రాన్ని ఆవిష్కరించాడు. బట్టలను బ్లీచింగ్ చేయడం, రంగులు మరియు అద్దకం మొదలైన కొత్త విధానాలు కనిపెట్టడంతో 19వ శతాబ్దం ప్రథమార్థంలో రంగు రంగుల వస్త్రాలు తయారు చేయబడ్డాయి.

అంతర్యుద్ధం తర్వాత పారిశ్రామికీకరణ చాలా వేగవంతమైంది. 1869లో ఖండాలను కలిపే మొదటి రైలు మార్గం నిర్మించబడింది. ఇది ప్రజా రవాణా, సరకుల రవాణా, ముడి పదార్థాలు దిగుమతి మొదలైన వాటికి చాలా ఉపయోగపడింది. దీని ఫలితంగా అమెరికాలో ఊహించని విధంగా నగరీకరణ, రాష్ట్రాల వ్యాప్తి జరిగింది. 1860 నుండి 1900 వరకు ప్రపంచంలోని చాలా దేశాల నుండి 1 కోటి 40 లక్షల మంది ప్రజలు అమెరికాకు వలస వెళ్లారు. చాలా పరిశ్రమలలో పనులకు చేరుకున్నారు. థామస్ అల్వా ఎడిసన్ విద్యుత్ బల్బును కనిపెట్టడం(1879), అలెగ్జాండర్ గ్రాహంబెల్, దూరవాణి కనిపెట్టడం (1885)తో ప్రపంచం గుర్తుపట్టలేని విధంగా మారిపోయింది.



జాన్ డి రాక్‌ఫెల్లర్

అమెరికాలో భారీ మొత్తంలో ఉక్కు ఉత్పత్తిని 'కార్నేగి ఆండ్రూ' అనే పారిశ్రామికవేత్త ప్రారంభించాడు. ఇతడు ఇనుము తయారీకి ముడి ఇనుము ఇచ్చే గనులు, ఉత్పత్తి మిల్లులు చివరి దశగా ఇనుప రేకులు మొదలైన వాటిని రూపొందించే ఉష్ణ బట్టీలు, ఉత్పాదక వస్తువులను రవాణా చేసే రైలు మార్గాలు, నౌకా రవాణా లాంటి ఒక్కొక్కదానిని కొని, ఉక్కు ఉత్పత్తిలో ఒక్కొక్క దశను తన స్వాధీనానికి తెచ్చుకోసాగాడు. ఇదిలా ఉంటే 'జాన్ డి రాక్ ఫెల్లర్' చాలా భారీ పరిశ్రమలను ఒక్కటిగా చేసి ఓ సామాజిక సేవా సంస్థను స్థాపించాడు. తన స్టాండర్డ్ ట్రస్ట్ శాఖ యొక్క 90 శాతం పెట్టుబడులను తన గుత్తాధిపత్యం కిందికి తెచ్చి పోటీని తగ్గించాడు. ఇలాంటి భారీ కంపెనీల మధ్య పోటీ వల్ల చిన్న పరిశ్రమలు ఆందోళనకు గురికాబడ్డాయి. అమెరికా ప్రభుత్వం రైలు మార్గాల నిర్మాణానికి భూములు ఇవ్వడమే కాకుండా, విదేశీ కంపెనీల పోటీ నుంచి అమెరికా సంస్థలకు భద్రతనిచ్చింది.

ఒక గ్రామీణ సమాజంగా ఉన్న అమెరికా నగర సమాజంగా మారడానికి పారిశ్రామిక విప్లవమే కారణమని చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన యువతకు పట్టణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు మెరుగుపడడం కలిసివచ్చింది. నగరాలకు వలసలు ప్రారంభమయ్యాయి. ఇలా యూరోపియన్ దేశాల నుంచి కూడా మిలియన్ల కొద్దీ జనాభా వలస రావడం జరిగింది. ఇలా నగరాలకు తరలివచ్చిన జనాభాకు అవసరమైన గృహ వసతి కల్పన కష్టమైపోయింది. కొత్తగా వచ్చిన వలస కార్మికులు నగర పరిసరాలలోనే గుడిసెలలో నివసించడం ప్రారంభించారు. వీధులలోనే మురికి నీరు వ్యాపించసాగింది. తాగునీటి వసతి లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితులలో అంటు వ్యాధులు వ్యాపించాయి.

10.5 శ్రామిక వర్గ ఉద్యమాలు



రైలు కార్మికుల సమ్మె-1877

పరిశ్రమలలో దారుణమైన స్థితిగతులు, ఎక్కువ పనిగంటలు, తక్కువ కూలి, స్త్రీలు, పిల్లల శ్రమ దోపిడి మొదలైన అంశాలు కార్మిక సంఘాల ఏర్పాటుకు కారణమైనాయి. అమెరికా అంతర్యుద్ధం తరువాత కార్మికులు

9th_History_Telugu_Unit_10.indd 146 16-08-2019 15:51:19

సమ్మెలు ప్రారంభించారు. వీటిలో 1877 లో సంభవించిన రైలు రోడ్డు కార్మికుల సమ్మె, గొప్ప సమ్మెగా పేర్కొనవచ్చు. ఆర్థిక స్థితి మందగమనం కారణంగా వేతనాలు తగ్గించడం ఈ సమ్మెకు మూలకారణం. పశ్చిమ వర్జీనియాలో ప్రారంభమైన ఈ సమ్మె 45 రోజులలోనే మరో మూడు రాష్ట్రాలకు వ్యాపించింది. యాజమాన్య సంరక్షకులు, దేశరక్షక దళాలు, సైన్యం, కిరాయి మూకలు మొదలగు వారిని ఉపయోగించి ఈ పోరాటాన్ని అణచివేశారు.

8MOT5

హేమార్కెట్ ఊచకోత

చికాగో నగరం హేమార్కెట్ తలము నందు 1886 మే నెల 4వ తేదీ ఓ కార్మిక నిరసనోద్యమం జరిగింది. రోజుకు 8 గంటలు పనికోరుతూ ప్రశాంతంగా కొనసాగుతున్న ఈ సభలోకి పోలీసులు ప్రవేశించి నిర్ధాక్షిణ్యంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రాణత్యాగం చేసినవారి జ్ఞాపకార్థం మే 1వ తేదిని 'మేడే' అనగా 'కార్మిక దినం'గా ఈ నాటికీ జరుపుకొంటున్నారు.



హేమార్కెట్ ఊచకోత

10.6 పారిశ్రామిక విప్లవ కాలంలో జరిగిన ముఖ్యమైన ఆవిష్కరణలు

ఆవిష్కరణ	ఆవిష్కరణ కర్త	సంవత్సరం
లోహము కరిగించు కొలిమి (ఇనుము, ఉక్కు)	అబ్రహాం డర్బి	1709
నీటి ఆవిరి యంత్రం	థామస్ న్యూకోమర్	1712
ఫ్లయింగ్ షటిల్ (జౌళి)	జాన్ కె	1733
అభివృద్ధిపరిచిన డర్బీ పద్ధతి (ఇనుము, ఉక్కు)	జాన్ స్మీటన్	1760
నూలు వడికే యంత్రం (స్పిన్నింగ్ జెన్నీ) (జౌళి)	జేమ్స్ హార్‌గ్రీవ్స్	1764
నూలు వడికే ఛట్రం (స్పిన్నింగ్ ఫ్రేమ్) (జౌళి)	రిచర్డ్ ఆర్క్ రైట్	1769
నూకోమెన్స్ నీటి ఆవిరి యంత్రం పునర్నిర్మాణం	జేమ్స్ వాట్	1769
స్పిన్నింగ్ మ్యూల్ (జౌళి)	శామ్యూల్ క్రాంప్టన్	1779
విద్యుత్ మగ్గం (పవర్ లూమ్) (జౌళి)	ఎడ్మండ్ కార్ట్ రైట్	1785
పత్తి నుండి గింజలు వేరుచేయడం (కాటన్ జిన్) (జౌళి)	ఎలి విట్ని	1793
గాలి పంపు (గనుల్లో)	జాన్ బండిల్	1807
పఫ్ఫింగ్ డెవిల్ – మొదటి నీటి ఆవిరి రైలు ఇంజన్	రిచర్డ్ ట్రెవిథిక్	1801
ది బుచర్ లోకోమోటివ్ (రైలు ఇంజన్)	జార్జ్ స్టీఫెన్‌సన్	1814
సేఫ్టీ ల్యాంప్ (గనులు)	హంఫ్రీడేవి	1815
కుట్టు మిషన్ (జౌళి)	ఎలియాస్ హోవె	1846
టెలిగ్రాఫ్ మోర్స్ కోడ్ (సమాచార రంగం)	శామ్యూల్ మోర్స్	1844
తక్కువ ఖర్చుతో ఉక్కు తయారీ విధానం	హెన్రి బెస్సిమర్	1856
దూరవాణి	అలెగ్జాండర్ గ్రాహంబెల్	1876
వైర్ లెస్ సిగ్నల్	మార్కొని	1899
ప్రకాశవంతమైన విద్యుత్ దీపం	థామస్ ఆల్వా ఎడిసన్	1888

9th_History_Telugu_Unit_10.indd 147 16-08-2019 15:51:20

10.7 భారతదేశంలో పారిశ్రామిక విప్లవం యొక్క ప్రభావం

18వ శతాబ్దం మధ్య భాగం వరకు ఇంగ్లాండు ఒక వ్యవసాయ దేశంగా ఉండేది. అదే సమయంలో భారతదేశం వ్యవసాయాధారిత దేశమే కాక, వ్యవసాయోత్పత్తులకు అత్యంత ప్రాముఖ్యత చెంది ఉండేది. 18వశతాబ్దం మొదటి పాతిక సంవత్సరాలలో భారత దేశంలో తయారై, వరదలా దూకిన అద్దకపు నూలు వస్త్రాలకు, పట్టు వస్త్రాలకు నిషేధం విధించే చట్టం ఇంగ్లాండ్లో తీసుకురాబడింది, కారణమేమంటే, జాన్కె కనిపెట్టిన ఫ్లయింగ్ షటిల్ తర్వాత 30 సంవత్సరాలలో హార్గ్రీవ్స్, ఆర్క్ రైట్, క్రాంప్టన్ మొదలైన వారు కనిపెట్టిన ఆధునిక యంత్రాల వలన నూలు వడికే, నేత నేసే పరిశ్రమలు వృద్ధి చెందాయి. బెంగాలు నందు ఒక ప్రాంతంలో పాలన కోసం కాలు పెట్టిన ఆంగ్లేయులు బెంగాలు, కర్ణాటక మొదలగు ప్రాంతాలలో దోపిడి చేసి తీసుకెళ్లిన సంపద ఇంగ్లాండు నందు పారిశ్రామిక విప్లవానికి మూలాధారమైంది. బెంగాలు నేత కార్మికులు, తూర్పు ఇండియా కంపెనీ అధికారులు మరియు వారి ఏజెంట్లు మధ్య నలిగి బాధలు పడ్డారు. ఉత్పత్తియైన వస్తువులను తామే రవాణా చేయడానికి కూడా పన్ను చెల్లించాలని ఆంగ్లేయులు భారత నేత కార్మికుల మీద భారం మోపారు. ఇంగ్లాండ్ నందలి పరిశ్రమలకు అవసరమయ్యే వాణిజ్య పంటలు మాత్రమే సాగు చేయాలని బలవంతం చేశారు. భారతదేశపు ముడి పదార్థాలను (జౌళి) ఉపయోగించి. ఇక్కడే పరిశ్రమలు నెలకొల్పి ఉండవచ్చు, కానీ ఆ మూలపదార్థాలను ఇంగ్లాండ్కు తరలించి, అక్కడ తయారయ్యే బట్టలు మొదలైన వాటిని భారతదేశంలో అమ్మి లాభాలు పొందేవారు. మన దేశపు చేనేత పరిశ్రమ, ఇంగ్లాండు యంత్ర పరిశ్రమల ధాటికి విలవిల్లాడింది. చేనేత కార్మికులకు ఉపాధి కరువైంది. ప్రాచీన ఉత్పత్తిదారుగా ఉన్న భారతదేశం, ఆ స్థానాన్ని కోల్పోయి ముడి పదార్థాల ఎగుమతిదారుగా మారిపోయింది.

19వ శతాబ్దం మొదటి పాతిక సంవత్సరాలలో డాకా మస్లిన్ బట్టలు ఇంగ్లాండుకు ఎగుమతి చేయడం నిలిపివేయబడింది. పైగా అమెరికా పోటీ వల్ల ఇండియా నుండి సరఫరా చేయబడే ముడి పత్తి ఎగుమతి క్రమంగా తగ్గసాగింది. బ్రిటన్ వస్త్ర పరిశ్రమల్లో తయారైన వస్త్రాలు తక్కువ ధరకే భారత మార్కెట్లను ముంచి వేశాయి. ఈ పరిస్థితుల్లో భారత నేతకారులు తిండికి కూడా కష్టపడేవారు.

మధురై పరిపాలనాధికారి ఒక ప్రకటనలో సుమారు 5000 చేనేత కుటుంబాలు ఒక్క పూట తిండికి కూడా నోచుకోలేక ఆకలితో అలమటిస్తున్నట్లు నమోదు చేశారు. తిరునెల్వేలి ప్రాంతపు చేనేత కార్మికులు "తమ జీవనాధారం పోగొట్టుకోబడింది. కాబట్టి తమను వేరే వృత్తి చేపట్టడానికి అనుమతించక పోవడం వల్ల మిక్కిలి మనస్తాపంతో ఉన్నామని" తెలపడాన్ని కలెక్టరు, నమోదు చేసుకున్నారు. లక్షలాది మంది కరువు కాటకాలు, ఆకలి వల్ల మరణించారు. బతకాలనుకొన్న లక్షలాది ప్రజలు దేశాన్ని వదిలి ఇంగ్లాండు వలస దేశాల్లో కట్టుబానిసలుగాను, వలస కూలీలుగాను దుర్భరమైన జీవితాన్ని గడిపారు.

సారాంశము

- పారిశ్రామిక విప్లవం ముఖ్య లక్షణాలు ఇవ్వబడినవి.
- పారిశ్రామిక విప్లవం మొట్టమొదటిసారి ఇంగ్లాండులో ఏర్పడినందుకు గల కారణాలు వివరించబడినవి.
- వస్త్ర ఉత్పత్తిలో అభివృద్ధి చెందడానికి దోహదపడిన ఆవిష్కరణలను గురించి చర్చించబడింది.
- ఇనుము మరియు ఉక్కు ఉపయోగం, అన్ని రకాల పరిశ్రమలను యాంత్రికీకరణ చేసింది. దానివల్ల రవాణా, సమాచార రంగాలలో ఏర్పడిన అతివేగ వృద్ధి గురించి వివరించబడింది.
- పారిశ్రామికాభివృద్ధి పరిసరాల మీద, జీవన స్థితిగతుల మీద ఏర్పరచిన ప్రభావాన్ని గురించి ప్రధానంగా వివరించబడింది.
- ఫ్రాన్స్, జర్మనీ, అమెరికా దేశాల్లో పారిశ్రామిక విప్లవ వ్యాప్తి గురించి తెలుపబడింది.
- ఉద్యమ పోరాటాలు మరియు త్యాగాలు ఫలితంగానే శ్రామిక వర్గ హక్కులు లభించాయి. శ్రామిక సంఘాలు, వాటి మీద అమెరికా ప్రభుత్వం సాగించిన అణచివేత, మొదలగు వాటి మీద ప్రత్యేక దృష్టి ఉంచబడింది.

9th_History_Telugu_Unit_10.indd 148 16-08-2019 15:51:20

మూల్యాంకనము

I సరియైన జవాబును గుర్తించుము.

1. నీటి ఆవిరి పడవ (స్టీమ్ బోట్) రవాణా సేవను స్థాపించిన వారు ఎవరు?
   అ) ఆర్క్ రైట్
   ఆ) శ్యామ్యూల్ క్రాంప్టన్
   ఇ) రాబర్ట్ ఫుల్టన్
   ఈ) జేమ్స్ వాట్

2. మాంచెస్టర్ వస్త్ర ఉత్పత్తికి అనుకూలమైన ప్రదేశంగా ఎందుకు భావించబడింది?
   అ) భూమి లభ్యత
   ఆ) అధిక మానవ వనరులు
   ఇ) మంచి జీవన స్థితులు
   ఈ) శీతల వాతావరణం.

3. కుట్టు యంత్రాన్ని కనిపెట్టిన వారు ఎవరు?
   అ) ఎలియాస్ హోవే
   ఆ) ఎలి–విట్ని
   ఇ) శామ్యూల్ క్రాంప్టన్
   ఈ) హంఫ్రి డేవి

4. నీటి ఆవిరి యంత్రాన్ని ఫ్రాన్స్‌లో పరిచయం చేసిన కుటుంబం ఏది?
   అ) డి వెండెల్
   ఆ) డి హిండల్
   ఇ) డి ఆర్మన్
   ఈ) డి రెనాల్ట్

5. స్లేటర్‌ను అమెరికా పారిశ్రామిక విప్లవపిత అని పొగిడిన వారు ఎవరు?
   అ) ఎఫ్.డి.రూజ్‌వెల్ట్
   ఆ) ఆండ్రూ జాక్సన్
   ఇ) విన్‌స్టన్ చర్చిల్
   ఈ) ఉడ్రో విల్సన్

6. క్రింది వాటిలో దేనిని హేమార్క్ ఉందంతం స్మారక దినంగా ప్రకటించిరి?
   అ) స్వాతంత్ర దినం
   ఆ) వ్యవసాయదారుల దినం
   ఇ) కార్మిక దినం
   ఈ) త్యాగుల దినం

7. జోల్‌వెరెయిన్ పన్నుల సమితి ఎక్కడ రూపొందెను?
   అ) ఇంగ్లాండు
   ఆ) జర్మనీ
   ఇ) ఫ్రాన్స్
   ఈ) అమెరికా

8. ఫ్రాన్స్‌లో మొదటి మోటారు వాహనాలను ఉత్పత్తి చేసిన వారు ఎవరు?
   అ) లూయి రెనాల్ట్
   ఆ) అర్మాండ్ ప్యూజ్ కాట్
   ఇ) థామస్ ఆల్వా ఎడిసన్
   ఈ) మెక్ ఆడం

9. ఏ ఆవిష్కరణ పత్తి నుండి గింజలను వేరు చేసింది,
   అ) రోలింగ్ యంత్రం
   ఆ) కాటన్ జిన్
   ఇ) స్పిన్నింగ్ మ్యూల్
   ఈ) స్పిన్నింగ్ జెన్ని

10. కింది వాటిలో ఏది ఇనుమును కరిగించుటకు పూర్వకాలంలో ఉపయోగపడింది?
    అ) కోక్ ఆ) బొగ్గు
    ఇ) కట్టెలు ఈ) కాగితాలు

II ఖాళీలను పూరించండి

1. _____ ఇంగ్లాండు నందు పురుషులకు ఓటు హక్కును కోరింది.
2. _____ ప్రపంచం మొత్తం రహదారుల నిర్మాణ పద్ధతిని మార్చి వేయబడింది.
3. తక్కువ ఖర్చుతో వేగంగా ఉక్కును ఉత్పత్తి చేసే పద్ధతిని _____ కనిపెట్టాడు.
4. శాస్త్రీయ స్వామ్యవాదాన్ని ప్రతిపాదించిన వారు _____
5. జర్మనీలో మొదటి రైలు మార్గం _____ సంవత్సరంలో ప్రారంభించబడింది.

III జతపరచండి

1. బెంజ్	–	అమెరికా
2. రక్షణ దీపం	–	లూయీ రెనాల్ట్
3. నాలుగు చక్రాల వాహనం	–	హంఫ్రి డేవి
4. రైలు రోడ్డు కార్మికుల బృహత్ సమ్మె	–	లాంక్‌షైర్
5. నేల బొగ్గుగని	–	జర్మనీ

9th_History_Telugu_Unit_10.indd 149 16-08-2019 15:51:20

IV సరైన కథనాన్ని కనిపెట్టండి

1. i) ఇంగ్లాండు గని యజమానులు గనుల లోపల నీటి నిల్వల సమస్యను ఎదుర్కొన్నారు.
   ii) ఈ పనిలో మానవ సామర్థ్యాన్ని వినియోగించడం తక్కువ ఖర్చుతో కూడినదిగా ఉంటుంది.
   iii) గనుల్లోంచి నీటిని బయటకు తోడే నీటి ఆవిరి యంత్రాన్ని న్యూటన్ కనిపెట్టాడు.
   iv) గనుల్లోంచి నేలబొగ్గును పొందాలంటే నీటిని తొలగించాల్సి ఉంటుంది.
   అ) (i) సరి
   ఆ) (ii) మరియు (iii) సరి
   ఇ) (i) మరియు (iv) సరి
   ఈ) (iii) సరి
2. i) తమ హక్కుల సాధన కోసం కార్మికులు, కార్మిక సంఘాలను ఏర్పరచుకున్నారు.
   ii) జర్మనీ ప్రభుత్వ విధానాలు పారిశ్రామిక విప్లవానికి, ముఖ్యమైన సవాలుగా ఉండేవి.
   iii) యజమానులను కాపాడటానికి కార్ల్ మార్క్స్ సోషలిజాన్ని ప్రతిపాదించాడు.
   iv) జర్మనీ దేశంలో సహజ వనరులు ఏవీ లేవు.
   అ) (i) సరి
   ఆ) (ii) మరియు (iii) సరి
   ఇ) (i) మరియు (iv) సరి
   ఈ) (iii) సరి
3. **ప్రకటన:** సెలవు పొందాలనే హక్కును శ్రామికులు కలిగి యుండిరి.
   కారణం: శ్రామికుల భద్రత కొరకు చట్టాలు ఉండేవి.
   అ) ప్రకటన సరి, కారణం సరికాదు
   ఆ) ప్రకటన, కారణం రెండూ సరికాదు.
   ఇ) ప్రకటన, కారణం రెండూ సరి.
   ఈ) ప్రకటన సరి, కారణం ప్రకటనకు సరైన వివరణ కాదు.
4. **ప్రకటన:** స్లేటర్ అమెరికా పారిశ్రామిక విప్లవం యొక్క పిత అని పిలువబడ్డాడు.
   కారణం: స్లేటర్ వస్త్ర పరిశ్రమకు నకలుగా పలు నూలు మిల్లులు ఉద్భవించాయి. ఆయన సాంకేతికత ప్రసిద్ధి పొందింది.
   అ) ప్రకటన సరి, కారణం ప్రకటనకు సరైన వివరణ.
   ఆ) ప్రకటన సరికాదు, కారణం ప్రకటనకు సరైన వివరణ.
   ఇ) ప్రకటన, కారణం రెండూ సరికాదు.
   ఈ) ప్రకటన, కారణం రెండూ సరైనవి.

V ఒక్కొక్క శీర్షిక కింద ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.

1. కార్మిక ఉద్యమం
   అ) సంస్కరణ బిల్లు ఎప్పుడు ప్రవేశపెట్టబడినది?
   ఆ) ఓటు హక్కును ఎవరికి కలిపించిరి?
   ఇ) శాసన సంఘం అనగానేమి?
   ఈ) శాసనవాదుల కోరికలు ఏవి?
2. రవాణా మరియు సమాచార వ్యవస్థ.
   అ) ఇంగ్లాండులో ప్రారంభించబడిన మొదటి రైలు మార్గం ఏది?
   ఆ) ఉత్పత్తి అయిన సరుకులను మార్కెట్‌కు ఎలా తరలించేవారు?
   ఇ) నీటి ఆవిరి పడవను కనిపెట్టింది ఎవరు?
   ఈ) న్యూయార్క్ నుండి అల్బని వరకు ఎవరు ప్రయాణించిరి?

VI కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబు రాయండి.

1. పారిశ్రామిక విప్లవం కాలంలో ఇంగ్లాండు నందు శ్రామికులు జీవించే ప్రదేశాలు ఏ స్థితిలో ఉండేవి?
2. ఇంగ్లాండులో నగరీకరణకు గల కారణాలు ఏవి?
3. హేమార్కెట్ ఊచకోత గురించి క్లుప్తంగా రాయండి.
4. లూయి రెనాల్ట్ గురించి నీకు ఏమి తెలియును?
5. పారిశ్రామిక విప్లవం యొక్క ఏవేని రెండు ముఖ్యమైన ఫలితాలను రాయండి.

VII విశదంగా జవాబు రాయండి.

1. అమెరికాలో రెండవ పారిశ్రామిక విప్లవం ఏర్పడుటకు గల కారణాలను వరుసగా రాయండి.
2. ఇంగ్లాండ్ పారిశ్రామిక విప్లవం వలన భారత దేశంలో ఏర్పడిన ఫలితాలు ఏవి?

చరిత్రతో సరదా

విద్యార్థి కృత్యాలు

పారిశ్రామిక విప్లవం మంచి, చెడులను గురించి మాటల పోటీ (వక్తృత్వం) నిర్వహించండి.

బట్టలు, ఆకృతులు మరియు అద్దకం మొదలైనవి ఉత్పత్తి చేసే ప్రదేశాలు భారతదేశంలో ఎక్కడెక్కడ ఉన్నాయో పట్టిక తయారు చేయండి.

నియోజన కృత్యం

పారిశ్రామిక విప్లవ సమయంలో ఆవిష్కరింపబడిన యంత్రాలు, పరికరాల చిత్రాలను సేకరించండి.

నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగించి ఆధునిక ప్లాస్టిక్ రోడ్డు నిర్మించడాన్ని గురించి రాయండి.

9th_History_Telugu_Unit_10.indd 150 16-08-2019 15:51:20

పరిశీలనా గ్రంథాలు

1. Eric Hobsbawm, *The Age of Revolution*, 1789-1848, Phoenix Press, London, 1961
2. Eric Hobsbawm, *Industry and Empire: The Birth of the Industrial Revolution*, The New Press, 1999.
3. Peter N Streams, *The Industrial Revolution in World History*, Routledge, 2018.
4. James E. Swain, *A History of World Civilization,* Vol. I & II, McGraw Hill Book Co, 1947.
5. J.H. Nelson , *The Madura Country: A Manual* (1868)
6. A.J. Stewart, *A Manual of the Tinnevelly District in the Presidency of Madras* (1879).



అంతర్జాల కృత్యం
పారిశ్రామిక విప్లవం

ఇంటరాక్టివ్ టైమ్‌లైన్ ఉపయోగించి ప్రపంచ చరిత్ర ముఖ్య సంఘటనలను తెలుసుకుందాం



సోపానాలు

సోపానం– 1 URL లేదా QR Code కోడ్ ఉపయోగించి ఈ కృత్యానికి సంబంధించిన అంతర్జాల పేజీకి వెళ్ళండి.

సోపానం– 2 సెర్చ్‌ను క్లిక్ చేసి, టైమ్‌లైన్‌ను ఎంటర్ చేయండి. ఉదా॥ Industrial Revolution

సోపానం-**3** full screen mode మీద క్లిక్ చేయండి.

సోపానం-**4** బొమ్మలతో కూడిన సంఘటనలను చూడడానికి Timeline events ను అన్వేషించండి.

URL:

https://www.timetoast.com/categories (or) scan the QR Code

లిపటములు సూచిక కొరకు మాత్రమే.

9th_History_Telugu_Unit_10.indd 151 16-08-2019 15:51:21

అధ్యాయము
11

ఆసియా మరియు ఆఫ్రికాలలో వలసవాదం



అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు తెలుసుకోవలసినవి

- ఆగ్నేయా ఆసియాలోని ఏర్పడిన వలస రాజ్యాలు.
- పోర్చుగీసు, స్పానిష్, డచ్, ఫ్రెంచి, బ్రిటీషు మరియు అమెరికన్ వలసరాజ్యాల ఏర్పాటు.
- మలయా ద్వీప కల్పం, ఇండోనేషియా, బర్మా, ఇండో–చైనా ఫిలిప్పీన్స్ లపై వలస రాజ్యాధిపత్య ప్రభావము.
- ఆఫ్రికా ఆక్రమణ; డచ్, బ్రిటీష్, పోర్చుగీసు, జర్మను, మరియు బెల్జియం వలస రాజ్యపాలన.
- భారతదేశంలో బ్రిటీషు (ఆంగ్లేయుల) వలస రాజ్యపాలన; భారతీయ ఆర్థికరంగమునందు వలసరాజ్యాధిపత్యం.
- భారతదేశంలో ఆంగ్లేయుల పాలనకాలంనాటి ఆర్థిక రంగ ప్రభావాలు.

8PF5A

పరిచయం

ఒక దేశం మరోదేశాన్ని లోబరుచుకొని, దానిపై ఆధిపత్యం చెలాయించుటను "వలసవాదం/Colonism" అందురు. వలసవాదం లాగానే, తమ అధీనంలో ఉన్న ప్రాంతాలపై రాజకీయ మరియు ఆర్థిక ఆధిపత్యమును చెలాయించుటను 'సామ్రాజ్యవాదం' Imperialism అంటారు. స్టాన్‌ఫోర్డ్ తత్త్వ విజ్ఞాన నిఘంటువు' ప్రకారం 'వలసవాదం' మరియు "సామ్రాజ్యవాదం" మధ్య గల వ్యత్యాసాలు: 'కాలనీ' అనుపదము కలోనస్ అను లాటిన్ పదం నుండి గ్రహింపబడెను. కలోనస్ అనగా "రైతు" అని అర్థం. ఒక దేశ లేదా ప్రాంత ప్రజలు క్రొత్త దేశంలో లేదా ప్రాంతములోనికి వలస వచ్చి ప్రాంతంలో శాశ్వత నివాసాలను ఏర్పరుచుకొని జీవిస్తూ, ఉండినను, తమ మాతృభూమిపై ప్రగాఢమైన రాజకీయ విశ్వాసాలను కలిగి ఉండుటను వలసవాదం సూచిస్తుంది. "ఆధిపత్యం లేదా అధికారం" అను అర్థమునిచ్చెడి "ఇంపీరియం" అను పదము ఇంపీరిలియజం అను లాటిన్ పదము నుండి రూపొందెను. అనగా ఒక దేశం వలసనివాసం, సార్వభౌమాధికారం, లేదా పరోక్ష నియంత్రణా చర్యలద్వారా మరోదేశంపై ఆధిపత్యం చెలాయించుట అని భావం.

9th_History_Telugu_Unit_11.indd 152 16-08-2019 15:52:30

ప్రపంచ చరిత్రలో, ఐరోపా వలె మరే ఇతర ఖండములు వలస రాజ్యపాలనలను పొంది యుండలేదు; దీనిని ఆధునిక ఐరోపా నాగరికత అభివృద్ధికి దోహదపడెను కదా? యని సమర్థించుటకు వీలుకాదు. నిజానికి పాశ్చాత్య దేశాలుతప్ప ఇతర ప్రపంచమంతయూ రెండవ ప్రపంచయుద్ధ కాలం వరకు, ఏదో ఒక ఐరోపా దేశ ఆధిపత్య పాలనక్రింద నాలుగు శతాబ్దాల పాటు ఉండెననుట విస్పష్టం.

పాశ్చాత్యులు ఆసియా మరియు ఐరోపా నందు ఏర్పరచిన వలసరాజ్య ఆధిపత్యాన్ని గూర్చి ప్రస్తుత పాఠంనందు తెలుసుకుందాం.

11.1 ఆసియాలో వలసాధిపత్యం (ఆగ్నేయ ఆసియా)

ఆగ్నేయ ఆసియా

'ఆగ్నేయ ఆసియా' అను పదం రెండవ ప్రపంచయుద్ధ కాలం నుండి ఉపయోగింపబడినది. మలయా,డచ్ తూర్పు ఇండియా, బర్మా, సియాం, ఫ్రెంచి ఇండో–చైనా మరియు ఫిలిప్పీన్స్ ప్రాంతాలన్నింటినీ చేర్చి "ఆగ్నేయ ఆసియా" అని పిలిచిరి. ఇందులో సియాం (థాయిలాండ్) మాత్రం స్వతంత్ర రాజ్యం కాగా, మిగిలిన ప్రాంతాలపై డచ్చీయులు,ఆంగ్లేయులు మరియు ఫ్రెంచీయులు ఆధిపత్యం చెలాయించారు.

మలయా ద్వీపకల్పం

15 వ శతాబ్ద చివరికాలంలో ఐరోపా వర్తకులు సుగంధ ద్రవ్యాల కొరకు హిందూ మహా సముద్రమును దాటి ఆగ్నేయ ఆసియాలోనికి ప్రవేశించారు. పోర్చుగీసువారు తమ ప్రభువు కొరకు ప్రఖ్యాత మలక్కా అంతర్జాతీయ వాణిజ్య సముదాయాన్ని ఆక్రమించుకొన్న సమయంలో, శ్రీ విజయ మరియు మజపహిత్ సామ్రాజ్యాలు విచ్ఛిన్నమై, పలు చిన్న రాజ్యాలుగా విడిపోయెను. గోవా మరియు మలక్కాను చేజిక్కించుకున్న పోర్చుగీసు సైనిక నాయకుడు "ఆల్బుకర్క్" మరియు అతని తర్వాతి పోర్చుగీసు నాయకులు సుగంధ ద్రవ్యాల వాణిజ్యముపై శ్రద్ధ వహించిరి. దీనికై నావికా సైన్యం సహాయంతో గొలుసుకట్టులాగ తమ వాణిజ్య పట్టణములను అనుసంధానం చేసిరి. ప్రారంభకాలంలో వీరు స్వదేశీపాలకుల పాలనా విషయాల్లో జోక్యం కల్పించుకోలేదు. వీరికి తర్వాత భారతదేశంలో వలసలు ఏర్పరచుకున్న డచ్చీయులు మరియు ఆంగ్లేయుల ప్రాబల్యం పెరగడంతో పోర్చుగీసువారి ఉనికి ప్రశ్నార్థకమయ్యెను. తత్ఫలితంగా, ఈ మూడు ఐరోపా శక్తుల మధ్య నెలకొనిన ఆధిపత్య పోరాట సంఘటనలు 17వ శతాబ్దపు ప్రధాన అంశములయ్యెను.



ఆల్బుకర్క్

1641న డచ్చీయులు ' మలక్కాను' చేజిక్కించుకోవడం ద్వారా, పోర్చుగీసు స్థావరాలను ఆక్రమించుకొనుట ప్రారంభించారు. 1619లో బటావియా (ప్రస్తుత జకార్తా) నందు స్థావరాన్ని ఏర్పరచుకొన్న తర్వాత, స్థానిక సూల్తానుల పరిపాలనలో జోక్యం కల్పించుకొనిరి. 1682లో ఆంగ్లేయులను "బాంటం" నుండి పాలద్రోలడం ద్వారా తమ ఆధిక్యతను 'జావా' వరకు విస్తరించుకొనిరి. అంతకుముందే, అంబానియా హత్యోదంతం (1623) మరియు మకసార్ ఆక్రమణ (1667) ద్వారా చైనా దృష్టిని ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ పై నుండి తమ వైపు తిప్పుకొనిరి. తద్వారా వారిని సుగంధద్రవ్యాల దీవుల నుండి పారద్రోలిరి. 'మనీలా' ను చేజిక్కించుకోవడంతో ప్రారంభమైన స్పానిష్ ఆధిక్యత స్పానిష్ తూర్పు ఇండియా వర్తక సంఘము ద్వారా మరింతగా విస్తరించెను.

ఆంగ్లో– డచ్ ఆధిపత్య పోటీలు

పినాంగ్ ద్వీపకల్పమును "ప్రాన్సిస్ లైట్" అనునతడు ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలోకి తెచ్చెను. 1786లో పినాంగ్ దీవికి ఈశాన్య ప్రాంతంలో "జార్జ్‌టౌన్" ను నిర్మించడం ద్వారా మలయా ద్వీపకల్పంలో ఆంగ్లేయుల వలసరాజ్య విస్తరణ ప్రారంభమయ్యెను. డచ్చీయులతో ఏర్పడిన వర్తక పోటీల ఫలితంగా, 1819న "స్టాంఫర్డ్ రాఫెల్స్" అనునతడు ఆగ్లేయుల ముఖ్య వాణిజ్యకేంద్రముగా "సింగపూరు" ను నిర్మించెను. అయితే, 1824లో ఏర్పడిన ఆంగ్లో–డచ్ ఒడంబడిక ఫలితంగా పోటీవైఖరి తొలగిపోయెను. ఆగ్నేయ ఆసియాలో ఆంగ్లో–డచ్చీయుల

9th_History_Telugu_Unit_11.indd 153 16-08-2019 15:52:30

ఆకాంక్షలను ఈ ఒడంబడిక ప్రస్ఫుటం గావించెను. 1826లో సింగపూరు మరియు మలక్కా ప్రాంతాలు పినాంగ్‌తో చేర్చబడి, జలసంధాన నివాస ప్రాంతాలుగా రూపొందింపబడెను.

తక్కిన అయిదు మలయా రాజ్యాలమధ్య 1874 నుండి 1895 వరకు ప్రచ్ఛన్న యుద్ధాలు నెలకొనెను. ఆంగ్లేయులు కల్పించుకొని, ఆ రాజ్య సుల్తానులతో ఒడంబడికలను ఏర్పరచుకొనిరి. తద్వారా ఒక్కో సుల్తాను దర్బారునందు సలహాదారులుగా ఆంగ్లేయులు నియమింపబడిరి. స్థానిక ఆంగ్లేయుల సలహా ప్రకారమే సుల్తానులు పాలన చేయవలసి వచ్చెను. 1896 నందు పైవాటిలో నాలుగు రాజ్యాలు సంఘటితం గావింపబడి "ఐక్య మలయా దేశాలు" రూపొందెను. 1900 నందు జలసంధాన నివాస ప్రాంతాలు, ఐక్య మలయా దేశాలు, జోహోర్ ప్రాంతములు ఆంగ్లేయుల అధీనంలో ఉండెను. ఇందులోని ఒక మిలియన్ జనాభాలో సగం మలయా ప్రజలు, మిగిలిన సగం మంది చైనీయులు. ఓడరేవులు మరియు వ్యవసాయ క్షేత్రాలందలి వర్తకులు, ఉత్పత్తిదారులు మరియు కార్మికులందు ప్రధాన వర్గం చైనీయులే ఉండిరి. మలయా దేశాలు ఆర్థిక సంపదలతో తులతూగెను.

ఇండోనేషియా

డచ్చీయులు 1640లోనే జావా మరియు సుమత్రా (ఇండోనేషియా) ను వశపరచుకొనిరి. 19వ శతాబ్ద మధ్య కాలంలో ఆంగ్లేయుల ఆధిపత్యంలో నున్న ఉత్తర బోర్నియో, బ్రూనే మరియు సరావక్ ప్రాంతాలు మినహా, తక్కిన తూర్పుభారతదేశపు దీవులను వశపరచుకొనిరి. ప్రారంభకాలంలో డచ్చీయులకు రాజ్యకాంక్ష లేకుండుటచే చేతికి దొరికినంత దోచు కొనిరి. అయితే, 20వ శతాబ్ద ప్రారంభం నుండి తమ పాలనలోని ప్రజల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి పలు చర్యలను చేపట్టిరి. ఇండోనేషియా ప్రజలు చాలావరకు మత్స్యకారులు మరియు చిన్న భూస్వాములు. ప్రజలు చాలావరకు చెఱకు, పొగాకు, తేయాకు, కాఫీ తోటలందు కార్మికులుగా ఉండిరి. వ్యవసాయ క్షేత్రాలలో అధిక పెట్టుబడులు, 1900 నందు చమురు క్షేత్రాలు కనుగొనుట మరియు ఇతర వృత్తుల వలన డచ్చీయులకు ఇండోనేషియా ఒక విలువైన వలసరాజ్యముగా పరిణమించెను.

బర్మా

ఆంగ్లేయులు మూడు యుద్ధాల అనంతరం బర్మాను స్వాధీనం చేసుకొనిరి. 1886 నుండి 1937 వరకు బర్మా భారతదేశంలో అంతర్భాగంగా ఉండినది. నియామక శాసనసమితి సాయంతో ఒక తాత్కాలిక గవర్నరు బర్మాను పాలించుచుండెను. బర్మా టేకు కలప విదేశాలకు ఎగుమతి చేయబడెను. బర్మాలోని సారవంతమైన నేల వలన వరిబియ్యం ఎగుమతి ఎక్కువగా జరుగుటతోపాటు, దక్షిణ భారతదేశము ధాన్యం కొరకై బర్మాపై ఆధారపడియుండెను. రెండవ ప్రపంచ యుద్ధం నందు బర్మా జపాను వశమగుటచే దక్షిణ భారతదేశంలో ధాన్యానికి కొరత ఏర్పడి కరువు పరిస్థితులు నెలకొన్నాయి.

ఇండో-చైనా

ప్రజల తీవ్ర వ్యతిరేకతకు మధ్య ఇండో - చైనాను ఫ్రెంచివారు స్వాధీనపరుచుకొనిరి. 1858 నుండి ప్రయత్నించగా 1887 లో మాత్రమే ఈ స్వాధీనం సాధ్యమైంది. అణ్ణాం, టోంకింగ్, కంబోడియా మరియు కొచ్చిన్-చైనా లు కలగలిసిన ప్రాంతమును "ఇండో-చైనా" అందురు. ఆరు సంవత్సరాల తర్వాత లావోస్ ఇండో-చైనాలో భాగమైనది. ఇందులో కొచ్చిన్-చైనా మాత్రమే ఫ్రెంచివారి ప్రత్యక్ష పరిపాలనలో ఉండినది. మిగిలిన నాలుగు ప్రాంతాలు ఫ్రెంచివారి రక్షణలో ఉండెను. ఈ పద్ధతి ప్రకారం, స్థానిక పాలకులు స్థానిక ఫ్రెంచీయుల సలహాలను అనుసరించి పాలన చేయుచుండిరి. ఫ్రెంచి ప్రభుత్వానికి రాజధాని హనోయ్. వరి, రబ్బరు మరియు గోధుమలు ప్రధాన ఎగుమతులు. కానీ, లావోస్ మాత్రం ఎటువంటి ప్రగతికీ నోచుకోలేదు.



ఇండో-చైనాలో ఫ్రెంచి ప్రభుత్వం.

ఫిలిప్పీన్స్

ఫిలిప్పీన్స్‌ను 300 సంవత్సరాలు పరిపాలించిన స్పెయిన్ వలస ప్రభుత్వం, తమ భాష, సంస్కృతి మరియు మతములను ఫిలిప్పీన్స్ ప్రజలపై రుద్దినది. ప్రజలలో ఎక్కువశాతం రోమన్ కాథలిక్కులుగా మారిరి. 19వ శతాబ్దం చివరిలో ఫిలిప్పీన్స్

9th_History_Telugu_Unit_11.indd 154 16-08-2019 15:52:30

నందు 'జాతీయతావాదం' అభివృద్ధి చెందెను. తత్ఫలితంగా 1872 మరియు 1896 లో తిరుగుబాట్లు జరిగి, స్పానిష్ వలస ప్రభుత్వాన్ని నాశనం గావించెను. అయినప్పటికీ, 1898 న క్యూబాతో జరిగిన యుద్ధంలో, స్పెయిన్ అమెరికా చేతిలో ఓడిన ఫలితంగా, ఫిలిప్పీన్స్ దేశం అమెరికా వలస ఆధిపత్య రాజ్యంగా అవతరించెను.



ఫిలిప్పీన్స్ నందు స్పెయిన్ వలసవాదం.

సియాం (థాయిలాండ్)

పాశ్చాత్య దేశస్థుల అధికార సూత్రాలు పాటింపబడిననూ, థాయ్‌లాండ్ దేశాన్ని విదేశీయులు ఆక్రమించుకోలేదు. 19 వ శతాబ్దం చివరిలో ప్రారంభమై 1910 వరకు కొనసాగిన పాలనా సంస్కరణలు, ముయూంగ్ అనబడు పాక్షిక స్వతంత్ర నగరాలపై పాశ్చాత్య శైలిని అనుసరించియుండెను. థాయ్‌లాండ్ దేశ అంతర్గత మరియు విదేశీ పాలనా విషయాలందు పాశ్చాత్య శక్తుల ప్రాబల్యం ఎక్కువగా కొనసాగెను.

11.2 ఆఫ్రికాలో వలసాధిపత్యం

19 వ శతాబ్ద చివరి అంశము వరకు సహారాకు దక్షిణాన ఉన్న ఆఫ్రికా గురించి బయటి ప్రపంచానికి తెలియదు. ఆఫ్రికాలోని భూభాగాలు కూడా ఎవరికీ తెలియవు. 1875 తర్వాత ఆఫ్రికాలోకి యూరోపియన్ల చొరబాట్లు, వలసలు భారీస్థాయిలో జరిగెను. 1884 – 85 లో జరిగిన బెర్లిన్ వలసరాజ్యాల సమావేశం, రెండు యూరోపియన్ శక్తుల ప్రోద్బలంచేత ఆఫ్రికాను పలు భౌగోళిక మండలాలుగా విభజింపవలెనని తీర్మానించెను. తద్వారా, ఐరోపా దేశాల మధ్య ఎటువంటి యుద్ధాలు లేకుండా, ఆఫ్రికాదేశంలో ఐరోపా దేశీయుల వలసలు చాపక్రింద నీరులా ప్రారంభమయ్యెను. ఆఫ్రికా భూభాగంలో యూరోపియన్ల చొరబాటు, వృత్తి వాణిజ్య సుస్థిరత, వలస రాజ్య స్థాపన మరియు సామ్రాజ్య వాద వలసపాలన కొనసాగిన 1881 నుండి 1914నకు మధ్య గల కాలము ఆఫ్రికాదేశ చరిత్రలో "విభజన ఆఫ్రికా" లేదా "ఆఫ్రికా సంఘర్షణ"గా పిలువబడుతున్నది.

1884 – 85లో జరిగిన బెర్లిన్ సమావేశము "కాంగోసమావేశం" లేదా "పశ్చిమ ఆఫ్రికా సమావేశం" అనియూ పిలువబడెను. మధ్య ఆఫ్రికాలోని కాంగో నదీ పరీవాహక ప్రాంతాల సమస్యలను పరిష్కరించెడి ఉద్దేశంతో ఈ సమావేశం జరిగింది. 'కాంగో' నదీజలాల నియంత్రణ చర్యలను ఆశించి పోర్చుగల్ ఏర్పాటు చేసిన ఈ సమావేశంనందు పోర్చుగల్ కోరిక నిరాకరింపబడెను. ' కాంగో నదీ నీరు అందరికీ చెందినదని, కాంగో నదీతీర రేవులందు వాణిజ్య నౌకలను వినికయోగించే హక్కు అన్ని దేశాలకూ ఉన్నదని 'కాంగో' సమావేశంలో తీర్మానం చేయబడెను.

దక్షిణాఫ్రికా

ఆంగ్లేయులు దక్షిణాఫ్రికాలో నేటాల్ మరియు కేప్ కాలనీ ప్రాంతాలను స్వాధీనం చేసికొని యుండిరి. డచ్ దేశీయులు (స్థానికంగా "బోయర్లు" అనబడిరి) ట్రాన్స్‌వాల్‌కు చెందిన దేశాలను, స్వతంత్ర 'ఆరెంజ్' దేశాన్ని పొందియుండిరి. 1886 నందు ట్రాన్స్‌వాల్ నందు 'బంగారం' నిక్షేపాలు కనుగొనబడుట వలన, ఇంగ్లాండుకు చెందిన గని నిపుణులు, వ్యాపారులు జోహాన్స్ బర్గ్ మరియు దాని పరిసర ప్రాంతాలలో అధిక సంఖ్యలో స్థావరాలను ఏర్పరచుకొనిరి. బంగారు గనులు త్రవ్వడానికి వచ్చిన వారిని చూచి బోయర్లు (డచ్చీయులు) భీతి చెందిరి మరియు వారిని "పరదేశీయులు" గా పిలిచిరి. 1890 నందు కేప్ కాలనీ ప్రధానమంత్రియైన " సిసిల్ రోడ్స్" ట్రాన్స్‌వాల్‌నకు ఉత్తరాన ఆంగ్లేయులు వలస స్థావరాలను ఏర్పరచుకోవడానికి అనుమతించెను. తత్ఫలితంగా బోయర్లు మరియు ఆంగ్లేయుల మధ్యగల సుహృద్భావ సంబంధాలు పూర్తిగా క్షీణించెను. తమ రాజకీయ హక్కులు హరింపబడచున్నవని తలచి సొరంగ యజమానులు తిరుగుబాటు చేసిరి.దీని ఫలితంగా ఏర్పడిన బోయర్ యుద్ధాలు మూడు సంవత్సరాలు (1899–1902) కొనసాగెను. చివరికి బోయర్లు ఓడిపోగా, వారి నుండి ప్రిటోరియా ఆక్రమించుకోబడెను. బోయర్ల రెండు రాజ్యాలను వశపరచుకొన్న ఆంగ్లేయులు కాలక్రమంలో స్వతంత్ర పాలనను అందిస్తామని హామీ ఇచ్చారు. 1907 నందు బోయర్ దేశాలకు బాధ్యతాయుత స్వతంత్ర రాజ్య హక్కులు ఇవ్వబడెను. కొన్ని సంవత్సరాల తర్వాత పలు చర్చోపచర్చలు జరిగిన ఫలితంగా రెండు బోయర్ దేశాలూ ఏకమగుటకు సమ్మతించెను. తత్ఫలితంగా 1909 లో దక్షిణాఫ్రికా అను క్రొత్త దేశం ఉద్భవించెను.

9th_History_Telugu_Unit_11.indd 155 16-08-2019 15:52:31



బోయర్ యుద్ధం.

"జులూ" అనువారు పోరాట పటిమకు, తెగువకు పేరొందిన ఆఫ్రికాలోని ఒక గిరిజన తెగ. ఆగ్నేయ ఆఫ్రికాలో ప్రత్యేక జులూ రాజ్య స్థాపనలో క్రియాశీలకంగా వ్యవహరించిన "షాకా జులూ" వంటి పోరాటయోధులు జులూ తెగకు చెందినవారే. ఆంగ్లేయ సైన్యాలు జులూ దేశాన్ని జయించి, దానిని పదమూడు చిన్న రాజ్యాలుగా విభజించెను. తదనంతరం తమ స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందలేకపోయిననూ, ఒక శతాబ్ద కాలంపాటు జులూ తెగ దక్షిణాఫ్రికాలో లోతుగా ముద్రించుకుపోయిన వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉండినది.



షాకా జులూ

రొడీసియా

1889 నందు "బ్రిటీష్ సౌత్ ఆఫ్రికన్ కంపెనీ" అను సంస్థ ఏర్పరచబడినది. దీని ఆధ్వర్యంలో భూభాగాలను స్వాధీనపరుచుకోవాలనెడి ఉద్దేశ్యంతో 600 మంది వీరులతో ఒక జైత్రయాత్ర ప్రారంభమయ్యెను. ఈ 600 మంది వీరులకు ఒక్కొక్కరికీ 3,000 ఎకరాల భూమి కానుకగా ఇవ్వబడునని హామీ ఇవ్వబడెను. యూరోపియన్లు తాము వచ్చినది బంగారం కోసమే అని ఆఫ్రికారాజును మభ్యపెట్టిరి. కానీ వారు "బిచువానాలాండ్" ను చేజిక్కించుకోవాలనే పథకంతో వచ్చారు. తర్వాతి పది సంవత్సరాలకు ఆఫ్రికనులవ్యతిరేకత అణచివేయబడెను. ప్రవాస ఆంగ్లేయులకు వ్యవసాయ క్షేత్రాలు అప్పగింపబడెను. రైల్వే రవాణా మరియు తంతితపాలా సేవలు అభివృద్ధి చేయబడెను. తదనంతర కాలంలో, ఆంగ్లేయుల వలస స్థావరాలు సిసిల్ రోడ్స్ జ్ఞాపకార్థంగా "రొడీసియా" అని పిలువబడెను.

పశ్చిమ ఆఫ్రికా

గోల్డ్ కోస్ట్ నందలి తీరప్రాంత రాజ్యాలు 1854 నందు ఆంగ్లేయుల వలస స్థావరముగా రూపొందెను. నైజీరియా తీరప్రాంతము "బానిస విక్రయ మార్కెట్లుగా" ఉపయోగింపబడెను. 1886 లో రాయల్ నైజర్ కంపెనీ ప్రారంభింపబడి, 1990లో ఆంగ్లేయుల వశం చేయబడినది.

పశ్చిమ ఫ్రెంచి

పశ్చిమ ఆఫ్రికాలోని ఫ్రెంచి స్థావరము "సెనగల్", తదనంతర కాలంలో ఫ్రెంచీయుల స్థావరములైన గినియా, ఐవరీ కోస్టు మరియు డహోమే ప్రాంతాలు సహారాకు దక్షిణాన ఉన్న ప్రాంతాలతో కలుపబడెను.

కాంగో



లియోపోల్డ్ II

బెల్జియం పాలకుడైన రెండవ లియోపోల్డ్ కాంగోను స్వాధీనపరచుకోవాలనెడి ఆకాంక్షను కలిగియుండెను.

కావున, స్వతంత్ర 'కాంగో' దేశంలో లియోపోల్డ్ పాలనకు బెర్లిన్ సమావేశం అనుమతించెను. అత్యంత విలువైన కాంగో దేశ ఉత్పత్తులైన దంతం మరియు రబ్బరు వ్యాపార అనుమతులు కూడా ఇవ్వబడెను. వలస ప్రభుత్వాలు దంతం, రబ్బరు సేకరణలో అత్యంత క్రూరమైన పద్ధతులను అవలంబించెను. ఆఫ్రికన్లు నిర్బంధంగా దంత/ రబ్బరు సేకరణ పనులందు నియమించబడిరి. ఒక్కో గ్రామానికి

9th_History_Telugu_Unit_11.indd 156 16-08-2019 15:52:31

ఒక నిర్ణీత సేకరణ లక్ష్యం నిర్ణయింపబడెను. లక్ష్యానికంటే తక్కువగా సేకరించినచో కొరడాదెబ్బలు; కాళ్ళు, చేతులు నరికి వేయుట వంటి క్రూరమైన శిక్షలు విధించిరి. ఆఫ్రికా సంపద మొత్తం దోపిడీకి గురియగుతున్నదని ప్రజలు తిరుగుబాటు చేయుట వలన, బెల్జియం ప్రభుత్వం ఈ సమస్యలో జోక్యం చేసుకొనెను. "లియోపోల్డ్" స్వచ్ఛందంగా రాజీనామా చేయాలనెడి నిర్బంధం ఎక్కువయ్యెను. చివరికి 1908 నందు లియోపోల్డ్ చేతిలో ఉండిన కాంగో "సార్వభౌమత్వ హక్కు" బెల్జియం ప్రభుత్వానికి మార్పు చెందెను.

తూర్పు ఆఫ్రికా

ఆంగ్లేయులు

జాంజిబార్ సుల్తానుకు చెందిన పలు ప్రాంతాలు 1886 లో బ్రిటీషు మరియు జర్మనీ ఆధిపత్య మండలాలుగా విభజింపడెను. మొదటి అయిదు సంవత్సరాలు ఆంగ్లేయ ఈస్ట్-ఇండియా కంపెనీచే పరిపాలించబడిన ఆంగ్ల ఆధిపత్య ప్రాంతాలను 1895 నందు బ్రిటీషు ప్రభుత్వమే తన ప్రత్యక్ష నిర్వహణలోకి తెచ్చుకొని, ఆఫ్రికా రక్షక ప్రభుత్వాన్ని ఏర్పరచెను. ఇందులో కెన్యా, ఉగాండా మరియు జాంజిబార్ రాజ్యాలు ఇమిడి ఉండెను. ఉగాండాలో అంతర్భాగంగా ఉండిన అతి పెద్ద ప్రాంతమైన బుగాండా రాజ్యం కాబకా అను రాజుచే పాలించబడుచుండెను.

జర్మనులు

"జర్మనుల తూర్పు ఆఫ్రికా" అని తర్వాతి కాలంలో వ్యవహరించిన ప్రాంతంలో జర్మనులు తమ పాలనను సుస్థిరం చేసుకొనిరి. బెల్జియం పాలకుడైన లియోపోల్డ్ లాగానే, జర్మనులు కూడా ఆఫ్రికావాసుల సంపదను దోచుకొనిరి. దీని వలన పలు విప్లవ పోరాటాలు ప్రజ్వరిల్లెను. వీటిలో ముఖ్యమైనది మజి-మజి విప్లవము (1905-1907).

పోర్చుగీసుల అంగోలా మరియు మొజాంబిక్

పోర్చుగీసు వారు 16వ శతాబ్దం నుండి అంగోలా మరియు మొజాంబిక్ వంటి దక్షిణాఫ్రికాలోని పశ్చిమ మరియు తూర్పు తీర ప్రాంతాలతోబాటు, పోర్చుగీసు గినియా ప్రాంతముపైన ఆధిక్యతను చెలాయించిరి.

లైబీరియా మరియు ఇథియోపియాలో ఆఫ్రికన్ పాలన

యూరోపియన్ల వలసాధి పత్యానికి లోను కాకుండా లైబీరియా మరియు ఇథియోపియా దేశాలు మాత్రమే స్వతంత్రంగా ఉండినవి. 19 వ శతాబ్ద ప్రారంభంలో అమెరికా నుండి ఆఫ్రికాలోకి వలస వచ్చిన నల్లజాతి ప్రజలకు అభయనిలయంగా లైబీరియా నిలిచెను. సంప్రదాయక రాచరిక పాలనతో ఇథియోపియాను మెనిలిక్ చక్రవర్తి పరిపాలించుచుండెను. మెనిలిక్ చక్రవర్తి నేతృత్వంలో, 1896 లో ఇటలీతో జరిగిన అడోవా యుద్ధమునందు ఇథియోపియా ఇటలీని జయించెను. దీనికి తర్వాత ఏ యూరోపియన్ శక్తులుగానీ ఇథియోపియా ప్రజల స్వాతంత్రమును హరించడానికి వీలు కాలేదు. రైల్వే రవాణా మరియు విద్యుదీకరణ వంటి సంస్కరణలతో 'మెనిలిక్' ఇథియోపియా దేశాన్ని ప్రగతిపథకంలోఅధునికీకరించెను.



మెనిలిక్ చక్రవర్తి

11.3 భారతదేశంలో వలసాధిపత్యం

15 శతాబ్ద అంతంలో భారతదేశంలో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకొన్న మొదటి ఐరోపాదేశం "పోర్చుగల్". 1498 నందు పోర్చుగీసు నావికుడైన వాస్కోడ గామా గుడ్‌హోప్ అగ్రము (కేప్ ఆఫ్ గుడ్ హోప్) ను చుట్టి "కాలికట్" లోనికి ప్రవేశించెను.వీరికి తదనంతరం త్వరలోనే మరికొందరు ఐరోపా దేశస్థులు వ్యాపార నిమిత్తం భారతదేశంలోకి ప్రవేశించారు. 16వ శతాబ్ద ప్రారంభం నుండి భారత దేశంలో నివాసమేర్పరచుకున్న పాశ్చాత్యశక్తుల జాబితా క్రింద ఇవ్వబడినది.

పోర్చుగీసు	1505 – 1961
డచ్ ఈస్టిండియా కంపెనీ (నెదర్లాండ్స్)	1605 – 1825
డేనిష్ ఈస్టిండియా కంపెనీ (డెన్మార్క్)	1620 – 1869
ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీ	1668 – 1954
ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీ	1612 – 1757
ఆంగ్లేయ కంపెనీ ప్రభుత్వపాలన	1757 – 1857
ఆంగ్లేయ సామ్రాజ్యవాద పాలన	1858 – 1947

9th_History_Telugu_Unit_11.indd 157 16-08-2019 15:52:31

నాలుగు ప్రధాన ఐరోపా శక్తులైన– పోర్చుగీసులు, డచ్చివారు, ఫ్రెంచీయులు మరియు ఆంగ్లేయులకు మధ్య జరిగిన ఆధిపత్య పోటీలందు, మూడు కర్ణాటక యుద్ధాలకు దారితీసింది. అనంతరం, ఆంగ్లేయులు ఫ్రెంచీయులను 18వ శతాబ్దం ముగింపు దశలో పోటీనుండి నిష్క్రమింపజేసిరి. ఆంగ్లేయులు భారతదేశ స్వదేశీ సంసానాలన్నింటినీ తమ అధీనంలోకి తెచ్చుకొనిరి. ప్రత్యేకించి, మూడు ఆంగ్లో–మైసూరు యుద్ధాలు మరియు మూడు ఆంగ్లో–మరాఠా యుద్ధాలకు కారణమైన సంస్థానాధీశులను, మైసూరు సుల్తాను మరియు మరాఠాలను ఓడించి,ఆ సంస్థానాలను తమ వశం చేసుకున్నారు. గూర్ఖాలను (1816), సింధీలను (1843) మరియు సిక్కులను (1849) జయించుట ద్వారా ఆంగ్లేయులు బలమైన భారతదేశ పాలనా శక్తిగా అవతరించిరి.

వలసాధిపత్య కాలపు భారత ఆర్థిక వ్యవస్థ

భారతదేశ వలసాధిపత్య విధానమును మూడు దశలుగా వర్గీకరణ చేయవచ్చును.

a. దశ–1 వాణిజ్య పెట్టుబడిదారీ విధానం

b. దశ–2 పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం.

c. దశ–3 ఆర్థిక/ ద్రవ్య పెట్టుబడిదారీ విధానం.

1వ దశ– వాణిజ్య పెట్టుబడిదారీ విధానం (బహిరంగ దోపిడీ– 13 వ శతాబ్దం)

18 వ శతాబ్ద ప్రారంభంలో ఈస్టిండియా కంపెనీ ఒకనామమాత్ర శక్తిగా ఉండెను. తమ వాణిజ్య స్థావరాలను సముద్ర తీర/ఓడ రేవుల వద్ద నెలకొల్పుటకు పలురాయితీలు పొందుచుండెను. అతి త్వరలోనే దేశీయ వ్యాపారులతో తమ (వస్త్రముల, ఇతర సరుకుల అమ్మకందార్లు) బంధమును బలపరచెను. భారత సంస్థానాల నిర్వహణ హక్కు పొందడానికి ముందుగనే, స్వదేశీ ఉత్పత్తులైన ఉన్ని, పట్టు మరియు కలంకారీ ముద్రిత వస్త్రాల వ్యాపారం ద్వారా ఈస్టిండియా కంపెనీ గణనీయమైన లాభాలను గడించియుండెను. భారతదేశ జాతీయ ఆర్థికవేత్త ఆర్.సి.దత్, "భారతదేశంలో వస్త్ర నేత ఒక జాతీయ వృత్తిగా, నూలు వడుకుట లక్షోపలక్షల మహిళల వృత్తిగా ఉండెను", అని అభిప్రాయపడెను.భారతదేశ వస్త్రాలు ఇంగ్లాండుతో పాటు ఇతర ఐరోపాదేశాలకు; చైనా, జపాన్, బర్మా, అరేబియా, పర్షియా మరియు ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేయబడెను. ఇటువంటి తరుణంలోనే భారతదేశ వస్త్రాల దిగుమతిపై చేసుకోడానికి ఒక నిషేధ చట్టాన్ని లాంక్‌షైర్ మరియు బర్మింగ్‌హాం పార్లమెంటు నందు ఆమోదించిరి. ఈ చట్టం ప్రకారం భారతీయ వస్త్రాలను ధరించినవారికి సంబంధిత వ్యవహారాల్లో పాల్గొనిన వారికి 200 పౌండ్లు అపరాధం విధింపబడెను.

1750 వ దశాబ్దంలోను, 1760 దశాబ్ద ప్రారంభకాలంలోనూ ప్రాచీన మొఘలాయిలు పరిపాలించిన, సంపదలతో తులతూగు రాజ్యాల పాలనా నియంత్రణను 'రాబర్టు క్లైవ్' వశపరచుకొనెను. స్వదేశీ రాజులను ప్రలోభపెట్టడం ద్వారా తూర్పు ఇండియా కంపెనీ పలు వ్యాపార రాయితీలు పొందెను. తమ వాణిజ్య సరకుల రవాణాకు పన్ను చెల్లించుట నుండి మినహాయింపు పొందెను. అయితే, భారతీయ వర్తకులు మాత్రం రవాణా పన్నులు చెల్లింపవలసి వచ్చెను. ప్లాసీ యుద్ధానంతరం (1757) తూర్పు ఇండియా కంపెనీకి 1.2 మిలియన్ పౌండ్లు లభించినది. ఇందులో రాబర్ట్ క్లైవ్ మాత్రం 31,500 పౌండ్లు తీసుకొనెను. ఇది కాకుండా 27,000 పౌండ్లు వార్షికాదాయం లభించెడి జాగీరు కూడా లభించెను. బక్సార్ యుద్ధం (1764) తర్వాత ముర్షిదాబాద్ ధనాగారం లూటీ చేయబడెను. 1765 నందు దివానీ హక్కును (భూమిశిస్తు వసూలు) పొందడం ద్వారా ఈస్టిండియా కంపెనీ మొఘల్ సామ్రాజ్యానికి భూ ఆదాయ ప్రతినిధిగా రూపాంతరం చెందెను.



రాబర్ట్ క్లైవ్

2వ దశ – పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం (19వ శతాబ్దపు ప్రథమార్ధం)

19వ శతాబ్ద ప్రారంభంలో ఈస్టిండియా కంపెనీ ఒక ప్రబలమైన ప్రాంతీయశక్తిగా రూపొందియుండెను. ఈ కాలంలో భారతదేశం ఇంగ్లాండు దేశ వస్త్రవిపణిగా, ముడి సరుకుల వనరుల భూమిగా మార్చబడినది.

9th_History_Telugu_Unit_11.indd 158 16-08-2019 15:52:31

ఆంగ్లేయులు అనుసరించిన రాజ్యవిస్తరణ విధానాలు ప్రాంతీయ సంస్థానాలు / రాజ్యాలతో పలు యుద్ధాలను ఏర్పరచినవి. ఈ యుద్ధ ఖర్చులన్నియూ భారతదేశంపై మోపబడెను.

3వ దశ – ఆర్థిక పెట్టుబడిదారీ విధానం (19వ శతాబ్ద ద్వితీయార్ధం)

ఈ దశయందు పాలనా ప్రతినిధిత్వ సంస్థలు, ఎగుమతి – దిగుమతి సంస్థలు మరియు ద్రవ్య పరివర్తనా బ్యాంకులు వంటివి ప్రగతిగాంచెను. ఇంగ్లాండులోని మిగులు నిధులు లాభాపేక్షతో భారతదేశమునందు రైలుమార్గాలు, తపాలా, నీటిపారుదల, ఆధునిక బ్యాంకింగ్ వ్యవస్థ మరియు విద్యాసంస్థలందు పెట్టుబడిగా పెట్టబడినది. రైల్వేమార్గాలు ఆంగ్లేయ సైన్యాలకు దేశ రవాణాలో ఎంతగానో తోడ్పడ్డాయి. తద్వారా భారతదేశ విపణియందు ప్రధాన భాగం ఆంగ్లేయుల ఆధీనంలో ఉండడానికి రైల్వేలు ఉపకరించెను. ఈస్టిండియా కంపెనీ భారతదేశ రైల్వేలందు 5 శాతం వార్షిక వడ్డీతో పెట్టుబడి పెట్టడానికి బ్రిటీషు పార్లమెంటు ఆమోదించెను. గనులు స్వల్ప మొత్తానికి ఆంగ్లేయులకు అప్పగింపబడెను. కానీ, వారు గనుల ఆదాయంలో చాలా స్వల్ప మొత్తమును ప్రభుత్వ ఖజానాకు సుంకంగా చెల్లించారు. కాఫీ, తేయాకు, రబ్బరు, మిరియాలు వంటివాటిని పండించుటకు అతి తక్కువ మొత్తానికి వ్యవసాయ భూములు ఇవ్వబడినది. ఆంగ్లేయులకు చెందిన సముద్రాంతర వలస స్థావరాల్లో పనిచేయుటకు భారీ సంఖ్యలో క్షేత్రకార్మికులు అవసరమైరి. భారతదేశంలో బానిస విధానం 1843లో నిర్మూలింపబడుటచే, ఈస్టిండియా కంపెనీ ఒప్పంద కార్మికుల పద్ధతిని అమలుచేసెను.

11.4 భారతీయ ఆర్థిక వ్యవస్థపై ఆంగ్లేయ వలస పాలనా ప్రభావం

వ్యవసాయ పరిస్థితులు

స్వతహాగా ఇంగ్లాండులో పెద్ద భూస్వామియైన 'కారన్ వాలీస్' భారతదేశ గవర్నరు జనరల్‌గా నియమితులైన పిదప, భారతదేశంలోనూ ఆంగ్లేయ తరహా భూస్వామ్య వ్యవస్థను ఏర్పరచవలెనని భావించెను. మొఘలాయిల పరిపాలనలో భూమిశిస్తు వసూలు చేయుచుండిన మధ్యవర్తులతో ఒప్పందాన్ని ఏర్పరచుకొని, వారందరినీ భూస్వాములుగా అధికారాలనందించెను. తత్ఫలితంగా, భారతదేశంలో మొట్టమొదటిసారిగా జమీందారీ వ్యవస్థ ప్రారంభమై, భూముల విక్రయ కొనుగోలు స్వతంత్రత జమీందార్లకు ఇవ్వబడెను. రైతులు కౌలుదార్లుగా మిగిలిరి. ఈస్టిండియా కంపెనీ జమీందార్లతో ప్రత్యక్ష సంబధాలను కొనసాగించి, వారి ఇష్టానుసారం భూమిని కౌలుకిచ్చెడి వెసులుబాటును కల్పించెను. బెంగాల్, బీహార్ మరియు ఒరిస్సా జమీందార్లతో ఏర్పరచుకొన్న ఒప్పందంను 'శాశ్వత భూమిశిస్తు ఒప్పందం – 1793' అని పిలిచిరి.

దక్షిణ భారతదేశంలో రైత్వారీ భూమిశిస్తు విధానం అమలుచేయబడెను. దీని ప్రకారం రైతు భూమికి యజమాని. రైతే భూమిశిస్తును చెల్లించును. ప్రభుత్వం రైతులతోనే ప్రత్యక్ష సంబంధాలను కొనసాగించును. రైతు భూమిశిస్తును క్రమం తప్పకుండా చెల్లించునంతవరకు ఆ భూమికి అతనే స్వంతదారుడు. ఒకవేళ భూమిశిస్తు చెల్లించలేకపోతే, అతను ఆ భూమిపై సర్వహక్కులూ కోల్పోవును, గెంటివేయబడును. చెల్లించాల్సిన భూమిశిస్తుకు బదులుగా ఆ రైతుకు చెందిన పశువులు, ఆస్తులు స్వాధీనం చేసుకోబడును. భూమి యందు వ్యక్తిగత ఆస్తి అను భావాన్ని రైత్వారీ పద్ధతి కల్పించెను. భూముల నమోదు, క్రయవిక్రయాలు, కౌలుకిచ్చుట, తాకట్టు పెట్టుట, మరొకరికి ధారాదత్తం చేయుట వంటి హక్కులు భూ యజమానులకు కల్పించబడినది.

భూమిశిస్తు ఆదాయం – రైతాంగ పేదరికం

బ్రిటీషు ప్రభుత్వానికి ప్రధాన ఆదాయమైన భూమిశిస్తు బలవంతంగా వసూలు చేసిరి. కరువు పరిస్థితులు నెలకొన్ననూ రైతులకు భూమిశిస్తు నుండి మినహాయింపు ఇవ్వబడలేదు. భూస్వాముల కౌలు చెల్లించడానికి, భూమిశిస్తు చెల్లించడానికి రైతులు తమ ఆస్తులను తాకట్టుపెట్టిరి, విక్రయించిరి. ప్రభుత్వం నుండి ఎటువంటి రాయితీలు, ఋణాలు, ప్రోత్సాహకాలు లభించికపోవుటచే రైతులు ఋణం కొరకు ధనవంతులను, వడ్డీ వ్యాపారులను ఆశ్రయించిరి. మహాజనులు, షావుకార్లు మరియు బోహ్రాలు అనబడు వివిధ వర్ణాలవారు వడ్డీవ్యాపారాలను నిర్వహించెడివారు. తమిళ ప్రాంతాలందు 'నాట్టుకొట్టై చెట్టియార్'లు వడ్డీవ్యాపారాలను నిర్వహించిరి.

ఆంగ్లేయ ప్రభుత్వం వాణిజ్య ఆధారిత వ్యవసాయము అను పద్ధతిని అనుసరించెను. ఆహారపంటల కంటే ప్రత్తి,

9th_History_Telugu_Unit_11.indd 159 16-08-2019 15:52:31

జనుము, వేరుశెనగ, నూనెవిత్తులు, చెఱకు, పొగాకు వంటి వ్యాపార పంటలకు విక్రయసంతలందు అధిక గిట్టుబాటు ధర లభించి, లాభాలను ఆర్జించిపెట్టాయి. కావున, రైతులు తమ ఋణాలను, భూమిశిస్తును చెల్లించుట కొరకు ఆహారపంటల సాగును తగ్గించి, లాభదాయకమైన వ్యాపార పంటలవైపు మొగ్గు చూపిరి. అయితే పండించిన పంటలను అమ్ముటకొరకు విదేశీ విక్రయ కేంద్రాలపై ఆధారపడవలసి వచ్చెను. అంతర్జాతీయ ధరలను గూర్చిన అవగాహన లేకపోవుట, పంటలకు మద్దతు ధర లభించకపోవుట, స్వదేశీ సంతలో వ్యాపార పంటలకు ఆదరణ లేకపోవుట వంటి కారణాల వలన రైతులు రాబడి తగ్గి, నష్టాలను చవిచూసిరి. తత్ఫలితంగా రైతులు దారిద్ర్యంలోకి నెట్టబడి, కడు పేదరికాన్ని అనుభవించిరి.

సాగునీటి పారుదల

19వ శతాబ్ద ప్రారంభంలో ఆంగ్ల పాలకులు నీటిపారుదల వసతులపై అలక్ష్యం వహించిరి. 19వ శతాబ్ద మధ్యకాలంలో సంభవించిన వరుస కరువులతో పలు మిలియన్ల ప్రజలు ఆకలికి అలమటించి మరణించిన అనంతరమే నీటిపారుదల అభివృద్ధి పనులపై శ్రద్ధచూపి, పలు ప్రధాన నీటి కాలువలను పునరుద్ధరించిరి. తదనంతరం కూడా నీటి కాలువలు, నదీ కాలువలకు తక్కువగా నిధులు కేటాయింపబడిననూ, ఆర్థర్ కాటన్, పెన్నీక్విక్ వంటి ఆంగ్లేయ అధికారులు, నిపుణులు ప్రజాశ్రేయస్సు దృష్టితో చేపట్టిన కృషి ఫలితంగా కొన్ని ప్రాంతాలలో పకడ్బందీగా సాగు నీటి పారుదల వసతులు కల్పించబడెను. అయితే, ఇలాంటి సాగు నీటి పారుదల వసతి కల్గిన ప్రాంతాల్లోని రైతులపై ఆంగ్ల ప్రభుత్వం అదనపు శిస్తును విధించెను. మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు, ఇంతకుముందే బలవంతపు భూమిశిస్తు వసూలుతో కుదేలైయున్న రైతాంగం అదనపు శిస్తులతో మరింతగా చితికిపోయెను.



ఆర్థర్ కాటన్



పెన్నీక్విక్

కల్నల్ పెన్నీక్విక్

చెన్నై మాగాణపు శాసనసమితి సభ్యుడిగా పనిచేసిన పెన్నీక్విక్ స్వతహాగా సైనికుడు మరియు పౌర ఉద్యోగి. పడమటి వైపు ప్రవహించుచున్న వైగైనదీ జలాలను తూర్పువైపు ప్రవహింపజేసినచో, వైగై నదీ తీరంలో నున్న పలు లక్షల ఎకరాల మెట్టభూములను పంట భూములుగా మార్చవచ్చునని పెన్నీక్విక్ నిశ్చయించెను. పలు ఆంగ్లేయ నిపుణులతో కలిసి ప్రకృతి విపత్తులను, వన్యమృగాలను, విషకీటకాలను ఎదుర్కొని ఆనకట్ట నిర్మించుచుండగా, ఎడతెగని వర్షం వల్ల పనులు అడ్డగింపబడెను. ఆంగ్లేయ ప్రభుత్వం ఆనకట్ట నిర్మాణానికి చాలినంత నిధులను ఇవ్వకపోవడం వలన ఇంగ్లాండులోని తన కుటుంబ ఆస్తులను అమ్మి, ఆ డబ్బుతో ఆనకట్ట నిర్మాణాన్ని పూర్తిగావించెను. ఈ విధంగా ముల్లై పెరియార్ ఆనకట్ట నిర్మాణం 1895లో పూర్తి అయ్యెను. ఈ ఆనకట్ట జలాలు తేని, డిండుక్కల్, మధురై, శివగంగై, రామనాధపురం జిల్లాల్లోని లక్షలాది పంటపొలాలకు సాగునీటిని అందించుచున్నది.

కరువుకాటకాలు

ఆంగ్ల ప్రభుత్వం అనుసరించిన స్వతంత్ర వాణిజ్యం మరియు నిర్బంధ భూమిశిస్తు విధానం తీవ్ర కరువు పరిస్థితులకు దారితీసెను. 1866-1867 లో ఒడిస్సాలో ఏర్పడిన కరువు చరిత్రలోనే అత్యంత ఘోరమైనదిగా నిలిచింది. దీనివలన ఆ ప్రాంతంలో నివసిస్తున్న జనాభాలో మూడింట ఒక వంతు జనాభా మరణించిరి.



1866 ఒడిస్సా దుర్భిక్షం

1876 – 78 నందు చెన్నై మాగాణం నందు ముందుగా వర్షాభావం/అనావృష్టి పరిస్థితులు ఏర్పడెను. ఆహార పంటల విధానంలో ఆంగ్లేయ ప్రభుత్వం చూపిన అశ్రద్ధయే గంజాం

9th_History_Telugu_Unit_11.indd 160 16-08-2019 15:52:31

మరియు విశాఖపట్నం జిల్లాలు కరువుతో బాధింపబడిననూ, ఆ జిల్లాల నుండి కరువు పరిస్థితులలోనూ ధాన్యాలు భారీగా ఎగుమతి చేయబడుచుండెను. ఈ దుర్భిక్ష పరిస్థితుల వల్ల ప్రజలు పలు విభిన్న అంటువ్యాధులకు గురియైరి. చనిపోయిన ఎలుకల వలన ప్లేగు వ్యాధి మరియు నీటి బొబ్బలుతో కూడిన తీవ్ర జ్వరం వంటి అంటువ్యాధులు ప్రబలి ఆకలితో అలమటిస్తున్న ప్రజలపై దాడిచేసెను. ఈ కరువును గూర్చిన జ్ఞాపకాలను జానపద గీతాలు మరియు ఇతర జానపద కథలు ఇంకనూ మన కనుల ముందు నిల్పుతున్నాయి.

ఒప్పంద కార్మిక వ్యవస్థ

ఋణ చెల్లింపుల కొరకు ఋణదాతలు ఒప్పంద ప్రాతిపదికన ఆంగ్లేయ వ్యవసాయక్షేత్రాలందు వ్యవసాయ కూలీలుగా (ముఖ్యంగా చెఱకు పంట) నియమింపబడుటను 'ఒప్పంద కార్మికులు'గా పిలిచిరి. ఈ విధంగా దాదాపుగా 3.5 మిలియన్ల (35 లక్షలు) భారతీయులు ఒప్పంద కార్మికులుగా చేయబడిరి. 1843 నందు బానిస విధానం రద్దుతో ప్రారంభమైన ఒప్పంద కార్మిక వ్యవస్థ 1920 వరకు కొనసాగినది. దీనివలన భారతీయులు అధిక సంఖ్యలో తమ నివాస ప్రాంతాలను విడిచి హిందూమహాసముద్రం (రీయూనియన్ మొరీషస్) మొదలుగా, పసిఫిక్ మహాసముద్రం (ఫీజీ దీవులు) వరకు వలస వెళ్ళుట వలన, ఇండో-కరీబియన్, ఇండో ఆఫ్రికా ప్రాంతాలందు అధిక జనాభా పెరుగుదలకు కారణమైరి.

బ్రిటీషు ఇండియాలో కరువు / క్షామము : 1770 సం॥ బెంగాలులో ఏర్పడిన బెంగాలు కరువు నందు బెంగాలు జనాభాలో మూడింట ఒక వంతు (10 మిలియన్లు) ప్రజలు మరణించిరి. ఇది భారతదేశంలోని బ్రిటీషు ప్రభుత్వ పాలనారీతికి ఒక నిదర్శనం. అదేవిధంగా ఆంగ్ల ప్రభుత్వపాలన ముగింపు దశలో 1943 నందు బెంగాలులో కరువు సంభవించి దాదాపుగా మూడు మిలియన్ల ప్రజలు మరణించారు. నోబెల్ పురస్కార గ్రహీత 'అమర్త్యసేన్' తన బాల్యంలో కలకత్తా వీధులందు కరువుతో మరణించిన ప్రజలను ప్రత్యక్షంగా చూసిన సంఘటనలను గూర్చి ఆధునిక రీతిలో అధ్యయనం గావించి Notebook from prison, అను గ్రంథమును రచించెను.



మదరాసు కరువు నివారణ శిబిరంలోని వంటశాల 1876-1878

ఛాయాచిత్రకర్త : డబ్ల్యూ.డబ్ల్యూ.హూపర్

'ఒప్పంద కార్మిక పద్ధతి' అనునది ఒక దండన / శిక్ష పూరిత ఒప్పంద పద్ధతియగును. ఈ వ్యవస్థ ప్రకారం నియమితులైన ఒప్పంద కార్మికులు పనిచేయుటకు తిరస్కరించిననూ, పని ఎగ్గొట్టిననూ, యజమాని ఆజ్ఞలను పాటించకపోయిననూ, కార్మిక క్షేత్రంలో లేకపోయిననూ వారికి జీతభత్యాలు నిరాకరింపబడును లేదా చెరసాల యందు బంధింపబడుదురు.



భారత ఒప్పంద కార్మికులు (ట్రినిటాడ్)

1842-1870 మధ్యకాలంలో ఇంగ్లాండు మరియు ఫ్రెంచి వలస స్థావరాలకు దాదాపుగా 5,25,482 మంది భారతీయులు వలస వెళ్ళిరి. వీరిలో 3,51,401 మంది మొరిషస్ నందు, 76,691 మంది డిమిరరా నందు, 42,519 మంది ట్రినిటాడ్ నందు, 15,169 మంది జమైకానందు, 6,448 మంది నేటాల్ నందు, 15,005 మంది రీయూనియన్ నందు, 16,341 మంది ఇతర ఫ్రెంచి స్థావరాలందు ఒప్పంద కార్మికులుగా నియమితులైరి. ఇందులో ఇంతకు మునుపే మొరీషస్‌కు వెళ్ళిన 30,000 మంది మరియు శ్రీలంక, మలేషియాలోని ఫ్రెంచి స్థావరాలకు అనధికారికంగా పంపించబడిన కార్మికుల సంఖ్య చేర్చబడలేదు. 1870 నందు ఒప్పంద కార్మిక పద్ధతిలో భారతీయ కార్మికులు సముద్రాంతర వలసస్థావరాలకు పంపబడి, అధికారిక ఐరోపా వలస రాజ్యాలకు చెందిన వ్యవసాయ క్షేత్రాలందు నియోగింపబడి, దాస్య జీవనం సాగించిరి.

9th_History_Telugu_Unit_11.indd 161 16-08-2019 15:52:31

సారాంశము

- మలయా దీపకల్పంలో పోర్చుగీసులు, డచ్‌దేశస్థులు, ఆంగ్లేయుల మధ్య ఏర్పడిన స్పర్థాత్మక పోటీలు పలు వలసస్థావరాలను స్థాపించుటకు కారణమయ్యెను.
- తొలుత స్పెయిన్ అధీనంలో ఉండిన ఫిలిప్పీన్స్, తదనంతరం ఆమెరికన్ల ఆధిపత్యంలోనికి వచ్చెను.
- ఆంగ్లేయులు తొలుత నేటాల్ మరియు కేప్‌టౌన్‌ను, తర్వాత గోల్డ్ కోస్ట్ తీరదేశాలను స్వాధీనపరచుకోగా, డచ్ దేశస్థులు ట్రాన్స్‌వాల్, ఆరెంజ్ స్వతంత్రదేశం వంటి బోయర్ దేశాలను స్వాధీనం చేసుకొనిరి.
- ఆంగ్లేయులు 'బిచువానాలాండ్' నందు వలస స్థావరాన్ని ఏర్పరచి, తమను ఎదిరించిన ఆఫ్రికన్లను అణగద్రొక్కి, వారి అధీనంలోని ప్రాంతాలను కూడా వశపరచుకొని 'రొడీసియా'గా వ్యవహరించారు.
- తొలుత సెనగల్‌ను, తర్వాత గినీ, ఐవరీ కోస్ట్, డహోమేను (ప్రస్తుత ఆఫ్రికా యూనియన్‌లోని బెనిన్ దేశంలోని ఒక భాగం) ఫ్రెంచీయులు ఆక్రమించుకోగా, బెల్జియం రాజ్యానికి 'కాంగో' అప్పగించగా లియోపోల్డ్‌చే పరిపాలన చేయబడెను.
- ఆంగ్లేయులు కెన్యా, ఉగాండా మరియు జాంజిబార్‌ను, జర్మనులు తూర్పు ఆఫ్రికాను, పోర్చుగీసులు అంగోలా, మొజాంబిక్ మరియు పోర్చుగీసు గినియా లందు తమ వలస స్థావరాలను స్థాపించిరి.
- భారతదేశంలో ఆంగ్ల ప్రభుత్వపాలన ఫలితంగా భారతదేశ ఆర్థిక రంగం మూడు దశలను కల్గిన వలసాధిక్య ప్రభావాలకు గురియైనది.
- భారతదేశ వ్యవసాయ రంగంలో ఆంగ్ల వలసాధిపత్య ప్రభావం చేత భారతీయ రైతులు నిరుపేదలైరి. మరియు తీవ్ర కరువు కాటకాలు, బలవంతపు భూమిశిస్తు వలన పేదలైన రైతాంగం, ఆంగ్లేయాధిక్య వలస రాజ్యాలయందు ఒప్పందకార్మికులుగా వలసవెళ్ళిరి.

మూల్యాంకనము

PGUWE

I సరియైన సమాధానాన్ని ఎన్నుకొనుము.

1. ప్రాన్సిస్ లైట్ _____ ను గురించి ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీ దృష్టికి తీసుకెళ్ళెను.
   అ. సుగంధ ద్రవ్య దీవులు
   ఆ. జావాదీవి
   ఇ. పినాంగ్ దీవి
   ఈ. మలక్కా

2. 1896 నందు _____ రాజ్యాలు ఒక్కటిగా చేర్చబడి "మలయా ఐక్యదేశాల కూటమి"గా రూపొందినది.
   అ. నాలుగు ఆ. అయిదు
   ఇ. మూడు ఈ. ఆరు

3. ఫ్రెంచి వారి ప్రత్యక్ష పాలనలో ఉండిన ఏకైక ఇండో-చైనా ప్రాంతము
   అ. ఆనం ఆ. టాంగ్‌కింగ్
   ఇ. కంబోడియా ఈ. కొచ్చిన్-చైనా

4. _____నందు బంగారం నిక్షేపాలు గుర్తింపబడుటచే జోహాన్స్‌బర్గ్ మరియు దాని పరిసరప్రాంతాలందు ఆంగ్లేయ వ్యాపారులు వలస స్థావరాలను ఏర్పరచుకొనిరి.
   అ) ట్రాన్స్‌వాల్
   ఆ) ఆరెంజ్ ఫ్రీస్టేట్
   ఇ) కేప్ కాలనీ
   ఈ) రొడీసియా

5. భారతదేశంతో మొట్టమొదటగా వ్యాపార సంబంధాలను ఏర్పరచుకున్న ఐరోపా దేశస్థులు
   అ) పోర్చుగీసు వారు ఆ) ఫ్రెంచీయులు
   ఇ) డేనిష్‌వారు ఈ) డచ్చీయులు.

9th_History_Telugu_Unit_11.indd 162 16-08-2019 15:52:31

6. ఇథియోపియా ఇటలీని _____ యుద్ధంనందు ఓడించెను.

అ) అడోవా ఆ) డహోమే

ఇ) టోంకింగ్ ఈ) ట్రాన్స్‌వాల్.

7. ఒప్పంద కార్మిక వ్యవస్థ అనునది ఒక రకమైన

అ) ఒప్పంద కార్మికుల పద్ధతి.

ఆ) బానిసత్వం.

ఇ) ఋణ బానిస ఒప్పదం

ఈ) దాస్యం

II ఖాళీలను పూరింపుము

1. ఆఫ్రికా దేశాన్ని ఆధిక్య ఐరోపాదేశ వలస మండలాలుగా విభజింపవలెనని _____ సమావేశంలో తీర్మానింపబడెను.
2. బెంగాల్, బీహార్ మరియు ఒరిస్సా జమీందార్లతో ఆంగ్ల ప్రభుత్వం ఏర్పరచుకొనిన శిస్తువిధానం _____.
3. ఆంగ్లేయుల ప్రధాన ఆదాయవనరు _____
4. తమిళ భాషా ప్రాంతాలందు _____ అను వారు వడ్డీ వ్యాపారాల వృత్తిని నిర్వహించిరి.

III జతపరుచుము

1. లియోపోల్డ్	–	ఇథియోపియా
2. మెనిలిక్	–	వియత్నాం
3. సిసిల్ రోడ్స్	–	బెల్జియం
4. బెంగాల్ క్షామం	–	కేప్ కాలనీ
5. బావో డెయ్	–	1770

IV సరియైన కథనమును గుర్తించుము.

1. i) 19 వ శతాబ్ద చివరి చతుర్థాంకం వరకు సహారాకు దక్షిణాన ఉండిన ఆఫ్రికాను గూర్చి బయటి ప్రపంచానికి తెలియదు.

ii) 1864 లో గోల్డ్ కోస్ట్ తీరదేశాలు ఆంగ్లేయ వలసరాజ్యంగా రూపొందెను.

iii) ఫిలిప్పీన్స్‌ను స్పెయిన్ దేశస్థులు 500 సంవత్సరాలు పరిపాలించిరి.

iv) 1876-78 నందు ఒడిస్సాలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడెను.

అ) i) సరి ఆ) ii) సరి

ఇ) ii) మరియు iii) సరి ఈ) iv) సరి

2. i) ఫ్రెంచి ప్రభుత్వం 1640 లో జావా మరియు సుమత్రాను వశపరచుకొనెను.

ii) మలక్కాను చేపట్టడం ద్వారా డచ్చీయులు ఆంగ్లేయ స్థావరాలను వశపరచుకొనుటను ప్రారంభించిరి.

iii) కాంగో నదీ పరీవాహక ప్రాంతానికి సంబంధించిన సమస్యలను గూర్చి బెర్లిన్ సమావేశంలో చర్చించబడెను.

iv) జాంజిబార్ సుల్తాను అధీనంలోని ప్రాంతాలు, ఫ్రెంచి మరియు జర్మను ఆధిపత్య మండలాలుగా విభజింప బడెను.

అ) i) సరి ఆ) i) మరియు ii) సరి

ఇ) iii) సరి ఈ) iv) సరి

3. కథనం (A) : మదరాసు మాగాణంలో 1876-78 నందు కరువు సంభవించెను.

కారణం (R): ఆహారధాన్యాల ఉత్పత్తి, వాణిజ్యాలందు ఆంగ్ల వలసరాజ్యపు నిర్లక్ష్య విధానమే దీనికి కారణం.

అ) A సరి R సరికాదు

ఆ) A మరియు R రెండూ సరియే

ఇ) A సరి R అనునది A కు సరియైన వివరణ కాదు.

ఈ) A సరి R అనునది A కు సరియైన వివరణ.

4. కథనం (A): బెర్లిన్ సమావేశం స్వతంత్ర కాంగోను పాలించెడి అనుమతిని రెండవ లియోపోల్డ్ కు ఇచ్చెను.

కారణం (R): రెండవ లియోపోల్డ్ స్వతంత్ర కాంగోదేశ పరిపాలనపై ఆసక్తి చూపెను.

అ) A మరియు R రెండూ సరి. R అనునది A కు సరియైన వివరణ.

ఆ) A మరియు R రెండూ సరి. అయితే R అనునది A కు సరియైన వివరణ కాదు.

ఇ) A సరి; R సరి కాదు

ఈ) A సరికాదు; R సరి.

V క్లుప్తంగా జవాబులనిమ్ము.

1. వలసవాదం మరియు సామ్రాజ్యవాదం భేదములను తెలుపుము.
2. 'జులూ' తెగపై ఒక వ్యాఖ్యను వ్రాయుము.

9th_History_Telugu_Unit_11.indd 163 16-08-2019 15:52:31

3. భారతీయ వలసవాద ఆర్థిక పరిస్థితి నందలి మూడు దశలను తెల్పుము.
4. కల్నల్ పెన్నీక్విక్ – ఒక వ్యాఖ్యను వ్రాయుము.
5. స్వదేశ వ్యయము (Home Charges) ను స్పష్టీకరించుము.

VI శీర్షికనందలి ప్రశ్నలన్నింటికీ జవాబులనిమ్ము.

1. భారతదేశంలో వలసవాదం.
   అ) ఈస్టిండియా కంపెనీ ' దివానీ' హక్కులను ఎప్పుడు పొందెను.?
   ఆ) గూర్ఖాలను ఆంగ్లేయులు ఎప్పుడు జయించిరి?
   ఇ) బ్రిటీషు ఇండియాలో బానిస పద్ధతి ఎప్పుడు రద్దుచేయబడెను?
   ఈ) బర్మాను మదరాసు మాగాణంలో ఒక ప్రాంతముగా ఎప్పుడు చేర్చిరి?
2. దక్షిణ ఆఫ్రికా
   అ) దక్షిణ ఆఫ్రికాలో ఆంగ్లేయుల వలసస్థావరాలేవి?
   ఆ) డచ్చీయుల అధీనంలో ఉండిన ప్రాంతాలేవి?
   ఇ) కేప్ కాలనీ యొక్క ప్రధానమంత్రి ఎవరు?
   ఈ) బోయర్ యుద్ధాలు ఎన్ని సంవత్సరాలు జరిగినవి.?

VII విపులంగా సమాధానాలిమ్ము.

1. ఆంగ్లేయ పాలనలో భారతదేశ ఆర్థిక రంగముపై ఏర్పడిన ప్రభావాలను గూర్చి చర్చించుము.
2. ఆఫ్రికాలో వలసాధిపత్య పాలనా విధానమును వివరించుము.

VIII విద్యారి కృత్యాలు.

1. ఆంగ్ల వలసాధిపత్య కాలం నందు భారతదేశంలో సంభవించిన కరువు కాటకాలను (క్షామము) గూర్చిన చిత్రాలు, దృశ్యాలను సేకరించి ఒక చిత్రసంపుటిని రూపొందించుము.
2. భారతదేశం మరియు దక్షిణ ఆఫ్రికా దేశాల మధ్య గల సాంస్కృతిక సంబంధాలను గూర్చి ఒక జాబితాను రూపొందించుము.

IX నియోజన కృత్యం.

1. భారతదేశంలో ఆంగ్లేయుల పరిపాలన వలన ఏర్పడిన లాభాలు మరియు నష్టాలు " అను అంశంపై ఒక చర్చావేదికను తరగతిగదిలో నిర్వహించుము.
2. బ్రిటీషు– బర్మా వలసాధిపత్య ప్రభావాలను పరిశీలించుము.

పరిశీలనా గ్రంథాలు

1. Irfan Habib, A People's History of India Series - Indian Economy under Early British Rule, 1757-1857, Tulika.
2. Irfan Habib, Essays In Indian History, Manohar
3. Irfan Habib, Indian Economy, 1858-1914, Tulika
4. D.G.E. Hall, A History of Southeast Asia, Macmillan
5. R.D. Cornwell, World History in the Twentieth Century, Longman, 1980.

అంతర్జాల వనరులు

1. https: //www.ukessays.com (*The Political Economy: Decolonisation in India*) http://www.seasite.niu.edu/crossroads/wilson/colonialism.htm (Constance Wilson, Colonialism and Nationalism in Southeast Asia).

9th_History_Telugu_Unit_11.indd 164 16-08-2019 15:52:31

పదకోశము

Assemblage	–	పురావస్తు తవ్వకాలలో బయల్పడిన వస్తువులు/కళాకృతులు
Aboriginal	–	ఆదిమవాసులు
Ascetic	–	సన్యాసి
Austere	–	సాధారణ
Abdicate	–	త్యజించుట
Allegiance	–	విధేయత
Abortive	–	నిష్ఫలమైన
Bureaucracy	–	ప్రభుత్వ అధికారులు
Cardinal	–	ప్రాథమిక
Cartel	–	ఏకస్వామ్య ఉత్పత్తిదారుల సమాఖ్య
Chiefdom	–	తెగల నాయక రాజ్యము
Clad	–	వస్త్రధారణ
Commemorate	–	స్మారకదినము
Confederacy	–	సమాఖ్య
Diaspora	–	స్వదేశము నుండి వలస వెళ్ళువారు
Dissension	–	ఒప్పంద రహిత
Dock	–	ఓడరేవు ప్రాంతం
Dogmatic	–	పిడివాదం
Embossed	–	మలుచుట
Emboldened	–	ధైర్యము కల్పించుట
Emporium	–	వస్తు విక్రయశాల
Entrepreneurial class	–	వ్యవస్థాపక వర్గము
Encyclopaedia	–	విజ్ఞాన సర్వస్వము
Epoch	–	శకము / యుగము
Estampage	–	కలం /సిరా ఉపయోగించి రచించే శాసన పత్రాలు
Flogging	–	కొరడా దెబ్బలు
Frustrated	–	నైరాస్యం
Guillotine	–	శిరచ్ఛేదన రంపపు యంత్రము
Heresy	–	మత భ్రష్టత
Incorporated	–	చేర్చుట

V8QE3

9th_History_Telugu_Unit_11.indd 165 16-08-2019 15:52:31

Impoverished	–	పేదరికం
Intriguing	–	రహస్యం
Manhunt	–	వ్యక్తిని అన్వేషించుట
Migrants	–	వలసలు
Molasses	–	బెల్లపు పాగు
Oligarchy	–	పెద్దమనుష్యుల రాజ్యాధిపత్యము
Pauperized	–	నిరంతర పేదిరిక జీవనము
Penetration	–	చొరబాటు
Penultimate	–	ఉపాంతనము
Perpetuating	–	నిరంతరీకరణము
Piety	–	మతభక్తి
Proliferation	–	పెద్దమొత్తములో పెరుగుదల
Proponents	–	సిద్ధాంతకర్తలు
Rationale	–	వివేకవంతమైన
Reconcile	–	అంగీకారం
Relinquish voluntarily	–	అధికారాన్ని త్యజించుట
Remittance	–	వస్తుసేవలకు నగదు పంపుట
Repealed	–	రద్దుపరుచుట
Resentment	–	ఆగ్రహం / కోపం
Slaughter	–	జంతు సంహారము
Smelting	–	లోహమును కనిరిగించుట
Subjugation	–	ఆక్రమణ
Subsistence	–	జీవనాధార
Suzerainty	–	ఇతర దేశముపై ఆధిపత్యం
Tribe	–	తెగ – ఒక ప్రాంతంలో నివసించే రక్తసంబంధీక ప్రజలు
Tricked	–	మోసగించుట
Tutelage	–	సంరక్షణ
Vehement	–	ప్రచండమైన

9th_History_Telugu_Unit_11.indd 166 16-08-2019 15:52:31

భూగోళశాస్త్రం

GEOGRAPHY

అధ్యాయము

1

శిలావరణము - I
భూమి - అంతర్నిర్మాణ ప్రక్రియలు

అభ్యసన లక్ష్యాలు

- భూమి యొక్క ఆవరణములను గూర్చి తెలిసికొనుట
- భూ అంతర్నిర్మాణమును స్పష్టంగా అవగాహన చేసికొనుట
- శిలల రకాలను, శిలావృత్తమును గూర్చి అధ్యయనం చేయుట
- భూ అంతర పక్రియలను వివరించుట
- భూకంపం మరియు అగ్నిపర్వతాల ప్రక్రియలను అవగాహన చేసికొనుట

V9QJH

పరిచయం

సౌర కుటుంబంలో భూమి ఒక ప్రత్యేకత కల్గిన గ్రహమగును. భూమి శిలావరణము, వాతావరణము, జలావరణము మరియు జీవావరణము అను నాలుగు ఆవరణములతో రూపొందియున్నది. ప్రస్తుత పాఠ్యాంశం భూమి యొక్క అంతర్నిర్మాణమును తెలుపుతుంది. భూ ఆవరణముల యొక్క ప్రాధాన్యతను అనుసరించి పాఠ్యక్రమము అమరియున్నది.నీవెప్పుడైనా మనం నివసించు భూమి ఎలా రూపొందినదో తెలిసి విస్మయం చెందావా? భూమి లోపల ఏమి ఉన్నదను విషయం నీకు తెలుసా?

"భూమి భౌతికంగా శిలానిర్మితమైన బంతి ఆకారంలో నున్నది. దీనిని శిలావరణము (Lithosphere) అంటారు. పాక్షికంగా నీటితోను (జలావరణము hydrosphere), మరియు గాలితోను (వాతావరణము Atmosphere) ఆవరింపబడియున్నది. ఈ మూడు ఆవరణ మండలములు ఒక్కటిగా కలియు భాగమునందు ప్రాణులు జీవించుటకు అనుగుణమైన పరిస్థితులు రూపొందియున్నది. (జీవావరణము Biosphere)" – ఆర్థర్ హోమ్స్

1.1 భూమి – ఆవరణములు (Spheres of the earth)

భూమి యొక్క ఉపరితల వైశాల్యం మొత్తం 510 మిలియన్ చదరపు కిలోమీటర్లు. భూమి యొక్క నాలుగు ఆవరణములు ఒకదానితో మరొకటి పరస్పర సంబంధమును కల్గియుండును. వీటి యందు శిలావరణం, వాతావరణం మరియు జలావరణములు అనెడి నిర్జీవ ఆవరణములు కలవు. జీవరాశులు నివసించు ఆవరణమే 'జీవావరణం'. పై నాలుగు ఆవరణముల కలయికయే 'భూగోళము'.

1.2 భూమి – అంతర్నిర్మాణం (Structure Of The Earth)

భూమి యొక్క ఉపరితలము మరియు భూగర్భము ఒకదానికొకటి పరస్పర విభిన్నమైన స్వరూప స్వభావాలను కల్గియుండును. భూమి యొక్క అంతర్భాగం భూ పటలము (Crust) , భూ పచ్చడము (Mantle) మరియు భూగర్భము (core) అని మూడు పొరలుగా విభజింపబడియున్నది.

భూపటలము (Crust)

మనం నివసిస్తున్న భూ ఉపరితల పొరకు 'భూపటలము' అనిపేరు. ఇది 5 నుండి 30 కిలోమీటర్ల పరిధిలో వ్యాపించి, భూమిని చర్మం వలె కప్పియున్నది. భూపటలము ధృడమైన ఘనరూపపు పొర. మహాసముద్ర తలము కంటే, ఖండాంతర తలము యొక్క భూపటలము మిక్కిలి ధృడముగా ఉండును. భూ పటలము మహాసముద్ర

9th_Geography_Telugu_Unit 1.indd 168 16-08-2019 16:07:58



భూమి యొక్క ఉపరితల భాగము 'శిలావరణం'. భూమిని వాయువులచే ఆవరించియున్న భాగము 'వాతావరణం'. భూ ఉపరితలంపై మహాసముద్రాలు, నదులు, సరస్సులు, నీటి ఆవిరి మరియు నీటితో నిండియున్న భాగము 'జలావరణం'. భూమిపై జీవరాశులు నివసించెడి భాగము 'జీవావరణము'.

మీకు తెలుసా?

'శిలావరణము' మరియు 'భూపటలము'లు రెండునూ భూమి యందలి రెండు వేర్వేరు భాగములగును. భూపటలము మరియు భూ పచ్చడపు పై భాగముల కలయికయే 'శిలావరణం'.

శిలాగ్రహాలు (Terrestial Planets) అన్నీ శిలావరణమును కలిగియున్నవి. బుధుడు, కుజుడు మరియు శని గ్రహముల శిలావరణము, భూ శిలావరణము కంటే మందముగాను, కఠినముగాను ఉన్నవి.

భూపటలము (Ocean Floor) మరియు ఖండాంతర భూపటలము అని రెండు విధములు. భూ పటలము నందు సిలికా (Si) మరియు అల్యూమినియం (Ai) అధిక మోతాదులో ఉండుటచేత, దీనిని 'సియాల్' (SIAL) అని కూడా వ్యవహరిస్తారు.





ఖండాంతర భూపటలము మరియు మహాసముద్ర భూపటలము

భూ కప్పు /భూపచ్చడము (Mantle) :

భూపటలమునకు దిగువ నున్న లోపలిపొర 'భూపచ్చడము' అనబడును. ఇది 2900 కిలోమీటర్లు మందమును కల్గియుండును. భూపచ్చడమునందు అధిక స్థాయిలో సిలికా (Si) మరియు మెగ్నీషియం (Mg) మూలకాలు లభ్యమగుటచే ఇది 'సిమా' (SIMA) అని పిలువబడుతున్నది. భూపచ్చడం యొక్క పై భాగమునందలి శిలలు ఘనరూపంలోను, క్రింది భాగమునందలి శిలలు ద్రవ

9th_Geography_Telugu_Unit 1.indd 169 16-08-2019 16:08:01

రూపంలోను కాననగును. భూమి లోపలి శిలాద్రవమునకు 'మాగ్మా' (MAGMA) అని పేరు.

భూగర్భం (Core)

భూమికి అంతర్భాగంలో, భూ పచ్చడమునకు క్రింద ఉన్న అత్యంత వేడికల్గిన పొరయే 'భూగర్భం'. భూగర్భమునందు అధికంగా నిక్కెల్ (Ni) మరియు ఇనుము (Fe) లభించుటచే, దీనిని 'నైఫ్' (NIFE) అంటారు. భూగర్భమును, లోపలి ఘనరూప భూగర్భం మరియు వెలుపలి ద్రవరూప భూగర్భం అని విభజింపవచ్చును. భూగర్భంలో అత్యధిక మొత్తంలో 'ఇనుము' ఉండుటయే, భూమ్యాకర్షణ శక్తికి మూలకారణము. భూమి తన అక్షముపై పరిభ్రమణము చెందునపుడు, వెలుపలి ద్రవరూప భూగర్భం, లోపలి ఘనరూప భూగర్భముపైన భ్రమణము చెందుట వలన, అయస్కాంత క్షేత్రము రూపొందుతున్నది. భూగర్భ మధ్యమునందు ఎక్కువ పీడనం ఉండుటచే అక్కడ ఉన్న ఖనిజధాతు పదార్థాలు చలించలేక గట్టిపడి ఘనరూపమును పొందుతున్నవి.

మీకు తెలుసా?

2011 సం॥ వరకు ప్రపంచంలోనే అత్యంత లోతైన ప్రదేశముగా రష్యాదేశంలోని 'మాఙ్ట్‌మాన్స్క్' వద్ద గల 'కోలా సూపర్ డీప్ బోర్ హోల్' (12, 262మీ) ప్రసిద్ధి పొందియుండెను. 2012వ సం॥లో రష్యాలోని Z-44 చావ్‌యోబావి (12,376 మీటర్ల లోతు) అత్యంత లోతైన ప్రదేశం అనెడి హోదాను పొందియున్నది. ఇది దుబాయ్‌లోని 'బుర్జ్‌ఖలీఫా' భవనం కంటే 15 ఇంతలు పెద్దది. భూమి యొక్క అంతర్భాగమును గూర్చిన పరిశోధనలు నిరంతరాయంగా జరుగుతున్నవి.

1.3 శిలలు (Rocks)

భూపటలము శిలలకు నిలయం. ధాతువుల సమ్మేళనమే 'శిలలు'. శిలలు 'చలువరాయి'లా ఘనరూపంగాను, 'బంకమన్ను'లా మృదువుగాను, 'ఇసుక'లా రేణువులుగాను లభ్యమగుచున్నది.

శిలలు – రకములు:

శిలలను అవి రూపొందెడి విధానమును అనుసరించి క్రింది విధముగా వర్గీకరింపవచ్చును.

- అగ్ని శిలలు (Igneous Rocks)
- అవక్షేప శిలలు (Sedimentary Rock)
- రూపాంతర శిలలు (Metamorphic Rocks)

అగ్నిశిలలు

'ఇగ్నిస్' (Ignis) అనెడి లాటిన్ భాషా పదానికి 'అగ్ని'అని అర్థం. భూమి అంతరగర్భమునందు కనదగు శిలాద్రవమునకు 'మాగ్మా'అని పేరు. శిలాద్రవము భూపటలము నుండి వెలుపలికి ప్రవహించునపుడు 'లావా' అనబడుచున్నది. ఉష్ణోగ్రత తగ్గుటచే శిలాద్రవము చల్లబడి, శిలలుగా మారుచున్నది. చల్లబడిన ఈ శిలలకే 'అగ్ని శిలలు' అనిపేరు. దక్కను పీఠభూమి అగ్నిశిలలతో ఏర్పడినదగును. అగ్నిశిలలకు ఉదాహరణ: చలువరాయి, బసాల్ట్. అగ్నిశిలలకు 'ప్రాథమిక శిలలు' లేదా'మాతృశిలలు' అనియూ పేరు. దీనికి కారణం, మిగిలిన శిలలన్నియూ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో అగ్నిశిలల నుండి రూపొందుటయే.

సమాచార దీపిక

జోర్డాన్ దేశంలోనున్న అతి ప్రాచీన నగరమైన 'పెట్రా' అనునది పూర్తిగా శిలలను తొలిచి నిర్మించిన నగరము. ఇట్టి శిలానిర్మిత వాస్తుకళా చిహ్నాలు భారతదేశంలో ఎన్నో నిర్మితమైయున్నవి. అవి: మహారాష్ట్రలోని అజంతా మరియు ఎల్లోరా గుహలు, కర్ణాటకలోని ఐహోల్ మరియు బాదామి దేవాలయాలు, బడిస్సాలోని కోణార్క్ దేవాలయము, తమిళనాడులోని మామల్లపురం దేవాలయము.

అవక్షేప శిలలు

'సెడిమెంట్' (sediment) అనెడి లాటిన్ భాషా పదానికి 'అవక్షేపించుట' అని అర్థం. శిలలు పగిలి, రేణువులుగా మారి నదులు, హిమానీ నదులు, గాలుల వలన ప్రవహింపబడి, అవక్షేపములుగా నిల్వయుంచబడును. ఈ అవక్షేపాలే పలు మిలియన్ సంవత్సరాలకు తర్వాత అవక్షేప శిలలుగా రూపొందుచున్నవి. ఈ అవక్షేపాలలో వృక్షాలు, జంతువుల అవశేషాలు కలియుట చేత జీవ అవశేష శిలాజములుగా (Fossils) మారుచున్నవి. అవక్షేపశిలలకు ఉదాహరణ: ఇసుక, సున్నపురాయి, సుద్ద, జిప్సం, నేలబొగ్గు మరియు మిశ్రణ శిలలు.

రూపాంతర శిలలు

'మెటామార్ఫసిస్' అను పదము నుండి గ్రహింపబడిన 'మెటమార్ఫిక్' అను పదానికి 'రూపాంతరం' అని అర్థం. అగ్నిశిలలు, అవక్షేపశిలలు అధికవేడి, పీడనానికి గురియగుట వలన, వాటి స్వరూప స్వభావాలలో మార్పు జరుగును. తద్వారా రూపొందెడి శిలలే 'రూపాంతర

9th_Geography_Telugu_Unit 1.indd 170 16-08-2019 16:08:01

శిలలు' అనబడుచున్నవి. గ్రానైటు – సీస్‌గాను, బసాల్ట్ – చిస్ట్‌గాను, సున్నపురాయి – చలువరాయిగాను, ఇసుకరాయి – క్వార్ట్‌జైట్ రాయిగాను రూపాంతరం చెందుతున్నవి.

శిలావృతము /శిలాభ్రమణము (Rock Cycle) :

శిలావృతము అనునది ఒక నిరంతర ప్రక్రియ. శిలావృతము వలన అగ్నిశిలలు, అవక్షేపశిలలు, రూపాంతర శిలలు ఒక స్వరూపము నుండి, మరొక స్వరూపముగా మార్పు చెందుతూనే ఉండును.



కృత్యము

ఇవ్వబడిన శిలావృత వివరణ పటమును పరిశీలించి, వాటి ప్రక్రియలను నీ సొంతమాటల్లో వివరించు.

1.4 భూ స్వరూప ప్రక్రియలు (Geomorphic Processes)

భూమి యొక్క అంతర్భాగము నుండి భూ ఉపరితలం వైపు పనిచేయు బలములను 'భూ అంతర్జన్యప్రక్రియలు' (Endogenetic/Internal Process) అని అంటారు. ఈ బలములు భూమిపై వివిధ భూస్వరూపములను ఏర్పరచుచున్నవి.

భూ ఉపరితలముపై నున్న ప్రవాహాలు, హిమనీ నదాలు, గాలి, తరంగాలు మొదలగు సహజ కారక బలములకు 'బహిర్జన్య ప్రక్రియలు' (Exogenetic / External Process) అని పేరు. ఈ బహిర్జన్య ప్రక్రియలు భూస్వరూపాలను కోత కోయుట ద్వారా వాలుతల మరియు సమతల మైదానాలను ఏర్పరచుచున్నది.

భూమి అంతర ప్రక్రియలు

భూ అంతర్భాగములో ఏర్పడు అధిక వేడి వలన భూ పటలమునకు క్రిందివైపు కననగు పదార్థాలు, భూమిపైకి నెట్టబడుచున్నది. ఈ ప్రక్రియలో భూమియందలి 'అణుధార్మికత' (Radio Activity) ప్రధాన పాత్ర వహించుచున్నది.

భూఫలకాలు (Tectonic Plates) :

శిలావరణము 'భూఫలకాలు అనబడు భారీ శిలాదిమ్మెలుగా విభజింపబడియున్నది. ఈ భూఫలకాలు 'ప్రాథమిక ఫలకాలు (Major Plates) మరియు 'లఘుఫలకాలు' (Minor Plates) అని రెండు విధములు. ఈ భూఫలకాలు భూ పటలముపై స్వేచ్ఛగా తేలియాడుతూ ఒక దానితో ఒకటి ఢీకొని భూతలము మరియు సముద్రతలముపై పలు క్రమరహిత భూస్వరూపాలు మరియు పర్వత పంక్తులను ఏర్పరచునట్టి ప్రక్రియను 'భూ ఫలకాల చలనము (Tectonic Plates) అని అంటారు. భూ ఫలకాల చలనానికి భూ పచ్చడమునందలి ఉష్ణశక్తియే ప్రధాన కారణము. భూకంపము, అగ్నిపర్వతముల విస్ఫోటనమునకు భూ ఫలకాల చలనమే కారణమనుట విస్పష్టము.

భూఫలకాల సరిహద్దు – రకములు



కేంద్రాభిముఖ సరిహద్దు (Convergent boundary) – భూ ఫలకాలు ఒకదానితో ఒకటి ఢీకొనునపుడు, కొన్ని ఫలకాలు క్రింది వైపు జరుగును. ఈ భాగము 'అధ:మండలము' (Subduction Zone) అనబడును.

కేంద్రాభిముఖ సరిహద్దు



కేంద్రపరాన్ముఖ సరిహద్దు (Divergent boundary) – భూ ఫలకాలు ఒకదాని నుండి మరొకటి విడివడి దూరంగా జరుగునపుడు భూ గర్భము నుండి శిలాద్రవము (*Magma*) పైకి విరజిమ్మబడును.

కేంద్రపరాన్ముఖ సరిహద్దు



రూపాంతర సరిహద్దు (Transform boundary)

కొన్ని సమయాల్లో భూ ఫలకాలు ఒకదానితో ఒకటి

9th_Geography_Telugu_Unit 1.indd 171 16-08-2019 16:08:02

ఢీకొని, సమాంతరంగా మరొక ప్రక్కకు జరుగు ప్రక్రియను రూపాంతర సరిహద్దు' అంటారు.



ఖండాంతర ఫలకాల చలనము

భూగర్భ పీడనము వలన భూ ఫలకాలు పైకి, క్రిందకు చలించుటచే ముడతలు (Folding) ఏర్పడును. శిలలందు ముడతలు ఏర్పడి రూపొందు పర్వతాలను 'ముడుత పర్వతాలు' (orogenic belt) అంటారు. హిమాలయాలు మరియు ఆల్ప్స్ పర్వతాలు ముడత పర్వతములకు గొప్ప ఉదాహరణ.

కృత్యము:

- ఇవ్వబడిన పర్వతాలను ప్రపంచ పటమునందు గుర్తించుము.
- ఉరాల్ పర్వతము, ఆండీస్ పర్వతాలు, వింధ్య పర్వతశ్రేణి, ఆల్ప్స్ పర్వతాలు
- సాత్పూరా పర్వతశ్రేణి, రాఖీ పర్వతాలు, సియర్రా నెవెడా పర్వతాలు.

భూ ఫలకాలు, సంవత్సరానికి సరాసరిగా కొన్ని సెంటీమీటర్ల వరకు ప్రక్కకు జరుగుచున్నవి. ఈ చలనము స్వల్పమే అనిపించిననూ, కొన్ని మిలియన్ సంవత్సరాలలో అవి చాలా దూరానికి జరిగినట్లు గ్రహింపవచ్చును. ఉదాహరణకు, 250 మిలియన్ సంవత్సరాలకు పూర్వం 'గోండ్వానా' అను మహా ఖండములో ప్రస్తుత ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అంటార్టికా మరియు దక్షిణ అమెరికా ఖండ ఫలకాలతోపాటు భారతదేశపు భూ ఫలకము చేరియుండెను.





PHU2E

9th_Geography_Telugu_Unit 1.indd 172 16-08-2019 16:08:02

సరిగ్గా 140 మిలియన్ సంవత్సరాల క్రితం, భారతదేశ భూఫలకం 'గోండ్వానా' మహాఖండం నుండి విడివిడి, ఉత్తరం వైపు జరిగి ఆసియా ఖండముతో జతచేరినది. భారతదేశం మరియు నేపాల్ దేశాల భూ ఫలకాల సరిహద్దు వెంట యురేషియన్ ఫలకము ఢీకొనిన ఫలితంగా, టిబెట్టు పీఠభూమి మరియు గొప్ప హిమాలయాలు రూపొందెను.

భూకంపము (Earthquake)

భూపటలము నందు అకస్మాత్తుగా ప్రకంపనలు ఏర్పడి ప్రకంపన కేంద్రము నుండి భూమిపై అన్ని దిశలకు వ్యాపించుటయే భూకంపం అనబడును. భూమి లోపల ప్రకంపనలు ఏర్పడు స్థానబిందువుకు భూకంప 'నాభికేంద్రము' (Focus) అనిపేరు. నాభికేంద్రం చుట్టూ పలు ఉప ప్రకంపన తరంగాలు (Elastic waves) ఏర్పడును. నాభికేంద్రమునకు లంబముగా భూ ఉపరితలముపై నున్న కేంద్రానికి భూకంప 'అధికేంద్రం' (Epicentre) అనిపేరు. భూకంప తీవ్రత అధికేంద్రం వద్ద ఎక్కువగా నుండును.



భూకంప తరంగాలు (*Seismic waves*)

భూకంపము వలన 'భూకంప తరంగాలు' ఏర్పడును. భూకంప తరంగాల స్వభావం, వేగం మరియు తీవ్రత అది పయనించు యానకము యొక్క స్వభావముపై ఆధారపడియుండును. దీననుసరించి, భూకంప తరంగాలను ప్రధానంగా మూడు రకాలుగా వర్గీకరింపవచ్చును. అవి: P తరంగాలు, S తరంగాలు మరియు L తరంగాలు.

వాస్తవిక విషయం

C.F. రిక్టర్ అనునతడు భూకంప పరిమాణ తీవ్రతను లెక్కించుటకు ఒక సాధనాన్ని కనుగొనెను. ఈ రిక్టరు స్కేలు భూకంప అధికేంద్రము నుండి వెలువడు శక్తిని, భూకంప తీవ్రతను తెలిసికొనుటకు ఉపయోగపడు ఒక అపరిమిత మాపకసాధనం. ఇంతవరకు రిక్టర్ స్కేలుపై నమోదైన అధిక తీవ్రత 9.5 చిలీదేశంలోని బయో-బయో అనుచోట 1960 సం॥న ఈ భూకంపం జరిగినది.

ప్రాథమిక తరంగాలు లేదా P-తరంగాలు

భూపటలమును మొదటగా వచ్చి తాకెడి భూకంప తరంగాలకు ప్రాథమిక తరంగాలు లేదా P- తరంగాలు' అని పేరు. ఇవి తక్కిన తరంగాల కంటే వేగంగా ప్రవహించు గుణాన్ని కల్గి ఉంటాయి. ఇవి ఘన, ద్రవ, వాయు పదార్థాల ద్వారా పయనించును. వీటి సరాసరి వేగం ఒక క్షణానికి 5.3 కిలోమీటర్లు నుండి 10.6 కిలోమీటర్లు.

ద్వితీయ తరంగాలు లేదా S-తరంగాలు

ద్వితీయ తరంగాలు ఘనపదార్థాల ద్వారా మాత్రమే వ్యాపించును. ఇవి రూపొందు తలము నుండి లంబముగా భూమిలోపల ప్రకంపనలను సృష్టించును. S తరంగాలు సరాసరిగా గంటకు 1 కి.మీ. మొదలు 8 కి.మీ.వేగంతో పయనించును.

ఉపరితల తరంగాలు లేదా L-తరంగాలు

ఉపరితల తరంగాలు అనునవి ప్రాథమిక తరంగాల వలె ఉండిననూ, భూ ఉపరితలంపై చాలా దూరం వరకు వ్యాపించును. ఈ తరంగాలు మితవేగంతో పయనించిననూ, అధిక వినాశనాన్ని కల్గించును. ఉపరితల తరంగాల సరాసరి వేగం గంటకు 1 కి.మీ. నుండి 5 కి.మీ.

మీకు తెలుసా?

భూకంప తరంగాలను నమోదు చేయు సాధనమునకు 'భూకంప లేఖిని (Seismograph) లేదా 'భూకంపమానిని (Seismometer) అనిపేరు. భూకంపాలను గూర్చి అధ్యయనం చేయు శాస్త్రమునకు 'భూకంపనశాస్త్రము (Seismology) అనిపేరు.

మహా ఉప్పెన - (*Tsunami*)

సునామీ అను జపనీస్ పదానికి సముద్రతీర అలలు అని అర్థం. సముద్ర గర్భము నందు ఏర్పడు భూకంపం మరియు

9th_Geography_Telugu_Unit 1.indd 173 16-08-2019 16:08:05

అగ్నిపర్వత విస్ఫోటనాల వలన సముద్రములో పెద్దపెద్ద అలలు రూపొంది, గంటకు 500 కి.మీ.వేగంతో, 600 కి.మీ పొడవుతో, 15 మీటర్ల ఎత్తు వరకు పైకెగిసి సముద్రతీరాన్ని తాకి, భయంకర వినాశనాన్ని ఏర్పరచును. దీనినే 'మహాఉప్పెన' (లేదా) 'సునామీ' అంటాము.

2004 సం॥ హిందూ మహాసముద్రంలో భూకంపం వలన రూపొందిన సునామీ భీభత్సం సృష్టించెను. ప్రపంచంలో ఏర్పడిన భారీ ప్రకృతి విపత్తులలో ఇది 6వ స్థానాన్ని పొందియున్నది. గంటకు 600 కిలోమీటర్లు వేగంతో పయనించిన ఈ సునామీ వలన 2,80,000 మంది మరణించిరి. ఇండోనేషియాకు దగ్గరలో 00.58 గంటలకు ఏర్పడిన ఈ సునామీ చెన్నై సముద్రతీరాన్ని చేరడానికి 7 గంటల సమయం పట్టింది.

మీకు తెలుసా?

2004 వ సంవత్సరం డిశెంబరు 26వ తేదీన హిందూ మహాసముద్రంలో మహా ఉప్పెన ఏర్పడెను. ఇండో ఆస్ట్రేలియన్ భూఫలకము యురేషియన్ భూఫలకమును సమాంతరంగా ఢీకొని, అధ:పతనము చెందుట వలన ఏర్పడిన భూకంప ఫలితమే ఈ సునామీ. రిక్టరు స్కేలుపై భూకంప తీవ్రత 9గా నమోదైనది. దీని ఫలితముగా సముద్రతల భూమట్టము పెరిగి, తత్ఫలితంగా సముద్ర నీటిమట్టము కూడా పెరిగెను.

అగ్నిపర్వతాలు (*Volcanoes*)

భూగర్భంలో నున్న ఘన, ద్రవ, మరియు వాయు రూపంలోని శిలాద్రవం అగ్ని పర్వత ముఖ: కుహరం (Vent) ద్వారా భూ ఉపరితలంపైకి విరజిమ్మబడుటయే 'అగ్నిపర్వత విస్ఫోటనం' అనబడును. భూ ఉపరితలంపైకి విరజిమ్మబడి ప్రవహించు శిలాద్రవమునకు 'లావా' అనిపేరు. భూఫలకాల చలనము వలన అగ్నిపర్వత విస్ఫోటనం ఏర్పడును.

అగ్ని పర్వతసంఘటనాంశాలు (Components) **:**

i. శిలాద్రవ కోష్ఠము (Magma chamber) – భూమిలోపల రూపొందియుండు శిలాద్రవ తటాకము 'శిలాద్రవ కోష్ఠము' అనబడును.

ii. **ముఖ :కుహరములు** (Vents) – వాయువులు, బూడిద, అగ్నికీలలు మరియు శిలాద్రవము పైకి విరజిమ్మబడు అగ్నిపర్వత ముఖద్వారమునకు 'ముఖ:కుహరము' అనిపేరు.

iii. **అగ్నిపర్వత శంఖువు** (Volcanic cone) – ముఖ:కుహరము నుండి వెలువడిన శిలాద్రవము ఏర్పరచు శంఖం ఆకృతి గల భూస్వరూపము.

iv. **ముఖ:బిలము** (Crater) – అగ్నిపర్వతానికి శిఖరాగ్రాన కనబడు 'గిన్నె' వంటి లోతైన పల్లపు ప్రాంతము అగ్ని పర్వత 'ముఖ:బిలము' అనబడును.



మీకు తెలుసా?

వల్కనో అను లాటిన్ భాషా పదానికి మాతృక VULCAN. 'వల్కన్' అనునది రోమనుల అగ్నిదేవత' పేరు.

అగ్నిపర్వతాల విస్ఫోటన కాలాన్ని ఆధారం చేసికొని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి :

i. క్రియాశీల అగ్నిపర్వతం (Active Volcano)

ii. నిద్రాణ అగ్నిపర్వతం (Dormant Volcano)

iii. మృత/చల్లారిన అగ్నిపర్వతం (Extinct Volcano)

(i) క్రియాశీల అగ్నిపర్వతం



నిరంతరం శిలాద్రవాలను, అగ్నిశిథిలాలను, బూడిదను వెదజల్లునట్టి అగ్నిపర్వతానికి 'క్రియాశీల అగ్నిపర్వతం'

9th_Geography_Telugu_Unit 1.indd 174 16-08-2019 16:08:05

అని పేరు. ఉదా : మౌంట్ సెయింట్ హెలెన్స్ (అమెరికా సంయుక్త రాష్ట్రాలు)

కృత్యము

ఒక సీసాను సోడాతో నింపి, బాగుగా కుదుపుము. ఇప్పుడు మెల్లగా సీసా మూతను తెరువుము. నీవేమి గమనించావు?

(ii). నిద్రాణ అగ్నిపర్వతం

చాలాకాలం వరకు ఎటువంటి విస్ఫోటన ప్రక్రియలు లేకుండా ఉండే అగ్నిపర్వతాలకు 'నిద్రాణ' అగ్నిపర్వతాలు అనిపేరు. ఇవి అకస్మాత్తుగా విస్ఫోటనం చెంది, ఊహించనిరీతిలో ప్రాణ, ఆస్తి నష్టమును కల్గించును. ఉదా॥ మౌంట్ ఫ్యూజి (జపాన్)



(iii) మృత / చల్లారిన అగ్నిపర్వతం

ఒక అగ్నిపర్వతము శాశ్వతముగా విస్ఫోటన ప్రక్రియలను కోల్పోయినచో, దానిని 'మృత' (లేదా) 'చల్లారిన అగ్నిపర్వతం' అని అంటారు. ఉదా : మౌంట్ కిలిమంజారో (టాంజానియా).

అగ్నిపర్వతాలను నిర్మాణము మరియు మిశ్రమాంశాల ఆధారంగా మూడు రకాలుగా వర్గీకరింపవచ్చు. అవి:

- మిశ్రిత అగ్నిపర్వతం
- గుమ్మటం ఆకార అగ్నిపర్వతం
- బురుజు ఆకార అగ్నిపర్వతం

- **మిశ్రిత అగ్నిపర్వతం** (*Composite volcano*)

మిశ్రిత అగ్నిపర్వతం సంఘటిత అగ్నిపర్వతం (*Strata volcano*) అనియూ పిలువబడును. ఇది ఘనరూప లావా, రుద్దుడు రాళ్ళు మరియు బూడిదతో నిర్మితమై 'శంఖువు' ఆకారంలో కాననగును. ఇవి పసిఫిక్ మహాసముద్రంలో అధికంగా కాననగును. ఉదా:మౌంట్ ఫ్యూజి (జపాన్).

- **గుమ్మటాకార అగ్నిపర్వతం** (*Dome volcano*)

'సిలికా' ఎక్కువగా నున్న శిలాద్రవము అగ్నిపర్వతం నుండి వెలువడి చాలా దూరం ప్రవహించలేకుండా ముఖ:కుహరము వద్దనే నిలచిపోవును. ఇట్లు ఏర్పడు గుమ్మటంలాంటి భూ స్వరూపానికి 'గుమ్మటాకార అగ్నిపర్వతం' అనిపేరు. ఉదా: మెక్సికో దేశంలోని పారిక్యూటిన్.

- **శిలాస్తర/ బురుజు ఆకార అగ్నిపర్వతం** (*Shield volcano*)

అధికమైన స్నిగ్ధత కలిగిన లావాద్రవము అన్ని వైపులా ప్రవహించి బురుజులాంటి స్వరూపాన్ని ఏర్పరచును. ఇది జారునట్లు నున్నగా ఉండును. ఇట్టి అగ్నిపర్వత స్వరూపానికి 'బురుజు ఆకార / శిలాస్తర అగ్నిపర్వతం' అని పేరు. ఉదా: హవాయ్ ద్వీపంలోని మౌనలోవా అగ్నిపర్వతం.



భూకంపం మరియు అగ్ని పర్వతాల వ్యాప్తి :

ప్రపంచంలో అన్ని చోట్లా కాకుండా ఖండాంతర భూఫలకాల ప్రాంతాలలో మాత్రమే అగ్నిపర్వతాల విస్ఫోటనం ఏర్పడుచున్నది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో పసిఫిక్ ఫలకంతోబాటు, ఇతర ఖండాంతర ఫలకాల సరిహద్దులు ఉండడం వలన, భూకంపం మరియు అగ్నిపర్వత విస్ఫోటనాలు అధిక స్థాయిలో ఏర్పడును. కావున ఈ ప్రాంతాన్ని 'పసిఫిక్ అగ్నివలయం' (Pacific ring of fire) అని అంటారు. దీనికి తర్వాత మధ్యధరా సముద్ర తీరాలు ఆల్పైన్ హిమాలయ ప్రాంతం మరియు మధ్యధరా ద్వీపాలు వంటివి అధికంగా భూకంపం మరియు అగ్నిపర్వత విస్ఫోటనాలకు గురియగుచున్నవి.

ఆలోచించుము

'పసిఫిక్' అగ్ని వలయములో భూకంపం మరియు అగ్నిపర్వత విస్ఫోటనాలు అధికంగా ఏర్పడును. ఎందులకు?

అగ్నిపర్వతాల ఫలితాలు

నిర్మాణ ఫలితాలు (లాభాలు)

అగ్నిపర్వత బహిర్గాతాలు భూసారాన్ని పెంపొందించి వ్యవసాయానికి తోడ్పడును. అగ్నిపర్వత ప్రాంతాలు భూతాపశక్తిని వినియోగించుకొనుటకు అనుకూలము. నిద్రాణ మరియు మృత అగ్నిపర్వతాలు విహారస్థలాలుగా రూపొందుచున్నవి. అగ్నిపర్వత పదార్థాలు భవన నిర్మాణానికి

9th_Geography_Telugu_Unit 1.indd 175 16-08-2019 16:08:06

ఉపయోగింపబడును.

విధ్వంస ఫలితాలు (నష్టాలు)

అగ్నిపర్వత విస్ఫోటనం వలన భూకంపాలు, వరదలు, కొండ చరియలు విరిగిపడుట మరియు బురద నిక్షేపాలు వంటి విపత్తులు ఏర్పడును. లావా ప్రవాహ మార్గంలోని జీవ, నిర్జీవ అంశాలన్నియూ సమూలముగా నశించి బూడిదగా మారి గాలిలోకి వ్యాపించుట వలన శ్వాస సంబంధ వ్యాధులను కలిగించును. అగ్నిపర్వత విస్ఫోటనము వాతావరణ మార్పులను ఏర్పరచుటతో బాటు, రవాణాకు ఇబ్బంది కలిగించును.

సారాంశము

- శిలావరణం, వాతావరణం, జలావరణం మరియు జీవావరణం అనునవి భూగోళము యొక్క ఆవరణ వ్యవస్థలు.
- భూమి యొక్క అంతర్భాగములు – భూ పటలము, భూ పచ్చడము మరియు భూగర్భము.
- ధాతు మిశ్రమాల ప్రాతిపదికగా భూపటలము SIAL అనియూ, భూ పచ్చడము SIMA అనియూ, భూగర్భము NIFE అనియూ పిలువబడుచున్నవి.
- భూమి యొక్క అంతర్నిర్మాణ మరియు బాహ్యనిర్మాణ ప్రక్రియల వలన భూ ఉపరితలముపై పలు భూస్వరూపములు రూపొందును.
- శిలావరణము అనునది ప్రాథమిక భూఫలకాలు మరియు ద్వితీయ భూఫలకాల కలయికతో రూపొందియుండును.
- భూపటలము యొక్క కదలిక లేదా కంపనమును 'భూకంపం'అంటారు.
- భూ అంతర్భాగమును గూర్చి తెలిసికొనుటకు భూకంపం మరియు అగ్నిపర్వత విస్ఫోటనాలు ఎంతగానో దోహదపడుచున్నవి.

మూల్యాంకనము

QMGW6

I. సరియైన జవాబును గుర్తించుము

1. భూమి యొక్క దృఢమైన వెలుపలిపొర
   అ) భూగర్భం ఆ) భూ పచ్చడము
   ఇ) భూ పటలము ఈ) అంతరభూగర్భము
2. ద్రవ ఇనుముతో నిండి ఉన్న పొర
   అ) అంతర భూగర్భము
   ఆ) బాహ్య భూగర్భము
   ఇ) భూ పచ్చడము
   ఈ) భూపటలము
3. 'డయస్ట్రోఫిజం' భూపటల విరూపణ తో సంబంధమైనది
   అ) అగ్నిపర్వతాలు ఆ) భూకంపం
   ఇ) భూఫలకాల చలనం ఈ) ముడుతలు చీలికలు
4. భూఫలకాల చలనము _____ శక్తిని రూపొందించును.
   అ) జలశక్తి ఆ) ఉష్ణశక్తి
   ఇ) తరంగ శక్తి ఈ) ప్రవాహశక్తి
5. పూర్వకాలంలో గోండ్వానా భూభాగం _____ వైపుగా జరిగినది
   అ) ఉత్తరం ఆ) దక్షిణం
   ఇ) తూర్పు ఈ) పడమర
6. శిలాద్రవము కనబడు భూభాగపు పొర
   అ) భూపటలము ఆ) భూ పచ్చడము
   ఇ) భూగర్భము ఈ) ఇవేవీకావు
7. వలు మిలియన్ సంవత్సరాలకు ముందు భారతదేశం _____ ఖండంలో ఒక భాగంగా ఉండెను.
   అ) గోండ్వానా ఆ) లోరేషియా
   ఇ) పాంథలాసా ఈ) పాంజియా
8. భూఫలకాల కదలిక వలన ఏర్పడు పీడనము మరియు తీవ్రత వలన కలిగెడి ఫలితము _____
   అ) ముడుత ఆ) చీలిక
   ఇ) పర్వతం ఈ) భూకంపం
9. అగ్నిపర్వత శిఖరాగ్రంలోని గిన్నెలాంటి పల్లమునకు _____ అనిపేరు
   అ) ముఖ:బిలము ఆ) ముఖ:ద్వారము
   ఇ) శిలాద్రవ కోష్ఠము ఈ) అగ్నిపర్వత శంఖువు
10. భూకంపం రూపొందెడి కేంద్రబిందువుకు _____ అనిపేరు
    అ) భూకంపనాభి ఆ) భూకంప అధికేంద్రము
    ఇ) భూకంప తరంగము ఈ) కంపనతీవ్రత

II. క్రిందివాటిని జతపరచుము :

అ) అంతర్నిర్మాణ ప్రక్రియ	–	భూకంపమానిని
ఆ) భూపచ్చడము	–	అధ:మండలము
ఇ) కేంద్రాభిముఖ సరిహద్దు	–	అగ్నిపర్వత విస్ఫోటనం
ఈ) భూకంపము	–	పసిఫిక్ మహాసముద్రం

9th_Geography_Telugu_Unit 1.indd 176 16-08-2019 16:08:06

ఉ) మిశ్రిత అగ్నిపర్వతం – సిమా

III. క్రింది కథనములను పరిశీలించి, సరియైన జవాబును పేర్కొనుము.

1. i. మౌంట్ ఫ్యూజి ఒక నిద్రాణ అగ్నిపర్వతం
   ii. మౌంట్ కిలిమంజారో ఒక నిద్రాణ అగ్నిపర్వతం
   iii. మౌంట్ టాంజానియా ఒక నిద్రాణ అగ్నిపర్వతం
   అ) (i) సరియైనది. ఆ) (ii) సరియైనది.
   ఇ) (iii) సరియైనది. ఈ) (i), (ii) మరియు (iii) సరియైనది.
2. కథనము : శిలాద్రవము ముఖ:కుహరము ద్వారా పైకివచ్చును.
   కారణము : భూ అంతర్భాగమునందు ఒత్తిడికి గురియైన శిలాద్రవం ఉండును.
   అ) కథనము మరియు కారణము రెండునూ సరియే.
   ఆ) కథనము సరి! కారణము సరికాదు
   ఇ) కథనము సరికాదు, కారణము సరి.
   ఈ) కథనము మరియు కారణము రెండునూ సరికావు.
3. కథనము 1 : భూఫలకాలు డీకొనుట వలన పర్వత పంక్తులు ఏర్పడుచున్నది.
   కథనము 2 : భూపటలము నందలి ఉష్ణశక్తి వలన భూఫలకాలు చలనము చెందుతున్నవి.
   అ) కథనము 1 సరికాదు; కథనము 2 సరి
   ఆ) కథనము 1 మరియు 2 ఈ రెండూ సరికాదు
   ఇ) కథనము 1 సరి; కథనము 2 సరికాదు
   ఈ) కథనము 1 మరియు 2 ఈ రెండూ సరియే

IV. క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో జవాబులిమ్ము.

1. భూమి యొక్క నాలుగు ఆవరణములను గూర్చి సంక్షిప్తంగా రాయుము.
2. భూమి యొక్క పొరలు ఏవేవి?
3. భూఫలకములు – నిర్వచించుము.
4. 'మహా ఉప్పెన' అనగానేమి?
5. 'అగ్నిపర్వతం' అంటే ఏమిటి? అందులోని సంఘటనాంశములను తెల్పుము.
6. భూకంపం అనగానేమి? అవి ఎలా ఏర్పడును?
7. భూకంప తరంగాలు అనగానేమి? అందులోని రకాలను పేర్కొనుము.
8. పసిఫిక్ అగ్ని వలయమును గూర్చి తెలుపుము.

V. క్రింది ప్రశ్నలకు తగిన కారణాలను కనుగొనుము.

1. సియాల్, సిమాపై తేలుచున్నది.
2. అగ్నిశిలలు ప్రాథమిక శిలలు (లేదా) మాతృశిలలు అని పిలువబడుచున్నవి.

VI. వ్యత్యాసీకరింపుము.

1. భూగర్భం మరియు భూ పటలము
2. భూకంపనాభికేంద్రము మరియు భూకంప అధి:కేంద్రము
3. కేంద్రాభిముఖ సరిహద్దు మరియు కేంద్రపరాన్ముఖ సరిహద్దు
4. ప్రాథమిక తరంగాలు మరియు ద్వితీయ తరంగాలు.
5. బురుజు ఆకార అగ్నిపర్వతం మరియు గుమ్మటాకార అగ్నిపర్వతం

VII. పరిచ్ఛేద రూప జవాబులిమ్ము.

1. భూమి నిర్మాణమును గూర్చి వర్ణించుము
2. భూమి యొక్క అంతర మరియు బాహ్యగత ప్రక్రియలను గూర్చి రాయుము.
3. విస్ఫోటన కాలమును ఆధారంగా చేసికొని అగ్నిపర్వతాలను ఎలా వర్గీకరించెదవు?
4. అగ్నిపర్వత విస్ఫోటనం యొక్క ఫలితాలను వివరించుము.

VIII. **భూపట నైపుణ్యము** (Map skill)

ఇవ్వబడిన ప్రపంచ భౌగోళిక పటమునందు క్రిందివాటిని గుర్తించుము

అ) పసిఫిక్ అగ్నివలయము
ఆ) భూకంప ప్రాంతాలు (ఏదేని రెండు)
ఇ) ఏదేని రెండు క్రియాశీల అగ్నిపర్వతాలు
ఈ) హిమాలయాలు మరియు ఆల్ప్స్ పర్వతశ్రేణులు
ఉ) తూర్పు ఆఫ్రికాలోని రిఫ్ట్‌వాలీ

IX. **ఉన్నతస్థాయి ఆలోచనాత్మక ప్రశ్నలు.**

1. భూమి యొక్క అంతర్భాగ ప్రక్రియలను గూర్చిన క్రింది అంశాలను ప్రత్యక్ష సంబంధం కల్గినది మరియు పరోక్ష సంబంధం కల్గినదిగా వర్గీకరించి, తగిన కారణములిమ్ము.

అ) భూకంప తరంగాలు ఆ) అగ్నిపర్వతాలు
ఇ) భూమ్యాకర్షణశక్తి ఈ) భూ అయస్కాంతత్వము
ఉ) త్రవ్వి తీసిన శిలలు ఊ) ఉల్కాపాతము.

X. **జీవన సామర్థ్యాలు :**

నీవు నివసించు ప్రాంతంలో 'భూకంపం' ఏర్పడినదని ఊహించుకొనుము. ఆ ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడుటకు నీవేమి చేసెదవు? భూకంప సమయంలో చేయవలసినవి మరియు చేయరానివి ఏవో జాబితా చేయుము.

9th_Geography_Telugu_Unit 1.indd 177 16-08-2019 16:08:06

అధ్యాయము

2

శిలావరణము – II
భూమి బాహ్య స్వరూప ప్రక్రియలు

అభ్యసన లక్ష్యాలు

- భూమి యొక్క వివిధ బాహ్య స్వరూప ప్రక్రియలను గూర్చి తెలుసుకొనుట.
- విభిన్న రకాల వాతావరణ శైథిల్యమును మరియు ఫలితాలను అధ్యయనం చేయుట.
- శిథిల పదార్థాలు తరలించబడు విధానమును అవగాహన చేసికొనుట.
- నదులు, భూగర్భ జలము, హిమనీ నదాలు, గాలి మరియు సముద్రపు అలల కోత మరియు అవక్షేపము వలన రూపొందెడి భూ స్వరూపాలను గూర్చి గ్రహించుట.

VUQBR

పరిచయం

భూమి అంతర మరియు బాహ్యప్రక్రియల ప్రభావంచేత పలు మార్పులకు గురియగును.బాహ్య ప్రక్రియలు సౌరశక్తి మరియు భూమ్యాకర్షణ శక్తి వలన; అంతరప్రక్రియలు భూగర్భంలోని వేడిమి వలన ప్రభావితం చేయబడుచున్నవి.

2.1 వాతావరణ శైథిల్యము (Weathering)

వాతావరణ ప్రక్రియలతో భూపటలము ప్రత్యక్ష సంబంధమును కల్గియుండుటచేత శిలలు విచ్ఛిన్నమై,శిథిలమగుచున్నది. ఈ ప్రక్రియకే వాతావరణ శైథిల్యము అని పేరు.

వాతావరణ శైథిల్యము ప్రధానంగా మూడు రకములు. అవి:

- భౌతిక శైథిల్యము
- రసాయనిక శైథిల్యము
- జీవ శైథిల్యము

భౌతిక శైథిల్యము (Physical Weathering)

శిలలు భౌతిక బలముల వలన ఎటువంటి రసాయన ప్రక్రియలకు లోబడకుండా విచ్ఛిన్నము/శిథిలము చెందుటయే భౌతిక శైథిల్యము అనబడును. పగటికాలంలోని అధిక ఉష్ణోగ్రత,రాత్రివేళల్లోని తీవ్రమైన చలి ప్రభావం చేత సంకోచ,వ్యాకోచములకు నిరంతరాయంగా గురియగుట వలన, శిలలందు పగుళ్ళు ఏర్పడి ఛిద్రమగుచున్నవి. శిలాపొరల విచ్ఛిన్నం, శిలారేణువుల విచ్ఛిన్నత మరియు శిలలు పగులుట వంటివి భౌతిక శైథిల్యం యొక్క రకాలు అగును.

శిలా పొరల విచ్ఛిన్నము (Exfoliation)

ఉష్ణము మరియు చలి ప్రభావ మార్పుల వలన గుండ్రటి శిలల పైనున్న పొరలు ఉల్లిపాయ పొట్టులాగ ఊడిపోవుటను శిలా పొరల విచ్ఛిన్నము అని అంటారు. శిలారేణువులుగా విడిపోవడం మరియు శిలా దిమ్మెలుగా బ్రద్దలగుట అనునవి దీని ఇతర రూపములగును.



9th_Geography_Telugu_Unit 2.indd 178 16-08-2019 16:08:29



శిలారేణువుల విచ్ఛిన్నము (Granular disintegration)

స్ఫటిక/అవక్షేప శిలలందలి రేణువులు పలుచబడి, శిలారేణువులుగా విడివడును. ఈ ప్రక్రియకు వేడి మరియు చల్లని మంచు ప్రధాన కారకాలగును.



శిలా దిమ్మెలుగా విచ్ఛిన్నము (Block Disintegration)

శిలలు రాత్రి, పగటి వేళలందు నిరంతరంగా సంకోచ వ్యాకోచములు చెందుట వలన, అధిక పీడనం ఏర్పడి,పగుళ్ళు విడివడి శిలలు దిమ్మెలుగా విడిపోవును.



రసాయనిక శైథిల్యము (Chemical Weathering)

శిలలు రసాయనిక మార్పులు వలన పగిలి శిథిలమగుచున్నది. ఇట్టి శిథిలమునకు రసాయనిక శైథిల్యము అని పేరు. అధిక ఉష్ణోగ్రత, తేమను కలిగియుండు భూమధ్య రేఖా మండలము,ఉష్ణమండలము మరియు మిత ఉష్ణమండలములందు రసాయనిక శైథిల్యము ఎక్కువగా ఏర్పడును. ఆమ్లజనీకరణ,కర్బనీకరణ,కరుగుట మరియు ఆర్ద్రీకరణ వంటి ప్రక్రియల ద్వారా రసాయనిక శైథిల్యము జరుగును. ఆక్సిజన్,కార్బన్-డయాక్సైడు మరియు హైడ్రోజన్ అనునవి రసాయనిక శైథిల్యమునకు ప్రధాన కారకాలగును.



ఆమ్లజనీకరణము (Oxidation)

శిలలయందలి ఇనుముతో వాతావరణంలోని ఆమ్లజని సంయోగము చెంది, ఇనుప ఆక్సైడులుగా మారునట్టి ప్రక్రియకు ఆమ్లజనీకరణం(లేదా) ఆక్సీకరణం అని పేరు. ఆక్సీకరణం చెందుట వలన శిలలు దృఢత్వమును కోల్పోయి శిథిలం చెందును.

కర్బనీకరణము (Carbonation)

వాతావరణమునందలి కార్బన్-డై-ఆక్సైడు,నీటితో సంయోగం చెంది, కార్బానిక్ ఆమ్లమును ఏర్పరచు ప్రక్రియను కర్బనీకరణము అంటారు. సున్నపు రాళ్ళు అధికంగా గల ప్రాంతములందు కర్బనీకరణము జరుగుట వలన శిలలు శిథిలమగును. గుహలు ఏర్పడుటకు కర్బనీకరణ ప్రక్రియయే ప్రధాన కారణము.

కరుగుట/ద్రవీకరణం (Solution)

శిలల్లోని కరిగెడి స్వభావం కల్గిన శిలారేణువులు నీటిలో కరిగిపోవుటయే ద్రవీకరణ అగును. కరుగుట వలన కూడా శిలలు శిథిలమగుచున్నది.

ఆర్ద్రీకరణ/జలసంకలనం (Hydration)

శీతల ప్రదేశాలలో శిలలయందు ధాతువులు నీటిని పీల్చుకొనుట వలన ఉబ్బి, శిలలందు పగుళ్ళు ఏర్పడి, శిథిలముగా మారును. ఈ ప్రక్రియకే ఆర్ద్రీకరణ/జలసంకలనం అని పేరు.

వాస్తవిక విషయం

వాతావరణ శైథిల్యము చెందిన శిలలు రేణువులుగా విడివడి మృత్తికగా రూపొందును. శిథిల పదార్థాలు మరియు ప్రాచీన సేంద్రీయ పదార్థాల మిశ్రణమే మృత్తిక అనబడును.

జీవ శైథిల్యము (Biological Weathering)

శిలలందలి పగుళ్ళలోనికి చెట్లవేర్లు జొరబడి,శిలలను పగులునట్లు చేయును. చెట్లు,వానపాములు,రంధ్రము

9th_Geography_Telugu_Unit 2.indd 179 16-08-2019 16:08:30

చేయు జంతువులు(ఎలుక మరియు కుందేలు) మరియు మానవ కార్యకలాపాల వలన శిలలు శిథిలమగుటయే జీవ శైథిల్యము అనబడును.



ఆలోచించు

మన్ను (మృత్తిక) ఏర్పడడానికి వాతావరణ శైథిల్యము కారణమగునా?

2.2. శ్రేణీకరణం (Gradation)

నదులు, భూగర్భజలము, పవనములు, హిమనీ నదులు మరియు సముద్ర తరంగాలు వంటి సహజ కారకాల వలన భూ స్వరూపములు చదును చేయబడు ప్రక్రియ శ్రేణీకరణం/జీవ చదును ప్రక్రియ అనబడును. పై కారకాల వలన తదనంతరం భూమిపై పలు భూస్వరూపములు ఏర్పడుచున్నవి. నిమ్నీకరణ మరియు సమున్నతీకరణ అను రెండు ప్రక్రియల ద్వారా శ్రేణీకరణ ప్రక్రియ జరుగును.

'నిమ్నీకరణం' అనగా భూ ఉపరితలముపై నున్న భూ స్వరూపాలు వివిధ సహజ కారకాలచే మట్టి కోతకు గురియగుట అగును.

సహజ కారకాలచే వివిధ భూస్వరూపాలు రూపొందింపబడు ప్రక్రియ సమున్నతీకరణ అనబడును.

శ్రేణీకరణము = మట్టికోత + తరలింపు + నిక్షేపము.

శ్రేణీకరణము కారకాలు (Agents of Gradation)

ప్రవాహ జలము – నదులు (Rivers)

శ్రేణీకరణము ప్రక్రియను రూపొందించు సహజ కారకాలలో ప్రధానమైనది నీరు/నదీప్రవాహము. నదులు పర్వతాలు,కొండలు మరియు పీఠ భూములు వంటి ఎత్తైన భూస్వరూపముల నుండి ఉద్భవించి ప్రవహించును. నదీ జలాలకు వర్షాపాతం,హిమనీనదులు,సరస్సులు మరియు నీటి బుగ్గలు వంటివి ప్రధాన వనరులు.నదులు ఉద్భవించు చోటును నదీ జన్మస్థానం అనియూ,సముద్రంతో కలియు చోటును నదీముఖద్వారం అనియూ పిలిచెదరు.

నది యొక్క ప్రధాన విధులు

మూడు అవి: 1.కోత కోయుట 2.తరలించుట 3.నిక్షేపించుట. నీటి ఘనపరిమాణం, నదీవేగం, నేలవాలు, అవక్షేపముల బరువు మరియు శిలానిర్మాణం వంటి కారకాలపై నది యొక్క పనులు/నదీప్రక్రియలు ఆధారపడియుండును.

నదీగమనము:

సాధారణంగా నదులు పర్వతాలలో జనించి, సముద్రం లేదా సరస్సులందు కలియును. ఈవిధంగా నది ప్రవహించెడి మార్గమును నదీగమనం (పరీవాహ మార్గం) అంటారు. నదీ గమనమును మూడు భాగాలుగా చెప్పవచ్చును. అవి:

(i) ఎగువ గమనము
(ii) మధ్య గమనము
(iii) దిగువ గమనము

(i) ఎగువ గమనము (The upper course)

నది యొక్క ఎగువ గమనము నందలి ప్రధానమైన విధి మట్టిని 'కోతకోయుట' పర్వతముల నుండి నదీ ప్రవాహాలు లంబముగా, అత్యంత వేగంగా క్రిందికి దుముకుట వలన, పర్వత సానువులలో ప్రవహించుట వలన, నీటితో బాటు మట్టి కోతకోయబడును. నదుల ఎగువ గమనము వలన 'V' ఆకార లోయలు, నదీ కంఠాలు, రాకాసి లోయలు, కుంభాకార బిలములు మరియు జలపాతములు వంటివి రూపొందును.

(ii) మధ్య గమనము (The middle course)

మధ్యగమనము నందు నది సమతల భూభాగంలోనికి ప్రవేశించును. ఇచ్చట పలు ఉపనదులు నదితో కలియుట వలన, నీటిఘనపరిమాణం పెరిగి నదీప్రవాహభారము ఎక్కువగును. కావున మధ్య గమనము నందు నది యొక్క ప్రధాన విధి నదీభారమును 'తరలించుట' అగును. నదీవేగం అకస్మాత్తుగా మందగించిన చోట 'నిక్షేపము' జరుగును. నదీ మధ్యగమనము వలన రూపొందెడి భూస్వరూపాలు ఒండ్రు దిబ్బలు, వరదమైదానాలు, నదీవక్రములు, మియాండర్లు మరియు ఎద్దు మూపుర సరస్సులు.

9th_Geography_Telugu_Unit 2.indd 180 16-08-2019 16:08:30

(iii) దిగువ గమనము (The lower course)

నది యొక్క ఎగువ మరియు మధ్యగమనము నందు కోతకోసి, తరలించబడిన నదీభారము సమతల మైదానములందు నిక్షేపము చేయబడును. అధికమైన నదీభార అవక్షేపాలు మైదానాలలో నిక్షేపింపబడుట వలన నది పలు 'శాఖలు'గా చీలుతున్నది. కావున, దిగువ గమనమునందు నది యొక్క ప్రధాన విధి **'నిక్షేపించుట'.** దీనివలన నదీముఖ మైదానాలు మరియు ఉప్పుకయ్యలు వంటి భూ స్వరూపములు రూపొందుచున్నవి.



- ఉపనదులు (Tributary)-ప్రధాననదిలో కలియు సెలయేర్లు లేదా జలధారలకు 'ఉపనదులు' అని పేరు. ఉదా : భవానీ నది.
- నదీ శాఖలు (Distributary)- ప్రధాన నది నుండి విడివిడి రూపొందు నదీ ప్రవాహాలకు 'నదీశాఖలు' అని పేరు. ఉదా॥ కొల్లడం నది.

నదీకోత వలన ఏర్పడు భూస్వరూపాలు: (Erosional landforms of rivers)

నదీ కంఠములు మరియు రాకాసిలోయలు

కఠినశిలలతో రూపొందిన పర్వత ప్రాంతములో నది ప్రవహించునపుడు, ప్రవాహ మార్గంలోని శిలలను రెండు వైపులా నిలువుగా కోతకోసి లోయను ఏర్పరచును. దీనికి 'నదీకంఠము' (**Gorges**) అని పేరు. హిమాలయ పర్వతాలలో ప్రవహించు బ్రహ్మపుత్ర మరియు సింధు నదులు ఇటువంటి లోతైన నదీకంఠములను ఏర్పరచియున్నవి.

కొన్ని వందల కిలోమీటర్లు వరకు వ్యాపించియున్న నదీ కంఠముల సమూహమే 'రాకాసిలోయలు' (**Canyons**) అనబడును. ఉదా: కొలరాడో నది ఏర్పరచిన గ్రాండ్ కెన్యాన్ లోయ.



జలపాతము (Waterfall)

నదీగమన మార్గంలో కఠినశిలలు పైపొరలోను, మృదుశిలలు క్రింది పొరలోను అమరియుండుట చేత, మృదుశిలలు కరిగి పోవును. పై నున్న కఠినశిలలు కోతకు గురికాకుండా ఉండి నిట్టనిలువుగా క్రిందికి నీటి ప్రవాహమును ఏర్పరచుట వలన 'జలపాతములు' రూపొందును. జలపాతము నుండి నీరు దుముకు చోట లోతైన పల్లము ఏర్పడును. దీనికి 'మునక సరస్సు' (Plunge pool) అనిపేరు. పల్లం తక్కువగా నున్న చోట నదీజలము ఉరకలు తీయును.



ప్రపంచంలోని అత్యంత ఎత్తైన జలపాతము వెనిజులాలోని 'ఏంజల్ జలపాతము' (979 మీటర్లు)

'V' ఆకారపు లోయ (V shaped valley):

నదీప్రవాహాలు అధిక లోతు మరియు వెడల్పు కల్గిన పర్వత ప్రాంతాలలో లంబముగా కోతకోయుట వలన 'V' ఆకారపు లోయలు' ఏర్పడును.

9th_Geography_Telugu_Unit 2.indd 181 16-08-2019 16:08:32



కుండ బెజ్జము (Pothole)

నదీతలముపై నదీప్రవాహాలు నిట్టనిలువుగా వేర్వేరు లోతులతో, వేర్వేరు వ్యాసములతో ఏర్పరచెడి ఆకృతులు 'కుండ బెజ్జములు' అనబడును.



నదీవక్రములు (మియాండర్లు)

నదులందు అవక్షేపములు భారముగా మారుటచేత, నదీగమనము మితవేగంతో సాగి పలు మలుపులను రూపొందిస్తూ ప్రవహించును. ఈ ఆకృతికి 'నదీవక్రములు' లేదా 'మియాండర్లు' అని పేరు.



ఎద్దు మూపుర సరస్సు (Ox Bow Lake)

నదీ వక్రములు / మియాండర్లు కాలక్రమేణా పెద్దవిగా రూపొంది, ప్రధాన నది నుండి పూర్తిగా విడివడిన వలయాకారపు సరస్సుగా మార్పు చెందును. ప్రధాన నది నుండి పూర్తిగా విడివడిన ఈ వలయాకార సరస్సును 'ఎద్దుమూపుర సరస్సు' లేదా'ఆక్స్‌బో సరస్సు' అంటారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఆక్స్‌బో సరస్సు 'చికాట్' సరస్సు. ఇది అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని అర్కన్సాస్ నందు కలదు. ఆసియాలోనే అతిపెద్ద 'మంచినీటి ఆక్స్‌బో సరస్సు' భారత దేశంలోని బీహార్ రాష్ట్రమునందలి 'కన్వర్ సరస్సు' అగును.

నదీ నిక్షేప భూస్వరూపములు (Depositional landforms of rivers)

ఒండ్రు ఫంఖా (Alluvial fan)

పర్వత పాదాల చెంత నదులు ఏర్పరచెడి 'పంఖా' ఆకారంలోని నదీ నిక్షేప భూస్వరూపము 'ఒండ్రునేల' లేదా 'ఒండ్రు పంఖా' అనబడును. .

వరద మైదానము (Flood plain)

నదులందు వరదలు ముంచెత్తు సమయాలలో, నదీ తీరములందు నదీ అవక్షేపములు నిక్షేపింపబడి, ఆ ప్రాంతాన్ని సారవంతము గావించును. ఇట్లు రూపొందు మైదానమే 'వరద మైదానము' అగును. నదీ తీరములందు నిరంతర అవక్షేప నిక్షేపము జరుగుట వలన, నదీతీరాలు ఎత్తుగా రూపొంది, 'నదీ ఆస్థానము' లేదా 'కరకట్ట'గా ఏర్పడుచున్నది.

నదీముఖద్వారము / ఉప్పుకయ్య (Estuary)

నదులు సముద్రములో కలియు ప్రాంతములందు ఎటువంటి అవక్షేపాలను నిక్షేపం చేయుటలేదు. నీటి అలల కోత వలన ఇచ్చట డెల్టా లాంటి మైదానాలు రూపొందుట లేదు. నదుల సముద్రసంగమ ప్రాంతమునకు 'నదీముఖ ద్వారం' అనిపేరు. ఉదా॥ భారతదేశంలోని నర్మద మరియు తపతి నదీముఖ ద్వారాలు.

నదీ ముఖమైదానము (Delta)

నదీ ప్రవాహాలు నదీ ముఖ భాగము వద్ద ఏర్పరచెడి త్రిభుజాకారపు మైదానమునకు 'నదీముఖ మైదానము' లేదా 'డెల్టా' అని పేరు. నదీముఖ మైదానాలు భారీ ధాతువులతో నిండిన ఒండ్రు నిక్షేపాలకు నిలయాలు. ఉదా॥ తమిళనాడులోని కావేరి డెల్టా ప్రాంతం.

9th_Geography_Telugu_Unit 2.indd 182 16-08-2019 16:08:33



సమాచార దీపిక:

నైలునదీ వద్ద గల ఒండ్రు నిక్షేపాలు, 'డెల్టా' (Δ) అనెడి గ్రీకు అక్షర రూపంలాగ ఉండుట వలన, ఇటువంటి ఒండ్రు నిక్షేపాలకు 'డెల్టా' అను పేరు వచ్చెను.

ప్రపంచంలోనే అతిపెద్ద డెల్టా 'గంగానది' మరియు బ్రహ్మపుత్ర నదీ ముఖములగును.

సున్నపురాతి నిల్వలున్న ప్రాంతాలలో భూగర్భజలము 'సున్నపురాతి స్థలాకృతి' అనబడు ప్రత్యేక భూస్వరూపాలను రూపొందించుచున్నది.

సున్నపురాతి స్థలాకృతి (Karst Topography)

సున్నపురాతి నిల్వులున్న ప్రదేశాలలో భూగర్భజలము ఒక క్రియాశీల కారకముగా పనిచేయును. సున్నపురాయి, డోలమైట్ మరియు జిప్సం వంటి శిలలు భూగర్భజలములో పూర్తిగా కరిగిపోవుట వలన 'సున్నపురాతి భూస్వరూపాలు' రూపొందుచున్నవి.

QKCGM

సమాచార దీపిక:

భారతదేశములోని సున్నపు రాతి స్థలాకృతి ప్రాంతాలు: గుప్తధామ్ గుహలు (పశ్చిమ బీహారు), రాబర్టు గుహ మరియు తప్కేశ్వర్ దేవాలయం (ఉత్తరాఖండ్), పాండవ గుహలు (పచ్‌మారి – మధ్యప్రదేశ్) , కుతుంసార్ (చత్తీస్‌ఘర్‌లోని బస్తర్ జిల్లా), బొర్రా గుహలు (విశాఖపట్టణం, ఆంధ్రప్రదేశ్)

'స్లావిక్' భాషలో 'కార్స్ట్' (Karst) అని పిలువబడు సున్నపురాతి నిల్వల భూస్వరూపాలు పశ్చిమ స్లోవేనియాలో 480 కి.మీ. పొడవు, 80 కి.మీ వెడల్పుతో వ్యాపించియున్నవి. ప్రపంచములోనే అతిపెద్ద సున్నపురాతి ప్రదేశము గ్రేట్ ఆస్ట్రేలియన్ సముద్ర తీరమునందలి 'నుల్లర్‌బార్' (Nullarbar) అగును.

దక్షిణ ఫ్రాన్స్, స్పెయిన్, మెక్సికో, జమైకా, పశ్చిమ క్యూబా, సెంట్రల్ న్యూగినియా, శ్రీలంక మరియు మియన్మార్ దేశములందు సున్నపురాతి ప్రదేశాలు కలవు.

భూగర్భ నీటికోత ద్వారా రూపొందెడి భూస్వరూపాలు:

మట్టికోతకు ప్రధాన కారణం (ద్రవీకరణ) 'కరుగుట' ప్రక్రియయే. కార్బన్–డై–ఆక్సైడుతో వర్షపునీరు చేరి సున్నపు ప్రాంతములోకి చొరబడినపుడు, అచ్చటి సున్నపురాయిని పూర్తిగా కరిగించివేయును. దీని ఫలితముగా టెర్రారోసా, లేపీస్, సింక్‌హోల్, స్వాలో హోల్, డ్రమ్లిన్, యువాలా, పోల్జే గుహ మరియు అంతర గుహ వంటి భూ స్వరూపాలు ఏర్పడుచున్నవి.

టెర్రారోసా (ఎర్రరేగడి మట్టికి ఇటాలియన్ నామము)

సున్నపు నిల్వలున్న భూ ప్రదేశాల యందలి సున్నపురాయి కరిగి, మిగిలిన ఎర్రరేగడి మన్ను నిక్షేపముగా భూ ఉపరితలముపై మిగులుచున్నది. మన్ను యొక్క ఎరుపు రంగుకు అందులో అధికంగా ఇనుప ఆక్సైడు ఉండుటయేకారణం.



లాపీలు (*Lappies*)

గరుకుగా నున్న సున్నపురాతి శిలల మధ్య భూగర్భజలము ప్రవహించునపుడు పొడవాటి నరదలు మడతలుగా కోత కోయుచున్నది. ఈ మడతలకు 'లాపీలు' అని పేరు.



9th_Geography_Telugu_Unit 2.indd 183 16-08-2019 16:08:33

జలదారి రంధ్రము (*Sinkhole*):



సున్నపు రాతి శిలలందు భూగర్భ నీటికోత వలన 'థిసిల్ గరాటు' వంటి ఆకృతి గల రంధ్రములు ఏర్పడుచున్నవి. జలదారి కన్నము'గా పిలువబడు ఈ శిలారంధ్రాలు 3–9 మీటర్ల లోతును కలిగియుండును.



ప్రపంచంలోనే అతి పెద్ద జలదారి రంధ్రము చైనాలోని జియాంజై టియాంగ్‌కాంగ్ నందు కలదు. దీని లోతు 2172 అడుగులు. ఇలినాయిస్ నందు 1500 కు పైగా ఇటువంటి జలదారలు కలవు.

కృత్యము

ఇసుకతో నింపిన ఒక తొట్టెను తీసుకొనుము. ఇసుక మధ్య భాగాన్ని కంత ఖాళీ చేసి పంచదారతో నింపుము. ఇప్పుడు ఇసుక, పంచదారను సమంగా చేయుము. తొట్టెలో నీటిని పోసి ఏమి జరుగునో గమనించుము. పంచదార కరిగి లోతైన భాగము ఏర్పడును. ఈ విధంగానే జలదారి రంధ్రాలు ఏర్పడును.

గుహలు మరియు గుహబిలములు(*Caves and Caverns*) :

సున్నపురాతి భూస్వరూపాలలో గుహలు మరియు గుహబిలములు కూడా కలవు. గాలిలోని కార్బన్–డై–ఆక్సైడు నీటితో సంయోగం చెంది కార్బానిక్ ఆమ్లముగా మారి, సున్నపురాతి శిలలందు ఏర్పరచెడి ఖాళీ స్థలములే 'గుహలు' అనబడుచున్నవి. అసమతలము కల్గిన అడుగుభాగమును కల్గియుండు గుహలకు 'గుహబిలములు' లేదా 'గుహాలయాలు అని పేరు. గుహలు మరియు గుహబిలముల ఆకృతి, పరిమాణము వేర్వేరుగా ఉండును. ఉదా॥ పశ్చిమ బీహారు నందలి గుప్తధామ్ గుహలు. గుహలు మరియు గుహబిలములందలి నిక్షేపాలన్నింటినీ 'స్పీలియోథెమ్స్' అని పిలుస్తారు. ట్రావర్టైన్లు, మెరుగురాళ్ళు, వడపోత శిలలు వంటివి ఈ కోపకు చెందినవి. వ్రేలాడుగుహలు, ఉవాలా, డోలిన్, పోల్జి వంటి ఇతర భూస్వరూపాలు ప్రపంచ దేశాలలో కాననగునట్టి సున్నపురాతి భూస్వరూపాలగును.



సమాచార దీపిక

గుహలందు కాననగు కీటక జాతులు దృష్టి సామర్థ్యాన్ని కోల్పోవుట వలన, ఆ దృష్టి లోపాన్ని అధిగమించడానికి పొడవాటి దృష్టి గ్రాహకాలు రూపొందుచున్నవి.

భూగర్భజల నిక్షేప భూ స్వరూపాలు :

సున్నపురాతి భూస్వరూపాల వలన గుహలు మరియు గుహబిలముల యొక్క పైకప్పు, గోడలు మరియు అడుగు తలములందు పలు రకాలైన నిక్షేప ఆకృతులు రూపొందుచున్నవి.

శిలాజిత్తు, శిలాస్ఫటికం మరియు శిలాస్తంభం (Stalactite, Stalagmite and Column)

భూగర్భ జలప్రక్రియ వలన గుహల పెకప్పునుండి కాల్షియం కార్బనేట్ కలిసిన నీరు క్రిందికి కారుతుండును. ఈ నీరు ఆవిరిగా మారునప్పుడు, కాల్సైట్ ధారలు అలాగే క్రిందికి వ్రేవలాడునట్లుగా నిక్షేపించును. ఇట్టి శిలాకృతికి 'శిలాజిత్తు' లేదా 'రాతిపువ్వు' అని పేరు. కాల్షియం కార్బనేట్ కలిసిన నీరు గుహ అడుగు భాగము నుండి పైకి లేచినట్లుండును. ఈ ఆకృతికి 'శిలాస్ఫటికం' అనిపేరు. కొన్ని సందర్భాలలో శిలాజిత్తు మరియు శిలాస్ఫటికాలు ఒకదానితో ఒకటి ఏకమై 'శిలాదొంతర' మరియు 'శిలాస్తంభము' అనదగు ఆకృతులను ఏర్పరచును.



'హిమానీ నదములు' లేదా 'మంచుదిబ్బలు' (Glacier) :



భారీ పరిమాణము కల్గిన మంచు శిలలు, తాము రూపొందిన స్థానము నుండి భూభాగముపై మెల్లగా కదలుటయే 'హిమానీ నదాలు / హిమనీ నదులు' అనబడును. మంచుశిలల కుప్పలు కాననగు స్థలమునకు 'హిమనీ క్షేత్రము' (Snow field) అనిపేరు. ఎత్తైన భూ ప్రాంతాలు, అక్షాంశాల వద్ద శాశ్వతంగా మంచుతో కప్పబడిన సరిహద్దు రేఖకు

9th_Geography_Telugu_Unit 2.indd 184 16-08-2019 16:08:34

'హిమరేఖ' (Snow line) అని పేరు. సముద్రమట్టానికంటే ఎక్కువ ఎత్తులో అక్షాంశాలు, తక్కువ ఎత్తులో హిమరేఖా హద్దులు కాననగును.

ఆలోచన ప్రశ్న (Hots)

ఆల్ప్స్ హిమ రేఖలు 2700 మీటర్ల ఎత్తులో ఉండగా గ్రీన్‌లాండ్ హిమ రేఖ 600 మీటర్ల ఎత్తులో మాత్రమే ఉన్నది. కారణాన్ని కనుగొనుము.

కృత్యము

మిథ్యా హిమము

కావలసిన వస్తువులు: ఒక కప్పు వంట సోడా, షేవింగ్ క్రీమ్

పద్ధతి: ఒక కప్పు వంట సోడాలో షేవింగ్ క్రీమ్‌ను వెదజల్లుము. వెనువెంటనే హిమము ఏర్పడుటను గమనించవచ్చును.

మంచు రేణువులు మంచుగడ్డలుగా రూపాంతరం చెందుటకు 'ఫర్న్' లేదా 'నీవ్' (Firn/neve) అనిపేరు. ఆఖరుకు ఈ మంచుగడ్డలు మరింతగా గట్టిపడి మంచుదిబ్బలుగా (Solid glacial ice) రూపొందును.

హిమనీనదము కోత వలన రూపొందు భూస్వరూపాలు :

హిమనీ నదాలు గొప్ప మట్టికోత కారకాలగును. హిమనీ నదాల కోత వలన సర్క్యూ, అరెట్, మేటర్‌హర్న్, U ఆకారలోయ, వ్రేలాడులోయ, అఖాతము వంటి భూ స్వరూపాలు రూపొందుచున్నవి. ఇటువంటి ఆకృతులను స్విట్జర్లాండ్, నార్వే మొదలగు దేశాలందు ఎక్కువగా చూడవచ్చును.

సర్క్యూ (Cirque)

హిమనీ నదాలు పర్వతాలను నిలువుగా కోసి, కుర్చీలాంటి ఆకృతిలో లోతైన పల్లపు ప్రదేశాలను రూపొందించును. వీటికి 'సర్క్యూలు' అని పేరు.

అరెట్ (Arete)

రెండు సర్క్యూలు ఒకదానికొకటి అభిముఖంగా రూపొందినపుడు వాటి వెనుకభాగము మరియు లోపలి ప్రక్క గోడలు కోతకు గురియై కత్తిమొనలాంటి 'అరెట్' అనబడు ఆకృతులను ఏర్పరచును.

పిరమిడికల్ పీక్

మూడు లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యగల సర్క్యూలు ఒక్కటిగా కలియునపుడు, మొనదేలిన ప్రక్కగోడలను కలిగినట్టి శిఖరాకార స్వరూపాలు రూపొందుచున్నవి. వీటికి 'మేటర్ హార్న్' అని పేరు.

'U' ఆకారపు లోయ ('U' shaped valley)

నదీ ప్రవాహ లోయల ద్వారా హిమనీ నదాలు ప్రవహించునపుడు, ఆ లోయలు మరింత లోతుగా, వెడల్పుగా కోతకు గురియై 'U' ఆకారపు లోయలను ఏర్పరచును.

వ్రేలాడు లోయ (Hanging valley)

ప్రధాన హిమనీనదముపై ఉప హిమనీ నదాలు రూపొందించెడి లోయ 'వ్రేలాడులోయ' అనబడును.

హిమనీ అఖాతము (Fjord)

సముద్రమునందు హిమనీనదాలు ఏర్పరచెడి పాక్షికలోయ వంటి స్వరూపమును 'హిమనీ అఖాతము' అంటారు.



హిమనీ నదాల నిక్షేపము వలన రూపొందెడి భూస్వరూపాలు

హిమనీ నదాల కోతవలన పలు సూక్ష్మజీవులు, శిలారేణువులు మరియు మట్టి, బురద రేణువులన్నియూ కుప్పగా చేరును. ఈ హిమనీ అవశేషాలు పల్లపు ప్రాంతాలలో నిక్షేపించబడి, మొరైన్లు, డ్రమ్లిన్, ఎస్కర్, కేమ్స్ మరియు ఒండలిమైదానము వంటి స్వరూపాలను ఏర్పరచుచున్నవి.

హిమనీనదాల భూస్థల వర్ణన



9th_Geography_Telugu_Unit 2.indd 185 16-08-2019 16:08:35

మొరైన్లు (లేదా) హిమనీ మృత్తికలు

ఖండ హిమనీ నదాలు లేదా లోయా హిమనీ నదాలు నిక్షేపించి రూపొందించెడి భూస్వరూపాలే 'హిమనీ మృత్తికలు' అనబడును. ఇవి వేర్వేరు ఆకృతులను, పరిమాణములను కలిగి; అడుగు భాగపుమొరైన్లు, పార్శ్వభాగపు మొరైన్లు మరియు చివరి అంచు మొరైన్లుగా రూపొందుచున్నవి.



డ్రమ్లిన్ (Drumlin)

హిమనీ మృత్తికలు ఒకటిగా చేరి ఏర్పరచెడి అర్ధఖండిత కోడిగ్రుడ్డు లేదా తలక్రిందులుగా ఉంచబడిన చెంచా (half cut eggs.) వంటి భారీ భూ స్వరూపాలకు 'డ్రమ్లిన్'లు అని పేరు.

ఎస్కర్ (Esker)

హిమనీ నదాలు కరుగట వలన, అవి రవాణా చేయునట్టి హిమనీ మృత్తికలు, శిలారేణువులు మరియు ఇసుక వంటి అవక్షేపాలు హిమనీ నదాలకు సమాంతరంగా రూపొంది యుండుటకు 'ఎస్కర్లు' అనబడును.

హిమనీ ఒండ్రు మైదానము (Outwash plain)

హిమనీ నదాలు కోతకోసి తరలించిన అవశేషాలు, అవక్షేపాలు హిమనీనదాల చివరి అంచుల వద్ద నిక్షేపం చేయబడి మైదానం వంటి భూస్వరూపమును ఏర్పరచును. దీనినే 'హిమనీ ఒండ్రుమైదానాలు' అంటారు. హిమనీ మైదానాలు భారీస్థాయిలోని ఇసుక, కంకరశిల మరియు ఒండ్రుమన్ను నిక్షేపాలకు నిలయాలు.



కృత్యము

భూతాపము (global warming) యొక్క ఫలితాలను గూర్చి బృంద చర్చను నిర్వహించుము.

గాలి (Wind)

భూ ఉపరితలముపై సమాంతరంగా వీచెడి పవనమునకు 'గాలి' అనిపేరు. భూ ఉపరితలంపై నున్న పొడి ప్రదేశాలలో గాలి తీవ్రత ఎక్కువగా ఉండును. గాలి యొక్క మూడు ముఖ్యమైన పనులు : కోత కోయుట; తరలించుట మరియు నిక్షేపించుట. గాలి యొక్క పై విధులు / పనులు 'ఏయోలియన్ ప్రక్రియ' (Aeolian Process) అనబడును.

గాలికోత వలన రూపొందెడి భూస్వరూపాలు

కుక్కగొడుగు శిల, **ఇన్సల్ బర్గ్** మరియు యార్డంగ్ అనునవి గాలికోత వలన ఏర్పడు భూ స్వరూపాలగును.

కుక్క గొడుగు శిలలు (Mushroom rock)

శిలలు మృదు మరియు కఠిన పొరల నిర్మితాలు. అడుగు భాగము మృదు పొరలతో రూపొందిన శిలలందు, గాలికోత వలన మృదువైన శిలాపొరలు కోతకు గురియై క్రిందికి రాలిపోవును. కఠినముగా నున్న శిలాభాగము కుక్కగొడుగు వలె ఆకృతిని కలిగి నిలిచియుండును. ఇటువంటి కఠిన శిలల ఆకృతికి 'కుక్కగొడుగు శిలలు' అని పేరు. దీనికే 'వేదికశిలలు' (Pedestal rocks) అని కూడా పేరు. ఇటువంటి శిలలు రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వద్ద కాననగును.



ఇన్సల్ బర్గ్ (Inselberg)

'ఇన్సల్‌బర్గ్' అను జర్మను భాషా పదానికి 'దీవి పర్వతము' అని అర్థం. పొడి ప్రదేశాలలో కాననగు అగ్నిశిలలు మొదలైన కఠినశిలలు గాలికోతకు గురికాకుండా అలాగే నిలచి యుండును. పరిసరాల కంటే ఉన్నతంగా, ప్రత్యేకంగా కనబడు ఇట్టి భూస్వరూపమే 'ఇన్సల్‌బర్గ్' అనబడుచున్నది. ఉదా॥ ఆస్ట్రేలియాలోని 'ఉలురు' లేదా అయర్స్ శిల.



9th_Geography_Telugu_Unit 2.indd 186 16-08-2019 17:01:55

యార్డంగ్ (Yardang):



పొడి ప్రదేశాలలోని శిలలు మృదు మరియు కఠిన శిలా పొరలచే నిర్మితమై, లంబముగా / నిట్టనిలువుగా పేర్చబడినట్లు అమరి ఉండును. గాలికోత సమయంలో మృదువైన శిలాపొరలు కోతకు గురియై, కఠిన శిలాపొరలు మాత్రం శిఖరాల లాగ ఉబ్బెత్తుగా నిలిచియుండును. ఇట్టి శిలాకృతికి 'యార్డంగ్' అనిపేరు.

గాలి యొక్క నిక్షేపిత భూస్వరూపాలు (Depositional landforms)

ఇసుక మేటలు, బర్కాన్‌లు మరియు ఒండ్రునేలలు వంటివి గాలి నిక్షేపిత భూస్వరూపాలు.

ఇసుక మేట / ఇసుక దిన్నె (Sand dune)

ఎడారి ప్రాంతాలలో వీచెడి ఇసుక తుఫాను అధిక మోతాదులో ఇసుకను తరలించును. ఇలా తరలింపబడుతున్న ఇసుక, గాలి వేగం తగ్గిన సందర్భాలలో అధిక మోతాదులో నేలపై పడి పెద్ద పెద్ద ఇసుక దిబ్బలుగా రూపొందును. ఇట్టి ఆకృతికి 'ఇసుక మేటలు' అని పేరు. ఇసుక మేటలందు పలు రకాలు కలవు.

(i) బార్కన్ (Barchan)

అర్ధ చంద్రాకృతిలో ప్రత్యేకంగా కాననగు ఇసుక మేటలకు 'బార్కన్‌లు' అని పేరు. ఇవి గాలి వీచే దిశయందు ఏటవాలుగను, గాలికి వ్యతిరేక దిశయందు నిట్టనిలువు వాలును కలిగియుండును.



(ii) అడ్డు ఇసుక మేటలు (Transverse dune)

ఒకే దిశనుండి తక్కువ మరియు ఎక్కువ తీవ్రతతో గాలి మారి మారి వీచుట వలన అసౌష్ఠవ ఆకృతిలో రూపొందెడి ఇసుక మేటలకు 'అడ్డు ఇసుక మేటలు' అని పేరు.



(iii) దీర్ఘ / పొడవాటి ఇసుక మేటలు (Longitudinal dune) :

గాలి వీచెడి దిశకు సమాంతరముగా అడ్డు ఇసుక మేటలు చాలా దూరానికి పొడవుగా వ్యాపించి ఉండుటకు పొడవాటి 'ఇసుక మేటలు' అనిపేరు.

సహారా ఎడారిలో నున్న ఇలాంటి ఇసుకమేటలకు 'సెయ్ఫ్స్' (Seifs) అని పేరు.



ఒండ్రునేల (Loess)

విశాలమైన భూ భాగమునందు గాలి ద్వారా నిక్షేపం చేయబడు మృదువైన సూక్ష్మ అవక్షేపములకు ఒండ్రునేల అని పేరు. ఒండ్రు నేల **(Loess)** కాననగు స్థలాలు : ఉత్తర మరియు పశ్చిమ చైనా; అర్జెంటీనాలోని పాంపాస్; ఉక్రెయిన్; ఉత్తర అమెరికాలోని మిసిసిపి లోయ.



9th_Geography_Telugu_Unit 2.indd 187 17-08-2019 15:43:08

మీకు తెలుసా?

చైనా దేశంలోనున్న 'ఒండ్రు పీఠభూమి' 335 మీటర్ల మందము కల్గిన ఒండ్రు నిక్షేపమును కలిగియున్నది.

తరంగములు / అలలు (Waves)

సముద్రపు నీరు ఉవ్వెత్తున పైకి లేచి పడుటను 'తరంగము' లేదా 'కెరటం' అని అంటారు. భూ స్వరూపాల నిర్మాణంలో సముద్ర తరంగాలు ఒక కీలకమైన కారకముగా నున్నవి. సముద్ర తరంగాల కోత, రవాణా మరియు నిక్షేప ప్రక్రియలు తీర ప్రాంతములందు పలు భూ స్వరూపాలను రూపొందించుచున్నవి.

సముద్ర తరంగాల కోత వలన ఏర్పడు భూ స్వరూపాలు (Erosional landforms)

సముద్రగుహ, సముద్ర తిప్ప, సముద్ర కమాను, సముద్రతీరం, సముద్ర స్తంభము మరియు సముద్ర తరంగ శారం మొదలగు ఆకృతులు సముద్ర తరంగాల కోత వలన ఏర్పడుచున్నవి.

'సముద్ర గుహ' (Sea cave)

సముద్ర తిప్పలపై సముద్ర కెరటాలు నిరంతరంగా ఢీకొనుట వలన, సముద్ర తిప్ప కోతకు గురియై ద్వారం వంటి రూపాన్ని ఏర్పరచును. దీనికి 'సముద్ర గుహ' అని పేరు.

సముద్ర కమాను (Sea Arch)

ప్రక్క ప్రక్కనే ఉండునట్టి రెండు సముద్ర గుహలు పొడవుగా కోతకు గురియై, వలయము వంటి ఆకారాన్ని ఏర్పరచును. దీనికి 'సముద్ర కమాను' అని పేరు. ఉదా॥ అండమాన్–నికోబార్ నందలి 'నీల్ దీవి'

సముద్ర స్తంభము / సముద్రవామి (Stack)

సముద్ర కమానులు ఇంకను అలల కోతకు గురియగునపుడు, దాని వలయాలు / కమాను విరిగి పడిపోయి, అడుగు భాగం మాత్రం స్తంభముల వలె మిగిలియుండును. ఈ ఆకృతులకు 'సముద్రస్తంభాలు' అని పేరు. ఉదా॥ ఒల్డ్ మ్యాన్ ఆఫ్ హోయ్; స్కాట్లాండు.



సముద్రపు తిప్ప / సముద్ర శిఖరము (Sea cliffs)

తీరంలో సముద్రము వైపు అమరియుండు శిలలు, సముద్ర అలల కోతకు గురియై లంబముగా నున్నట్టి జారుడు శిలలను రూపొందించును. వీటిని 'సముద్రపు తిప్ప' అని అంటారు.

సముద్ర అలల తిన్నె / శారం (Wave cut platforms)

సముద్రతిప్పలపై అలలు ఢీకొనుట వలన, తిప్పల పైభాగము కోతకు గురియై తిన్నె / శారం లాంటి రూపును పొందుతున్నది. సముద్ర తిన్నె సముద్రతీరం, ఇసుక మెఱక, సముద్రవేదిక (Shelf) మరియు సముద్ర బయలు (Terrace) లేదా సముద్ర మైదానం అని కూడా పిలువబడును.

II సముద్ర తరంగాల నిక్షేపిత భూ స్వరూపాలు :

సముద్ర తీరం (Beach)

సముద్ర తరంగాలచే కోత కోయబడు ఇసుక మరియు గులకరాళ్ళు సముద్రపు ఒడ్డు వద్దకు తరలింపబడి నిక్షేపం చేయబడును. ఇదియే 'సముద్రతీరం' అనబడుచున్నది. సముద్ర తరంగాల యొక్క విశిష్టమైన నిర్మాణ ప్రక్రియల్లో 'సముద్రతీరం' ప్రధానమైనది. ఉదా॥ ముంబైలోని జుహు సముద్రతీరం; ఒడిస్సాలోని పూరి సముద్రతీరం; చెన్నైలోని మెరీనా సముద్ర తీరం.

ఇసుక కుప్ప (Bar)

సముద్రము నందలి ఇసుక, బురద వంటివి సముద్ర తీరములందు తీర రేఖకు సమాంతరంగా నిక్షేపం చేయబడుట వలన ఏర్పడు ఆకారానికి 'సముద్ర కుప్ప' / 'ఇసుక కుప్ప' అని పేరు.



ఇసుక దిన్నె (Spit)

ఇసుక కుప్పలు చాలా దూరానికి సముద్రం వైపునకు, కొంతమేర భూభాగం వైపునకు రూపొంది యుండుటను 'ఇసుక దిన్నె / సముద్రపు దిన్నె' అనబడును. నదీ ముఖద్వారాల వద్ద ఇసుక దిన్నెలు అధికంగా కాననగును. ఉదా॥ ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ తీరపు దిన్నెలు.



9th_Geography_Telugu_Unit 2.indd 188 16-08-2019 16:08:38

సారాంశము

- శిలలు విరిగి విచ్ఛిన్నమగుటయే 'వాతావరణ శైధిల్యము'.
- వాతావరణ శైధిల్యమును భౌతిక, రసాయనిక మరియు జీవశైధిల్యమనెడి మూడు రకాలుగా వర్గీకరింపవచ్చును.
- శిధిలమైన శిలలు భూమ్యాకర్షణ శక్తి వలన నేలపైకి తరలింపబడుటకు 'స్థూల పదార్థ చలనము' అని పేరు.
- ప్రవాహజలము, హిమానీనదము, భూగర్భజలము, గాలి మరియు తరంగాలు వంటివి వాతావరణ శైధిల్య కారకాలు.
- భూ ఉపరితలముపై కాననగు శిలాశైధిల్యమునకు 'మృత్తిక' అని పేరు.

మూల్యాంకనము

I. సరియైన జవాబును గుర్తించుము :

1. శిలలు విచ్ఛిన్నమగుట లేదా రేణువులుగా విడిపోవు ప్రక్రియ
   అ) వాతావరణ శైధిల్యము
   ఆ) కోత కోయుట
   ఇ) తరలించుట
   ఈ) నిక్షేపించుట
2. ప్రకృతీ కారకాలచే భూస్వరూపాలు సమతలం గావింపబడుట
   అ) సమున్నతీకరణ ఆ) నిమ్నీకరణ
   ఇ) వర్గీకరణ ఈ) ఏదీకాదు
3. నదుల దిగువ గమనములో రూపొంద గల భూ స్వరూపము
   అ) ప్రవాహ ఉధృతం ఆ) ఒండ్రునేల
   ఇ) డెల్టా ఈ) నదీ కంఠము
4. సున్నపురాతి భూ స్వరూపాలకు ప్రధాన కారణం
   అ) హిమనీ నదము ఆ) గాలి
   ఇ) కడలి తరంగాలు ఈ) భూగర్భజలం
5. దిగువ ఉన్నవాటిలో హిమనీనదము యొక్క నిక్షేపిత భూస్వరూపము కానిది
   అ) సర్క్యూ ఆ) మొరైన్
   ఇ) డ్రమ్లిన్ ఈ) ఎస్కర్
6. గాలిలో నిక్షేపం చేయబడు మృదుల అవక్షేపము
   అ) ఒండ్రు నేల ఆ) బార్కన్
   ఇ) హమడా ఈ)ఇసుక తరంగాలు
7. సముద్ర స్తంభాలను ఏర్పరచునది
   అ) అలలకోత ఆ) నదీకోత
   ఇ) హిమనీ నదపు కోత ఈ) గాలికోత
8. 'సర్క్యూలు' రూపొందుటకు కారణము
   అ) గాలికోత ఆ) హిమనీ నదపుకోత
   ఇ) నదీకోత ఈ) భూగర్భజలకోత
9. ద్వితీయ శ్రేణి భూస్వరూపానికి ఉదాహరణ
   అ) ఆసియా ఆ) దక్కను పీఠభూమి
   ఇ) కులూలోయ ఈ) మెరీనా తీరం

II. జతపరచుము

1.	నదీశాఖలు	అ) హిమనీ నదపు ప్రక్రియ
2.	కుక్కగొడుగు శిలలు	ఆ) సముద్ర తరంగాల ప్రక్రియ
3.	ఎస్కర్	ఇ) నది యొక్క దిగువ గమనము
4.	రాతిపువ్వులు	ఈ) ఏలియోలియన్ ప్రక్రియ
5.	సముద్ర తిప్ప	ఉ) సున్నపురాతి భూస్వరూపము

III. సంగ్రహంగా జవాబులిమ్ము :

1. 'వాతావరణ శైధిల్యము' – నిర్వచించుము.
2. 'జీవ శైధిల్యము' అనగానేమి?
3. నది యొక్క మూడు ప్రవాహ గమనములను, తద్వారా రూపొందెడి భూ స్వరూపాలు రెండింటిని పేర్కొనుము.
4. 'ఆక్స్‌బో సరస్సులు' అంటే ఏమిటి?
5. సముద్ర కమానుకు, గుహకు గల తారతమ్యమెట్టిది?
6. భారతదేశము నందు సున్నపురాతి భూస్వరూపాలు కాననగు ఏవేని నాలుగు ప్రాంతాలను జాబితా చేయుము.
7. 'వ్రేలాడు లోయ' అనగానేమి?
8. నిర్వచించుము : అ) మొరైన్ ఆ) డ్రమ్లిన్ ఇ) ఎస్కర్

9th_Geography_Telugu_Unit 2.indd 189 16-08-2019 16:08:38

9. గాలికోత వలన ఏర్పడు వివిధ భూస్వరూపాలను తెల్పుము.

10. 'సముద్ర అలల తిన్నె' అనగానేమి?

IV. వ్యత్యాసీకరించుము

1. భౌతిక మరియు రసాయనిక శైధిల్యము
2. నదీముఖ మైదానం మరియు నదీముఖద్వారం
3. రాతిపువ్వు మరియు రాతిస్ఫటికం
4. అడ్డు మరియు నిలువు ఇసుక మేట.
5. ఇన్సల్ బర్గ్ మరియు యార్డంగ్
6. ఖండ హిమనీ నదము మరియు లోయా హిమనీ నదము
7. ఇసుక దిన్నె మరియు ఇసుక కుప్ప

V. కారణమును తెల్పుము :

1. రసాయనిక శైధిల్యము పొడి మరియు తడి ప్రాంతాలలో అధికంగా కనబడును.
2. నదీముఖ మైదానాల కంటే నదీముఖ ద్వారములందు మృదుల అవక్షేపములు తక్కువ స్థాయిలో నిక్షేపించబడును.
3. ధృవ ప్రాంతాలందు హిమరేఖ సముద్రమట్టానికి సమాంతరంగా ఉండును.
4. శిలలను అన్ని దిశల్లోను కోతకోయు స్వభావాన్ని 'గాలి' కలిగియుండును.
5. సున్నపురాతి ప్రాంతాల ఉపరితలముపై నీటి ప్రవాహాలు చాలా అరుదుగా కాననగును.

VI. ఒక పరిచ్ఛేదములో జవాబులనిమ్ము :

1. వాతావరణ శైధిల్యము అనగానేమి? వర్గీకరించుము.
2. భూగర్భ జలకోత వలన రూపొందెడి భూస్వరూపాలను వివరించుము.
3. 'హిమనీనదము' అంటే ఏమిటి? అందులోని రకాలను గూర్చి వివరించుము.
4. గాలి నిక్షేప ప్రక్రియలను గూర్చి వర్ణించుము..

VII. ఇవ్వబడిన కథనాలలో సరియైన దానిని గుర్తింపుము.

I 1. "I" ఆకారపులోయ అనునది నదీకోత ఫలితంగా ఏర్పడు భూస్వరూపము

2. "U" ఆకారపులోయ హిమనీనదపు కోత వలన రూపొందెడి భూస్వరూపము

3. "V" ఆకారపులోయ హిమనీనదపు కోత వలన రూపొందెడి భూస్వరూపము

అ) 1, 2 మరియు 3 సరియైనవి

ఆ) 1 మరియు 2 సరియైనవి

ఇ) 1 మరియు 3 సరియైనవి

ఈ) 1 మాత్రమే సరియైనది

II **కథనం 1 :** ప్రవాహ జలము భూస్వరూప వర్గీకరణలో ఒక ప్రధాన కారకము.

కథనం 2 : నది యొక్క పని, అది ప్రవహించెడి ప్రదేశం యొక్క భూవాలుపై ఆధారపడియుండును.

అ) కథనం 1 సరికాదు, 2 సరి
ఆ) కథనం 1 మరియు 2 సరికావు
ఇ) కథనం 1 సరి, 2 సరికాదు
ఈ) కథనం 1 మరియు 2 సరి

III **కథనం :** సున్నపురాతి ప్రాంతాలు తక్కువ భూగర్భ జలాన్ని కల్గియుండును.

కారణం : నీరు సున్నపురాయిలో ప్రసరణము చెందుట లేదు.

అ) కథనం సరి; కారణం సరికాదు
ఆ) కథనం సరికాదు; కారణం సరి
ఇ) కథనం మరియు కారణం రెండూ సరికావు
ఈ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి

VIII. ఆలోచనాత్మక ప్రశ్నలు :

1. ఎడారి ప్రాంతాలలో భూస్వరూపములను ఏర్పరచు కారకము 'గాలి' మాత్రమేనా?
2. సున్నపు రాతి ప్రాంతాలలో ఉపరితల నీటి కంటే భూగర్భ జలము అధికముగా ఉండును. ఎందుకు?
3. నదీ ప్రవాహాలు ఎగువ గమనము కంటే దిగువ గమనము నందే ఎక్కువ వైశాల్యం కలిగి ప్రవహించును.

IX. భూపట సామర్థ్యము :

ఇవ్వబడిన ప్రపంచపటమునందు దిగువ పేర్కొనిన వాటిని గుర్తించుము.

1. ఏదేని రెండు నదీముఖ మైదానాలు
2. ఒక సున్నపు రాతి నిల్వప్రాంతము
3. ఏదేని రెండు ఉష్ణ మరియు శీతల ఎడారులు

9th_Geography_Telugu_Unit 2.indd 190 16-08-2019 16:08:38

4. ఖండ హిమనీనదము కాననగు ఒక ప్రదేశము

X. భౌగోళిక పదజాలమును తెల్పుము

అ) సున్నపు రాతి ప్రదేశాలలో కార్బనేట్ శిలల రసాయనిక ప్రక్రియ

ఆ) సముద్ర తిప్పల వద్ద కాననగు ఉపరితల భూభాగము

ఇ) కోత + తరలింపు + నిక్షేపం =

అంతర్జాల వనరులు

1. www.imd.gov.in
2. www.imdpune.gov.in
3. https://www.isro.gov.in
4. https://www.india.gov.in

అంతర్జాల కృత్యము

భూస్వరూప శాస్త్రము

భూస్వరూపమును గూర్చి తెలుసుకుందామా!



సోపానాలు :

సోపానం : 1 ఇవ్వబడిన సాంకేతిక చిహ్నం ఉపయోగించి 'Karst Topography'అను పుటకు వెళ్ళి, 'Flash player' కు అనుమతినిచ్చి పుటను తెరువుము.

సోపానం : 2 'Next' బొత్తమును నొక్కి తర్వాతి పుటలోకి వెళ్ళి చిత్రాలను సందర్శించుము.

సోపానం : 3 ఎడమవైపున గల 'Dissolution' పుటను తెరచి పరిశోధించుము.

సోపానం : 4 బాణం గుర్తును ముందుకు, వెనుకకు జరిపి చిత్రాలను విషయాలను చూడుము.

URL :

http://folk.uio.no/hanakrem/svalex/E-learning/Karst/

RYK4H

9th_Geography_Telugu_Unit 2.indd 191 16-08-2019 16:08:39

అధ్యాయము

3

వాతావరణ మండలము

అభ్యసన లక్ష్యాలు

- వాతావరణ మండల నిర్మాణకూర్పులను గూర్చి అర్థం చేసుకొనుట.
- వాతావరణము మరియు శీతోష్ణస్థితికి మధ్యగల వ్యత్యాసములను గూర్చి తెలుసుకొనుట
- వాతావరణము మరియు శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే కారకాలను అనుసంధానించుట
- మేఘం, గాలి మరియు వర్షపాతం మొదలగు వాటి వర్గీకరణములను గూర్చి తెలుసుకొనుట.

WOKZ1

పరిచయం

భూమి జీవరాశులు జీవించుటకు తగిన ప్రత్యేకమైన ఆవరణమును కల్గిన గ్రహము అగును. కావుననే భూమిని జీవగ్రహము అని అంటారు. గాలి లేని భూమిని మీ వలన ఊహించుటకు వీలగునా? వీలుకాదు. ఎందుకనగా! సమస్త జీవరాశులు జీవించుటకు గాలి ప్రాముఖ్యమైనదియగును. భూమి చుట్టూ ఆవరింపబడియున్న గాలి (లేక) వాయుమండలము "వాతావరణమండలము" అని పిలువబడుచున్నది. భూమి చుట్టూ వాతావరణ మండలము ఆవరించబడి యుండుటకు భూమి యొక్క ఆకర్షణ శక్తియే కారణమగుచున్నది.

3.1 వాతావరణ మండలము యొక్క కూర్పు (Compostion of the atmosphere)

వాయువులు, నీటియావిరి మరియు దుమ్ముధూళి వాతావరణ మండలములో వేర్వేరు నిష్పత్తిలో కలిసి ఆవరింపబడియున్నది. నైట్రోజన్ (78%) మరియు ఆక్సిజన్ (21%) అనునవి వాతావరణ మండలము యొక్క నిరంతర వాయువులగును. ఈ రెండు వాయువులు (99%) వాటి యొక్క నిష్పత్తిలో ఎటువంటి మార్పులకు లోనుగాకుండా నిరంతరముగా నిర్మితమై యున్నవి. మిగిలిన ఒక శాతం ఆర్గాన్ (0.93%) కార్బన్-డై-ఆక్సైడ్ (0.03%), నియాన్ (0.0018%), హీలియం (0.0005%), ఓజోన్ (0.00006%) మరియు హైడ్రోజన్ (0.00005%) మొదలగు వాయువులను ఇమిడియున్నది. క్రిప్టాన్, సెనాన్ మరియు మీథేన్ మొదలగునవి వాతావరణ మండలములో చాలా తక్కువ కొలతలో నిర్మితమైయున్నది. వీటితో బాటు వాతావరణ మండలములలో నీటియావిరి (0-0.4%) ఇమిడియున్నది. వాతావరణ ప్రక్రియలను నిర్ణయించు ముఖ్యమైన కారకముగా నీటియావిరి పనిచేయుచున్నది.

దుమ్ముధూళి రేణువులు, ఉప్పు రేణువులు, మకరంద పుప్పొడి రేణువులు, పొగ, బూడిద, అగ్నిపర్వత బూడిద మొదలగునవి వాతావరణ మండలములో కనబడు ఇతర ఘనపదార్థములగును.

సమాచార ఫలకము (Fact)

డేనియల్ రూథర్‌ఫోర్డ్ క్రీ.శ.1772 వ సంవత్సరం వాతావరణ మండలములో నైట్రోజన్ వాయువు యున్నదనియు, క్రీ.శ.1774 వ సంవత్సరం జోసఫ్ ప్రిస్ట్లీ ఆక్సిజన్ వాయువు వాతావరణములో ఇమిడియున్నదని కనుగొన్నారు.

జీవరాశులు జీవించుటకు ఆక్సిజన్ మిక్కిలి ప్రాముఖ్యమైనదగును. సౌర వికిరణం మరియు సౌర ఉష్ణ ప్రసారం నుండి వచ్చునట్టి ఉష్ణమును కార్బన్-డై-ఆక్సైడు పీల్చుకొని వాతావరణ మండలాన్ని వేడిగా యుంచుకొనుచున్నది. నైట్రోజన్ ఎటువంటి రసాయనిక మార్పులను పొందక ఒక ద్రవ వాయువుగా

9th_Geography_Telugu_Unit 3.indd 192 16-08-2019 16:09:04

వాతావరణములో పనిచేయుచున్నది. వాతావరణములో గల ఘనరేణువులు నీటి బిందువులను పీల్చుకొనెడి ఒక స్పాంజిలాగా పనిచేసి నీటి ఆవిరి ఘనీభవన ప్రక్రియకు సహాయపడుచున్నది. ఈ నీటి యావిరి మరల ద్రవీభవనము చెంది వర్షపాతమును ఏర్పరచుచున్నది.

3.2 వాతావరణ నిర్మాణము (Structure of the Atmosphere)

వాతావరణ మండలము భూమికి సమీపంలో ఎక్కువ సాంద్రతను, పైకి వెళ్ళగా, వెళ్ళగా తక్కువ సాంద్రతను కలిగి చివరికి అంతరిక్షములోనికి కలసిపోవుచున్నది. ఈ వాతావరణ మండలము ఐదు పొరలుగా నిర్మితమైయున్నది. అవి ట్రోపో ఆవరణము, స్ట్రాటో ఆవరణము, మీసో ఆవరణము, థర్మోఆవరణము మరియు ఎక్సో ఆవరణము మొదలగునవి.

ట్రోపో ఆవరణము (Troposphere)

'ట్రోపోస్' అను గ్రీకు పదమునకు 'మార్పు' అని అర్థమగును. ఇది వాతావరణ మండలములో క్రింది ఆవరణము అగును. ఈ ఆవరణము ధృవప్రాంతంలో 8 కి.మీ. భూమధ్యరేఖ ప్రాంతంలో 18 కి.మీ.ఎత్తు వరకు ఆవరించబడియున్నది. ఇందు ఎత్తునకు వెళ్ళగా, వెళ్ళగా ఉష్ణోగ్రత తక్కువగా యుండును. ఈ ఆవరణములోనే సమస్త వాతావరణ ప్రక్రియలు జరుగుచున్నది. కావున వాతావరణ మండలములో క్రింది ఆవరణము "వాతావరణాన్ని ఏర్పరచు ఆవరణము" అని పిలువబడుచున్నది. ఈ ఆవరణము యొక్క పై సరిహద్దు 'ట్రోపోపాస్' (Tropopause) అని పిలువబడుచున్నది.

స్ట్రాటో ఆవరణము (Stratosphere)

ఇది రెండవ ఆవరణము అగును. ఇది వాతావరణ మండలంలో 50 కి.మీ వరకు వ్యాపించియున్నది. ఇందు ఓజోన్ అణువులు ఎక్కువగా యుండుటవలన, ఇది 'ఓజోనోస్ఫియర్' అని పిలువబడుచున్నది. ఇందు ఎత్తునకు వెళ్ళగా, వెళ్ళగా ఉష్ణోగ్రత అధికమగుచున్నది. ఈ ఆవరణము విమానములు ప్రయాణించుటకు అనుకూలముగా యున్నది. ఇందు పై సరిహద్దు 'స్ట్రాటోపాస్ (Stratopause) అని పిలువబడుచున్నది.

మీసో ఆవరణము (Mesosphere)

మీసో ఆవరణము అనునది వాతావరణమండలములో 50 కి.మీ. నుండి 80 కి.మీ ఎత్తు వరకు ఆవరించబడియున్నది. ఇందు ఎత్తునకు వెళ్ళగా, వెళ్ళగా ఉష్ణోగ్రత అధికమగుచున్నది. భూమి నుండి పంపబడు రేడియో తరంగాలను ఈ ఆవరణము తిరిగి భూమిపైకి పరావర్తనం చేయుచున్నది. భూమి వైపు వచ్చునట్టి అంతరిక్ష రాళ్ళు ఈ ఆవరణములో ప్రవేశించిన వెంటనే వాటిని ఈ ఆవరణము దహించివేయగలదు. దీని పై సరిహద్దు 'మీసోపాస్' (mesopause) అని పిలువబడుచున్నది.

థర్మో ఆవరణము (Thermosphere)

మీసో ఆవరణమునకు తర్వాత గల ఆవరణమే థర్మో ఆవరణము అనబడును. ఇది సుమారు 600 కి.మీ. ఎత్తు వరకు వ్యాపించియున్నది. థర్మో ఆవరణము యొక్క క్రింది భాగములో వాయువుల యొక్క కొలత సమానంగా కనబడుటవలన ఇది హోమోస్ఫియర్ (Homosphere) అని పిలువబడుచున్నది. కాని థర్మోస్ఫియర్ పై భాగమున గల వాయువుల యొక్క కొలత అసమానంగా కనబడుట వలన ఆ భాగము 'హెట్రోస్ఫియర్' (heterosphere) అని పిలువబడుచున్నది. ఈ ఆవరణములో ఎత్తునకు వెళ్ళగా, వెళ్ళగా ఉష్ణోగ్రత అధికమగుచున్నది. థర్మో ఆవరణములోనే 'అయనో ఆవరణం' (Ionosphere) అమరియున్నది. ఇందు అయానులు మరియు విద్యుత్ రేణువులు (Electrons) కనబడుచున్నవి.

సమాచార ఫలకము (Fact)

థర్మో ఆవరణమునకు తర్వాత గల ఆవరణము అయస్కాంతగోళము అగును. ఇది భూమి యొక్క అయస్కాంత మండలమగును. ఈ మండలము సూర్యుని నుండి వెలువడు ప్రోటానులు మరియు ఎలక్ట్రానులను బంధించుచున్నది. భూమి ఉపరితలము నుండి సుమారు 64,000 కి.మీ. వరకు ఈ అయస్కాంతక్షేత్రము వ్యాపించియున్నది.

ఎక్సో ఆవరణము (Exosphere)

వాతావరణ మండలములో చివరి ఆవరణము ఎక్సో ఆవరణము అని పిలువబడుచున్నది. ఇందు వాయువులు మిక్కిలి తక్కువగా కనబడుచున్నది. ఈ ఆవరణ పై భాగము కొంచెం, కొంచెముగా అంతరిక్షములోనికి కలసిపోవుచున్నది. అరోరా ఆస్ట్రియాలిస్ (Aurora Australis) మరియు అరోరా బొరియాలిస్ (Aurora Borealis)

9th_Geography_Telugu_Unit 3.indd 193 16-08-2019 16:09:04

అను వినోదమైన కాంతి ప్రక్రియలు ఈ ఆవరణములో జరుగుచున్నది.



సూర్యుని ఉపరితలములో ఏర్పడు అయస్కాంత వరదలు కారణముగా వెలువడు విద్యుత్ రేణువుల వలన ధృవప్రాంతములందు అర్ధరాత్రి బాణాసంచా కాల్చినప్పుడు ఆకాశములో కనబడు పలువర్ణకాంతి పుంజములు వంటి దృశ్యములు ఉద్భవించుచున్నవి. ఇదియే 'అరోరాస్' అనబడుచున్నది.

3.3 వాతావరణము మరియు శీతోష్ణస్థితి (Weather and Climate)

వాతావరణము మరియు శీతోష్ణస్థితి వాతావరణ మండల ప్రక్రియలతో అనుసంధానము కల్గినదియగును. వాతావరణ మండలములో ఒక రోజులో ఒక స్థలములో జరుగు వాతావరణ మండల ప్రక్రియలను 'వాతావరణము' (Weather) అనబడుచున్నది. దీర్ఘకాల వాతావరణము యొక్క సరాసరి శీతోష్ణస్థితి (Climate) అనబడును. క్రిందివ్వబడిన పట్టిక ద్వారా దీని వ్యత్యాసములను స్పష్టంగా అర్థం చేసుకోవచ్చును.

ఆలోచన ప్రశ్న (Hots)

ట్రోపో ఆవరణము ఎందులకు వాతావరణాన్ని ఏర్పరచు ఆవరణము అని పిలువబడుచున్నది?

వాతావరణము మరియు శీతోష్ణస్థితిని నిర్ణయించు కారకములు: (Weather and Climate that influence factors)

- భూమధ్యరేఖ నుండి దూరం
- సముద్రపు మట్టము నుండి ఎత్తు
- సముద్రము నుండి దూరం
- వీచు గాలి యొక్క స్వభావం
- పర్వతముల అవరోధం
- మేఘావృతం
- మహాసముద్ర నీటి ప్రవాహములు
- ప్రకృతి వృక్షజాలము

భూమధ్యరేఖ నుండి దూరము: (Distance from the Equator)

భూమధ్యరేఖ ప్రదేశములలో సూర్యుని యొక్క కిరణములు లంబముగా పడుటవలన ఆ ప్రదేశములలో ఉష్ణోగ్రత అధికముగా యుండును. భూమధ్యరేఖ భాగము నుండి దూరముగా అమరియున్న ప్రదేశములలోను, ధృవ ప్రాంతములలోను సూర్యకిరణములు వాలుతలముగా పడుటవలన ఉష్ణోగ్రత తక్కువగా యుండును. ఈ వేడిమి వ్యత్యాసమునకు భూమి గోళాకారములో యుండుటయే కారణము.

కృత్యము:

క్రిందివ్వబడిన స్థలములను ఎత్తు మరియు ఉష్ణోగ్రతతో పట్టికలో పొందుపరచుము.

పట్టణము	అక్షాంశములు	ఉష్ణోగ్రత కొలత (ఆగష్టు నెలలో)
కన్యాకుమారి (తమిళనాడు)		
కొత్త ఢిల్లీ (ఇండియా)		
మాస్కో (రష్యా)		

సముద్రమట్టము నుండి ఎత్తు: (Attitude)

ఒక ప్రాంతము యొక్క ఎత్తును సముద్రమట్టమును ఆధారముగా గైకొని లెక్కించుచున్నాము. ఒక కిలో మీటరు ఎత్తునకు 6.5°C ఉష్ణోగ్రత తగ్గును. ఇది ఉష్ణ విలోమ మార్పు (Normal Lapse Rate) అని పిలువబడుచున్నది. దీని వలన ఎత్తైన ప్రదేశములలో ఉష్ణోగ్రత తక్కువగా యున్నది.

కృత్యము:

క్రిందివ్వబడిన స్థలములను ఎత్తు మరియు ఉష్ణోగ్రత ఆధారముగా గైకొని పట్టికలో పొందుపరచుము.

పట్టణము	ఎత్తు (మీటరులో)	ఉష్ణోగ్రత (మే నెలలో)
మదురై (తమిళనాడు)		
ఉదకమండలం (తమిళనాడు)		
సిమ్లా (హిమాచలప్రదేశ్)		

9th_Geography_Telugu_Unit 3.indd 194 16-08-2019 16:09:04

వాతావరణము		శీతోష్ణస్థితి	
పాక్షికమైన ఎండ 	1. ఒక రోజులో ఒక గుర్తించిన స్థలంలో ఏర్పడు వాతావరణ మండల మార్పును గూర్చి తెలుసుకొనుట 'వాతావరణము' అగును.	1. దీర్ఘకాలమునకు మిక్కిలి విస్తీర్ణమైన భూవైశాల్యములో ఏర్పడు వాతావరణము యొక్క సరాసరియే శీతోష్ణస్థితి యగును.	వేడియైన శీతోష్ణస్థితి 
గాలి 	2. ప్రతిరోజు, ప్రతి గంటకు వాతావరణము మార్పు చెందును.	2. ఎటువంటి మార్పులు యుండవు	ఋతుపవనాలు 
వర్షము 	3. ఒక ప్రాంతములో, ఒకేరోజులో సంభవించును. ఉదా॥ ఉదయం వేళలో ఎండ, మధ్యాహ్నం వర్షం.	3. ఒక ప్రాంతములో ఒకేరకమైన శీతోష్ణస్థితి సంభవించును.	తడిగల శీతోష్ణస్థితి 
తీవ్రమైన చలి 	4. ప్రతిరోజు వాతావరణ పరిశీలన కేంద్రము నందు వాతావరణ దత్తాంశములు సేకరించబడును.	4. వాతావరణ దత్తాంశముల సరాసరియే శీతోష్ణస్థితి అగును.	అత్యంత తీవ్రమైన చల్లని శీతోష్ణస్థితి 
గాలి వాన 	5. వాతావరణాన్ని గూర్చి తెలియజేయు శాస్త్రాన్ని 'మెట్రోలజి' (Meteorology) అంటారు.	5. శీతోష్ణస్థితిని గూర్చి తెలియజేయు శాస్త్రాన్ని 'క్లైమెటాలజి' (Climatology) అంటారు.	తుఫాను 

సముద్రమట్టము నుండి దూరము:
(Nearness to the sea)

ఒక ప్రాంతము యొక్క శీతోష్ణస్థితి, ఆ ప్రదేశము సముద్రము నుండి ఎంత దూరములో కలదు అను విషయాన్ని అనుసరించి నిర్మితమగుచున్నది. సముద్రము నుండి వీచు గాలి తాకిడి వలన సముద్రతీర ప్రాంతములలో సమశీతోష్ణస్థితి అవలంబించుచున్నది. దీనికి వ్యతిరేకముగా సముద్రము నుండి దూరంగా అమరియున్న నేల ప్రాంతములలో సముద్రపు గాలి తాకిడి లేని కారణముగా ఖండాంతర శీతోష్ణస్థితి అవలంబించుచున్నది.



9th_Geography_Telugu_Unit 3.indd 195 16-08-2019 16:09:05



సమాచార ఫలకము: (Fact)

పగటి వేళలో, సముద్రము కంటె నేల భాగము శీఘ్రంగా వేడిని పొంది, గాలి ఆకాశం వైపు వెళ్ళుచున్నది. దీని కారణముగా సముద్రతీర ప్రాంతాలలో తక్కువ గాలి పీడనము ఏర్పడుచున్నది. దీని వలన సముద్రము నుండి గాలి మధ్యాహ్న సమయములలో నేలవైపు వీచుచున్నది. దీనినే 'సముద్రపు గాలి' (Sea breeze) అని అందురు. ఈ సముద్రపు గాలులు వేసవి కాలములో నేల భాగములో వేడిమి తగ్గుటకు కారణమగు చున్నది.

రాత్రివేళల్లో సముద్రము కంటెను నేల శీఘ్రంగా చల్లబడును. ఈ చల్లని గాలి భూమి వైపునకు దిగి అధిక పీడనమును ఏర్పరచుచున్నది. దీని వలన నేల నుండి గాలి సముద్ర ఉపరితలము వైపు వీచుచున్నది. దీనినే 'నేలగాలి' (Land breeze) అని అందురు.

వీచెడి గాలి యొక్క స్వభావము:

ఒక ప్రాంతము యొక్క శీతోష్ణస్థితి, గాలి వీచే స్థలాన్ని బట్టి తీర్మానింపబడుచున్నది. ఉష్ణమైన స్థలము నుండి వీచు గాలులు, ఒక స్థలాన్ని వేడిమిగాను, చల్లనైన స్థలము నుండి వీచు గాలులు ఒక స్థలాన్ని చల్లదనముగాను యుంచుచున్నది. సముద్రము నుండి నేల వైపు వీచు గాలులు వర్షపాతమును ఏర్పరచుచున్నది. నేల భాగము నుండి సముద్రం వైపు వీచెడి గాలులు పొడి వాతావరణాన్ని ఏర్పరచుచున్నది.

పర్వతముల యొక్క అవరోధములు:
(Mountain barriers)

ఒక ప్రాంతము శీతోష్ణస్థితి పర్వతములు అమరియున్న స్థలాన్ని బట్టి తీర్మానింపబడుచున్నది. పర్వత పంక్తులు గాలిని అవరోధించు ఒక ప్రకృతి కారకముగా యున్నది. పర్వతాలు మిక్కిలి చల్లనైన గాలిని అవరోధించి చలి నుండి మనను కాపాడుచున్నది. ఇంకను ఋతుపవనాలను అడ్డగించి మనకు వర్షపాతమును కలుగజేయుచున్నది.

మీకు తెలుసా?

వీచెడి గాలి యొక్క వ్యతిరేఖ దిశలో గల పర్వత భాగాన్ని 'గాలి ఢీకొను భాగము' (Wind Ward) అని పిలువబడుచున్నది. ఈ ప్రాంతములో అధిక వర్షపాతము కురియుచున్నది. గాలి వీచు దిశకు అడ్డముగా గల భాగం పవనాభిముఖ ప్రదేశం' (Leeward Ward) అని పిలువబడుచున్నది. ఈ ప్రాంతములో మిక్కిలి తక్కువ వర్షము కురియుచున్నది.

పవనపరాన్ముఖ ప్రదేశం



మేఘావృతం (Cloud Cover):

మేఘములు వాతావరణ మండలములో సూర్యకిరణ వ్యాపనమును అధిక మోతాదులో ప్రతిఫలించుచున్నది. మేఘములు భూమిపైన పడు వేడిని అవరోధించుచున్నది. కావుననే మేఘము లేని ఎడారి ప్రాంతములలో ఉష్ణోగ్రత కొలత అధికముగాను, మేఘాలు కనబడు ప్రాంతములలో ఉష్ణోగ్రత కొలత తక్కువగాను కనబడుచున్నది.

మహాసముద్ర నీటి ప్రవాహములు
(Ocean Currents):

వెచ్చని నీటి ప్రవాహములు సముద్రతీరానికి సమీపములో అమరియున్న నేల భాగాలను వేడిమిగాను,

9th_Geography_Telugu_Unit 3.indd 196 16-08-2019 16:09:06

చల్లని నీటి ప్రవాహములు సముద్రతీరానికి సమీపములో అమరియున్న నేలభాగాలను చల్లదనముగాను యుంచుచున్నది.

ప్రకృతి వృక్షజాలము (Natural Vegetation):

వృక్షజాలముల నుండి వెలువడు నీటియావిరి వలన వాతావరణ మండల గాలి చల్లబరచబడుచున్నది. దీని వలన దట్టమైన అడవులు గల ప్రాంతములు ఉష్ణోగ్రత తక్కువగాను, అడవులు లేని ప్రాంతములు అధిక ఉష్ణోగ్రత కలిగినదిగా అమరియున్నవి.

3.4 గాలి (WIND):

భూమి ఉపరితలముపైన లంబముగా చలించు వాయువులే 'గాలి' అనబడును. వాతావరణ మండలములో గాలి లంబముగా చలించు ప్రక్రియ గాలి ప్రవాహము (Air Current) అని పిలువబడుచున్నది. గాలి ఎల్లప్పుడునూ అధిక పీడన ప్రాంతము నుండి అల్ప పీడన ప్రాంతము వైపు వీచును. గాలి వీచు దిశను బట్టి దాని పేరు రూపొందును. ఉదా॥ తూర్పు దిశనుండి వీచు గాలి 'తూర్పుగాలి' అనబడుచున్నది.

గాలి వేగమును కొలుచుటకు 'వాయువేగమాపకము' (Anemometer), గాలి యొక్క దిశను తెలుసుకొనుటకు గాలిదిక్సూచి (Wind Vane) ఉపకరణములుగా ఉపయోగపడుచున్నవి. గాలిని కొలుచుటకు ఉపయోగించు ప్రమాణము కిలోమీటరు / గంట లేక సముద్రపు మైలు (Knots) అగును.



వాయువేగ మాపకము



గాలి దిక్సూచి

గాలి యొక్క రకాలు

గాలి నాలుగు ముఖ్య విభాగములుగా విభజింపబడియున్నది.

- గ్రహాంతర గాలులు (Planetary Winds)
- ఆవర్తన గాలులు (Periodic Winds)
- అస్థిరమైన (లేక) చంచలమైన గాలులు (Variable Winds)
- స్థానిక గాలులు (Local Winds)

గ్రహాంతర గాలులు (Planetary Winds):

సంవత్సరమంతయూ ఒక దిక్కు నుండి నిలకడగా వీచు గాలులు గ్రహాంతర గాలులు అనబడుచున్నది. ఇవి 'ప్రబలమైనగాలి' అనియు పిలువబడుచున్నది. 'వ్యాపారగాలులు' 'పశ్చిమగాలులు మరియు 'ధృవతూర్పు గాలులు' అనునవి 'గ్రహాంతర గాలులు' అగును.

వ్యాపార గాలులు (Trade Winds) :

ఉత్తర మరియు దక్షిణార్ధ గోళముల యొక్క ఉప-ఉష్ణ అధిక పీడన మండలముల నుండి భూమధ్యరేఖా అల్ప పీడన మండలముల వైపు వీచు గాలి 'వ్యాపారగాలి' అనబడుచున్నది. ఈ గాలులు క్రమంగా, అధిక బలముగాను, సంవత్సరము పూర్తిగా ఒకే దిశలో నిలకడగా వీచుచున్నది. వ్యాపారుల సముద్రమార్గ ప్రయాణానికి ఈ గాలులు సహాయంగా యుండినందున ఈ గాలి 'వ్యాపారగాలి' అని పిలువబడుచున్నది.

కృత్యము

వ్యాపార గాలులకునూ సహారా, అటకామ వంటి ఎడారులకును మధ్యగల సంబంధమును కనుగొనుము.

పశ్చిమ గాలులు (Westerlies) :

పశ్చిమ గాలులు నిలకడమైన గాలులు అగును. ఇవి ఉత్తర, దక్షిణార్ధ గోళముల యొక్క ఉష్ణ అధికపీడన మండలముల నుండి ఉప-ధృవ అల్పపీడన మండలము వైపు వీచుచున్నది. ఇది ఉత్తరార్ధగోళములో నైఋతి నుండి ఈశాన్యమునకునూ, దక్షిణార్ధ గోళములో వాయవ్యము నుండి ఆగ్నేయమునకునూ వీచుచున్నది. పశ్చిమ గాలులు మిక్కిలి వేగముగా వీచునవి అగును. కావున ఈ గాలులు 40° అక్షాంశములో 'గర్జించు నలభైలు' అనియు, 50° అక్షాంశములలో 'ప్రచండ యాభైలు' అనియు, 60° అక్షాంశములో 'కేక వేయు అరవై' అనియు పిలువబడుచున్నది.

ధృవ తూర్పుగాలులు (Polar Esterlies)

ధృవ అధిక పీడన మండలము నుండి ఉప-ధృవ అల్ప పీడన మండలం వైపు వీచెడి చల్లని, పొడిగాలులు ధృవ తూర్పుగాలులు అనబడుచున్నది. ఇవి ఉత్తరార్ధగోళములో ఈశాన్యము నుండి, దక్షిణార్ధగోళములో ఆగ్నేయము నుండి

9th_Geography_Telugu_Unit 3.indd 197 16-08-2019 16:09:07

వీచుచున్నది. ఈ గాలులు బలహీనమైన గాలులు అగును.

సమాచార ఫలకము



G.G.కొరియాలలిస్

భూభ్రమణము కారణముగా గాలి, అది వీచు కక్ష్య నుండి తొలగి వీచును. ఈ విధంగా గాలి తన కక్ష్య నుండి తొలిగి వీచుటను 'కొరియాలిస్ ఫలితము' అందురు. గాలి ఉత్తరార్ధగోళములో కుడివైపుకు దక్షిణార్ధగోళములో ఎడమవైపుకు తొలగి వీచుచున్నది. ఇదియే 'ఫెరల్స్ నియమము' అనబడుచున్నది. ఫెరల్స్ నియమాన్ని ప్రతిపాదించిన వారు విలియం ఫెరల్ ఫెరల్స్ నియమమును నిరూపించినందున జి.బి. కొరియాలిస్ (1792–1843) మరణానంతరం, అతని జ్ఞాపకార్థం దీనికి "కొరియాలిస్ బలము" అను పేరును పెట్టిరి.

ఆవర్తన గాలులు (Periodic Winds)

ఈ గాలి ఋతుపవనాలకు తగినట్లుగా తన దిశను మార్చుకొను గుణము కలిగినదియగును. ఈ విధంగా దిశను మార్పు చెందించుకొనుటకు భూమియును, సముద్రమును వేర్వేరు నిష్పత్తిలలో వేడిమి పొందుటకు కారణమగును.

గాలులు తమ దిశను ఋతువులకు తగినట్లుగా మార్చుకొనుట వలన దీనికి ఋతుపవనాలు (Mosoon) అని పేరు. భారతదేశపు ఉష్ణమండల ఒక మంచి ఉదాహరణ.

అస్థిరమైన గాలులు (Variable winds) :

తుఫాను (Cyclone)

సైక్లోన్ అను పదము ఒక గ్రీకు పదమగును. దీనికి చుట్టుకొనియున్న పాము అని అర్థం. అధిక పీడనముగల ప్రాంతముల నుండి అల్ప పీడనము గల ప్రాంతమునకు సుడి ఆకారములో దూకెడు గాలి తుఫాను (Cyclone) అని పిలువబడు నున్నది.

భూభ్రమణము వలన తుఫాను ఉత్తరార్ధగోళములో అపసవ్య దిశగాను, దక్షిణార్ధగోళములో సవ్య దిశలోను వీచుచున్నది. తుఫానులు మూడు రకాలు. అవి:

1. ఉష్ణ తుఫానులు
2. మిత ఉష్ణ తుఫానులు
3. అధిక ఉష్ణ తుఫానులు

ఉష్ణ తుఫానులు (Tropical Cyclones)

ఉష్ణ తుఫానులు హిందూమహాసముద్రపు ప్రాంతములలో తుఫానులు అనియు, పశ్చిమ ఫసిపిక్ మహాసముద్రములలో టైబూన్స్ (Typhoons) అనియు, తూర్పు ఫసిపిక్ మహాసముద్రము మరియు అట్లాంటిక్ మహాసముద్ర ప్రాంతములలో హరిక్కేన్‌లు (Hurricanes) అనియు, ఫిలిప్పైన్స్ ప్రాంతములలో బేగ్యూస్ (Ba–guios) అనియు, ఆస్ట్రేలియాలో విల్లివిల్లి (Wily Wily) అనియు పిలువబడుచున్నది. ఉష్ణ తుఫానులు సముద్ర తీర ప్రాంతములలో అధికమైన ప్రాణనష్టాన్ని, ఆస్తి నష్టాలను ఏర్పరచిన పిదప భూభాగాన్ని చేరుకొని బలహీనపడును.



మిత ఉష్ణ తుఫానులు (Temparate Cyclones)

35^0 నుండి 65^0 ఉత్తర మరియు దక్షిణ అక్షాంశ ప్రాంతములలో ఉష్ణము మరియు చలిగాలి సమూహాలు సంధించు ప్రాంతములలో మిత ఉష్ణ తుఫానులు ఏర్పడుచున్నది. మిత ఉష్ణ తుఫానులు ఉష్ణ తుపాను లాగా భూభాగాన్ని చేరిన వెంటనే బలహీనత పొందదు. ఈ తుఫానులు సాధారణముగా ఉత్తర అట్లాంటిక్ మహాసముద్ర ప్రాంతము, వాయవ్య ఐరోపా మరియు మధ్యదరాసముద్ర ప్రాంతములలో ఏర్పడుచున్నది. మధ్యదరా సముద్ర ప్రాంతములో ఏర్పడు ఈ తుఫానులు రష్యా మరియు

9th_Geography_Telugu_Unit 3.indd 198 16-08-2019 16:09:09

సమాచార ఫలకము

సూపర్ సైక్లోన్ (Super Cyclone)

1999వ సంవత్సరం అక్టోబరు 29వ తేది శుక్రవారం రోజున భారతదేశపు ఒడిస్సా రాష్ట్రము యొక్క సముద్రతీర ప్రాంతములను పెను తుఫాను తాకెను. ఇది భారతదేశపు చరిత్రలోనే అధిక బలముతో వీచు మిక్కిలి విధ్వంసకర నాశనమును ఏర్పరచిన తుఫాను అగును. గాలి 260 కి.మీ. వేగముతో వీచినది. సముద్రపు అలలు 7 మీటర్ల ఎత్తునకు లేచి సముద్రపు తీరము నుండి 20 కి.మీ దూరం వరకు గల ప్రాంతములలో నాశనమును ఏర్పరచినది. ఇంకను ఈ తుఫాను వలన ఒడిస్సా యొక్క 12 సముద్రతీర జిల్లాలలో నివసించు 10 మిలియన్‌ల ప్రజలు బాధింపబడ్డారు. సుమారు 10,000 మంది ప్రాణాలను కోల్పోయారు.

మీకు తెలుసా?

హిందూ మహాసముద్రములో ఏర్పడు తుఫానులకు పేరు పెట్టుటకు బంగ్లాదేశ్, ఇండియా, మాల్దీవులు, మియాన్మర్, ఓమన్, పాకిస్థాన్, శ్రీలంక మరియు థాయిలాండ్ మొదలగు ఎనిమిది దేశములు క్రీ.శ.2000 సంవత్సరము ఆలోచన సభ జరిపెను. తర్వాత 2004వ సంవత్సరము ప్రతిదేశము తుఫానులకు పేరు పట్టికలను ఇచ్చినది. దీని ఆధారముగా, ఒక్కొక్క సారి తుఫానులు ఏర్పడునపుడునూ ఈ పట్టికలో గల పేర్లను వరుసక్రమముగా ఉపయోగించుకొంటూ వస్తున్నాము.

భారతదేశము వరకు వ్యాపించి వీచుచున్నది. ఇండియాని చేరు ఈ గాలి 'పశ్చిమ గట్టు అలజడిగాలి' (Western Disturbance) అని పిలువబడుచున్నది.

రెండు విభిన్న ద్రవ్యరాశులను (వేడిగాలి, చల్లని గాలి) వేరుచేయు సరిహద్దు రేఖకు 'ధ్రువతారాగ్రం (Front)' అని పేరు. ఒక ద్రవ్యరాశికి చెందిన గాలి ఇతర గాలి కంటే ఎక్కువ సాంద్రతను, విభిన్నమైన ఉష్ణోగ్రత మరియు ఆర్ధ్రతలను కలిగియుండును. ఈ వాయు ద్రవ్యరాశుల కలయిక వలన వర్షపాతం, హిమపాతం, వడగండ్లు, గాలివాన, శీతల దినము, అధిక వెలుతురు దినము మరియు గాలివీచు దినములు రూపొందును.

అధిక ఉష్ణ తుఫానులు (Extra Tropical Cyclones)

అధిక ఉష్ణ తుఫానులు అనునది 30^0 నుండి 60^0 వరకు గల ఉత్తర మరియు దక్షిణ అక్షాంశ ప్రాంతములలో వీచుచున్నది. ఇది 'మధ్య అక్షాంశ తుఫానులు' (Mid Latitudes Cyclones) అనియు పిలువబడుచున్నది. ఈ తుఫానులు తన శక్తిని అక్షాంశముల యొక్క అధిక ఉష్ణ మార్పుల నుండి పొందుచున్నది. ఇది తక్కువ స్థాయి తుంపరల వర్షము (Mildshowers) నుండి పెనుగాలితో కూడిన వడగండ్లు వర్షపాతమును (Heavy hails), పిడుగులతో కూడిన వర్షపాతమును (Thunder storms) మంచు కురియుటను (Blizzards) మరియు సుడిగాలులను (Tornadoes) ఇచ్చుచున్నది.

ఆలోచన ప్రశ్న (Hots)

కడలూరు మరియు నాగపట్టణం జిల్లాలు తరుచుగా తుఫానుచే బాధింపబడుచున్నది. ఎందుకు?

వ్యతిరేక తుఫానులు (Anti-Cyclones)

తుఫానులకు వ్యతిరేకమైన అమరిక కల్గినది వ్యతిరేక తుఫానులు అంటారు. ఇందు అధిక పీడన మండల కేంద్రము చుట్టూ అల్ప పీడనము కనబడుచున్నది. అధిక పీడనము గల మండలము నుండి అల్పపీడన ప్రాంతములకు వలయాకారములో గాలి వచ్చి చేరుచున్నది. వ్యతిరేక తుఫానులు అధికమోతాదులో ఉష్ణ తరంగములతో, చల్లని తరంగాలతో ఆవరించబడియుండును.

తుఫానులు మరియు వ్యతిరేక తుఫానులు



స్థానిక గాలులు (Local Winds)

ఒక గుర్తించిన స్థలములో గుర్తింపదగిన కాలములో మాత్రము వీచెడి గాలి స్థానిక గాలులు అనబడును. స్థానిక

9th_Geography_Telugu_Unit 3.indd 199 16-08-2019 16:09:10

గాలుల యొక్క తాకిడి గుర్తింపు పొందిన ప్రాంతములలో మాత్రమే రూపొందును. ఇది కొన్ని ఋతువులలో మాత్రమే వీచునట్టి గాలియగును. ఇది ప్రపంచములో ఒక్కొక్క స్థలములోనూ, ఒక్కొక్క పేరును కల్గి పిలువబడుచున్నది.

- ఫాన్ గాలి (Foehn) – (ఆల్ప్స్ – ఐరోపా)
- సిరాకో (Sirocco) – (ఆఫ్రికా యొక్క ఉత్తర సముద్ర తీరప్రాంతము)
- చిన్నూక్ (Chinnook) – (రాఖీ పర్వత శ్రేణి – ఉత్తర అమెరికా)
- లూ (Loo) – (థార్ ఎడారి – ఇండియా)
- మిస్ట్రల్ (Mistral) – (మధ్యదరా సముద్ర ప్రాంతము – ఫ్రాన్స్)
- బోరా (Bora) – (మధ్యదరా సముద్ర ప్రాంతము – ఇటలీ)

3.5 మేఘములు (Clouds)

ఎత్తును ఆధారముగా చేసుకొని మేఘాలను మూడు రకాలుగా విభజింపవచ్చును.

- పై అంతస్థు మేఘాలు (High clouds) (6–20 కి.మీ ఎత్తు వరకు)
- మధ్య అంతస్థు మేఘాలు (Middle clouds) (2.5–6 కి.మీ ఎత్తు వరకు)
- దిగువ అంతస్థు మేఘాలు (Low clouds) భూ ఉపరితం నుండి (2.5 కి.మీ ఎత్తు వరకు)

మేఘాలు వాటి ఆకారము మరియు నిర్మాణము ఆధారంగా ఇంకను విభజింపబడుచున్నది.

పై అంతస్థు మేఘములు (High Clouds)

ఉపాంగ మేఘాలు (Cirrus): వాతావరణ మండలములో 8000 నుండి 12000 మీటర్ల ఎత్తులో సన్నని, తెలుపు రంగు నారలాంటి రూపములో కనబడు మేఘాలు ఉపాంగ మేఘాలు (Cirrus) అనబడుచున్నది. ఇది సంపూర్ణముగా చెమ్మదనము లేని మేఘాలు అగును. కావుననే ఈ మేఘాలు వర్షపాతమును ఇచ్చుట లేదు.

దట్టమైన ఉపాంగ మేఘాలు (Cirro Cumulus): దట్టమైన ఉపాంగ మేఘములు తెల్లనైన అతుకులు వంటిదిగాను, ఒక దుప్పటి లాంటిదిగానో, పొరలు పొరలుగానో నిర్మితమైయుండును. ఇవి మంచు స్ఫటికములచే ఏర్పడినది యగును.

ఉపాంగ పొరలాకృతి మేఘాలు (Cirro Stratus): ఇవి మృదువైన పాలులాంటి తెలుపురంగులో అద్దం లాగా కనబడును. ఇది మిక్కిలి చిన్న మంచు రేణువులను కలిగిన మేఘం అగును.



మీకు తెలుసా?

సూర్యుడు అస్తమించునపుడు ఉపాంగ మేఘాలు పలు రంగులతో కనబడుట వలన ఆడ గుఱ్ఱాల తోకలు' (Mare's Tails) అనియు పిలువబడుచున్నది.

మధ్య అంతస్థు మేఘములు (Middle Clouds)

మధ్య అంతస్థు పొరలాకృతి మేఘాలు (Alto Stratus): బూడిద లేక నీలి రంగులో క్రమముగా పలుచని దుప్పటిలాంటి ఆకారములో కనబడు మేఘాలు మధ్యఅంతస్థు మేఘాలు అని పిలువబడుచున్నది. ఇది ఘనీభవించిన నీటి బిందువులను కలిగియుండును.

మధ్య అంతస్థు దట్టమైన మేఘములు (Alto Cumulus): మేఘ సమూహములు ఒకటితో ఒకటి చేరి వేర్వేరు ఆకృతిలో కనబడుచున్నది. ఇవి తరంగ సమూహములు లేక సమాంతర బందెన లాంటి నిర్మాణముతో ప్రజ్వలించును. కావున ఇవి 'గొర్రెల మేఘాలు' (Sheep Clouds), లేక 'కంబలి బందెన మేఘాలు' (Wool Pack Clouds) అని పిలువబడుచున్నది.

9th_Geography_Telugu_Unit 3.indd 200 16-08-2019 16:09:11

పొరలాకృతి కారు మేఘాలు (Nimbo Stratus): భూమి ఉపరితలము పైన సమీప ప్రాంతములలో కనబడు నల్లటి మేఘాలే కారుమేఘాలు అగును. ఇవి వర్షం, మంచు మరియు వడగండ్ల వర్షముతో సంబంధము కలిగినది యగును.

మీకు తెలుసా?

వాతావరణ మండల దిగువ అంతస్థులో ట్రోపో ఆవరణము (Troposphere) మాత్రమే అన్నీ రకాలైన మేఘాలతో ఆవరించి యుండును.

దిగువ అంతస్థు మేఘాలు

పొరలాకృతి దట్టమైన మేఘములు (Strato Cumulus) : బూడిద మరియు తెలుపు రంగు వలయాకార తీగలు లాగా 2500 మీటర్ల నుండి 3000 మీటర్ల ఎత్తు వరకు ఆవరించబడియుండు మేఘాలు దిగువ అంతస్థు పొరలాకృతి దట్టమైన మేఘాలు అనబడుచున్నది. సాధారణముగా ఈ మేఘాలు ఉన్న ప్రాంతములో తేటయైన వాతావరణము కనబడును.

పొరలాకృతి మేఘాలు (Stratus): మిక్కిలి అధిక సాంద్రత కల్గిన మంచుతో కప్పబడినటువంటి విధంగా కనబడు మేఘాలు పొరలాకృతి మేఘాలు అనబడును. ఇవి వర్షం లేక మంచు కురియుటకు తోడ్పడును.

దట్టమైన మేఘములు (Cumulus): అడుగు భాగమున సమతలముగాను, పై భాగమున శంఖాకారమును (లేక) కలశాకారమును కలిగి 'కాలిఫ్లవర్' లాంటి ఆకారములో కనబడును. ఇది తేటయైన వాతావరణముతో సంబంధించిన మేఘము అగును.

దట్టమైన కారు మేఘములు (Cumulo - Nimbus): మిక్కిలి దట్టమైన ఘనాకారముతో, పిడుగులతో వర్షాన్నిచ్చు మేఘములు దట్టమైన కారు మేఘాలు అనబడును. ఇవి సాధారణముగా ఘనవర్షపాతమును, అధిక మంచు కురియుటను, కొన్ని సమయాలలో వడగండ్ల వర్షమును మరియు సుడిగాలితో కూడిన వర్షపాతమును ఇచ్చుచున్నది.

అవపాతము (Precipitation)

ఘనీభవించిన నీటియావిరి నీటి యొక్క పలురకాల రూపముతో భూమిని వచ్చి చేరు ప్రక్రియ అవపాతము అనబడుచున్నది. మేఘములో గల నీటి రేణువులు ద్రవీభవన స్థితిని పొందునపుడు మంచు బిందువులుగా, వర్షముగా కురియుచున్నది.

అవపాతమును నిర్ణయించు కారకములు (Forms of Precipitation)

- ఉష్ణోగ్రత (Temparature)
- ఎత్తు (Altitude)
- మేఘము యొక్క రకాలు (Clouds Type)
- వాతావరణమండల పరిస్థితులు (Atmospheric Conditions)
- అవపాత క్రమము

తుంపరలు, వర్షము, మంచు హిమపాతం వడగండ్ల వాన మొదలగునవి అవపాతములో గల వేర్వేరు రకములగును.

తుంపరలు (Drizzle)



0.5 మిల్లీ మీటరుకు తక్కువైన వ్యాసము గల నీటి బిందువులు క్రమముగా భూమిని వచ్చి చేరునపుడు తుంపరలు అని పిలువబడుచున్నది. కొన్ని సమయాలలో తుంపరలు మంచుతో కూడి వ్యతిరేక దిశలో గల పదార్థములను లేక వస్తువులను లేక వాహనాలను కనబడుకుండునట్టి స్థితిని ఏర్పరచుచున్నది.

వర్షము (Rain)

అధిక ద్రవీభవన ఉష్ణోగ్రత కనబడునపుడు భూమి అధికమైన వర్షపాతమును పొందుచున్నది. గాలిలో అధికమైన తేమ యుండిన మాత్రమే వర్షపాతము ఏర్పడును. వర్షపు బిందువుల వ్యాసము 5 మిల్లీ మీటర్లకు అధికంగా కనబడును.

మంచుతో కూడిన వర్షం (Sleet)

సంపూర్ణముగానో లేక విభాగముగానో పారదర్శక గుణముతో కూడిన మిక్కిలి చిన్న మంచు గుళికలతో (Pellets) కూడిన వర్షపాతమునే మంచుతో కూడిన వర్షము అని పిలువబడుచున్నది.

9th_Geography_Telugu_Unit 3.indd 201 16-08-2019 16:09:15

మంచు (లేక)హిమము (Snow)

కరిగెడు స్థితికి తక్కువగా నీరు ఘనీభవనము చెందినపుడు మంచు కురియుట ఏర్పడుచున్నది. విభాగముగానో, సంపూర్ణముగానో ఆపారదర్శక గుణముతో కనబడు మంచు బిందువుల స్ఫటికములను మంచు (లేక) హిమము అని పిలుస్తారు. ఈ మంచు గడ్డలు ఒకటితో ఒకటి ఢీకొని మంచు తునకలుగా (Snowflakes) రూపొందుచున్నది.

వడగండ్ల వర్షం (Hail)

పిడుగులతో కూడిన తుఫాను మరియు వర్షముతో కూడిన తుఫాను రూపొందినపుడు 2 సెం.మీల కంటే అధిక వ్యాసము గల మంచుగడ్డలే వడగండ్ల వర్షం (Hail) అని పిలువబడుచున్నది. ఇది ఘనస్థితిలో కనబడు వర్షపాతమగును. ఈ వర్షము కురియునపుడు చిన్న రాళ్ళులాంటి మంచు గడ్డలు పడుచున్నది. ఇది వడగండ్లు (hailstones) అనియు పిలువబడుచున్నది. ఇది పాడిపంటలను మానవ ప్రాణాలను బాధించు గుణాన్ని కల్గినదియగును.

సమాచార ఫలకము

వడగండ్ల వర్షము వాతావరణ ప్రక్రియలలో మిక్కిలి భీకరమైనదియగును. అధికమైన చెట్లు, వృక్షములు, పంటలు, జంతువులు మరియు మనుష్యుల ప్రాణములను తీయునట్టి ఒక విధ్వంసకర వాతావరణ దృగ్విషయం

3.6 వర్షపాతము (Rainfall)

అవపాతం యొక్క అతిప్రాముఖ్యమైన రకము వర్షపాతము అగును. ఆర్ద్రత కలిగిన దట్టమైన గాలి పైకి ఆరోహించబడి మేఘాలుగా తయారైన తర్వాత నీటి బిందువులుగా భూమిని వచ్చిచేరుచున్నది.

- సంవహన వర్షపాతము (Convectional Rainfall)
- తుఫాను వర్షపాతము (Cyclonic Rainfall (or) Frontal Rain fall)
- పర్వతీయ వర్షపాతము (Orographic Rainfall)

మొదలగునవి వర్షపాతము యొక్క మూడు రకాలు అగును.

1. సంవహన వర్షపాతము (లేదా) 4 గంటల వర్షపాతం

పగటి పూటలో సూర్య కిరణాలు భూఉపరితలాన్ని వేడిచేయును. భూమి ఉపరితలము పైన గల గాలి వేడిమి పొందుట వలన వ్యాకోచము చెంది పైకివెళ్ళుచున్నది. పైకి వెళ్ళినగాలి చల్లదనము పొంది, మేఘములు ఘనీభవించి వర్షముగా కురియుట సంవహన వర్షపాతము అనబడుచున్నది. ఇది భూమధ్యరేఖ ప్రాంతములలో సంధ్యాసమయములో తరచుగా కురియుచున్నది. ఇంకను ఉష్ణమండలము, ఉప-ఉష్ణ మండలము మరియు మిత ఉష్ణ మండలములలో వేసవి కాలములో ఈ విధమైన వర్షము కురియుచున్నది.



2. తుఫాను వర్షపాతము (లేక) వాతాగ్రవర్షపాతము



దట్టమైన గాలి సమూహములు ఏకీభవించబడి తర్వాత పైదిశకు వెళ్ళి ఉష్ణోగ్రత మారని స్థితి వలన చల్లబడి కురియు వర్షాన్ని తుఫాను వర్షపాతం అంటారు.

అధిక ఉష్ణ మరియు మిత ఉష్ణ మండలములలో

9th_Geography_Telugu_Unit 3.indd 202 16-08-2019 16:09:17

తుఫాను వర్షపాతము కురియును. ఉష్ణగాలియును, చల్లని గాలియును సంధించు సరిహద్దులో నీటియావిరి ఘనీభవించి వర్షపాతమును ఇచ్చుచున్నది. దీనినే వాతాగ్ర వర్షపాతము (Frontal Rain fall) అనబడుచున్నది.

3. పర్వతీయ వర్షపాతము (లేదా) ఉపశమన వర్షపాతం

పర్వత అవరోధ వర్షాన్ని ఉపశమన వర్షం అని కూడా అంటారు. అధిక చెమ్మదనముగా వీచెడి గాలి పర్వత పంక్తులతో అడ్డగించబడి పై వైపునకు వీచును. ఈ విధంగా లేచిన గాలి తర్వాత చల్లబడి ఘనీభవించి వర్షపాతముగా కురుయుచున్నది. ఈ వర్షపాతము పర్వతీయ వర్షపాతము అని పిలువబడుచున్నది.



గాలి వీచెడి దిశవైపు గల పర్వత పంక్తులు 'పవనాభిముఖ ప్రదేశం' (Wind ward) అనబడుచున్నది. ఈ ప్రాంతం అధిక వర్షపాతమును పొందుచున్నది. గాలి వీచెడి దిశకు వ్యతిరేక దిశలో గల పర్వత పంక్తులను ప్రాంతం ప్రదేశం ఢీకొనని వైపు (Lee ward side) అనబడుచున్నది. ఈ పవనపరాన్ముఖ ప్రదేశం చాలా తక్కువ మోతాదు వర్షాన్ని పొందుచున్నది. ఇది 'వర్షపు అవరోధ ప్రదేశము' అనియు పిలువబడుచున్నది.

మీకు తెలుసా?

భారతదేశములో అధిక వర్షాన్ని పొందెడి స్థలము మౌసిండ్రామ్ (Mousindram). ఇది పూర్వాంచల్ పర్వతము యొక్క పవనాభిముఖ ప్రదేశం వైపు అమరియున్నది. కాని ఈ పర్వతం యొక్క పవనపరాన్ముఖ ప్రదేశం వైపు అమరియున్న 'షిల్లాంగ్' మిక్కిలి తక్కువ వర్షమును పొందుచున్నది. ఇదే విధముగా ముంబై, పూనాలు అమరియున్నవి.

3.7 ఆర్ద్రత (Humidity)

వాతావరణమండలములో వాతావరణమును, శీతోష్ణస్థితిని బాధించు ఒక ప్రాముఖ్యమైన కారకము ఆర్ద్రత. వాతావరణమండలములో గల నీటియావిరి మోతాదునే 'ఆర్ద్రత' అంటారు. వాతావరణమండలములో నీటియావిరి కొలత హెచ్చినచో ఆర్ద్రత కొలత హెచ్చును. వాతావరణ మండలములో గల మొత్తం నీటియావిరి కొలత 'సంపూర్ణ ఆర్ద్రత' (absolute humidity) అనబడుచున్నది. వాతావరణ మండలములో గల ఆర్ద్రత కొలతకు, సంపూర్ణ ఆర్ద్రతకు మధ్య గల నిష్పత్తియే "సాపేక్ష ఆర్ద్రత" (Relative humidity) అనబడును.

వేడిగాలి, చల్లని గాలి కంటెను అధికమైన ఆర్ద్రత గుణాన్ని కలిగినదియగును. సాపేక్ష ఆర్ద్రత చలిగాలిలో ఎక్కువగాను, వేడిగాలిలో తక్కువగాను వుండును.

మీకు తెలుసా?

గాలిలోని ఆర్ద్రత నూరు శాతముగా యుండునపుడు గాలి సంతృప్తస్థితిని పొందుచున్నది. ఈ స్థితియందు గాలి నీటియావిరిని పీల్చుకొనదు.

ఈ విధమైన తడిస్థితి లేక హిమబిందువు (Dew point) అనబడుచున్నది.

ఆర్ద్రతను కొలుచుటకు ఆర్ద్రతామాపకం (Hygrometer) లేక తడి, పొడి శంఖాకార ఉష్ణమానిని (Wet and dry bulb) ఉపయోగింతురు.

సంపూర్ణ ఆర్ద్రత అనునది ఒక్కొక్క ఘనమీటరు గాలిలో ఎన్ని గ్రాముల నీటియావిరి కలదు అనునదియగును. ఆర్ద్రత శాతములో లెక్కింపబడుచున్నది.

సారాంశము

- భూమి చుట్టూ వాయువులతో నిండియున్న పలుచనైన పొరలనే వాతావరణమండలము అందురు.
- నైట్రోజన్ (78%) మరియు ఆక్సిజన్ (21%) మొదలగునవి వాతావరణ మండలములో ఆవరించియున్న ప్రాముఖ్యమైన వాయువులు అగును.

9th_Geography_Telugu_Unit 3.indd 203 16-08-2019 16:09:21

- వాతావరణ మండలము ట్రోపో ఆవరణము, స్ట్రాటో ఆవరణము, మీసో ఆవరణము, థర్మో ఆవరణము మరియు ఎక్సో ఆవరణము అను ఐదు ఆవరణములుగా అమరియున్నది.
- ఉష్ణవాహకత్వము వలన వాతావరణ మండలము వేడిని పొందుచున్నది.
- వాయువుల యొక్క సమాంతరచలనమే గాలి అనబడును.
- గాలి సాధారణముగా అధికపీడన మండలముల నుండి అల్పపీడన మండలముల వైపు వీచును.
- గాలులు నాలుగు రకాలు అవి: గ్రహాంతర గాలులు, ఆవర్తన గాలులు, అస్థిర గాలులు మరియు స్థానిక గాలులు మొదలగునవి.
- అల్పపీడన ప్రాంతమును ఆవరించి అధిక పీడన గాలి చుట్టి వచ్చు విధము తుఫానులు (Cyclone) అని పిలువబడుచున్నది.
- అధిక పీడన ప్రాంతము చుట్టూ అధిక పీడనం ఆవరించుట వలన తుఫానులు రూపొందును.
- కంటికి కనబడు ఘనీభవించిన నీటియావిరి గాలిలో తేలుటయే మేఘములు అనబడును.
- సమస్త పాతములు (కురియుట) మేఘాల నుండి ఏర్పడుచున్నది.
- ఎత్తును ఆధారముగా కలిగి మేఘాలు ఊర్ధ్వమేఘాలు, మధ్య మేఘాలు, అధోమేఘాలు అని మూడు రకాలుగా విభజింపబడియున్నది.
- తుంపరలు, వర్షపాతము, మంచు, హిమ వర్షం, వడగండ్ల వర్షము మొదలగునవి అవపాతములో గల రకాలు.

మూల్యాంకనము

BJRZ2

I.సరియైన జవాబును ఎన్నుకొనుము

1. జీవించుటకు అత్యవసరమైన వాయువు
   అ) హీలియం ఆ) కార్బన్-డై-ఆక్సైడ్
   ఇ) ఆక్సిజన్ ఈ) మీథేన్

2. వాతావరణ మండలములో చాలా దిగువన గల ఆవరణము _____ అగును.
   అ) ట్రోపో ఆవరణము ఆ) స్ట్రాటో ఆవరణము
   ఇ) మీసో ఆవరణము ఈ) ఎక్సో ఆవరణము

3. _____ రేడియో తరంగాలను పరావర్తనము చెందించునది.
   అ) ఎక్సో ఆవరణము ఆ) అయనో ఆవరణము
   ఇ) మీసో ఆవరణము ఈ) స్ట్రాటో ఆవరణము

4. భూమి ఉపరితలము పైన ఆవరించియున్న ఉష్ణోగ్రత యొక్క సరాసరి కొలత _____
   అ) 12^0 C ఆ) 13^0 C
   ఇ) 14^0 C ఈ) 15^0 C

5. నీరు వాయుస్థితి నుండి ద్రవ స్థితికి మార్పుచెందు కృత్యము _____ అని పిలువబడుచున్నది.
   అ) అవపాతము ఆ) భాష్పీభవనము
   ఇ) నీటియావిరి ఈ) ఘనీభవనము

6. భూమి యొక్క ప్రాముఖ్యమైన శక్తికి మూలాధారము _____
   అ) సూర్యుడు ఆ) చంద్రుడు
   ఇ) నక్షత్రాలు ఈ) మేఘాలు

7. అన్నీ రకాల మేఘాలు _____ లో కనబడును.
   అ) ట్రోపో ఆవరణము ఆ) అయనో ఆవరణము
   ఇ) మీసో ఆవరణము ఈ) ఎక్సో ఆవరణము

8. గొర్రెల మేఘాలు _____ అని పిలువబడుచున్నది.
   అ) మధ్య అంతస్థు మేఘాల సమూహం
   ఆ) మధ్య అంతస్థు దట్టమైన మేఘాలు
   ఇ) దట్టమైన కారు మేఘాలు
   ఈ) ఉపాంగ మేఘాలు

9th_Geography_Telugu_Unit 3.indd 204 16-08-2019 16:09:21

9. ఋతుపవనములు అనునది _____.

అ) ప్రబలమైన గాలులు ఆ) ఆవర్తన గాలులు

ఇ) స్థానిక గాలులు ఈ) పైన ఏదియును కాదు

10. హిమము, మంచు స్ఫటికములుగా యుండుటను _____ అని పిలువబడుచున్నది.

అ) కప్పబడిన మంచు ఈ) పొగమంచు

ఇ) మంచురేణువులు ఈ) మంచు వర్షము

11. _____ "తుఫాను కన్నులు" అని పిలువబడుచున్నది.

అ) పీడనము ఆ) గాలి

ఇ) తుఫాను ఈ) మంచు

12. వాయువుల యొక్క లంబ చలనాన్ని _____ అని అంటారు.

అ) గాలి ఆ) తుఫాను

ఇ) గాలిప్రవాహము d) చలనము

II. జతపరచుము.

1.	వాతావరణ శాస్త్రము	గాలి వేగము
2.	శీతోష్ణస్థితి శాస్త్రము	గాలి దిశ
3.	గాలి వేగమాని	ఉపాంగ మేఘాలు
4.	గాలి దిక్సూచి	శీతోష్ణస్థితి గూర్చి చదువుట
5.	ఆడ గుఱ్ఱపు తోక	వాతావరణము గూర్చి చదువుట
6.	పవనాభిముఖ ప్రదేశం	ఆస్ట్రేలియా
7.	విల్లి, విల్లి	వర్ష అవరోధ ప్రాంతము

III. క్లుప్తముగా జవాబులిమ్ము.

1. వాతావరణ మండలము – నిర్వచింపుము.
2. వాతావరణ మండల ఆవరణములను వ్రాయుము.
3. శీతోష్ణస్థితిని భాదించు కారకములు ఏవి?
4. ఉష్ణ విలోమ మార్పు – సూచనలు వ్రాయుము.
5. వాతావరణ మండలాన్ని వేడిచేయునట్టి ప్రక్రియలను వివరింపుము.
6. భూమిపై గ్రహాంతర గాలుల నిర్మాణమును వివరింపుము.
7. నిర్వచింపుము.
   a) వ్యాపారగాలులు b) గర్జించు నలభైలు
8. మేఘాలు ఏవిధంగా ఏర్పడుచున్నది?
9. వర్షపాతముల రకాలు ఏవి?
10. అవపాతము అనగానేమి? వాటి రకములేవి?
11. నిర్వచింపుము.
    అ) తుంపరలు ఆ) వర్షము
    ఇ) హిమము ఈ) మంచుకురియుట
    ఉ) ఉష్ణము
12. తుఫానులను వర్గీకరించుము.

IV. వ్యత్యాసాలను తెల్పుము.

1. వాతావరణము మరియు శీతోష్ణస్థితి
2. పవనాభిముఖ ప్రదేశం మరియు పవన పరాన్ముఖ ప్రదేశం
3. నేలగాలి మరియు సముద్రపుగాలి
4. ఉష్ణతుఫానులు మరియు మిత ఉష్ణ తుఫానులు

V. కారణమును తెలుపుము.

1. తుఫానులు అధిక ప్రాణ నష్టాన్ని, వస్తు నష్టాన్ని ఏర్పరచుచున్నది.
2. మేఘముతో కప్పబడి యుండు రోజుల కంటే మేఘము లేని రోజులు వేడిగా యుండును.
3. అధిక మంచుతో కప్పబడిన రోజులు రాకపోకలకు ఆటంకముగా యున్నది.
4. ఉష్ణ చలన వర్షము 4 గంటల వర్షము అని పిలువబడుచున్నది.
5. ధృవ తూర్పుగాలులు మిక్కిలి చల్లదనముగాను, పొడిగాను కనబడుచున్నది. ఎందులకు?

VI. ఒక పేరాలో జవాబులిమ్ము.

1. వాతావరణ మండలము యొక్క నిర్మాణమును గూర్చి వ్రాయుము?
2. గ్రహాంతర గాలుల యొక్క రకములను వివరింపుము.
3. మేఘముల రకాలను వివరింపుము

9th_Geography_Telugu_Unit 3.indd 205 16-08-2019 16:09:21

4. తుఫానులు ఏవిధంగా ఏర్పడుచున్నది? దాని రకాలను వివరింపుము.
5. అవపాతము యొక్క రకములను వివరింపుము.

VII. కృత్యములు

1. వాతావరణ మండలములో గల పొరలలో ఆవరించియుండు మేఘముల చిత్రమును గీయుము.
2. మేఘములు మరియు వర్షమునకు సంబంధము గల సామెతలను సేకరించుము.
3. 'మేఘములు' మరియు 'వర్షము' గూర్చి ఒక కవిత్వం వ్రాయుము.
4. మీ ప్రాంతములో ఒక వారం కాలానికి ఆకాశంలో గల మేఘముల యొక్క ఆకారములు మరియు రంగులను పరిశీలించి సమాచార జాబితాను తయారు చేయుము.
5. వర్షమాపని, గాలి దిక్సూచి క్రియాత్మక నమూనాలను తయారుచేయుము
6. బారు రేఖాచిత్రములను గీయుము

   అ) కన్యాకుమారి, కొత్తఢిల్లీ, అలహాబాద్ మరియు ఇట్టానగర్ ప్రాంతముల యొక్క ఒక రోజు ఉష్ణోగ్రత కొలతను సేకరించుము.

   ఆ) జైసల్మర్ (రాజస్థాన్), మౌసింరామ్ (మేఘాలయ), నాగపట్నం, కోయంబత్తూర్ మొదలైన వాటి యొక్క ఒక రోజు వర్షపాతము కొలతల దత్తాంశమును సేకరించుము.
7. వాతావరణ శాస్త్ర వేత్తగా వికసించుము.

   ఒక వారం కాలములో మీ ప్రాంతంలో ఏర్పడు వాతావరణ ప్రక్రియలను నమోదు చేయుము.



అంతర్జాల కృత్యము

హిమనీనదము కరుగుస్థానము

హిమనీనదము కరుగుట వలన ఏర్పడు భూ స్వరూపాలను గూర్చి తెలుసుకొందమా!



సోపానములు:

మెట్టు 1: ఇవ్వబడిన URL గుర్తులను ఉపయోగించి 'Glaciers flash file' ను డౌన్లోడ్ చేయుము.

మెట్టు 2: 'Glacier type' ని ఎన్నుకొని బాణపు గుర్తు మూలంగా హిమనీనదము ఏర్పరచు భూ స్వరూపాలను తెలుసుకొనుము.

మెట్టు 3: 'Anatomy of Glaciers' ని ఎన్నుకొని హిమనీనదము అనిమేషన్‌ను పరిశీలించుము.

మెట్టు 4: 'Glacier Erosion' మరియు 'Move Glacier' బటన్‌ను ఉపయోగించి హిమనీనదము కరుగుట వలన ఏర్పడు భూమి కోతను తెలుసుకొందుము.

Website URL:

https://ees.as.uky.edu/sites/default/files/elearning/module13swf.swf

EBN00

9th_Geography_Telugu_Unit 3.indd 206 16-08-2019 16:09:22

అధ్యాయము
4

జలావరణము

అభ్యసన లక్ష్యాలు:

- నీటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం
- మంచినీరు గురించి తెలుసుకోవడం.
- సముద్ర గర్భంలోని నేల భాగాన్ని గురించి తెలుసుకోవడం.
- మహాసముద్రపు నీటి చలనాన్ని గుర్తించడం.
- సముద్ర వనరులు మరియు వాటిని పరిరక్షించాల్సిన ఆవశ్యకతను అర్థంచేసుకోవడం.

6Y9C5

పరిచయం

శిలావరణం, వాతావరణం, జలావరణం, మరియు జీవావరణం మొదలైన నాలుగు ఆవరణ వ్యవస్థలు కలిగి ఉన్నదే మన భూగోళం. శిలావరణం, వాతావరణం గురించి మనం ముందే తెలుసుకున్నాం. ఈ అధ్యాయములో జలావరణం, మరియు జీవావరణాన్ని గురించి తెలుసుకుందాం.

4.1 జలావరణం

సహజ వనరులలో అత్యంత ముఖ్యమైనది, ఆవశ్యకమైనది నీరు. భూగోళం మీద కావలసినంత నీటివనరులు ఉండడం వల్ల దీనిని 'జలగ్రహం' గాను, ప్రత్యేకమైన గ్రహంగాను పిలుస్తారు. భూమి మీద ఉన్న నీరు పలు స్థితులను కలిగిఉంది. వాటిలో 97 శాతం నీరు మహాసముద్రాలలోను, 3శాతం నీరు హిమానినదులు, మంచు కొండలు, భూగర్భజలం, నదులు, సరస్సులు, తటాకములు, మరియు ఆవిరిరూపంలోను ఉన్నది.



భూమిపై ఆవరించియున్న నీటి వనరులు

4.2 జలచక్రం

భూమియందలినీరునిలకడైనదికాదు. నిరంతరం చలించు చుండును. ఈ విధంగా భూమిపైనున్న నీరు పునరావృతమవుతూ పైకి,కిందికి చలించుచుండుటనే జలచక్రం అందురు.

ZPQGR

జలచక్రం నందు బాష్పీభవనం, ద్రవీభవనం మరియు వర్షపాతం అను మూడు ప్రధాన ప్రక్రియలు కలవు. నీరు తనస్థితులను మార్చుకొంటూనే ఉంటుంది. (ఉదా: మంచుగడ్డ / నీరు / నీటి ఆవిరి) ఈ ప్రక్రియ క్షణంలో సంభవించవచ్చు లేదా కొన్ని మిలియన్ సంవత్సరాలు పట్టవచ్చు.

భూమి మీద కనిపించే నీటి వనరులను మంచి నీరు మరియు ఉప్పనీరుగాను పేర్కొనవచ్చు.

4.3 మంచి నీరు

వర్షపునీరు పరిశుభ్రమైన నీరు. ఎందుకంటే దీనిలో సముద్రపు నీటికంటే ఉప్పుశాతం చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది తాగడానికి అనుకూలమైనది. మంచి నీటిలో చాలా భాగం పర్వతాల మీద కప్పబడిన మంచుగడ్డలరూపంలోనూ, హిమానినదులుగాను ఉన్నది. సుమారు 1 శాతం మాత్రమే నదులు, నీటిప్రవాహాలు సరస్సులు మరియు తటాకాలుగాను ఉన్నది. భూమిఉపరితల నీరు భూమిపొరలు మరియు రాతిపొరల

9th_Geography_Telugu_Unit 4.indd 207 16-08-2019 16:09:29

ద్వారా ఇంకి భూఅడుగు భాగంలో చేరుతుంది. దీనినే భూగర్భ జలం అందురు.



జలచక్రం

సమాచారదీపిక

'వెయ్యి సరస్సుల భూమి' అని ఫిన్లాండ్‌దేశం ను పిలుస్తారు. ఆ దేశంలో 1,87,888 సరస్సులు గలవు.

మీకు తెలుసా?

భూమిలోపల ఉన్న నీటి యొక్క ఉపరితల వ్యాప్తిని నీటి మట్టం అంటారు.

భూపొరలు, రాతిపొరలు ద్వారా నీరు భూగర్భ పొరలలో గ్రహించబడి నిల్వ ఉంచబడుటను జలమయ శిలాస్తరం (Aquifer) అంటారు.

4.4 మహాసముద్రాలు

ఖండాలు మరియు సముద్రాలు భూమియొక్క ఉత్తర మరియు దక్షిణార్ధ గోళంలో సమరీతిగా ఏర్పడలేదు. ఉత్తరార్ధ గోళంలో 61% నేల, దక్షిణార్ధ గోళంలో 81% నీటిని కలిగిఉండేవి. ఇలా నేల మరియు నీరు ఆధారంగా ఉత్తరార్ధగోళం భూఅర్ధగోళంగాను, దక్షిణార్ధగోళం జలఅర్ధగోళంగాను పిలవబడెను.



నేల మరియు నీటి అర్ధగోళములు

మీ ఆలోచనకు:

- భూమి 71శాతం నీటిచే ఆవరించబడి ఉన్ననూ మనకు ఉపయోగపడే నీరు అతి తక్కువగా లభిస్తోంది. ఎందుకు?
- మహాసముద్రాలు ఉప్పునీటిచే ఆవరింపబడి ఉన్నాయి. ఎందుకు?

అధిక పరిమాణంలో ఆహారం, ఖనిజవనరులు మహాసముద్రాలలో లభిస్తుండడం వలన వీటిని భూమియొక్క 'వనరుల భాండాగారము' అని పిలుస్తారు.

మీకు తెలుసా?

సిల్వియా ఎర్లీ అను అమెరికా దేశపు ప్రసిద్ధ సముద్ర పరిశోధనా నిపుణురాలు. ఈమె పరిశోధనలకు గుర్తింపుగా 'ది టైమ్స్' పత్రిక 'భూగ్రహ నాయకి' ప్రశస్తిని బహూకరించింది.

జాక్వెస్-యువెస్ కాస్టోవ్ (1910–1997) అనే ఫ్రెంచి సముద్ర పరిశోధకుడు, సముద్ర గర్భంలో పరిశోధనలు చేసి చాలా విషయాలు కనుగొన్నాడు. ఈయన ఫ్రాన్స్ నావికా దళం సమాచార విభాగంలో పనిచేసే కాలంలో షాంగాయ్, జపాన్ (1935–1938) మరియు రష్యా (1939) మొదలైన దేశాలకు ముఖ్యమైన పనులకోసం పంపబడ్డాడు.

ఈయన పొందిన సన్మానాలు:

- క్రాస్ ఆఫ్ వార్ **1939–1945 (1945)**
- అమెరికా ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్ **(1985)**

4.4.1 మహా సముద్ర భూతల స్వరూపం

సముద్ర అడుగు భాగంలో పలురకాల భూస్వరూపాలను చూడవచ్చును.

అ ఖండతీరపు అంచు
ఆ ఖండతీరపు వాలు
ఇ ఖండతీరపు మిట్ట
ఈ మహాసముద్ర మైదానం లేక అబిసల్‌మైదానం
ఉ సాగర అగాథాలు
ఊ సాగర పర్వతాలు

అ) ఖండతీరపు అంచు

భూమి నుంచి సముద్రంలోకి వాలియున్న లోతు లేని చదునైన

9th_Geography_Telugu_Unit 4.indd 208 16-08-2019 16:09:30

భాగమునే ఖండతీరపు అంచు అందురు.దాదాపు ఇది ఏకరీతి చదునైన భూస్వరూపము.



హిప్సో మెట్రిక్ వలయం అనేది భూభాగం, సముద్ర తలాలలో ఒక నిర్జీవ ప్రాంతము యొక్క ఎత్తును తెలిపే రేఖా చిత్రం హిప్సో అనే గ్రీకు పదానికి 'ఎత్తు' అని అర్థం.

ఖండతీరపు అంచు చాలా ముఖ్యమైన భూస్వరూపము అందుకు గల కారణాలను చూద్దాం:

- ఖండతీరపు అంచు తక్కువలోతును కలిగి ఉండడంవల్ల సూర్యరశ్మి ప్రసరణ జరుగుతుంది. కాబట్టి నాచు,పాచి మొదలైన సముద్ర వృక్ష సంబంధ జాతులు వృద్ధి చెందుతుంది. వీటిని ఆహారంగా స్వీకరించి మత్స్య సంపద వృద్ధి చెందుతుంది. ఉదా: న్యూపౌండ్ లాండ్ సందలి 'గ్రాండ్ బాంక్'
- ఖండ తీరపు అంచులయందు అత్యధిక ఖనిజ సంపద కలదు మరియు లోహముడిచమురు కూడాలభ్యమౌతుంది. బోరుబావులను నిర్మించి ముడిచమురును వెలికి తీస్తారు. ఉదా: 'ముంబై హై' (అరేబియా సముద్రం)

భూ అనుసంధానం:

ONGC: చమురు మరియు సహజ వాయువుల సంస్థ, భారతదేశంలో చమురు మరియు సహజవాయువుల పశ్చిమ పరిశోధన ఉత్పత్తి రంగంలో ఉన్న అతి పెద్ద సంస్థ పశ్చమ ముంబై హై' ప్రాంతంలో 20 మిలియన్ల టన్నుల చమురు మరియు సహజ వాయు నిక్షేపాలు ఉన్నట్లు తెలుసుకున్నారు.



ఆ) ఖండతీరపు వాలు:

ఖండతీరపు అంచు నుంచి నిటారుగా సముద్రం లోపలికి వాలియున్న భాగమును ఖండతీరపు వాలు అంటారు. ఇది ఖండం యొక్క ఉపరితలానికి, సముద్ర భూతలానికి మధ్యహద్దుగా ఉంటుంది. ఇది వాలి ఉండడం వలన ఎలాంటి అవక్షేపమునూ నిల్వయుంచుకోదు. దీని ప్రత్యేకత ఏమంటే సముద్రఅగాధాలు ఇందు కనిపించును. సూర్యరశ్మి అతి తక్కువగా ప్రసరించడం వల్ల ఉష్ణోగ్రత కూడా తక్కువగా ఉంటుంది. సముద్ర ప్రాణుల అభివృద్ధి కూడా తక్కువగా ఉంటుంది.

ఇ) ఖండతీరపు మేట:

ఇది ఖండతీరపు వాలు దిగువ భాగంలో కొంత ఎత్తుగాఉండి

మహాసముద్ర భూతల స్వరూపాలు



9th_Geography_Telugu_Unit 4.indd 209 16-08-2019 16:09:32

అవక్షేప పూరితమై ఉంటుంది. ఇది ఖండతీరపు వాలుకు, సాగర భూతల మైదానానికి మధ్యలో ఉంటుంది.భూమి పై భాగంలో కన్పించే ఒండ్రుమట్టి అవక్షేపములు ఇందు కన్పించును.

ఈ) మహాసముద్రమైదానం:

మహాసముద్రమైదానం లేక అబిసల్ మైదానాలు అనేవి సముద్రపు నేలలో లోపలివైపుగా వ్యాపించిన మైదానాలు. ఇవి ఖండతీరపు మిట్ట నుంచి మహా సముద్ర మధ్యపర్వతాలు వరకు వ్యాపించి ఉంటాయి. ఇవి అత్యంత చదునుగా నునుపుగా ఉండే మైదానాలు. ఇవి నదులనుంచి తీసుకురాబడిన ఒండ్రుమన్ను/ఇసుక/బంకమన్ను మొదలగు మందమైన అవక్షేపముల పొరతో కూడినవి. అబిసల్ కొండలు, సముద్రపర్వతాలు,పగడపు బండలు,దీవులు మొదలైనవి ఈ సముద్రమైదానాల్లో ఉండే ప్రత్యేకమైన భూస్వరూపాలు.

మీకు తెలుసా?

అట్లాంటిక్ మరియు హిందూ మహాసముద్రాలలో కనిపించే భూతల మైదానాలు, పసిఫిక్ మహాసముద్రంలోని మైదానాల కంటే చాలా విస్తీర్ణంగా ఉంటాయి. ప్రపంచంలోని అతి పెద్దనదులు అమెజాన్, బ్రహ్మపుత్ర, గంగా వంటివి తమ నిక్షేపాలను మహాసముద్రాలలో నిక్షేపించుటయే దీనికి ప్రధాన కారణం.

ఉ) సముద్ర అగాధాలు:

మహాసముద్రాలలో మిక్కిలి లోతైన భాగము అగాధం అవుతుంది. ఇవి సముద్రలోపలి భాగంలో 7శాతం ఆక్రమించి ఉంటాయి.అగాధపు ఉష్ణోగ్రత సాధారణ సముద్ర ఉష్ణోగ్రత కంటే కొంచెం తక్కువగా ఉంటుంది. చాలావరకు అగాధాలు 'V' ఆకారంలో ఉంటాయి. భారీ భూకంపాల యొక్క కేంద్ర స్థానం దాదాపు ఈ అగాధాల్లోనే ఉంటుంది.

మీకు తెలుసా?

ప్రపంచంలో మిక్కిలి లోతైన సముద్ర అగాధం, "డ్రాగన్‌హోల్" దక్షిణ చైనా సముద్రంలో ఉంది. దీనిని స్థానిక మత్స్యకారులు 'దక్షిణ చైనాసముద్రపుకన్ను' అని పిలుస్తారు.



ఊ) మహాసముద్ర పర్వతాలు:

మహాసముద్రాలలో వరుసగా ఉన్న పర్వత శ్రేణులను 'సముద్రపాద పర్వతశ్రేణి' అనవచ్చు. ఇవి రెండు భూఫలకాల వేరుపడిన చలనాల మూలంగా యువబాసాల్ట్ రాళ్ళతో రూపొందినవి.

భూమి నైసర్గిక స్వరూపాల్లో ఈ పర్వతశ్రేణులు విస్తీర్ణత పరంగా విభిన్నంగా కనిపిస్తాయి. మధ్య అట్లాంటిక్ పర్వతశ్రేణి, తూర్పు పసిఫిక్ పర్వతశ్రేణులు ఈ రకానికి చెందినవి.

మీకు తెలుసా?

ఫాథమ్స్ ⇨ సముద్రం యొక్క లోతును కొలిచే కొలత.
ఐసోబాత్ (సమలోతు రేఖ): ⇨ సమాన లోతులో ఉన్న సముద్రపు నేలను సూచించే బిందువులను కలిపే ఊహారేఖ.
ఐసోహెలైన్(సమ లవణీయత రేఖ): ⇨ సమమైన లవణీయత ఉన్న ప్రాంతాలను కలిపే ఊహారేఖ.



మధ్య అట్లాంటిక్ పర్వతశ్రేణి

4.4.2 సముద్ర నీటి చలనాలు లేక ప్రవాహాలు

సముద్రపు నీరు చలన రూపంలోనే ఉంటుంది. ఉష్ణోగ్రత, లవణీయత, సాంద్రత, సూర్య-చంద్రుల ఆకర్షణ బలాలు మరియు గాలి మొదలైన అంశాలు ఈ చలనాలను సమాంతర మరియు లంబ చలనాలుగా ప్రవహించడానికి కారణమవుతాయి. అలలు, సముద్ర ప్రవాహాలు సమాంతర

9th_Geography_Telugu_Unit 4.indd 210 16-08-2019 16:09:32

చలనాన్ని, సముద్ర పోటుపాటులు లంబచలనాన్ని కలిగి ఉంటాయి.

(అ) అలలు

సముద్ర నీటి చలనాలలో అలలు చాలా బలమైన చలనాలుగా చెప్పబడుతాయి. గాలి సముద్ర ఉపరితలం మీద వీచినపుడు చిన్నచిన్న అలలు ఎర్పడుతాయి. గాలివేగం,వీచేకాలం మరియు దాని దిశను ఆధారంగా చేసుకొంటే అలల యొక్క తీవ్రత మరియు ఎత్తు మనకు తెలుస్తుంది. కొన్ని సందర్భాలలో సముద్ర అడుగు భాగంలో సంభవించే భూకంపాలు మూలంగా కూడా అలలు ఎర్పడతాయి. ఇలాంటివి అధిక వినాశనాన్ని సృష్టించే రాక్షస అలలు.

మీకు తెలుసా?

అలలు లేచి పడేటప్పుడు టర్బైనుల మూలంగా విద్యుత్ శక్తి ఉత్పత్తి చేయబడుతుంది. మనదేశంలో ఇలాంటి విద్యుత్ నిలయాలు కేరళలోని 'విళింజమ్' మరియు అండమాన్ నికోబార్ దీవుల్లో కలవు.

ఆ. పోటు,పాటులు (వేలా తరంగాలు)

సూర్యుడు మరియు చంద్రుని గురుత్వాకర్షణ శక్తి మూలంగా ఒక నిర్ణీత సమయంలో సముద్రపు నీరు పెరుగుటను, తరుగుటను 'పోటుపాటులు' అంటారు. ఇందులో సముద్ర నీటిమట్టం పెరుగుటను 'పోటు' అనియు, తగ్గుటను 'పాటు' అని చెప్పవచ్చు. ఇవి కొన్ని గంటలలో కూడా సంభవించవచ్చు.

వేలా తరంగాల రకాలు



సూర్య-చంద్రుల గురుత్వాకర్షణ శక్తి వల్ల సముద్ర మరియు నీటి ఉపరితల భాగంలో బలమైన అలలు ఎర్పడతాయి లేదా వెనక్కి లాగబడతాయి. .ఇవి రెండు రకాలుగా సంభవిస్తాయి. పర్వవేలా తరంగాలు బలంగా ముందుకు చొచ్చుకువచ్చేవి. లఘువేలా తరంగాలు వెనక్కి లాగబడేవి. సూర్యుడు, చంద్రుడు సరళకోణంలో ఉండునపుడు, వాటి గురుత్వబలాలు పరస్పరం ఒకదానిపై మరొకటి పనిచేయుట వలన 'లఘువేలా తరంగం' ఏర్పడును. ఇది రెండు పర్వవేలా తరంగాల మధ్య రూపొందును. ఉదా॥ ఒక నెలలో అమావాస్య చంద్రుడు, పున్నమి చంద్రుడు రూపొందుతారు కదా!

మీకు తెలుసా?



భారతదేశంలో కాంబే,కచ్ గల్ఫ్‌ప్రాంతాల్లో మరియు బెంగాల్ సుందరవనాల ప్రాంతంలో తరంగశక్తి ఉత్పత్తికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మీకు తెలుసా? మహాసముద్రాలు సరిహద్దులు

మహాసముద్రాలు సరిహద్దులుగా దేశాలు వాటి సముద్ర సరిహద్దును ఆధార రేఖ నుండి 12 నాటికల్ మైళ్లుగా నిర్ణయిస్తారు. 2013-లో సముద్ర చట్టాలపై జరిగిన మహానాడులో ఐక్యరాజ్య సమితి ఒకొక్క దేశానికి సముద్ర హద్దును నిర్ణయించింది. దీని ప్రకారం జోర్డాన్ మరియు పాలవ్ దేశాలకు 3 నాటికల్ మైళ్లు; బెనిన్, కాంగోరి పబ్లిక్, ఎల్ సాల్వడార్,పెరు మరియు సోమాలియా దేశాలకు 200 నాటికల్ మైళ్లు హద్దులుగా నిర్ణయించారు.

ఇ) మహాసముద్ర ప్రవాహాలు

ఒక కచ్చితమైన దిశలో చాలా దూరం ప్రవహించే మహాసముద్రపు నీటిని మహాసముద్రపు ప్రవాహాలు అంటారు. మహాసముద్ర ప్రవాహాలు ఉత్తరార్ధ గోళంలో సవ్యదిశ లోను, దక్షిణార్ధగోళంలో అపసవ్యదిశలోను ప్రవహిస్తాయి.

సముద్ర ప్రవాహాలు ఏర్పడడానికి కారణాలు:

9th_Geography_Telugu_Unit 4.indd 211 16-08-2019 16:09:34

- భూ భ్రమణం
- పవనాలు (గాలులు)
- సముద్ర నీటి ఉష్ణోగ్రత మరియు లవణీయతలో గల తేడాలు.

సముద్ర ప్రవాహాలను ఉష్ణోగ్రత ఆధారంగా చేసుకొని ఉష్ణ ప్రవాహాలు, శీతల ప్రవాహాలుగా విభజించవచ్చు. హీన అక్షాంశప్రాంతాల (ఉష్ణమండలం) నుండి ఉన్నత అక్షాంశ ప్రాంతాలకు (సమశీతోష్ణ,ధృవమండలమునకు) ప్రవహించే ప్రవాహాలను ఉష్ణ ప్రవాహాలుగా పిలుస్తారు. ఉదా: అట్లాంటిక్ మహాసముద్రంలోని సింధుశాఖ ప్రవాహం మరియు పసిఫిక్ మహాసముద్రంలోని ఉత్తర భూమధ్యరేఖా ప్రవాహం.

ఉన్నత అక్షాంశప్రాంతాల (సమశీతోష్ణ,ధృవమండలం) నుండి హీన అక్షాంశ ప్రాంతాల (ఉష్ణమండలం)కు ప్రవహించే ప్రవాహాలను శీతల ప్రవాహాలుగా పిలుస్తారు. ఉదా: అట్లాంటిక్ మహాసముద్రంలోని లాబ్రడార్ ప్రవాహం మరియు పసిఫిక్ మహాసముద్రంలోని పెరువియన్ ప్రవాహం

మీకు తెలుసా?

జాతీయ సముద్ర విజ్ఞాన శాస్త్ర సంస్థను *NIO* (National Institute of Oceanography) జనవరి 1, **1966** లో స్థాపించారు. దీని ప్రధాన కార్యాలయం గోవాలోని 'డోనా పోలా' లో ఉంది. ఈ సంస్థ సముద్ర సంబంధిత అంశాలను, మహాసముద్ర మెరైన్ ఇంజనీరింగ్, కడలి పురావస్తు పరిశోధనలు, మరియు పరిశీలనలను చేస్తూఉంది.

4.5 సముద్ర వనరులు

సముద్ర జలాలలోను, సముద్ర గర్భంలోను లభించెడి జీవ మరియు నిర్జీవ వనరులకు "సముద్ర వనరులు" అని పేరు. ఒక సమాజం యొక్క అవసరాలను పూర్తి చేయడంలో సముద్రవనరులు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. వైవిధ్య కరమైన సముద్ర జీవులు ఆహారం, ఔషదం, అలంకార వస్తువులు మరియు వ్యాపార పరంగా ఉపయోగపడుతున్నాయి. ఖనిజాలు, శక్తి, నీరు మొదలగు అంశాల కొరకు ప్రపంచం సముద్ర వనరుపై ఆధారపడుతోంది.



మీ ఉన్నత ఆలోచనకు

- సముద్ర, మహాసముద్రపు నీరు పూర్తిగా మంచి నీరుగా ఉంటే ఏమి జరుగుతుంది?



4.5.1 సముద్ర వనరులసంరక్షణ

భూమి మరియు మానవ సముదాయానికి జీవనాడులుగా మహాసముద్రాలు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. మానవ సముదాయం జీవనావసరాలకు సముద్రాల మీదనే ఆధారపడి ఉంది. ఆర్థిక పరిపుష్టి, సమాజశ్రేయస్సు మరియు ఉన్నతమైన జీవనానికి సముద్రవనరులే ఆధారం. మహా సముద్రాలు ముఖ్యమైన మత్స్య సంపదకు నిలయాలు. అపార సహజ వాయువు మరియు ఇంధన శక్తికి ఆధారాలు. ఇందుకు చమురు బావులు/ఓడరేవులు దోహద కారులుగా ఉన్నాయి. తీర ప్రాంతాలు పర్యాటక స్థలాలుగా పలుదేశాల్లో ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర వహిస్తున్నాయి.

9th_Geography_Telugu_Unit 4.indd 212 16-08-2019 16:09:36

మహా సముద్రప్రవాహాల వ్యాప్తి-వాటి ఫలితాలు:		
మహా సముద్రం	సముద్ర ప్రవాహం పేరు	ఫలితాలు
దక్షిణ అట్లాంటిక్ మహాసముద్రం	బెంగ్యులా ప్రవాహం (శీతల)	నమీబియా తీర ప్రాంతాలను మంచుతో కప్పివేస్తుంది. దీని వల్ల నమీబియా కలహారి ఎడారుల అభివృద్ధికి వీలవుతుంది.
ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రం	కేనరి ప్రవాహం (శీతల)	సహారా ఎడారి మరింత విస్తరించడానికి కారణమవుతుంది.
	గల్ఫ్ (సింధుశాఖ) ప్రవాహం (ఉష్ణం)	ఈ ప్రవాహం లేబ్రడార్ ప్రవాహంతో కలవడం వల్ల న్యూ ఫౌండ్‌లాండ్ తీరప్రాంతాల్లో అధిక మంచు కప్పివేస్తుంది. ఫలితంగా సముద్ర మార్గ ప్రయాణం కష్టమవుతుంది. అయితే ఇది అపార మత్స్య సంపదకు నిలయం.
	ఉత్తర అట్లాంటిక్ ప్రవాహం (ఉష్ణం)	ఈ ప్రవాహం ఉన్నత అక్షాంశ ప్రాంతాల్లో గల ఓడరేవుల్లో మంచు కప్పివేయకుండా కాపాడుతోంది. ఉదా: రోవిక్ ఓడరేవు (నార్వే) మర్మాస్క్ మరియు సెవరోడ్‌విన్స్క్ (రష్యా)
	లేబ్రడార్ ప్రవాహం (శీతల)	గల్ఫ్ (సింధుశాఖ) ప్రవాహంతో కలసి మంచు కప్పివేయడం వల్ల సముద్ర ప్రయాణాలకు ఆటంకంగా ఉంది.
దక్షిణ పసిఫిక్ మహా సముద్రం	పెరువియన్ లేక హంబోల్డ్ ప్రవాహం (శీతల)	అటకామా ఎడారి కొనసాగడానికి కారణ మౌతోంది. దక్షిణ అమెరికా పశ్చిమ ప్రాంతాల్లో 'ఎల్-నినో' బాధింపజేస్తోంది. భారతదేశ ఋతు పవన కాల గమనాన్ని మార్పులకు గురిచేస్తోంది.
ఉత్తర పసిఫిక్ మహా సముద్రం	కురోషియో ప్రవాహం (ఉష్ణం)	సమీప ప్రాంతాలకు అధిక మొత్తంలో ఉష్ణాన్ని తీసుకురావడంవల్ల మేఘాలు ఏర్పడి వర్షం రావడానికి దోహదం చేస్తుంది.
	ఓయోషియో ప్రవాహం (ఉష్ణం)	ఈ ప్రవాహం కురోషియో ప్రవాహంతో కలిసి హొక్కైటో దీవిలో అధిక మంచుచే కప్పి వేస్తుంది. ఇందువల్ల సముద్ర ప్రయాణాలకు అవరోధం కల్పిస్తుంది. హొక్కైటోదీవి ప్రపంచంలోనే గోప్ప మత్స్య సంపదకు నిలయం.
	అలస్కా ప్రవాహం (ఉష్ణం)	అలస్కా ఓడ రేవులను ఎడాది పూర్తిగా పనిచేయుటకు సహకరిస్తోంది.
	కాలిఫోర్నియా ప్రవాహం (శీతలం)	కాలిఫోర్నియా తీరప్రాంతాల్లో మంచుమేఘాలచే కప్పివేస్తుంది. అరిజోనా, సొనాటా ఎడారులు విస్తరింపజేస్తుంది.
హిందూ మహా సముద్రం	పశ్చిమ ఆస్ట్రేలియా ప్రవాహం (శీతలం)	ఆస్ట్రేలియా పశ్చిమ తీర ప్రాంతాల్లో మంచు మేఘాలను ఏర్పరుస్తుంది. పశ్చిమ ఆస్ట్రేలియా ఎడారిగా మారడానికి కారణమౌతుంది.

9th_Geography_Telugu_Unit 4.indd 213 16-08-2019 16:09:36



9th_Geography_Telugu_Unit 4.indd 214 16-08-2019 16:09:36

గొప్ప పగడపు దీవుల శ్రేణి



ప్రపంచంలో అతి పెద్ద పగడపు రాళ్ల దిబ్బ(భిత్తి) ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ తీరంలో కలదు. ఈ శ్రేణియందు 2,900 పగడపు దిబ్బలు,900 దీవులు, 2,000 కి.మీ. పొడవున దాదాపు 350,000 చ.కి.మీ. దూరం విస్తరించిఉన్నాయి.అంతరిక్షంనుంచి ఈ దీవులను చూడవచ్చును. భూమిమీద జీవవైవిధ్యంగల ప్రాంతాలలో ఇది అతి ముఖ్యమైనది. అనేక మిలియన్ల సుక్ష్మప్రాణి సమూహాలతో ఈ పగడపు రాళ్ల దిబ్బలు రూపొంది ఉన్నాయి. ప్రపంచంలోని 7 ప్రకృతి వింతలలో ఒకటిగా వీటిని CNN గుర్తించింది.

సారాంశము

- భూమి యొక్క మూడవ ఆవరణం జలావరణం, ఇది భూమిలో కన్పించే అన్ని రకాల స్థితులను (ఘన, ద్రవ,వాయు) కలిగిఉంది.
- నీటి స్థితులు పునరావృతం అయ్యే విధానమునే జలచక్రం అందురు.
- మంచినీరు, ఉప్పునీరు అనే రెండు రకాల నీరు భూమిపై ఉంది. ఇందు సుమారు 97% సముద్రాలలోని ఉప్పు నీరే ఉంది.
- పసిఫిక్ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, హిందూమహాసముద్రం, దక్షిణ (అంటార్కిటిక్) మహాసముద్రం, అర్కిటిక్ మహాసముద్రం మొదలైన 5 మహాసముద్రాలు భూమిపై గలవు.
- ఖండతీరపు అంచు, ఖండతీరపువాలు, ఖండతీరపు మిట్ట, మహాసముద్రమైదానం, సముద్ర అగాథాలు, సముద్ర పర్వతాలు అనేవి మహాసముద్రాల్లోని భూస్వరూపాలు.
- మహాసముద్రాలలో గల సజీవ, నిర్జీవ సంపదను 'సముద్ర వనరులు' అంటారు.
- మహాసముద్రాలు భూమి మరియు మానవ జాతికి జీవనాడులు. కాబట్టి వీటిని సంరక్షించుకోవలసిన బాధ్యత మనదే.

మీకు తెలుసా?

2010 వ సం॥ "గంగా నదిలో నివసించెడి డాల్ఫిన్' భారతీయ జలచరజంతువుగాప్రకటించబడెను. ఇది ఒక అంతరించిపోచున్న జీవజాతి. నిజంగానే, డాల్ఫిన్‌లు ప్రమాదపుటంచుల్లో ఉన్నాయా? అయితే, కారణాలను జాబితా వ్రాయుము.

మూల్యాంకనము

W6P8B

I సరియైన జవాబును గుర్తించుము.:

1. సుండా అగాథంఉన్న మహాసముద్రం

_____

అ) అట్లాంటిక్ మహాసముద్రం
ఆ) పసిఫిక్ మహాసముద్రం
ఇ) హిందూ మహాసముద్రం
ఈ) అంటార్కిటిక్ మహాసముద్రం

2. మహాసముద్రాల ఉష్ణోగ్రత లోతుకు వెళ్లేకొద్ది

_____

అ) అధిక మవుతుంది.
ఆ) తగ్గుతుంది.
ఇ) సమానంగా ఉంటుంది.
ఈ) పైవేవీ కాదు.

3. సముద్రప్రవాహాలు రూపొందుటకు గల కారణం

_____

అ) భూభ్రమణం
ఆ) ఉష్ణోగ్రత మార్పులు
ఇ) భూచలనము
ఈ) పైన తెలిపినవన్నీ.

4. సరియైన కథనమును గుర్తించుము.
   1. మత్స్య సంపద అధికంగాగల ప్రాంతాలు ఖండతీరపు అంచునందు గలవు.
   2. సమశీతోష్ణ మండల ప్రాంతాలలో మత్స్య పరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది.
   3. చేపల యొక్క ప్రాథమిక ఆహారంగా వృక్షజాతులు పెరగడానికి ఉష్ణప్రవాహాలు, శీతల ప్రవాహాలు కలవడమే కారణం.

9th_Geography_Telugu_Unit 4.indd 215 16-08-2019 16:09:36

4. 'స్వదేశీ మత్స్య పరిశ్రమ' భారతదేశపు ముఖ్య పరిశ్రమ
   అ) 1 మరియు 2 సరైనవి
   ఆ) 1 మరియు 3 సరియైనవి
   ఇ) 2,3 మరియు 4 సరియైనవి
   ఈ) 1,2 మరియు 3 సరియైనవి

5. మహాసముద్ర పర్వతాలు ఏర్పడుటకు గల కారణం.
   అ) భూఫలకాల కలయిక
   ఆ) భూ ఫలకాలు విడిపోవడం
   ఇ) భూఫలకాలు పక్కకు జరగడం
   ఈ) పై వేవీ కావు

6. సముద్ర మట్టానికి దిగువ ఉన్న భూస్వరూపాలలో క్రమ వరుసలో ఉన్నవి ఏవి?
   అ) ఖండతీరపు అంచు, ఖండతీరపు వాలు, సముద్ర మైదానం, సముద్ర అగాధం
   ఆ) ఖండతీరపు వాలు, ఖండతీరపుఅంచు, సముద్రమైదానం, సముద్ర అగాధం
   ఇ) సముద్ర మైదానం, ఖండతీరపు వాలు, ఖండతీరపు అంచు, సముద్ర అగాధం
   ఈ) ఖండతీరపు వాలు, సముద్రమైదానం, ఖండతీరపు అంచు, సముద్ర అగాధం

7. కిందివాటిలో సరికానిది ఏది?
   అ) గల్ఫ్ ప్రవాహం– పసిఫిక్ మహాసముద్రం
   ఆ) లాబ్రడార్ ప్రవాహం–ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రం
   ఇ) కేనరి ప్రవాహం–మధ్యదరా సముద్రం
   ఈ) మొజాంబిక్ ప్రవాహం– హిందూమహాసముద్రం

8. మహాసముద్రాలలో కనిపించే 'ప్లాంక్టన్' పాచి పరిమాణంను నిర్ణయించేది.
   1. నీటిలోతు
   2. సముద్ర ప్రవాహం
   3. ఉష్ణోగ్రత మరియు లవణీయత
   4. రాత్రింబవళ్ళ నిడివి
   అ) 1మరియు 2 సరియైనవి
   ఆ) 1,2 మరియు 3 సరియైనవి
   ఇ) 1,3మరియు 4 సరియైనవి
   ఈ) అన్నీ సరియైనవే

II. ప్రశ్న 9 నుంచి 13 వరకు ధృవీకరణ (ఏ) కారణం(ఆర్) – గుర్తించుము

అ) ఏ మరియు ఆర్ రెండూ సరియైనవి, 'ఆర్' అనేది 'ఏ' కు సరియైన వివరణ.

ఆ) ఏ మరియు ఆర్ సరియైనవి. 'ఆర్' 'ఏ' కు సరియైన వివరణ కాదు.

ఇ) 'ఏ' సరి అయితే ఆర్ సరియైనది కాదు.

ఈ) 'ఏ' సరికాదు ఐతే 'ఆర్' సరియైనది.

1. ధృవీకరణ (ఏ):– భూ చిత్రపటములలో సముద్రాలు ఎప్పుడూ నీలిరంగుచే గుర్తించబడి ఉంటాయి.
   కారణం (ఆర్) :– ఇది సముద్రాల సహజ వర్ణమును సూచించును.

2. ధృవీకరణం (ఏ):– మహాసముద్రాల్లోని సమతల పర్వతాలును గయోట్స్ అని పిలుస్తారు.
   కారణం (ఆర్):– గయోట్స్ అన్నీ అగ్నిపర్వతాల మూలంగా ఉద్భవించినవే.

3. ధృవీకరణ (ఏ):– సముద్ర భూతలంలో కనిపించు లోతైన లోయలే సముద్ర అగాధాలు.
   కారణం (ఆర్):– ఇవి ఖండతీరపు అంచు, వాలు మరియు మిట్ట వలన నియంత్రించ బడుతున్నాయి.

4. ధృవీకరణ (ఏ) : అట్లాంటిక్ మహాసముద్రంలో ప్రవాళభిత్తిక దీవులు అధికంగా ఉన్నవి.
   కారణం (ఆర్): అధిక లోతుల్లో సముద్ర జీవరాశులు తక్కువగా ఉండును.

III. జతపరచండి:

1. మేరియాన అగాధం	-	మహాసముద్రాల లవణీయతను తగ్గించును.
2. గ్రేట్ బేరియర్‌రీఫ్	-	జపాన్ సముద్ర తీరప్రాంతం.
3. సర్గోసాసముద్రం	-	పసిఫిక్ మహాసముద్రంలోని లోతైన ప్రాంతం.
4. పర్వవేళా తరంగం	-	ఆస్ట్రేలియా
5. భారీ వర్షపాతం	-	రెండవ రకపు భూస్వరూపం
6. కురోషియోసముద్ర ప్రవాహం	-	ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రం
7. ఖండతీరపు వాలు	-	అమావాస్య మరియు పౌర్ణమి.

IV. క్లుప్తంగా జవాబులిమ్ము..

1) జలావరణం అంటే ఏమి?
2) జలచక్రం అనగా ఏమి?

9th_Geography_Telugu_Unit 4.indd 216 16-08-2019 16:09:36

3) సముద్ర భూస్వరూపాలు ఏమి?
4) సముద్ర ప్రవాహాలకు కారణాలు ఏమి?
5) సముద్ర అలలను గురించి క్లుప్తంగా జవాబివ్వండి.

V. తేడాలు రాయండి

1) పర్వవేళా తరంగం మరియు లఘువేళాతరంగం.
2) సముద్ర మైదానం మరియు సముద్ర అగాథం-

VI. కింది వాటికి కారణాలు తెలుపండి.

1. ఉత్తరార్ధ గోళాన్ని భూఅర్ధ గోళంగాను, దక్షిణార్ధ గోళాన్ని జల అర్ధగోళంగాను పిలుస్తారు.
2. ఖండతీరపు అంచులు అధికంగా చేపలు లభించే ప్రాంతాలు

VII. కింది ప్రశ్నలకు పరిచ్ఛేద రూపంలో సమాధానాలు రాయండి.

1) మహాసముద్రాల ఉద్భవము గురించి ఒక పేరా రాయండి.
2) ఖండతీర అంచు మరియు ఖండతీరపు వాలు గురించి తెలుపండి.
3) సముద్ర ప్రవాహాలు అంటే ఏమి? వాటిరకాలను వివరించు.
4) సముద్ర వనరులు ఏ విధంగా మానవ జీవితాన్ని ప్రభావితం చేస్తాయి? వివరించండి.



అంతర్జాల కృత్యము

భూగోళ శాస్త్రం-జలావరణం

భూమి ఆవరణాలను తెలుసుకుందాం



సోపానాలు

సోపానం1: URL లేదా QR కోడ్ ద్వారా బ్రౌజర్‌ను ఓపెన్ చేయండి.

సోపానం2: ఇప్పుడు మీరు భూ ఆవరణ అట్టలను చూడగలరు.

సోపానం3: అట్టలపై క్లిక్ చేయండి. సరియైన ఆవరణాలు ఉదాహరణలతో జత చేయండి.

బ్రౌన్ చేయుటకు లింకు:

https://matchthememory.com/Earthspheres

https://www.purposegames.com/game/the-hydrosphere-game

9th_Geography_Telugu_Unit 4.indd 217 16-08-2019 16:09:37

అధ్యాయము

5

జీవావరణము

అభ్యసనా లక్ష్యాలు

- జీవావరణము యొక్క పరిమితులు, అర్థాన్ని తెలుసుకొనుట.
- పర్యావరణ వ్యవస్థ, అంశాలు, విధులు మరియు జీవవైవిధ్యమును అర్థం చేసుకొనుట.
- ప్రపంచములోని విభిన్న జీవ సముదాయాలను గురించి తెలుసుకొనుట.
- జీవ సముదాయాలను కాపాడవలసిన ప్రాధాన్యతను గూర్చి తెలుసుకొనుట.

APV7C

పరిచయం

జీవావరణము, భూమి యొక్క నాల్గవ ఆవరణమగును. భూమి యొక్క ఉపరితలంలో అమరియున్న ఈ ఆవరణము ప్రాణులు నివశించుటకు అనుకూలమైనదిగా ఉన్నది. ఈ ఆవరణము శిలావరణము, జలావరణము మరియు వాతావరణమును కల్గియుండును. ఇది మొక్కలు మరియు జంతువులు నివశించుటకు తగిన పర్యావరణాన్ని కల్గియుండును. సముద్ర మట్టము నుండి వాతావరణ ట్రోపోస్పియర్ వరకు సుమారు 20కి.మీ ఎత్తు వరకు జీవావరణము వ్యాపించి ఉన్నది. సముద్ర మట్టము నుండి పైన, క్రింద 1కిలో మీటరు పరిధిలో అనేకమైన మొక్కలు, జంతువులు నివశించును. జీవావరణము అనేక రకాలైన పర్యావరణాల మండలం మరియు విభిన్న జీవరాశుల అమరికతో రూపొందింపబడినది. జీవరాశులు అవి చిన్నగానో, పెద్దగానో ఉంటే కూడా అవి జాతి సమూహాలుగా వర్గీకరించబడ్డాయి. జంతువులు, మొక్కలు మరియు సూక్ష్మజీవులు ఎక్కడైతే నివశిస్తాయో అదే వాటి యొక్క నివాసస్థలమగును. అనేక రకాలైన మొక్కలు మరియు జంతువులు నివసించే ఒక ప్రత్యేక నివాస స్థలాన్ని జీవవైవిధ్యము (Biodiversity) అని అంటారు.

భూమి పై లంబంగా అమరిన జీవావరణము



5.1 పర్యావరణము: (Ecosystem)

పర్యావరణము అనునది అనేక రకాలైన జీవరాశుల నివాస స్థలమగును. ఈ పర్యావరణ అమరికలో నివశించు జీవరాశులు ఒకదానితో ఒకటి పరస్పర సంబంధం కల్గిఉండటంతో పాటు, నిర్జీవ పర్యావరణ కారకాలైన నేల, మట్టి, గాలి మరియు నీరు వంటి వాటితో సంబంధాన్ని కల్గి ఉండును. పర్యావరణము చాలా చిన్న విభాగము నుండి (ఉదాహరణ: చెట్టు బెరడు) ప్రపంచ పర్యావరణము లేదా పర్యావరణము వరకు (ఉదాహరణ: వ్యవసాయ భూములు, జలావరణము, అటవీ ఆవరణము మరియు ఎడారి ఆవరణము విభిన్నంగా కనబడుతాయి. ఇక్కడ జీవరాశులు స్థిరంగా జీవించుటకు తగిన పరిస్థితులు కనబడును. విభిన్న ప్రాణులు నివాస స్థలము భూమిలో ఉన్న పర్యావరణాన్ని, జీవరాశులను అనగా మానవ సహితమును కల్గియుండినది.



కృత్యము:

అటవీ ఆవరణము అమరికను గూర్చి మీ సొంత మాటలలో వివరించుము.

9th_Geography_Telugu_Unit 5.indd 218 16-08-2019 16:09:49

మీకు తెలుసా?

- పరిసరాలను గూర్చి చదువు శాస్త్రాన్ని పర్యావరణ శాస్త్రం అంటారు.
- పర్యావరణాన్ని గూర్చి చదివే వారిని పర్యావరణవేత్త అని అంటారు.

5.1.1 పర్యావరణ కారకాలు: (పర్యావరణ అంశాలు)

LWUAR

పర్యావరణము మూడు ప్రాథమిక కారకాలను కలిగియుండును.

అ) నిర్జీవ కారకాలు

ఆ) జీవ కారకాలు

ఇ) శక్తి కారకాలు

అ). జీవ కారకాలు: (Abiotic Components)

నిర్జీవ కారకాలు పరిసరాలలోని నిర్జీవ, అసేంద్రీయ, భౌతిక మరియు రసాయన కారకాలను కల్గియుండును. ఉదాహరణకు నేల, గాలి, నీరు, సున్నము మరియు ఇనుము వంటివి.

ఆ) జీవ కారకాలు: (Biotic Components)

జీవకారకాలు అనునవి మొక్కలు, జంతువులు మరియు సూక్ష్మజీవులతో కూడినది. ఇవి మూడు విధాలుగా విభజింపబడినది.

- **ఉత్పత్తిదారులు (Producers):** పర్యావరణములో తమకు కావలసిన ఆహారాన్ని తామే ఉత్పత్తి చేసుకోగలిగిన ప్రాణులను ఉత్పత్తి దారులు అంటారు. కనుక వీటిని స్వయంపోషకాలు అంటారు. ఇవి నీటిలోను, నేలపైన కనబడును. **ఉదా: మొక్కలు, శిలీంద్రాలు, బ్యాక్టీరియాలు మొదలగునవి.**
- **వినియోగదారులు (Consumers):** ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో ఉత్పత్తిదారులపై ఆధారపడిన జీవరాశులను వినియోగదారులు అంటారు. కావున,వాటిని పరపోషకాలు అంటారు.

వినియోగదారుల సాధారణ రకాలు:

- **ప్రథమ వినియోగదారులు: (Primary Consumers)** ఆహారము కొరకు వినియోగదారులపై ఆధారపడు జీవులను శాఖాహారులు **అంటారు. ఉదా।।** కంచర గాడిద,మేక.
- **ద్వితీయ వినియోగదారులు: (Secondary Consumers)** ద్వితీయ వినియోగదారులను మాంసాహారులు అంటారు. ఇవి శాఖాహారులను ఆహారంగా తీసుకొంటాయి. ఉదా।। సింహము,పాము మొదలగున్నవి.
- **తృతీయ వినియోగదారులు: (Tertiary Consumers)** మాంసాహారులందు ఉన్నత వర్గానికి చెందినవి. ఇవి శాఖాహారులను, మాంసాహారులను ఆహారంగా తీసుకొంటాయి. ఉదా।। గుడ్లగూబ,మొసలి మొ।।నవి.
- **విచ్ఛిన్న దారులు: (Decomposers)** తమకు కావలసిన ఆహారాన్ని తామే తయారు చేసుకోలేని జీవులు. అవి చనిపోయిన జంతువులను, క్రుళ్ళిన మొక్కలను ఆహారంగా తీసుకొంటాయి. కావున, వాటిని పరాన్నభుక్కులు అంటారు. ఉదా।। శిలీంద్రాలు, పుట్టగొడుగులు మొ।।నవి.

కృత్యము:

నిఘంటువు (Dictionary) నుపయోగించి Herbivores, Carnivores, Omnivoeres మరియు Scanvengers వంటి పదాలకు అర్థాలను కనుగొనుము.

ఇ) శక్తి కారకాలు:(Energy Components)

పర్యావరణములో జీవించు జీవరాశులన్నియూ తమ ప్రక్రియలను నిర్వర్తించడానికి, ఒక శక్తిని మరొక శక్తిగా మార్చుటకు శక్తిని ఉపయోగించును. ఈ భూమిపై ఉన్న పూర్తి పర్యావరణానికి శక్తినిచ్చేది ఆ సూర్యుడే, పర్యావరణంలో ఉన్నటువంటి అనేక కారకాల ద్వారా సౌరశక్తి ఇతర శక్తి రూపంలోనికి మార్చబడుతుంది. పర్వావరణములో శక్తి ప్రవాహంలో ఉత్పత్తిదారులు, వినియోగదారులు మరియు విచ్ఛిన్నదారులు ముఖ్యపాత్రను వహిస్తారు.

5.1.2 పర్యావరణ కృత్యములు: (Functions of an ecosystem)



9th_Geography_Telugu_Unit 5.indd 219 16-08-2019 16:09:49

అన్ని జీవరాశులు ఒకదానితో ఒకటి కలిసి శక్తి స్థాయి, ఆహార గొలుసు మరియు ఆహార వలయము ఏర్పరచబడును. ఈ శక్తి వేగం పర్యావణములోని సేంద్రియ మరియు అసేంద్రియ వస్తువుల ఉత్పత్తికి, పునరుత్పత్తికి సహాయపడును. శక్తి ప్రవాహము సాధారణంగా పర్యావరణము యొక్క అనేక స్థితులలో క్రమమైన సోపానాలలో జరుగును. ఈస్థితి 'శక్తి స్థాయి' అనబడును. జీవరాశులు ఒక సమూహము నుండి ఇంకొక సమూహానికి శక్తి మార్పిడి పలు రకాలైన శక్తి స్థాయి ద్వారా క్రమంగా జరుగుటను ఆహారపు గొలుసు అందురు. ఆహారపు గొలుసులు ఒకదానితో ఒకటి అనుసంధానింపబడిన అమరికను ఆహారపు వలయం అంటారు.

5.2 జీవ వైవిధ్యము: (Biodiversity)

జీవ వివైధ్యము అనునది ఒక నివాస స్థలములో నివసించు పలు రకాలైన జీవరాశులను గూర్చి తెలియజేయునవి. (మొక్కలు, జంతువులు మరియు ఇతర సూక్ష్మజీవులు) ఇవి శీతోష్ణస్థితి, భూస్వరూపము మరియు మానవ కార్యకలాపముల ప్రభావాలకు లోనగును. ఈ జీవవైవిధ్యం ఒక ప్రదేశంలో జీవించు జీవులు ప్రతిబింబించే విధంగా ఉండును. ఒకొక్క జాతులు జీవమండలములో ముఖ్య పాత్ర వహించును. ఒక ప్రదేశ పరిసర సమతా స్థితి మరియు ప్రజా సంక్షేమము, విహారము, విద్య మరియు పరిశోధనలను ఇది కాపాడుతూ వస్తుంది.

5.2.1 జీవవైవిధ్య క్షీణత: (Loss of Biodiversity)

మానవ మరియు ప్రకృతి అంశాల ప్రభావం వలన జీవావరణ నినాశనాన్ని జీవ వైవిధ్య క్షీణత అని అంటారు. ఈ జీవ వైవిధ్య క్షీణత వలన మానవులకు, నేల, నీరు మరియు గాలి వంటి వాటిలో చాలా పెద్ద క్షీణత ఏర్పడును. అడవులను నాశనం చేయుట, జనాభా పెరుగుదల, కాలుష్యము మరియు భూతాపము జీవ వైవిధ్య క్షీణతకు కారణము. జీవవైవిధ్య క్షీణత అతి తీవ్రంగానో, లేక అతి త్వరితంగానో ఈ గ్రహంనుండి నశించును. డైనోసరస్ జాతి నాశనమైనందుకు కారణము ఏమి అని తెలుసుకొనుటకు విజ్ఞాన శాస్త్రవేత్తలు ఈ కోణంలో కూడా ప్రయత్నించుచున్నారు.

ఒక ఆరోగ్యమైన జీవావరణము పరిశుభ్రమైన నీరు, గాలి, సారవంతమైన మట్టి, ఆహారము, ముడి సరుకులు మరియు ఔషధాలను ఇస్తున్నది. అందుకే ఈ జీవావరణాన్ని కాపాడాలి.

5.3 జీవ సముదాయం (Biomes)

భౌగోళిక అనేక రకాలైన భౌగోళిక మొక్కలు, జంతువులు కలిసి జీవించే విశాలమైన ప్రాంతమును జీవ సముదాయం అంటారు. ఇక్కడ మొక్కలు, జంతువులు ఒకదానితో ఒకటి కలిసి గుంపులుగా జీవావరణములో నివశిస్తాయి. జీవసముదాయాన్ని నేల ప్రభావం, ఉష్ణోగ్రత మరియు మొక్కలు వంటి అంశాలు తీర్మానించును. జీవ సముదాయాన్ని రెండు విభాగాలుగా వర్గీకరించవచ్చును. అవి నేల జీవసముదాయం, జల జీవసముదాయం.

మీకు తెలుసా?

- ఒక పర్యావరణ ప్రదేశంలో 70% పైబడి ఒక జాతి నివాసస్థలాన్ని పోగొట్టుకొన్నట్లయితే అభివృద్ధి క్షేత్రంగా భావించబడుతుంది.
- ఇండియాలో హిమాలయాలు, పడమటి కనుమలు ,ఇండో బర్మా ప్రాంతం, సుందరవనాలు వంటివి అభివృద్ధిక్షేత్రాలు.

5.3.1 నేల జీవ సముదాయం: (Terrestrial Biomes)

నేల, జీవ సముదాయము అనునది జీవరాశులు ఒకదానితో ఒకటి పరస్పర సంబంధముతో శీతోష్ణస్థితికి తగినట్లుగా జీవించడం. దీనిని ఉష్ణోగ్రత మరియు వర్షపాతం తీర్మానించును. ప్రపంచములో పెక్కు నేల జీవ సముదాయాలు చూడవచ్చును.

అ) ఉష్ణమండలారణ్యాలు
ఆ) ఉష్ణమండల సవాన్నాలు
ఇ) ఎడారులు
ఈ) సమశీతోష్ణస్థితి పచ్చిక బయళ్ళు
ఉ) టండ్రా (ధ్రువప్రాంత అడవులు)

GSHZ6

జీవ సముదాయాల రకాలు

సహజమైన భూస్తావరాలు


పచ్చిక బయళ్ళు


అడవులు


ఎడారులు

9th_Geography_Telugu_Unit 5.indd 220 16-08-2019 16:09:52

సహజమైన జలస్థావరాలు



సముద్రనీరు



మంచి నీరు

మానవునిచే రూపొందింపబడినవి.



అక్వేరియం



వ్యవసాయ నేల

అ) ఉష్ణమండలారణ్యాలు: (Tropical Forest Biomes)

ఉష్ణమండలారణ్యాలు అనేక రకాలైన ఉప అరణ్యాలతో కూడినది. అది సతతహరితారణ్యాలు, ఆకురాల్చు అడవులుగా ఉన్నాయి.

ఇతర ఉష్ణమండలారణ్యములు చాలా జీవరాశులుకు నివాసస్థలముగాను, ప్రధాన వృత్తి జరుగు ప్రదేశముగా ఉన్నది. అమెజాన్ బేసిన్, కాంగో బేసిన్, ఇండోనేషియా దీవులు మొదసగునవి. చాలా ముఖ్యమైన ఉష్ణమండలారణ్యములు. ఈ ప్రదేశాలు చాలా దట్టమైన అడవులను కల్గి ఉన్నందున వాణిజ్య పరంగా చాలా ముఖ్యత్వం వహించినది. అందువలన ఇచ్చట నివాసాలు చెదిరి (విడివిడిగా) ఉంటాయి. ఆహారము సేకరించుట, చేపలు పట్టుట, చెట్లు నరుకుట, స్థాన మార్పిడి వ్యవసాయం వంటి వృత్తులు ఇక్కడ నివసించేవారికి జీవనాధారంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో తేమ (ఆర్ద్రత) కలిగిన పరిస్థితి ఉన్నందువలన మలేరియా, తీవ్ర విష జ్వరము వంటి ఉష్ణ మండల వ్యాధులు ప్రజలను బాధించును. రబ్బరు, వెదురు, ఎబోని వంటివి ఇచ్చట కనిపించు ముఖ్య వృక్షాలు. గబ్బిలాలు, జముడుకాకి, చిరుతలు, ఏనుగులు, కోతులు వంటి జంతువులు మరియు పక్షులు ఇక్కడ కనిపిస్తాయి.

మీకు తెలుసా?



కేన్సర్ వ్యాధి నయము చేయుటకు ఉపయోగపడు 70% వృక్షాలు వర్షపాత అడవులలో కనిపించునట్లుగా అమెరికా సంయుక్త రాష్ట్రాల కేన్సర్ వ్యాధి సంస్థ గుర్తించినది. ఉదా॥ లాపసో (Lapacho).

ఆ) ఉష్ణమండల సవన్నాలు: (Tropical Savana Biomes)

ఉష్ణమండల పచ్చిక బయళ్ళు సాధారణంగా ఉష్ణమండల అడవులకు, ఎడారులకు మధ్యలో కనబడుతాయి. ఇది 10° నుండి 20° ఉత్తర దక్షిణ సేహల్, తూర్పు ఆఫ్రికాలోని సహారా యొక్క దక్షిణ భాగం మరియు ఆస్ట్రేలియా వంటి ప్రదేశాలలో కనిపించును. ఇక్కడ సాధారణంగా పొడి వాతావరణము మిత వర్షపాతము ఉంటుంది. కావున ఇక్కడ పెరుగు పచ్చికలు చాలా ఎత్తుగానూ, పదునుగాను కనిపించును.అందువల్ల ఇచ్చట ప్రజల ముఖ్యవృత్తి వ్యవసాయము. ఇక్కడ నివసించు ప్రాచీన తెగ ప్రజలు దేశ దిమ్మరులుగా ఉన్నారు.

సింహము, చిరుత, పులి, జింకలు, కంచర గాడిదలు, జిరాఫీలు వంటి జంతువులు ఇక్కడ కనిపిస్తాయి. రోడ్డస్ గడ్డి, రెడ్ ఓట్స్ గడ్డి, నిమ్మగడ్డి వంటివి ఇక్కడ కనిపిస్తాయి.

మీకు తెలుసా?

సవానా పచ్చిక బయళ్ళు ప్రస్తుతం అనేకమైన ప్రదేశాలు వ్యవసాయ భూములుగా మార్చబడుతున్నాయి. అందువల్ల ఇక్కడ నివసించు జంతువులు భయభ్రాంతులకు గురవుతున్నాయి. ఉదా॥ చిరుత మరియు సింహాలు వంటి జంతువుల సంఖ్య క్షీణిస్తూ వస్తున్నది.

ఇ) ఎడారులు (Desert Biomes)

ఎడారులు సాధారణంగా ఖండాల యొక్క పశ్చిమ అంచులలో 20° నుండి 30° ఉత్తర దక్షిణ అక్షాంశాల మధ్య కనబడును. ఇచ్చట సంవత్సర వర్షపాతము 25సెం.టీ. మీటర్ల కన్నా తక్కువగా ఉండును. ఇచ్చటి వర్ష పాతము తక్కువగా ఉన్నందువల్ల మరియు పొడి

9th_Geography_Telugu_Unit 5.indd 221 16-08-2019 16:09:56

వాతావరణము వలన ఇచ్చట మొక్కలు అరుదుగా కనిపిస్తాయి. అయితే ప్రత్యేకమైన గ్జిరోఫైట్స్ అనే ఎడారి మొక్కలు పెరుగుతాయి. ఇక్కడ కనబడు నేలలు ఇసుక మరియు లవణీయతను కలిగి ఉన్నందు వల్ల వ్యవసాయానికి అనువైనవి కావు. నీటి కొరతను తట్టుకోగలిగే ముళ్ళపొదలు మరియు తాటి చెట్టు వంటి మొక్కలు ఇక్కడ కనిపించును. ఇక్కడ నివశించు ప్రాచీన తెగల ప్రజల ముఖ్యవృత్తి ఆహారము సేకరించుట, వేటాడుట. వీళ్ళు పచ్చిక బయళ్ళను వెతుకుతూ ఒక ప్రదేశము నుండి మరొక ప్రదేశానికి సంచారిస్తారు. ఇక్కడ రవాణా సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నందువల్ల ఒంటెలను రవాణాకు ఉపయోగిస్తారు. పాము, బల్లి, తేళ్ళు వంటి ప్రాకుడు జంతువులు కనబడును.



మీకు తెలుసా?

ఒయాసిస్ అనునవి ఎడారులలో మరియు ఎండిన ప్రదేశాలలో కనిపించు పరిశుభ్రమైన నీటి ప్రాంతములు. ఒయాసిస్సులు నీటి ఊటల నుండి నీటిని పొందుతాయి. ఖర్జూరము,అత్తిపండు,సిట్రస్ పండ్లు, మొక్క జొన్నలు వంటివి ఒయాసిస్సుకు దగ్గరలో పండించు పంటలు.



ఈ) సమశీతోష్ణ పచ్చిక బయళ్ళు: (Temperate Grassland Biomes)

సమశీతోష్ణ పచ్చిక బయళ్ళు ఖండాల లోపలి భాగంలో కనబడుతాయి. ఇచ్చట మితమైన ఎండాకాలము, తీవ్ర చలికాలము కనిపించును. ఈ ప్రదేశాలలో కనబడు పచ్చిక బయళ్ళు పూర్తిగా వర్షముపై ఆధారపడిఉంటాయి. అధిక వర్షపాతము ఎత్తైన, మృధువైన పచ్చికలు పెరుగుటకు, తక్కువ వర్షపాతము పొట్టిగా మృధువైన పచ్చికలు పెరుగుటకు సహాయపడును.ఈ ప్రాంతాలు గోధుమ పంట పెరుగుదలకు అనుకూలంగా ఉండును. వ్యవసాయ కార్మికుల కొరత వలన ఇచ్చట యాంత్రీకరణ వ్యవసాయం ఎక్కువ మొత్తములో జరుగును. పశువుల పెంపకం ముఖ్య వృత్తి. అందువల్ల ఇక్కడ ఆహారం కోసం జంతువులను చంపడం, దాని మాంసాన్ని భద్రపరచడం మరియు పాడి పరిశ్రమ వృత్తులు వంటివి జరుగుతుంది. మిడతలు, తోడేలు, అడవి దున్నలు, అడవి కుక్కలు వంటి జంతువులు కనబడుతాయి.

మీకు తెలుసా?

సమశీతోష్ణ పచ్చిక బయళ్ళను ప్రపంచ వ్యాప్తంగా అనేక పేర్లతో పిలుస్తారు.

ప్రైరీస్ – ఉత్తర అమెరికా
స్టెప్పీ – యురేషియా
పామ్‌ఫన్ – అర్జెంటైనా మరియు ఉరుగువే
డౌన్స్ – ఆస్ట్రేలియా
వెల్డ్ – దక్షిణాఫ్రికా
మంచూరియన్ – చైనా
కాంటర్‌బర్గ్ – న్యూజిలాండు

ఉ) టండ్రా/ధృవ ప్రాంత అడవులు: (Tundra Biomes)

ఈ విస్తారమైన లోతట్టు ప్రదేశము మంచు గడ్డలతో కప్పియున్నట్లు కనిపించును. ఆసియా, కెనడా, ఐరోపా యొక్క ఉత్తర భాగాలు మరియు గ్రీన్‌లాండ్, ఆర్కిటిక్, అంటార్కిటికా వంటి ప్రదేశాలు ఈ ధృవప్రాంతాల క్రింద వచ్చును.ఈ ప్రదేశాలను బంజరు నేలలుగా పిలుస్తారు.ఈ ప్రాంతము అధిక శీతల కాలాన్ని మరియు స్వల్ప చల్లటి వేసవికాలాన్ని కలిగి ఉండును. ఇక్కడ కనబడు అతిశీతల ఉష్ణోగ్రత కారణము వలన తక్కువ (స్వల్ప) కాల బుతు మొక్కలు మాత్రమే కనబడుతాయి. అందువలన పర్యావరణ ప్రాథమిక ఉత్పాదకత చాలా తక్కువగా ఉండును. ఈ ప్రదేశాలలో నివసించు ప్రజలు దేశ సంచారులుగా జీవిస్తారు. వేటాడుట మరియు చేపలు పట్టుట వీరి ముఖ్యవృత్తి. ఇచ్చట జనసాంద్రత చాలా తక్కువగా ఉంటుంది. కఠినమైన వాతావరణము ఇచ్చటి స్థిరనివాసాన్ని తరచూ మార్చుతుంటుంది. వీళ్ళు చలికాలంలో 'ఇగ్లూ' (Igloo) అను మంచు గృహాలలో, వేసవి కాలములలో గుడారాలు అమర్చుకొని జీవిస్తారు. ఆర్కిటిక్ ప్రాంతంలో లిచెన్స్ అను పాచి రకపు మొక్కలు పెరుగును. ధృవ ప్రాంతాలలో పెరుగు జంతువులయిన

9th_Geography_Telugu_Unit 5.indd 222 16-08-2019 16:09:58

ధృవపు ఎలుగుబంటు, తోడేళ్ళు, ధృవపు జింకలు మరియు గ్రద్దలు ఇక్కడ ఉంటాయి.



5.3.2 జల జీవ సముదాయం: (Aquatic Biomes)

జల జీవ సముదాయ ప్రాంతంలో కనిపించు జీవులు ఒకదానితో ఒకటి పరస్పర సంబంధము కలిగి అవి జీవించు పరిసరాలకు, శక్తి ఆధారాలు మరియు స్థానానికి తగ్గట్టు తన దేహ నిర్మాణమును అమర్చుకొనును. భూచర జీవుల వలె జలచర జీవులపై, నిర్జీవ అంశాల ప్రభావం కనబడును. జల జీవ సముదాయం అనునది మంచి నీటి జీవ సముదాయం మరియు ఉప్పునీటి జీవసముదాయం అని రెండు వర్గాలుగా విభజింపబడింది.

అ) మంచి నీటి జీవసముదాయం: (Fresh Water Biomes)

మంచి నీటి జీవసముదాయం చెరువులు, గుంటలు, నదులు, ప్రవాహాలు, చిత్తడి నేలలు మొదలైన వాటిని కలిగియుండును. ఇది నీటి ఘనపరిమాణం, నీటి ప్రవాహం, ఆక్సిజన్ కొలత, ఉష్ణోగ్రత వంటి నిర్జీవ అంశాలచే ప్రభావితమవుతుంది. మానవులు తమకు త్రాగునీరు, నీటి పారుదల, పారిశుధ్యం మరియు పరిశ్రమలకు సురక్షిత నీటిపైనే ఆధారపడుతారు. దీనిలో కలువ, తామర, పాచి మొక్కలు, కలుపు మొక్కలు వంటివి పెరుగుతాయి. తాబేలు, మొసలి మరియు చేపలు వంటివి ఇక్కడ కనిపించును.



అ) సముద్ర జీవ సముదాయం: (Marine Biomes)

భూమిలో కనబడు అతి పెద్ద జల జీవ వ్యవస్థలు సముద్ర జీవ సముదాయం. ఇది ఉప్పు నీటితో నిండి అనేక రకాలైన మొక్కలు మరియు జంతువులకు నివాస స్థలంగా ఉన్నది. సముద్రంలో పగడపు దిబ్బలు వంటి రెండవ రకపు జీవులు ఉంటాయి. సముద్ర తీర ప్రాంతాలు మరియు సముద్రపు పోటు గల నదీ ముఖద్వారంలోని మంచి నీరు మరియు ఉప్పు నీరు కలసిన ప్రాంతంలో మూడవ రకం సముద్ర జీవ జాతి ఏర్పడుతాయి. ఇక్కడ పెరిగే జీవరాశులకు నేలపై జీవించు జీవరాశుల కన్నా అతి వేగంగా, సమర్థవంతంగా పోషకాలు అందుతాయి. జంతువులతో బాటు, సముద్రపు నాచు మొక్కలు మరియు నీటిలో తేలియాడే మొక్కలు ఎక్కువ మోతాదులో కనిపించును. సముద్ర జీవ సముదాయం మొక్కలు మరియు జంతువులకు మాత్రమే కాకుండా మానవ జాతికి అతి ముఖ్యమైనవిగా ఉన్నది. మానవ జాతి ఈ జల జీవ సముదాయాన్ని నీరు, ఆహారము మరియు కాలక్షేప కార్యకలాపాలకు ఉపయోగిస్తారు. ఈ ప్రదేశంలో కనబడు కొన్ని సమస్యలు మితిమీరిన చేపల వేట, కాలుష్యము మరియు సముద్రమట్టం పెరుగుట మొ॥.



5.3.3 సంరక్షణ: (Conservation)

జీవావరణ ప్రదేశము సముద్ర అగాధము నుండి రమ్యమైన వర్షపు అడవుల వరకు వ్యాపింపబడియున్నది. జీవావరణ శక్తి ప్రవాహంలో మానవ జాతి ముఖ్య పాత్ర పోషించును. అదే సమయంలో కొన్ని జీవరాశుల క్షీణతకు మరియు స్థానమార్పిడికి మానవ కార్యకలాపాలే ప్రధాన కారణంగా ఉన్నది. నిరంతరం పెరుగుతున్న జనాభా వల్ల జీవ వనరులు అధిక దోపిడీకి గురవుచున్నది. ఇది భూమిపై గల మొక్కలు మరియు జంతువుల మీద తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తున్నది. భూమిలో కొన్ని ప్రదేశాలలో ఎక్కువ జీవుల మూలాధారము మరియు ఎక్కువ జీవరాశుల బాధింపులు ఏర్పడు ప్రదేశాలు ఉన్నాయి. అందుచే జీవరాశులను కాపాడుట ద్వారా

9th_Geography_Telugu_Unit 5.indd 223 16-08-2019 16:10:00

భూమి ఒక జీవరాశులు జీవించే ప్రాంతంగా పెట్టుకోవడం మానవుల విధి.

మీకు తెలుసా?

అభయ జీవ ఆవరణము (Biosphere Reserve) అనునది ఒక విశిష్ట పర్యావరణ మండలము లేదా మొక్కలు మరియు జంతువులు కలిగిన ప్రత్యేక సంరక్షణా ప్రదేశము. భారతదేశంలో 18 అభయ జీవావరణ ప్రదేశాలు కలవు.

సారాంశము

- జీవావరణము అనునది భూమి యొక్క పై భాగంలోను క్రింది భాగంలోను జీవరాశులు జీవించు ఒక ప్రదేశము.
- భూమిలో నివశించు జీవరాశులు ఒకదానితో ఒకటి పరస్పర సంబంధము కలిగి వాటి పరిసరానికి తగినట్లు జీవించు ప్రాంతాన్ని ఆవరణ వ్యవస్థ (Ecosystem) అంటారు.
- ఆవరణ వ్యవస్థలోని మూడు అంశాలు జీవ అంశాలు, నిర్జీవ అంశాలు మరియు శక్తి ప్రవాహము అగును.
- జీవాంశాలు ఉత్పత్తి దారులు, వినియోగదారులు, విచ్చిన కారులు అను మూడు వర్గాలుగా విభజించబడ్డాయి.
- పర్యావరణ వ్యవస్థ కార్యకలాపాలు వివిధ స్థాయిల యందు శక్తి ప్రవాహంపై ఆధారపడి ఉండుటను పోషణ స్థాయి అని అంటారు.
- జీవవైవిధ్యము (Biodiversity) అనునది ఒక ప్రదేశములో జీవించు అనేక రకములైన జీవులు అగును.
- జీవ వైవిధ్యము అంతరించి పోవడం అనునది ప్రకృతి మరియు మానవ కలాపాల వల్ల ఏర్పడును.
- విశాలమైన భౌగోళిక ప్రాంతములో కనిపించు జీవరాశుల ప్రాంతాన్ని జీవ సముదాయం అంటారు.
- జీవ సముదాయమును జలచర జీవసముదాయము మరియు భూచర జీవ సముదాయము అను రెండు రకాలుగా విభజించిరి.
- ఆవరణ వ్యవస్థలో (Biosphere) జీవరాశులు పరిరక్షింపబడాలి. ఎందుకంటే ఇది భూగ్రహము యొక్క ఒక అంగముగా ఆస్తిగా పరిగణింపబడుతుంది.

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎన్నుకొని వ్రాయుము.

1. భూమిలో గల అతి శీతల జీవ సముదాయ ప్రాంతము.

   అ) టండ్రా ఆ) టైగా

   ఇ) ఎడారులు ఈ) మహాసముద్రాలు

2. జీవావరణము యొక్క అతి చిన్న కొలత

   అ) ఆవరణ వ్యవస్థ ఆ) జీవ సముదాయం

   ఇ) పరిసరాలు ఈ) వీటిలో ఏదీ కాదు

3. వాతావరణములోని సూక్ష్మ జీవులనుపయోగించి పోషకాలను పునరుత్పత్తి చేయువారు.

   అ) ఉత్పత్తిదారులు ఆ) విచ్ఛిన్నదారులు

   ఇ) వినియోగదారులు ఈ) ఎవరూ కారు

4. ఎడారి ప్రాంత మొక్కలు జీవించు పరిస్థితులు

   అ) ఉప్పుగా ఉన్న ఇసుక ప్రాంతం

   ఆ) తక్కువ తేమగలవి

   ఇ) శీతల ఉష్ణోగ్రత

   ఈ) ఆర్ద్రత

5. వర్షారణ్యాలు వ్యవసాయానికి నిరుపయోగమగుటకు కారణాలు

   అ) ఇది చాలా తడిగా ఉండును

   ఆ) ఇది చాలా వెచ్చగా ఉండును

   ఇ) మృధువైన మట్టి పొర

   ఈ) సారవంతము కాని మట్టి

క్రింద ఇవ్వబడిన మార్గాల ఆధారంగా 6 నుండి 8 వరకు ఉన్న ప్రశ్నలకు సరియైన జవాబును గుర్తించుము.

మార్గములు:

అ) ధృవీకరణము మరియు కారణము రెండూసరి, కారణం ధృవీకరణాన్ని తెలియజేయును.

9th_Geography_Telugu_Unit 5.indd 224 16-08-2019 16:10:01

ఆ) ధృవీకరణము మరియు కారణము రెండూ సరి, కారణం ధృవీకరణాన్ని తెలియచేయలేదు.

ఇ) ధృవీకరణము సరి. కారణము తప్పు.

ఈ) ధృవీకరణము మరియు కారణము రెండూ తప్పు.

6. ధృవీకరణం: పర పోషకాలు తమ ఆహారాన్ని తామే తయారు చేసుకోలేవు.

   కారణము: ఆహారము కొరకు ఇవి ఉత్పత్తి దారులపైన ఆధారపడి ఉండును.

7. ధృవీకరణం: ఒక నిర్ధిష్ట ప్రదేశంలో మాత్రం కనబడు.సులభంగా బాధించబడు పరిసరాలలో జీవించు పలురకాలైన మొక్కలను, జంతువులను కలిగిన ప్రదేశమే అభివృద్ధి క్షేత్రం.

   కారణం: ఈ ప్రదేశము ప్రత్యేక దృష్టి సారించి రక్షంపబడవలెను.శాస్త్ర వేత్తలు వీటిని గుర్తించుతారు.

8. ధృవీకరణము: గత 20 సంవత్సరములలో 60% ఆఫ్రికా గొరిల్లాల సంఖ్య తగ్గుతూ ఉన్నది.

   కారణం: అడవులలో మానవుల జోక్యము లేదు.

II. ఖాళీలను పూరించుము:

1. జంతువులు, మొక్కలు మరియు సూక్ష్మజీవులు ఒక దానితో ఒకటి సంబంధం కలిగి జీవించుటను _____ అంటారు..
2. పరాన్నభుక్కులు (Hetrotrophs) అని పిలువబడునది _____
3. ఒకదానితో ఒకటి కలిసియుండు ఆహారపు గొలుసులనే _____ అంటారు.
4. విస్తృత పర్యావరణ వ్యవస్థను _____ అంటారు.
5. ఎడారి ప్రాంతములో పెరుగు మొక్కలను _____ అంటారు.
6. _____ జల చర జీవసముదాయంలో మంచి నీరు మరియు ఉప్పునీరు కలిసే చోటిలో కనబడును.

III. క్లుప్తంగా జవాబులిమ్ము.

1. జీవావరణము అంటే ఏమి?
2. పర్యావరణము అనగా నేమి?
3. జీవ వైవిధ్యము అంటే ఏమి?
4. జీవ వైవిధ్య క్షీణత అంటే అర్థమేమి?
5. నీకు తెలిసిన భూచర జీవ సముదాయాలను తెల్పుము.

IV. కారణాలు తెల్పుము

1. ఉత్పత్తిదారులును స్వయం పోషకాలు అని పిలుస్తారు.
2. జీవావరణము ఒక శాశ్వత పర్యావరణ వ్యవస్థను కల్గిఉంది.

V. తేడాలను తెల్పండి.

1. ఉత్పత్తి దారులు – విచ్ఛినదారులు
2. జలచర జీవ సముదాయం – భూ చర జీవ సముదాయం
3. ఉష్ణ మండల అడవులు – ఎడారి అడవులు
4. సవాన్నాలు – టండ్రాలు

VI. వివరంగా జవాబులువ్రాయుము.

1. పర్యావరణ వ్యవస్థలోని వివిధ అంశాలను గురించి వివరించండి.
2. పర్యావరణ వ్యవస్థ కార్యకలాపాలపై ఒక వ్యాఖ్యనయ వ్రాయండి.
3. భూమిలో ఉన్న జల జీవ సముదాయాన్ని వివరించుము.

VII. క్రింద కనబరచిన దినములను కనుగొనుము.

1. ప్రపంచ వన్యమృగాల దినము = _____
2. అంతార్జాతీయ అడవుల దినము = _____
3. ప్రపంచ నీటి దినోత్సవము= _____
4. భూమి దినము = _____
5. ప్రపంచ పర్యావరణ దినోత్సవము = _____
6. ప్రపంచ మహాసముద్రాల దినోత్సవము = _____

VIII. ప్రపంచ పటములో క్రింది వాటిని గుర్తించుము.

1. ప్రైరీస్
2. డౌన్స్
3. టండ్రా జీవసముదాయం
4. సమశీతోష్ణమండల జీవ సముదాయం.

IX. పటమును చూసి జవాబులలిమ్ము:

ఆర్కిటిక్ టండ్రా ఆహార జాలము గూర్చి మీ అభిప్రాయాన్ని తెలుపుము.

9th_Geography_Telugu_Unit 5.indd 225 16-08-2019 16:10:01

ఆర్కిటిక్ టండ్రా ఆహార గొలుసు



పరిశీలనా గ్రంథాలు

1. Environment and Ecology by Majid Husain
   Edition: 2015, Access Publishing India Pvt. Ltd., New Delhi, India
2. Physical Geography by Dr. Savindra Singh
   Edition: 2015, Pravalika Publications, Allahabad, India
3. Essential Environmental Studies S.P.Misra and S.N.Pandey
   Second Edition, Ane books Pvt. Ltd., New Delhi, India
4. Environmental Geography by Dr. Savindra Singh
   Edition: 2015, Pravalika Publications, Allahabad, India

అంతర్జాల వనరులు

1. www.usgs.gov
2. http://environment.nationalgeographic.com
3. www.nasa.gov
4. www.britannica.com
5. http://earth.usc.ed

అంతర్జాల కృత్యములు

జీవావరణము

జీవావరణము గూర్చిన వీడియోలను తెలుసు కొందామా?



సోపానాలు:

సోపానము1: బ్రౌజర్‌ను Open చేసి URL లింకును క్లిక్ చేయండి. లేదా QR కోడ్‌ను స్కేన్ చేయండి.

సోపానము2: మీ మెయిల్ గూర్చిన వీడియోలను చూడండి.

సోపానము3: జీవావరణ గూర్చిన వీడియోలను చూడండి.

సోపానము4: Quiz ఆప్షన్‌ను ఎన్నుకొని సరైన జవాబును ఎన్నుకొనుము.

బ్రౌన్ చేయుటకు లింకు:

https://matchthememory.com/Earthspheres

*పటములు గుర్తుల కొరకు మాత్రమే.

9th_Geography_Telugu_Unit 5.indd 226 8/15/2019 2:56:39 PM

అధ్యాయము 6

మానవుడు మరియు పర్యావరణం

అభ్యసన లక్ష్యాలు

- పర్యావరణ అంశాలను తెలుసుకొనుట.
- మానవునికి పర్యావరణమునకు మధ్య గల పరస్పర సంబంధాలను అర్థము చేసుకొనుట.
- వివిధ జనావాసాలు /నివాసముల రకాలను గూర్చి తెలుసుకొనుట.
- మానవుని వివిధ ఆర్థిక కార్యకలాపాలను తెలుసుకొనుట .
- మానవుని ప్రవర్తన వలన పర్యావరణముపై ఏర్పడు ప్రభావములను అర్థము చేసుకొనుట.

JYATV

పరిచయం

పర్యావరణం అనునది మానవునికి మరియు ప్రకృతికి సంబంధించిన విషయమగును. మానవుడు చాలాకాలముగా ఈ పర్యావరణమును నివాస స్థలముగా ఏర్పరచుకొని యున్నాడు. 'environment' అను పదము 'ఎన్విరాన్' అను ఫ్రెంచి పదము నుండి ఏర్పడినది. 'environ' అనగా పర్యారణం/పరిసరాలు అని అర్థం. పర్యావరణము అనునది జీవ మరియు నిర్జీవ అంశములను కలిగియున్నది.

6.1 మానవుడు మరియు పర్యావరణం

ఆదిమానవుడు ఆహారము, దుస్తులు మరియు నివాస స్థలము కొరకు పూర్తిగా ప్రకృతిపై ఆధారపడి యుండెను. మానవుడు అన్ని జీవజాలముల కంటే ఉన్నతస్థాయిలో ఉండుటకు కారణము అతని శరీరాకృతి, చేతులు మరియు జ్ఞానము. పురాతన కాలము నుండి ఆధునిక కాలము వరకు మానవుడు చక్రము,నిప్పు, ఆయుధములు మరియు వ్యవసాయ పద్ధతులు, వసతి గృహాలు ఏర్పరచుకొని తమ జీవన ప్రమాణమును గొప్ప స్థాయికి పెంపొందించుకొన్నాడు. ఈ విధముగా నూతన మానవుడు జనాభాను పెంపొందించుట, భూభాగాలను విస్తరించుట ద్వారా ప్రకృతి వనరులను దోపిడీకి గురిచేశాడు.

పర్యావరణం యొక్క వర్గీకరణ:

పర్యావరణం ఈ క్రింది విధంగా వర్గీకరింపబడినది

(అ) సహజ పర్యావరణం

(ఆ) మానవ పర్యావరణం

(ఇ) మానవ నిర్మిత పర్యావరణం

మీకు తెలుసా?

1972 స్టాక్ హోమ్ సమావేశము, మానవుడు పర్యావరణము యొక్క సృష్టికర్త మరియు నిర్మాణకర్త అని వివరించినది. పరిసరము మరియు అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితి ధరిత్రీ శిఖరాగ్ర సమావేశం 1992 లో "రియోడి జనీరియో" అను చోట జరిగినది.



(అ) సహజ పర్యావరణం:

మనము సహజ పర్యావరణం యొక్క అంగములైన శిలావరణం, వాతావరణం, జలావరణం మరియు జీవావరణాలను గురించి ముందు పాఠ్యాలలో తెలుసుకొంటిమి. ఈ అధ్యాయములో మానవుడు మరియు మానవునిచే ఏర్పరచబడిన పర్యావరణం గురించి వివరముగా తెలుసుకుందాం.

9th_Geography_Telugu_Unit 6.indd 227 16-08-2019 16:10:53

(ఆ) మానవ పర్యావరణం

మానవ పర్యావరణం అనునది వ్యక్తిగత మానవునికి, అతని కుటుంబము, వృత్తి మరియు సమూహమునకు మధ్య గల సంబంధమగును. ఇది సాంస్కృతిక అంశాలైన విద్య, మతము, ఆర్థిక మరియు రాజకీయ అంశాలతో సంబంధము కలిగియున్నది.

(ఇ) మానవ నిర్మిత పర్యావరణం

ఈ విధమైన పర్యావరణం మానవుడు తన అవసరములను నెరవేర్చుకొనుటకై మరియు తన జీవితమును అనుకూలముగా మలుచుకొనుట కొరకై ఏర్పరచబడినది. ఉదాహరణ: భవనములు, రాకపోక వసతులు, పార్కు, పరిశ్రమలు, స్మారక కట్టడములు అనునవి. మానవునికి మరియు పర్యావరణమునకు మధ్య సమతుల్యతను ఏర్పరచాలంటే సహజ వనరుల లభ్యత, సాంకేతిక అభివృద్ధి, జనాభా పెరుగుదల, తద్వారా ఏర్పడు అవసరములు మరియు మానవుల సృజనాంశాలు వంటి అంశాలను గూర్చి లోతుగా అధ్యయనం చేయవలెను.

6.2 జనాభా

మానవులు లేని ఒక ప్రపంచమును మీరు ఊహించగలరా? మానవులు ఒక దేశము యొక్క సంపదనుమరియు సమూహమును అభివృద్ధిచేయు వారగుదురు. జనాభా (people) అను పదము "పాపులస్" అను లాటిన్ పదము నుండి పుట్టినది. జనాభా అనునది ఒక స్థలములో, ఒక గుర్తించబడిన కాలములో జీవించెడి మానవుల సంఖ్య అగును.



డెమోగ్రఫీ అనగానేమి?

పురాతన గ్రీకులో "డెమోస్" అనగా ప్రజలు అనియు, "గ్రాఫిస్" అనగా కొలతలను గురించి చదువుట అనియు చెప్పబడినది. కావున డెమోగ్రఫీ అనగా మానవుల జనాభా గురించి చదువుట అని అర్థం.

6.2.1 జనాభా పెరుగుదల

"అధికరించుట సులభము, నిర్వహించడం కష్టము". జనాభా సంఖ్య, వ్యాప్తి మరియు కూర్పు సాధారణముగా మార్పు చెందుతూనే యుండును. జనాభా పెరుగుదల సాధారణంగా శిశువుల పుట్టుకపైన, జనాభా తరుగుదల మానవుల మరణముపైన ఆధారపడియుండును. ప్రతీ సంవత్సరము జనన రేటు, మరణ రేటు కన్నా అధికముగా ఉండుట వలన మానవుల జనాభా మెల్లగా పెరుగుచున్నది. పారిశ్రామిక విప్లవ సమయములో ఈ జనాభా వేగముగా పెరిగినది.

జనాభా పెరుగుదల అనునది జనన రేటు మరియు మరణ రేటు మధ్యగల వ్యత్యాసమగును. ఒక ప్రక్క జనాభా పెరుగుచున్ననూ; మరొక ప్రక్క సహజ లేదా మనిషిచే ఏర్పడిన విపత్తుల వలన జనాభా తగ్గుచున్నది. ఉదా: కరువు, భూకంపము, సునామీ, అంటు వ్యాధులు, వాతావరణ మార్పులు మరియు యుద్ధములు.

జనాభా మార్పు అనునది ఒక ప్రదేశములోని జనుల జననము, మరణము మరియు వలసల పెరుగుదల మరియు తరుగుదలపై ఆధారపడి యుండును. 1650లో 500 మిలియన్లుగా నుండిన ప్రపంచ జనాభా 1850 లో 1000 మిలియన్లుగా పెరిగినది. ఈ జనాభా 2025 మరియు 2050లో 8 బిలియన్లు మరియు 9 బిలియన్లుగా పెరుగుదల చెందునని ఒక అంచనా.

జనాభా లెక్కలు (Census)

జనాభా లెక్కలు క్రమానుగతంగా సేకరించబడు అధికారిక జనాభా లెక్కింపు అగును. తద్వారా ప్రజల వయస్సు, లింగం, విద్య మరియు వృత్తులు వంటి విషయములు సేకరించబడుచున్నది. ఐక్యరాజ్యసమితి ప్రకారం ప్రపంచంలోని వివిధ దేశములు జనాభా లెక్కలను 5 నుండి 10 సంవత్సరాలకు ఒకసారి లెక్కిస్తున్నాయి. మొదటి జనాభా లెక్కలు 6000 సంవత్సరములకు పూర్వము క్రీ.పూ 3800లో బాబిలోనియా వారిచే సేకరింపబడెను. ప్రపంచంలో ఆధునిక జనాభా లెక్కల సేకరణలో డెన్మార్కు దేశము మొదటి స్థానము వహించుచున్నది. భారతదేశంలో ఈ జనాభా లెక్కలు 1872లో మొదటిగా సేకరింపబడెను. జనాభా లెక్కలు 1881 వ సంవత్సరము నుండి క్రమంగా ప్రతి 10 సంవత్సరములకొకసారి లెక్కింపబడుచున్నది. భారత దేశం జనాభా లెక్కలు, జనసంఖ్య, సమాజ మరియు ఆర్థిక గణాంకాలకు మూల వనరు. నీవు ఎప్పుడైనా జనాభా లెక్కల నివేదికను చూసియున్నావా? మీ పాఠశాలలోని పుస్తక భాండాగారంలో చూడుము.

9th_Geography_Telugu_Unit 6.indd 228 16-08-2019 16:10:53

జనాభా పెరుగుదల అనునది ఒక నిర్ణీత కాలములో నిర్ణీత ప్రదేశము నందలి ప్రజల జనాభా పెరుగుదల అగును. సాధారణముగా జనాభా పెరుగుదల ప్రజల జననము మరియు వలసలు ఎక్కువగుట వలన ఏర్పడును. ఈ పెరుగుదల మరణం మరియు వలసవెళ్ళుట వలన తగ్గుచున్నది.

మీకు తెలుసా?

"చీకటి మరణము **(black death)**" 14వ శతాబ్దంలో ఐరోపాలోని మొత్తం జనాభాలో 30 – 60 శాతం ప్రజలు ప్లేగు వ్యాధి వలన మరణించినట్లుగా గణాంకాలు తెలుపుచున్నవి.

6.2.2 జనాభా వ్యాపనం /విస్తరణ

జనాభా వ్యాప్తి అనునది భూమి ఉపరితలంపై వ్యాపించియున్న ప్రజల సంఖ్య అగును. ఈ క్రింది కారకముల వలన ప్రపంచ జనాభా ఒకే విధముగా వ్యాపనం చెందుట లేదు.

అ). భౌతిక కారకాలు:

ఉష్ణోగ్రత, వర్షపాతం, మన్ను, నీరు, సహజ వృక్షజాలములు, ఖనిజ నిక్షేపాలు మరియు శక్తి వనరుల లభ్యత మొదలగునవి భౌతిక కారకాలు.

ఆ). చారిత్రక కారకాలు

చారిత్రక ముఖ్యత్వము కలిగిన ప్రదేశములు (నదీ లోయ నాగరికతలు), యుద్ధములు మరియు దండయాత్రలు అనునవి చారిత్రక కారకాలు .

ఇ). ఆర్థిక కారకాలు

విద్యాసంస్థలు, ఉద్యోగ అవకాశాలు, ఉత్పత్తి పరిశ్రమలు, విలాసవంతమైన సౌకర్యాలు, వ్యాపారం, వాణిజ్యం మరియు ఇతర సదుపాయాలు ఒక ప్రదేశంలోని జనసాంద్రతకు కారణమగుచున్నవి.

మీకు తెలుసా?

ప్రపంచ జనాభా దినము ప్రతి సంవత్సరము జూలై నెల 11వ తేదీన అనుసరింపబడుచున్నది. ప్రపంచ జనాభా సమస్యలపై అవగాహన ఏర్పచుటయే దీని ప్రధాన ఉద్దేశం. ఈ దినమును ఐక్యరాజ్య అభివృద్ధి కార్యక్రమ సంస్థ 1989 సంవత్సరము నుండి అనుసరించుచున్నది.

6.2.3 జనసాంద్రత

జనసాంద్రత అనునది ఒక చదరపు కిలోమీటరులో నివసించు ప్రజల సంఖ్య అగును. ఒక ప్రదేశము తక్కువ జనాభా కలిగినదని చెప్పినచో అది ఎక్కువ వైశాల్యములో తక్కువ ప్రజలను కలిగినది అని అర్థము. ఇదే విధముగా, తక్కువ వైశాల్యములో ఎక్కువ ప్రజలు ఉన్నచో అది ఎక్కువ జనసాంద్రత కలిగిన ప్రదేశముగా చెప్పబడుచున్నది.

$$\text{జన సాంద్రత} = \frac{\text{మొత్తము జనాభా}}{\text{మొత్తము భూ వైశాల్యము}}$$

ప్రపంచ జనసాంద్రత మూడు ముఖ్య సమూహాలుగా విభజింపబడినది:

- ఎక్కువ జనసాంద్రత కలిగిన ప్రదేశములు (ఒక చదరపు కిలోమీటరుకు 50 మంది కంటే ఎక్కువ) – తూర్పు ఆసియా, దక్షిణ ఆసియా, వాయువ్య ఐరోపా, ఈశాన్య అమెరికా.
- మితమైన జనసాంద్రత కలిగిన ప్రదేశములు (ఒక చదరపు కిలోమీటరుకు 10నుండి 50 మంది ప్రజలు)

కృత్యము

తమిళనాడులోని ఎక్కువ జనసాంద్రత కలిగిన 5 జిల్లాల జనాభా సమాచారము పట్టికలో ఇవ్వబడినది. వాటి జనసాంద్రతకు తగినట్లుగా క్రమపరచుము.

జిల్లాలు	వైశాల్యం (చ.కి.మీ)	జనాభా 2011 జనాభా లెక్కలు	జనసాంద్రత	ర్యాంకు (క్రమస్థానం)
చెన్నై	178.2	46,46,732		
కాంచీపురం	7857	39,98,252		
వేలూరు	6077	39,36,331		
తిరువళ్ళూరు	3424	37,28,104		
సేలం	5205	34, 82, 056		

9th_Geography_Telugu_Unit 6.indd 229 16-08-2019 16:10:54

– మిత ఉష్ణమండల ప్రదేశమైన అంగోలా, కాంగో, నైజీరియా మరియు ఆఫ్రికాలోని జాంబియా.

- తక్కువ జన సాంద్రత కలిగిన ప్రదేశములు (ఒక చదరపు కిలోమీటరుకు 10 మంది కంటే తక్కువైన జనాభా) – మధ్య ఆఫ్రికా, పడమటి ఆస్ట్రేలియా, ఉత్తర రష్యా, కెనడా మొదలగునవి.

అధిక జనాభా మరియు తక్కువ జనాభా

ఒక దేశం మనుగడ సాగించుటకు లభించెడి వనరులు కన్నా, ఎక్కువ మంది ప్రజలను కలిగియున్నచో అది ఎక్కువ జనాభా కలిగినదిగా చెప్పబడుచున్నది. ఒక దేశం యొక్క ఆర్థిక సంభావ్యతను అభివృద్ధిపరచుటకు కావలసిన ప్రజలు చాలా తక్కువ స్థాయిలో ఉన్న యెడల ఆ దేశము తక్కువ జనాభా కలిగినదిగా చెప్పబడుచున్నది.

మీకు తెలుసా?

భారతదేశము అధికారపూర్వకమైన జనాభా విధానాన్ని 1952లో అమలుపరిచెను. ఈ విధానాన్ని అమలుపరచుటలో భారతదేశం మొదటి దేశంగా యున్నది. ఈ విధానం యొక్క ముఖ్య లక్ష్యమేమనగా జనాభా పెరుగుదల రేటును తగ్గించుట. ఇట్లు తగ్గించుటకు అనేక జనన నియంత్రణ పద్ధతులు అమలు జరుపబడుచున్నది.

6.3 మానవ నివాసములు

ప్రజలు తాత్కాలికంగా లేక స్థిరంగా ఒక ప్రదేశంలో నివసించి, పనులు చేసుకుని వారి జీవితమును సక్రమంగా జీవించుటను మానవ స్థిరనివాసములు అందురు. ఆ స్థలములు ఒక పెద్ద నగరమో, పట్టణమో, గ్రామములో లేక సముదాయ కట్టడములుగానో ఉండవచ్చును. ఆదికాలంలో మానవుడు చెట్టు కొమ్మలను, గుహలను, గుట్టలను, రాతి గుహలను తమ నివాస స్థలములుగా ఉంచుకొని జీవించినాడు. కాలానుగుణంగా అతడు జంతువులను మచ్చిక చేసుకుని ఆహారం పండించు పద్ధతులను నేర్చుకొన్నాడు. ఈ వ్యవసాయ పరిణామ అభివృద్ధి నైలు, సింధు, హువాంగ్‌హు మరియు యూఫ్రటీస్ -టైగ్రీస్ నదీ మైదానములలో ఏర్పడినది. మానవుడు మట్టి ఇండ్లను, గుడిసెలను కట్టి మెల్లగా కట్టడములను ఏర్పరచెను. ఈ నివాస స్థలములు ఇండ్ల సముదాయములుగా, గుడులు మరియు సమాధులుగా వెలసినవి తరువాత చిన్న నివాస స్థలములు గ్రామములుగా అభివృద్ధి చెందినవి. కొన్ని గ్రామములు చేరి నగరముగా, కొన్ని నగరములు మహానగరముగా ఏర్పడినది. ఈ నివాస స్థలములు వివిధ ఆకారము, పరిమాణాలు మరియు స్థానాలలో ఏర్పడినది.

6.3.1 నివాస స్థలముల రకములు

వృత్తులను ఆధారముగా చేసికొని నివాస స్థలములు గ్రామ నివాస స్థలములు మరియు నగర నివాస స్థలములుగా విభజించబడినది.

6.3.1 (అ) గ్రామ నివాస స్థలములు

ప్రాథమిక వృత్తులైన వ్యవసాయము, అటవీ వృత్తులు, గనుల త్రవ్వకం మరియు చేపలు పట్టుట మొదలగు వృత్తులు కలిగిన నివాస స్థలములను గ్రామ నివాస స్థలములందురు. ప్రపంచములోని అధిక నివాస స్థలములుగా గ్రామ నివాస స్థలములు యున్నవి. అవి చాలా వరకు నిలకడైన స్థిర నివాస స్థలములుగా యున్నవి. గ్రామ నివాస స్థలములు విస్తారమైన పచ్చని చెట్లతో కాలుష్య రహిత పర్యావరణం కలిగిన ప్రదేశములుగా యున్నవి.

గ్రామ నివాస స్థలముల నమూనాలు:

➢ **దీర్ఘచతురస్రాకార నమూనా:**



దీర్ఘ చతురస్రాకార నమూనా కలిగిన నివాస స్థలములు సాధారణంగా సమతల మైదానములు లేదా లోయలలో చూడవచ్చును. ఇచ్చటి రోడ్లు దీర్ఘ చతురస్రాకారంలో ఉండుటయే గాక ఒక దానికొకటి లంబముగా రూపొందించి యుండును.

➢ **సరళ రేఖ నమూనా:**



ఈ విధమైన నివాస స్థలములు రోడ్లు, రైలు మార్గములు మరియు ఆనకట్టల ప్రక్క ప్రాంతములలో చూడవచ్చును.

➢ **వృత్తాకార లేదా అర్ధ వృత్తాకార నమూనా:**



ఈ విధమైన నివాస స్థలములు సరస్సులు, నీటి గుంటలు మరియు సముద్రతీర ప్రాంతములలో వృత్తాకారముగా లేదా అర్ధ వృత్తాకారముగానో చూడవచ్చును.

9th_Geography_Telugu_Unit 6.indd 230 16-08-2019 16:10:54

➢ **నక్షత్ర ఆకార నమూనా:**

ఈ నక్షత్ర ఆకార నివాస స్థలములు సాధారణముగా కంకర రోడ్లు లేదా కంకర వేయని రోడ్లు ప్రక్కలలో చూడవచ్చును. ఈ నివాస స్థలములలోని ఇండ్లు, రోడ్డుకు అన్ని దిక్కులలో విస్తరించియుండును.



➢ **ముక్కోణ నమూనా:**

నదీ సంగమ స్థలములలో ఈ విధమైన ముక్కోణ నమూనా నివానస్థలములను చూడవచ్చును.



➢ **T- ఆకారము, Y- ఆకారము, శిలువ ఆకారపు నివాస స్థలములు**



T - ఆకారపు నివాస స్థలములు మూడు రోడ్లు కలియు స్థలములలో చూడవచ్చును. Y- ఆకారపు నివాస స్థలములు రెండు రోడ్లు మూడవ రోడ్డుతో చేరు స్థలములలో చూడవచ్చును. శిలువ ఆకారపు నివాస స్థలములు నాలుగు రోడ్లు కూడలి స్థలములో చూడవచ్చును.

➢ కేంద్రీయ నమూనా:



ఇచ్చట రోడ్లు వృత్తాకారముగాను, ఒక నివాస స్థలము చివర యుండును. గ్రామములోని నివాస స్థలములు భూస్వాముల నివాసం చుట్టూ లేదా మసీదు, గుడి, దేవాలయముల చుట్టూ అమర్చబడి యుండును.

6.3.1 (ఆ) నగర నివాస స్థలములు

నగర ప్రాంతం అనునది నగరములు మరియు మహా నగరములకు సంబంధించినది. ఇచ్చట ప్రజలు వ్యవసాయేతరమైన ద్వితీయ మరియు తృతీయ కార్యకలాపములుపై ఆధారపడి యున్నారు. నగర నివాస స్థలములు ఖచ్చితంగా రద్దీని మరియు ఎక్కువ జనసంఖ్యను కలిగి యుండును. ప్రజలచే నిర్మించబడిన నివాస స్థలములు వారి సామాజిక నిర్వహణ, సంస్కృతి, మతాచార విధులు మరియు నివాస అవసరములను పూర్తిచేయు విధముగా అమర్చబడి యుండును.

నగరీకరణము చెందుటకు ముఖ్య కారణములు: ఉద్యోగ అవకాశములు, వ్యాపారము చేయుటకు కావలసిన పరిస్థితులు, వసతులు, రాకపోకలు మున్నగునవి.

నగర నివాస స్థలముల వర్గీకరణ :

నగర ప్రాంతములు సాధారణంగా దాని వైశాల్యము, దొరుకు సేవలు మరియు అచ్చట జరుగు పనులు ఆధారంగా నగరము, పట్టణములు, మహా నగరము మరియు నగర ప్రాంతములుగా విభజించబడినది.



పట్టణం: పట్టణమనునది గ్రామము కన్నా పెద్దదిగాను, నగరము కన్నా చిన్నదిగా యుండును. ఇచ్చట జనాభా ఒక లక్ష కన్నా తక్కువగా యుండును. ఉదాహరణ :చెన్నైకు దగ్గరగా యున్న అరక్కోణం.

నగరం: నగరము పట్టణం కంటే పెద్దదిగాను, ఎక్కువ ఆర్థిక వ్యవస్థలను కలిగినదిగాను యుండును. ఈ స్థలము ఒక లక్ష కన్నా ఎక్కువ జనసంఖ్యను కలిగియుండును. ఉదాహరణ: కోయంబత్తూరు.

మహా నగరములు: మహానగరములు సాధారణంగా 10 లక్షల నుండి 50 లక్షల వరకు జనసంఖ్యను కలిగియుండును. ఉదాహరణ:మధురై

బృహత్ మహానగరములు: 50 లక్షల కన్నా ఎక్కువ జనసంఖ్య కలిగిన నగరములు బృహత్ మహానగరములు అనబడును. ఉదాహరణ :చెన్నై బృహత్ మహా నగరము.

9th_Geography_Telugu_Unit 6.indd 231 16-08-2019 16:10:54

నగర సముదాయాలు: నగర సముదాయం అనునది కొన్ని పట్టణములు, నగరములు, నగర ప్రాంతములతో కూడినది. ఉదాహరణ: ఢిల్లీ నగర ప్రాంతము.

మీకు తెలుసా?

- డమాస్కస్ అను ప్రాంతము ప్రపంచంలోనే మిక్కిలి పురాతనమైన, నిరంతర నివాస నగరముగా చెప్పబడుచున్నది. ఇచ్చట 11,000 సంవత్సరములకు పూర్వము నుండి ప్రజలు నివసించుచున్నారు.
- ప్రపంచంలో "టోక్యో" మిక్కిలి పెద్ద నగరము అగును. ఇచ్చట 38 మిలియన్ల ప్రజలు నివసించుచున్నారు.
- 2016 సంవత్సరము UNESCO , మెర్సర్ ఇచ్చిన గణాంకాల ప్రకారం ఉత్తమ జీవన ప్రమాణం కలిగిన దేశాలందు వియన్నా ప్రథమ స్థానమును, జూరిచ్ రెండవ స్థానమును పొందియున్నది. ఆధారము: ఐక్యరాజ్య సమితి. UNESCO, Mercer

6.4 ఆర్థిక కార్యకలాపములు

ఆర్థిక కార్యకలాపములు అనునది ఒక ప్రాంతంలోని వస్తువుల ఉత్పత్తి,సరఫరా మరియు వినియోగ ప్రక్రియల కలయిక.

ఆర్థిక కార్యకలాపములు రకములు

ప్రాథమిక రంగ కార్యకలాపములు

ప్రాథమిక కార్యకలాపం అనగా భూ ఉపరితలంపై దొరకు మూల పదార్థములను వినియోగించుకొనుట అని అర్థం. ఉదా॥ ఆహార సేకరణ, వేటాడుట, చెట్లను నరుకుట, చేపలు పట్టుట, పశు సంరక్షణ, వ్యవసాయము మరియు గనుల తవ్వకము.

ద్వితీయ రంగ కార్యకలాపము

ద్వితీయ కార్యకలాపము నందు మూల పదార్థాల నుండి ఇతర పదార్థములు, వస్తువులు ఉత్పత్తి చేయబడును. ఉదా॥ ఇనుము –ఉక్కు పరిశ్రమలు, వాహన ఉత్పత్తి పరిశ్రమలు మొదలగునవి.

తృతీయ రంగ కార్యకలాపములు

ఈ కార్యకలాపమందు వస్తువులు ఉత్పత్తి చేయబడుట లేదు. కానీ ఉత్పత్తి చేయుటకు సహాయపడు కార్యకలాపములు జరుగును. ఉదా॥ రాకపోకలు, సమాచార సందేశాలు, బ్యాంకులు,నిల్వ మరియు వాణిజ్యము.

నాల్గవ రంగ కార్యకలాపములు:

ఈ కార్యకలాపములు పరిశోధన, అభివృద్ధి మరియు జ్ఞానముపై ఆధారపడి యుండును. ఉదా॥ సంప్రదింపులు, విద్య మరియు బ్యాంకింగ్ రంగం.

ఐదవ రంగ కార్యకలాపములు:

ఐదవ రంగం నూతన తయారీ, పునర్నిర్మాణం, పునర్వినియోగ కార్యకలాపములను కలిగియున్నది. ఇందులో సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయి నిర్ణయాలు తీసుకోవడం జరుగును. ఉదా॥ విజ్ఞాన శాస్త్రవేత్తలు మరియు ప్రభుత్వ విధాన నిర్ణేతలు.

6.5 పర్యావరణ సమస్యలు

జీవరాశులు జీవించుటకు ఆధారమైన గాలి, నీరు, ఆహారం మరియు నేల మొదలగునవి కలిగినదే పర్యావరణం. కానీ మానవుడు ఈ పర్యావరణమును వేగమైన పారిశ్రామికీకరణము ద్వారా నాశనము చేయుచున్నాడు.

కొన్ని పర్యావరణ సమస్యలను గురించి మనం నేర్చుకొనబోవుచున్నాము. అవి:

- అటవీ నిర్మూలన
- భూమి, గాలి నీరు, మరియు శబ్ద కాలుష్యం
- నగరీకరణము
- ఫ్రాకింగ్
- వ్యర్థ పదార్థాలు పెరుగుదల.

O6WYX

అటవీ నిర్మూలన

ప్రజలు అడవిలోని భూభాగమును తమ అవసరముల కొరకు ఉపయోగించుకొనడానికి అడవిలోనిచెట్లను శాశ్వతంగా నరికివేయడాన్ని "అటవీ నిర్మూలన" అని అందురు.

అటవీ నిర్మూలన ఫలితాలు

అటవీ నిర్మూలన వలన వరదలు, కరువు, మన్ను

9th_Geography_Telugu_Unit 6.indd 232 16-08-2019 16:10:54

సారము తగ్గుట, గాలి కాలుష్యం, జీవ జంతురాశులు నాశనమగుట, భూమి వేడెక్కుట, ఎడారుల వ్యాప్తి, నీటి వనరుల క్షీణత, సముద్రమట్టము అధికరించుట, ఓజోన్ పొర క్షీణత మరియు హిమనీ నదులు కరుగుట మొదలగు ప్రభావాలు ఏర్పడుచున్నది.

ప్రపంచ పర్యావరణ అభివృద్ధి కొరకు ఐక్యరాజ్యసమితి యొక్క ధరిత్రీ సమావేశం 1992 సంవత్సరం జూన్ నెలలో రియోడి జెనీరియో (బ్రెజిల్) నందు జరిగెను. ఇందు సమావేశమైన సభ్య దేశములు తమ దేశంలో కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్ మరియు గ్రీన్ హౌస్ వాయువుల విడుదలను తగ్గించి భూతాపం నివారించుటకు తీర్మానము చేయబడెను.

అడవుల పరిరక్షణ :

(i) చెట్లను నరుకుటను నియంత్రణ చేయుట వలన అడవులను కాపాడవచ్చును.

(ii) క్రమమైన నియంత్రణ మరియు పర్యవేక్షణ మూలముగా మానవులను అడవులందు ప్రవేశించకుండా మరియు అడవి కార్చిచ్చు ఏర్పడుటను అరికట్టి అడవులను కాపాడవచ్చును.

(iii) అడవి సంపదను **సరైన విధంగా ఉపయోగించుట:** మనము జీవించుటకు కావలసిన ముఖ్య వనరులగు గాలి మొదలుగా కొయ్య వస్తువుల కొరకు అడవులపై ఆధారపడి యున్నాము. ఇది కాకుండా జంతువుల నివాస స్థలంగా మానవులకు జీవనాధారంగా అడవులు ఉన్నవి. అడవుల నుండి దొరుకు వస్తువులు మన నిత్యజీవితమునకు అవసరమైనవిగా యున్నవి. అందువలన మనము ఈ సంపదను మంచి పద్ధతిలో ఉపయోగించు కొనవలెను.

6.6 స్థిరమైన అభివృద్ధి

1987లో బ్రంటెలాండ్ సమావేశము స్థిరమైన అభివృద్ధి గురించిన వివరణ ఇచ్చినది.

స్థిరమైన అభివృద్ధి అనునది, భవిష్యత్తు కాల సంతతికి అవసరమైన వనరులను ఉంచుటయే గాక ప్రస్తుత కాల అవసరములను పూర్తి చేసుకొనుట అగును.

స్థిర అభివృద్ధి చెందవలెనన్న **ఆర్థికాభివృద్ధి, సామాజిక ఆకాంక్షలు మరియు పర్యావరణ సంరక్షణ** అను మూడు ముఖ్యమైన అంశాలు అవసరమగుచున్నది. ఈ అంశాలు ఒకదానితో ఒకటి పరస్పర సంబంధం కలిగి వ్యక్తిగత మరియు సమూహ అభివృద్ధి తీర్మానించబడును. నిజమైన అభివృద్ధిని పొందవలెనన్న మనము సమూహ, ఆర్థిక మరియు పర్యావరణ అంశాలకు సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించుట అవసరమగుచున్నది.



➢ స్థిరమైన సామాజిక అభివృద్ధి

ఒక నైపుణ్యం కలిగిన కుటుంబం, సంస్థ మరియు దేశముల సామాజిక వ్యవస్థ క్రియాశీలకంగా పని చేయుటనే స్థిరమైన సామాజిక అభివృద్ధి అని అందురు. యుద్ధములు, పేదరికము, అకృత్యాలు మరియు అల్ప అక్షరాస్యత రేటు అనునది స్థిరము కాని సమాజ అభివృద్ధికి కారకములు. ఇరుగు పొరుగు దేశాలతో ఏర్పరచుకున్న శాంతియుతమైన పరస్పర సంబంధములు మరియు ప్రజల అవసరాలను తీర్చుట మధ్య సమతాస్థితిని సాధించుట ద్వారా ఒక దేశము స్థిరమైన సమాజ అభివృద్ధిని సాధింపవచ్చును.

➢ స్థిరమైన ఆర్థికాభివృద్ధి

ఈ భూమిపై జీవించు ప్రజలు వారి నిత్యావసరముల కంటే అధికంగా వనరులను ఉపయోగించుకొనుచున్నారు.

- ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయడం ద్వారా స్థిరమైన ఆర్థికాభివృద్ధిని పొందవచ్చును.
- స్థిరమైన ఆర్థికాభివృద్ధి ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను సాధించెడి ఆర్థికాభివృద్ధిని నిర్ధారించును.

➢ స్థిరమైన పర్యావరణ అభివృద్ధి

స్థిరమైన పర్యావరణ అభివృద్ధి అనగా పర్యావరణ నాణ్యత స్థాయిని తీర్మానించడం మరియు మానవ జాతికి కావలసిన ఉన్నత ప్రమాణాలు కలిగిన ప్రకృతి వనరులను అందించుట అని అర్థము. వీలైనప్పుడల్లా పర్యావరణానికి ఏర్పడు ఆటంకములను నివారించి, పర్యావరణంను సంరక్షించవలెను.

9th_Geography_Telugu_Unit 6.indd 233 16-08-2019 16:10:55

విద్యార్థుల కృత్యము

(విద్యార్థుల కృత్యములను ఉపాధ్యాయుడు రికార్డు చేయవలెను.)

*** బయట ప్రదేశములలో ఆడుకొనుట.**

స్థిరత్వము గురించి బోధించుటకు ఇది సామాన్యమైన కృత్యము. బయటి ప్రదేశములలో విద్యార్థులను ఆడించుట వలన ఈ భూమిని ప్రేమించు మరియు ప్రశంసించు సామర్థ్యము వారిలో ఏర్పడుచున్నది.

*** భూమిని గురించిన పుస్తకములను చదువుట**

భూమిని గురించి తెలుసుకొనుటకు విద్యార్థులకు పుస్తకములు చాలా వరకు సహాయపడుచున్నవి.

*** కాగితము తయారుచేయుట**

పాత కాగితపు ముక్కలతో పునఃచక్రీయ పద్ధతి ద్వారా క్రొత్త కాగితములను తయారుచేయుటకు నేర్పించుట.

ఎందులకు స్థిరత్వము చాలా ముఖ్యమైనది?

సహజ వనరులను, మానవ నిర్మిత వనరులను అవసరమునకు అధికముగా ఉపయోగించిన యెడల తర్వాతి సంతతికి లభించకుండా ఖాళీ అగును. మనము మన భూమిని మరియు దాని వనరులను మన తర్వాతి సంతతి వారికి తక్కువకాకుండా అందించవలెను. ఈ వనరులను సంరక్షించుట ద్వారా మరియు అవగాహన ఏర్పరచుట ద్వారా స్థిరమైన అభివృద్ధిని వారికి ఇవ్వగలము. ఎప్పుడైతే ఈ స్థిరమైన అభివృద్ధి అను పదము ఉపయోగించుచున్నామో దానిని అర్థము చేసుకొని పర్యావరణమును కాపాడి భవిష్యత్ సంతతికి మంచి విధముగా ఈ భూమిని ఇచ్చుటలో ప్రధానపాత్ర పోషించగలము.

విద్యార్థుల యెడ నిలకడైన అభివృద్ధిని గురించిన విలువను పెంపొందించుటకు నీవు ఏ విధముగా సహాయపడెదవు?

• జీవన శైలి

నీ జీవనశైలిని నీవు మార్చుకొనుటకు వీలగును. ఉదాహరణకు మనము దుకాణమునకు వెళ్ళునప్పుడు గుడ్డ సంచి తీసుకొని వెళ్ళవలెను. దీని వలన దుకాణాదారుడు ప్లాస్టిక్ సంచులు ఇచ్చుటకు అవసరముండదు.

• సరిచేయుట

నీ యొక్క బొమ్మలు లేదా కెమెరా విరిగిన యెడల లేదా సరిగా పని యెడల క్రొత్తగా కొనుటకు బదులుగా వాటిని సరిచేయుటకు ప్రయత్నించవలెను.

• పునఃచక్రీయ పద్ధతి

నీ చుట్టు ప్రక్కల గల వస్తువులను గురించి నీవు బాగుగా తెలుసుకొని ఉండవలెను. ఒక వస్తువునుఉపయోగించుటకు ముందు ఆ వస్తువు పునఃచక్రీయము/పునర్వినియోగం చేయడానికి వీలగునా అని గమనించవలెను.

• అవసరాలు మరియు ఇష్టమైనవి

ఒక వస్తువును నీవు కొనునపుడు ఆ వస్తువు నీకు అవసరమా? లేదా నీకు ఇష్టమైనదా? అని ప్రశ్నించుకొనవలెను. నిలకడైన అభివృద్ధి నీ నుండే ప్రారంభించుచున్నది. కావున చర్య స్థానికంగాను, యోచన ప్రపంచవ్యాప్తంగాను ఉండవలెను.

సారాంశము

- ఒక జీవరాశికి చుట్టూ వున్న స్థలము, వస్తువులు మరియు ప్రకృతిని పర్యావరణము అందురు.
- ఒక వ్యక్తిగత మానవునికి మరియు అతని కుటుంబమునకు మధ్యగల సంబంధమును మానవ పర్యావరణమందురు.
- జనాభా అనునది మార్పు కలిగిన దృగ్విషయం. ఇందులో సంఖ్య, విస్తరణ మరియు రకములు అనునవి ఒక స్థిరమైన మార్పు కలిగిన విషయమగును.
- ఒక ప్రాంతమునందు జనాభా అధికమగుట లేదా తగ్గుటను జనాభాలో మార్పుదల అని అందురు. ఈ మార్పు జననం, మరణం మరియు వలసలపై ఆధారపడియుండును.
- జనసాంద్రత అనునది మొత్తము జనసంఖ్యతో భూవైశాల్యమును భాగించుట ద్వారా దొరుకు లబ్ధమగును.
- నివాసస్థలములు, వృత్తుల ఆధారముగా గ్రామనివాసాలు మరియు నగర నివాసాలుగా విభజింపబడును.

9th_Geography_Telugu_Unit 6.indd 234 16-08-2019 16:10:55

- ప్రాథమిక, ద్వితీయ తృతీయ, నాల్గవ మరియు ఐదవ రంగ కార్యకలాపాలు అనునవి ఆర్థిక కార్యకలాపముల వివిధ రకములగును.
- కాలుష్యం, శీతోష్ణస్థితి మార్పు, పేదరికం, యుద్ధము మరియు వనరులును పంపిణీ చేయకుండుట అను సమస్యలు పర్యావరణమును బాధించుచున్నవి. అందువలన అభివృద్ధిని గూర్చి బోధించుట అవశ్యము అగుచున్నది.

మూల్యాంకనము

G4XDR

I సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. జీవరాశుల పెరుగుదల మరియు అభివృద్ధిని బాధించు బహిర్గత కారణము _____.

   అ) పర్యావరణము ఆ) పరిసర వ్యవస్థ

   ఇ) జీవసంబంధ కారకాలు ఈ) నిర్జీవకారకాలు

2. ప్రపంచ జనాభా దినము ప్రతి సం॥ _____ రోజున జరుపబడుచున్నది.

   అ) ఆగష్టు 11 ఆ) సెప్టంబరు 11

   ఇ) జూలై 11 ఈ) జనవరి 11

3. మానవ జనాభా గురించిన గణాంక అధ్యయనమును _____ అని అందురు..

   అ) డెమోగ్రఫీ ఆ) మార్ఫాలజీ

   ఇ) ఎటిమోలజీ ఈ) సిస్మోగ్రఫీ

4. విలువైన ఖనిజములు మరియు భౌగోళిక పదార్థాలు గనుల నుండి త్రవ్వి తీయబడుటను _____ అందురు.

   అ) చేపలు పట్టుట ఆ) చెట్లను నరుకుట

   ఇ) గనుల త్రవ్వకము ఈ) వ్యవసాయము

5. ద్వితీయ రంగములో ముడి పదార్థముల నుండి ఉత్పత్తి చేయబడునవి_____.

   అ) పాక్షిత తయారీ వస్తువులు

   ఆ) సమగ్ర వస్తువులు

   ఇ) ఆర్థిక వస్తువులు

   ఈ) ముడి పదార్థాలు

6. వాతావరణములోని గ్రీన్ హౌస్ వాయువుల వలన భూగోళ ఉష్ణము మెల్లగా అధికరించుటను _____ అందురు

   అ) ఆమ్ల వర్షము ఆ) ఉష్ణ కాలుష్యము

   ఇ) భూతాపము ఉ) అటవీ నిర్మూలన

II. జతపరచుము:

1.	శబ్ద వర్ధిని	-	ప్రేరేపించు కారకములు
2.	రియోడి జెనిరియో, బ్రెజిల్	-	ఆకర్షించు కారకములు
3.	శిలువ ఆకారపు నివాస స్థలము	-	శబ్ద కాలుష్యము
4.	ప్రకృతి విపత్తులు	-	T-ఆకారపు నివాస స్థలము
5.	మంచి జీవన పరిస్థితులు	-	ధరిత్రీ సమావేశము 1992

III. క్రింద ఇవ్వబడిన వాక్యములను పరిశీలించి సరియైన సమాధానమును ఎంపిక చేసి వ్రాయుము.

1. **ప్రకటన (A):** స్ట్రాటోస్ఫియర్‌లోని ఓజోన్ పొర ఒక రక్షణకవచముగా చెప్పబడుచున్నది.

   కారణము (R): ఇది భూఉపరితలముపై చేరు అతినీలలోహిత కిరణములను అడ్డగించుచున్నది.

   అ) A మరియు R సరియైనది. మరియు A, R ను వివరించును.

   ఆ) A మరియు R సరియైనది. మరియు A, R ను వివరించదు.

   ఇ) A సరైనది కాదు, కాని R సరి.

   ఈ) A మరియు R రెండునూ సరియైనవి కావు

2. **ప్రకటన (A):** తృతీయ రంగములో వస్తువులను తయారుచేయుటకు బదులుగా ఉత్పత్తి ప్రక్రియలో సహాయపడుచున్నారు.

9th_Geography_Telugu_Unit 6.indd 235 16-08-2019 16:10:55

కారణము (R): తృతీయ రంగములోని వృత్తులలో పనిచేయు ప్రజలు పూర్తిగా పర్యావరణం ఆధారముగా పనిచేయుచున్నారు.

అ) A మరియు R రెండునూ సరియైనవి కావు.

ఆ)A మరియు R రెండు సరియైనవి. కాని A అనునది R ను వివరించునది కాదు.

ఇ) A సరైనది కాని R సరికాదు.

ఈ) A మరియు R రెండునూ సరియైనవి. A అనునది R ను సరైన పద్ధతిలో వివరించునది

IV. క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులనిమ్ము:

1. జనసాంద్రత అనగానేమి?
2. "చీకటి మరణము" అనగానేమి?
3. ఎక్కువ జనసాంద్రత మరియు తక్కువ జనసాంద్రత గల ప్రాంతములను వ్రాయుము.
4. పర్యావరణ సమస్యలు కొన్నింటిని పేర్కొనుము.
5. నిర్వచింపుము.
   i) జనాభా పెరుగుదల
   ii) జనాభా లెక్కలు
   iii) స్థిరమైన వనరుల అభివృద్ధి

V. క్రింది వాక్యములకు తగిన కారణములిమ్ము:

1. అడవులను పెంచడం ప్రపంచమంతటా ప్రోత్సహించబడుచున్నది.
2. ఆమ్లవర్షము పర్యావరణ వ్యవస్థను నశింపజేయుచున్నది.
3. నాల్గవ రంగములోని ఆర్థికత్వమునకు "జ్ఞాన/మేధో ఆర్థికత్వం" అని పేరు.
4. జనాభా పెరుగుదలను నియంత్రించవలెను.
5. నిలకడైన వనరుల అభివృద్ధి విధానాలు భూమిని కాపాడు విధముగా ఉండవలెను.

VI. భేదములను వ్రాయుము:

1. జనన రేటు మరియు మరణ రేటు.
2. గ్రామ నివాస స్థలములు మరియు నగర నివాస స్థలములు.
3. ప్రాథమిక కార్యకలాపము మరియు ద్వితీయ కార్యకలాపములు.

VII. విపులముగా జవాబులిమ్ము:

1. జనాభా వ్యాప్తిని ప్రభావితం చేయు కారకాలను వివరించుము.
2. గ్రామ నివాస స్థలముల రకములను పటము ద్వారా వివరింపుము

VIII. భూపట రచనా నైపుణ్యం:

(అ)ఇవ్వబడిన ప్రపంచ పటమునందు గుర్తింపుము.

1. ఐరోపాలోని అధిక జనసాంద్రత గల ప్రాంతము
2. ఆస్ట్రేలియాలో తక్కువ జనసాంద్రత కలిగిన ప్రాంతము
3. పాక్ జలసంధి
4. ప్రాకింగ్‌ను నిషేధించిన దేశము
5. ఇంగ్లాండు–"చీకటి మరణము"చే బాధింపబడిన దేశము
6. డెన్మార్క్– ఆధునిక జనాభా లెక్కలు సేకరించిన మొదటి దేశము
7. హువాంగ్ హూ నది.

ఆ) ఇవ్వబడిన తమిళనాడు పటమునందు గుర్తించుము

1. ఒక మహానగరము
2. ఒక చ.కిమీ.కు 7857 ప్రజలు ఉన్న ఒక జిల్లా
3. మన్నార్ సింధుశాఖ
4. పాక్ జలసంధి

IX. అత్యున్నత ఆలోచన ప్రశ్నలు:

నీ ప్రాంతములో గల నివాస స్థలముల నమూనాలను గురించి వ్రాయుము.

పరిశీలనా గ్రంథాలు

1. Savindra Singh, (1991), Environmental Geography, Prayag Pustak Bhawan, Allahabad – 211002
2. Majid Husain, (2015), Environment and Ecology Access Publishing India Pvt. Ltd, New Delhi.
3. Sharma. J.P. (2011), Environmental Studies, an Imprint o Laxmi Publications Pvt. Ltd, New Delhi.

9th_Geography_Telugu_Unit 6.indd 236 16-08-2019 16:10:55

అంతర్జాల వనరులు

https://www.google.co.in/search?

https://www.curbed.com/2017/8/9/16059384/vertical-forest-italy-climate-change

https://www.un.org/development/desa/publications/world-population-prospects-the-2017-revision.html

అంతర్జాల కృత్యము

మానవుడు మరియు పర్యావరణం

ఈ కృత్యము ద్వారా పురాతన కాలము నుండి నవీన కాలము వరకు క్రమముగా జన సంఖ్య పెరుగుదలను తెలుసుకొనుటకు వీలగును.



పద్ధతులు

సోపానం 1: URL ను లేదా QR కోడ్ స్కాన్ చేసి కృత్యము యొక్క తలమునకు వెళ్ళుము.

సోపానం 2: 'Change Projection' అను బటన్ నొక్కి దేశపటము యొక్క కొలతను మార్చుకొనుటకు వీలగును.

సోపానం 3: 'Reset Map' అను బటన్ నొక్కి దేశపటమును "Reset" చేసుకొనవచ్చును.

సోపానం 4: Play అను బటన్ నొక్కి కాలమాన పట్టిక ద్వారా క్రమముగా జనాభా అభివృద్ధిని చూడవచ్చును.

URL:
https://worldpopulationhistory.org/ (or) scan the QR Code

*పటములు సూచన కొరకు మాత్రమే

9th_Geography_Telugu_Unit 6.indd 237 16-08-2019 16:10:56

అధ్యాయము 7

భూపట రచనా నైపుణ్యాలు



అభ్యసన లక్ష్యాలు

- భూపటములను పరిచయం చేయుట.
- భూపట అంశాల ఆధారంగా భూపటములను అధ్యయనం చేయుట.
- భూ సర్వేక్షణ, గగనతల చిత్రీకరణ మరియు ఉపగ్రహ జ్ఞానసంవేదిని వంటి సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించి భూపట దత్తాంశాలను అధ్యయనం చేయుట.
- GIS మరియు GNSS వంటి ఆధునిక భూపట అధ్యయన పరిజ్ఞానాలను గ్రహించుట.

I2GEC

పరిచయం

ఒక వ్యక్తి తన చేతిలో ఒక భూ పటమును ఉంచుకొని, ప్రపంచం మొత్తాన్ని దర్శింపవచ్చును. ఒక భూపటం వెయ్యి పదాలకు సమానం. భూపటముల అవగాహనకు, భూస్థల వర్ణనకు భూపట ప్రాథమిక నైపుణ్యాలు అవసరం. ఈ పాఠం ద్వారా భూపటములు మరియు భూపట అంగములైన (components) కొలత,సంకేతాలు మరియు చిహ్నాలు పరిచయం చేయబడినవి. ఒక స్థలము/భూప్రదేశ వైశాల్యమును నమోదు చేయు ప్రక్రియ “భూసర్వేక్షణ” (Surveying) అనబడును. భూసర్వేక్షణ అభిభూతాలే భూపట దత్తాంశాలకు ప్రధాన వనరులు. ఈ పాఠ్యం ద్వారా 21వ శతాబ్దపు ఆధునిక భూపట పరిజ్ఞాన ప్రక్రియలైన GPS, GIS, GNS మరియు అంతర్జాల భూపటము (web maps) వంటి వానిని గూర్చి తెలుసుకుందాం.

7.1 భూపటం ఒక సాధనము

భౌగోళిక శాస్త్రవేత్తల ప్రాథమిక సాధనము “భూపటము”. ఇది చిత్రణము, సంకేతాలు మరియు సంజ్ఞా పదాల ద్వారా భూ ఉపరితలాన్ని స్పష్టంగా, ప్రభావవంతంగా వివరించుటకు తోడ్పడును. కావున, భూ పటములు భూగోళ శాస్త్ర బోధనలో ఒక అంతర్భాగంగా ఉన్నవి. భూపటములు ఒక ప్రదేశపు/ భూస్థల నిర్ణయ మార్గదర్శిగా ఉన్నవి.

మీకు తెలుసా?

భౌగోళిక విషయాలను సేకరించి, పరిశోధించి, విశ్లేషించడం ద్వారా రాజకీయ, సాంస్కృతిక మరియు విద్యా లక్ష్యాల నిమిత్తం భూపటములు మరియు దేశ వివరణ పటములను రూపొందించెడి వ్యక్తికి దేశపట రూపకర్త/మాన చిత్రకారుడు **(Cartographer)** అని పేరు.

9th_Geography_Telugu_Unit 7.indd 238 16-08-2019 16:11:10

7.1.1 దేశ పటములు మరియు దేశపట రచనా శాస్త్రం

భూ ఉపరితలంపై నుండి భూమిని చూచునట్లుగా దేశ పటములు రచింపబడును. ఒక కాగితం లేదా వస్త్రం లేదా చదును తలముపై భూ ఉపరితల త్రిమితీయ (3D) రూపాన్ని సూక్ష్మ ఆకారంలో చిత్రించు వివరణ పటము "భూపటము/ దేశ పటము" అనబడును. ఇవి ప్రపంచాన్ని సంపూర్ణంగానో లేదా పాక్షికంగానో దృశ్య రూపకంగా వివరించును. ఇవి నిర్ణీత కొలతలు మరియు దిక్కులు ఆధారంగా గీయబడును. దేశపటంలోని వివిధ చిహ్నాలు, సంకేతాలు మరియు రంగులను వినియోగించి పలు విషయాలను తెలుసుకొనవచ్చును. దేశపటములను రూపొందించెడి కళకు "దేశపట రచనా శాస్త్రం" అని పేరు.

7.1.2 దేశపటముల అంశములు/ అంగములు

దేశ పటములు శీర్షిక (పేరు), కొలత, దిక్కు, రేఖాచిత్రాలు, రేఖా గడులు, భూపట సూచీ, సంప్రదాయ చిహ్నాలు మరియు సంకేతాలు అనబడు అంశములను కలిగియుండును.

అ) శీర్షిక

దేశపటము సూచించెడి ప్రధాన విషయాన్ని తెలియజేయునదిదే శీర్షిక. ఉదా॥ భారతదేశం –నైసర్గిక స్వరూపం, ప్రపంచం– రాజకీయ పటం, తమిళనాడు –రవాణా మార్గాలు.

ఆ) కొలత

ప్రపంచమంతటినీ ఒక కాగితం ముక్కపై సూక్ష్మ ఆకారంతో చూపించుటకు తోడ్పడు అంశము కొలత. భూపటములోని నిర్ధిష్ట దూరము మరియు భూమిపై గల నిర్ధిష్ట దూరమునకు మధ్యనున్న నిష్పత్తియే కొలత. ఈ కొలతలు ప్రకటన /వివరణ పద్ధతి, ప్రతినిధిత్వ భిన్న పద్ధతి మరియు రేఖాచిత్ర కొలమాన పద్ధతి అనబడు మూడు విధానాల ద్వారా లెక్కింపబడును.

ప్రకటన పద్ధతి

భూ పటముల దూరము మరియు క్షేత్రస్థాయి (నేలపై) దూరమునకు మధ్య గల సంబంధాన్ని సూచించుటకు "ప్రకటన పద్ధతి" తోడ్పడును. ఉదా॥ 1 సెం.మీ = 10కి.మీ

ప్రతినిధిత్వ భిన్న పద్ధతి
[Representative Fraction (R.F)]

భూపటములందలి దూరము మరియు క్షేత్రస్థాయిలోని దూరమునకు మధ్యగల అనుపాతము లేదా నిష్పత్తిని సూచించుటయే "ప్రతినిధిత్వ భిన్న కొలత" అగును. దీనిని R.F. అని సూచించెదరు. దీని విలువ 1/100000 లేదా 1: 100000 అగును. అనగా భూపటము నందలి ఒక కొలత ప్రమాణము, భూమిపై 100,000 కొలత ప్రమాణాలను సూచించును.

$$\text{ప్రతినిధిత్వం భిన్నం (R.F.)} = \frac{\text{భూపటముపై గల దూరం}}{\text{భూమిపై గల దూరం}}$$

ఉదాహరణ: 1 సెం.మీ కొలత 1 కి.మీ గా లెక్కింపబడునపుడు,

సూత్రం ప్రకారం $R.F. = \frac{1 \text{ సెం.మీ}}{1 \text{ కి.మీ}}$

కి.మీ,ను సెం.మీ లోనికి మార్చినచో

1 కి.మీ = 100000 సెం.మీ

కావున R.F. = 1:100000 అగును.

భూపటముపై కొలత 1 సెం.మీ కు 2 కి.మీ అయినచో ప్రతినిధిత్వ కొలతను (R.F.) లెక్కించుము.

రేఖాచిత్ర కొలత పద్ధతి

ఒక భూపటము నందు (ప్రాథమిక మరియు ద్వితీయ) పలు సమాన భాగములుగా విభజింపబడినఒక దీర్ఘ రేఖ భూమిపై గల దూరమును సూచించునట్లు గీయబడును. ఈ కొలతను ఉపయోగించి భూపటము నందలి దూరమును లెక్కించి తెలుసుకొనుటకు వీలగును.

రేఖా చిత్ర కొలత నమూనా



(రేఖాచిత్ర కొలత)

1/50,000 (ప్రతినిధిత్వ కొలత)

1:50,000 (నిష్పత్తి)

భూ పటము నందలి 1 ప్రమాణము = భూమిపై 50,000 ప్రమాణాలు.

9th_Geography_Telugu_Unit 7.indd 239 16-08-2019 16:11:10

ఇ) దిక్కు

సాధారణంగా భూపటములన్నియూ 'ఉత్తరదిక్కు' ప్రాతిపదికగా గీయబడును. భూపటమునందలి ఉత్తర దిక్కు భూమిపై ఉత్తర ధ్రువమును సూచించును. మీరు ఉత్తర ధ్రువానికి అభిముఖంగా నిలిచినపుడు మీ కుడి వైపు తూర్పు దిక్కును, ఎడమవైపు పడమర దిక్కును, మీ వెనుక వైపు దక్షిణ దిక్కును సూచించుచున్నది. ఈ నాలుగు ప్రధాన దిక్కులకు "ప్రాతిపదిక దిక్కులు" అని పేరు. భూపటము నందు ఉత్తరం దిక్కుకు కుడివైపున అనగా ఈశాన్య భాగమునందు 4 ప్రధాన దిక్కులు బాణపు గుర్తులతో ముద్రింపబడి యుండును.

కృత్యము

మీరు భారతదేశ పటమునకు అభిముఖంగా నిలిచి ఉన్నారని ఊహించుము. క్రింది ప్రపంచ పటమును వినియోగించి ఇవ్వబడిన ప్రదేశాలు భారతదేశానికి ఏ దిక్కులో ఉన్నవో గుర్తించుము.

సౌదీ అరేబియా _____

మియన్మారు _____

చైనా _____

హిందూ

మహాసముద్రం _____

కజకిస్తాన్ _____

సుమత్రా _____

ఆఫ్ఘనిస్తాన్ _____



ప్రాతిపదిక దిక్కులను సులభంగా జ్ఞాపకము ఉంచుకోవడానికి తోడ్పడగల ఒక వాక్యం **ఉడుత తూనీగను దయతో పట్టుకొనెను.** (ఉత్తరం, తూర్పు, దక్షిణం, పడమర.)

ఈ) రేఖా గడుల (అల్లిక) పద్ధతి

ఒక ప్రదేశము యొక్క ఉనికిని అక్షాంశాలు మరియు దీర్ఘాంశ రేఖల ఆధారంగా సూచించవచ్చును. సాధారణంగా మొదట అక్షాంశరేఖలను, దానికి తర్వాత దీర్ఘాంశ రేఖలను గూర్చి నేర్చుకుంటాం. ఒక ప్రదేశము యొక్క అక్షాంశాలు మరియు దీర్ఘాంశాల కొలతను కోణం, నిమిషాలు మరియు సెకను అను ప్రమాణాలతో గుర్తించెదరు.

మీకు తెలుసా? భారతదేశపు ప్రధాన భూభాగము $8^0 4'$ ఉత్తరం నుండి $37^0 6'$ ఉత్తర అక్షాంశము మరియు $68^0 7'$ తూర్పు నుండి $97^0 25'$ తూర్పు దీర్ఘాంశానికి మధ్య వ్యాపించి యున్నది. ఇక్కడ (^{0}) అనునది కోణం మరియు ($'$) అనునది నిమిషాలు అగును.

కృత్యము

ఆస్ట్రేలియా చిత్రాన్ని గడులను ఉపయోగించి వ్యాపనము గావించుము.



ఉ) రేఖాచిత్రాలు

గోళాకారంలో నున్న భూమి స్వరూపాన్ని, ఒక కాగితంపై సమతలముగా చిత్రించుటకు తోడ్పడు భూపట రచనా రేఖలకు "రేఖా చిత్రాలు/ ప్రక్షేపక చిత్రాలు" అని పేరు. "రేఖాచిత్రం" అను పదం ఎలా రూపొందెనో తెలుసా? అక్షాంశాలు, దీర్ఘాంశాలు మరియు నైసర్గిక ఎల్లలను కలిగిన ఒక భూగోళ నమూనాను ఊహించుము. ఈ భూగోళ నమూనా లోపల ఒక విద్యుద్దీపాన్ని వెలిగించి,

9th_Geography_Telugu_Unit 7.indd 240 16-08-2019 16:11:11

నమూనాపై ఒక సమతల కాగితమును ఉంచినపుడు, ఆ కాంతి భూగోళ నమూనాపై ఉన్న సరిహద్దులు, భూస్వరూప రేఖలన్నియూ కాగితంపై ప్రక్షేపించుటను పరిశీలింపవచ్చును. కావున, అక్షాంశాలు మరియు దీర్ఘాంశాల గోళాకార నమూనా అల్లికను సమతలముపై ప్రక్షేపించు ప్రక్రియకు "భూపట రేఖా చట్రం" అని పేరు. రేఖా చట్రాలు అనునవి భూమి ఆకారము, వైశాల్యము మరియు దిక్కులను సమర్థంగా భూపటములందు వినియోగించుటకై గీయబడుచున్నవి.



రేఖాచట్రాల ద్వారా భూపటములు రచించుటకు ప్రధానంగా మూడు పద్ధతులు అనుసరించబడుచున్నవి. అవి:

- స్థూపాకార రేఖా చట్రాలు
- శంఖాకార రేఖా చట్రాలు
- సమతల రేఖా చట్రాలు (శీర్షాకార /దిక్కోణ రేఖా చట్రాలు)



ఊ) భూపట అధ్యయన సూచీ (లెజెండ్)

భూపటమునందలి విషయాలను అర్థం చేసుకొనడానికి అనువుగా భూపటములకు క్రింద కుడి వైపు లేదా ఎడమ వైపు భూపట అధ్యయన సూచీ ఇవ్వబడును.

ఎ) సంప్రదాయ/ సంకేతాలు, గుర్తులు

భూపటము లేదా దేశపటములు అనునది ఒక అంతర్జాతీయ భాష అగును. కావున, భూపటములను అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో రూపొందించాలి. ప్రామాణిక సంకేతాలను వినియోగించాలి. వాటి అర్థాలను అధ్యయన సూచీ నందు ఇవ్వాలి. ప్రాదేశిక పటములందు భౌతిక మరియు సాంస్కృతిక అంశాలను అనుగుణమైన సంకేతాలు, గుర్తులు మరియు వివిధ రంగులతో స్పష్టంగా గుర్తించి భూపటములను రూపొందించాలి.

భూపటములందు ప్రధానంగా మూడు రకాల సంకేతాలు/ గుర్తులను ఉపయోగిస్తారు అవి:

1. **బిందు సంకేతాలు–** కట్టడ నిర్మాణాలు, నీటి నిలయాలు, త్రిమితీయ తీర దీపశిఖలు.
2. **రేఖా సంకేతాలు–**రైలు పట్టాలు, రహదారులు, విద్యుత్ సంధానాలు, టెలిఫోన్ సంధానాలు.
3. **ప్రదేశ /భూస్వరూప సంకేతాలు**– పంట పొలాలు, నీటి కుంటలు, పండ్ల తోటలు మరియు ద్రాక్ష తోటలు

మీకు తెలుసా?



భూమి యొక్క నిజమైన ఆకారము "జియాయిడ్" అగును. అనగా దీర్ఘాకార గోళము అని అర్థము. ఐక్యరాజ్యసమితి పతాకము నందు "అజిముతల్" అనబడు సమతల ధృవ రేఖా చట్రము గీయబడియున్నది. 1945 వ సంవత్సరం రూపొందింపబడిన ఐక్యరాజ్యసమితి. మొట్టమొదటి పతాకము నందు ఇది 90° పడమర దీర్ఘాంశానికి పైన గుర్తింపబడుటచే, ఉత్తర అమెరికా ప్రధానంగా కనబడుచుండెను. తరువాతి సంవత్సరం 180°తూర్పు, పసిఫిక్ మహాసముద్రానికి మధ్య కొంచెం పైన తటస్థంగా అంతర్జాతీయ దీర్ఘాంశం గీయబడెను. భూపటము 60° దక్షిణ అక్షాంశము నందు ముగియుట వలన అంటార్కిటికా కనబడుట లేదు.

9th_Geography_Telugu_Unit 7.indd 241 16-08-2019 16:11:11

భూపటములందు ఉపయోగించెడి రంగు సంకేతాలు:

1. గోధుమ రంగు :భూస్వరూపాంశాలు –సమోన్నత రేఖలు, భూక్షయీకృత ప్రాంతాలు, రాతి గుట్టలు, ఇసుక దిబ్బలు,ద్వితీయ లేదా కంకర రోడ్డు.
2. లేత నీలి రంగు :జల నిలయాలు –నీటి కాలువలు, సముద్రతీర ప్రాంతాలు, ఆనకట్టలు, సరస్సులు, బురద నేలలు,చిత్తడి నేలలు, నీటి కుంటలు, నదులు, నీటి నిల్వ తొట్టెలు.
3. ముదురు నీలం రంగు :జాతీయ జల మార్గాలు
4. ఆకుపచ్చ రంగు :స్థావర వనరులు –పంట పొలాలు, క్రీడా మైదానాలు, పచ్చిక బయళ్ళు, పండ్ల తోటలు, ద్రాక్ష తోటలు, వినోద మైదానాలు, అటవీ వనాలు.
5. నలుపు రంగు :నిర్మాణ స్థలాలు– రహదారులు, రైల్వే రహదారులు, భవనాలు, రాతి నిర్మాణాలు, వంతెనలు, సమాచార గోపురాలు, ఆనకట్ట గోడలు, పురావస్తు మరియు సొరంగ శిథిలాలు, టెలిఫోన్ సంధానాలు, విద్యుత్ సంధానాలు, గాలిమరలు మరియు సరిహద్దులు.
6. ఎరుపు రంగు :జాతీయ నిర్మాణాలు – జాతీయ, రాష్ట్రీయ మరియు ప్రధాన రహదారులు, సముద్రతీర దీపశిఖలు మరియు సముద్ర దీపస్తంభాలు.
7. గులాబీ రంగు :అంతర్జాతీయ సరిహద్దులు

సంప్రదాయ గుర్తులు మరియు సంకేతాలు

	కోట		కంకర రహదారి
	క్రైస్తవ దేవాలయం(చర్చి)		బండి బాట
	బౌద్ధ దేవాలయం		చెరువుగట్టు బాట
	స్మశానం		కాలిబాట వంతెన
	సత్రం		విమానాశ్రయం
	మసీదు		సముద్రతీర దీపశిఖ
	ఆలయం		విద్యుత్ సంధానం
PO	తపాలా కార్యాలయం		జీవ నీటి ఏరు
PS	రక్షకభట నిలయం		ఎండిన నీటి ఏరు
RH	విశ్రాంతి భవనం		నీటి కాలువ
CH	జిల్లా యాత్రికుల భవనం		ఎండిపోయిన నది
IB	పర్యవేక్షణా భవనం		రాతితో నిర్మించిన ఆనకట్ట
RS	రైలు నిలయం		మట్టితో నిర్మించిన ఆనకట్ట
	బ్రాడ్ గేజ్ రైలు మార్గం		శాశ్వత నివాస ప్రాంతం
	రైల్వే లెవెల్ క్రాసింగ్		తాత్కాలిక నివాసం
	కంకర రహదారి		పురాతన గోపురాలు

7.1.3 భూసర్వేక్షణ (సర్వే)

భూఉపరితలంపై ఒక నిర్ణీత స్థలము యొక్క కోణం, దిక్కు, వైశాల్యం, ఎత్తు మరియు దూరం వంటి అంశాలను నిర్ణీత భూ కొలత పరికరాలను ఉపయోగించి లెక్కించుటకు "భూ సర్వేక్షణ" అని పేరు. భూపటముల తయారీకి, క్షేత్ర స్థాయి వివరాలను పొందడానికి సర్వేక్షణ పరిజ్ఞానం తోడ్పడుచున్నది. సర్వేక్షణా జ్ఞాన నైపుణ్యం కలిగియుండుట భూపటములు ముఖ్యంగా నైసర్గిక స్వరూప పటములు రూపొందించుటకు అత్యంత దోహదపడును.

భౌగోళిక శాస్త్రవేత్తలు ఇనుప గొలుసు, పట్టక కోణమానిని, సమతల మేజా, డంపీ లెవెల్, అప్నే లెవల్,

భూపటాల తయారీకి భూగోళ శాస్త్రవేత్తలు ఉపయోగించెడి ఆధునిక సర్వేక్షణ పరికరాలు.











భూ సర్వేక్షణ ప్రాచీన చరిత్ర: ఈజిప్ట్ దేశంలో సర్వేయర్లు దారాలను వినియోగించి భూమిని కొలుచుటచే వారిని "కొలత దారం పట్టుకొనువారు" అని పిలిచిరి.



9th_Geography_Telugu_Unit 7.indd 242 16-08-2019 16:11:12

కోణ మాపకం, థియోడలైట్, టోటల్ స్టేషన్ మరియు GNSS వంటి ఆధునిక సర్వేక్షణా పరికరాలను ఉపయోగించి ఒక నిర్ణీత ప్రదేశం యొక్క దూరం, కోణం, ఎత్తు, విస్తీర్ణం వంటి అంశాలను స్పష్టంగా లెక్కించుచున్నారు.

7.2 సుదూర జ్ఞాన సంవేదిని – భూపట దత్తాంశాల వనరు

భూమిపై ఉన్నటువంటి వస్తువులను తాకకుండానే దూరం నుండి పరిశీలించుట, కొలుచుట వంటి ప్రక్రియల సాధనము "రిమోట్ సెన్సింగ్" అనబడును.

'రిమోట్' అనగా 'చాలాదూరం' అనియూ, 'సెన్సింగ్' అనగా 'పరిశీలించుట' లేదా గణాంకాలను సేకరించుట అని అర్థం. ఒక నిర్ధిష్ట సాంకేతిక సాధనము మరియు పద్ధతులను ఉపయోగించి, దూరము నుండియే ఒక ప్రదేశము/ ఒక వస్తువును గూర్చిన దత్తాంశాలను పొందు ప్రక్రియకు "రిమోట్ సెన్సింగ్" లేదా "సుదూర జ్ఞాన సంవేదిని" అనిపేరు.

మీకు తెలుసా?

మన శరీరంలో మూడు "సుదూర జ్ఞాన సంవేదిని" అంగములు కలవు అవి:

అ) కళ్ళు – దృశ్య జ్ఞానం,
ఆ) ముక్కు – వాసన జ్ఞానం
ఇ) చెవులు – వినికిడి జ్ఞానం



18 మరియు 19 వ శతాబ్ద కాలంలో బెలూన్లు మరియు పావురాల కాళ్ళకు కెమెరాలు కట్టి వినియోగించిన నాటి నుండి ఆధునిక సుదూర జ్ఞాన సంవేదిని కాలం వరకు రిమోట్ సెన్సింగ్ వ్యవస్థకు అతి పెద్ద చరిత్ర కలదు. 20వ శతాబ్దంలో గగనతల ఛాయాచిత్రాలు, ఉపగ్రహ ఛాయాచిత్రాలు మరియు సుదూర జ్ఞానసంవేదిని వంటి పరిజ్ఞానం అత్యంత వేగంగా అభివృద్ధి చెందెను.

7.2..1 గగనతల ఛాయా చిత్రణం

తక్కువ ఎత్తులో ప్రయాణించెడి పక్షుల కాళ్ళకు, బెలూన్లకు కెమెరాలు అమర్చుట ద్వారా విమానం, హెలికాప్టర్లు మరియు డ్రోన్ కెమెరాల ద్వారా; గగనతలం నుండి భూమిపై నిర్ణీత ప్రదేశాలను, వస్తు అంశాలను చిత్రించి దత్తాంశ వివరాలను సేకరించు ప్రక్రియకు "గగనతల ఛాయా చిత్రణం" అని పేరు. గగనతల ఛాయాచిత్రాలు ఒక నిర్ణీత ఎత్తు నుండి 10–30 సెకన్లకు ఒకసారి వంతున నిరంతరాయంగా చిత్రింపబడును. ఒక్కో చిత్రానికి దాని ముందు చిత్రం యొక్క చివరి భాగము కొంత జత చేయబడును. జత కూర్పు భాగాలను తొలగించి, ఛాయా చిత్రాలన్నింటినీ అనుసంధానం చేయుట ద్వారా నిర్ణీత ప్రదేశ దృశ్యాన్ని త్రిపరిమాణ (3D) రూపంలో రూపొందింపవచ్చును.

ప్రస్తుత కాలంలో వివాహాలు, భారీ సమావేశాలు, సభలు మొదలగు కార్యక్రమాలందు డ్రోన్‌లను వినియోగించి గగనతల ఛాయాచిత్రాలు తీస్తున్నారు.

మీకు తెలుసా?



రష్యా దేశపు ప్రఖ్యాత ఛాయాచిత్రకారుడు, విలేఖరి, నవలాకారుడు మరియు గాలి బుగ్గల రూపకర్త అయిన "ఫెలిక్స్ నడార్" అనునతడు మొట్టమొదటగా 1858న గగనతల ఛాయాచిత్రాలను చిత్రించెను. పారిస్ సొరంగ ఉద్యోగి అయిన ఫెలిక్స్ నడార్, 1853 వ సంవత్సరం ఛాయాచిత్రాన్ని కృత్రిమ వెలుగులో చిత్రించిన మొదటి వ్యక్తిగా ప్రసిద్ధి చెందాడు. క్రీ.శ. 1863వ సంవత్సరంలో ఫెలిక్స్ నడార్ "లీజెయింట్" అనబడు (6000మీ^{3}) అతి పెద్ద గాలిబుగ్గను రూపొందించెను.



డ్రోన్ ద్వారా గగనతల ఛాయాచిత్రం

7.2.2 ఉపగ్రహ జ్ఞాన సంవేదిని (Satellite Remote Sensing - SRS)

భూమి చుట్టూ పరిభ్రమింపజేయు కృత్రిమ ఉపగ్రహాల ద్వారా నిర్ణీత ప్రదేశము లేదా నిర్ణీత వస్తువిషయాలను గురించిన గణాంకాలను సేకరించెడి శాస్త్రమునకు ఉపగ్రహ

9th_Geography_Telugu_Unit 7.indd 243 16-08-2019 16:11:13

జ్ఞాన సంవేదిని అని పేరు. ఉపగ్రహ ఛాయాచిత్రం అను పదమునకు "ఉపగ్రహములు చిత్రించి పంపిన డిజిటల్ ఛాయాచిత్రాలు" అని అర్థం.

రిమోట్ సెన్సింగ్ నందలి ప్రధానాంశాలు

- శక్తి వనరు
- ప్రసార మార్గము
- లక్ష్యం
- గ్రాహకాలు

రిమోట్ సెన్సింగ్ మరియు విపత్తు యాజమాన్యం

భూకంపం, సునామీ, తుఫాను, అగ్నిపర్వత విస్ఫోటనం, వరదలు మరియు అడవుల్లో అగ్నిప్రమాదం వంటి ప్రకృతి విపత్తుల ఫలితాలను అధ్యయనం చేయుటకు, యాజమాన్యం గావించుటకు "రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ" విరివిగా ఉపయోగింపడుతున్నది. LANDSAT, CARTOSAT, OCEANSAT, మొదలగు ఉపగ్రహాల ద్వారా ప్రాథమిక దత్తాంశాలు సేకరింపబడును. అగ్ని ప్రమాదం మరియు వరదల సమాచారం ఖచ్చితంగా లెక్కింపబడి రెండు గంటల వ్యవధిలో సంబంధిత క్షేత్రానికి అందింపబడును. ఉదా॥ చైనా మరియు న్యూజిలాండ్‌లో జరిగిన భూకంపాలు, విక్టోరియా అడవుల అగ్నిప్రమాదం, కేరళ వరదలు, వన్య మృగాల సమాచారం, తీర రేఖల మార్పు, కనుమరుగైన విమానాలు మరియు నౌకలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా పరిశోధకులు గుర్తించుచున్నారు.

మీకు తెలుసా?

గగనతల ఛాయాచిత్రాలు మరియు ఉపగ్రహ చిత్రాల ద్వారా మనుషుల సమాచారాన్ని కనుగొనుటకు వీలుకాదు. కానీ, వారుపయోగించెడి మొబైల్ ఫోన్ సంకేతాల ఆధారంగా ఎక్కడున్నదీ సులభంగా కనుగొనవచ్చును.

ఉపగ్రహ జ్ఞాన సంవేదిని	గగనతల ఛాయా చిత్రణ
	
■ ఉపగ్రహ వ్యవస్థల తయారీకి భారీ వ్యయం, ముందస్తు ప్రణాళిక, నిర్మాణం, పరిశోధన మరియు వినియోగం వంటి ప్రక్రియలకు దాదాపు 10 సంవత్సరాలు అగును. ■ అతి తక్కువ సమయంలో ఒక ప్రదేశాన్ని గూర్చిన పూర్తి గణాంక విషయాలను సేకరించవచ్చు. ■ ప్రపంచ వ్యాప్త సేకరణకు ముందస్తు అనుమతి పొందాల్సిన పనిలేదు. ■ ఉపగ్రహాలు భూమిని చుట్టి వచ్చుట వలన కావలసిన ప్రాంతాన్ని మరలా వీక్షించవచ్చును. ■ ఉపగ్రహాల పనితీరును వాతావరణ మార్పు ఎక్కువగా బాధించదు. ■ సమాచారములు డిజిటల్ రూపంలో సేకరింపబడుట వలన సులభంగా విశ్లేషించి సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానించవచ్చును.	■ క్షేత్రస్థాయిలో స్వల్ప కాలవ్యవధిలో ప్రణాళిక చేసి, తక్కువ వ్యయంతో ఆచరింపవచ్చును . ■ విమానం, హెలికాప్టర్ లేదా డ్రోన్‌ల ద్వారా ఒక నిర్ణీత ప్రదేశాన్ని చిత్రించుటకు ఎక్కువ సమయం తీసుకొనును. ■ ఒక చిన్న ప్రదేశాన్ని చిత్రించడానికి కూడా అధికారుల ఆమోదం తప్పనిసరి. ■ మరలా చిత్రించాలంటే అదనపు వ్యయం, అదనపు ఆమోదం అవసరం . ■ వాతావరణ మార్పుల వలన గగనతల ఛాయా చిత్రణం అధికంగా బాధింపబడును. ■ సమాచారం సాదృశ్య రూపంలో (Analogue) సేకరింపబడుట వలన చిత్రాన్ని చిత్రించిన తర్వాత దానిని అభివృద్ధి చేయడం సాధ్యం కాదు.

9th_Geography_Telugu_Unit 7.indd 244 16-08-2019 16:11:13

7.2.3 విశ్వయాన ఉపగ్రహ వ్యవస్థ – GNSS [Global Navigation Satellite System]

ఎప్పుడైనా మీ మొబైల్ ఫోన్ ద్వారా కిరాయి కారుకు నమోదు చేశారా? మొబైల్‌ఫోన్ నందు మీరుప్రయాణించు మార్గమును, వాహనమున్న స్థలమును భూపటంనందు గుర్తించియున్నారా? ప్రయాణించెడి సమయంలోనే మీ ప్రయాణ కాలాన్ని లెక్కించడం ఎలా సాధ్యమైంది?

21వ శతాబ్దపు GNSS పరిజ్ఞానం సౌకర్యవంతమైన, భద్రత కలిగిన ప్రయాణానికి భరోసాను అందించుచున్నది. ఉపగ్రహంతో అనుసంధానం చేయబడిన ఒక చిన్న విద్యుదుపకరణం ద్వారా ప్రపంచంలో మనం ఎక్కడ ప్రయాణించాలన్నా, అక్కడి ప్రయాణ మార్గాన్ని, వాహనాన్ని సులభంగా గుర్తించెడి ఒక పర్యవేక్షకవ్యవస్థయే GNSS. వాహనచోదకుడు ఒక నిర్ణీత వేగం/ ప్రాంతం అధిగమించినపుడు, అప్రమత్తమయ్యేటట్లుగా కూడా GNSS తోడ్పడును. ఒక ఉపగ్రహ వ్యవస్థా భాగం భూ క్షేత్ర నియంత్రణ ప్రదేశంతో అనుసంధానింపబడి ఉనికిని గూర్చిన సమాచారమును అందించుచున్నది. ఉపగ్రహ సంకేతాలు, వినియోగదారులకు సమయం, వేగం మరియు ప్రయాణ సమయ వివరాలుగా మార్పుగావించి అందింపబడును.

GNSS - ఉదాహరణలు

- ఐరోపా దేశపు గెలీలియో
- USA యొక్క NAVSTAR అనబడు భూగోళ స్థానీయ వ్యవస్థ. (GPS)
- రష్యా దేశపు GLONASS [Global "naya Navigat sionnaya sputnikovaya sistema]
- చైనా దేశపు BeiDou ఉపగ్రహ యానక వ్యవస్థ.
- భారతదేశపు IRNSS [NAVIC] ఉపగ్రహ వ్యవస్థ.

అ) భూగోళ స్థానీయ వ్యవస్థ (GPS)

(Global Positioning System)

మన చరవాణిలందు, వాహనాలందు **GPS** వసతి లేకుండినచో, మనం దేనినో పోగొట్టుకున్నట్లుగా అనుభూతిని పొందేటట్లు **GPS**అత్యంతప్రాముఖ్యతనుసంతరించుకున్నది. ప్రస్తుతం విరివిగా వినియోగించబడుతున్న **GPS** వ్యవస్థ మొట్టమొదటగా అమెరికా దేశ సైనిక వ్యవస్థచే (**DOD**) రూపొందింపబడినది. ఇది 1995 నందు పూర్తి స్థాయిలో వినియోగించుకొనబడెను. **NAVSTAR (Navigation Satellite Timing And Ranging)** అనునది భూ ఉపరితలం నుండి 20,350 కిలోమీటర్ల ఎత్తు నందు 6 భూ కక్ష్యలలో పరిభ్రమించెడి 24 అమెరికా దేశ ఉపగ్రహాల యొక్క ఉమ్మడి వ్యవస్థ అగును. ఒక్కో ఉపగ్రహం నిరంతర సమాచార సేకరణ నిమిత్తం, భూమిని రోజుకు రెండుసార్లు చుట్టివచ్చును. **GPS** పరికరాలు కావలసిన కొలతలు, ఆకారాలలో లభ్యమగును. **GPS** వ్యవస్థ కలిగిన పరికరాన్ని చేతిలో ఉంచుకొని లేదా నౌకలు, విమానాలు, సరుకుల రవాణా మరియు వాహనాలకు **GPS** ను అమర్చి వినియోగించుకోవచ్చును.

GPS వ్యవస్థ లాభాలు

- చరవాణి, గడియారం, బుల్డోజర్, సరుకుల రవాణా నౌకలు, ATM యంత్రాలందు GPS పరిజ్ఞానం విశిష్టంగా ఉపయోగపడును.
- GPS యొక్క ప్రధాన ఉద్దేశ్యం సమర్థవంతమైన రవాణా గణాంకాలను (దూరం, మార్గం, దిక్కు) అందించుట. ఇది సైనిక చర్యలకు, యుద్ధ సన్నద్ధతా చర్యలకు అత్యంత దోహదకారి. ఇది ఒక విశ్వసనీయ యాత్రా దర్శిని.
- విపత్తులు, ఉపశమన చర్యలు, అత్యవసర సేవలు, విపత్తు సహాయక చర్యలు వంటి ప్రక్రియలందు GPS వ్యవస్థ అత్యంత ఉపయోగపడును.
- వాతావరణ హెచ్చరికలు జారీ, భూకంప పర్యవేక్షణ మరియు పర్యావరణ భద్రతా చర్యలను GPS వ్యవస్థ ద్వారా సమర్థంగా నిర్వహించవచ్చును.

ఆ) భౌగోళిక సమాచార వ్యవస్థ (GIS)

- భౌగోళిక సమాచార వ్యవస్థ అనునది GPS మరియు రిమోట్ సెన్సింగ్ వ్యవస్థల ద్వారా నిర్ణీత ప్రదేశమును గూర్చి సేకరించిన భారీ సమాచారమును నిర్వహించెడి ఒక కంప్యూటర్ ఆధారిత పరికరము. కంప్యూటర్ హార్డ్‌వేర్,

9th_Geography_Telugu_Unit 7.indd 245 16-08-2019 16:11:13

సాఫ్ట్‌వేర్, జియోగ్రాఫిక్ డేటా మరియు సిబ్బందిల ఉమ్మడి వ్యవస్థయే "భౌగోళిక సమాచార వ్యవస్థ" అగును.

G – Geographic నిర్ణీత ప్రదేశం

I – Information వాస్తవ విషయ క్రమం

S – System అమరిక,

కెనడాకు చెందిన "వాల్డో టాబ్లర్ మరియు రోజర్ టాంలింసన్" లచే 1950లో GIS పరిచయం చేయబడెను. ప్రజా వినియోగ నిమిత్తం GIS పరికర వ్యవస్థలు గూగుల్ మ్యాప్స్, యాహు మ్యాప్స్ మరియు గూగుల్ ఎర్త్ లందు విరివిగా అందింపబడుచున్నది.

GIS లోని ప్రధాన అంశం "ప్రదేశం". భూపటమునందు మనకు తెలియని ప్రదేశాన్ని గుర్తించడానికి, తెలిసిన ప్రదేశం నుండి అనుసంధానం చేయడం ద్వారా గ్రహింపవచ్చును. ఆ ప్రదేశం యొక్క ఒక్కో గణాంకము ఒక్కో ప్రత్యేక "స్తరము" (Layer) నందు సేకరింపబడును. ఈ GIS స్తరములను అవసరానికి అనుగుణంగా ఉపయోగించుకోవడం, తొలగించడం చేయవచ్చు. ఉదాహరణ: వైద్యశాలలు, పాఠశాలలు, జలాశయాలు, ఉద్యానవనాలు మరియు ద్రవ్య వినియోగ యంత్రాలు (ATM) గణాంకాలను ఆధారంగా చేసుకుని "కంప్యూటర్ పటములు" రూపొందించవచ్చును.

7.3 భువన్ (Bhuvan)

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థచే 2009, ఆగష్టు 12న రూపొందింపబడిన ఉచిత అంతర్జాల ఆధారిత కంప్యూటర్ అప్లికేషన్ "భువన్". భువన్ అను సంస్కృత పదానికి భూమి అని అర్థం. కార్టోశాట్-1, కార్టోశాట్ -2 వంటి ఇస్రోకు చెందిన ఏడు ఉపగ్రహాలు ఒక సంవత్సరం ముందు నమోదు చేసిన ఇండియన్ రిమోట్ సెన్సింగ్ చిత్రాలను భువన్ ద్వారా విశ్లేషింప వీలగును. 'భువన్'ను అంతర్జాలంతో అనుసంధానించడం ద్వారా మనకు ఇష్టమైన ప్రదేశాలను, వార్తల్లో ప్రముఖమైన సంఘటనా స్థలాలను, తాము వెళ్ళడానికి వీలుకాని స్థలాలను అక్షాంశ, దీర్ఘాంశాల ప్రాతిపదికగా సదృశ్యంగా చూడవచ్చును. శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు, విధాన నిర్ణేతలు, విద్యా నిపుణులు మరియు సామాన్య ప్రజలు విరివిగా వినియోగించుటకు 'భువన్' అత్యంత దోహదకారి.

సారాంశము

- భూ విస్తీర్ణ కొలతలను నమోదుచేయు ప్రక్రియ "భూసర్వేక్షణ" అనబడును.
- అనాక్సిమాండర్ అను గ్రీకు శాస్త్రవేత్త మొట్టమొదటి ప్రపంచపటమును రచించెను.
- ప్రపంచాన్ని పూర్తిగా లేదా పాక్షికంగా భూపటములు ప్రదర్శించుచున్నవి.
- భూపటములను రూపొందించెడి శాస్త్రకళను 'దేశపట రచనా శాస్త్రం' అని పిలుస్తారు.
- భూ పటములు శీర్షిక, కొలత, దిక్కు, రేఖాగడి, రేఖాచట్రం, భూపట సూచీ, సంప్రదాయ చిహ్నాలు, సంకేతాలు వంటి అంతర్భాగాలను కలిగి యుండును.
- భూపటము నందలి నిర్ణీత ప్రదేశాన్ని గుర్తించెడి రేఖలే రేఖాచట్రాలు.
- సుదూర జ్ఞాన సంవేదిని అనగా దూరంలోనున్న వస్తువులు, ప్రదేశాలను గూర్చిన సమాచారాన్ని సేకరించుట అని అర్థం.
- విశ్వయాన ఉపగ్రహ వ్యవస్థ (GNSS) అనునది ప్రయాణ వాహనం ఉన్న స్థలమును గుర్తించుట మరియు రవాణా మార్గాన్ని పర్యవేక్షణ చేయునట్టి సాంకేతిక పరిజ్ఞానం .
- కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, జియోగ్రాఫిక్ డేటా మరియు సిబ్బంది వివరాల కలయికయే భౌగోళిక సమాచార వ్యవస్థ (GIS).

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎంపిక చేయుము

1. 20వ శతాబ్దంలోని భూస్వరూప కొలతల ఆధునిక రూపం _____ .

   అ) భౌగోళిక చిత్రాలు

   ఆ) గగనతల ఛాయాచిత్రాలు

   ఇ) భూపటములు

   ఈ) ఉపగ్రహ చిత్రాలు

2. భూ పటము యొక్క ప్రధాన విషయాన్ని తెలిపెడి అంశం _____ .

   అ) శీర్షిక ఆ) కొలత

9th_Geography_Telugu_Unit 7.indd 246 16-08-2019 16:11:13

ఇ) దిక్కు ఈ) భూపట సూచీ

3. భూపటములందలి నిర్దిష్ట భావాన్ని తెలియజేయ సంకేతాలు _____ .

అ) సంప్రదాయ సంకేతాలు మరియు గుర్తులు.

ఆ) సమన్వయ బిందువులు

ఇ) రేఖా చిత్రాలు

ఈ) దిక్కులు.

4. ఎక్కువ వైశాల్యములో తక్కువ వివరాలను అందించు భూపటములు

అ) గరిష్ట కొలతల పటము

ఆ) విషయగత పటము

ఇ) నైసర్గిక పటము.

ఈ) కనిష్ట కొలతల పటము.

5. భౌగోళిక స్థానీయ వ్యవస్థ నందలి ఉపగ్రహాల సంఖ్య _____ .

అ) 7 ఆ) 24

ఇ) 32 ఈ) 64

II. జతపరచుము

1.	భూపట రచనా కళ మరియు విజ్ఞానం	– అ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు (USA)
2.	విషయాత్మక భూపటము	– ఆ) జియాయిడ్
3.	భూమి యొక్క నిజ ఆకారము	– ఇ) ఇన్ మార్శాట్
4.	ఒక ఉపగ్రహము	– ఈ) రాజకీయ పటము
5.	NAVSTAR	– ఉ) దేశ పట రచనా శాస్త్రం

III. ఇవ్వబడిన కథనాలను పరిశీలించి, సరియైన దానిని గుర్తించుము

1. కథనం (A): రేఖాగడులయందు లంబ మరియు సమాంతర రేఖలు ఖండించుకొనెడి స్థలం వద్ద గల బిందువులు 'సమన్వయ బిందువులు' అనబడును.

కారణం (R): సమాంతరంగా మరియు లంబముగా పయనించు రేఖలు క్రమముగా ఉత్తరాంక రేఖలు మరియు పూర్వాంక రేఖలు అనబడుచున్నవి.

అ) కథనం (A), కారణం (R) రెండూ సరియే; (R) అనునది (A) ను వివరించుచున్నది.

ఆ) కథనం (A), కారణం (R) రెండూ సరియే; (R) అనునది (A) ను వివరించుట లేదు.

ఇ) కథనం (A) సరి; కారణం (R) సరికాదు.

ఈ) కథనం (A) సరికాదు; కారణం (R) సరి.

2. కథనం (A): ఒక భూపటము నందలి సమాచారమును అర్థం చేసుకోవడానికి భూపట సూచీ తోడ్పడుట లేదు.

కారణం (R): ఇది భూపటమునకు క్రింది భాగంలో కుడివైపు లేదా ఎడమవైపు ఇవ్వబడియుండును.

అ) కథనం (A) సరికాదు; కారణం (R) సరి.

ఆ) కథనం(A) మరియు కారణం (R) రెండూ సరియే; (R) అనునది (A)ను వివరించుట లేదు.

ఇ) కథనం(A) సరి; కారణం(R) సరికాదు.

ఈ) కథనం(A) మరియు కారణం (R) రెండూ సరియే; (R) అనునది (A)ను వివరించుచున్నది.

IV. సంక్షిప్త రూప జవాబుల నిమ్ము

1. భూమిని గూర్చిన సమాచారాలను అందించు వివిధ పద్ధతులేవి?
2. భూపటం/దేశ పటం అనగా నేమి?
3. భూపటమునందలి ప్రధాన అంశాలేవి?
4. A మరియు B అను నగరాల మధ్య గల దూరం 5 కి.మీ. ఈ దూరం 5సెం.మీ రేఖతో భూ పటము పై సూచింపబడెను. ఈ దూరమునకు ప్రతినిధిత్వ భిన్నమును (RF) లెక్కింపుము?
5. కొన్ని భూ సర్వేక్షణ సాధనాలను తెలుపుము?
6. సుదూర జ్ఞాన సంవేదిని నిర్వచింపుము?
7. రిమోట్ సెన్సింగ్ నందలి ఘటకాంశాలు ఏవేవి?

V. కారణమును తెలుపుము

1. ఉపగ్రహ చిత్రాలు భూపటముల తయారీని ఉద్దీపనం గావించును.
2. భూగోళ వేత్తల ప్రధాన సాధనం "భూ పటము".
3. రేఖా చట్రములు భూ పటమునందు ఒక నిర్ణీత స్థలాన్ని గుర్తించుటకు తోడ్పడును.

9th_Geography_Telugu_Unit 7.indd 247 16-08-2019 16:11:13

VI. భేదములను జాబితా చేయుము

1. భూగోళం మరియు భూపటం
2. ప్రకటన పద్ధతి మరియు ప్రతినిధిత్వ భిన్న పద్ధతి
3. గగనతల ఛాయాచిత్రాలు మరియు ఉపగ్రహ చిత్రాలు.
4. భౌగోళిక సమాచార వ్యవస్థ (GIS) మరియు భౌగోళిక స్థానీయ వ్యవస్థ (GPS)

VII. పరిచ్ఛేద రూప జవాబులనిమ్ము

1. "భూపటముల కొలత" అంటే ఏమిటి? వర్గీకరించుము.
2. "దిక్కులు" అను అంశంపై చిత్ర సహిత జ్ఞాపిక వ్రాయుము.
3. భూగోళ స్థానీయ వ్యవస్థ యొక్క ఉపయోగాలను తెల్పి, ఏదేని ఒక దానిని వివరించుము.
4. విజ్ఞాన శాస్త్రవేత్తలు, విధాన నిర్ణేతలు మరియు సామాన్య ప్రజలకు 'భువన్' విశిష్టకరంగా ఉపయోగపడును. ఈ వ్యాఖ్యను నిరూపించుము.

VIII. భూపటముల అభ్యాస కృత్యాలు

1. దేశపట పుస్తకమును (Atlas) ఉపయోగించి, కింది వివరాలను తమిళనాడు నైసర్గిక పటమునందు గుర్తించుము.

అ) చెన్నై నగర అక్షాంశం మరియు దీర్ఘాంశ రేఖల వ్యాప్తి.

ఆ) 10^0 ఉత్తరం; 78^0 తూర్పు అక్షాంశ దీర్ఘాంశాలను కలిగిన నగరం.

ఇ) 11^0ఉత్తరం; 76^0 తూర్పు అక్షాంశ దీర్ఘాంశాలను కలిగిన నగరం.

ఈ) 'కన్యాకుమారి' యొక్క అక్షాంశం మరియు దీర్ఘాంశ రేఖల వ్యాప్తి.

IX. అత్యున్నత ఆలోచనాత్మక ప్రశ్నలు

1. ఉపగ్రహాలు లేనటువంటి ప్రపంచమును నీవు ఊహింపగలవా?
2. నీవొక భూపట రూపకర్త అని ఊహించుకొనుము. మీ నివాస ప్రాంతానికి తగిన భూపటమును గీయుము.

అంతర్జాల కృత్యము

దేశపటముల నైపుణ్యాలు

ఈ కృత్యం ద్వారా భూ పటము నందలి రెండు ప్రదేశాల మధ్యగల దూరమును తెలుసుకోవచ్చును.



విధానం

సోపానం 1: URL ను వినియోగించి, లేదా QR సంకేతాన్ని ఉపయోగించి కృత్యాచరణ పుటకు వెళ్లుము.

సోపానం 2: "Polyline" బటన్ నొక్కి, భూ పటమునందలి ఏదేని రెండు ప్రదేశాలను ఎంపిక చేయుము.

సోపానం 3: తర్వాత రేఖలను ఒకటిగా చేర్చినచో, ఆ రెండు ప్రదేశాల మధ్య గల దూరము మైళ్ళు మరియు కిలోమీటర్లలో తెలియును.

సోపానం 4: '+' మరియు '–' బటన్‌లను వినియోగించి 'zoom in' మరియు 'zoom out' చేయవచ్చును.

URL:
https://mapmaker.nationalgeographic.org/ (or) scan the QR Code

*చిత్రాలు సూచనకు మాత్రమే.

9th_Geography_Telugu_Unit 7.indd 248 16-08-2019 16:11:14

అధ్యాయము

8

విపత్తు నిర్వహణ
విపత్తు ప్రతిస్పందన మార్గాలు

అభ్యసన లక్ష్యాలు

- విపత్తు నిర్వహణలోని దశలను తెలుసుకోవడం.
- సునామీ, భూకంపాలు, విధ్వంసాలు మరియు అగ్ని ప్రమాదాలను ఎదుర్కొను చర్యలను గురించి తెలుసుకోవడం.
- అల్లర్లు లేదా విధ్వంసాలను ఎదుర్కొను లేదా ప్రతిస్పందించే మార్గాలు.

అధ్యయనం-సునామీ

ఆ రోజు 2004 డిసెంబర్ 26, ఉదయం 8 గంటల ముందే సికడస్ చీకట్లో మునిగి ఉండింది. మానవులతో పాటు సమస్త జీవరాశుల్ని మింగివేసే రాక్షస అల 'లాబూన్', దాని సముద్ర గుహ నుండి భీకరంగా బయటకు రావడాన్ని హిందూ మహాసముద్రం సమీపంలోని అండమాన్ దీవుల్లో నివసించే 'మోకేన్' అనే ఆదిమ జాతి ప్రజలు గుర్తించారు. తర్వాత ఏం జరగబోతుంది అనేది వారికి తెలుసు. అలల తాకిడికి దీవిలోని అశుభ్రత, మురికి కడిగి వేయబడింది. తర్వాత లాబూన్ అలల హెచ్చరికను గుర్తించిన పెద్దలు తమ పిల్లలను పిలిచి "సముద్ర నీటిమట్టం తగ్గితే తక్షణం మీరు ఎత్తైన ప్రదేశాలకు వెళ్లిపొండి"అని హెచ్చరించారు.

సుమత్రా దీవులకు సమీపంలో 9.1 రిక్టార్ కొలతలో ఏర్పడిన భూకంపం మూలంగా ఉద్భవించిన సునామీ అలలు తాకిడికి అండమాన్-నికోబార్ దీవులు వణికిపోయాయి. ఈ దీవుల్లో 1879 మంది మరణించారని, సుమారు 5600 మంది జాడ తెలియకుండా పోయారని గణాంకాలు తెలియజేశాయి. లాబూన్‌మరియు అలాంటివే మరిన్ని కథలను విన్న ఈ దీవుల స్థానిక ఆదిమ జాతి ప్రజలు సునామీ నుండి తప్పించుకొన్నారు. దక్షిణ నికోబార్ దీవుల్లో మరణించిన చాలామంది బయటి ప్రపంచానికి చెందిన ఆధునిక ప్రజలే. అలల ప్రమాద హెచ్చరికలు ఆధునిక ప్రజలకు తెలియకపోయింది.

పరిచయం

మానవులు తరతరాలుగా చెబుతూ వస్తున్న కథలు విపత్తుల నుంచి కాపాడుకోవడానికి దోహదపడుతున్నాయి. ఈ కథలు మానవ శాస్త్రవేత్తలకు, సామాజిక విజ్ఞానవేత్తలకు ఉపయోగకరంగా ఉంటున్నాయి. అయితే, గత దశాబ్దం నుండి భూగోళశాస్త్రవేత్తలు సాధారణ ప్రజల యెడ విపత్తును గురించి అవగాహన కలిగించుట మరియు విపత్తు సన్నద్ధత చర్యలు వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇలాంటి తరుణంలో, శాస్త్రవేత్తలు ప్రకృతీ విపత్తులను గూర్చి తెలుసుకోవడానికి, ఇలాంటి అతిశయోక్తితో కూడిన కథలు ఎంతగానో దోహదపడుతున్నాయి. కావున, ఇలాంటి విపత్తులను సంభవించినపుడు ఎలా ప్రతిస్పందించవలెనో ఈ పాఠ్యాంశం ద్వారా తెలుసుకొందాం.

భారీ స్థాయిలో ఆస్తి, ప్రాణ నష్టాన్ని కలిగించెడి అత్యంత వినాశకరమైన ఉపద్రవానికి "విపత్తు" అని పేరు.

8.1 విపత్తులు- ప్రతిస్పందన

ప్రకృతి సహజ స్థితుల పునర్నిర్మాణం, బాధితులకు పునరావాస కల్పన, కోల్పోయిన జీవనాధారమును మరలా కల్పించడం, అత్యవసర కనీస వసతుల కల్పన మొదలైనవన్నీ విపత్తుల ప్రతిస్పందనలవుతాయి. విపత్తులను ఎదుర్కోవడం, ప్రాణాలను కాపాడడం, ప్రథమ చికిత్స, రహదారుల నిర్మాణం, సమాచార వ్యవస్థ కల్పన మొదలైన వాటిని కొనసాగిస్తూ, ఆహారం, నీరు, నివాస సదుపాయాలు కల్పించడం కూడా ప్రతిస్పందనలవుతాయి.

9th_Geography_Telugu_Unit 8.indd 249 16-08-2019 16:11:17

విపత్తులను మొదట ఎదుర్కొనేవారు లేక స్పందించేవారు ఎవరు?

సాధారణ ప్రజలు విపత్తులను ఎదుర్కోవడానికి లేదా స్పందించడానికి అవసరమైన మార్గదర్శకాలను చేపట్టవలెను. రక్షక భటులు, అగ్నిమాపక సిబ్బంది, అత్యవసర వైద్య బృందాలు మొదలైనవారు విపత్తులనుంచి ప్రజలను కాపాడే ప్రధాన రక్షకులు. అగ్ని ప్రమాదాలు, వరదలు, సంఘ విద్రోహచర్యలు ఇలాంటివి ఏవి జరిగిననూ క్షేత్రస్థాయిలో ఉండవలసింది వీరే. ఆ తర్వాతనే వైద్యశాలలు, మానసిక వైద్య నిపుణులు మొదలైనవారు సేవలందిస్తారు. విపత్తుల నిర్వహణ అనునది నివారణ, ఉపశమనం, సంసిద్ధంగా ఉండడం, ప్రతిస్పందన మరియు పునర్నిర్మాణము అనే అంశాలతో కూడి ఉంటుంది.

నవీన విపత్తు నిర్వహణ అనేది సాధారణ నివారణకు అతీతమైనది. విపత్తు రాకమునుపే రక్షణ ప్రణాళిక, సంసిద్ధ కార్యకలాపాలు, సంస్థాగత ప్రణాళికలు, శిక్షణ, సమాచార బదలాయింపు, ప్రజలకు తెలియపరచడం మరియు ఇతర శాఖలు సమ్మిళితమై ఉంటాయి. సంక్షోభం లేదా క్లిష్ట పరిస్థితుల నిర్వహణ అనేది కూడా ముఖ్యమైనదే. అయితే ఇది విపత్తుల నిర్వహణలో ఒక భాగం మాత్రమే.



విపత్తుల నిర్వహణా చక్రం

విపత్తుల నిర్వహణ యొక్కసాంప్రదాయక విధి విధానం అనేది పలు కార్యకలాపాల సోపానాలను కలిగి ఉంది. దీనిని విపత్తుల నిర్వహణా చక్రంగా తెలియజేయవచ్చు. సమాజం ఏ విధంగా విపత్తులకు ప్రతిస్పందిస్తుందో అనే అంశం ఇక్కడ కేంద్రీకరించబడింది.

8.1.1 భూకంపం

భూఫలకాల కదలిక వల్ల భూమిలోని ఏదో ఒక ప్రాంతంలో హఠాత్తుగా ఏర్పడే ప్రకంపనాలను "భూకంపం" అంటాం. భూకంపం భూఫలకాల అంచు లేక హద్దులలో ఏర్పడుతుంది. భూమి యందు భూకంపం పుట్టిన స్థానాన్ని భూకంప కేంద్రం అంటాం. భూకంప కేంద్రానికి లంబ దిశలో భూ ఉపరితలంలో కనిపించు ప్రదేశాన్ని కేంద్ర బిందువు అంటాం. భూకంప ప్రభావం అధికంగా ఈ కేంద్ర బిందువు చుట్టూ ఉంటుంది. భూకంప తీవ్రతను 'సిస్మోగ్రాఫ్'(భూకంప లేఖిని)తో కొలుస్తారు. భూకంపం వస్తే ఎలా స్పందించాలో ఇప్పుడు చూద్దాం.

మీకు తెలుసా?

1. జపాన్ దేశం పూర్తిగా భూకంప తాకిడికి గురయ్యే ప్రాంతాల్లో ఉంది. ప్రపంచంలోనే అధికంగా భూకంపాలు సంభవించే దేశాల్లో ఇదొకటి.
2. నిజానికి ప్రపంచంలోనే అత్యధికంగా భూకంపాలు సంభవించే దేశం ఏది? ఇండోనేషియా, ఈ దేశం జపాన్ కంటే విస్తీర్ణంలో పెద్దది కాబట్టి అత్యధికంగా భూకంపాలు సంభవిస్తాయి.
3. ఒక చదరపు కిలోమీటర్ విస్తీర్ణంలో అత్యధిక భూకంపాలు సంభవించే దేశాల్లో టోంగా, ఫిజి మరియు ఇండోనేషియా దేశాలు ముందంజలో ఉన్నాయి. ఎందుకంటే ఇవి తీవ్ర భూకంప తాకిడి మండలంలో ఉన్నాయి.

భూకంప సమయంలో ఏం చేయాలి?

కొన్ని సాధారణ చిన్న భూకంపాలు రాబోవు పెద్ద భూకంపానికి సంకేతం. మనం దూరంగా వెళ్ళిపోవడం కంటే సమీపంలోని భద్రమైన చోటును ఎంచుకోవడం మంచిది. భూకంపాలు ఆగిపోయేంతవరకు ఆ స్థలంలోనే ఉండటం మేలు.

భవనాలు లేక కట్టడాల లోపల ఉంటే:

1. గది లోపల ఉన్న ఏదైనా గట్టి మేజాబల్ల కిందకి వెళ్లి, తల, ఎద భాగాన్ని మోకాళ్ళ దగ్గరకు వచ్చి ఒక చేత్తో తలను, మరో చేత్తో మేజా కాలును గట్టిగా పట్టుకోండి. బల్ల కింద ఉన్న స్థలాన్ని బట్టి శరీరం మడచి కూర్చోవచ్చు లేదా పడుకోవచ్చు. ఒకవేళ గదిలో ఏవీ లేకుండా ఏదో ఒక భద్రమైన మూలకు వెళ్ళి మోకాళ్లపై కూర్చుని రెండు చేతులతో తలను పూర్తిగా మూసివేసే స్థితిలో కూర్చోండి.
2. గది లోపలి బలమైన అడ్డ దూలాలు కింద, గది మూల, మంచం లేక మేజా కింద మోకాళ్లపై కూర్చొని తమను తాము కాపాడుకోవచ్చు.
3. అద్దాలు అమర్చిన కిటికీలు, వెలుపలి తలుపులు, గోడలు, పడిపోయే స్థితిలో ఉన్న వస్తువులు, విద్యుత్ పరికరాలు మొదలైన వాటికి దూరంగా ఉండండి.
4. భూప్రకంపనలు ఆగేంతవరకు అలాగే ఉండి, ఆగిన తర్వాత బయటకు వచ్చేయడం ఉత్తమం.

9th_Geography_Telugu_Unit 8.indd 250 16-08-2019 16:11:18

భవనాలు లేదా కట్టడాలకు వెలుపల ఉంటే:

1. భవనాలు, వృక్షాలు, విద్యుత్ స్తంభాల కింద, విద్యుత్ తీగల కింద ఉండరాదు.
2. వెలుపలి చదునైన ప్రదేశాల్లో ఉంటే అక్కడే ఉండవలెను. అత్యధిక విపత్తు లేక మరణాలు కూలిపోయే గోడలు, భవనాలు కింద, పగిలి పోయి దూరంగా విసరబడ్డ గాజు వస్తువులు, కిందికి జారి పడే వస్తువుల మూలంగా సంభవిస్తున్నాయి.

నడిచే వాహనాల్లో ఉంటే:

1. తక్షణం వాహనాన్ని ఆపండి. అదీ భవనం సమీపంలో, వృక్షాల కింద, విద్యుత్ తీగలు, స్తంభాలు, వంతెనల కింద ఆపకండి.
2. భూకంపం ఆగిన తర్వాత రహదారిని జాగ్రత్తగా గమనించి వెళ్ళండి. ఎందుకంటే విద్యుత్ తీగలు, దెబ్బతిన్న భవనాలు, రహదారులు మీకు ప్రమాదం కావచ్చు.

కృత్యం

భూకంపం-జాగృతి

భూకంపం సంభవించినప్పుడు మనం అక్కడే ఉన్నట్లయితే తక్షణం ఏం చేయాలి? ఇది ముఖ్యమైన అంశం, ఒకవేళ తరగతి గదిలో ఉంటే!

"డ్రాప్! కవర్!, మరియు హోల్డ్ ఆన్"ఈ మూడు పదాలను అనుసరిద్దాం. ఎలాగంటే "మోకాళ్ళను వంచి మేజా బల్ల కింద కూర్చొని లేక పడుకోవడం "డ్రాప్". ఒక చేత్తో తలను చేర్చి పట్టుకోవడం "కవర్". మరో చేత్తో మేజా కాలిని పట్టుకోవడం "హోల్డ్ ఆన్". గదిలో ఏ సామాన్లు లేనట్లయితే, ఒక మూల మోకాళ్లపై కూర్చుని, రెండు చేతులతో తలను పూర్తిగా కప్పివేస్తూ పట్టుకోవాలి.

8.1.2 సునామీ (రాక్షస అలలు)



సునామీ భారీ ఆస్తి నష్టాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తుంది. భూకంపాలు, సముద్రం లోపలి నేల భాగాలు జారడం, అగ్నిపర్వతాల విస్ఫోటనం, గ్రహ శకలాలు పడడం మొదలగు వాటి కారణంగా ఏర్పడే నిరంతర భారీ సముద్ర అలల సమూహమే సునామీ. ఇది సుమారు 10-30 మీ. ఎత్తులో గంటకు 700-800 కి.మీ. వేగంతో వెళ్ళగలవు. సునామీ అలలు మూలంగా వరదలు ఏర్పడును. వీటి వల్ల విద్యుత్, రవాణా, సమాచార మరియు నీటి సరఫరా వ్యవస్థలు బాధింపబడుతాయి.

సునామీ-ప్రతిస్పందన ఎలా?

1. మొదట మీరున్న ఇల్లు, బడి, పని చేసే స్థలం, తరచుగా వెళ్లి వచ్చే ప్రదేశాలు మొదలైనవి తీర ప్రాంతంలో ఉన్నాయేమో గమనించండి.
2. సునామీ అలల తాకిడి సమయంలో ఇల్లు, బడి, పని చేసే స్థలం, తరచుగా ప్రయాణించే ప్రదేశాలు మొదలగు వాటి నుండి సులభంగా బయటకి వచ్చే ఏర్పాటు చేసుకోవాలి.
3. సునామీ హెచ్చరికలను గూర్చి తెలుసుకోవడానికై రేడియో లేదా దూరదర్శినిని చూడండి.
4. సునామీని గురించి కుటుంబ సభ్యులందరూ చర్చించాలి. సునామీ వచ్చినట్లైతే, దానిని ఎలా ఎదుర్కోవాలో చర్చించడం ద్వారా, సునామీ సంభవించిన సమయంలో తగిన సంసిద్ధతతో ఉండవచ్చును. భయాన్ని విడనాడి సమయానుకూలంగా వ్యవహరింపవచ్చును.

సునామీ తర్వాత చేయాల్సిందేమిటి?

1. సునామీ గూర్చిన వర్తమాన విషయాలను, పరిస్థితులను గూర్చి రేడియో లేదా దూరదర్శిని ద్వారా తెలుసుకోవాలి.
2. మీరు గాయపడితే వెంటనే ప్రథమ చికిత్సను తీసుకోవాలి. గాయపడిన ప్రజలకు సాయంచేయాలి.
3. సునామీ ప్రమాదం నుండి ఎవరినైనా కాపాడదలచుకొంటే సుశిక్షితులైన నిపుణులు, తగిన ఉపకరణాలు గల వారికి సమాచారం అందించాలి.
4. అత్యవసర సహాయం కావలసిన పిల్లలు, వృద్ధులు, రవాణా సౌకర్యాలు లేనివారు, ఎక్కువ మంది గల ఉమ్మడి కుటుంబాలు, దివ్యాంగులు మొదలైన వారికి సహాయం అందించాలి.
5. భవనం లేదా కట్టడాల చుట్టూ నీరు నిలిచి ఉంటే వెంటనే ఖాళీ చేయాలి. ఎందుకంటే నీటి వరద మూలంగా పునాది బలహీనపడి భవనం మునిగిపోవచ్చు లేక గోడలు బీటలువారి పడిపోయి భవనం కూలిపోవచ్చు.
6. గ్యాస్ సిలిండర్ నుంచి ఇంధనం వాసనను గమనించండి, ఒకవేళ వాసన వస్తే సిలిండర్ ఆపి కిటికీలు తెరిచి బయటకు వచ్చేయండి.

8.1.3 విద్రోహచర్యలు/అల్లర్లు

విద్రోహ చర్యలు లేక అల్లర్లు లేక ఉగ్రవాదం అనేవి నాటకీయంగా ఉన్నప్పటికీ, ముఠా లేక గుంపు ఏదేని ప్రకృతి వైపరీత్యం లాగానే అత్యంత ప్రమాదకరమైన

9th_Geography_Telugu_Unit 8.indd 251 16-08-2019 16:11:18

వాళ్ళు. ప్రపంచవ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు విద్రోహ చర్యల మూలంగా ప్రాణాలు కోల్పోతున్నారు. అనేక జాతి, మత, రాజకీయ, వర్గ, ఆర్థిక, సామాజిక కారణాల వల్ల ఈ ఉద్యమాలు జరుగుతున్నాయి. ఇవి ప్రణాళిక ప్రకారం జరగకపోవచ్చు. 2015 ఏప్రిల్ 11, తేదీన 'ప్యూ' పరిశోధన సంస్థ జరిపిన శోధనలో 198 దేశాలల్లో సిరియా, నైజీరియా, ఇరాక్ తర్వాత ఇండియా అసహనం అధికంగా ఉన్న దేశాల జాబితాలో నాలుగవ స్థానంలో ఉంది.

ఒకవేళ మీరు అల్లర్లు జరిగే ప్రదేశం నుండి వెంటనే వెళ్ళలేక పోతున్నారంటే, ప్రమాదం నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి కింది సూచనలు పాటించాలి.

అల్లర్లు లేక విద్రోహ చర్యల నుండి కాపాడుకోవాలంటే:

ప్రయాణాలు చేస్తున్నప్పుడు:

1. ఉద్రిక్తమైన ప్రాంతాల గురించి ముందే సమాచారం తెలుసుకోవాలి.
2. మీరు అలాంటి ప్రాంతాలను దాటి వెళ్లాల్సివుంటే అప్రమత్తంగా ఉండాలి. ఆ దారి కాకుండా వేరే దారి ఎంచుకోవడం ఉత్తమం.
3. పోలీసులు, రక్షక దళాలు విధులు నిర్వహిస్తున్న ప్రాంతాలకు వెళ్ళకూడదు.

అల్లర్లలో చిక్కుకొన్నట్లయితే:

1. మీరు అల్లర్లలో చిక్కుకున్నారనుకుందాం. జన సమూహంలో ఏ ప్రదేశం భద్రమైనదనిపిస్తే వెంటనే అక్కడికి వెళిపొండి. జాగ్రత్తగా గుంపు నుండి విడిపోయి ఏదేని రక్షిత భవనంలో ఉండండి లేదా సరియైన మార్గం లేక సందు ద్వారా బయట పడండి. వీలుకాని పరిస్థితుల్లో అల్లర్ల గుంపు వెళ్లిపోయిన తర్వాత బయటకు వచ్చి గమ్యం కేసి వెళ్లిపొండి.
2. అల్లర్లు జరుగుతున్న ప్రదేశం నుండి హుషారుగా నడచి వెళ్ళండి. పరుగెత్తారంటే మీపై అల్లరిమూకల దృష్టి మరలగలదు.
3. ఒకవేళ రక్షక దళాలు మిమ్మల్ని ఖైదు చేస్తే వాళ్ళను ఎదిరించడమో, పారిపోవడమో చేయకండి. వాళ్లతో పాటు వెళ్లి నిజాయితీగా మీ గురించి వివరించండి. లేదంటే చట్టపరంగా మిమ్మల్ని మీరు కాపాడుకొనే మార్గాలను ఎంచుకోండి.
4. అల్లరిమూకలు మీతోపాటు ఉంటే వారిని అనుసరించండి. బయటి వ్యక్తిగా వారి దృష్టిలో పడకుండా జాగ్రత్త పడండి. దుకాణాలకు ముందు ఉన్న అద్దాలపై మీ బింబం కనపడకుండా జాగ్రత్త వహించండి. మంచి సందర్భం చూసి మెల్లగా బయటపడండి.
5. తుపాకి ప్రేలుళ్లు వినిపిస్తే వెంటనే సమాంతరంగా నేలపై పడుకొని ముఖాన్ని మెడను చేతులతో మూసివేయండి.

8.1.4 అగ్ని ప్రమాదాలు

వేడి వాతావరణం మరియు ఆకురాలు కాలంలో చెట్లు అధికంగా ఉన్న అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు ఏర్పడుతాయి. అడవులే కాకుండా గడ్డి మైదానాలు, ఎడారి ప్రాంతాల్లో కూడా అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి.

నిప్పుతో గాలి చేరితే మరింత వేగంగా దావానలం వ్యాపిస్తుంది. అగ్ని అనేది భవనాలను, కొయ్య వంతెనలు, స్తంభాలు, విద్యుత్ తీగలు, సమాచార వ్యవస్థ తీగలు, వాయు ఇంధన గిడ్డంగులను కాల్చి నాశనం చేస్తుంది. మానవులు, జంతుజాలానికి కూడా గాయాలు, ప్రాణహాని జరగవచ్చు.

మెరుపులు, ఉష్ణ ప్రాంతాలలో ఏర్పడే నిప్పుధూళి కణాలు, అగ్నిపర్వత విస్పోటనాలు, మానవుల వల్ల ఏర్పడే అగ్ని ప్రమాదాలు మొదలైనవన్నీ అగ్ని ప్రమాదాలకు మూల కారణాలు.

అడవులు కాలడం వల్ల ఏర్పడే పొగ సమీప మానవ నివాస ప్రాంతాలను కప్పివేస్తుంది. ఫలితంగా ప్రాణులకు శ్వాసకోశ ఇబ్బందులు ఏర్పడతాయి.

భారతదేశంలో అగ్ని ప్రమాదాల వల్ల ఏడాదికి సుమారు 25,000 మంది మరణిస్తున్నారు. వీరిలో 66% మంది స్త్రీలే. అగ్ని ప్రమాదాల వల్ల రోజుకి 42 మంది స్త్రీలు, 21 మంది పురుషులు మరణిస్తున్నారని అంచనా.

ఎందుకో చెప్పగలరా!

పొగ, నిప్పు కంటే ప్రమాదకరం, ఎందుకు?



9th_Geography_Telugu_Unit 8.indd 252 16-08-2019 16:11:19

అగ్ని ప్రమాదాలు సంభవిస్తే చేయాల్సినవి, చేయకూడనివి.

1. మీరు ఉన్న భవనం యొక్క అత్యవసర ద్వారం, భవన ప్రణాళిక మొదలగునవి తెలుసుకోవాలి.
2. ప్రమాద హెచ్చరిక శబ్దం వినిపించగానే ప్రశాంతంగా, వేగంగా బయటకు వెళ్లి పోవాలి.
3. తలుపులు తీయడానికి ముందు అరచేతి వెనుక భాగంతో తలుపును తాకి చూడాలి. వేడి అనిపిస్తే తలుపులను తీయకండి.
4. మీరు బయటికి వచ్చే దారిలో పొగక్రమ్మి ఉన్నట్లయితే కిందికి వంగి లేదా ప్రాకి అటువైపుకి వెళ్లిపొండి.
5. భవనంలో నుంచి బయటపడే మార్గాలను తెలుసుకోండి.
6. నిప్పు నియంత్రణ సాధనం, అత్యవసర అలారం, అత్యవసర ద్వారం మొదలగునవి ఎక్కడున్నాయో తెలుసుకోవాలి.

కృత్యము

అగ్ని ప్రమాదం-జాగృతి కృత్యం:

అగ్ని ప్రమాదాల నుండి కాపాడుకోవాలంటే "స్టాప్! డ్రాప్! రోల్!" మీ బట్టలకు నిప్పు అంటుకుంటే స్థిరంగా నిలబడండి 'స్టాప్'. నేలపై పడుకోండి 'డ్రాప్'. మంటలు వ్యాపించకుండా శరీరాన్ని మోకాళ్లు వంచి మడుచుకోండి 'రోల్'.

అగ్ని ప్రమాదాలు సంభవిస్తే పాటించాల్సినవి:

1. ప్రశాంతంగా ఉండండి.
2. సమీపంలోని అగ్ని ప్రమాద హెచ్చరిక అలారం మీటను నొక్కండి. లేదా 112 నెంబరుకు ఫోన్ చేయండి.
3. ఫోనులో వారికి మీ పేరు, మీరు ఉన్న ప్రదేశాన్ని స్పష్టంగా చెప్పండి. మీరు ఏం చేయాలో వారినే అడిగి తెలుసుకొని, జాగ్రత్తగా ఆ సూచనలను పాటించండి. అవసరమైతే మరలా ఫోన్ చేయండి.
4. భవనాన్ని వదలి బయటకు వచ్చేయండి.
5. మీతో పాటు ఇతరులను కూడా బయటకు వచ్చేయమని చెప్పండి.
6. ప్రమాద సమయంలో పరుగెత్తకుండా, నడిచి వెళ్ళడం మంచిది.
7. ఎలివేటర్లు, లిఫ్ట్‌లను ఉపయోగించకండి. మెట్లను ఉపయోగించండి.

ఉన్నత యోచిత ప్రశ్న

మీ ఇంటికి సమీపంలో ఉన్న వృక్షాల యొక్క కొమ్మలను 3 మీటర్ల ఎత్తుకు దిగువన కత్తిరించి వేస్తారు. ఎందుకు?

మూల్యాంకనము

I. సరియైన జవాబును గుర్తించండి.

1. కింది వాటిలో విపత్తులకు మొదట స్పందించేవారు వీరు కాదు.

   అ) పోలీసు అధికారులు

   ఆ) అగ్నిమాపక దళం

   ఇ) బీమా ఏజెంట్లు

   ఈ) అత్యవసర వైద్య బృందం

   C9GX3

2. "డ్రాప్, కవర్ మరియు హోల్డ్ ఆన్" దేనిని సూచిస్తుంది.

   అ) అగ్ని ప్రమాదాలు ఆ) భూకంపాలు

   ఇ) సునామీ ఈ) అల్లర్లు

3. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పిలవాల్సిన ఫోన్ నెంబర్.

   అ) 114 ఆ) 112

   ఇ) 115 ఈ) 118

4. కింది కథనములో ఏది సరికాదు?

   అ) అగ్ని ప్రమాద సమయాల్లో "స్టాప్, డ్రాప్, రోల్" పాటించాలి.

   ఆ) "డ్రాప్, కవర్ మరియు హోల్డ్ ఆన్" అనేది భూకంప జాగృత నినాదం.

   ఇ) "సముద్ర మట్టం తగ్గడం గమనించి మీరు ఎత్తైన ప్రదేశాలకు వెళ్లిపొండి" అనేది వరదలు వచ్చినప్పుడు చెప్పే జాగృత నినాదం.

   ఈ) తుపాకి ప్రేలిన శబ్దం వినగానే నేలపై సమాంతరంగా పడుకొని తల, మెడ భాగాలు చేతితో కప్పి వేయాలి.

5. కింది కథనంలో (statements) భూకంప ప్రతిస్పందనతో సంబంధమున్నది ఏది?

   అ) "పోలీసులు, రక్షక దళాలు విధులు నిర్వహిస్తున్న ప్రాంతాలకు వెళ్ళరాదు."

9th_Geography_Telugu_Unit 8.indd 253 17-08-2019 15:42:13

ఆ) "సముద్ర మట్టం నుండి మీ వీధి ఎంత ఎత్తులో ఉంది మరియు సముద్ర తీరం నుండి ఎంత దూరంలో ఉంది అని తెలుసుకోవాలి."

ఇ) "గాజు కిటికీలు, బయటి తలుపులు, గోడలు మరియు సులభంగా పడిపోయే విద్యుత్ పరికరాలు, కొయ్య సామాన్లు మొదలైన వాటికి దూరంగా ఉండాలి."

ఈ) తలుపు తెరిచే ముందు అరచేతి వెనుక భాగంతో తాకిన వేడిగా ఉన్నట్లయితే తలుపును తెరవకూడదు.

II. ఒకటి రెండు వాక్యాలలో జవాబులు ఇవ్వండి.

1. విపత్తులకు మొదట స్పందించేవారు ఎవరు?
2. విపత్తులు–నిర్వహణ చక్రంలో నాలుగు దశలు ఏవి?
3. జపాన్‌లో అధిక సంఖ్యలో భూప్రకంపనలు సంభవించినప్పటికీ, ఇండోనేషియాలో మాత్రమే అత్యధిక సంఖ్యలో భూకంపాలు సంభవిస్తాయి. ఎందుకు?
4. భారతదేశంలో ఒక రోజుకి ఎంత మంది పురుషులు మరియు స్త్రీలు అగ్ని ప్రమాదాలు వల్ల మరణిస్తున్నారు?
5. సునామీ జరిగిన తరువాత ఏమి చేయాలి?

III. క్లుప్తంగా జవాబులు ఇవ్వండి.

1. సునామీ గురించి క్లుప్తంగా రాయండి.
2. భూకంప సమయంలో మీరు భవనాలకు లోపల ఉన్నట్లయితే ఏం చేస్తారు?
3. సునామీ వచ్చినప్పుడు ఏ విధంగా స్పందిస్తావు?
4. అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు ఏం చేయాలో మూడు వాక్యాల్లో రాయి.

కృత్యాలు

1. అగ్ని ప్రమాదాల రక్షణ కోసం జాగృతి శిక్షణ.
2. భూకంపాల సమయంలో ఆత్మరక్షణ కోసం జాగృతి శిక్షణ.

పరిశీలనా గ్రంథాలు

1. Disaster management Module, TNSCERT.
2. NDMA.
3. Wikipedia

అంతర్జాల వనరులు

http://www.ndmindia.nic.in/

Helpline Numbers

011-23438252

011-23438253

011-1070

9th_Geography_Telugu_Unit 8.indd 254 16-08-2019 16:11:19

పదకోశము

Asthenosphere	ప్రతిబింబ రహిత ఆవరణం	శిలావరణం క్రిందుగా అమరియున్న భూపటలం యొక్క బాహ్యపొర
Air current	గాలి ప్రవాహం	గాలి పైకి క్రిందికి చలించుట
Cataclysms	ఉపద్రవం	ప్రకృతి యందు భారీ వినాశనం కలిగించెడి సంఘటన
Condensation	ద్రవీభవనం	నీటి ఆవిరి నీరుగా మార్పు చెందుట
Continental drift	ఖండముల చలనం	భూగ్రహము నందలి ఖండాలు చలించుట
Coriolis Force	కొరియాలిస్ బలము	భూభ్రమణం వలన గాలులు తమ వాస్తవిక మార్గం నుండి తొలగిపోవడం
Doldrums	నిర్వాత మండలం	50 ఉత్తరం మరియు 50 దక్షిణ అక్షాంశాల మధ్య అమరియున్న అయనరేఖ అల్పపీడన ప్రాంతం
Eruption	విస్ఫోటనం	అగ్నిపర్వతం నుండి దహనశిలలు, అగ్నికీలలు, బూడిద వంటివి విరజిమ్మబడుట
Geology		భూమి యొక్క నిర్మాణము, భూమిపై లభ్యమగు పదార్థాలు, వాటి పరిణామ చరిత్ర మరియు భూప్రక్రియలను గూర్చి అధ్యయనం చేయు శాస్త్రము.
Hazard	విపత్తు	ప్రాణ భీతిని కలిగించు చర్య
Hostility	ప్రతికూలత	అన్యోన్యత లేకపోవడం
Inquisitive	జిజ్ఞాస	అభ్యసన విషయాల పట్ల ఆసక్తి
Internal Radioactivity	అంతర రేఢియోధార్మికత	భూమిలోపల రేడియోధార్మిక లోహాల నుండి వెలువడు వికిరణాలు, భూపలకాల చలనశక్తిగా పనిచేయుట
Lair	మృగనివాసం	అడవి జంతువుల నివాస స్థలం
Mitigation	ఉపశమన చర్య	ప్రమాద తీవ్రతను తగ్గించు చర్య
Normal Lapse rate	సాధారణ ఉష్ణక్షీణత	1కి.మీ ఎత్తుకు 6.5^0 .. చొప్పున వాతావరణ ఉష్ణోగ్రత తగ్గుట.
Orogeny	పర్వతమాలోద్భవం	భూపటలము నందలి పీడన ప్రభావం వలన పర్వతాలు రూపొందుట.
Pacific ring of fire	పసిఫిక్ అగ్నివలయం	అధిక అగ్ని పర్వతాలు దాగియున్న పసిఫిక్ మహాసముద్రానికి చుట్టూ ఉన్న ప్రాంతం

9th_Geography_Telugu_Unit 8.indd 255 16-08-2019 16:11:19

Pangea	పాంజియా	తొలి మీసోజాయిక్ యుగం మరియు చివరి పాలియోజాయిక్ యుగము నందు రూపొందిన అతిపెద్ద భూఖండము
Panthalasa	పాంథలాసా	పాంజియాను ఆవరించియున్న
Predicament	సంకట స్థితి	
Rehabilitation	పునరావాసం	కొన్ని శిక్షణలు మరియు చికిత్సల ద్వారా సాధారన జీవన స్థితులను కల్పించుట.
Riot	అల్లర్లు	అధిక సంఖ్యలోని ప్రజలు అరుస్తూ, విధ్వంసాన్ని సృష్టిస్తూ, నియంత్రణ లేకుండా విచ్చలవిడిగా డాడిచేయుట.
Unscathed	సురక్షితం	గాయం, ప్రమాదం వంటివి లేకుండా భద్రంగా ఉండడం.
Wind vane	వాతాదిగ్ధర్శిని	గాలి ఏ దిక్కు నుండి వీస్తుందో తెలియజేయు పరికరం. దీనిని పవనమార్గ సూచీ (విండ్ కాక్) అని కూడా అంటారు.

9th_Geography_Telugu_Unit 8.indd 256 16-08-2019 16:11:19

పౌరశాస్త్రము

CIVICS

9th_Civics_Telugu_Unit_1.indd 257 21-01-2023 14:52:42

అధ్యాయము 1

ప్రభుత్వ స్వరూపములు–ప్రజాస్వామ్యము

అభ్యసన ఉద్దేశ్యాలు

- ప్రభుత్వ స్వరూపములను గూర్చి తెలుసుకొనుట
- ప్రజాస్వామ్యము యొక్క అర్థమును తెలుసుకొనుట.
- ప్రజాస్వామ్యము యొక్క లాభ, నష్టములను గురించి తెలుసుకొనుట.
- భారత ప్రజాస్వామ్యము ఎదుర్కొనుచున్న సవాళ్ళను గురించి తెలుసుకొనుట.

R3UXB

పరిచయము

ప్రస్తుత ప్రపంచములో అనేక దేశములు పలురకములైన ప్రభుత్వ అమరికలను అనుసరించినను, ఆధునిక ప్రపంచము ప్రజాస్వామ్యమునే అధికముగా ఆచరించబడుచున్నది. ప్రపంచములో వివిధ ప్రభుత్వ స్వరూపములు ఎట్లు అభివృద్ధి చెందియున్నవి అను విషయమును గూర్చి ఈ పాఠ్యాంశములో తెలుసుకొందాము.

1. ప్రభుత్వ స్వరూపములు

అధికారము ఎవరి దగ్గర ఉన్నది అనుఅంశం మీద ఒక దేశము యొక్క పరిపాలన ఆధారపడి యుండును. ప్రభుత్వము వివిధ రూపాలలో కల్గియుండును. అవి : ఉన్నత రాచరికము, రాచరికము, ఏకఛత్రాధిపత్యము, రాజ్యాధిపత్యము, ప్రజాస్వామ్యము మరియు గణతంత్రము.

1.1 ఉన్నత రాచరికము (Aristocracy)

ఒక చిన్న ప్రత్యేక అధికార వర్గం (ప్రభువులు) చేతిలో పాలన ఉండే ప్రభుత్వ స్వరూపం.

ఉదా: ఇంగ్లాండు, స్పెయిను.

1.2 రాచరికము (Monarchy)

ఒక వ్యక్తి (రాజు/రాణి) పరిపాలనలో ఏర్పడు ప్రభుత్వమునే రాచరికమందురు రాజ్యాంగ రాచరికం.

ఉదా : భూటాన్, ఓమన్, ఖతార్.

1.3 ఏకఛత్రాధిపత్యము (Autocracy)

ఒక వ్యక్తి సంపూర్ణ అధికారము కల్గి ఏర్పాటు చేయబడిన ప్రభుత్వమును ఏకఛత్రాధిపత్యము అందురు.

ఉదా: ఉత్తర కొరియా, సౌదీ అరేబియా.

1.4 రాజ్యాధిపత్యము (Oligarchy)

ఒక చిన్న ప్రజా సమూహము ఒక దేశమును లేక ఆ దేశపు వ్యవహారములను నియంత్రించుటను "రాజ్యాధిపత్యప్రభుత్వం" అందురు.

ఉదా : గత సోవియట్ యూనియన్, చైనా, వెనుజులా.

1.5 మతాధిపత్యము (Theocracy)

మత గురువులు తమను తాము భగవంతునిగా ప్రకటించుకొని భగవంతుని పేరు మీద, ఏర్పాటు చేయు ప్రభుత్వమునే "మతాధిపత్యము" అందురు.

ఉదా: వాటికన్.



ప్రభుత్వ అమరికలు

9th_Civics_Telugu_Unit_1.indd 258 21-01-2023 14:52:42

1.6 ప్రజాస్వామ్యము (Democracy)

ఒక దేశములో ఓటు హక్కు కల్గిన ఆదేశ పౌరులచే ఎన్నుకొనబడిన ప్రజా ప్రతినిధి లేక అధిక మెజారిటీ పొందిన రాజకీయ పార్టీ చేత ఏర్పాటు చేయబడిన ప్రభుత్వమును "ప్రజాప్రభుత్వము" అందురు.

ఉదా: ఇండియా, అమెరికా సంయుక్త రాష్ట్రములు, ఫ్రాన్స్.

1.7 గణతంత్రము (Republic)

ప్రజలు మరియు వారి చేత ఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధులచే సంపూర్ణ అధికారమును కల్గిన ప్రభుత్వ విధానమును "గణతంత్ర" మందురు. ఈ విధమైన ప్రభుత్వములో ఒక రాజుకు బదులు ప్రజలచే ఎన్నుకొనబడిన, లేక నియమింపబడిన దేశ అధ్యక్షుడు ఉండును.

ఉదా : ఇండియా, ఆస్ట్రేలియా.

మీకు తెలుసా?

రిపబ్లిక్ అను పదము మొదటిసారిగా సా.శ.పూ 500లో రోమ్ నందు ఉద్భవించినది. ఇది రెస్‌పబ్బికా అను లాటిన్ పదము నుంచి వచ్చినది. పౌర విషయాలు అని దీని అర్థము.

2. ప్రజాస్వామ్యము అనగానేమి?

- ప్రజలు తమ ప్రతినిధులను తామే ఎన్నుకొను అవకాశము కల్పించు విధానమును "ప్రజాస్వామ్యము" అందురు.
- ప్రజలచే ఎన్నుకొనబడిన నాయకులు మాత్రమే దేశమును పాలించుటకు అర్హులు.
- ప్రజలు స్వతంత్రముగా తమ అభిప్రాయములను తెలుపుటకు, ఒక సంస్థను ఏర్పాటు చేయుటకు, పోరాటములు జరుపుటకు హక్కు కలిగి యుందురు.

2.1 ప్రజాస్వామ్యము యొక్క అర్థము (Meaning of Democracy)

ప్రజాస్వామ్యమనునది ప్రజలు ప్రత్యక్షంగానో లేక తమ ప్రతినిధుల ద్వారానో అధికారములను చెలాయించు ప్రభుత్వ విధానము. దీని అర్థము దేశ ప్రజల చేతిలో పాలనా అధికారము ఉండును. ఇంకను ప్రజలు తమ ప్రతినిధులను ఒక నిర్ధిష్ట కాల వ్యవధికి ప్రత్యక్షముగానో లేక పరోక్షముగానో స్వతంత్రనిష్పక్షపాత ఎన్నికల ద్వారా ఎన్నుకొందురు.

మీకు తెలుసా?

ప్రజాస్వామ్యము Democracy అను పదము రెండు గ్రీకు పదముల నుండి గ్రహించబడినది. అవి : డెమోస్ (Demos) మరియు క్రటియా, (Cratia) డెమోస్ అనగా ప్రజలు. క్రటియా అనగా అధికారము లేక పరిపాలన. కావున ప్రజాస్వామ్యము ప్రజల యొక్క అధికారమును తెలియపరచును.

2.2 నిర్వచనము (Definition)

"ఒక నిజమైన ప్రజాస్వామ్యము అనునది 20 మంది సమూహముగా ఏర్పడి ఒకచోట కూర్చొని పనిచేయుట కాదు. ఇది దిగువ స్థాయిలో గ్రామ ప్రజల చేత నిర్వహించబడునది. అని మన జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయము.



అమెరికా మాజీ అధ్యక్షుడైన అబ్రహాం లింకన్ అభిప్రాయము ప్రకారము ప్రజాస్వామ్యమునది ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజల కొరకు ఏర్పరచబడిన ప్రభుత్వము.



అబ్రహం లింకన్

2.3 ప్రజాస్వామ్యము యొక్క ముఖ్యాంశములు (Salient Features of Democracy)

1. ప్రజల చేత ఎన్నుకొనబడు ప్రజా ప్రతినిధులు తమ అంతిమ నిర్ణయము తీసుకొను అధికారము కలిగియుందురు.
2. స్వేచ్ఛాపూరిత నిష్పక్షపాత ఎన్నికలు.

9th_Civics_Telugu_Unit_1.indd 259 21-01-2023 14:52:43



3. సమ ఓటు విలువ కలిగిన వయోజన ఓటు హక్కు (18 సం॥ నిండిన పౌరులందరికి)
4. ప్రాథమిక హక్కులు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ సంరక్షణ.

2.4 ప్రజాస్వామ్య పరిణామము (Evolution of Democracy)

ప్రాచీన గ్రీకు దేశము మరియు ఏథెన్స్ దేశములలో కొన్ని నగర రాజ్యాలలో 2500 సంవత్సరములకు పూర్వము ప్రజాస్వామ్య విధానము ఉద్భవించినది. భారతదేశములో వేదకాలమునకు మునుపే ప్రజాస్వామ్య సంస్థలు యుండెను అను విషయాన్ని తెలుసుకొనుట చాలా ముఖ్యము. ప్రాచీన భారతదేశములో స్వయంప్రతిపత్తి కల్గిన గ్రామ సంఘము, స్థానిక ప్రభుత్వము యొక్క ప్రాథమిక అంగము అని చాణక్యుని అర్థశాస్త్రము తెలియజేయుచున్నది. ప్రాచీన తమిళనాడులో చోళుల గ్రామ పరిపాలనో "కుడవోలై" పద్ధతి ప్రఖ్యాతి గాంచినది. స్వేచ్ఛ, సమానత్వము, సౌభ్రాతృత్వం, జవాబుదారీతనం, పారదర్శకత మరియు నమ్మకము వంటి విలువలు ప్రజాస్వామ్యము యొక్క అభివృద్ధిని ప్రతిబింబించుచున్నది.

ప్రాచీన ఏథెన్సులో ప్రజాస్వామ్యం.
సా.శ.పూ 6వ శతాబ్దం



2.6 ప్రజాస్వామ్యములోని రకములు (Types of Democracy)

ప్రజాస్వామ్యము 2 రకములు. అవి

1. ప్రత్యక్ష ప్రజాస్వామ్యము
2. పరోక్ష ప్రజాస్వామ్యము

ప్రజాస్వామ్యములోని రకములు ప్రజలు సమానముగా పాల్గొనుటకు అనుమతించు సామాజిక నిర్మాణము లేక ప్రభుత్వమును తెలుపుచున్నది.

2.6.1 ప్రత్యక్ష ప్రజాస్వామ్యము

ప్రభుత్వ వ్యవహారములపై ప్రజలు తమ ఆసక్తిని తామే ప్రత్యక్షంగా వ్యక్తపరచు విధానమును "ప్రత్యక్ష ప్రజాస్వామ్యము" అందురు.

ఉదా: ప్రాచీన గ్రీకు నగర రాజ్యములు, స్విట్జర్‌లాండు.

2.6.2 పరోక్ష ప్రజాస్వామ్యము

ప్రభుత్వ వ్యవహారములపై ప్రజలు తమ ఆసక్తిని, తమచే ఎన్నుకొనబడిన ప్రజా ప్రతినిధుల ద్వారా వ్యక్తపరచు విధానమును పరోక్ష ప్రజాస్వామ్యము అందురు.

ఉదా. ఇండియా, USA మరియు UK

2.7 ప్రజాస్వామ్యము లాభ, నష్టములు (Merits and Demerits of Democracy)

లాభములు

1. బాధ్యత మరియు జవాబుదారీతనము కలిగిన ప్రభుత్వము
2. సమానత్వము మరియు సౌభ్రాతృత్వము
3. సామాన్య ప్రజల మధ్య బాధ్యతా భావనను పెంచుట
4. స్థానిక స్వపరిపాలన
5. అందరికి అభివృద్ధి మరియు సంక్షేమం
6. ప్రఖ్యాతి చెందిన సార్వభౌమత్వము
7. సోదరభావము మరియు సహకారము

9th_Civics_Telugu_Unit_1.indd 260 21-01-2023 14:52:43

2.5 ప్రజాస్వామ్య ప్రభుత్వము యొక్క రూపములు



నష్టములు

1. పరోక్ష లేక ప్రాతినిధ్య స్వభావము గల ప్రజాస్వామ్యము.
2. ప్రజలలో ఆసక్తి లేకపోవుట వలన ఎన్నికలలో ఎన్నికలలో తక్కువ శాతము నమోదగుట.
3. కొన్ని సమయాలలో అస్థిర ప్రభుత్వమునకు దారి తీయును.
4. నిర్ణయము తీసుకొను విషయములో ఆలస్యము.

2.8 భారతదేశములో ప్రజాస్వామ్యము (Democracy in India)

భారతదేశము పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానమును అనుసరిస్తున్నది. దేశము. భారత పార్లమెంటు ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులను కల్గియున్నది. ఇది దేశమునకు అవసరమగు చట్టములను తయారుచేయును. నిర్ణయములను తీసుకొనుటలో ప్రజల పాత్ర మరియు పౌరుల ఆమోదము పార్లమెంటరీ ప్రభుత్వ విధానములోని రెండు ముఖ్యమైన అంశములు.

భారతదేశము ప్రపంచములోనే అతి పెద్ద ప్రజాస్వామ్యదేశము. భారతదేశములో ప్రజాస్వామ్యము 5 ముఖ్య సిద్ధాంతములపై ఆధారపడి పనిచేయును. అవి : సార్వభౌమత్వము, సామ్యవాదము, లౌకికత్వము, ప్రజాస్వామ్యము మరియు గణతంత్రము.

భారత రాజ్యాంగము ద్వారా సార్వత్రిక వయోజన ఓటు హక్కు ఇవ్వబడియున్నది. ఇందులో 18 సంవత్సరముల వయస్సు కలిగిన పౌరులందరికీ జాతి, మత, వర్ణ, లింగ భేదము, విద్య, ఆర్థిక భేదములు లేకుండా ఎన్నికలలో పాల్గొను హక్కు ఇవ్వబడియున్నది.



భారత పార్లమెంటు

మీకు తెలుసా?

1912-13వ సంవత్సరములో బ్రిటీష్ భవన నిర్మాణ నిపుణులైన ఎడ్విన్ లుటియెన్స్ మరియు హెర్బర్ట్ బేకర్ అనువారు భారతదేశములో పార్లమెంటు భవన నిర్మాణమునకు రూపకల్పన చేసిరి. దీని నిర్మాణము 1921వ సంవత్సరములో ప్రారంభమై 1927వ సంవత్సరములో ముగిసినది.

9th_Civics_Telugu_Unit_1.indd 261 21-01-2023 14:52:43

2.9 భారతదేశములో ఎన్నికలు (Elections in India)

భారత ప్రభుత్వము ఒక పాక్షిక సమాఖ్య ప్రభుత్వ పద్ధతిని కలిగిన దేశము. దీనిలో కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము మరియు స్థానిక సంస్థలకు ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకొందురు. భారతదేశములో సాధారణ ఎన్నికలను భారత ఎన్నికల సంఘము నిర్వహించును. భారత పార్లమెంటులోని దిగువ సభ అయిన లోక్ సభలో మెజారిటీ పార్టీ నాయకుని భారత రాష్ట్రపతి ప్రధానమంత్రిగా నియమించును.

మీకు తెలుసా?

పార్లమెంటులోని రెండు సభలు	
లోక్ సభ దిగువ సభ ప్రజాప్రతినిధుల సభ	రాజ్య సభ ఎగువ సభ రాష్ట్రములకు ప్రాతినిత్యము వహించు సభ

లోక్ సభ సభ్యులను సాధారణ ఎన్నికల ద్వారా 5 సంవత్సరములకు ఒకసారి ప్రత్యక్షముగా ఎన్నుకొందురు.

సాధారణముగా రాష్ట్రపతి ఆంగ్లో-ఇండియన్ సంతతికి చెందిన ఇద్దరు సభ్యులను నియమించును. భారత పార్లమెంటులోని ఎగువ సభ అయిన రాజ్యసభ సభ్యులు రాష్ట్ర శాసనసభలు మరియు కేంద్రపాలిత ప్రాంతములకు ఎన్నికైన శాసన సభ్యులచే ఎన్నుకొనబడుదురు. సాహిత్యము, విజ్ఞానము, కళలు, సామాజికసేవ వంటి వివిధ రంగాలలో విశేషమైన సేవ చేసిన 12 మంది విజ్ఞులను రాష్ట్రపతి ఈ సభకు నియమించును.

2.10 ప్రజాస్వామ్య భారతదేశ మొదటి ఎన్నికలు (The First Elections in Democratic India)

భారతదేశము స్వాతంత్ర్యము పొందిన తర్వాత పార్లమెంటునకు మొట్టమొదట సార్వత్రిక ఎన్నికలు 1951వ సంవత్సరము అక్టోబరు 25వ తేదీ నుండి 1952 వ సంవత్సరము ఫిబ్రవరి 21వ తేదీ వరకు పలు దశలలో ఎన్నికలు జరిగినది. మొత్తము 489 స్థానములలో 364 స్థానములలో అఖిల భారత జాతీయ కాంగ్రెసు విజయము పొంది పరిపాలన చేపట్టినది. స్వతంత్ర భారతదేశములో ప్రజల చేత ఎన్నుకొనబడిన మొట్ట మొదటి ప్రధాని "జవహర్‌లాల్ నెహ్రూ".



భారతదేశములోని ఎన్నికలు

మీకు తెలుసా?

బ్రిటిష్ ఇండియా - సాధారణ ఎన్నికలు-1920

ఇంపీరియల్ కౌన్సిల్‌కు మరియు మాగాణ శాసన సభలకు సభ్యులను ఎన్నుకొనుటకు 1920వ సంవత్సరములో బ్రిటిష్ ఇండియా సాధారణ ఎన్నికలు జరిపెను. ఇదియే భారతదేశ చరిత్రలో మొట్టమొదట జరిగిన సాధారణ ఎన్నికలు. 1921వ సంవత్సరములో మద్రాసు మాగాణములో జరిగిన సాధారణ ఎన్నికలతో స్త్రీలు మొట్టమొదటిగా ఓటు హక్కును పొందిరి.

2.11 భారతదేశ ప్రజాస్వామ్యము ఎదుర్కొనుచున్న ప్రధాన సమస్యలు (Major challenges to Indian Democracy)

సమకాలీన ప్రపంచములో ప్రజాస్వామ్య ప్రభుత్వము ఆధిపత్యమును ప్రదర్శించుచున్నది. ఇది ఇంతవరకు తీవ్రమైన సమస్యలను లేక పోటీలను ఎదర్కొనలేదు. గడచిన నూరు సంవత్సరములలో

9th_Civics_Telugu_Unit_1.indd 262 21-01-2023 14:52:43

ప్రపంచ వ్యాప్తముగా ప్రజాస్వామ్యము వ్యాప్తి చెందినది. ప్రస్తుతము భారతదేశములో ప్రజాస్వామ్యము ఎదుర్కొనుచున్న ముఖ్యమైన సమస్యలు.

1. నిరక్షరాస్యత
2. పేదరికము
3. లింగభేదము
4. ప్రాంతీయ వాదము
5. జాతి, మత, కుల వాదములు
6. లంచగొండితనము
7. హింసాయుత రాజకీయాలు
8. నేరపూరిత రాజకీయాలు.

2.12 భారతదేశములో ప్రజాస్వామ్య

విజయమునకు గల కారణాలు (Conditions for the Success of Democracy in India)

- పేదవారికి మరియు నిరక్షరాస్యులకు ప్రజాస్వామ్యము యొక్క ఫలము లభించునట్లు అధికారము ఇవ్వబడుట.
- ఎన్నుకొనబడిన ప్రతినిధులు తమ అధికారములను, ప్రజా సంపదను దుర్వినియోగము చేయకుండుట.
- ప్రజాస్వామ్యమును దెబ్బతీసే సాంఘిక దురాచారములను మరియు అపాయములను నిర్మూలించుట.
- పక్షపాతము లేని సమర్థవంతమైన పత్రికలు.
- సమర్థవంతమైన ప్రజా అభిప్రాయము కలిగియుండుట.
- ప్రజలలో గల సహనము మరియు మత సామరస్యము.
- ప్రజల ప్రాథమికహక్కుల గురించి అవగాహన కలిగియుండుట.
- ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధుల పనితీరుపై పర్యవేక్షణ మరియు పరిశీలన కలిగియుండుట.
- శక్తివంతమైన బాధ్యత కల్గిన ప్రతిపక్షము.

ఒక దేశములో ప్రజాస్వామ్యము యొక్క చక్కని పని తీరును మెరుగుపరచుటకు పైన తెలిపిన విషయాలను పాటించవలెను.

స్వేచ్ఛ, సమానత్వము, సామాజిక న్యాయం, బాధ్యత మరియు అందరిని గౌరవించుట వంటి ప్రజాస్వామ్య ప్రాథమిక సిద్ధాంతములను, ప్రజా శ్రేయస్సును మనస్సులో ఉంచుకొని ఆచరించిన ప్రజాస్వామ్యము ఇంకను ఉత్తేజపూరితముగాను, విజయవంతముగాను ఉండును. ప్రజల భావనలు, ఆలోచనలు మరియు నడవడికలు ప్రజాస్వామ్య సిద్ధాంతములతో జతపరచి ఆచరించవలయును. కాబట్టి ప్రజాస్వామ్య లక్ష్యముల సాధనకు ప్రజలే తమకు తాము ఆదర్శముగా నిలచి భాగస్వాములై కర్తవ్యమును నిర్వర్తించి, తమ బాధ్యతలను నెరవేర్చి తమ వంతు పాత్ర పోషించాలి.

సారాంశము

- ప్రభుత్వమనునది ఒక సమూహమును పరిపాలించు అంగమగును.
- ఒక వ్యక్తి రాజు/రాణిచే ఏర్పరచబడు ప్రభుత్వమునే రాచరికమందురు.
- ప్రజాస్వామ్యములోని రకములు అనునవి ప్రజలు సమానముగా పాల్గొనుటకు అనుమతించు సామాజిక నిర్మాణము.
- సార్వత్రిక వయోజన ఓటు హక్కు పద్ధతి ప్రకారము 18 సంవత్సరములు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఓటు వేయు హక్కును కల్గియున్నాడు.

9th_Civics_Telugu_Unit_1.indd 263 21-01-2023 14:52:43

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము:

1. ఒక వ్యక్తి అనగా రాజు/రాణిచే ఏర్పరచి పరిపాలించు ప్రభుత్వమును_____ అందురు.
   అ) ఏకఛత్రాధిపత్యము
   ఆ) రాచరికము
   ఇ) ప్రజాస్వామ్యము
   ఈ) గణతంత్రము
2. ఒక వ్యక్తి సంపూర్ణ అధికారమును కలిగి ఏర్పాటు చేయబడిన ప్రభుత్వము _____.
   అ) ఉన్నత రాచరికము
   ఆ) మతాధిపత్యము
   ఇ) ప్రజాస్వామ్యము
   ఈ) ఏకఛత్రాదిపత్యము
3. గత సోవియట్ యూనియన్ దీనికి ఉదాహరణ.
   అ) ఉన్నత రాచరికము
   ఆ) మతాధిపత్యము
   ఇ) రాజ్యాధిపత్యము
   ఈ)గణతంత్రము
4. ప్రత్యేకమైన లేని దానిని ఎన్నుకొనుము
   అ) ఇండియా
   ఆ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
   ఇ) ఫ్రాన్స్
   ఈ) వాటికన్
5. అబ్రహంలింకన్ _____ యొక్క అధ్యక్షుడిగా నుండెను.
   అ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
   ఆ) ఫ్రాన్స్
   ఇ) సోవియట్ రష్యా
   ఈ) ఇండియా
6. "కుడవోలై" పద్ధతిని ఆచరించినవారు
   అ) చేరులు ఆ) పాండ్యులు
   ఇ) చోళులు ఈ) కలభ్రాలు
7. ప్రాచీన కాలములో ప్రత్యక్ష ప్రజాస్వామ్యము ఈ దేశములో ఆచరణలో ఉండెను.
   అ) ప్రాచీన భారతదేశము
   ఆ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
   ఇ) ప్రాచీన గ్రీకు నగర రాజ్యములు
   ఈ) యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్)
8. ప్రజాస్వామ్యము అను పదము ఏ భాష నుండి ఉద్భవించినది?
   అ) గ్రీకు ఆ) లాటిన్
   ఇ) పారశీకము ఈ) అరబ్బు
9. ప్రజాస్వామ్యములో పాలనా అధికారము ఎవరి చేతిలో యుండును?
   అ) పార్లమెంటు ఆ) ప్రజలు
   ఇ) మంత్రిమండలి ఈ) రాష్ట్రపతి
10. అధ్యక్షతరహా ప్రభుత్వము అమలులో ఉన్న దేశము
    అ) ఇండియా
    ఆ) బ్రిటన్
    ఇ) కెనడా
    ఈ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
11. ప్రపంచములోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశము
    అ) కెనడా
    ఆ) ఇండియా
    ఇ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
    ఈ) చైనా

9th_Civics_Telugu_Unit_1.indd 264 21-01-2023 14:52:43

12. ధృవీకరణ (A) : ప్రత్యక్ష ప్రజాస్వామ్యము స్విట్జర్లాండులో ఆచరణలో ఉన్నది.
కారణము (R) : నిర్ణయము తీసుకొనుటలో ప్రజలు ప్రత్యక్షముగా పాలు పంచుకొందురు.
అ) (A) మరియు (R) రెండును సరి మరియు (R) అనునది (A) ను వివరించును.
ఆ) (A) మరియు (R) రెండును సరి మరియు (R) అనునది (A) ను వివరించుట లేదు.
ఇ) (A) సరి మరియు (R) తప్పు.
ఈ) (A) తప్పు మరియు (R) సరి.

13. ధృవీకరణ (A) : ఇండియాలో పార్లమెంటరీ ప్రభుత్వము కలదు.
కారణము (R): భారత పార్లమెంటులో రెండు సభలు కలవు.
అ) (A) మరియు (R) రెండును సరి మరియు (R) అనునది (A) ను వివరించును.
ఆ) (A) మరియు (R) రెండును సరి మరియు (R) అనునది (A) ను వివరించుట లేదు.
ఇ) (A) సరి మరియు (R) తప్పు.
ఈ) (A) తప్పు మరియు (R) సరి.

14. సార్వజనీక ఓటు హక్కు హక్కు అర్థము
అ) ఎన్నికయ్యే హక్కు
ఆ) పేదవారికి ఓటు వేయు హక్కు
ఇ) ఓటు వేయు హక్కు
ఈ) ధనికులకు ఓటు వేయు హక్కు

15. సార్వత్రిక వయోజన ఓటు హక్కు _____ ను కల్పించును.
అ) సాంఘిక సమానత్వము
ఆ) ఆర్థిక సమానత్వము
ఇ) రాజకీయ సమానత్వము
ఈ) న్యాయపరమైన సమానత్వము

16. భారతదేశ ప్రధాని వీరిచే నియమించబడును
అ) లోక్ సభ
ఆ) రాజ్యసభ
ఇ) స్పీకర్
ఈ) రాష్ట్రపతి

17. రాష్ట్రపతిచే నియమింపబడువారు
అ) లోక్ సభకు 12 మంది సభ్యులు
ఆ) రాజ్య సభకు 2 మంది సభ్యులు
ఇ) రాజ్య సభకు 12 మంది సభ్యులు
ఈ) రాజ్య సభకు 14 మంది సభ్యులు

18. భారతదేశములో స్వాతంత్ర్యము తరువాత మొట్టమొదటి సాధారణ ఎన్నికలు _____ సంవత్సరములో జరిగెను.
అ) 1948
ఆ) 1952
ఇ) 1957
ఈ) 1947

II. ఖాళీలను పూరింపుము

1. భారత రాజ్యాంగము _____ సం॥లో అమలులోనికి వచ్చెను.
2. ప్రజాస్వామ్యములోని రెండు రకములు _____ మరియు_____
3. ప్రత్యక్ష ప్రజాస్వామ్యమునకు ఉదాహరణ _____
4. భారతదేశములో _____ ప్రజాస్వామ్యము ఆచరణలో ఉన్నది.
5. స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి ప్రధాని _____
6. బ్రిటిష్ ఇండియాలో మొట్టమొదట సాధారణ ఎన్నికలు _____ సంవత్సరంలో జరిగెను

9th_Civics_Telugu_Unit_1.indd 265 21-01-2023 14:52:43

7. భారత పార్లమెంటు భవన నిర్మాణమునకు రూపకల్పన చేసినవారు _____ మరియు _____

III. జతపరుచుము

1.	ఏకఛత్రాధిపత్యము	–	18
2.	ఓటు హక్కు	–	అర్థశాస్త్రము
3.	చాణక్యుడు	–	వాటికన్
4.	మతాధిపత్యము	–	ఉత్తర కొరియా

IV. క్లుప్తముగా జవాబులిమ్ము:

1. ప్రజాస్వామ్యమునకు అబ్రహాంలింకన్ ఇచ్చిన నిర్వచనము ఏమి?
2. ప్రజాస్వామ్యములోని రకములను తెలుపుము.
3. ప్రత్యక్ష ప్రజాస్వామ్యము మరియు పరోక్ష ప్రజాస్వామ్యము మధ్య గల బేధములను తెలుపుము

V. వివరముగా జవాబులిమ్ము:

1. భారతదేశ ప్రజాస్వామ్యము ఎదుర్కొనుచున్న ప్రధాన సమస్యలు ఏవి? వివరించుము.
2. భారతదేశ ప్రజాస్వామ్యము విజయవంతముగా కొనసాగుటకు గల పరిస్థితులను తెలుపుము..
3. భారతదేశ ప్రజాస్వామ్యము గూర్చి నీ అభిప్రాయమేమి?

VI. కార్యచరణ (Project) మరియు కృత్యము :

1. సార్వత్రిక ఓటు హక్కు గురించి తరగతి గదిలో చర్చించుము. అది ఎందుకు ముఖ్యమైనది?
2. ప్రజాస్వామ్యము అనేది అధిక సంఖ్యాకుల అధికారము, ఇది అల్ప సంఖ్యాకులను గౌరవించును.
3. తరగతి గది యందు నమూనా ఎన్నికలను జరుపుము.
4. భారతదేశ ప్రజాస్వామ్యము యొక్క లాభ, నష్టములను తరగతి గది యందు చర్చించుము.

VII. అత్యున్నత ఆలోచన శ్రేణి ప్రశ్నలు

1. నియంతృత్వ పరిపాలనలో నీవు సమానత్వపు హక్కు కలిగియుందువా? అలాంటి దేశమున ప్రజాభిప్రాయానికి సంబంధించిన వైఖరి ఎట్లుండును?
2. ప్రజలు శాంతియుత మరియు సంతోషకరమైన జీవితాన్ని గడుపుటకు ప్రజాస్వామ్యము ఎట్లు దోహదపడును? వివరించుము.

VIII. జీవన నైపుణ్యాలు:

కొన్ని దేశములను ఎన్నుకొనుము. ప్రతి దేశమును పరిశీలించి ఆ దేశములో గల ప్రభుత్వమును రకమును తెల్పుము. ఉన్నతరాచరికము, రాచరికము, ఏకఛత్రాధిపత్యము, రాజ్యాధిపత్యము, మతాధిపత్యము, ప్రజాస్వామ్యము, గణతంత్రము, ప్రభుత్వ రకమును ఎన్నుకొనుటలో నీకు సహాయపడిన లక్షణములను తెలుపుము.

దేశము పేరు	ప్రభుత్వ రకము	ప్రభుత్వరకమును తెలుపు లక్షణములు

అంతర్జాల వనరులు

https://en.wikipedia.org/wiki/Government

http://eci.nic.in/eci/eci.html (The Election Commission of India)

9th_Civics_Telugu_Unit_1.indd 266 21-01-2023 14:52:43



అంతర్జాల కృత్యము

పిల్లల సహాయ కేంద్రము

మన రక్షణ మన చేతిలో
1098



మెట్లు

- మెట్టు 1 : క్రింది బ్రౌజర్‌లో ఇవ్వబడిన URL సంధానమును Type చేయుము లేక QR Code ను Scan చేయుము. URL నుండి 'Child Line' ను download చేసుకొనవచ్చును..
- మెట్టు 2 : 'Child in distress' ను Click చేయుము
- మెట్టు 3 : 'Menu Bar' మీద Vulnerable Ability Map ను ఎన్నుకొని పిల్లల యొక్క సమస్యలను తెలుసుకొనవచ్చును
- మెట్టు 4 : 'Download' Section ను Click చేసినచో helpline సంబంధించిన పాటలు మరియు వీడియోలను download చేసుకొనవచ్చును.

పిల్లల సహాయ కేంద్రము
http://www.childlineindia.org.in/1098/b1a-telehelpline.htm

9th_Civics_Telugu_Unit_1.indd 267 16-08-2019 16:15:01

అధ్యాయము 2

ఎన్నికలు,రాజకీయ పక్షములు మరియు ఒత్తిడి వర్గాలు

అభ్యసన ఉద్దేశ్యాలు

- భారతదేశములో ఎన్నికల విధానము గూర్చి తెలుసుకొనుట.
- భారతదేశములో ఎన్నికలు రకములు గూర్చి తెలుసుకొనుట.
- రాజకీయ పక్షముల యొక్క అర్థమును తెలుసుకొనుట.
- ప్రాంతీయ పార్టీ మరియుజాతీయ పార్టీల యొక్క కర్తవ్యములు గూర్చి తెలుసుకొనుట.
- ఒత్తిడి వర్గాలను గూర్చి తెలుసుకొనుట.

X7AW6

పరిచయము:

ప్రజలు తమ ప్రభుత్వ నిర్వహణ కొరకు ఒక వ్యక్తిని ఓటు ద్వారా ఎన్నుకొను విధానమును ఎన్నికలు అందురు.

1 భారతదేశములో ఎన్నికల విధానము :

భారత ఎన్నికల విధానమును ఇంగ్లాండులో అనుసరించు ఎన్నికల విధానము నుండి స్వీకరించిరి. భారతదేశము ఒక సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశము. ఇది ప్రపంచములోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశము. నేటి నవీన భారతదేశరాజ్యాంగము జనవరి 26 వ తేది 1950 వ సంవత్సరము నుండి ఆచరణలోనికి వచ్చినది.

భారత రాజ్యాంగములోని భాగము XV లోని 324 నుండి 329 వరకు గల నిబంధనలు భారతదేశ ఎన్నికలను గూర్చి తెలుపుచున్నవి.

(i) మన దేశములో ఎన్నికలు స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా జరుగుటకు ఆర్టికల్ 324 ప్రకారము ఎన్నికల సంఘం ఏర్పాటు చేయబడినది. ఈ ఎన్నికల సంఘములో ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇద్దరు ఎన్నికల కమిషనర్‌లు కలరు.

(ii) పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాను తయారుచేయుట, నియోజక వర్గములను పునర్విభజన చేయుట మరియు రాజ్యాంగం కల్పించిన ఇతర అవసరమైన ఏర్పాట్లు పార్లమెంటు కలిగియున్నది.

(iii) రాష్ట్ర శాసన సభకు సంబంధించిన ఓటర్ల జాబితాను తయారుచేయుట మరియు రాజ్యాంగము కల్పించిన ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయు అధికారము రాష్ట్ర శాసన సభ కలిగియున్నది.

మీకు తెలుసా?

తమిళనాడులో చోళుల కాలములో "కుడువోలై" ఎన్నికల విధానమును ఆచరించుచుండిరి.



కుడువోలై విధానం

1.1 ఎన్నికల ప్రక్రియ (Election Process)

జాతీయ స్థాయిలో ప్రభుత్వ అధినేత అయిన ప్రధాన మంత్రిని పార్లమెంటు దిగువ సభ అయిన లోక్ సభ సభ్యులు ఎన్నుకొందురు. భారతదేశము వంటి ప్రాతినిధ్య ప్రజాస్వామ్య దేశమునకు ఈ విధమైన ఎన్నికలు చాలా ముఖ్యమైనది. ఎన్నికల యందు ఓటును వినియోగించుకొనుట ద్వారా మన వాణిని వినిపించుటకు ఇది ఒక గొప్ప అవకాశము.

మీకు తెలుసా?

భారతదేశములో ప్రతి సంవత్సరము జనవరి 25 వ తేదీని జాతీయ ఓటర్ల దినముగా ప్రకటించబడి జరుపుకుంటున్నాము.

9th_Civics_Telugu_Unit_2.indd 268 8/15/2019 2:14:11 PM

2.1.2 నోటా ఐచ్ఛికము యొక్క పరిచయము

ఒక ప్రజాస్వామ్య దేశములో ఓటర్లు, ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు తమకు ఇష్టము లేనప్పుడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రములో అమర్చబడి యుండు NOTA బటన్‌ను నొక్కి తమ అయిష్టతను తెలుపవచ్చును. భారత ఎన్నికల సంఘం 1961లో చట్టంలోని నిబంధన 49–0 లో ఈ విధానమును గూర్చి తెలియజేయుచున్నది.



Voters Verified Paper Audit Trail (VVPAT)

మీకు తెలుసా?

VVPAT (Voters Verified Paper Audit Trial) అను పద్ధతి 2014 వ సంవత్సరము జరగిన సాధారణ ఎన్నికలలో భారత జాతీయ ఎన్నికల సంఘము ద్వారా ప్రవేశపెట్టబడినది.

మీకు తెలుసా?

భారతదేశపు సాధారణ ఎన్నికలలో మొట్టమొదటగా 2014వ సంవత్సరము NOTA ను పరిచయం చేసిరి. ప్రపంచ స్థాయిలో NOTA ను పరిచయం చేసిన దేశాలలో భారతదేశము 14వ దేశము పొందియున్నది.



భారతదేశములోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రములో చూపబడిన NOTA చిహ్నము.

2.13 భారతదేశములో ఎన్నికల రకములు (Types of Elections in India)

భారతదేశములో రెండు రకముల ఎన్నికలు జరుగును. అవి 1. ప్రత్యక్ష ఎన్నికలు 2. పరోక్ష ఎన్నికలు.

ప్రత్యక్ష ఎన్నికలు (Direct Elections)

ఎన్నికలలో ప్రజలు తామే ప్రత్యక్షముగా ఓట్లు వేసి తమ ప్రతినిధులను ఎన్నుకొను పద్ధతిని "ప్రత్యక్ష ఎన్నికల పద్ధతి" అందురు. 18 సంవత్సరముల వయస్సు నిండినవారు తమ ఓటు హక్కును వినియోగించుకొందురు. ఈ క్రింద ఇవ్వబడిన ప్రతినిధులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకొనబడుదురు.

(i) లోక్ సభ ఎన్నికలలో, లోక్ సభ సభ్యులు ఎన్నుకొనబడుదురు. [MP]

(ii) రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో రాష్ట్ర శాసనసభ సభ్యులు ఎన్నుకొనబడుదురు. [MLA].

(iii) గ్రామపంచాయతి, పట్టణ పంచాయతి, పురపాలక సంస్థలు నగర పాలక సంస్థలు వంటి సభ్యులను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించే ఎన్నికల ద్వారా ఎన్నుకొందురు.

లాభములు.

(i) ఓటర్లు తమ ప్రతినిధులను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకొనుట వలన, ప్రత్యక్ష ఎన్నికల విధానము సరియైన ప్రజాస్వామ్య పద్ధతిగా పరిగణింపబడుచున్నది.

(ii) ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించి ఉత్తమమైన అభ్యర్థులను ఎన్నుకొనుటకు సహాయపడును.

(iii) ఇది ప్రజలకు అధికారానిచ్చి, పాలకుల చర్యలు బాధ్యతాయుతంగా యుండునట్లు చేయుచున్నది.

నష్టములు

(i) ప్రత్యక్ష ఎన్నికల విధానము అధిక ఖర్చుతో కూడుకొన్నది

(ii) నిరక్షరాస్యులైన ఓటర్లను నాయకులు తప్పుడు వాగ్దానములతో సులభముగా మోసగింతురు. కొన్ని సమయములలో నాయకులు జాతి, మత, కుల తారతమ్యములను రేకెత్తించుదురు.

9th_Civics_Telugu_Unit_2.indd 269 8/15/2019 2:14:11 PM

(iii) ప్రత్యక్ష ఎన్నికలను ఒకేసారి పెద్ద ఎత్తున జరుపుట వలన పోలింగ్ కేంద్రములో స్వేచ్ఛగా, నిజాయితీగా ఎన్నికలు జరుపుట పెద్ద సమస్యగా ఉండును.

(iv) కొంతమంది అభ్యర్థులు ఓటర్లకు డబ్బు మరియు వస్తువులను పంపిణీ చేసి ప్రలోభ పెట్టెదరు.

(v) ఎన్నికల ప్రచార సమయములలో సంభవించు హింసకాండ, ఒత్తిడి మరియు శాంతి భద్రత ప్రజల దైనందిక జీవితానికి ఆటంకం కలిగించును.

పరోక్ష ఎన్నికలు (*Indirect Elections*)

ఈ ఎన్నికలలో ఓటర్లు ప్రత్యక్షముగా తమ ఓట్లను వేయరు. ప్రజలచే ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మాత్రమే ఇచ్చట ఓటర్లుగా పాల్గొందురు.

లాభములు (*Merits*)

(i) పరోక్ష ఎన్నికలు తక్కువ ఖర్చుతో కూడుకొన్నవి.

(ii) పెద్ద దేశములకు ఈ ఎన్నికలు అనువైనవి.

నష్టములు (*Demerits*)

(i) ఓటర్ల సంఖ్య తక్కువగా ఉన్నప్పుడు అవినీతి, లంచము, బేరమాడుట మొదలగు చర్యలకు అవకాశము కలుగును.

(ii) ఇది పరిమిత ప్రజాస్వామ్యము ప్రజలు తమ ప్రతినిధులను తామే ప్రత్యక్షముగా ఎన్నుకొనుటకు ఈ విధానమునందు వీలుకాదు. దానికి బదులుగా ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధుల ద్వారా ఎన్నుకొనబడుదురు కావున ఇందులో పూర్తిగా ప్రజాభిప్రాయం ప్రతిబింబించదు.

2.2 రాజకీయ పక్షములు (Political Parties)

ప్రజాస్వామ్యంలో పార్టీ విధానము అత్యంత అవసరము. పార్టీలు ప్రభుత్వమునకు మరియు ప్రజలకు మధ్య వారధిగా పనిచేయును.

2.2.1 రాజకీయ పార్టీ నిర్వచనము (Meaning of Political Party)

ఒకే భావన కలిగిన ప్రజలు రాజకీయ అధికారమును పొందు ఉద్దేశముతో ఒకే వేదికపై చేరి ఏర్పాటు చేయబడిన సంస్థను 'రాజకీయ పార్టీ' అని అందురు. రాజకీయ పార్టీ మూడు అంగములను కలిగియుండును. అవి : 1. ఒక నాయకుడు 2. చురుకైన సభ్యులు 3. అనుచరులు.

మీకు తెలుసా?

భారతదేశ రాష్ట్రపతిని ఎట్లు ఎన్నుకొందురు.

భారత రాష్ట్రపతి క్రింద తెలుపబడిన [Electoral College] ఎలక్టోరల్ కాలేజి సభ్యులచే ఎన్నుకొనబడును.

1. పార్లమెంట్ ఉభయ సభలకు ఎన్నికైన సభ్యులు.
2. రాష్ట్ర శాసన సభ్యులకు మరియు కేంద్ర పాలిత ప్రాంతముల శాసన సభలకు ఎన్నికైన సభ్యులు.

సూచన: పార్లమెంటు ఉభయ సభలకు నామినేట్ చేయబడిన సభ్యులు లేక రాష్ట్ర శాసన సభలకు నామినేట్ చేయబడిన సభ్యులకు ఎలక్టోరల్ కాలేజిలో స్థానము లేదు.

2.2.2 రాజకీయ పార్టీలోని రకములు (Types of a Party System)

ప్రపంచములో మూడు రకముల రాజకీయ పార్టీలు కలవు.

i. ఏక పార్టీ విధానము : దీనిలో పాలక పక్షము మాత్రమే ఉండును. ప్రతి పక్షము ఉండదు. ఉదా: చైనా, క్యూబా, గత సోవియట్ రష్యా.

ii. ద్విపార్టీ విధానము : దీనిలో రెండు పార్టీలు మాత్రమే ఉండును. ఉదా. USA, UK.

iii. బహుపార్టీ విధానము : దీనిలో రెండు కంటే ఎక్కువ పార్టీలు ఉండును. ఉదా: ఇండియా, శ్రీలంక, ఫ్రాన్స్ మరియు ఇటలీ.

2.2.3 భారతదేశములో రాజకీయ పార్టీలు (Types of Political Parties)

భారతదేశములో రాజకీయ పార్టీలను రెండు రకములుగా విభజించవచ్చును. అవి : 1. జాతీయ పార్టీలు 2. ప్రాంతీయ పార్టీలు.



9th_Civics_Telugu_Unit_2.indd 270 8/15/2019 2:14:11 PM

జాతీయ పార్టీలు (National Parties)

ఒక పార్టీ కనీసము నాలుగు రాష్ట్రములలో ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందినచో ఆ పార్టీని జాతీయ పార్టీ అందురు. ప్రతి పార్టీ ఎన్నికల సంఘము వద్ద తమ పార్టీని నమోదు చేసుకొనవలయును. ఎన్నికల సంఘము అన్ని పార్టీలను సమానముగా పరిగణించును. ఎన్నికల సంఘము జాతీయ మరియు ప్రాంతీయ పార్టీలకు కొన్ని ప్రత్యేక సదుపాయములను కల్పించును. ఎన్నికల సంఘము రాజకీయ పార్టీలకు ప్రత్యేక చిహ్నములను కేటాయించును. పార్టీ యొక్క అధికారిక అభ్యర్థి మాత్రమే ఆ చిహ్నమును వాడవలెను. 2017వ సంవత్సరములో ఏడు గుర్తింపబడిన జాతీయ పార్టీలు మాత్రమే యుండెను.

ప్రాంతీయ పార్టీలు (State Parties)

ఏడు జాతీయ పార్టీలు మినహా దేశములోని మిగిలిన ముఖ్యమైన పార్టీలను ఎన్నికల సంఘము రాష్ట్ర పార్టీలుగా ప్రకటించినది. వీటిని ప్రాంతీయ పార్టీలు అని కూడా పిలుతురు. పార్లమెంటు ఎన్నికలలో కాని శాసన సభ ఎన్నికలలో కాని గుర్తించదగిన ఓట్లను పొందిన పార్టీని ప్రాంతీయ పార్టీగా ఎన్నికల సంఘము గుర్తించును.

పార్టీల గుర్తింపు (Recognition to the Parties)

ఒకపార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందుటకు ఈ క్రింది అర్హతలను పొందియుండవలయును.

i. లోక్ సభ ఎన్నికలలో కనీసము నాలుగు రాష్ట్రములలో మొత్తము పోలైన ఓట్లులో కనీసము 6% ఓట్లను పొందిన పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందును.

ii. లోక్ సభ ఎన్నికలలో కనీసము 3 రాష్ట్రములలో కనీసము 2% సభ్యులు లోక్ సభకు ఎన్నికైయుండాలి.

iii. కనీసము 4 రాష్ట్రములలో ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొంది యుండవలయును.

రాజకీయ పార్టీల విధులు (Functions of Political Parties)

- పార్టీలు ఎన్నికలలో పోటీ చేయును. చాలా ప్రజాస్వామ్య దేశములలో రాజకీయ పార్టీలు నిలబెట్టిన అభ్యర్థుల మధ్య తీవ్రమైన పోటీ యుండును.
- రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను గెలుపించుకొనుటకు ఆ పార్టీ యొక్క సిద్ధాంతములను ప్రజలకు తెలియజేయుదురు.
- రాజకీయ పార్టీలు ఒక దేశము యొక్క చట్టములను రూపొందించుటలో నిర్ణయాత్మక పాత్ర పోషించును, ఈ చట్టముల పార్లమెంటు మరియు శాసన సభలలో చర్చించి తరువాత ఆమోదించబడును.
- రాజకీయ పార్టీలు ప్రభుత్వములను ఏర్పాటు చేసి నడిపించును.
- ఎన్నికలలో ఓడిపోయిన పార్టీలు ప్రతిపక్ష పార్టీ పాత్రను పోషించును. ప్రభుత్వము యొక్క వైఫల్యములను మరియు లోటుపాట్లను విమర్శించుట. ప్రతి పక్ష పార్టీల యొక్క ముఖ్య కర్తవ్యము.
- ప్రజల అభిప్రాయములకు అనుగుణముగా పార్టీలు తమ సిద్ధాంతములను రూపకల్పన చేయును. ముఖ్యమైన సమస్యలను ఎత్తి చూపును.
- ప్రభుత్వమునకు మరియు ప్రజలకు మధ్య వారధిగా ప్రతి పక్ష పార్టీలు తమ పాత్రను పోషించును.

2.4 ప్రజాస్వామ్యము ప్రతిపక్ష పార్టీ యొక్క పాత్ర (Role of Opposition Parties in a Democracy)

ప్రజాస్వామ్యములో అమెరికా సంయుక్త రాష్ట్రముల వలె రెండు పార్టీల విధానము ఉండవచ్చును లేక ఇండియా మరియు ఫ్రాన్స్ దేశములవలె బహు పార్టీ విధానము ఉండవచ్చును. పాలక పక్షము మెజారిటీ ప్రజల మద్దతు కలిగియుండును. ప్రతిపక్షము మిగతా ప్రజల యొక్క మద్దతు కలిగియుండును. ప్రజాస్వామ్య ప్రభుత్వములో ప్రతిపక్ష పార్టీ నాయకుడు ప్రత్యేకమైన స్థానమును పొంది యుండును. అతడు / ఆమె క్యాబినెట్ మంత్రి హోదాను కలిగియుండును. అతడు / ఆమె పాలక పక్షము యొక్క తప్పుడు విధానాలను వ్యతిరేకించును. అతడు / ఆమె ప్రజా పద్దుల శాఖ చైర్మెన్ యుండుట వలన ప్రజా ధనము ప్రజల సంక్షేమము కొరకు వినియోగింపబడుచున్నదా లేదా అని పర్యవేక్షించును. అదేవిధముగా కేంద్ర పర్యవేక్షణ కమిటీ యొక్క చైర్మెన్ మరియు సభ్యులను ఎన్నుకొనుటలో, సమాచార శాఖ సభ్యులను ఎన్నుకొనుటలో ప్రతిపక్ష పార్టీ నాయకుడు ముఖ్య పాత్ర పోషించును. ప్రజాస్వామ్యములో ప్రజల న్యాయమైన కోరికలను కాపాడుటలో ప్రతిపక్ష కాపాడుటకు రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక పాత్ర పోషించును.

2.3 ఒత్తిడి వర్గములు Pressure Groups

"ఒత్తిడి వర్గములు" అను పదము USA లో ఉద్భవించింది. ఒత్తిడి వర్గము అనునది ప్రజాశ్రేయస్సు కొరకు పాటుపడుటకు ఏర్పడిన ఒక సమూహము. ఈ వర్గములు

9th_Civics_Telugu_Unit_2.indd 271 8/15/2019 2:14:11 PM

ప్రభుత్వము మీద ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ విధానములలో మార్పు తీసుకొని వచ్చుటకు ప్రయత్నించుటవలన వీటిని ఒత్తిడి వర్గములుగా పిలుతురు.

ఒత్తిడి వర్గములను "ఆసక్తి వర్గములు" లేక "ప్రయోజనాభిలాష వర్గము" అని కూడా పిలుతురు. ఒత్తిడి వర్గములు రాజకీయ పార్టీలతో కలిసియుండదు. వీరు ఎన్నికలలో పోటీ చేయరు మరియు రాజకీయ అధికారమును పొందుటకు ప్రయత్నించరు.





2.3.1 భారతదేశములో ఒత్తిడి వర్గములు

భారతదేశములో పెద్ద సంఖ్యలో ఒత్తిడి వర్గములు గలవు. కాని అవి అమెరికా సంయుక్త రాష్ట్రములు లేక పాశ్చాత్య దేశములైన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీలలో వలె బాగా అభివృద్ధి చెందలేదు.

భారతదేశములో ఒత్తిడి వర్గములు అనేక విధములుగా వర్గీకరింపమడినవి.

1. వాణిజ్య వర్గములు.
2. కార్మిక సంఘములు
3. వ్యవసాయ సంఘములు
4. వృత్తి సంఘములు
5. విద్యార్థి సంఘములు
6. మత సంఘములు
7. గిరిజన సంఘములు
8. భాషా సంఘములు
9. సైద్ధాంతిక ఆధారిత సంఘములు
10. పర్యావరణ పరిరక్షణ సంఘములు.

FOMED

భారతదేశములో ఒత్తిడి వర్గముల యొక్క కార్యకలాపములు (Functions of Pressure Groups in India)

ప్రభుత్వ సిద్ధాంతములపై పలుకుబడిని ఉపయోగించి కొన్ని మంచి ఫలితములు సాధించుటకు ఈ ఒత్తిడి వర్గములు ఉపయోగపడును. ఇవి ఏ రాజకీయ పక్షము వైపు చేరుట లేదు. అయినను పరోక్షముగా తమ పలుకుబడిని ఉపయోగించి కార్యములను సాధించు శక్తిని కలిగియుండును. అభ్యర్థులను ఎంపిక చేయుట, రాజకీయాలలో పాల్గొనుట, విద్య, సిద్ధాంత రూపకల్పన మరియు సిద్ధాంతములను అమలు పరచుట వంటి ముఖ్య కార్యకలాపములపై ఒత్తిడి వర్గములు తమ ప్రభావమును చూపును.

మీకు తెలుసా?

ఒత్తిడి వర్గములకు కొన్ని ఉదాహరణములు

1. భారత వాణిజ్య మరియు పరిశ్రమల సమాఖ్య [FICC]
2. అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ [AITUC]
3. అఖిల భారత కిసాన్ సభ [AIKS]
4. భారతీయ వైద్య సంఘము [IMA]
5. అఖిల ఇండియా విద్యార్థుల సమాఖ్య [AISF]
6. అఖిల ఇండియా సిక్కు విద్యార్థుల సమ్మేళనము
7. యువ బడుగ సంఘము [YBA]
8. తమిళ సంఘము
9. తమిళనాడు వ్యవసాయదారుల సంఘము
10. నర్మదా బచావో ఆందోళన

రాజకీయములో పాల్గొనుట (*Political Participation*)

రాజకీయము యొక్క అనధికారిక స్వరూపమే ఒత్తిడి వర్గములు. అర్జీలు సమర్పించుట, పోరాటములు, తిరుగుబాట్లు చేయుట వంటి రాజకీయ కార్యకలాపములు ద్వారా ప్రజల ఆదరణ పొంది తమ పలుకుబడిని పెంచుకొంటూ ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడును.

9th_Civics_Telugu_Unit_2.indd 272 8/15/2019 2:14:12 PM

ఈ విధముగా ఒత్తిడి వర్గములు తమ కార్యకలాపములను కొనసాగించును.

విద్య *(Education)*

కొన్ని ఒత్తిడి వర్గములు పరిశోధనలు చేయుట, అంతర్జాలము నిర్వహణ, ప్రభుత్వ విధానముపై తమ భావములను వ్యక్తపరచుట మరియు గొప్ప విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు ఇతర గొప్ప గొప్ప ప్రముఖుల నుండి అనేక విషయములను సేకరించి ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ తమ కార్యకలాపములను సాగించుదురు.

సిద్ధాంతముల రూపకల్పన (*PolicyFormulation)*

ఒత్తిడి వర్గములు స్వయంగా సిద్ధాంతములను రూపకల్పన చేయువారు కారు. అయినను సిద్ధాంతములను రూపకల్పన చేయువారిని ఆటంకపరచుటలేదు. ప్రభుత్వమునకు సమాచారములు అందించుటలోను, ఆలోచనలు ఇచ్చుటలోను ఈ ఒత్తిడి వర్గములు గొప్ప సహకారమును అందించుచున్నారు.

2.4 జనసమీకరణ మరియు ప్రజల భాగస్వామ్యము

2.4.1 జన సమీకరణ (Mobilisation)

ప్రజలు జీవనస్థాయిని పూర్తిగా మెరుగుపరచుటకు సమాజమంతయూ ముందుకు కదులుట చాలా అవసరము. భూకంపములు, సునామీలు, వరదలు మరియు ఇతర ప్రకృతి విపత్తుల సమయములలో ప్రజలు తక్షణమే స్పందించి అత్యవసర ఉపశమనమును అందించుట చాలా అవసరము.

4.2 ప్రజాస్వామ్యములో ప్రజల భాగస్వామ్యము (Democratic Participation)

ప్రజాస్వామ్య ప్రభుత్వము విజయవంతము కావాలంటే అన్ని స్థానిక చిన్నచిన్న వర్గాలు, వాస్తవంగా ప్రతి ఒక పౌరుడు ప్రభుత్వమునకు పన్నులు చెల్లించుటకు చర్యలు చేపట్టుట, పర్యావరణమును పరిరక్షించుటకు గల నిబంధనలను పాటించుట, స్వచ్ఛత, ఆరోగ్యము మరియు పరిశుభ్రత, పోలియో నిర్మూలన చుక్కలు వేయించుట వంటి ప్రత్యేక పథకములలో పాల్గొనుట తమ కర్తవ్యముగా భావించవలయును.

కావున ప్రజాస్వామ్య ప్రభుత్వము కంటే మెరుగైన ప్రభుత్వ విధానము ఏదియు లేదన్న విషయమును మనసులో ఉంచుకొనవలయును. మెరుగైన సమాజమును మరియు దేశము ఏర్పరచుటకు భారత ప్రజలందరు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములలో కలసి ప్రజల సమస్యలకు వ్యతిరేకముగా పోరాడవలయును.

సారాంశము

- ప్రధానమంత్రి లోక్ సభ సభ్యులచే ఎన్నుకోబడును.
- ఎన్నికలు రెండు రకములు : ప్రత్యక్ష మరియు పరోక్ష ఎన్నికలు
- ఒక రాజకీయ పక్షము మూడు అంగములను కలిగియుండును. ఒక నాయకుడు, చురుకైన సభ్యులు మరియు అనుచరులు.
- భారతదేశములో రాజకీయ పార్టీలు 2 రకములుగా వర్గీకరింపబడినవి : 1. జాతీయ పార్టీలు 2. ప్రాంతీయ పార్టీలు.
- 2017 వ సంవత్సరములో 7 గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు ఉండెను.
- "ఒత్తిడి వర్గము" అను పదము USA లో ఉద్భవించినది.
- భారతదేశములో అధిక సంఖ్యలో ఒత్తిడి వర్గములు కలవు.

9th_Civics_Telugu_Unit_2.indd 273 8/15/2019 2:14:12 PM

మూల్యాంకనము

QB9A5

I. సరియైన సమాధానముల నిమ్ము :

1. భారతదేశము ఎన్నికల విధానము ఈ దేశము నుండి స్వీకరించబడినది

   అ) USA ఆ) UK

   ఇ) కెనడా ఈ) రష్యా

2. భారత ఎన్నికల సంఘము ఒక

   అ) స్వతంత్రమైన అంగము

   ఆ) చట్టబద్ధమైన అంగము

   ఇ) ప్రైవేట్ రంగము

   ఈ) ప్రభుత్వ రంగము

3. రాజ్యాంగములోని ఏ ఆర్టికల్ ఎన్నికల సంఘము ఏర్పాటు గురించి తెలియజేయుచున్నది?

   అ) ఆర్టికల్ 280 ఆ) ఆర్టికల్ 315

   ఇ) ఆర్టికల్ 324 ఈ) ఆర్టికల్ 325

4. రాజ్యాంగములోని ఏ భాగము ఎన్నికల సంఘము గురించి తెలియజేయుచున్నది?

   అ) భాగము III ఆ) భాగము XV

   ఇ) భాగము XX ఈ) భాగము XXII

5. జాతీయ లేక ప్రాంతీయ పార్టీలకు గుర్తింపు ఇచ్చు వారు

   అ) రాష్ట్రపతి

   ఆ) ఎన్నికల సంఘము

   ఇ) పార్లమెంటు

   ఈ) ఎన్నికల సంఘమును సంప్రదించి రాష్ట్రపతి

6. ధృవీకరణ [A] : భారత రాజ్యాంగము స్వతంత్రముగా పనిచేయుటకు ఎన్నికల సంఘమునకు స్థానము కల్పించినది.

   కారణము [R]: ఎన్నికల సంఘము దేశములో స్వేచ్ఛగా మరియు నిజాయితీగా ఎన్నికలు జరిపించును.

   అ) [A] మరియు [R] రెండును సరి మరియు [R] ను [A] వివరించును.

   ఆ) [A] మరియు [R] రెండును సరి మరియు [R] ను [A] వివరించుట లేదు

   ఇ) [A] సరి మరియు [R] తప్పు

   ఈ) [A] తప్పు మరియు [R] సరి.

7. NOTA విధానము అములుపరచబడిన సంవత్సరము

   అ) 2012 ఆ) 2013

   ఇ) 2014 ఈ) 2015

8. "ఒత్తిడి వర్గము" అను పదము దేశము నుండి ఉద్భవించినది

   అ) USA ఆ) UK

   ఇ) USSR ఈ) ఇండియా

9. ధృవీకరణ [A] : భారతదేశములో అధిక సంఖ్యలో ఒత్తిడి వర్గములు కలవు.

   కారణము [R]: అమెరికా దేశములో వలె భారతదేశములో ఒత్తిడి వర్గములు అభివృద్ధి చెందలేదు.

   అ) [A] మరియు [R] రెండును సరి మరియు [A] ను [R] వివరించును.

   ఆ) [A] మరియు [R] రెండును సరి మరియు [R] ను [A] వివరించుట లేదు

   ఇ) [A] సరి మరియు [R] తప్పు

   ఈ) [A] తప్పు మరియు [R] సరి.

II. ఖాళీలను పూరింపుము

1. భారత ఎన్నికల సంఘము _____సభ్యులను కలిగియుండును.

2. జాతీయ ఓటర్ల దినోత్సవమును జరుపుకొను రోజు_____

3. భారతదేశములో _____ పార్టీ విధానము ఆచరింపబడుచున్నది.

9th_Civics_Telugu_Unit_2.indd 274 8/15/2019 2:14:12 PM

4. 2017వ సంవత్సరములో గుర్తింపు పొందిన జాతీయ పార్టీల సంఖ్య _____

5. నర్మదబచావో ఆందోళన ఒక _____.

III. జత పరచుము

1.	జాతీయ పార్టీలు	-	a. కార్మిక సంఘములు
2.	ఏక పార్టీ విధానము	-	b. USA
3.	ద్విపార్టీ విధానము	-	c. చైనా
4.	ఒత్తిడి వర్గము	-	d. ఏడు

IV. క్లుప్తముగా జవాబులిమ్ము

1. భారతదేశములో ఎన్నికల విధానము గురించి వ్రాయుము.
2. రాజకీయ పార్టీ అనగా నేమి?
3. ద్విపార్టీ విధానము మరియు బహుపార్టీ విధానము మధ్య గల భేదము లేమి?
4. ఒత్తిడి వర్గములు అనగానేమి?

V. వివరముగా జవాబులు వ్రాయుము

1. ప్రత్యక్ష ఎన్నికల లాభ, నష్టములను వివరించుము.
2. రాజకీయ పక్షముల విధులను తెలుపుము.
3. ఒత్తిడి వర్గముల యొక్క కార్యకలాపముల గూర్చి వ్రాయుము.

VI. ప్రాజెక్టు మరియు కృత్యము

1. జాతీయ పార్టీ మరియు ప్రాంతీయ పార్టీల యొక్క సిద్ధాంతములు, ప్రణాళికలు మరియు సాధనలను పోల్చి చూడుము.

VII. ఆలోచన ప్రశ్నలు

1. "ప్రజాస్వామ్యములో ఎన్నికలు చాలా అవసరము"– ఎందుకు?
2. సార్వజనీక వయోజన ఓటు హక్కు అనగా నేమి? దాని యొక్క ప్రాముఖ్యత ఏమి?
3. ప్రజాస్వామ్యము యొక్క లాభ, నష్టములు గూర్చి చర్చించుము.
4. బహుపార్టీ విధానము గూర్చి చర్చించుము.

VIII. జీవన నైపుణ్యము

1. నీ తరగతి గదిలో మాదిరి ఎన్నికలు **[Mark Poll]** జరిపించుము.

9th_Civics_Telugu_Unit_2.indd 275 8/15/2019 2:14:12 PM

అధ్యాయము

3

మానవ హక్కులు



అభ్యాసన ఉద్దేశాలు

- మానవ హక్కుల పరిరక్షణకు ప్రపంచ స్థాయిలో చేపడుతున్న చర్యలను గూర్చి తెలుసుకొనుట.
- భారత రాజ్యాంగము నందలి ప్రాథమిక హక్కులను గూర్చి అవగాహన చేసుకొనుట.
- మానవ హక్కులు అమలులో ఎదురయ్యే అవరోధాలను, సంస్థల కార్యకలాపాలను గూర్చి అర్థం చేసుకొనుట.
- మానవ హక్కులలోని రకాలను గూర్చి తెలుసుకొనుట.

3NHSB

మానవ హక్కుల కొరకు పోరాడిన సంస్థల చరిత్రతో ప్రస్తుత పాఠ్యభాగం రూపొందియున్నది. మానవ హక్కులపై ప్రపంచ మానవ హక్కుల ప్రకటన బాహ్య ప్రపంచానికి చాటిచెప్పినది. భారత రాజ్యాంగం నందలి ప్రాథమిక హక్కులు మరియు బాధ్యతలను గూర్చి, జాతీయ, రాష్ట్రీయ మానవ హక్కుల సంఘములు, వాటి కార్యకలాపాలను గూర్చి వివరించుచున్నది. బాలల హక్కులు,దళిత మరియు గిరిజనుల హక్కులు, స్త్రీల హక్కులు, కార్మికుల హక్కులు మొదలగు వాటిని గూర్చి ప్రస్తావింపబడినది.

జూన్, 7వ తేది 1893 వ సంవత్సరం దక్షిణాఫ్రికాలో ఒక నల్లజాతీయుడు, ఫ్రిటోరియాకు మొదటి తరగతి రైలు పెట్టెలో ప్రయాణించుచుండగా, అతనిని రైలు చివరిలో గల మూడవ తరగతి రైలు పెట్టెలోనికి వెళ్ళమని ఒక తెల్ల జాతీయుడు ఆజ్ఞాపించెను. మొదటి తరగతి టికెట్టును తీసుకున్న ఆ నల్లజాతీయుడు మూడవ తరగతిపెట్టెలోనికి వెళ్లడానికి నిరాకరించగా, 'పీటర్ మార్టిట్జ్ బర్గ్' వద్ద బలవంతంగా అతనిని రైలు పెట్టె నుండి క్రిందకు నెట్టివేసెను. ఆ రాత్రి వేళ తీవ్రమైన చలిలో వణికిపోయిన ఆ నల్లజాతీయుని మనస్సులో మొలకెత్తిన ఒక ఆలోచన, అతని జీవిత గమ్యాన్ని పూర్తిగా మార్చి వేసెను. అహింసా మార్గంలో జాత్యహంకారానికి వ్యతిరేకంగా తన జీవితమంతా పోరాడాలని ధృడ నిశ్చయాన్ని ఆ క్షణాన అతడు తీసుకొనెను.



దక్షిణాఫ్రికాలో గాంధీజీ

ఆ వ్యక్తి ఎవరో ఊహించారా? అతనెవరో కాదు, మన జాతిపిత మహాత్మాగాంధీ. దక్షిణాఫ్రికా దేశంలో జాత్యహంకారానికి వ్యతిరేకంగా పోరాడాలనే సంకల్పం అతడిని దక్షిణాఫ్రికాలోనే ఉండేటట్లు చేసింది. ఆ పోరాటంనుండి

9th_Civics_Telugu_Unit_3.indd 276 16-08-2019 16:15:31

రూపొందినదే గాంధీజీ అహింసా మార్గంలో చేపట్టిన 'సత్యాగ్రహ పోరాటం'.

ఒక మనిషిగా మొదటి తరగతిలో ప్రయాణించడానికైన సకల హక్కులను గాంధీజీ కలిగియున్నాడు. కానీ అతడు నల్లని రంగు చర్మం కలిగియుండుటయే వివక్షకు కారణం. వివక్ష అనునది రంగుపై మాత్రమే కాదు జాతి, మతం, లింగం, దేశం, కుల ప్రాతిపదికగా కూడా ఏర్పడుచున్నది.

ఇటువంటి వివక్షల వల్ల ప్రజలు తమ ప్రాథమిక హక్కులను అనుభవించలేకున్నారు.



రైల్వే నిలయంలోని శాసనం – పీటర్ మార్టిట్జ్ బర్గ్

1 "మానవ హక్కులు" అంటే ఏమిటి?

"కులం, మతం, లింగం, జాతీయత, భాష, తెగ మరియు ఇతర అర్హతల ఆధారంగా ఎటువంటి వ్యత్యాసం లేకుండా ప్రపంచ మానవులందరికీ వారసత్వంగా సంక్రమించు హక్కులను మానవ హక్కులు అందురు. మానవ హక్కులు ఎటువంటి వివక్షా లేకుండా అందరికీ వర్తించును". అని మానవ హక్కులను గూర్చి ఐక్యరాజ్యసమితి (U.N.O.) నిర్వచించెను.

మానవ హక్కుల చరిత్ర పునాది మూలాలు ప్రపంచ ప్రసిద్ధ సంఘటనల ద్వారా రూపొంది, స్వాతంత్ర్యం మరియు సమానత్వములతో సుస్థిరం గావింపబడియున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945 న ఐక్యరాజ్యసమితి (U.N.O.) ఏర్పరచబడెను. రెండవ యుద్ధ ఫలితాలను అధిగమించుట మరియు భవిష్యత్తు కాలంలో మరలా ప్రపంచయుద్ధాలు రాకుండా శాంతిస్థాపన చేయటయే ఐక్యరాజ్యసమితి యొక్క ప్రధాన ఉద్దేశములు.

మానవ హక్కుల అభివృద్ధియందు ప్రపంచ మానవ హక్కుల ప్రకటన ప్రముఖ పాత్రను పోషించుచున్నది.

జాతి వివక్షకు ముగింపు (.....)



27 సంవత్సరాల తర్వాత చెరసాల నుండి విడుదలై ప్రజలకు అభివాదం చేస్తున్న నెల్సన్ మండేలా.

దక్షిణాఫ్రికాలో ఉండిన ఒక తీవ్రమైన వివక్షే 'జాతి వివక్ష (Aparthied). నివాస ప్రాంతాలు కూడా ఇక్కడ జాతుల ఆధారంగా నిర్ణయింపబడుచుండెను. అధికసంఖ్యాకులైన నల్లజాతీయులపై అల్పసంఖ్యాకులైన తెల్లజాతీయులు ఆధిక్యతను చెలాయించడాన్ని ఆఫ్రికా ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు.

జాతి వివక్షకు ప్రత్యేకంగా గళమెత్తిన దక్షిణాఫ్రికా నాయకుడు 'నెల్సన్ మండేలా', ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఫలితంగా ఖైదు చేయబడి చెరసాలలో ఉంచబడెను.

నెల్సన్ మండేలా పోరాటానికి జాతీయ, అంతర్జాతీయ ఆదరణ పెరుగుట వలన, జాత్యహంకార అంతర్యుద్ధం ఏర్పడగలదని భావించిన దక్షిణాఫ్రికా అధ్యక్షుడు F.W డి క్లార్క్,1990 సంవత్సరం నెల్సన్ మండేలాను చెఱసాల నుండి విడుదల చేసెను.

నెల్సన్ మండేలా మరియు డి క్లార్క్‌ల సంయుక్త కృషి ఫలితంగా వర్ణవివక్ష/ జాతివివక్షకు ఒక ముగింపు లభించెను. 1994 వ సంవత్సరం బహుళజాతి సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు. మండేలా సారథ్యంలోని ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ విజయం పొంది, నెల్సన్ మండేలా దక్షిణ ఆఫ్రికా దేశానికి అధ్యక్షుడయ్యెను.

2 ప్రపంచ మానవ హక్కుల ప్రకటన

ప్రపంచ మానవ హక్కుల ప్రకటన మానవ హక్కుల చరిత్రలో ఒక మైలు రాయి లాంటిది. ఈ హక్కుల ముసాయిదా అన్ని ప్రపంచ దేశాలలోని శాసన మరియు సాంస్కృతిక నేపథ్యం కలిగిన ప్రతినిధులచే రూపొందింపబడెను.

9th_Civics_Telugu_Unit_3.indd 277 16-08-2019 16:15:31

1948 వ సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన పారిస్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సాధారణ సభ యందు (సాధారణ సభ తీర్మానం 217 A) ఆమోదించబడిన ఈ ప్రకటన, ప్రపంచదేశాలు మరియు ప్రపంచ ప్రజలందరి విజయం. ప్రపంచ ప్రజల ప్రాథమిక హక్కులు రక్షింపబడవలెననెడి సదుద్దేశ్యం కలిగిన ఈ ప్రకటన, పలు ప్రపంచ భాషల్లోకి అనువాదం చేయబడియున్నది.

ప్రపంచ మానవ హక్కుల ప్రకటన నందు 30 అధికరణలు కలవు. ఇందులో స్వేచ్ఛా హక్కు, పౌర హక్కులు, రాజకీయ హక్కులు, సామాజిక హక్కులు, ఆర్థిక హక్కులు, మరియు సాంస్కృతిక హక్కులు వంటివి జాతి, మత, లింగ భేదాలు లేకుండా ప్రపంచ మానవులందరికీ వర్తించునట్లు రూపొందించబడినవి. ప్రజలందరు స్వేచ్ఛా సమానత్వంతో జన్మించి యుండుటయే దీనికి ప్రాతిపదిక.

2.1 సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక హక్కులు

సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక హక్కులు రెండవ ప్రపంచ యుద్ధానంతరం రూపొందింపబడిన మానవ హక్కుల శాసనంలో ఒక అంతర్భాగముగానున్నది.

ఒక సమాజంలో వ్యక్తులు పరిపూర్ణమైన పాత్రను పోషించుటకు సామాజిక హక్కులు అవసరం. ఒక్కో మానవుడు తన అవసరాలను పూర్తిచేసుకోవడానికి భరోసా కల్పించినది ఆర్థిక హక్కులు. ఒక దేశం యొక్క ఆర్థిక సమానత్వం మరియు ఆర్థిక స్వాతంత్ర కల్పనకు ఆర్థిక హక్కులు తోడ్పడును. ఒక్కో మానవుడు నిర్ధిష్ట సంస్కృతిని అవలంబించుటకు వీలుకల్పించినది సాంస్కృతిక హక్కులు. సమానత్వం, గౌరవం మరియు నిష్పక్షపాతం సాంస్కృతిక హక్కుల్లోని ప్రధానాంశములు.

2.2 పౌర మరియు రాజకీయ హక్కులు

ప్రభుత్వ, సామాజిక సంస్థలు మరియు ప్రైవేటు వ్యక్తుల దురాక్రమణ నుండి వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని రక్షించెడి హక్కులే పౌర మరియు రాజకీయ హక్కులు. ఇవి వ్యక్తుల సామాజిక పౌరసత్వం మరియు రాజకీయ రంగాలలో పాల్గొని సమర్థతను నిరూపించుకోవడానికి భరోసా కల్పించుచున్నది.

జాతి, మత, వర్ణ, లింగ, వయోభేదం లేకుండా పౌరులందరికీ చట్టపరమైన సమాన హక్కులను సూచించు హక్కులే పౌర హక్కులు.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుటకు, నిర్వహణ చేయుటకు అవకాశాలను కల్పించునది రాజకీయ హక్కులు. ఇవి పౌరులందరికీ శాసనం ద్వారా అందింపబడినవి. దేశ పరిపాలనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాలనా భాగస్వామ్యాన్ని నిర్వర్తించెడి అధికారాన్ని పౌరులకు కల్పించునది రాజకీయ హక్కులు.

3 భారతదేశంలో ప్రాథమిక హక్కులు

ఒక మానవుని సమగ్ర వికాసానికి దోహదపడు హక్కులను "ప్రాథమిక హక్కులు" అందురు. భావ ప్రకటన హక్కు, జీవన స్వేచ్ఛా హక్కు వంటి ప్రాథమిక హక్కులు మానవ జీవితాన్ని అర్థవంతం గావించుచున్నవి.

ప్రాథమిక హక్కులు

- సమానత్వ హక్కు
- స్వేచ్ఛా హక్కు
- పీడన నిరోధన హక్కు
- మత స్వాతంత్ర్య హక్కు
- అల్పసంఖ్యాకుల విద్య మరియు సాంస్కృతిక హక్కు
- రాజ్యాంగ పరిహార హక్కు .

3.1 సమానత్వ హక్కు

చట్టం ముందు అందరూ సమానులు. చట్టబద్ధంగా అందరికీ రక్షణ కల్పించుటను సమానత్వ హక్కు అందురు. జాతి, మతం, లింగ ప్రాతిపదికగా వ్యత్యాసంగా చూడడం, బహిష్కరించడం వంటివి చట్ట ప్రకారం నేరం. ఇలాంటి సందర్భాల్లో పౌరులు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు.



ఈ చిత్రంపై మీ అభిప్రాయాన్ని తెల్పండి.

3.2 స్వేచ్ఛా హక్కు

భారత రాజ్యాంగంలో ఆరు రకాలైన స్వేచ్ఛా హక్కులు పొందుపరచబడినది. అవి

a. భావ ప్రకటన హక్కు
b. శాంతియుత సమావేశ హక్కు

9th_Civics_Telugu_Unit_3.indd 278 16-08-2019 16:15:31

c. సంఘాలను ఏర్పాటు చేసే హక్కు
d. భారతదేశంలో ఎక్కడైనా నివసించెడి హక్కు
e. ఇష్టపడు వృత్తి, వ్యాపారం చేసే హక్కు



3.3 పీడన నిరోధక హక్కు

14 సంవత్సరాలకు లోబడిన బాలలను సొరంగాలు లేదా గనులు వంటి ప్రమాదకరమైన పనులందు నియమించుట (బాల కార్మికులు) చట్టప్రకారం నేరం. యజమాని ఒక కార్మికుడిని అతనికి ఇష్టంలేని పని చేయమని నిర్బంధం చేయరాదు.



3.4 మత స్వాతంత్ర్య హక్కు

పౌరులు తమకిష్టమైన మతమును అవలంబించుటకు స్వేచ్ఛను ఈ హక్కు కల్పించుచున్నది.



పౌరులు తమ మత విశ్వాసాల ప్రకారం జీవించుటకు లేదా ఏ మతాన్ని అనుసరించకుండా తమ మనస్సాక్షి ప్రకారం స్వేచ్ఛగా జీవించే హక్కును పొందియున్నారు.

3.5 సాంస్కృతిక మరియు విద్యాహక్కులు

భారత రాజ్యాంగం పౌరులు తమ సంస్కృతిని రక్షించుకొనుటకు, సంస్క ృతిని అభివృద్ధి చేసికొనుటకు హక్కులను ప్రసాదించియున్నది. విద్యా సంస్థలు ఏర్పాటు చేయుటకు, సంఘములు మరియు సంస్థలను ఏర్పరిచి తద్వారా మన సంస్కృతీ సాంప్రదాయాలను రక్షించుకొనెడి, పెంపొందించెడి హక్కులు మనకు కలవు . అదేవిధంగా మత ప్రాతిపదికగా విద్యాలయాలను స్థాపించవచ్చును. ఇటువంటి విద్యా కార్యకలాపాలకు ప్రభుత్వం నిధులను అందించును.

మానవ హక్కులు మరియు ప్రాథమిక హక్కులకు మధ్యగల భేదాలు

మానవ హక్కులు	ప్రాథమిక హక్కులు
మానవులకు గౌరవ మర్యాదలు, స్వాతంత్ర్యాలను కల్పించు హక్కులు	ఒక దేశ రాజ్యాంగంలో పొందుపరచబడి, శాసనాల ద్వారా అమలు చేయబడునట్టి, పౌరుల ప్రాతిపదికగా రూపొందించబడిన హక్కులే ప్రాథమిక హక్కులు
మానవుల జీవనానికి ఆవశ్యకరమైన హక్కులు. వీటిని ఎవరూ అపహరించలేరు.	పౌరుల ప్రాథమిక సాధారణ జీవనానికి ప్రాతిపదికగా ఉండెడి హక్కులు మాత్రమే.
మానవ హక్కులు అంతర్జాతీయ ఆమోదం పొందినవి హక్కులు	మన దేశ రాజ్యాంగం ద్వారా ధృవీకరింపబడి పౌరులకు భరోసాను కల్పించేవి ప్రాథమిక హక్కులు.

ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ హక్కుల నివేదిక, ప్రభుత్వాలు కనీస ప్రామాణిక స్థాయిలో హక్కులను పౌరులకు అందించాలని, ప్రభుత్వం రూపొందించిన ఆదేశిక సూత్రాల వలె హక్కులు కనీస స్థాయిలో లేదా గరిష్ట స్థాయిలో అమలు చేయబడివలనని తెలియజేయుచున్నది.

9th_Civics_Telugu_Unit_3.indd 279 16-08-2019 16:15:32

అయితే జాతి, మతం మరియు వర్ణం ఆధారంగా ఆ విద్యాలయాల్లో ప్రవేశాలను అడ్డుకోకూడదు.

న్యాయ ఆదేశ పత్రం (WRIT) అనునది ఒక కార్యాన్ని ఆచరణ చేయడానికి లేదా నిలుపుదల చేయడానికి, న్యాయస్థానాలు లేదా ఇతర శాసన సంస్థలచే ఇవ్వబడునట్టి వ్రాతపూర్వక ఆదేశ పత్రము.

3.6 రాజ్యాంగ పరిహార హక్కు

ప్రాథమిక హక్కులు రాజ్యాంగ భరోసాను కల్పించునవి. ఒక పౌరునికి ప్రాథమిక హక్కులు నిరాకరింపబడుసందర్భంలో, ఆ పౌరుడు రాజ్యాంగం పరిహార హక్కుప్రకారం న్యాయస్థానాలను ఆశ్రయింపవచ్చు. న్యాయస్థానాలు ఆ పౌరునికి ప్రాథమిక హక్కుకు రక్షణ కల్పించమని ప్రభుత్వానికి న్యాయాదేశమును (WRIT) ఇచ్చును. రాజ్యాంగం ప్రకారంగా ఒక కార్యం సరి కానప్పుడు, దానిని పరిష్కరించు, సంస్కరించు వీలును రాజ్యాంగ పరిహార హక్కు కల్పించును. ఇది హక్కులన్నింటినీ కాపాడు సంరక్షకుడు .

"ప్రీతిక యాషిని" రాజ్యాంగ పరిహార హక్కు కొరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించిడం ద్వారా ఉపాధి కల్పనాహక్కును సాధించెను.


As Yashini takes last step towards her SI dream, it's a giant leap for 3rd gender

4 ప్రాథమిక విధులు

పౌరుల కర్తవ్యాలు మరియు బాధ్యతలే "ప్రాథమిక విధులు". 1950, జనవరి 26న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగ శాసనంలో 'ప్రాథమిక విధులు' చేర్చబడలేదు.

1976 వ సంవత్సరం 42 వ శాసన సవరణ ద్వారా ప్రాథమిక విధులు రాజ్యాంగంనందు పొందుపరచబడెను. భారత రాజ్యాంగంలో పౌరులకు 11 రకాల ప్రాథమిక విధులు చెప్పబడియున్నవి. అవి

1. భారత పౌరులు భారత రాజ్యాంగ శాసనాన్ని, రాజ్యాంగ ఆదర్శములను, రాజ్యాంగ సంస్థలను, జాతీయ పతాకం మరియు జాతీయ గీతాన్ని గౌరవించాలి.
2. జాతీయ స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గొప్ప ఆదర్శాలను ప్రశంసించాలి, వాటిని అనుసరించాలి.
3. భారతదేశ సార్వభౌమత్వం, ఏకత్వం మరియు సమైక్యతను పెంపొందించాలి .
4. అవసరమైతే, దేశరక్షణకై సేవలను అందించాలి.
5. దేశ ప్రజలయందు మతం, భాష, ప్రాంతం మరియు వర్గ బేధాలకు అతీతంగా సోదరభావమును పెంపొందించాలి. మహిళలను గౌరవించాలి.
6. మన మిశ్రమ సంస్కృతీ వారసత్వాన్ని గౌరవించాలి, పెంపొందించాలి .
7. అడవులు, సరస్సులు, నదులు మరియు వన్యమృగాలు వంటి ప్రకృతీ పర్యావరణాన్ని పరిరక్షించుటతో పాటు, జీవకారుణ్య గుణమును పెంపొందించుకోవాలి.
8. శాస్త్రీయ వైఖరులు, మానవత్వం, విశ్లేషణ, అన్వేషణాగుణం, సంస్కరణ భావం వంటి గుణాలను పెంపొందించుకోవాలి.
9. హింసకు దూరంగా ఉండి, ప్రజా ఆస్తులను కాపాడాలి.
10. వైయక్తిక, సాంఘిక అభివృద్ధిని సాధించడం ద్వారా, దేశ పురోగతికి దోహదపడాలి.
11. 14 సంవత్సరాలు లోబడిన పిల్లలకు విద్యావకాశాలను అందించుటకు తల్లిదండ్రులు, సంరక్షకులు మరియు పౌరులు కృషి చేయాలి.

మీకు తెలుసా?

2007 వ సంవత్సరం భారత ప్రభుత్వం వృద్ధులు మరియు తల్లిదండ్రుల సంరక్షణ మరియు సంక్షేమ చట్టం-2007 ను అమలులోకి తెచ్చెను. తల్లిదండ్రులు మరియు వృద్ధులను సంరక్షించడం వారి బిడ్డల మరియు వారసుల బాధ్యత అను శాసన విధిని ఈ చట్టం కల్పించియున్నది.



5 జాతీయ మానవ హక్కుల సంఘం

NATIONAL HUMAN RIGHTS COMMISSION

9th_Civics_Telugu_Unit_3.indd 280 16-08-2019 16:15:32

మానవహక్కుల పరిరక్షణా చట్టం క్రింద 1993 వ సంవత్సరం అక్టోబర్ 10వ తేదీన "జాతీయ మానవ హక్కుల సంఘం" నెలకొల్పబడెను. ఇది స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ. ఈ సంఘం ఒక అధ్యక్షుడు, కొందరు సభ్యులను కలిగియుండును: భారత రాజ్యాంగంలో లేదా ప్రపంచ హక్కుల ఒడంబడికలో పేర్కొనబడిన ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత జీవితం, స్వేచ్ఛం, సమానత్వం మరియు గౌరవ మర్యాదలను కాపాడుట, పెంపొందించుట జాతీయ మానవ హక్కుల సంఘం యొక్క ప్రధాన బాధ్యత దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో కలదు.

జాతీయ మానవ హక్కులు విధులు

- మానవ హక్కుల ఉల్లంఘన లేదా హక్కుల ఉల్లంఘన పట్ల ఒక ప్రభుత్వోద్యోగి యొక్క ఉదాసీన వైఖరిని గూర్చి విచారణ చేపట్టు.
- మానవ హక్కులకు సంబంధించిన వ్యాజ్యాలందు జోక్యం చేసుకొనుట.
- మానవ హక్కుల పరిశోధనలపై మరియు సమగ్రాభివృద్ధికి చర్యలు.
- సమాజంలో వివిధ వర్గాలకు మానవ హక్కుల విద్యను అందించుట.
- మానవ హక్కుల అభివృద్ధిలో భాగస్వామ్యం వహించెడి ప్రభుత్వేతర సంస్థలు, సంఘాలకు ప్రోత్సాహం అందించుట.

6 రాష్ట్ర మానవ హక్కుల సంఘం



భారతదేశంలోని రాష్ట్రాలన్నియూ తమ రాష్ట్రంలో మానవ హక్కుల సంఘాన్ని ఏర్పరుచుటకు మానవ హక్కుల సంరక్షణా చట్టం-1993 నందలి 21వ విభాగం వీలు కల్పించుచున్నది. మానవ హక్కుల పరిరక్షణ మరియు అభివృద్ధి రాష్ట్ర మానవ హక్కుల సంఘం యొక్క ప్రధాన లక్ష్యాలు. వ్రాతపూర్వక ఫిర్యాదు అందకపోయినా మానవ హక్కుల సంఘం స్వచ్ఛందంగా దర్యాప్తు చేయుట, రాష్ట్ర మానవ హక్కుల సంఘ కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వర్తించుట సంస్థ యొక్క కార్యకలాపాలను బలోపేతం గావించుట వంటి మరిన్ని విధులను రాష్ట్ర మానవ హక్కుల సంఘం నిర్వహించుచున్నది.

రాష్ట్ర మానవ హక్కుల విధులు

- రాష్ట్ర హక్కుల జాబితాలో పొందుపరిచిన హక్కులకు భంగం వాటిల్లినప్పుడు, హక్కుల ఉల్లంఘనను గూర్చి దర్యాప్తు చేయుట.
- రాష్ట్ర మానవ హక్కుల సంస్థ విధులన్నియూ జాతీయ మానవ హక్కుల సంస్థవలెనే అయిననూ, రాష్ట్ర పరిధిలో నిర్వర్తింపబడును. ఈ సంస్థలో ఒక అధ్యక్షుడు, ఇద్దరు సభ్యులు ఉంటారు.
- ఈ సంస్థ ప్రజా న్యాయస్థానాలకు (సివిల్ కోర్టు) సమానమైన అధికారాన్ని కలిగియున్నది. కావున, ఫిర్యాదు చేయబడిన వ్యాజ్యాలు లేదా స్వచ్ఛంద వ్యాజ్యాలను స్వీకరించి, తీర్పును ఇవ్వగలిగెడి అధికారం కలదు.
- బాధితులకు పరిహారాన్ని అందించాలని సిఫారసు కూడా చేయవచ్చును.

6.1 బాలల హక్కులు

రాజ్యాంగం మనకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులతో బాటు కొన్ని ఇతర హక్కులను కూడా కల్పించుచున్నది.

"18 సంవత్సరాలకు లోబడిన వారందరూ బాలలే" అని ఐక్యరాజ్యసమితి నిర్వచనం చెప్పెను. ఇది ప్రపంచ మానవ హక్కుల ప్రకటనలోని 25వ అధికరణయందు పేర్కొనబడెను. ఈ లక్ష్యాలను ఆధారంగా తీసుకొని, ఐక్యరాజ్యసమితి సాధారణ సర్వసభ్య సమావేశంనందు 1989, నవంబర్ 20న "బాలల హక్కుల ప్రకటన" వెలువరించెను.

- జీవన హక్కు
- కుటుంబ పరిసరాలు హక్కు
- విద్యా హక్కు
- సామాజిక భద్రతా హక్కు
- లైంగిక దాడి నిరోధక హక్కు
- శిశు విక్రయ మరియు అపహరణ నిరోధక హక్కు
- బాల కార్మిక వ్యవస్థ మరియు దోపిడీ నిరోధక హక్కు

జీవన హక్కు

ఒక శిశువు పుట్టుకకు మునుపే జీవించుటకై అర్హతను పొందియున్నది. జన్మహక్కు, మౌలిక సదుపాయాల

9th_Civics_Telugu_Unit_3.indd 281 16-08-2019 16:15:32

హక్కు (ఆహారం, ఆవాసం, దుస్తులు) మరియు గౌరవనీయ జీవనం వంటివి జీవన హక్కులోని అంతర్భావనలు.

- **కుటుంబ పరిసరాల హక్కు**

ఒక బాలుడు/బాలిక తన బాల్యాన్ని సమాజ కుటుంబం పరిసరాల్లో జీవించుటకైన హక్కును పొందియున్నారు. అనాథ బాలలు, నిరాశ్రయులైన వీధి బాలలు మరియు అభాగ్యులైన బాలలలకు కూడా జీవించెడి హక్కు కలదు. ఇట్టి బాలలను బిడ్డలులేని (లేదా) బిడ్డలపై మమకారం కలిగిన కుటుంబాలకు దత్తత ఇవ్వవచ్చును.

- **సాంఘిక భద్రతా హక్కు**

అనారోగ్యం, నిస్సహాయత, కడు పేదరికం లేదా వయోభారం వంటి కారణాలచే తల్లిదండ్రులు లేదా సంరక్షకులు బిడ్డలకు ప్రామాణిక జీవితాన్ని అందించలేని పరిస్థితులందు, అలాంటి బాలలకు ప్రభుత్వం అండగా ఉండి ఆర్థిక సహాయాన్ని అందజేయవచ్చును.

విద్యాహక్కు

భారత రాజ్యాంగంలోని అధికరణ 21A ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల వయస్సున్న బాలలకు నిర్బంధ

'మలాలా'–నోబెల్ శాంతి పురస్కార గ్రహీత.

మాటలు



"నాకు బడి అంటే ఎంతో అభిమానం. అయితే స్వాట్ లోయను మతఛాందస వాదులు (మత తీవ్రవాదులు) ఆక్రమించడం అన్నింటినీ మార్చివేసినది.

వారు చాలా దూరంలోని పాఠశాలలకు వెళ్ళరాదని బాలికలకు ఆజ్ఞ జారీ చేశారు. చదువుకోడానికి మాకు కూడా హక్కుందని నేను బహిరంగంగా వ్యతిరేకించి మాట్లాడాను. నా లక్ష్యం చదువుకోవడమే.

2012, అక్టోబరులో ఒకరోజు నేను బడి నుండి ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు, ముఖానికి ముసుగు వేసుకొని, తుపాకీ చేత పట్టుకున్న ఒక ఆగంతకుడు నేను ప్రయాణిస్తున్న పాఠశాల బస్సును అడ్డగించి, "మలాలా ఎవరు?" అని అడిగి, నా తలకు ఎడమవైపున తుపాకీతో కాల్చాడు. పదిరోజుల తర్వాత నేను ఇంగ్లాండులోని బర్మింగ్‌హామ్ ఆసుపత్రిలో కళ్ళుతెరిచాను. కొన్ని నెలలపాటు శస్త్ర చికిత్సలు మరియు పునరావాస చికిత్సలతో తేరుకున్న తర్వాత, నా కుటుంబంతో పాటు ఇంగ్లాండులో నూతన నివాసాన్ని ఏర్పరచుకొని జీవిస్తున్న నేను, ప్రతీ బాలిక బడికి వెళ్ళడానికి నిరంతర పోరాటం చేసాను.

బాలికలు 12 సంవత్సరాలపాటు రక్షణ మరియు నాణ్యత కలిగిన ఉచిత విద్యను పొందడానికి ప్రతిరోజు కృషి చేస్తున్నాను. 130 మిలియన్ల మంది బాలికలు పాఠశాల విద్యకు నోచుకోకుండా దూరంగా ఉంటున్న నేటి తరుణంలో నా బాధ్యత మరింతగా పెరిగింది. మీరు కూడా విద్య మరియు సమానత్వం కోసం నాతో కలిసి పోరాడగలరని విశ్వసిస్తున్నాను. మనం సంఘటితం కావడం ద్వారా విద్యావంతులైన, సమాజానికి దిశానిర్దేశం చేయగలిగిన మహిళా ప్రపంచాన్ని సృష్టిద్దాం.

మలాలా స్థానంలో మీరుంటే ఏమి చేసుండేవారు?

మలాలా చేస్తున్న పోరాటం అవసరమా?

మహిళలకు పురుషులతో సమానమైన విద్య మరియు సమానత్వం ఇవ్వబడుతున్నదా?

ఉచిత విద్యను అందించాలనెడి విద్యాహక్కు చట్టాన్ని భారత పార్లమెంటు రూపొందించి, 2009 నుండి అమలులోకి తెచ్చెను.

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009, బాలలందరికీ నియత ప్రాథమిక విద్యను కల్పించుచున్నది. బాలలు తమకు సమీపంలో ఉన్న పాఠశాలయందు ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను పొందవచ్చును. ప్రాథమిక విద్య పూర్తిచేసేంతవరకు బాలలు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదు.

- **బాలల విక్రయం మరియు అక్రమ రవాణా నిరోధక హక్కు**

బాలలందరూ వైయక్తిక ప్రాతిపదిక ప్రాథమిక మానవ హక్కులు కలిగిన వారుగా పరిగణించాలి. బాలలు ఏ రకంగానూ బాధింపబడరాదు. పేదరికం, లింగ వివక్ష, ఛిద్రమైన కుటుంబాలు వంటి కారణాలు బాలల విక్రయానికి, బాలల అపహరణకు దారితీయుచున్నది.

9th_Civics_Telugu_Unit_3.indd 282 16-08-2019 16:15:32



మీకు తెలుసా?

ప్రజలు అత్యవసర పరిస్థితులలో ఉపయోగించడం కోసం తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం "కావలన్ (రక్షకుడు) SOS" అనబడు App ను పరిచయం చేసియున్నది. క్లిష్టమైన, విపత్కర పరిస్థితుల్లో మహిళలే కాకుండా, ప్రజలందరూ కూడా ఈ App ద్వారా రాష్ట్ర పోలీసు నియంత్రణా కేంద్రాన్ని సులభంగా సంప్రదింపవచ్చును.

విక్రయించబడిన, అపహరింపబడిన బాలలు ఆర్థిక దోపిడి, లైంగిక దాడి, మత్తు పదార్థాల రవాణా మరియు బాల కార్మికులు వంటి పనులతో చిత్రహింసలకు గురియగుచున్నారు.

'బాలల అపహరణ గూర్చి మీరు విని యున్నారా?' ఈ అంశంపై మీ తరగతి గదిలో ఒక చర్చా వేదికను నిర్వహించండి.

- **లైంగిక దోపిడీ నిరోధక హక్కు**

బాలలు శారీరకంగానో లేదా మానసికంగానో లైంగిక దోపిడీ, లైంగిక బలాత్కారం వంటి వాటికి గురియైనప్పుడు, అటువంటి వాటి నుండి బాలలకు రక్షణ కల్పించెడి చర్యలను ప్రభుత్వం చేపట్టాలి.



POCSO చట్టం (Protection of Children from Sexual Offences Act)

లైంగిక అకృత్యాల నుండి బాలలను రక్షించెడి. POCSO చట్టం 2012, బాలల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందింపబడియున్నది.

POCSO చట్టం యొక్క ప్రధానాంశాలు (Salient features)

- ఈ చట్టం 18 వయసు లోబడిన వారందరూ బాలలలే అని నిర్వచనం చెప్పుచున్నది. బాలల శారీరిక, మానసిక, ఉద్వేగ, సాంఘిక, ఆరోగ్య మరియు మేథోవికాసానికి హామీ కల్పించుచున్నది.
- బాలలపై లైంగిక బలత్కారం చేయునట్టి వ్యక్తులు అధికార వర్గం, కుటుంబ సభ్యులు, బంధువులు లేదా పరిచయస్తులు ఎవరైననూ సరే, వారు శిక్షింపబడుదురు.
- బాధిత బాలికల వాంగ్మూలం యధాతథంగా నమోదు చేయబడాలి.
- బాధింపబడిన బాలికలను సాక్ష్యం చెప్పడానికై తరచుగా పిలవకూడదు.

12 సంవత్సరాలు లోబడిన బాలికల లైంగిక దోపిడీకి గురియైన సందర్భంలో, బలాత్కరించిన వ్యక్తికి కఠిన కారాగార శిక్షతో పాటు, మరణశిక్ష విధించుటకు వీలు కల్పించెడి ఆర్డినెన్స్‌ను ఏప్రిల్ 2018 న జారీ చేసిరి. ఈ క్రిమినల్ చట్ట సవరణ ఆర్డినెన్స్ భారత శిక్షాస్మృతిలో పలు సవరణలను రూపొందించెను. దీని మరో విశిష్టత ఏమనగా నేరస్తునికి విధింపబడు జరిమానా, బాధిత బాలికల యొక్క వైద్య ఖర్చులను భరించాలి మరియు పునరావాసాన్ని కల్పించాలి.

1098

'1098' నెంబరు బాలల కొరకు రూపొందింపబడిన 24 గంటల రుసుము లేని, అత్యవసర సహాయ కేంద్ర దూరవాణి సంఖ్య.(Toll free number), బాల కార్మికులు, బాల్య వివాహం మరియు ఇతర వేధింపు చర్యలను గూర్చి ఈ సహాయ కేంద్రం ఫిర్యాదును స్వీకరించి, తగిన సహాయక చర్యలను చేపట్టును.

9th_Civics_Telugu_Unit_3.indd 283 16-08-2019 16:15:33

- **బాలకార్మిక వ్యవస్థ మరియు ఇతర దోపిడీలను నిరోధించు హక్కు**

బాలలు పలు కర్మాగారాలలో కార్మికులుగా నియమించబడియున్నారు. ఇట్టి బాల కార్మికులు తమ విలువైన బాల్యాన్ని, ఆరోగ్యాన్ని మరియు విద్యను కోల్పోతున్నారు. పేదరికం, మౌలిక అవసరాలు తీరని జీవితానికి ఇది దారి తీయుచున్నది. బాలల గాజు, అగ్గిపెట్టెలు మరియు తాళం తయారీ కర్మాగారాలలోను, చెత్త సేకరణ, బీడీల తయారీ, సొరంగాల త్రవ్వకం, ఇటుక బట్టీలు మరియు తేయాకు తోటలు వంటి స్థలాలలోఎక్కువ సంఖ్యలో కార్మికులు గా పనిచేయుచున్నారు.

ఉపాధి అవకాశాల్లోను లింగ వివక్ష కనిపించును. బాలికలు ఇంటి పనులందు, బాలురు కూలీ పనులందు చేర్చబడుతున్నారు. బాలకార్మికులు వ్యవసాయ భూములు, భోజనశాలలు, వాహన మరమత్తు నిలయాలు, కుటీరపరిశ్రమలందు విస్తారంగా పనిచేస్తూండడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ఒక సవాలుగా ఉన్నది.

నోబెల్ శాంతి పురస్కార గ్రహీత కైలాస్ సత్యార్థి, బచ్పన్ బచావో ఆందోళన్ (బాల్య సంరక్షణ సంస్థ) వంటిపలు శిశు హక్కుల సంస్థలకు స్థాపకుడు. భారతదేశంలో బాల కార్మికులు, అపహరించబడిన శిశువులు మరియు వెట్టి చాకిరీ వంటి దాదాపు 86,000 మంది పిల్లలను ఇతను మరియు ఇతని సంస్థ సభ్యులు కాపాడి, విముక్తిని కల్పించారు. ఇతను బాలకార్మిక వ్యవస్థపై ప్రజా అవగాహన కలిగించుటకై, 80,000 కి.మీ. నిడివి కలిగిన "బాల కార్మిక వ్యతిరేక ప్రపంచ కవాతు" (Global March against Child Labour) ను నిర్వహించెను.



శారీరక లోపమున్న పిల్లలు, సాధారణ పిల్లల కంటే 3.4 % అధికంగా లైంగిక దురాక్రమణలకు గురియగుచున్నారని ఒక ప్రపంచ నివేదిక తెలియజేయుచున్నది.

భారత రాజ్యాంగంలో పిల్లల హక్కులు

అధికరణ 24 – 14 సంవత్సరాలకు లోబడిన బాలలను ప్రమాదకరమైన పనులందు వినియోగింపరాదు.

అధికరణ 45 – 14 సంవత్సరాల వరకు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందించవలెను.

6.2 మహిళా హక్కులు

మహిళలకు రాజ్యాంగబద్ధమైన, రక్షణ కల్పించుటకై భారతదేశంలో జాతీయ మహిళా సంఘం (National Commission for Women (NCW)) స్థాపించబడెను. ఇది దేశంలోని మహిళా సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు అమలు చేయబడుతున్న పలు పథకాలను సమీక్షించి, ప్రభుత్వానికి పలు ప్రతిపాదనలు అందించుచున్నది.

ఆధునిక భారతదేశంలో భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, పార్లమెంట్ స్పీకర్, ప్రతిపక్ష నాయకులు, కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర గవర్నరు వంటి పలు ఉన్నత పదవులను మహిళలు నిర్వహించుచున్నారు.

తమిళనాడు ప్రభుత్వం, 1989–తమిళనాడు హిందూ వారసత్వ చట్టాన్ని సవరించడం ద్వారా మహిళలకు పూర్వీకుల ఆస్తిలో వారసత్వ హక్కును కల్పించియున్నది.

భారత ప్రభుత్వం హిందూ వారసత్వ చట్టాన్ని 2005లో సవరణ చేయడం ద్వారా, పూర్వీకుల విభజింపబడని ఉమ్మడి ఆస్తియందు మహిళలు కూడా సమాన వాటా పొందు హక్కును కల్పించెను.

మహిళలకు భారత రాజ్యాంగం అందించిన హక్కులందు సమానత్వం, గౌరవం, వివక్ష నుండి స్వేచ్ఛ వంటి ప్రధాన హక్కులు ఇమిడియున్నవి. మహిళా హక్కుల పరిరక్షణ కొరకు భారతదేశంలో పలు చట్టాలు అమలు చేయబడుచున్నవి.

9th_Civics_Telugu_Unit_3.indd 284 16-08-2019 16:15:33

మహిళా కార్మికుల సంక్షేమం – బి.ఆర్. అంబేద్కర్

భారతదేశంలో మహిళా కార్మికుల సంక్షేమం కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పలు చట్టాలను రూపొందించెను. అవి, మహిళా గని కార్మికుల ప్రసూతి చట్టం, మహిళా కార్మికుల సంక్షేమ నిధి చట్టం, మహిళలు మరియు బాలల సంరక్షణ చట్టం, మహిళా కార్మికుల ప్రసూతి ప్రయోజనాల చట్టం, బొగ్గుగనులందు మహిళా కార్మికుల నిషేధ పునరుద్ధరణ చట్టం మొదలగునవి.

పరిరక్షిత కేటాయింపులు(రిజర్వేషన్లు)

తమిళనాడు ప్రభుత్వం వెనుకబడిన తరగతులు, దళితులు మరియు గిరిజనులు అల్పసంఖ్యాక ప్రజలకు విద్య మరియు ఉపాధి యందు 69% పరిరక్షిత కేటాయింపులను కల్పించినది. వెనుకబడిన తరగతులందు ముస్లింలకు, దళిత కులాలందు అరుంధతీయులకు అంతర్గత కేటాయింపులను (inner reservations) తమిళనాడు ప్రభుత్వం కల్పించియున్నది

తమిళనాడు ప్రభుత్వం వివిధ వర్గాలకు అందించుచున్న పరిరక్షిత కేటాయింపుల శాతాన్ని క్రింది పట్టికలో చూడవచ్చును.

వర్గం /కులం	పరిరక్షిత కేటాయింపులు (%)
వెనుకబడిన తరగతులు	26.5
వెనుకబడిన తరగతులు ముస్లింలు	3.5
అత్యంత వెనుకబడిన తరగతులు/విముక్త కులాలు	20
దళిత కులాలు	18
గిరిజన తెగలు	1
మొత్తం	**69**

ప్రతీ వర్గంలోను మహిళలకు 30% మరియు విభిన్న ప్రతిభావంతులకు 4% కేటాయింపులు ఇవ్వబడియున్నది. తమిళనాడులో లింగ మార్పిడి వారికి కూడా అత్యంత ఎక్కువ వెనుకబడిన వర్గాలుగా (ఎమ్.బి.సి) గుర్తింపు పొందిరి. తమిళ మాధ్యమంలో చదివిన వారికి ఉపాధి అవకాశాల్లో 20% ప్రత్యేక కేటాయింపులు ఇవ్వబడుతున్నది.దళితులకు కేటాయించిన సీట్లలో అరుంధతీయర్లకు ప్రాధాన్యత కల్పించబడినది

6.3 సమాచార హక్కు చట్టం (RTI)

ప్రభుత్వ సంస్థలందు పారదర్శకతను పెంపొందించుట కొరకు, భారతదేశంలో 2005, అక్టోబర్ నందు రూపొందించబడిన ఒక విప్లవాత్మక చట్టం "సమాచార హక్కు చట్టం."

ఈ చట్టం ప్రకారం, ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల నుండి తమకు అవసరమైన సమాచారమును సాధారణ ప్రజలు కూడా పొందవచ్చును. ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోగా నిర్ధిష్ట కార్యాలయాలు అందించాలి. అలా అందించని పక్షంలో సమాచారాన్ని అందజేయు అధికారి వద్ద నుండి నిర్ధిష్ట అపరాధం వసూలు చేయబడును.

భారతదేశంలోని బలీయమైన చట్టాలలో ఒకటి సమాచార హక్కు చట్టం. సామాన్య ప్రజానీకం కూడా సులభంగా వినియోగించుకోనెడి రీతిలో సమాచార హక్కు చట్టం రూపకల్పన చేయబడింది. నిరక్షరాస్యులు ఈ చట్టాన్ని వినియోగించుటకు ప్రజా సమాచార అధికారి సహాయపడాలి. గ్రామ, నగర, మహానగర స్థానిక పాలక సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, రహదారుల శాఖ వంటి ఇతర ప్రభుత్వ శాఖలన్నియూ సమాచార హక్కు చట్టం పరిధిలోకి చేర్చబడియున్నది.

సమాచార హక్కు కార్యకర్తలు



అరుణారాయ్ నిఖిల్ దేవ్

సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు తమకు అవసరమైన ప్రభుత్వ పత్రాలు, దస్తావేజులు, నివేదికలను, వ్యక్తుల వ్యక్తిగత విషయాలను గూర్చి సమాచారం పొందవచ్చును. దేశ భద్రత మరియు గూఢచర్యం సంబంధిత విషయాలు సరిహద్దు భద్రతా దళం (BSF), కేంద్ర రక్షణ సైన్యం (CRPF), కేంద్ర నిఘా సంస్థలు

9th_Civics_Telugu_Unit_3.indd 285 16-08-2019 16:15:33

వంటివాటికి సమాచార హక్కు చట్టం నుండి మినహాయింపు కల్పించబడినది.

- మీకు కావలసిన సమాచారాన్ని దరఖాస్తుపై వ్రాసి, మీ పేరు, చిరునామా, తారీఖు, సంతకంతోబాటు న్యాయస్థాన రుసుము బిళ్ళ (రూ. 10) ను దరఖాస్తుకు అతికించి నిర్ణీత కార్యాలయానికి తపాలా ద్వారా అందించాలి.
- దరఖాస్తు చేసిన 30 రోజుల్లో ఎటువంటి ప్రత్యుత్తరం లేకుంటే, వెనువెంటనే న్యాయ సమీక్ష ఫోరానికి (అప్పీలేట్ అథారిటీ) ఫిర్యాదును అందజేయవచ్చును.

3.6.4 కార్మికుల హక్కులు

రాజ్యాంగం సమానత్వపు హక్కు, ప్రభుత్వ ఉపాధి అవకాశాల్లో సమానత్వం, సంఘాలు మరియు యాత్రికులకు ఏర్పరచుట మరియు జీవన హక్కులను కార్మికులకు అందించుచున్నది. అక్రమ విక్రయం, వెట్టి చాకిరి, నిర్బంధ శ్రమ మరియు బాల కార్మిక వ్యవస్థను నిషేధించియున్నది. స్త్రీ పురుషులిరువురికీ అధికరణ 39(d) సమాన వేతన హక్కును కల్పించుచున్నది.

"ఒక మానవుని హక్కులు అపహరించబడినచో, ఇతర మానవ హక్కులు కూడా తరిగిపోవును" అని జాన్. ఎఫ్. కెన్నడీ పేర్కొనెను. ప్రపంచ దేశాలన్నియూ సమానత్వమునే ఉద్ఘాటిస్తున్నాయి. సమానత్వ స్థాపనకై మానవ హక్కులపై ప్రత్యేక అవధానమును చెల్లించుచున్నాయి. ఇట్టి చర్యలు దేశంలో శాంతి, సహనమును సుస్థిరం గావించుట ద్వారా దేశ పురోగాభివృద్ధికి దోహదపడును.

కృత్యం
వివిధ వృత్తులు/ ఉపాధి పనులకై స్త్రీలు మరియు పురుషులకు అందింపబడు వేతనాలను క్రింది పట్టికలో పూరించండి.

క్రమ సంఖ్య	వృత్తి /ఉపాది	పురుష కార్మికుల వేతనం	మహిళా కార్మికుల వేతనం
1.			
2.			
3.			
4.			
5.			

కార్మికుల సంక్షేమానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు.



- కర్మాగారాలందు పని వేళలు తగ్గింపు (రోజుకు 8 గంటలు)
- కార్మిక సంఘాల నిర్బంధిత అంగీకారం.
- భారతదేశంలో ఉపాధి కల్పనా కార్యాలయాల ఏర్పాటు.
- కార్మిక బీమా నిధి (ESI) ఏర్పాటు
- కార్మికులకు కనీస వేతనం.
- గనులు మరియు మైకా సొరంగాల భవిష్యనిధి ఏర్పాటు.

మీకు తెలుసా?

జూలై, 2018న కేరళ ప్రభుత్వం దుకాణాలు మరియు ఆర్థిక ప్రాంగణాల సవరణ చట్టం చేసేటంత వరకు, దశాబ్దాల తరబడి , ఆర్థిక ప్రాంగణాలలో పనిచేయు మహిళా కార్మికులు రోజులో దాదాపు గా 12 -14 గంటలపాటు నిలిచికొనియే పని చేయుచుండిరి.

అలసట తీర్చుకోవడానికి కొద్దిసేపు కూర్చోడానికి లేదా గోడకు అనుకోడానికి కూడా వారు అనుమతింపబడలేదు. 5 నిమిషాల వంతున రోజుకు రెండుసార్లు మాత్రమే వారికి విశ్రాంతి ఇవ్వబడుచుండెను.

మహిళా కార్మికులపట్ల అమలయ్యే ఇలాంటి అమానవీయ నియమాలకు వ్యతిరేకంగా ప్రజల్లో తీవ్ర నిరసనగళం పెంపొందెను. తత్ఫలితంగా కర్ణాటక ప్రభుత్వం జూలై, 2018న దుకాణాలు మరియు ఆర్థిక ప్రాంగణాల చట్టాన్ని సవరించెను. దీని ద్వారా మహిళా కార్మికులు ఒక గొప్ప విజయాన్ని పొందగల్గిరి.

9th_Civics_Telugu_Unit_3.indd 286 16-08-2019 16:15:33

సారాంశము

- 'వివక్ష' అనునది ప్రజలలో కొందరిపట్ల వ్యత్యాసాలను పాటించుట .
- ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల నిర్వచనం.
- రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాల నుండి మానవహక్కుల చరిత్రకు పునాదులు వేయబడెను.
- ప్రపంచ మానవ హక్కుల ప్రకటన.
- భారత రాజ్యాంగం పౌరులకు 6 ప్రాథమిక హక్కులను, 11 ప్రాథమిక విధులను అందించియున్నది.
- జాతీయ మరియు రాష్ట్ర మానవ హక్కుల సంఘాల ఏర్పాటు మరియు వాటి విధులు.
- మానవ హక్కుల పరిధి విస్తరింపబడి, బాలల హక్కులు, దళిత మరియు గిరిజన హక్కులు, మహిళా హక్కులు, కార్మికుల హక్కులు మరియు సమాచార హక్కు చట్టాలు రూపొందింపబడెను.

మూల్యాంకనము

97NZE

I సరియైన జవాబును ఎంపిక చేయుము.

1. 'జాతి వివక్ష'ను అనుసరించిన దేశం _____
   అ) దక్షిణ ఆఫ్రికా ఆ) దక్షిణ సూడాన్
   ఇ) నైజీరియా ఈ) ఈజిప్టు

2. ఒకప్రభుత్వాన్నిఏర్పరుచుటమరియుపరిపాలించుటలో ప్రధాన పాత్ర పోషించునది _____ హక్కు.
   అ) సాంఘిక ఆ) ఆర్థిక
   ఇ) రాజకీయ ఈ) సాంస్కృతిక

3 . ఒక దుకాణంలో పనిచేయుచున్న 10 సంవత్సరాల బాలుడిని నీవు ఏ హక్కు ద్వారా విడిపించగలవు?
   అ) సమానత్వ హక్కు
   ఆ) స్వేచ్ఛా హక్కు
   ఇ) దోపిడీ నిరోధక హక్కు
   ఈ) మత స్వాతంత్ర్య హక్కు

4. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, సమాచారం పొందడానికైన కాల పరిధి
   అ) 20 రోజులు ఆ) 25 రోజులు
   ఇ) 30 రోజులు ఈ) 35 రోజులు

5. క్రింది కథనాలలో ఏది సరైనదో గుర్తింపుము.
   i) రాష్ట్ర మానవ హక్కుల సంఘం 1993 లో ఏర్పరచబడెను.
   ii) ఒక సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు ఈ సంఘానికి కలవు.
   iii) దీని అధికారం రాష్ట్ర పరిధిని దాటి ఉంటుంది.
   iv) బాధితులకు నష్ట పరిహారం చెల్లించుటకు ఆదేశాల నిచ్చును.
   అ) i మరియు ii సరి
   ఆ) i మరియు iii సరి
   ఇ) i, ii మరియు iii సరి
   ఈ) i, ii మరియు iv సరి

6. క్రింది కథనాలను పరిశీలింపుము.
   ఉద్ఘాటన (A) హక్కులు మరియు విధులు ఒక నాణానికి బొమ్మ బొరుసు లాంటివి.
   కారణం (R) మనకు మతస్వేచ్ఛా హక్కు ఉంది. మనం ఇతర మతాలను గౌరవించాలి, అన్యోన్య సంబంధాలను పునరుద్ధరించుకోవాలి.
   అ) A మరియు R రెండూ సరియే, R, A కు తగిన కారణం.
   ఆ) A మరియు R రెండు సరియే అయితే R, A కు తగిన కారణం కాదు.
   ఇ) A సరి, R సరికాదు.
   ఈ) A సరికాదు, R సరి.

9th_Civics_Telugu_Unit_3.indd 287 16-08-2019 16:15:33

7. ఐక్యరాజ్యసమితి ప్రకారం _____ సం॥ వయస్సు నిండని వారందరూ బాలలే.

అ) 12 ఆ) 14 ఇ) 16 ఈ) 18

8. కైలాస్ సత్యార్థి మరియు మాలాలాకు నోబుల్ _____ పురస్కారం ఇవ్వబడెను.

అ) సాహిత్యం ఆ) శాంతి

ఇ) భౌతికశాస్త్రం ఈ) ఆర్థికశాస్త్రం

II ఖాళీలను పూరింపుము

1. ప్రపంచ మానవ హక్కుల ప్రకటన (UDHR) వెలువడిన సంవత్సరం _____.
2. ప్రపంచ మానవ హక్కుల ప్రకటనలో _____ అధికరణలు కలవు.
3. భారత రాజ్యాంగ సవరణ _____ ప్రకారం ప్రాథమిక విధులు రాజ్యాంగంలో పొందు పరచబడెను.
4. జాతీయ మానవ హక్కుల సంఘం రూపొందింపబడిన సంవత్సరం _____.
5. 2010, ఏప్రిల్ 1వ తారీఖున అమల్లోకి వచ్చిన చట్టం _____
6. 1989లో మహిళలకు పూర్వీకుల ఆస్తి హక్కును కల్పించిన భారతదేశ రాష్ట్రం _____.
7. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ప్రజా హక్కుల ఉద్యమాన్ని ప్రారంభించినవారు _____.

III జతపరుచుము.

1	ఓటు హక్కు	సాంస్కృతిక హక్కు
2	సంఘటిత హక్కు	దోపిడీ నిరోధక హక్కు
3	సాంప్రదాయాల రక్షణ హక్కు	రాజకీయ హక్కు
4	హిందూ వారసత్వ చట్టం	స్వేచ్ఛా హక్కు
5	బాల కార్మిక వ్యవస్థ	2005

IV క్లుప్తముగా జవాబులిమ్ము

1. మానవ హక్కులు అనగానేమి?
2. ప్రాథమిక హక్కులు ఏవేవి?
3. ఐక్యరాజ్యసమితి నిర్వచించిన బాలల హక్కులను తెలుపుము.
4. రాజ్యాంగ పరిష్కారం – దీనిపై ఒక లఘు వ్యాఖ్య వ్రాయుము.
5. పిల్లల అత్యాచారాల నేర నిరోధక చట్టం (POCSO) నిర్వచింపుము.
6. బాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరమేమిటి?
7. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, కార్మికుల సంక్షేమానికి చేసిన సేవలేవి?
8. "చట్టం ముందు అందరూ సమానులే." కానీ మహిళలకు ప్రత్యేక చట్టాలు అమలు చేయబడుచున్నవి. ఎందులకు?
9. పీడన నిరోధక హక్కును గురించి వ్రాయుము.
10. ప్రాథమిక హక్కులు మరియు మానవ హక్కులు – వ్యత్యాసీకరించుము.

V విపుల సమాధానములిమ్ము.

1. అంతర్జాతీయ మానవ హక్కుల (UDHR) గురించి ఒక పేరాలో జవాబు వ్రాయుము.
2. ప్రాథమిక విధులు అనగానేమి? మీ పాఠశాల ప్రాంగణంలో వాటిని మీరెలా అనుసరిస్తారు?
3. జాతీయ మానవ హక్కుల సంఘం మన హక్కులను ఏవిధంగా పరిరక్షించుచున్నది?
4. కార్మిక చట్టాల ద్వారా కార్మికులకు కల్పించబడిన వసతులేవి?
5. నీ జీవితంలో ప్రాథమిక హక్కులను ఎలా అనుభవించుచున్నావు?

VI ప్రకల్పనా మరియు కృత్యం

1. లైంగిక వేధింపులు, దోపిడీ మరియు అక్రమ రవాణా నుండి నిన్ను ఎలా కాపాడుకోగలవు?
2. "నా దేశం, నా హక్కులు" ఈ శీర్షికపై ఒక వ్యాఖ్యను వ్రాయుము.

9th_Civics_Telugu_Unit_3.indd 288 16-08-2019 16:15:33

అధ్యాయము

4

ప్రభుత్వ రకములు



అభ్యసన లక్ష్యాలు

7FH0B

- రాజ్యాంగ రకాలను గురించి తెలుసుకొనుట.
- ప్రభుత్వ రకాలను అర్థం చేసుకొనుట.
- వివిధరకాల ప్రభుత్వాలలోని ప్రయోజనాలు మరియు లోపాలను గురించి అభ్యసించుట.
- ఏక కేంద్రక మరియు సమాఖ్య, అధ్యక్ష తరహా మరియు పార్లమెంటరి తరహా ప్రభుత్వాల మధ్యగల వ్యత్యాసములను గురించి అర్థం చేసుకొనుట.

ఏదేని దేశంలో ప్రభుత్వము ఒక ప్రధాన యంత్రాంగం. ఇందులో రాజకీయ మరియు పరిపాలనా విభాగాలతో కూడిన అనేక మంది సభ్యులు ఉందురు. ఇది ప్రజా సంక్షేమం కొరకు ప్రభుత్వ విధివిధానాలను రూపొందించి కార్యనిర్వహణ చేయుటలో మరియు ప్రాతినిధ్యం వహించుటలో ఒక ప్రధాన భూమికను పోషించుచున్నది. ఇది దేశ ఇష్టాయిష్టాలను గ్రహించి వాటిని రూపొందించి వెలిబుచ్చుతుంది. ఇది రాజ్యాంగం మరియు చట్టాలననుసరించి కార్యనిర్వాహక, శాసన నిర్మాణ మరియు న్యాయాధికారాలను నిర్వహిస్తుంది. ప్రభుత్వంలో మూడు అంగాలు కలవు. అవి శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ మరియు న్యాయ శాఖ. ఈ అంగాలు దేశము యొక్క కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ప్రభుత్వాలు ఏకకేంద్రక, సమాఖ్య, పార్లమెంటరి మరియు అధ్యక్ష తరహా ప్రభుత్వాలుగా విభజింపబడినది.



9th_Civics_Telugu_Unit_4.indd 289 16-08-2019 16:15:43

1 అర్థము

దేశము యొక్క కార్యనిర్వహక విధులు 'ప్రభుత్వము'ను సూచిస్తుంది. ఇది పౌర, కార్పొరేట్, మత, విద్యా సంబంధిత లేదా ఇతర వర్గాలకు సంబంధించి చట్టాలను రూపొందించి అమలు చేయుటలో ఒక అధికార యంత్రాంగంగా వ్యవహరిస్తుంది.

ప్రభుత్వము (గవర్నమెంట్) అనే పదము ప్రాచీన ఫ్రెంచ్ పదము గవర్నర్ నుండి, లాటిన్ పదము 'గుబర్నేర్' నుండి ఉద్భవించినది. దీనికి నిర్దేశించుట, పరిపాలించుట, మార్గదర్శకం చేయుట మరియు ఆదేశించుట అని అర్థము.

ప్రాచీన ప్రభుత్వ రూపము ఏది?

ఇంగ్లాండులోని రాజరిక ప్రభుత్వము అతి ప్రాచీనమైనది. రాజరికంలో రాజు లేదా రాణి దేశానికి అధినేత. బ్రిటీష్ రాజరికాన్ని రాజ్యాంగ రాజరికంగా పిలుస్తారు. సార్వభౌమాధికారి (రాజు) దేశాధినేతగా ఉన్నప్పటికీ చట్టాలను రూపొందించి అమలుచేయు అధికారము ఎన్నికైన పార్లమెంటుకు మాత్రమే కలదని దీని అర్థము.

2 రాజ్యాంగములోని రకములు



2.1 ఏకకేంద్రక తరహా ప్రభుత్వము

ఏకకేంద్రక ప్రభుత్వ విధానం లేదా ఏక కేంద్రక రాజ్యంలో ఒకే పరిధిలో దేశ సార్వభౌమాధికారం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వము అత్యున్నత అధికారాలను కలిగి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వము బదలాయించిన అధికారాలను మాత్రమే పరిపాలనా విభాగాలు నిర్వహించాలి. ఇంగ్లాండు, ఫ్రాన్సు, జపాన్ మరియు శ్రీలంక ఏకకేంద్ర ప్రభుత్వాలకు ఉదాహరణలు.

ఏకకేంద్రక ప్రభుత్వ విధానంలో అధికారాలన్నియూ ఒకేచోట కేంద్రీకృతమై ఉంటుంది. అయితే సమాఖ్య ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారాలన్నియూ కేంద్రం మరియు రాజ్యాంగ విభాగాల మధ్య పంపిణీ చేయబడి ఉంటుంది. ఏకకేంద్రక ప్రభుత్వంలో కూడా పెద్దగా అధికార వికేంద్రీకరణ ఉన్నప్పటికీ దీనిని సమాఖ్య విధానంగా పరిగణించుటకు వీలు లేదు.

ఏకకేంద్రక ప్రభుత్వ ప్రయోజనాలు

- చిన్న దేశాలకు అనుకూలమైనవి.
- అధికారము మరియు బాధ్యతల మధ్య సంఘర్షణలు తలెత్తవు.
- ఏకకేంద్రక ప్రభుత్వము ఖచ్చితమైన నిర్ణయాన్ని తీసుకొని త్వరితగతిన చర్యలు చేపట్టును.
- ఏకకేంద్రక ప్రభుత్వము తక్కువ ఖర్చుతో కూడుకొన్నది.
- రాజ్యాంగ సవరణలు చేయుట సులభతరము.
- ప్రభుత్వ పరిపాలన, విధానాలలో ఒకేరకమైన చట్టము, ఏకత్వం కనిపించును.

ఏకకేంద్రక ప్రభుత్వములోని లోపాలు

- పెద్ద దేశాలకు ఇది అనుకూలం కాదు.
- కేంద్ర ప్రభుత్వం అనేక సంక్లిష్ట సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు అది పరిపాలన ఆలస్యమునకు దారి తీయును.
- కేంద్ర ప్రభుత్వము స్థానిక సమస్యలు, స్థానిక ఆసక్తులు

9th_Civics_Telugu_Unit_4.indd 290 16-08-2019 16:15:43

మరియు ప్రయత్నాలపై దృష్టిని కేంద్రీకరించలేవు.

- అధికారాలన్నీ కేంద్రీకృతం కావడంతో కేంద్రప్రభుత్వం నిరంకుశంగా మారడానికి అవకాశం కలదు.

భారత రాజ్యాంగంలో ఏకకేంద్రక లక్షణాలు

- బలమైన కేంద్ర ప్రభుత్వం
- రాష్ట్ర పాలిత ప్రాంతాలపై కేంద్రం అజమాయిషీ
- ఒకే రాజ్యాంగం
- సరళమైన రాజ్యాంగం
- సరిసమానమైన ప్రాతినిధ్యం లేని రాష్ట్రాలు
- అత్యవసర పరిస్థితులు విధించు అవకాశం
- ఏక పౌరసత్వం
- ఒకే సమైక్య న్యాయ వ్యవస్థ
- అఖిల భారత సేవలు
- కేంద్ర ప్రభుత్వంచే నియమించబడు గవర్నర్

2.2 సమాఖ్య తరహా ప్రభుత్వము

కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాల స్వభావాన్ని అనుసరించి ప్రభుత్వాలను ఏక కేంద్రక మరియు సమాఖ్య ప్రభుత్వాలుగా విభజించిరి.

రాజ్యాంగం ద్వారా అధికారాలు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించబడిన, దానిని సమాఖ్య ప్రభుత్వము అందురు. ఇందులో రెండూ కూడా తమ పరిధిలో స్వతంత్రంగా పరిపాలనను కొనసాగిస్తాయి. USA, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, రష్యా, బ్రెజిల్, అర్జెంటైనా దేశాలు సమాఖ్య ప్రభుత్వాలకు ఉదాహరణలు. సమాఖ్య విధానంలో జాతీయ ప్రభుత్వాన్ని సమాఖ్య ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం లేదా సమైక్య ప్రభుత్వం అని పిలుస్తారు. ప్రాంతీయ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రావిన్స్ ప్రభుత్వం అని పిలుస్తారు.

సమాఖ్య ప్రభుత్వ ప్రయోజనాలు

- స్థానిక అధికారం సయోధ్యతో జాతీయ సమైక్యత
- కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార విభజనతో పరిపాలన సామర్థ్యము పెరుగును.
- పెద్ద రాష్ట్రాల ఏర్పాటుకు దారితీస్తుంది.
- అధికార పంపిణీ వలన కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి అడ్డుకట్ట వేయబడుతుంది.
- పెద్ద దేశాలకు అనుకూలమైనది.
- ఆర్థిక మరియు సాంస్కృతిక పురోభివృద్ధికి తోడ్పడుతుంది.

సమాఖ్య ప్రభుత్వములోని లోపాలు

- ఏకకేంద్రక ప్రభుత్వముతో పోల్చినపుడు సమాఖ్య ప్రభుత్వం బలహీనమైనది.
- సమాఖ్య ప్రభుత్వం అధిక ఖర్చుతో కూడుకొన్నది.
- రాష్ట్రాల స్వీయ అభిప్రాయాలు సర్వసాధారణంగా ఉంటాయి.
- పరిపాలన ఏకత్వము కనిపించదు.
- జాతీయ సమైక్యతకు ప్రమాదం వాటిల్లును.
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన సంఘర్షణలకు దారితీయును.
- ద్వంద్వ పౌరసత్వము
- దృఢ రాజ్యాంగం వలన అవసరాలకనుగుణంగా సవరణ చేయడం సులభం కాదు.
- రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని సందర్భాలలో విదేశాంగ విధానముపై అవరోధం కలిగిస్తాయి.

భారత రాజ్యాంగ సమాఖ్య లక్షణాలు

- ద్వంద్వ ప్రభుత్వము
- లిఖిత రాజ్యాంగము
- అధికార విభజన
- రాజ్యాంగ ఔన్నత్యము

రాజ్యాంగము దేశానికి అత్యున్నత శాసనము. కేంద్రము మరియు రాష్ట్రాలు రూపొందించవలసిన చట్టాలను వాటి పరిమితులను ఇది నిర్ధారించును.

- దృఢమైన రాజ్యాంగము
- స్వతంత్ర న్యాయవ్యవస్థ
- ద్విసభా విధానము

2.3 పార్లమెంటరీ తరహా ప్రభుత్వము

ప్రభుత్వములోని కార్యనిర్వాహక మరియు శాసన నిర్మాణ శాఖల మధ్య గల సంబంధాలు స్వభావం ఆధారంగా ఆధునిక ప్రజాస్వామ్య ప్రభుత్వాలు పార్లమెంటరి తరహా మరియు అధ్యక్ష తరహా ప్రభుత్వాలుగా విభజించబడినది.

పార్లమెంటరి తరహా ప్రభుత్వములో కార్యనిర్వాహక శాఖ, శాసన నిర్మాణ శాఖ విధివిధానాలకు మరియు చేసే చట్టాలకు బాధ్యత వహించాలి.

9th_Civics_Telugu_Unit_4.indd 291 16-08-2019 16:15:43

ఏకకేంద్రక ప్రభుత్వము మరియు సమాఖ్య ప్రభుత్వముల మధ్య భేదములు

ఏకకేంద్రక ప్రభుత్వము	సమాఖ్య ప్రభుత్వము
ఒక స్థాయిలో ప్రభుత్వము లేదా ఉప విభాగాలు	రెండు స్థాయిలలో ప్రభుత్వము
చాలా వరకు ఒకే పౌరసత్వము	ద్వంద్వ పౌరసత్వము
ఉపవిభాగాలను స్వతంత్రంగా నిర్వహించలేము	సమాఖ్య విభాగాలు కేంద్ర ప్రభుత్వానికి జవాబుదారి.
అధికార విభజన లేదు	అధికార విభజన కలదు
అధికార కేంద్రీకరణ	అధికార వికేంద్రీకరణ

పార్లమెంటరి తరహా ప్రభుత్వాన్ని కాబినెట్ ప్రభుత్వము లేదా బాధ్యతాయుత ప్రభుత్వము లేదా వెస్ట్ మినిస్టర్ మోడల్ ప్రభుత్వము అని కూడా పిలుస్తారు. ఇటువంటి ప్రభుత్వాలు బ్రిటన్, జపాన్, కెనడా మరియు భారతదేశము మొదలగు దేశాలలో కనిపిస్తాయి.

దేశము	పార్లమెంటు పేరు
ఇజ్రాయెల్	నెస్సెట్
జర్మనీ	బున్డెస్టాగ్
డెన్మార్క్	ఫోకెటింగ్
నార్వే	స్టోర్టింగ్
USA	కాంగ్రెస్
జపాన్	డైట్
బ్రిటన్	పార్లమెంట్

పార్లమెంటరి తరహా ప్రభుత్వ లక్షణాలు:

- సాధారణ మరియు వాస్తవ కార్యనిర్వాహణ శాఖ
- మెజారిటీ పార్టీ పరిపాలన
- సమిష్టి బాధ్యత
- ద్వంద్వ సభ్యత్వము
- ప్రధానమంత్రి నాయకత్వము

పార్లమెంటరీ తరహా ప్రభుత్వ ప్రయోజనాలు:

- కార్యనిర్వాహక శాఖ మరియు శాసన నిర్మాణ శాఖల మధ్య సామరస్యత
- బాధ్యాతాయుత ప్రభుత్వము
- నిరంకుశత్వానికి అడ్డుకట్ట
- విస్తృతమైన ప్రాతినిధ్యము

పార్లమెంటరీ తరహా ప్రభుత్వములోని లోపాలు:

- అస్థిర ప్రభుత్వము
- విధి విధానాల కొనసాగింపు లేకుండుట
- మంత్రిమండలి యందు నిరంకుశత్వము
- అధికార విభజనకు వ్యతిరేకం

2.4 అధ్యక్ష తరహా ప్రభుత్వము

అధ్యక్ష తరహా ప్రభుత్వాన్ని తాత్కాలిక పార్లమెంటేతర లేక స్థిరమైన కార్యనిర్వాహక ప్రభుత్వము అని కూడా పిలుస్తారు. ఇది అధికార విభజన సిద్ధాంతంపై నిర్మాణమై ఉంటుంది. ఈ తరహా ప్రభుత్వాలలో USA, బ్రెజిల్, రష్యా మరియు శ్రీలంక ముఖ్యమైనవి.

అధ్యక్ష తరహా ప్రభుత్వాల లక్షణాలు

అమెరికా అధ్యక్షుడు దేశానికి మరియు ప్రభుత్వానికి రెండింటికీ అధినేతగా వ్యవహరిస్తాడు.

అధ్యక్షుడు ఎలక్ట్రోరల్ కాలేజి ద్వారా నిర్ధిష్ట నాలుగేళ్లకు ఎన్నుకోబడతాడు. ప్రభుత్వంలోని కార్యనిర్వాహక, శాసన నిర్మాణ, న్యాయ అధికారాలు విభజించబడి ప్రభుత్వములోని మూడు స్వతంత్ర శాఖల అధీనంలో ఉంటాయి.

అధ్యక్ష తరహా ప్రభుత్వ విధానంలోని ప్రయోజనాలు:

- ప్రజాస్వామ్యయుతమైనది.
- అధ్యక్షునిచే కట్టుదిట్టమైన నియంత్రణ.
- నిర్ణయాన్ని అమలు చేయుటకు అవకాశం.
- రాష్ట్ర ప్రభుత్వము

అధ్యక్ష తరహా ప్రభుత్వంలోని లోపాలు:

- నిరంకుశత్వానికి దారితీస్తుంది.
- కార్యనిర్వాహక శాఖకు మరియు శాసన నిర్మాణ శాఖకు మధ్య సంబంధాలు కఠినతరంగా ఉంటాయి.
- కార్యనిర్వాహక మరియు శాసన నిర్మాణ శాఖల మధ్య సత్సంబంధాలు లేకపోవుట.

9th_Civics_Telugu_Unit_4.indd 292 16-08-2019 16:15:43

అధ్యక్ష తరహా ప్రభుత్వము మరియు పార్లమెంటరి తరహా ప్రభుత్వము మధ్య భేదాలు

అధ్యక్ష తరహా ప్రభుత్వము	పార్లమెంటరి తరహా ప్రభుత్వము
ప్రజలే ప్రత్యక్షంగా అధ్యక్షుని ఎన్నుకొందురు	మెజారిటీ పార్టీ ప్రధానమంత్రిని నిర్ణయించును
అధ్యక్షుడు సర్వాధికారి	కేంద్ర శాసన నిర్మాణ శాఖ సర్వాధికారి
అధికార వికేంద్రీకరణ	ఏకీకృత అధికార వికేంద్రీకరణ కనిపించదు
స్వతంత్ర శాఖలు	స్వతంత్ర శాఖలు – విధుల భారము
అధ్యక్షుడు – దేశాధినేత	అధ్యక్షుడు – దేశాధినేత
అధ్యక్షుడు – ప్రభుత్వాధినేత	ప్రధానమంత్రి – ప్రభుత్వాధినేత
వ్యక్తిగత నాయకత్వం	సమిష్టి నాయకత్వం
అధ్యక్షుడు కాంగ్రెస్‌కు భాద్యత వహించడు	సమిష్టి మరియు వ్యక్తిగత భాద్యత

భారతదేశంలో కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలు

భారతదేశం ఒక సమాఖ్య దేశంగా, భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన విధి విధానాలను అనుసరించి కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు విభజింపబడినవి. అధికారాలు కేంద్ర రాష్ట్రాల మధ్య విభజింపబడినప్పటికీ అన్ని విషయాలలో కేంద్ర ప్రభుత్వానిదే తుది నిర్ణయం.

కేంద్ర రాష్ట్రాల మధ్య గల సంబంధాలు

1. శాసన నిర్మాణ సంబంధాలు (నిబంధనలు 245-255)
2. పరిపాలనా సంబంధాలు (నిబంధనలు 256-263)
3. ఆర్థిక సంబంధాలు (నిబంధనలు 268-293)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికీ చట్టాలు రూపొందించే అధికారాలు ఉన్నప్పటికీ, కొన్ని అంశాలలో వ్యత్యాసములున్నవి. కొన్ని అంశాలలో కేంద్ర ప్రభుత్వము రూపొందించిన చట్టాలు దేశానికంతటికీ వర్తించును. వీటిని కేంద్ర జాబితా అని అందురు. కొన్ని అంశాలలో మాత్రమే చట్టాలను రూపొందించు అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కలదు. వీటిని రాష్ట్ర జాబితా అని అందురు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికీ కొన్ని అంశాలలో చట్టం చేయు అధికారం కలదు. వీటిని ఉమ్మడి జాబితా అందురు.

కేంద్ర జాబితా: కేంద్ర జాబితాలో 100 అంశాలు కలవు. ఇందులో విదేశీ వ్యవహారాలు, రక్షణ, సైనిక దళాలు, తంతి తపాలా, అంతర్జాతీయ వ్యాపారం మరియు వాణిజ్యం మొదలైనవి ముఖ్యమైనవి.

రాష్ట్ర జాబితా: రాష్ట్ర జాబితాలో 61 అంశాలు కలవు. ఇందులో రాష్ట్ర శాంతి భద్రతలు, పోలీసు, జైళ్ళు, స్థానిక ప్రభుత్వాలు, వ్యవసాయం మొదలైనవి ముఖ్యమైనవి.

ఉమ్మడి జాబితా: ఉమ్మడి జాబితాలో 52 అంశాలు కలవు. ఇందులో పౌర మరియు నేర విధి విధానాలు, వివాహం మరియు విడాకులు,ఆర్థిక మరియు ప్రత్యేక ప్రణాళిక, వార్తా పత్రికలు, పుస్తకాలు మరియు ముద్రణా ప్రచురణలు, జనాభా నియంత్రణ మొదలైనవి ముఖ్యమైనవి.

9th_Civics_Telugu_Unit_4.indd 293 16-08-2019 16:15:43

స్థూల జాతీయ క్షేమము (GNH)

ఏదేని ఒక దేశ సమిష్టి క్షేమాన్ని కొలుచుటకు ఉపయోగించు అభివృద్ధి చెందుచున్న తాత్కాలిక మరియు సూచికనే స్థూల జాతీయ క్షేమము అందురు. ఈ భావాన్ని మొట్టమొదటగా 2008 జూలై 18న రూపొందించిన భూటాన్ రాజ్యాంగంలో పొందుపరచబడినది. స్థూల జాతీయ క్షేమము అనే పదాన్ని భుటాన్ 4వ రాజు జిగ్మే సింగ్యే వాంగ్‌చుక్ 1970 లలో రూపొందించెను. స్థూల జాతీయ క్షేమము యొక్క ప్రధాన ఉద్దేశము: దృఢమైన మరియు సమానమైన సాంఘిక ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి పరిరక్షణ మరియు అభివృద్ధి మరియు సుపరిపాలన.

ప్రకృతి మరియు సాంప్రదాయ విలువలతో సహసంబంధాన్ని ఏర్పరచి సమిష్టి క్షేమాన్ని సాధించే ధ్యేయంతో పరిపాలన అందిచడమే స్థూల జాతీయ క్షేమము (GNH) యొక్క ప్రత్యేకత.

సారాంశము

- దేశం యొక్క కార్యనిర్వహణ విధులను ప్రభుత్వం సూచిస్తుంది.
- ప్రభుత్వంలో కార్యనిర్వాహక శాఖ, శాసన నిర్మాణ శాఖ, న్యాయ శాఖ అనే మూడు అంగాలు కలవు.
- నాలుగు ముఖ్యమైన ప్రభుత్వ రూపాలు: ఏకకేంద్రక, సమాఖ్య, పార్లమెంటరి మరియు అధ్యక్ష తరహా ప్రభుత్వాలు.
- భారతదేశం పార్లమెంటరి తరహా ప్రభుత్వాన్ని అనుసరిస్తున్నది.
- నిర్ణయాలు తీసుకొనుట మరియు ఆ నిర్ణయాలను అమలు చేయు విధానాన్ని పరిపాలన అందురు.

మూల్యాంకనము

Y9SIQ

I. ఖాళీలను పూరింపుము.

1. ఏక కేంద్ర ప్రభుత్వానికి ఉదాహరణలు _____ మరియు _____.
2. పార్లమెంటరి తరహా ప్రభుత్వాన్ని _____ అని కూడా పిలుస్తారు.
3. పార్లమెంటరి తరహా ప్రభుత్వంలో మెజారిటీ పార్టీ నాయకుడు _____.

II. జతపరుచుము

దేశము	పార్లమెంటు పేరు
1. USA	_____
2. నార్వే	_____
3. _____	ఫోకెటింగ్

III. భేదములను తెలుపుము

1. ఏకకేంద్ర మరియు సమాఖ్య తరహా ప్రభుత్వాలు
2. పార్లమెంటరి మరియు అధ్యక్ష తరహా ప్రభుత్వాలు

IV. క్లుప్తంగా జవాబులిమ్ము

1. నేపాల్‌లో ప్రజాస్వామ్యం
2. ఏకకేంద్ర తరహా ప్రభుత్వం

V. క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము

1. రాజ్యాంగంలోని రకములను తెలుపుము.
2. సమాఖ్య ప్రభుత్వములోని ప్రయోజనములేవి?
3. ఏకకేంద్ర తరహా ప్రభుత్వము మరియు సమాఖ్య తరహా ప్రభుత్వము మధ్య గల భేదములను వ్రాయుము.

VI. వివరముగా జవాబులిమ్ము

1. ఏకకేంద్ర తరహా ప్రభుత్వములోని ప్రయోజనములను వ్రాయుము.
2. అధ్యక్ష తరహా ప్రభుత్వమును గురించి వ్రాయుము. అధ్యక్ష తరహా మరియు పార్లమెంటరి తరహా ప్రభుత్వం మధ్య గల భేదములను తెలుపుము.

పరిశీలనా గ్రంథాలు

1. Vijayaragavan, Political Thought, New Delhi,STERLING PUBLICATIONS
2. D.D.Basu, Introduction to the Constitution of Indian, New Delhi, LEXISNEXIS
3. R.C.Agarwal, Political Theory, New Delhi, S.CHAND
4. The Oxford Hand Book of The Indian Constitution
5. Anup Chand Kapur, Principles of Political Science, New Delhi, S.CHAND

9th_Civics_Telugu_Unit_4.indd 294 16-08-2019 16:15:43

అధ్యాయము 5

స్థానిక స్వపరిపాలన



అభ్యసన లక్ష్యాలు

- భారతదేశ స్వాతంత్ర్యం పూర్వం, స్వాతంత్ర్యం తరువాత స్థానిక స్వపరిపాలన సంస్థల అభివృద్ధిని అవగాహన చేసుకొనుట.
- గ్రామ మరియు నగరపాలక సంస్థల గురించి తెలుసుకొనుట.
- భారతదేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్వహణ స్వరూపం గురించి తెలుసుకొనుట.
- 1992 సంవత్సరంలో చేయబడిన 73 మరియు 74వ భారత రాజ్యాంగ సవరణ చట్టాలను గురించి తెలుసుకొనుట.
- తమిళనాడులో స్థానిక స్వపరిపాలన సంస్థల, ఆవిర్భావ చరిత్ర మరియు వాటి పురోభివృద్ధిని గురించి తెలుసుకొనుట.

LVZ3U

1 స్థానిక స్వపరిపాలనా సంస్థలు-అర్థం

ఒక భూభాగం లేదా ఒక చిన్న సమూహం వంటి ఒక గ్రామం, ఒక చిన్న పట్టణం లేదా నగర పరిపాలనను నిర్వహించే సంస్థలను స్థానిక స్వపరిపాలన సంస్థలు అంటారు. స్థానిక స్వపరిపాలన సంస్థలు ప్రజలకు అత్యంత సన్నిహితంగాను, రోజూవారి అవసరాలను తీర్చే విధంగా సమాజంలో క్రింది స్థాయి నుండి పనిచేస్తాయి. స్థానిక స్వపరిపాలన సంస్థల సభ్యులు స్థానిక ప్రజల ద్వారా ఎన్నిక చేయబడతారు. ఈ సంస్థలు స్థానిక అవసరాలకు అనుగుణంగా నిర్వహణ చేస్తాయి. స్థానిక సంస్థలు స్థానిక ప్రజలకు సేవలందించడంతో బాటు ప్రజాస్వామ్య స్థానిక స్వపరిపాలనకు ఒక ఆయుధంగా పని చేస్తుంది.

2 చారిత్రక నేపథ్యం

భారత దేశములో స్థానిక స్వపరిపాలన అన్నది ఒక ప్రాచీన భావన. ఇది నవీన చోళులు లేదా తంజావూరు చోళసామ్రాజ్య పరిపాలన కాలంలో ఉచ్ఛ స్థితిలో ఉండినది. మౌర్య సామ్రాజ్యం కాలంలోను స్థానిక స్వపరిపాలన సంస్థల గురించి చారిత్రక ఆధారాలున్నాయి.

9th_Civics_Telugu_Unit_5.indd 295 16-08-2019 16:16:02

ప్రాచీన భారతదేశమంతా స్థానిక పరిపాలన ప్రభుత్వాలు వాటి సొంత వైవిధ్యంతో కనిపిస్తుంది. మధ్యయుగంలో భూస్వామ్య పద్ధతి ప్రభావం వలన, స్థానిక స్వపరిపాలన సంస్థల ప్రాముఖ్యత తగ్గింది. 1882 సంవత్సరం రిప్పన్ ప్రభువు తీర్మానం అనుసరించి ప్రజాస్వామ్యంలోని ప్రాశ్చ్య శిక్షణా విధానం ప్రకారం 19వ శతాబ్దం చివరి నాటికి ఇటువంటి సంస్థలకు కొత్త ప్రోత్సాహం లభించింది. ఆధునిక స్థానిక స్వపరిపాలన సంస్థలకు పటిష్ట పునాది కల్పించడం వలన "రిప్పన్" ప్రభువు "స్థానిక స్వపరిపాలన పితామహుడు" గా ఖ్యాతి గడించెను.

భారత ప్రభుత్వ చట్టం 1935, ప్రాంతీయ స్వయంప్రతిపత్తి (మాగాణాల)లో స్వీయపరిపాలన పరిచయం చేయబడింది. ఈ చట్టం 1937 నుండి అమలుకు వచ్చినది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మాగాణాలలో గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. పంచాయతీరాజ్ సంస్థలు గ్రామాల నుండి నగరాల వరకు నిర్మాణంజరగాలని గాంధీజీ సిద్ధాంతాలలో ఒక ముఖ్యమైన అంశంగా ఉండినది.

భారతదేశ స్వాతంత్ర్యం తరువాత భారత రాజ్యాంగ నిర్మాతలు గాంధీజీ 'గ్రామస్వరాజ్యం' విధానమును దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రూపొందించిరి. గ్రామాలతో నిండిన భారతదేశంలో, గ్రామ పంచాయతీల నిర్మాణం ఒక సమాజ సంస్థగా ఏర్పడింది. స్వాతంత్ర్య సంగ్రామం సందర్భంలో పంచాయతీ పునర్నిర్మాణం ప్రజలకు విశ్వాసాన్ని కల్పించినది.

రిప్పన్ ప్రభువు

1882 లో రిప్పన్ ప్రభువు మొట్టమొదటగా స్థానిక స్వపరిపాలనా పద్ధతిని ప్రవేశపెట్టుట ద్వారా, భారతీయులకు స్వాతంత్ర్య ఫలాల రుచిని పరిచయం చేసెను.


రిప్పన్ ప్రభువు

రిప్పన్ ప్రభువు భారతదేశ పరిపాలనను సరళీకరణము చేసెను. ఇతను స్థానిక స్వపరిపాలన పద్ధతిని ప్రవేశపెట్టుట ద్వారా పాలనను వికేంద్రీకరణం గావించెను. 1882 లో చేపట్టిన పలు సంస్కరణల ద్వారా స్థానిక స్వపరిపాలనలోని పలు అడ్డంకులను తొలగించెను. తద్వారా గ్రామ మరియు పట్టణ స్థానిక పాలనా సంస్థలకు పలు అధికారాలను మరియు ప్రజలకు పలు హక్కులు పొందునట్లుగా కృషి చేసెను.

3 భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత స్థానిక స్వపరిపాలన సంస్థలు

స్థానిక సంస్థల నిర్మాణం విధానం ప్రతిపాదనలు, 1957 సంవత్సరం నుండి 1986 వ సంవత్సరం వరకు నాలుగు ముఖ్య కమిటీలు కృషి మరియు వాటి ప్రయత్నముల వలన కార్యరూపం దాల్చింది. సమాజ అభివృద్ధి ప్రణాళిక (1952) మరియు జాతీయ విస్తరింపు సర్వీసులు (1953) వంటివి 1957 సంవత్సరమునాటి పంచాయతీరాజ్ చట్టానికి పునాదిగా ఏర్పడింది.

73 మరియు 74వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ప్రత్యేక లక్షణాలు

- గ్రామపంచాయతీ, పురపాలక సంఘాలు 'స్థానిక స్వపరిపాలన సంస్థ'లుగా వ్యవహరించును.
- ఓటర్లను నమోదుచేసిన అర్హులను కలిగి ఉన్న గ్రామసభలు ((గ్రామాలు) మరియు వార్డు కమిటీ (వపురపాలక సంఘాలు) వంటివి.
- గ్రామ పంచాయతి, పంచాయతి యూనియన్/తాలూకా/ మండలం మరియు జిల్లా పరిషత్ వంటి మూడంచలుగా అమలు జరుగుతున్నది.
- ప్రత్యక్ష ఎన్నిక ద్వారా అన్ని స్థాయిలలోనూ ప్రతినిధులను భర్తీ చేస్తారు.



కమిటీలు మరియు సిపారసులు

9th_Civics_Telugu_Unit_5.indd 296 16-08-2019 16:16:02

- అన్ని స్థాయిలలోనూ పంచాయతీ అధ్యక్షుల పదవులు దళితులకు మరియు షెడ్యూల్డ్ తెగలు వారికి, వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించబడ్డాయి.
- మొత్తం సభ్యుల్లో స్త్రీలకు మూడింటిలో ఒక భాగం రిజర్వేషన్లు కల్పించబడినవి.
- అన్ని స్థాయిలకూ ఒకే విధమైన ఐదు సంవత్సరాల పదవీకాలం

1994 సంవత్సరం పంచాయతీరాజ్ చట్టం యొక్క ప్రత్యేక అంశాలు.

1994 సంవత్సరంలో ఆచరణలోకి వచ్చిన స్థానిక స్వపరిపాలనా సంస్థలకు సంబంధించిన ఒక కొత్త చట్టం ద్వారా నూతన పంచాయతీ రాజ్ విధానం రూపొందించబడింది.

ఈ చట్టం ముఖ్యాంశాలు

అ) మూడు అంచల విధానం.

ఆ) గ్రామ సభ.

ఇ) ఎన్నికల సంఘాన్ని విస్తరించడం.

ఈ) ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం.

ఉ) జనాభా సంఖ్యకు తగినట్లు దళితులకు, షెడ్యూలు తెగలకు రిజర్వేషన్లు కల్పించడం.

ఊ) మహిళలకు మూడింట ఒక భాగం రిజర్వేషన్లు

ఎ) జిల్లా ప్రణాళిక సంఘాలను ఏర్పరచుట.

4 గ్రామపంచాయతీ

గ్రామాలలో పనుల నిర్వహణచేయు స్థానిక స్వపరిపాలన సంస్థను 'గ్రామ పంచాయతీ' అని పిలుస్తారు. అధ్యక్షుడు మరియు వార్డు మెంబర్లు ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకొనబడుదురు.(18 సంవత్సరాలు నిండిన వారు). వారి పదవీ కాలం 5 సంవత్సరాలు. గ్రామపంచాయతీ పర్యవేక్షణ అధికారిగా/ తనిఖీ అధికారిగా జిల్లా కలెక్టరు వ్యవహరించును. 500 జనాభా కంటే ఎక్కువగా గల ప్రతి గ్రామం గ్రామ పంచాయతీగా రూపొందించబడింది.

గ్రామ పంచాయతీ విధులు

- త్రాగునీటి వసతి కల్పించుట.
- వీధి దీపాలు సరి చేయుట.
- రోడ్లను సరిచేయడం.
- గ్రామ గ్రంథాలయాలను సరి చేయడం.
- చిన్ని వారదులను సరి చేయడం, నిర్మించడం.
- ఇంటి స్థలాలకు అనుమతి మంజూరు చేయుట.
- మురుగునీటి కాల్వలను మరమ్మత్తు చేయుట.
- ప్రభుత్వం ద్వారా గృహ సముదాయములను నిర్మించుట.
- వీధులను శుభ్రం చేయుట.
- స్మశాన వాటికలకు వసతులను కల్పించుట.
- సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం మరమ్మతు చేయడం.

స్వచ్ఛంద విధులు

1994వ సంవత్సరం నుండి అమలులోకి వచ్చిన 'తమిళనాడు స్థానిక స్వపరిపాలన చట్టం' ద్వారా ఈ క్రింది స్వచ్ఛంద కార్యక్రమాలను స్థానిక సంస్థల ద్వారా అమలు చేస్తున్నది.

- గ్రామాలలోని వీధి దీపాలను సరి చేయడం.
- సంతలను, తిరునాళ్లను జరిపించడం.
- చెట్లను నాటడం.
- క్రీడా మైదానాలను సరి చేయడం.
- బండ్లను నిలుపు స్థలములో గల వాహనాలు, మాంసపు విక్రయశాలలు, పశు సంరక్షణ శాలలను ఏర్పాటు చేయడం.
- వస్తు ప్రదర్శనశాల జరిగే ప్రదేశాలను నియంత్రించుట.

ఆదాయం

మూడంచల విధానంలో గల స్థానిక పరిపాలన సంస్థలలో గ్రామపంచాయతికి మాత్రమే పన్ను విధించు అధికారం కలదు.

పన్నులు

- ఆస్తి పన్ను
- వృత్తి పన్ను
- ఇంటి పన్ను
- త్రాగునీటి సరఫరా పన్ను
- భూమి శిస్తు
- వర్తక దుకాణాలపై వసూలు చేయు పన్ను.

> మీ గ్రామాలలో గల గ్రామపంచాయతీ సంస్థ కార్యాలయానికి వెళ్లి అక్కడ వసూలు చేయు పన్నుల గురించి తెలుసుకొనడం.

గ్రామ సభ సమావేశాలు

ప్రతి గ్రామపంచాయతీలోనూ ఆ గ్రామ పంచాయతీ పరిధిలో నివసించే ప్రజలే గ్రామపంచాయతీసభ్యులుగా

9th_Civics_Telugu_Unit_5.indd 297 16-08-2019 16:16:02

మొదటి పరాంతకచోళుని
తమిళనాడులో స్థానిక స్వపరిపాలన సంస్థల ఆవిర్భావం మరియు అభివృద్ధి.



కుడవోలై విధానము

కాంచీపురం జిల్లాలోని ఉత్తరమేరూరులో మొదటి పరాంతకచోళుని రాతిశాసనం ఉంది. దీని ఆధారంగా స్థానిక స్వపరిపాలన సంస్థల ఏర్పాటులో తమిళనాడుకు ఒక సుదీర్ఘ చారిత్రక నేపథ్యం ఉన్నట్లు తెలుస్తున్నది. ఆ కాలంలో తమిళనాడు పలు గ్రామాలుస్వపరిపాలన పతాక స్థాయిలో ఉండినది. కలిగిన గణతంత్ర భూభాగములు గా ఉండినది. పలు ప్రజా సంఘాలు తమ ప్రాంత అభివృద్ధి కోసం పలురకాల చర్యలు చేపట్టిరి. 10వ మరియు 11వ శతాబ్దంలో రాజులలో చోళుల పరిపాలన కాలంలో ఈ పద్ధతి ఉన్నత స్థాయి పొందినది. గ్రామ సభలు పన్ను విధించింది. ప్రజా జీవన ప్రమాణాన్ని



అభివృద్ధి చేసింది. తమ నిర్దేశిత ప్రాంతాలలో న్యాయస్థానాలను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలు చోళ రాజులతో బలమైన సంబంధాలను కలిగి ఉండెను. గ్రామ సభల సభ్యులను ఎన్నుకొను 'కుడవోలై విధానము' అనే రహస్య ఎన్నిక విధానము ఆచరణలో ఉండినది. చోళుల పతనము తరువాత గ్రామ స్వపరిపాలన క్షీణించి, భూస్వామ్య పద్ధతి వృద్ధి చెందడం ప్రారంభమైంది. ఈ విధానము ఆంగ్ల వలస ప్రభుత్వం వారికి అనుకూలమైన స్థానిక స్వపరిపాలనా విధానం పరిచయం చేయబడు వరకు కొనసాగింది.



స్వతంత్ర్య అనంతర కాలంలో ప్రజాస్వామ్యబద్ధంగా మొదటి చట్టంగా, 1950 సం॥లో మద్రాసు గ్రామ పంచాయతీ చట్టం రూపొందించబడింది. 1957వ సంవత్సరం స్థానిక పరిపాలన సంస్కరణలకు సంబంధించి వెలువడిన వివరాల యొక్క కొనసాగింపుగా, 1958 సంవత్సరంలో మద్రాసు జిల్లా పంచాయతీ చట్టం మదరాసు జిల్లా అభివృద్ధి మండలి చట్టం రూపొందించబడింది.

ఉందురు. గ్రామపంచాయతీ అధ్యక్షుడే సమావేశాలకు అధ్యక్షత వహించును. గ్రామ సభల సమావేశాలలో ఆదాయ, వ్యయ లెక్కలను, పథకముల ద్వారా ప్రయోజనం పొందిన వారి గురించి చర్చించడం జరుగుతుంది.



గ్రామ సభ

ఒక సంవత్సరంలో నాలుగు సార్లు గ్రామ సభ సమావేశాలు నిర్వహించబడుతుంది.

1. జనవరి 26 – గణతంత్ర దినం
2. మే 1 – కార్మికుల దినం
3. ఆగస్టు 15 – స్వాతంత్ర్య దినం
4. అక్టోబర్ 2 – గాంధీ జయంతి.

పంచాయతీ యూనియన్

పలు గ్రామ పంచాయతీలను కలిపి పంచాయతీ యూనియన్ రూపొందించబడుతుంది. ప్రజలు పంచాయతీ యూనియన్ ప్రతినిధులను ప్రత్యక్షంగా ఎన్నుకొంటారు. సభ్యులు తమలో ఒకరిని పంచాయతీ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నుకొంటారు.



పంచాయతీ యూనియన్ విధులు

- తాగునీటి వసతి కల్పన.
- గ్రామ వైద్యశాల మరమ్మత్తు చేయుట.

9th_Civics_Telugu_Unit_5.indd 298 16-08-2019 16:16:04

- రహదారులను మరమ్మత్తు చేయడం.
- మహిళలకు ప్రసూతి గృహాల కల్పన.
- ప్రజా ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయడం.
- పశు వైద్యశాలలు ఏర్పాటు చేయడం.
- సామాజిక అటవీ సంరక్షణ.
- ప్రాథమిక పాఠశాలల భవనాలను మరమ్మత్తు చేయడం.

మీ ప్రాంతంలోని వీధి దీపాలు వెలగనిచో, త్రాగు నీరు రాకుండా పోయినచో ఎక్కడికి వెళ్ళి, ఎవరికి విన్నపం చేస్తారు?

జిల్లా కలెక్టరు, ప్రణాళికా అధికారి మరియు సంబంధిత మండల అభివృద్ధి అధికారి (B.D.O) మొదలగువారు పంచాయతీ యూనియన్ అభివృద్ధి పనులను పర్యవేక్షించు అధికారమును కలిగి ఉంటారు.

జిల్లా పంచాయతీ/ జిల్లా పరిషత్తు

ప్రతి జిల్లాలోనూ ఒక జిల్లా పంచాయతీ రూపొందించబడింది. 50,000 జన సంఖ్య ఆధారంగా ప్రతి జిల్లా పలు ప్రాదేశిక విభాగాలుగా విభజింపబడింది. విభాగ ప్రతినిధులు ప్రజల ద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. ఈ సభ్యులు తమలో ఒకరిని అధ్యక్షుడిగా ఎన్నుకుంటారు. వారి పదవీ కాలం 5 సంవత్సరాలు.

జిల్లా పంచాయతీ విధులు.

- గ్రామ పంచాయతీ మరియు పంచాయతీ యూనియన్ అభివృద్ధి ప్రణాళికలను గురించి ప్రభుత్వానికి తెలియజేస్తారు.
- జిల్లా ప్రణాళిక కమిషన్ విధులను పర్యవేక్షించడం.

నగర స్వపరిపాలన

- పట్టణ పంచాయితీ
- పురపాలక సంఘం
- మహా నగర పాలక సంస్థ

పట్టణ పంచాయితీ

పదివేల మందికిపైగా ప్రజలు జీవించు ప్రదేశమును పట్టణ పంచాయతీ అంటారు. దీని అధ్యక్షుడు, ప్రతినిధులు ప్రజల ద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకోబడుతారు. వారి పదవీ కాలం 5 సంవత్సరాలు. పట్టణ పంచాయతీ నిర్వహణ చేయడానికి ఒక కార్యనిర్వహణాధికారి నియమించబడతారు.

గాంధీజీ గ్రామ స్వరాజ్యం



గ్రామప్రజల ద్వారా ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులుగా గల గ్రామస్వరాజ్యమును గాంధీజీ ఆశించారు. భారతదేశం యొక్క ఆత్మ గ్రామాలలో జీవిస్తున్నది అని గాంధీజీ భావించారు. స్వతంత్ర భారతదేశంలో గ్రామ స్వరాజ్యం కలిగిన గ్రామ పంచాయతీలుండాలని గాంధీజీ కలలు కన్నారు.

పంచాయతీరాజ్ విధానం ఒక అధికార వికేంద్రీకరణ కలిగిన స్వపరిపాలన సంస్థగా ఉండాలని గాంధీజీ సూచించాడు. భారత రాజకీయ వ్యవస్థ యొక్క ప్రాతిపదికగా విలసిల్లే గ్రామాలు తమ యొక్క అవసరాలను తీర్చేటందుకు అవే బాధ్యత వహిస్తాయి. గాంధీజీ అభిప్రాయం ప్రకారం గ్రామ స్వరాజ్యం అంటే పూర్తి స్వతంత్రం కలిగినదిగా ఉండాలి. జీవితానికి అవసరమైన ఆహారం, స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, గృహ వసతి, విద్య మరియు పలు అవసరాలను తీర్చే ప్రభుత్వం మరియు స్వయంభద్రతతో పాటు అన్నింటిని కల్పించాలి.

పురపాలక సంఘము

ఒక లక్షకు పైగా ప్రజలు నివసించు ప్రాంతమును పురపాలక సంఘము అంటారు. పురపాలక సంఘము అధ్యక్షుడు మరియు వార్డు ప్రతినిధులు (కౌన్సిలర్స్) ప్రజల ద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. వారి పదవీ కాలం 5 సంవత్సరాలు. పురపాలక సంఘాన్ని నిర్వహించడానికి ఒక "పురపాలక సంఘ కమిషనర్" ప్రభుత్వం ద్వారా నియమించబడుతారు.

మహానగరపాలక సంస్థ

కొన్ని లక్షల జన సంఖ్య గల పెద్ద నగరాలను మహా నగర పాలక సంస్థ అంటారు. మహా నగర పాలక సంస్థ అధ్యక్షులను "మేయర్" అని పిలుస్తారు. మేయర్ మరియు ఇతర సభ్యుల పదవీకాలం 5 సంవత్సరాలు. ఈ మహా నగర పాలక సంస్థకు "మహానగరపాలక కమిషనర్" కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహించును.

తమిళనాడులో 12 మహా నగరాలున్నాయి అవి: చెన్నై, కోవై, మదురై, తిరుచ్చి, తిరునల్వేలి, సేలం, ఈరోడ్, వేలూరు, తూత్తుకుడి, తిరుప్పూర్, తంజావూర్, మరియు దిండుక్కల్.

9th_Civics_Telugu_Unit_5.indd 299 16-08-2019 16:16:04

అఖిల భారత సర్వీసుల అధికారి (IAS) ని మహా నగరపాలక కమిషనర్‌గా నియమిస్తారు. మహానగర పాలక సభలో తీసుకొనబడే తీర్మానాలు అన్నింటిని అతని ద్వారా అమలు పరచబడుతుంది. మహానగరపాలక సంస్థ కార్యాలయం ఇతని కార్యనిర్వహణకు తోడ్పడుచున్నది.

చెన్నై మహానగర పాలక సంస్థ భవనానికి ఏ ఆంగ్లేయ ప్రభువు పేరు కలదు.?



చెన్నై మహానగర పాలక సంస్థ

మహా నగరపాలక అధ్యక్షుని (మేయర్) ప్రధాన విధులు:

- ప్రభుత్వమునకు మహా నగర పాలక సంస్థ ప్రతినిధులకు మధ్య ఒక వారధిగా మేయర్ వ్యవహరించును.
- మహానగర పాలక సమావేశాలకు అధ్యక్షత వహించును.
- విదేశీ ప్రముఖులను ఆహ్వానించి వారికి అతిథి సౌకర్యములు కల్పించును.

ఇతర పట్టణ పంచాయతీలు

- ప్రకటింపబడిన ప్రాదేశిక (విభాగ) సమూహాలు.
- పట్టణ ప్రాంత సమూహాలు.
- సైనిక స్థావర గృహ నివాస సమూహాలు.
- గృహ సముదాయాలు.
- ఓడరేవు నిర్వహణ సంస్థలు.
- ప్రత్యేక లక్ష్యసాధన సంస్థలు.

తమిళనాడులో స్థానిక స్వపరిపాలన ఎన్నికలు

స్థానిక సంస్థల ఎన్నికలను సాధారణ ఎన్నికల విధంగానే రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించును. ఓటర్ల జాబితాలో విభాగాల క్రమంగా తయారుచేస్తారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూలు తెగలు మరియు మహిళలకు భ్రమణ పద్ధతిలో, జనసంఖ్య శాతం ప్రాతిపదికగా రిజర్వేషన్ కల్పించబడుతుంది.

స్థానిక స్వపరిపాలన సంస్థలు ఎదుర్కొనే సమస్యలు, సవాళ్ళు

మన ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఈ స్థానిక స్వపరిపాలన సంస్థలే ఆధారములు. స్థానిక పరిపాలన సంస్థలు ప్రభుత్వ ఏర్పాటు స్థాయి, వాటి నిర్వహణకు అత్యంత ప్రాముఖ్యతను ఇస్తుంది. అయితే భారతదేశంలో వీటి నిర్వహణలో కొన్ని సమస్యలు ఉన్నవి. వాటిలో ప్రాథమిక సమస్యలు, సవాళ్ళు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

- స్థానిక స్వపరిపాలన సంస్థల విధులు మరియు అధికారాలు గురించి సరైన నిబంధనలు (విధివిధానాలు) లేవు. నిధుల అవసరాల మదింపుకు, నిధుల కేటాయింపుకు పొందిక కుదరక పోవడం. స్థానిక స్వపరిపాలన సంస్థలు తీసుకొను ముఖ్యమైన పరిష్కారాలలో జాతి, కులం మరియు మతం వంటి మూడునూ ప్రముఖపాత్ర వహించును.
- ప్రజాస్వామ్యమునకు ప్రాతిపదికగా గల అధికారులు మరియు ఎన్నిక కాబడిన ప్రతినిధులు బాధ్యత వహించని పరిస్థితి.

పురపురపాలక సంఘం అధ్యక్షులుగా పెరియార్:

పెరియార్ ఈ. వి రామస్వామి గారు 1917 సంవత్సరం నుండి పలు సంవత్సరాలు ఈరోడ్ పురపాలక సంఘానికి అధ్యక్షుడిగా సేవలందించారు. అతని పదవీ కాలంలో ఈరోడ్ పురపాలక సంఘం ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి వసతి మరియు పారిశుధ్య వసతులను కల్పించడంలో శ్రద్ధ చూపాడు. 1919వ సంవత్సరంలో కుళాయిల ద్వారా త్రాగునీరు అందించే విధానమును పెరియార్ అమలు చేశారు. మొట్టమొదటగా ఇటువంటి పథకం కల్పించి నందు వలన భారతీయ పురపాలక సంఘాల చరిత్రలో పెరియార్ సేవలు కొనియాడదగినవి.



9th_Civics_Telugu_Unit_5.indd 300 16-08-2019 16:16:05

సారాంశము

- స్థానిక స్వపరిపాలన సంస్థలు సమాజం యొక్క అట్టడుగు స్థాయి నుండి కార్యక్రమాలను అమలు చేయును.
- రిప్పన్ ప్రభువును స్థానిక స్వపరిపాలన పితామహుడు అని పిలుస్తారు.
- చోళుల కాలంలో గ్రామ కార్యనిర్వహణ కమిటీ ప్రతినిధులను "కుడవోలై" పద్ధతి ద్వారా ఎన్నుకోబడతారు.
- 1994 సంవత్సరం నుండి తమిళనాడులో నూతన పంచాయతీరాజ్ విధానము ఆచరణలో ఉన్నది.
- గ్రామ పంచాయతీ అనునది గ్రామాల యొక్క స్థానిక స్వపరిపాలన సంస్థ.
- పంచాయతీ యూనియన్ అనునది పలు గ్రామ పంచాయతీల కలయిక వలన రూపొందును.
- జిల్లా పంచాయతీలు ప్రతి జిల్లాలోను నెలకొల్పబడుతుంది.
- మహా నగరపాలక, పురపాలక, పట్టణ పంచాయతీలు వంటివి నగర స్వపరిపాలన సంస్థలు.
- మహానగర పాలక పరిపాలన అధ్యక్షుని మేయర్ అని పిలుస్తారు.
- స్థానిక సంస్థల ఎన్నికలను, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహించును.

మూల్యాంకనము

2E8BI

I సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. 1985వ సంవత్సరంలో ప్రణాళిక సంఘం ద్వారా నియమింపబడిన కమిటీ _____
   అ) బల్వంతరాయ్ మెహతా కమిటీ
   ఆ) అశోక్ మెహతా కమిటీ
   ఇ) జి.వి.కె. రావు కమిటీ
   ఈ) ఎల్.ఎమ్.సింగ్వీ కమిటీ

2. _____ కాలములోని గ్రామ స్వపరిపాలన సంస్థ గురించి ఉత్తరమేరూర్ శిలాశాసనము తెలియజేయు చున్నది.
   అ) చోళుల ఆ) చేరుల
   ఇ) పాండ్యుల ఈ) పల్లవుల

3. 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణ చట్టములు _____ సంవత్సరములో అమలులోనికి వచ్చినవి.
   అ) 1992 ఆ) 1995
   ఇ) 1997 ఈ) 1990

4. గ్రామ పంచాయతీ యొక్క నిర్వహణను పర్యవేక్షించు అధికారి _____
   అ) కమిషనర్ ఆ) జిల్లా కలెక్టర్
   ఇ) ప్రాంతీయ ప్రతినిధి ఈ) మేయర్

II ఖాళీలను పూరింపుము:

1. స్థానికపాలన పితామహుడు" అని _____ ఖ్యాతిపొందెను.
2. మన స్వాతంత్ర్య పోరాట సమయమున _____ పునర్నిర్మాణం ప్రజలకు విశ్వాసాన్ని కలిగించింది.
3. చోళుల కాలమున గ్రామ సభ సభ్యులను ఎన్నుకొనుటకు ఆచరించిన రహస్య ఎన్నిక విధానము _____ అని పిలువబడుచున్నది.
4. గ్రామాలలోని స్థానిక పరిపాలనను _____ అని అందురు.
5. పట్టణ పంచాయతీ నిర్వహణను పర్యవేక్షించు అధికారి _____

III జతపరుచుము:

1. జిల్లా పరిషత్	:	గ్రామాలు
2. గ్రామ సభ	:	మేయర్
3. వార్డు కమిటీలు	:	అధ్యక్షులు
4. పంచాయతీ యూనియన్	:	జిల్లా కలెక్టర్
5. నగరపాలక సంస్థ	:	పురపాలక సంఘాలు.

IV క్రింది వానిలో సరైన వాక్యమును గుర్తించుము:

1. జిల్లాల కలయిక వలన ఏర్పడునదే పంచాయతీ యూనియన్.
2. ప్రతి గ్రామములో ఒక జిల్లా పంచాయతీ ఏర్పాటు చేయబడినది.
3. పురపాలక సంఘం కమిషనర్ అఖిలభారత పరిపాలన సర్వీసులకు చెందినవారు.

9th_Civics_Telugu_Unit_5.indd 301 16-08-2019 16:16:05

4. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు మరియు సభ్యులు ప్రజలచే ఎన్నుకోబడుదురు.

V క్లుప్తముగా జవాబులిమ్ము:

1. గ్రామ పంచాయతీ విధించు పన్నులను తెలుపుము
2. తమిళనాడు పంచాయతీరాజ్ చట్టం-1994 యొక్క ముఖ్య లక్షణాలను వ్రాయుము.
3. గ్రామపంచాయతీ యొక్క ముఖ్యమైన విధులను వ్రాయుము.
4. స్థానిక స్వపరిపాలన సంస్థల యొక్క స్వచ్ఛంద విధులను వ్రాయుము.
5. పట్టణ స్థానిక సంస్థలను పేర్కొనుము.

VI విపులముగా జవాబులిమ్ము:

1. 73 మరియు 74 వ భారత రాజ్యాంగ సవరణ చట్టం-1992 యొక్క ప్రత్యేక అంశాలను వ్రాయుము.
2. స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు సవాళ్ళను వ్రాయుము

VII కృత్యములు:

1. మీ ప్రాంతంలోని స్థానిక స్వపరిపాలన సంస్థ ప్రతినిధిని సంప్రదించి స్థానిక సంస్థ ఏ విధంగా నిర్వహించబడుతున్నదో దాని వివరాలు సేకరించండి.

అంతర్జాల కృత్యము

స్థానిక స్వపరిపాలన

ప్రభుత్వ పథకాలు, దత్తాంశాల చిత్రణము మరియు పరిపాలనను గూర్చి తెలుసుకోవడానికి తమిళనాడు గ్రామీణ అభివృద్ధి, పంచాయితీరాజ్ శాఖ యొక్క అధికారిక అంతర్జాల సంధానం తోడ్పడగలదు.



విధానం

సోపానం 1 – క్రింద సూచించిన URL ను టైప్ చేయుము లేదా QR సంకేతాన్ని ఉపయోగించి కృత్య పేజీని తెరువుము.

సోపానం 2 – Map పై క్లిక్ చేసి, menu లోని "Blocks" ను ఎంపిక చేయండి.

సోపానం 3 – మీ జిల్లా పేరును క్లిక్ చేయుట ద్వారా database నందు మీ జిల్లాలోని blocks ను గూర్చి తెలుసుకోవచ్చును. (ఉదా॥ తిరుచ్చిరాపల్లి)

URL:

https://www.tnrd.gov.in/ index.html (or) scan the QR Code

* పటములు సూచన కొరకు మాత్రమే

9th_Civics_Telugu_Unit_5.indd 302 16-08-2019 16:16:05

అధ్యాయము 6

రహదారి భద్రత



అభ్యసనా లక్ష్యాలు

- మనదేశంలో పెరుగుచున్న రహదారి ప్రమాదాలను అవగాహన చేసుకొనుట.
- రహదారి ప్రమాదాల కారణాలను తెలుసుకొనుట.
- రహదారి భద్రతా నియమాలను పాటించుట.

ఈ పాఠ్యాంశములో మనం రహదారి ప్రమాదాలను అధ్యయనం చేసెదము. రహదారి ప్రమాదం అనునది బహిరంగ రవాణా రహదారిలో ఏవేని ఒక వాహన ప్రమాదాన్ని కనీసం ఒక వ్యక్తి గాయమవడమో లేదా మరణించడమో తెలుపుతుంది. ఉద్ధేశపూర్వక చర్యలు (ఆత్మహత్య మరియు హత్య), ప్రకృతి వైపరీత్యాలు వంటివి రహదారి ప్రమాదాల నుండి మినహాయించబడినవి.

గాయముల ద్వారా మరణాలు సంభవించుటకు రోడ్డు ప్రమాదాలు ప్రధాన కారణమవుతుంది. ఇవి ప్రపంచ వ్యాప్తంగా సంభవించే అన్ని మరణాలలో పదవ కారణముగానున్నది. ఈ విధంగా ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాలలో 1.2 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఇంచుమించుగా 50 మిలియన్ల మంది గాయాల పాలవుతున్నారు.

మీకు తెలుసా?

భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు వలన సంవత్సరానికి 1,30,000లకు పైగా మరణాలు సంభవించి ప్రపంచంలోనే అతి పెద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దేశంగా చోటు దక్కించుకొన్నది.



9th_Civics_Telugu_Unit_6.indd 303 16-08-2019 16:16:18

మీకు తెలుసా?

ప్రపంచంలో ప్రతి మూడు నిమిషాలకు ఒక బిడ్డ ప్రమాదంలో మరణిసున్నది.

రోడ్డు ప్రమాదంలో సంభవించే మరణాలకు ముఖ్యకారణాలు:-

1. మత్తుమందు సేవించి వాహనం నడపడం (40%), అతివేగం (24%), వాహనాల సంఖ్య పెరగడం (16%), చట్టాన్ని సరిగా అమలుపరచకపోవడం (15%), శిరస్త్రాణం మరియు సీటుబెల్టు ధరించకపోవడం (5%)
2. వాహన చోదకునికి ఏకాగ్రత లోపించడం.
3. ఎరుపు దీపం వెలుగునపుడు రోడ్డును దాటుట.
4. సరికాని పద్ధతిలో వాహనాలను వేగంగా ముందుకు దాటించడానికి ప్రయత్నించడం.

2016 సం॥లో జరిగిన రోడ్డు ప్రమాదాలలో మొదటి 10 నగరాల సంఖ్య



ఆధారం: భారతదేశ ప్రమాదాల నివేదిక - 2016.

రోడ్డు ప్రమాదాలకు గల పలు కారణాలు:-

వాహన చోదకుడు: అధికవేగం, దురుసుగా వాహనాన్ని నడపడం, రహదారి నియమాలను పాటించకపోవడం, రహదారి చిహ్నాలను సరిగ్గా అవగాహనచేసుకొనలేకపోవడం, అలసట మరియు మత్తుమందు సేవించడం.

పాదచారులు: అజాగ్రత్త, నిరక్షరాస్యత, రహదారి నియమాలను అతిక్రమించి రోడ్లను దాటడం, అడ్డదిడ్డంగా నడవడం.

ప్రయాణికులు: వాహనానికి వెలుపల చేయి, తల పెట్టడం. వాహన చోదకునితో మాట్లాడటం, సరికాని విధంగా వాహనాన్ని ఎక్కడం, దిగడం, మెట్లమీద ప్రయాణం చేయడం, ప్రయాణిస్తున్న బస్సులో ఎక్కడం.

వాహనాలు: బ్రేకులు లేదా స్టీరింగు పనిచేయక వాహనం అదుపు తప్పడం. టైరు పేలడం, కాంతిహీన హెడ్‌లైట్లు, అధిక బరువును ఎక్కించుకొని ప్రయాణించడం.

రోడ్డు పరిస్థితి: గుంతలు, చిద్రమైన రోడ్లు, జాతీయ రహదారులలో కోతకు గురియైన గ్రామ రహదారులను విలీనం చేయడం మరియు చట్ట వ్యతిరేకమైన వేగ నిరోధకాలు.

వాతావరణం: పొగమంచు, మంచు, అధిక వర్షం, గాలి తుపాన్లు, వడగండ్ల వాన.

పైన ఇవ్వబడిన చిత్రములు చూసి క్రింది ప్రశ్నలకు సమాధానములిమ్ము.

1. ఏ రకమైన రహదారి వినియోగం అధిక సంఖ్యలో ప్రయాణికుల మరణానికి కారణమైనది? ఏదైనా మూడు కారణాలను మీరు తెలుపగలరా? రోడ్డు భద్రతా నిబంధనలకు సంబంధించి మీ సూచనలేవి?
2. పాదచారులు రోడ్డు ప్రమాదాల నుంచి తమను తాము ఏ విధంగా కాపాడుకోగలరు?

9th_Civics_Telugu_Unit_6.indd 304 16-08-2019 16:16:18

2016 సం॥లో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి వర్గీకరణ



ఆధారం భారతదేశం ప్రమాదాలు 2016 – నివేదిక

ప్రమాదాల వలన ప్రత్యక్ష పర్యవసానాలు

1. మరణం
2. గాయాలు
3. ఆస్తినష్టం

ప్రమాదాల నివారణా పద్ధతులు

1. రోడ్డు భద్రతా శిక్షణ విద్య మరియు జాగృతి.
2. చట్టాన్ని కఠినంగా అమలుపరచడం.
3. సాంకేతిక పరిజ్ఞానం.
   అ) వాహన నిర్మాణం ఆ) మౌళిక వసతులు

మీకు తెలుసా?

సీటుబెల్టు వినియోగించడం ద్వారా రహదారి ప్రమాదాలలో మరణించినవారి శాతాన్ని 51% వరకు తగ్గించవచ్చును.

2002 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో మరణించినవారి వివరాలు, లింగ మరియు వయస్సు సమూహాల ఆధారంగా

ఆధారం: ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) గ్లోబల్ బర్డన్ ఆఫ్ డిసీస్ ప్రాజెక్టు వెర్షన్-1 (2002)

పై కమ్మీ రేఖా చిత్రంలో తెలిపిన వివరాలను చూసి క్రింది ప్రశ్నలకు సమాధానాలు తెల్పండి.

1. ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన

మరణించిన వారి సంఖ్య (వేలల్లో)



గణనవివరాల పట్టికలో ఏ వయస్సువారు అధికంగా ఉన్నారు? కారణమేమి?

2. రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి సంఖ్యలో స్త్రీ, పురుషులలో కనిపించిన వ్యత్యాసమునకు గల కారణమేమి?

పిల్లలకు సంబంధించిన రోడ్డు భద్రతను పెంపొందించే నిబంధనలు

పిల్లలు రోడ్డు భద్రత నియమ నిబంధనలను తోలుసుకోవడం అత్యంత ఆవశ్యకము. పిల్లల కోసం ఇక్కడ కొన్ని రోడ్డు భద్రతా నియమ నిబంధనలు ఇవ్వబడినవి.

1. సిగ్నల్స్ (సంజ్ఞ) గురించి తెలుసుకొనుము.
2. ఆగుము, గమనించి వెళ్ళుము.

9th_Civics_Telugu_Unit_6.indd 305 16-08-2019 16:16:18

3. దృష్టిని కేంద్రీకరించుము – వినుము.
4. రోడ్లపై పరుగెత్తరాదు.
5. ఎల్లప్పుడూ రహదారికి ప్రక్కలోనే ప్రయాణించుము.
6. వాహనాల నుండి వెలుపలికి చేతులు చాపరాదు.
7. మలుపులలో రహదారిని దాటరాదు.
8. తొందరపడరాదు.

మూల్యాంకనము

I క్రింది వాటికి జవాబులిమ్ము.

1. హెల్మిట్ ధరించి వాహనము నడుపుట వలన కలిగే ప్రయోజనాలేవి?
2. రోడ్డు ఆక్సిడెంట్‌లకు గల కారణాలను పేర్కొనండి.
3. 'ఆగుము' ను సూచించు సిగ్నల్ రంగు ఏది?
4. ఏవేని మూడు రోడ్డు భద్రతా నియమాలను తెలపండి.

II విపులంగా జవాబులిమ్ము.

1. రోడ్డు ఆక్సిడెంట్‌లకు గల కారణాలను విశదీకరించండి.
2. 'రోడ్డు భద్రత నియమాలు' ను వివరించండి.

II కృత్యములు

రహదారి భద్రత ఆటలు మరియు కృత్యములు

పిల్లలు ముఖ్యమైన విషయాలను అధ్యయనం చేయుటలో క్రీడావిధానం ఉత్తమమైనది. ఇక్కడ ఇవ్వబడిన కొన్ని రహదారి భద్రతా చిట్కాలు, పిల్లలు రోడ్డు భద్రతను గురించి తెలుసుకోవడానికి ఉపయోగపడును.

1. పూర్వ విద్యార్థుల అభ్యసనానికి గళ్ళనుడికట్టు ఒక అద్భుతమైన సాధనం. మీరు రోడ్డు భద్రతా విద్య గళ్ళనుడికట్టును అంతర్జాలాలో వీక్షించవచ్చును.
2. ఊహాత్మక క్రీడల ఆటను వీధులలో శబ్దాలను వింటూ అది దేనికి సంబంధించినది అని అడుగుతూ ఆట్లాడటం.
3. ఎరుపు కాంతి, పచ్చ కాంతి పిల్లలను పరుగెత్తమని చెప్పి ఎవరైనా ఎర్రకాంతి అని అనగానే పిల్లలు పరుగెత్తకుండా ఆగాలి. పచ్చకాంతి అని చెప్పే వరకు వారు పరుగెత్తకూడదు.

పరిశీలనా గ్రంథాలు

1. Dinesh Mohan, 'Road Safety in Less-Motorized Environments: Future Concerns', *International Journal of Epidemiology* 31, No. 3 (2002)
2. Christopher J.L. Murray and Alan D. Lopez, eds., *The Global Burden of Disease: A Comprehensive Assessment of Mortality and Disability from Diseases, Injuries and Risk Factors in 1990 and Projected in 2020* (Boston: Harvard School of Public Health, 1996).
3. Courtesy:- Ministry of Road Transport & Highways, Government of India

పదకోశము

Abandoned	–	విడిచిపెట్టుట
Allocation	–	నిధుల కేటాయింపు
Amendment	–	చట్టసవరణ

9th_Civics_Telugu_Unit_6.indd 306 16-08-2019 16:16:19

Autonomy	–	స్వీయ పరిపాలన
Cantonment	–	సైనిక శిబిరం
Clusters	–	ఒకే వర్గ ప్రజలు
Conceptualisation	–	భావ గ్రాహణం
Compensation	–	పరిహారం చెల్లింపు
Community	–	ప్రజా సమూహము
Consensus	–	ఏకాభిప్రాయం
Constituency	–	నియోజకవర్గం
Decentralisation	–	వికేంద్రీకరణ
Democratic	–	ప్రజాస్వామ్యము
Despotism	–	నిరంకుశ అధికారము
Dignitaries	–	ఉన్నత స్థానంలో ఉన్నవారు
Dissolution	–	శాసనసభ వాయిదా
Executive	–	కార్యనిర్వాహక
Ethnicity	–	నిర్ధిష్ట సామాజిక వర్గము
Fundamental	–	ప్రాథమిక
Government	–	ప్రభుత్వము
Grass root level	–	క్రింది స్థాయి నుండి
Intervene	–	కలుగజేసుకొను
Judicial	–	న్యాయపాలన
Judiciary	–	న్యాయాధిపతులు
Legislature	–	శాసన నిర్మాణ శాఖ
Monarchy	–	వంశపారంపర్య రాచరికం

9th_Civics_Telugu_Unit_6.indd 307 16-08-2019 16:16:19

NOTA	–	ఎన్నికలలో పోటీచేయు ఏ అభ్యర్థికి ఓటు వేయకుండా అయిష్టతను తెలుపుట
Onslaught	–	ఉగ్రవాడి
Pressure groups	–	ఒత్తిడి వర్గములు
Pursuant	–	అనుసరించు
Representatives	–	ప్రజా ప్రతినిధులు (ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నికచేయబడిన రాజ్యాధినేత)
Republic	–	గణతంత్రము
Racial	–	జాతిపరమైన
Rejuvenated	–	పునరుద్ధరణ
Remedy	–	పరిష్కారము
Revitalisation	–	క్రొత్త జీవనము
Revived	–	పునరుద్ధరణ
Rigid	–	కఠినతరం
Secular	–	లౌకిక
Self-Government	–	స్వీయ పరిపాలన
Slaughter	–	జంతుసంహారం
Sovereign	–	సార్వభౌమత్వము
Socialist	–	సామ్యవాద
Tier	–	వివిధ స్థాయిలలో నిర్మాణం – ఒకదానిపై ఒకటి
Trafficking	–	అక్రమ రవాణా
Victim	–	బాధితులు
Voluntary	–	స్వతహాగా

9th_Civics_Telugu_Unit_6.indd 308 16-08-2019 16:16:19

అర్థశాస్త్రము

ECONOMICS

9th_Economics_Telugu_Unit_1.indd 309 16-08-2019 16:18:29

అధ్యాయము

1

అభివృద్ధి అవగాహన : దృక్కోణములు, గణనము మరియు స్థిరమైన అభివృద్ధి

అభ్యసన లక్ష్యాలు

- వివిధ రకముల దృక్కోణముల అభివృద్ధిని గురించి అర్థము చేసుకొనుట.
- ఆర్థిక అభివృద్ధి యొక్క సూచికలను తెలుసుకొనుట.
- ఆర్థిక అభివృద్ధి యొక్క అర్థమును తెలుసుకొనుట.
- స్థిరమైన అభివృద్ధి సిద్ధాంతములను తెలుసుకొనుట.

2P1Q6

పరిచయము:

అభివృద్ధి అను పదమును విస్తారముగా వాడెదరు. ఇది నిర్థిష్టమైన రంగము లేక నిర్థిష్టమైన వ్యక్తి యొక్క అభివృద్ధిని తెల్పును. ఒక దేశము యొక్క పురోగతిని ఆర్థిక అభివృద్ధి అందురు. అయినను అభివృద్ధిని తెలియజేయు అంశముల వివరములు కాలము నుండి కాలమునకు, వ్యక్తి నుండి వ్యక్తికి మార్పు చెందును. అనగా ఇది మరల వ్యాప్తి చెందును. ఇది ఒక నిరంతర మార్పుగానుండును.

1.1 అభివృద్ధి యొక్క వివిధ దృక్కోణములు

ప్రతి మానవుడు తన జీవితములో స్వయంగా ఆకాంక్ష ఆశించి పురోగతిని సాధించును. అదే విధంగా ప్రతి ఒక్కరు దేశాభివృద్ధి కొరకు అవగాహన కలిగి యుండాలి. ఒక దేశాభివృద్ధి అనునది ఎట్లుండాలనుటకు ప్రజలు విభిన్న అభిప్రాయాలు, కారణాలను చెబుతారు. అలాంటి కారణాలను గుర్తించినపుడు, మన లక్ష్యాలను సాధించుటకు వీలై, తద్వారా దేశ పురోగతికి దోహదపడును. ఇదియే "అభివృద్ధి" అనబడును.

అభివృద్ధి అను పదము వేర్వేరు ప్రజలచే, వేర్వరు విధముగా చెప్పబడుటను ఊహించుము.



9th_Economics_Telugu_Unit_1.indd 310 16-08-2019 16:18:30

పై పటమును గమనించినచో ఆదాయమునే కాక, ప్రజలు వారి అభివృద్ధి, స్వేచ్ఛను కూడా ఆశించుటను తెలుసుకొనవచ్చును. అధిక ఆదాయము, ఉన్నత విద్య, మంచి ఆరోగ్యము మరియు పోషకాహారం, పేదరికం తగ్గుదల మరియు అందరికీ సమాన అవకాశములు అభివృద్ధిని సూచించును.

ఆర్థిక అభివృద్ధి యనునది ఆర్థికముగా అన్ని రంగములలో మొత్తము పెరుగుదలను, నవీన సాంకేతిక నిపుణతను సూచించును. ప్రజల జీవన ప్రమాణమును స్థిరమైన పెరుగుదలను తెలుపును.

1.2 ఆర్థిక అభివృద్ధి సూచికలు

నికర జాతీయోత్పత్తి (NNP), తలసరి ఆదాయము (PCI), కొనుగోలు శక్తి సమర్థత (Purchasing power parity), మానవ అభివృద్ధి సూచిక (Human Development Index) ఇవన్నియు ఆర్థిక అభివృద్ధికి ముఖ్య సూచికలు.

మీకు తెలుసా?

ఒక దేశము యొక్క భౌగోళిక సరిహద్దులో నిర్ణీత కాలవ్యవధిలో (ఒక సంవత్సరములో) తయారుచేయబడు మొత్తము వస్తు సేవల అంతిమ విలువనే స్థూల జాతీయోత్పత్తి అని అందురు.

నికర జాతీయోత్పత్తి

నికర జాతీయోత్పత్తి అనునది దేశపు ఉత్పత్తి యొక్క వాస్తవమైన కొలమానిగా సూచించబడినది. ఇది దేశపు ఆదాయం అని కూడా తెలుపబడినది. వ్యక్తిగత ఆదాయము పెరుగుదల అనగా ఎల్లప్పుడు వాస్తవమైన మొత్తము ఉత్పత్తి పెరుగుదల అని అర్థము.

ఒక దేశము యొక్క అభివృద్ధిని కొలవడానికి ఆదాయము ఒక కీలకమైన కారకమని చెప్పవచ్చును. తక్కువ ఆదాయము కంటె అధిక ఆదాయ స్థాయిని తెల్పు దేశాలు అధిక అభివృద్ధిని సూచించును. అందుచేత ఆదాయమే దేశ అభివృద్ధిని తెల్పు ఒక ముఖ్య సూచికగా పరిగణింపవచ్చును.

తలసరి ఆదాయము (Per capita income)

దేశముల అభివృద్ధిని పోల్చునపుడు మొత్తము ఆదాయమును గణించుట ప్రయోజనకారిగా ఉండదు. దేశపు మొత్తము ఆదాయమును పోల్చి సరాసరి ఆదాయమును లెక్కింప సాధ్యము కాదు. తలసరి ఆదాయ మనునది దేశములో గల ప్రజల జీవన ప్రమాణ స్థాయిని తెలిపే సూచిక. ఒక దేశ ప్రజల, ఇంకొక దేశ ప్రజల ఉన్నతిని ఆదాయమే కొలమానిగా చెప్పడం కుదరదు. దేశము యొక్క మొత్తము ఆదాయమును మొత్తము జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయము వచ్చును.

తలసరి ఆదాయము = మొత్తము ఆదాయము/ దేశ జనాభా,

అన్ని దేశముల తలసరి ఆదాయమును లెక్కించుటకు అంతర్జాతీయముగా అమెరికా డాలరు విలువను గణనకు తీసుకొనబడినది.

మీకు తెలుసా?

తలసరి ఆదాయము

ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారము దేశముల నూతన ఆదాయము కొలమాని ద్వారా తెలుపబడినది (2017-18)

వ. సంఖ్య	దేశములు	తలసరి ఆదాయము (అమెరికా డాలరులు)
1	తక్కువ ఆదాయము	< 1005
2	అల్ప మధ్యమ ఆదాయము	1006–3955
3	ఎగువ మధ్యమ ఆదాయము	3956–12,235
4	అధిక ఆదాయము	> 12,235

ఆధారము : www.worldbank.org

కొనుగోలు శక్తి సమార్థత (Purchasing Power Parity)

కొనుగోలు శక్తి సమార్థత అనునది ఒక దేశపు ద్రవ్య విలువతో సమానమైన అమెరికా డాలరుతో జాతీయ మార్కెట్టులో దానికి సమానమైన వస్తువులను కొనుటకు అవసరమైనది.

కొనుగోలు శక్తి సమార్థత రెండు దేశముల మధ్య కరెన్సీ మార్పు చేయుటకు, ఆయా దేశములతో ఉన్న రెండు కరన్సీల ఆధారంగా ఖచ్చితముగా కొనుగోలుశక్తిని గణనము చేయుటకు సహాయపడును. సమీప కాలములో

9th_Economics_Telugu_Unit_1.indd 311 16-08-2019 16:18:30

కొనుగోలుశక్తి సమార్హత యందు భారతదేశము మూడవ స్థానమును పొంది, గొప్ప ఆర్థిక దేశముగా ఎదిగినది. చైనా మొదటి స్థానమును, అమెరికా సంయుక్త రాష్ట్రములు ద్వితీయ స్థానమును వహించినది.

మానవ వనరుల అభివృద్ధి సూచిక

దేశపురోగతికి మానవ వనరులు అవసరము. ఉత్పత్తి రంగములో ఉపయోగించుటకు అనువైన సామర్థ్యము కలిగి ఉన్న ప్రజలను మానవ వనరులు అందురు. మానవ వనరుల అభివృద్ధి అనగా వ్యక్తి భౌతికముగాను, మానసికముగాను విద్య, ఆరోగ్యము మరియు శిక్షణను మెరుగు పరచుట. అందువలన విద్య మరియు ఆరోగ్య పరిరక్షణకు చేయు మూలధనం భవిష్యత్‌లో గొప్ప ఆదాయమును చేకూర్చును. ఉదాహరణముగా ఒక శిశువుకు ఒసగు మంచి విద్య మంచి ఆరోగ్యము భవిష్యత్ కాలములో వారికి అధిక ఆదాయము చేకూర్చే మూలధనమగును. ఇది సమాజమునకు గొప్ప కానుక. మానవ వనరుల అభివృద్ధి సూచిక అనునది ప్రజలందరి అభివృద్ధిని సూచిస్తున్నాయి. గతకాలములో ఆర్థికవేత్తలు మూలధనమును పెంచినచో దేశపు ఆర్థిక పెరుగుదల రేటు పెరుగును యని విశ్వసించిరి. శ్రామిక పెట్టుబడిలో మూలధనము ఒక ప్రముఖ పెట్టుబడి అనుటను తర్వాతి కాలంలో గ్రహించారు.

మీకు తెలుసా?

భారత దేశములో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ మానవ వనరుల అభివృద్ధికి బాధ్యత వహించును. దీని ముఖ్య కార్యాలయము శాస్త్రీభవన్, న్యూఢిల్లీ యందు కలదు.



1.3 స్థిరమైన అభివృద్ధి

స్థిరమైన ఆర్థిక అభివృద్ధి అనగా ప్రస్తుతమున్న పర్యావరణమును నాశనము చేయక అభివృద్ధి చెందుట. రాబోయే సంతతి అవసరములకు రాజీ పడకుండుట (Compromise). పర్యావరణ బాధింపుల ప్రభావము దేశము మరియు రాష్ట్ర సరిహద్దులోనే ఉండును. స్థిరమైన అభివృద్ధి యనునది విజ్ఞాన శాస్త్రవేత్తలు, ఆర్థికశాస్త్రవేత్తలు, తత్వవేత్తలు మరియు సాంఘికవేత్తలు మొదలగు వారు ఉమ్మడిగా కలిసి కష్టపడిన ఫలితము.

సహజ వనరులను రెండు రకములుగా విభజించవచ్చును. అవి: పునరుత్పాదక వనరులు, పునరుత్పత్తి రహిత వనరులు ఒకసారి వినియోగించినచో తరిగిపోని వనరులు పునరుత్పత్తి వనరులు. ఉదా॥ సౌరశక్తి. ఒకసారి వినియోగించిన పిదప మరలా లభించని వనరులే పునరుత్పత్తి రహిత వనరులు. ఉదా॥ నేలబొగ్గు, పెట్రోలు.

వనరులను ఉపయోగించుటకు బదులు ఎక్కువ వినియోగించిన యెడల ఏ విధముగా స్థిర ఉత్పత్తి సాధ్యమగును, అను ప్రశ్న ఏర్పడును. వినియోగించిన తరువాత లభ్యము కాని పునఃరహిత వనరులు పలు సంవత్సరముల తర్వాత ముగిసిపోవును. వాటిని పూర్తి చేయుట సాధ్యము కాదు. స్థిర అభివృద్ధిని గాంచుటకు ఆర్థిక, సాంఘిక మరియు పర్యావరణ వాతావరణ పరిస్థితిని సమానముగా ఉంచుకొనవలయును.

మీకు తెలుసా?

తమిళనాడు అక్షరాస్యత రేటు దక్షిణ రాష్ట్రములలో రెండవ స్థానమును కలిగియున్నది. తమిళనాడు అక్షరాస్యత నమోదు దాఖలు జాతీయ సరాసరి శాతముకంటె అధికముగా ఉన్నది. ఇండియాలో ఇతర రాష్ట్రాల కంటే తమిళనాడు నందు ఉన్నత విద్యలో చేరిక ఎక్కువ

9th_Economics_Telugu_Unit_1.indd 312 16-08-2019 16:18:30

క్రమ సంఖ్య	కొలమానం	రాష్ట్రములు						
		ఆంధ్రప్రదేశ్	కర్ణాటక	కేరళ	గుజరాత్	ఉత్తర ప్రదేశ్	తమిళనాడు	ఇండియా
1	అక్షరాస్యత రేటు శాతము (2011)	67.02	75.36	94	78.03	69.72	**80.09**	**74.04**
2	లింగ నిష్పత్తి 1000 మంది పురుషులకు స్త్రీల సంఖ్య (2011)	993	973	1084	919	912	**996**	**943**
3	ఉన్నత విద్య % నమోదు దాఖలు (2015–16)	30.8	26.1	30.8	20.7	24.5	**44.3**	**24.5**

ఆధారము : నీతి ఆయోగ్ (Niti Aayog)





పునరుత్పత్తి వనరులు	పునరుత్పత్తి రహిత వనరులు
పునరుత్పత్తి వనరులు పర్యావరణ హితము మరియు పరిసరమును రక్షించును. వనరులు పునరుత్పత్తి చెందుటకు తక్కువ కాలము తీసుకొనును. ఉదా:– సూర్యశక్తి, పవనశక్తి, నీరు, అడవులు, కాగితము.	పునరుత్పత్తి రహిత వనరులు పర్యావరణమును నాశనము జేయును. వనరులు పునరుత్పత్తి చెందుటకు మిలియన్ సంవత్సరములు తీసుకొనును. ఉదాహరణ :– లోహములు, అద్ధము, శిలాజ ఇంధనాలు (నేలబొగ్గు, పెట్రోలియం, సహజవాయువు, డీసల్))

1.4 స్థిర అభివృద్ధి విధానములు

సాంప్రదాయేతర శక్తి వనరుల ఉపయోగములు

భారతదేశము విద్యుత్ అవసరాల కొరకు థర్మల్ విద్యుత్‌శ్చక్తి మరియు జలవిద్యుత్‌శ్చక్తి కేంద్రాలపై ఆధారపడి యున్నది. ఇవి రెండును పర్యావరణమునకు హాని కలిగించునవి. థర్మల్ కేంద్రం నుండి వెలువడు బొగ్గుపులుసు వాయువు పర్యావరణమునందు అధికముగా కాలుష్యము చేయును.

భారతదేశములో సౌరశక్తి

సౌరశక్తి నుండి పోటో వాల్టాయిక్ కణముల ద్వారా ప్రత్యక్షముగా లేక కేంద్రీకృత సౌరశక్తి ద్వారా పరోక్షముగా విద్యుత్ ఉత్పత్తి చేయుచున్నారు. సౌరఫలకాలు మూలముగా ఇంటికి మరియు కార్యాలయములకు అవసరమగు

9th_Economics_Telugu_Unit_1.indd 313 16-08-2019 16:18:30

విద్యుచ్ఛక్తిని తయారుచేయవచ్చును. దీనిద్వారా విద్యుత్ వెచ్చమును (ఖర్చు) తగ్గింపవచ్చును. సౌరశక్తి ఇండియాలో ఒక వేగముగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ.

సౌరశక్తి ఉపయోగించుటలో తమిళనాడు ముందంజ వేయుచున్నది. తమిళనాడు ఎక్కువ సౌరఫలకాలు (సోలార్ పేనల్స్) కలిగి యున్నది. తమిళనాడులో జూలై 31వ తేదీ 2017 నాటికి, 1697 మెగావాట్ సౌర విద్యుత్‌చ్ఛక్తి ఉత్పత్తిని సాధించియున్నది.



సౌరవిద్యుత్‌శక్తి ఫలకాలు

1.5 భారతదేశములో పర్యావరణ విధానము

భారతదేశము పర్యావరణ విధానములను (సిద్ధాంతము) గత మూడు దశాబ్ధములుగా ఏర్పాటు చేయబడినది. గాలి నీటి కాలుష్యము, వ్యర్థ పదార్థముల నిర్వాహణము మరియు బైయోడైవర్సిటి మొదలగు సమస్యలను పరిష్కరించు విధముగా పర్యావరణ విధానము ఏర్పరచబడినది.

ఇండియా తక్కువ వనరులతో ఆర్థిక అభివృద్ధిని సాధించుటకు అనేక సమస్యలను ఎదుర్కొనుచున్నది. నిశ్చితము లేని ఉష్ణోగ్రత, తక్కువ వనరులతో భారతదేశము తనదైన మార్గములో సమస్యలను ఎదుర్కొని స్థిరమైన ఆర్థిక అభివృద్ధి సాధించుచున్నది.

భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము పర్యావరణ సంరక్షణకై తన క్రింది న్యాయ స్థానములకు సూచనలు ఇచ్చి క్రొత్త మార్పులను ఆదేశించెను.

భారత రాజ్యాంగము ప్రకరణం 51 A (g) యందు అడవులు, చెరువులు, నదులు, అడవి జంతువులు, ప్రకృతి పర్యావరణమును జీవరాశులను సంరక్షించుట భారతదేశపు ప్రతి పౌరుని కర్తవ్యమని సూచించినది.

దేశపు ఆర్థిక అభివృద్ధి జీవన స్థాయిని నిర్ణయించును. ప్రజలకు అధిక ఆదాయము మంచి ఆరోగ్య వసతి, పౌష్టిక ఆహారము, పేదరికము లేని స్థితి మరియు సమాన అవకాశము మొదలగు మౌళిక సదుపాయముతో జీవించే పరిస్థితిని ఏర్పాటు చేయబడుటకైన శాసనములను ఆదేశించుటయే పర్యావరణ ధ్యేయమగును.

ఇండియా పర్యావరణ చట్టములు (శాసనాలు)

క్రమ సంఖ్య	చట్టము	కార్యాచరణ
1	జాతీయ హరిత ట్రిబునల్ చట్టము 2010	పర్యావరణ సంరక్షణ, అడవులు, మరియు సహజ వనరుల సంరక్షణ.
2	బయోలజికల్ డైవర్సిటి చట్టము 2002	జీవ వైవిధ్యమును సంరక్షించుట.
3	పర్యావరణ సంరక్షణ చట్టము 1986	పర్యావరణమును సంరక్షించుట మరియు అభివృద్ధిపరచుట
4	అడవులు సంరక్షణ చట్టము 1980	అడవుల వినాశమును నివారించి అడవుల సంరక్షణను పెంచుట.
5	నీటి కాలుష్యమును నియంత్రించు చట్టము 1974	ఉపరితల జలాల నిర్వహణ మరియు భూగర్భ జలమును సంరక్షించుట.
6	వన్య మృగముల సంరక్షణ చట్టము 1972	వన్య మృగములు మరియు పక్షులను సంరక్షించుట.

9th_Economics_Telugu_Unit_1.indd 314 16-08-2019 16:18:31

తమిళనాడు యొక్క అభివృద్ధి చరిత్ర



తమిళనాడు అతి తక్కువ కాలములో అభివృద్ధి చెందిన రాష్ట్రములలో ఒక్కటి. పేదరికము, కనీస వసతులు, సమానత్వము వంటి అతి కనీసమైన పరిస్థితి నుండి అతి వేగముగా తమిళనాడు అభివృద్ధి చెందినది.

సమీప కాలములో తమిళనాడు ధైర్యముగా ప్రజాసంక్షేమ పథకములు అమలు చేసినది. ప్రతి పాఠశాలయందు మధ్యాహ్నపు ఆహార వినియోగ పథకము, ఆరోగ్య కేంద్రములు, రహదారుల వసతి, బస్సు సౌకర్యము, త్రాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం మొదలగు పలు పథకములను తెలుపవచ్చును. ఇతర రాష్ట్రముల కన్నను తమిళనాడు నందు ఇపుడు మంచి సార్వజనిక సేవలు కలవు ఈ సేవలు. తారతమ్యము లేక ప్రజలందరికి లభించును అని నొక్కి చెప్పవచ్చును. అభివృద్ధి మార్గములో తమిళనాడు కేరళ, హిమాచలప్రదేశ్ ఈ మూడు రాష్ట్రములందు ఒకే పోలికలు కల్గియున్నది.

చివరిగా ముఖ్యమైనది : మానవ సామర్థ్యములను ఉపయోగించక వేగమైన ఆర్థిక అభివృద్ధి చెందుటకు ప్రయత్నించిన ఇతర రాష్ట్రములకంట, మానవశక్తిని ఉపయోగించిన తమిళనాడునందు తలసరి ఆదాయము అధికమగును. పేదరిక స్థితి ఇతర రాష్ట్రములతో పోల్చినచో తక్కువగును. ఆర్థిక అభివృద్ధి యనునది సాంఘిక సంక్షేమ పథకములను సాధించిన ఆర్థిక అభివృద్ధి, ప్రజల ఆధారము ఒకటికి మరొకటి ఉమ్మడిగా చేరి పనిచేయడమే ముఖ్యమైన కారణమగును.

ఆధారము : An uncertain Glory పుస్తకము నుండి నోబల్ బహుమతి పొందిన ప్రొ॥ అమర్త్యసెన్.

సారాంశము:

- అభివృద్ధి ఒక నిర్దిష్టమైన వ్యక్తి లేక నిర్దిష్టమైన రంగము యొక్క పురోగతిని సూచించును.
- ఆర్థిక అభివృద్ధి ఆర్థికముగా అన్ని రంగములలో మొత్తము పెరుగుదలను సూచించును.
- ఆర్థిక అభివృద్ధికి సూచికలు–తలసరి ఆదాయము, నికర జాతీయ ఉత్పత్తి, కొనుగోలుశక్తి సమార్హత మరియు మానవ వనరుల అభివృద్ధి మొదలగునవి.
- ఒక దేశపు అభివృద్ధికి మానవ వనరులు మిగుల అవసరము.
- స్థిరమైన ఆర్థిక అభివృద్ధి అనునది ప్రస్తుతమున్న పర్యావరణమును నశింపజేయక, రాబోయే సంతతికి వాటికి రక్షణ కల్పించవలయును.
- వన్య మృగముల రక్షణ చట్టము 1972, వన్య మగృములకును, పక్షులకు సంరక్షణ కల్పించును.
- థెర్మల్ విద్యుత్‌చ్ఛక్తి స్థావరములు పర్యావరణ కాలుష్యమును ఏర్పరచెడి హానికరమైన కార్బన్ డయాక్సైడును అధిక మొత్తములో వెలువరచును.

మూల్యాంకనము

NFG9Z

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. దృవీకరణ (A): అభివృద్ధి జీవిత ప్రమాణమును హెచ్చించును.
   కారణము (R): ప్రజలు అధిక ఆదాయము, శ్రేష్టమైన విద్య, శారీరక ఆరోగ్యము మరియు పోషక ఆహార పదార్థములు, తక్కువ పేదరికము కలిగియుందురు.
   అ. (A) మరియు (R) రెండును సరియైనది. మరియు (R), (A) ను వివరించును.
   ఆ. (A) మరియు (R) రెండును సరియైనది. (R), A ను వివరించలేదు.
   ఇ. (A) సరియైనది మరియు (R) తప్పు
   ఈ. (A) తప్పు మరియు (R) సరియైనది

2. మానవ వనరులు అను పదము _____ సూచించును.
   అ. పేద ప్రజల పై పెట్టుబడి చేయుట.

9th_Economics_Telugu_Unit_1.indd 315 16-08-2019 16:18:31

ఆ. వ్యవసాయమునకు చేయు ఖర్చులు.
ఇ. ఆస్తులపై పెట్టుబడిపెట్టుట
ఈ. మొత్తము ప్రజల సామర్థ్యము

3. దేశముల మధ్య గల అభివృద్ధి పోల్చుటకు వారియొక్క _____ అతి ముఖ్యమైన అంశము (గుణము)గా నిర్ణయించబడినది.
అ. పెరుగుదల ఆ. ఆదాయము
ఇ. ఖర్చులు ఈ. పొదుపులు

4. వాస్తవ జాతీయ ఆదాయమును నిర్ణయించునది
అ. GNP -మొత్తము నికర ఉత్పత్తి
ఆ. GDP- మొత్తము జాతీయ ఉత్పత్తి
ఇ. NNP -నికర జాతీయోత్పత్తి
ఈ. NDP - స్థానిక జాతీయోత్పత్తి

5. _____ ఆదాయమును తలసరి ఆదాయమని కూడ అందురు
అ. సరాసరి ఆ. మొత్తము ఇ. ప్రజలు ఈ. నెల

6. జి–8 దేశములలో సభ్యత్వము కాని దేశము
అ. జపాను ఆ. కెనడా ఇ. రష్యా ఈ. ఇండియా

7. సార్క్ కూటమిలో సభ్యత్వము లేని దేశము
అ. ఇండియా ఆ. పాకిస్తాను ఇ. చైనా ఈ. భూటాన్

8. దృవీకరణ (A): నికర జాతీయ ఉత్పత్తి అనునది నికర జాతీయ ఉత్పత్తి (NNP) విలువను వాస్తవ మదింపుగా గుర్తించబడును.
కారణము (R): ఇది జాతీయ ఆదాయమని పిలువబడును.
అ. (A) మరియు (R) రెండును సరియైనది మరియు (R), (A) ను వివరించును.
ఆ. (A) మరియు (R) రెండును సరియైనది. (R), A ను వివరించుటలేదు.
ఇ. (A) సరియైనది మరియు (R) తప్పు
ఈ. (A) తప్పు మరియు (R) సరియైనది

9. దృవీకరణ (A): దేశము యొక్క అభివృద్ధికి మానవ వనరులు అత్యవసరమైనది.
కారణము (R): విద్య మరియు ప్రజల ఆరోగ్యమునకు పెట్టుబడి పెట్టినచో భవిష్యత్ కాలములో ఎక్కువ ప్రతిఫలమును చేకూర్చును.
అ. (A) మరియు (R) రెండును సరియైనది మరియు (R), (A) ను వివరించును.
ఆ. (A) మరియు (R) రెండును సరియైనది. (R), A ను వివరించుటలేదు.
ఇ. (A) సరియైనది మరియు (R) తప్పు.
ఈ. (A) తప్పు మరియు (R) సరియైనది.

10. మానవ అభివృద్ధి సూచికలు (HDI) క్రింది సూచించిన _____ అంశమును గణనమునకు తీసుకొనలేదు.
అ. లింగము ఆ. ఆరోగ్యము
ఇ. విద్య ఈ. ఆదాయము

11. క్రింద యివ్వబడిన ఏ రాష్ట్రములలో ఏ రాష్ట్రము యొక్క అక్షరాస్యత శాతము జాతీయ అక్షరాస్యత శాతము కన్నను ఎక్కువగా ఉన్నది?
అ. ఆంధ్రప్రదేశ్ ఆ. ఉత్తరప్రదేశ్
ఇ. తమిళనాడు ఈ. ఏదియును లేదు.

12. లింగశాతము అనునది
అ. జనాభాయందు వయస్సు పురుషులు మరియు వయస్సు ముదిరిన స్త్రీలు నిష్పత్తి శాతము.
ఆ. జనాభాయందు పురుషులు మరియు స్త్రీలు శాతం
ఇ. పురుషులు మరియు స్త్రీల మధ్య ఏర్పడు సాంఘిక సంబంధము
ఈ. వెయ్యిమంది పురుషులకు స్త్రీలు సంఖ్య.

13. సాంప్రదాయకమైన సమానత్వము ఏ విధానములో గట్టిపరచవచ్చును.
అ. పరిశ్రమ పురోగతి ఆ. ఆర్థిక అభివృద్ధి
ఇ. స్థిరమైన అభివృద్ధి ఈ. ఆర్థిక పెరుగుదల

14. జత తప్పిన దానిని కనుగొనుము.
అ. సౌరశక్తి ఆ. పవనశక్తి
ఇ. కాగితము ఈ. సహజవాయువు

15. భారతదేశములో ఎక్కువగా సౌరశక్తిని ఉత్పత్తి చేయు రాష్ట్రము.
అ. తమిళనాడు ఆ. పశ్చిమబెంగాల్
ఇ. కేరళ ఈ. ఆంధ్రప్రదేశ్

16. పలు సంవత్సరములు ఉపయోగించిన పిదప తరిగిపోవు వనరులు
అ. ప్రకృతి ఆ. పునరుత్పత్తి వనరులు
ఇ. పునరుత్పత్తి రహిత వనరులు ఈ. క్రొత్తవి

9th_Economics_Telugu_Unit_1.indd 316 16-08-2019 16:18:31

17. థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఎక్కువ మొత్తములో _____ వెలువరచుట వలన పర్యావరణము కాలుష్యమగును.
అ. ఆక్సిజన్ ఆ. నత్రజని
ఇ. కార్బన్ ఈ. కార్బన్‌డయాక్సైడు

II. ఖాళీలను పూరింపుము :

1. ఒక దేశపు ఆర్థిక పురోగతి అనునది _____
2. మానవ వనరుల అభివృద్ధి ముఖ్య కేంద్రము _____ నందు కలదు.
3. భారతదేశములో అధిక అక్షరాస్యత కల్గిన రాష్ట్రము _____
4. ప్రపంచములో మానవ వనరుల అభివృద్ధి పట్టికను తయారుచేసి వెలుబరచు సంస్థ _____
5. An Uncertain Glory అను పుస్తకమును రచించినది _____
6. భూగర్భజలము _____ వనరులకు ఒక ఉదాహరణ.

III. జతపరచుము

1. అభివృద్ధి	– వన్యమృగముల సంరక్షణ చట్టము
2. మానవ వనరులు	– పునరుత్పత్తి వనరులు
3. సౌరశక్తి	– దైనందిన జీవితములో ఒక భాగము
4. 1972	– విద్య

IV. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులు వ్రాయుము.

1. అభివృద్ధి అను పదానికి అర్థమేమిటి?
2. అభివృద్ధి సూచికలు అనగా ఏమి?
3. ఒక దేశము పురోగతిని ఇతర దేశాలతో పోల్చుటకు నికర జాతీయోత్పత్తి (NNP) కొలత ప్రమాణముగా నిర్ణయించుట లేదు. ఎందుకు?
4. ఒక దేశపు యొక్క మానవ వనరులను ముఖ్య వనరులుగా పరిగణింతురు ఎందుకు?
5. విస్తరించి తెల్పుము.
   1. PPP 2. HDI
6. క్రింది వాటిని విస్తరించి తెల్పుము.
   1. NNP 2. PCI
7. సౌరశక్తి యనగా నేమి?

V. క్రింది ప్రశ్నలకు వివరముగా జవాబులు వ్రాయుము.

1. స్థిరమైన అభివృద్ధి విధానమును వివరించుము?
2. భారతదేశపు పర్యావరణ విధానములను గూర్చి వివరించుము.
3. పునరుత్పత్తి వనరులు మరియు పునరుత్పత్తి రహిత వనరుల మధ్య గల భేదములను తెల్పుము.
4. ఏదేని ఐదు పర్యావరణ చట్టములు మరియు వాటి కార్యాచరణను తెల్పుము.

VI. ప్రయోగాత్మక కృత్యములు (Project and Activities)

1. ప్రపంచమంతట ఎదుర్కొను చెత్త మరియు వ్యర్థ పదార్థముల సమస్యలను నిర్మూలించు వివిధ పద్ధతులను జాబితాపరచుము.

VII. ఆలోచనాత్మక ప్రశ్న

1. మీ ప్రాంతములో మీరు ఎదుర్కొను పర్యావరణ సమస్యలను గురించి వివరింపుము.

VIII. జీవన నైపుణ్యము

1. తలసరి ఆదాయమును ఏవిధముగా లెక్కింతువు?

9th_Economics_Telugu_Unit_1.indd 317 16-08-2019 16:18:31

అధ్యాయము

2

భారతదేశము మరియు తమిళనాడు నందు ఉపాధి అవకాశములు

అభ్యసన లక్ష్యాలు

- భారతదేశములో ఉపాధి అవకాశములు అమరికను గురించి తెలుసుకొనుట
- సంఘటిత మరియు అసంఘటిత రంగములను గురించి తెలుసుకొనుట
- ప్రభుత్వ రంగము మరియు ప్రైవేటు రంగముల మధ్యగల వ్యత్యాసములను అర్థము చేసుకొనుట.
- ఉపాధి అవకాశమునందలి మార్పులను తెలుసుకొనుట.
- క్షేత్ర పరిశోధన విధానాన్ని అర్థం చేసుకొనుట.

9F4XY

పరిచయము

ప్రతీ మానవునికీ ప్రాథమిక అవసరములు ఆహారము, దుస్తులు, ఇల్లుయని మీకు తెలుసును. నేటి ప్రపంచములో ఆ ప్రాథమిక అవసరములతో ఉపాధి అవకాశము అనుదానిని చేర్చుట ముఖ్యము. ఈ ప్రపంచములో బ్రతుకుటకై డబ్బు సంపాదించుటకు ఉద్యోగము అవసరము. ఆర్థిక కార్యకలాపములలో ఉన్నత స్థాయిలో అధికారులుగానున్ననూ వారికి, క్రింది స్థాయిలో పనిచేయు వారైననూ వారిని ఉద్యోగులు అంటారు. వీరికి పని కేటాయించి పనికి తగిన వేతనమునిచ్చు వారిని యజమాని అని తెలుపబడును.

శ్రామిక వర్గం అనునది దేశ ప్రజలలో పనిలో ఉన్నవారు, జతగా పనిచేసే సామర్థ్యము గలవారు అగుదురు. శ్రామిక వర్గంలో 15 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల వరకు గల వారిని మనము లెక్కకు తీసుకొనవలయును. 15 సంవత్సరములలోపు ఉన్న వారిని పిల్లలుగా పరిగణింపబడుదురు. 60 సంవత్సరములు మించిన వారు ఉత్పత్తి పనిని చేయుటకు శారీరకముగా అర్హత లేనివారు అయినందున వారిచేత శారీరక శ్రమ చేయుటకు వీలు కాదు. అందువలన వారిని మినహాయింపు చేయుదురు. జనాభాలో ఎక్కువ సంఖ్యలో వయస్సు ముదిరినవారు మరియు పిల్లల సంఖ్య ఉండుటచే శ్రామిక శక్తి తక్కువగా ఉన్నది. దీని నుండి దేశ పురోగతి మందముగా జరుగుచున్నది. తక్కువ సంఖ్యలోని శ్రామిక వర్గం, శ్రామికులు కాని పెద్ద రంగములకు జాతీయ ఉత్పత్తి సంస్థల నుండి ఆహారమును వినియోగపరచవలసియున్నది.

2.1 భారతదేశములో ఉద్యోగ అవకాశ అమరిక

భారతదేశములో ఉద్యోగ అవకాశముల స్వరూపమైనది పలు పరిమాణములతో కూడినది. కొందరికి సంవత్సరమంతటను, మరికొందరికి సంవత్సరములో కొన్ని మాసములు మాత్రము పని దొరకును.

ఆర్థిక విధానములో దీనిని మూడు రంగములుగా విభజించియున్నారు. అవి : ప్రాథమిక రంగము లేక వ్యవసాయ రంగము, ద్వితీయ రంగము లేక పారిశ్రామిక రంగము మరియు తృతీయ రంగము లేక సేవా రంగము.



ఆర్థికత్వ విధానములో వివిధ రంగములందు విలీనమైన కార్మికుల (శ్రామికుల) సంఖ్యను ఉద్యోగ అవకాశము తెలుపుచున్నది. ఉద్యోగ అవకాశపు శైలి దేశము నుండి దేశమునకు మారినా, భారతదేశములాంటి అభివృద్ధి

9th_Economics_Telugu_Unit_2.indd 318 16-08-2019 16:18:41

చెందుతున్న దేశములందు శ్రామికుల బృందము ఎక్కువ సంఖ్యలో ప్రాథమిక రంగమునందును; చిన్న బృందములు (కార్మికులు) ద్వితీయ, తృతీయ రంగములందు, విలీనమైనవారుగా గుర్తింపవచ్చును. బాగుగా అభివృద్ధి చెందిన దేశములందు వ్యవసాయమునందు విలీనమైన శ్రామికుల బృందము వంతు చిన్నదిగాను, పరిశ్రమలు సేవారంగములందు విలీనమైన శ్రామికుల వంతు గొప్పగా నుండును.భారతదేశపు అభివృద్ధి లక్ష్యమునందు ఉద్యోగ అవకాశములు ఒక ముఖ్య అంశముగా ప్రముఖ స్థానమును వహించుచున్నది

1972-73 వ సంవత్సరము నుండి ఉపాధి పురోగతి సగటు 2% పెరిగినది.

మీకు తెలుసా?

మధ్యయుగ భారతదేశ చరిత్రలో ఢిల్లీ సుల్తాను ఫెరోజ్‌షా తుగ్లక్ పరిపాలన కాలమున నిరుద్యోగ సమస్యను నివారించుటకు ఉద్యోగ అవకాశ కార్యాలయమును స్థాపించెను.

2.2 ఉద్యోగ అవకాశముల రకములు :- సంఘటిత (Organised) మరియు అసంఘటిత (Unorganised) రంగములు

సంఘటిత రంగము:

నమోదు చేయబడి ప్రభుత్వ విధులను, నియమాలను అనుసరించు విధముగా ఉద్యోగులు మరియు ఉద్యోగ సంఘములు కలిగిన రంగాన్ని సంఘటిత రంగం అని అందురు. భారతదేశమునందు బ్యాంకులు, రైల్వేశాఖ, బీమా పథకము శాఖ, పరిశ్రమలు కేంద్ర మరియు రాష్ట్రముల ఉద్యోగస్థులను కలిగి కార్యాచరణ చేయు రంగమును సంఘటిత రంగము అందురు. ఈ రంగము చట్టము సూచించిన విధముగా నియమ నిబంధనలు కలిగి యుండును. ఈ వ్యవస్థలోని ఉద్యోగులకు పని భద్రత, అసంఘటిత ఉద్యోగుల కన్నను అధిక వేతనము లభించును.

సంఘటిత రంగంలో మంచి వేతనము, స్థిర కాల వ్యవధి, వేతనముతో కూడిన సెలవు రోజులు, వైద్య సహాయ భత్యము మరియు బీమా పథకము ఇవ్వబడును.



ఆధారము : NSSO

అసంఘటిత రంగము

ఆర్థిక వ్యవస్థీకరణమునందు అసంఘటిత రంగము అనునది గృహోపకర వస్తువులు, కుటీర మరియు చిన్న తరహా పరిశ్రమలు మొదలగు వాటిని తెలుపును. దీనిలో నియమ నిబంధనలు ఉన్నప్పటికి వాటిని పాటించుటలేదు.

ఈ రంగములో పనిచేయువారికి తక్కువ వేతనము తోపాటు, కొన్ని సమయములలో పనికి పూచీ (గ్యారెంటి) ఉండదు. పనిలేని సమయమునందు పరిశ్రమల నుండి బయటికి పంపెదరు. వీధులలో వస్తువులు విక్రయించువారు, రిపేరు చేయువారు, మరియు పలు కార్యములలో నిమగ్నమైనవారు ఈ రంగమునకు చెందిన వారగుదురు.

అసంఘటిత రంగపు ఉద్యోగుల సంస్థాగత నియమ నిబంధనలు ఖచ్చితముగా ఉండదు. ప్రత్యేక సదుపాయములు లేదు. పని భద్రత లేదు. ఈ సంస్థలు ప్రభుత్వ అంగీకారము కల్గియుండుటలేదు.

ప్రభుత్వ రంగము మరియు ప్రైవేటు రంగము

యజమానులు, సేవాసంస్థలను ఆధారముగా చేసుకొని, ఆర్థిక కార్య కలాపాలు రెండు రకములుగా విభజించబడినది. అవి: ప్రభుత్వ రంగము మరియు ప్రైవేటు రంగము.

W06KB



9th_Economics_Telugu_Unit_2.indd 319 16-08-2019 16:18:41

ప్రభుత్వ రంగమునకు ప్రైవేటు రంగమునకు గల భేదములు		
క్రమసంఖ్య	ప్రభుత్వ రంగము	ప్రవేటు రంగము
1	సేవా మనోభావము	ఆదాయ మనోభావము
2	ఆస్తులు ప్రభుత్వమునకు స్వంతము	ఆస్తులు ప్రైవేటు వ్యక్తులకు స్వంతము
3	వేతనము ప్రభుత్వముచే యివ్వబడుచున్నది	వేతనము యజమానులచే యివ్వబడుచున్నది

ఉదాహరణలు:

ప్రభుత్వ రంగము	ప్రైవేటు రంగము
NLC	TVS Motors
SAIL	Ashok Leyland
BSNL	TATA Steel

2.3 ఉద్యోగ అవకాశము : అమరిక

సమీప కాలములో ఉద్యోగ అవకాశముల అమరికలో ఒక మార్పు రూపొందినను, యాజమాన్యము శ్రామికులతో మృదువుగా పనిచేయు శైలిని పెంచుకొనుటకు సహాయపడినది. నేటిఉద్యోగ అవకాశముల పద్ధతి. అ. స్వయం ఉద్యోగ అవకాశములు. ఆ. సంస్థలు కొందరిని నిరంతర (శాశ్వత) శ్రామికులుగాను, మరియు నిర్ధిష్ట కాల ఒప్పంద పనులను ఇచ్చుట అగును. ఇ. తాత్కాలిక ఉద్యోగ అవకాశములో ఒక పురోగతి సాధించుచున్నది. ప్రజల జీవన శైలియే దీనికి కారణము.

తమిళనాడునందు ఉపాధి పద్ధతులు

దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఒక క్షీణత ఏర్పడినను తమిళనాడు నందు వ్యవసాయమే ఎక్కువ మందికి ఉపాధిని కల్పించుచున్నది. దీనికి కారణము వ్యవసాయేతర శాఖలు శ్రామిక వర్గం పనిని మార్చుకొనుటకు తగినంత ఉపాధి అవకాశములు ఏర్పాటు చేయకపోవడమే. తమిళనాడులో ఉద్యోగ అవకాశము అధికభాగము తక్కువ ఆదాయము ఇచ్చు అసంఘటిత, అనధీకృత రంగములు భాగస్వామముగా ఉన్నది.

ఇరువేల్‌పట్టులో ఉద్యోగ అవకాశము : నిదర్శనా అధ్యయనం (Case Study)

ఉద్యోగ అవకాశము పరిస్థితిలో ఏర్పడు మార్పును జాతీయ లేక రాష్ట్ర మట్టములో మాత్రము కాకుండా గ్రామీణ, ఆర్థిక పరిశోధన చేయుటవలన కూడా అర్థము చేసుకొనవచ్చును. ఇరువేల్‌పట్టు అనునది తమిళనాడు నందు విళ్ళుపురం జిల్లాలో ఒక గ్రామము. ఈ గ్రామమును ఎక్కువమంది పరిశోధకులు 100 సంవత్సరములకు పైగా పరిశోధన చేసినారు.

ఈ గ్రామమును స్లేట్టర్ గ్రామమని పిలుతురు. ఎందుకనగా, మద్రాసు విశ్వవిద్యాలయమునందు పనిచేసిన గిల్‌బర్ట్ స్లేటర్ అనునతడు మొట్టమొదట తన విద్యార్థులతో క్షేత్ర పరిశీలన చేయుటకు 1916 సంవత్సరము ఈ గ్రామమును సందర్శించెను. కాలక్రమేణ పలు పరిశోధకులు గ్రామప్రజల పనితీరును గురించి గణనము చేసి, ప్రతి వారిని శోధన పరచి పలు విషయములను సేకరించిరి.

ఈ గ్రామ అభివృద్ధికి కారణము ప్రాథమిక ఆరోగ్యకేంద్రము, పాఠశాల, ప్రజావినియోగ నిర్వాహణ మొదలగు వాటిపై ప్రభుత్వము ప్రజలకు అందించిన సాంఘిక భద్రత జాగృతియే నేటికి వారియొక్క ముఖ్య వృత్తి వ్యవసాయము. క్రింది పట్టికను, చిత్రమును చూడుము. 1981 వ సంవత్సరము 100 కుటుంబములందు 24 కుటుంబములు వ్యవసాయేతర పనులతో నిమగ్నులైరి. 2008 సంవత్సరము వ్యవసాయేతర పనులలో ఉన్నవారి సంఖ్య 41 పెరిగినది. 1981–2008 మధ్య కాలములో వ్యవసాయం చేయు రైతులు శాతం 34% నుండి 26% కు తగ్గిపోయెను. వీరందరూ వ్యవసాయ కూలీలుగాను శ్రామికులుగను మిగిలిరి. వ్యవసాయము క్షీణించెను.

ఇరువేల్‌పట్టు గ్రామ కుటుంబముల ఉపాధి వివరములు:		
వృత్తి	కుటుంబములు%	
	1981	2008
వ్యవసాయం చేయువారు	42	33
వ్యవసాయ కూలీలు	34	26
ఇతర కూలీలు	24	41
మొత్తం కుటుంబాలు	100	100

9th_Economics_Telugu_Unit_2.indd 320 16-08-2019 16:18:41



కృత్యాలు:

1. వ్యవసాయము నుండి వ్యవసాయేతర పనులకు ఇరువేల్‌పట్టు ప్రజలు మారిరి. ఎందుకు?
2. వ్యవసాయము నుండి వ్యవసాయేతర పనులకు మారుటను సులభమని మీరు చింతించుదురా? మీ తల్లితండ్రులు ఉపాధ్యాయుల దగ్గర కలసి మాట్లాడిన పిదప తరగతిలో విమర్శించుము.
3. మీ ప్రాంతములో ఉన్న 20 కుటుంబముల ప్రాథమిక వృత్తి వివరములను సేకరించుము. పై పట్టికను దానిని గూర్చి తరగతిలో చర్చించుము.

సారాంశము:

- శ్రామిక రంగం అనునది దేశములోని ఉద్యోగులందు పనిచేయుటకు కావలసిన సామర్థ్యము కలిగిన ప్రజల సంఖ్యను సూచించును.
- ఉద్యోగ అవకాశము అమరిక ఆర్థికత్వములోని వివిధ రంగములందు పనిచేయు శ్రామికుల సంఖ్యను తెలుపును.
- 1972-73 వ సంవత్సరము నుండి నాలుగు దశాబ్దములకు భారతదేశపు ఉద్యోగ అవకాశముల అభివృద్ధి 2% శాతము పెరిగినది.
- సంఘటిత రంగము తమ కార్మికులకు పని భద్రత మరియు ఇతర లాభములైన భీమాపథకమును ఒదగించును.
- ప్రభుత్వ రంగమనగా ప్రభుత్వమే నిర్వహించును.
- ఉద్యోగ శైలి, ప్రజల జీవనశైలిచే మారుచుండును.

మూల్యాంకనము

89RAB

I. సరియైన జవాబును ఎన్నుకొనుము

1. శ్రామిక శక్తిని _____ వయస్సు వరకు లెక్కించవచ్చును.
   అ) 12 -60 ఆ) 15 -60
   ఇ) 21 - 65 ఈ) 5 -14
2. భారతదేశము యొక్క మొత్తము జాతీయోత్పత్తిలో వివిధ రంగముల అవరోహణక్రమము.
   అ) ప్రాథమిక రంగము, ద్వితీయ రంగము, తృతీయ రంగము
   ఆ) ప్రాథమిక రంగము, తృతీయ రంగము, ద్వితీయ రంగము
   ఇ) తృతీయ రంగము, ద్వితీయ రంగము, ప్రాథమిక రంగము
   ఈ) ద్వితీయ రంగము, తృతీయ రంగము, ప్రాథమిక రంగము
3. ఇండియాలో అతి పెద్ద ఉద్యోగ అవకాశము గల రంగము ఏది?
   అ) ప్రాథమిక రంగము ఆ) ద్వితీయ రంగము
   ఇ) తృతీయ రంగము ఈ) ప్రజాసేవ రంగము.
4. ఏది ప్రాథమిక రంగము కాదు?
   అ) వ్యవసాయము ఆ) ఉత్పత్తి
   ఇ) గనుల పరిశ్రమ ఈ) చేపల పరిశ్రమ
5. ద్వితీయ రంగమునకు చెందనిది ఏది?
   అ) కట్టడముల నిర్మాణము ఆ) ఉత్పత్తి
   ఇ) చిన్న తరహా పరిశ్రమ ఈ) అడవులు.
6. తృతీయ రంగానికి చెందినది
   అ) రవాణా సంస్థ ఆ) బీమా పథకము
   ఇ) బ్యాంకులు ఈ) అన్నియు
7. ఏ రంగములో పారిశ్రామిక విధానం చేర్చలేదు?
   అ) ప్రాథమిక రంగము ఆ) ద్వితీయ రంగము
   ఇ) తృతీయ రంగము ఈ) ప్రైవేటు రంగము
8. పట్టిక I ని పట్టిక II తోపోల్చి, సరియైన జవాబును ఎన్నుకొనుము.

9th_Economics_Telugu_Unit_2.indd 321 16-08-2019 16:18:42

పట్టిక – I	పట్టిక – II
ఎ. వ్యవసాయము, అడవులు, చేపలు పట్టుట, గనులు	1. అసంఘటిత రంగం
బి. ఉత్పత్తి, విద్యుత్తు సహజ వాయువు మరియు త్రాగునీటి వినియోగము	2. తృతీయ రంగము
సి. వాణిజ్యము, రవాణా, సమాచారము	3. ద్వితీయ రంగము
డి. అసంఘటిత సంస్థలు మరియు కుటీర పరిశ్రమలు	4. ప్రాథమిక రంగము

	(ఎ)	(బి)	(సి)	(డి)
అ)	1	2	3	4
ఆ)	4	3	2	1
ఇ)	2	3	1	4
ఈ)	3	2	4	1

9. ఏ ఢిల్లీ సుల్తాను నిరుద్యోగమును నిర్మూలించ డానికి ఉద్యోగ అవకాశ శాఖను స్థాపించెను? .
   అ) మహమద్ బిన్ తుఘ్లక్
   ఆ) అల్లావుద్దీన్ ఖిల్జీ
   ఇ) ఫెరోజ్‌షా తుఘ్లక్
   ఈ) భాల్బన్
10. _____ రంగము నమోదు చేయబడి, ప్రభుత్వ విధులను పాటించును.
    ఎ. వ్యవసాయము బి. సంఘటిత
    సి. అసంఘటిత డి. ప్రైవేటు
11. _____ రంగము పని భద్రత మరియు అధిక వేతనమును ఒదగించును.
    అ) ప్రభుత్వరంగము
    ఆ) సంఘటిత రంగము
    ఇ) అసంఘటిత రంగము
    ఈ) ప్రవేటు రంగము
12. జత తప్పిన దానిని వ్రాయుము (odd one)
    అ) బ్యాంకింగ్ ఆ) రైల్వే
    ఇ) బీమా పథకము ఈ) చిన్నతరహా పరిశ్రమ
13. ప్రభుత్వ రంగము మరియు ప్రైవేటు రంగమని దేని ఆధారముతో విభజించబడినది.
    అ) శ్రామికుల సంఖ్య
    ఆ) సహజ వనరులు
    ఇ) సంస్థల యాజమాన్యము
    ఈ) ఉపాధి నిబంధనలు
14. ధృవీకరణ (A): అసంఘటిత రంగ ఆర్థికత్వ లక్షణము అనునది గృహ ఉత్పత్తి చర్యలు మరియు చిన్న తరహా పరిశ్రమల చర్య.
    కారణము (R) : తక్కువ వేతనపు ఉద్యోగములు తాత్కాలికమైనది.
    అ) (A) మరియు (R) రెండును సరి. మరియు (A) ను (R) వివరించును.
    ఆ) (A) మరియు (R) రెండును సరి. మరియు (R) (A) ను వివరించుటలేదు.
    ఇ) (A) సరి మరియు (R) తప్పు
    ఈ) (A) తప్పు మరియు (R) సరి
15. ఉద్యోగులను నియమించువారు మరియు పనికి తగిన వేతనము ఇచ్చువారు
    అ) శ్రామికులు ఆ) యజమానుడు
    ఇ) శ్రామికుడు ఈ) రక్షకుడు
16. తమిళనాడునందు _____ రంగములో ఎక్కువ మందిని ఉద్యోగములో నియమించెదరు.
    అ) వ్యవసాయము ఆ) ఉత్పత్తి
    ఇ) బ్యాంకులు ఈ) చిన్నపరిశ్రమ

II. ఖాళీలను పూరించుము :

1. _____ రంగములో ఉద్యోగ అవకాశములు స్థిరమైనది మరియు శాశ్వతమైనవి కాదు.
2. ఆర్థిక కార్యకలాపములు _____ మరియు _____ రంగములుగా విభజింపబడినవి.
3. _____ ఎల్లప్పుడు ఇండియా యొక్క అభివృద్ధి విధానములో ఒక ముఖ్య స్థానము వహించినది.
4. ఉద్యోగ అవకాశ నమూనా మారుటకు కారణము. _____
5. భారతదేశము ఉద్యోగ అవకాశ స్వరూపము_____
6. _____యొక్క ఆర్థికత్వము అనునది దేశప్రజల సంఖ్య, పని మరియు పని సామర్థ్యమును తెలుపును.
7. ప్రభుత్వరంగమనునది _____ .

III. జతపరచుము :

1. ప్రభుత్వ రంగము – బ్యాంకింగ్
2. ప్రవేటు రంగము – కోళ్ళ పెంపకము
3. ప్రాథమిక రంగము – ఆదాయ మనోభావము

9th_Economics_Telugu_Unit_2.indd 322 16-08-2019 16:18:42

4. తృతీయ రంగము – సేవా మనోభావము

IV. క్లుప్తముగా జవాబులు వ్రాయుము

1. ఆర్థికత్వములో శ్రామిక శక్తి అనగానేమి?
2. పిల్లలను, 60 సం.లు నిండినవారిని ఎందుకు శ్రామిక శక్తిగా పరిగణించరాదు?
3. ఆర్థికత్వము నందలి మూడు రంగము లేవి?
4. స్థూల జాతీయోత్పత్తిలో కఠినమైన క్షీణత ఏర్పడిననూ, తమిళనాడులో నిరంతరంగా వ్యవసాయం చేయుటకైన కారణమేమి?

V. క్రింది ప్రశ్నలకు వివరముగా జవాబులిమ్ము

1. వివరించుము
   ఎ. ప్రాథమిక రంగము
   బి. ద్వితీయ రంగము
   సి. తృతీయ రంగము
2. భారతదేశము యొక్క ఉద్యోగ అవకాశ అమరికను గురించి తెల్పుము.
3. సంఘటిత మరియు అసంఘటిత రంగములందు ఏర్పడు ఉద్యోగ అవకాశములను పోల్చి వ్రాయుము.
4. ప్రభుత్వరంగము మరియు ప్రైవేటు రంగము వ్యత్యాసములను తెల్పుము.

VI. ప్రయోగాత్మక కృత్యములు:

1. మీ చుట్టు ఉన్న పెద్దలు చేయు అన్ని రకముల పనులను పట్టికగా వ్రాసి, వాటిని ఏవిధంగా నీవు విభజించెదవు?
2. చెన్నైలో ఒక పరిశోధకుడు శ్రమించు ప్రజల గూర్చి కనుగొన్న అంశములు ఏవేవి?
3. క్రింది వృత్తులను, ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాలుగా పట్టికలో జాబితా చేయుము
   పాలు విక్రయించువారు, దర్జీ, ఉపాధ్యాయులు, వైద్యులు, పోస్టుమేన్ ఇంజనీయరు, కుమ్మరులు, చేపలు పట్టువారు, చిత్రకారులు, రక్షకభటులు, బ్యాంకు ఉద్యోగి, చోదకుడు వడ్రంగి.

ప్రాథమిక రంగము	ద్వితీయ రంగము	తృతీయరంగము

పనిచేయు స్థలము	ఉద్యోగ అవకాశము స్వరూపము	పనిచేయు ప్రజల శాతము
ప్రభుత్వము నందు నమోదు చేసిన కార్యాలయములు, పరిశ్రమలు	వ్యవస్థీకృత పద్ధతి (సంఘటిత)	15
ప్రభుత్వ అనుమతి పొందిన ప్రజాహిత కార్యాలయాలు, వైద్యశాలలు, దుకాణాలు		20
వీధులలో పనిచేయు ప్రజలు కట్టడ నిర్మాణ శ్రామికులు		25
చిన్న పరిశ్రమలందు పనిచేయు వారు మామూలుగా ప్రభుత్వము నందు నమోదు చేయుట లేదు.		

VII. ఆలోచనాత్మక ప్రశ్న

1. ప్రస్తుతము తృతీయరంగము ప్రపంచమందు ప్రథమస్థానములో ఉన్నది కారణము తెల్పుము.

VIII. నైపుణ్య కృత్యములు

1. మీ గ్రామ ఆర్థిక రంగాలను గురించి చర్చించుము.

9th_Economics_Telugu_Unit_2.indd 323 16-08-2019 16:18:42



అంతర్జాల కృత్యము

తమిళనాడు నైపుణ్య అభివృద్ధి సంస్థ

TNSDC ద్వారా
బహుళ నైపుణ్యాన్ని
పెంపొందించెదమా!



సోపానములు:

సోపానము1 : URL ను టైపు చేయుము (లేక) QR code ను స్కాన్ చేయండి. తమిళనాడు నైపుణ్య అభివృద్ధి సంస్థ వెబ్‌పేజ్ ఓపన్ అగును.

సోపానము2 : శిక్షణ కోర్సుల పట్టిక, ('List of training courses') కరస్పాండింగ్ పట్టికను సెలక్ట్ చేయుము. శిక్షణ కోర్సుల జాబిత దృశ్యమగును.

సోపానము3 : కొత్త రిజిస్ట్రేషనును (New Registration) నొక్కుము. TNDSC Login ను ఎన్నిక చేయుము. యూజరు నంబరు మరియు పాస్‌వర్డ్‌ను టైపు చేయుము.

సోపానము 4: Download ను క్లిక్ చేసినచో ముఖ్యమైన సామర్థ్య అభివృద్ధి అంశములు దొరకును. మరియు Important links నొక్కినచో ఇతర ముఖ్యమైన అనుసంధానాలు దొరుకును.



సోపానం 1



సోపానం 2



సోపానం 3

URL:

https://www.tnskill.tn.gov.in/

BN87D

9th_Economics_Telugu_Unit_2.indd 324 16-08-2019 16:18:43

అధ్యాయము

3

ద్రవ్యం మరియు ఋణం



అభ్యసనా లక్ష్యాలు:

- వస్తుమార్పిడి గూర్చి తెలుసుకొనుట.
- ద్రవ్యం మరియు ద్రవ్య మారకమును గూర్చి అవగాహన చేసికొనుట.
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను గూర్చి తెలుసుకొనుట.
- వివిధ రకాల ఋణాలను, ఋణ వినియోగ దారులను గూర్చి అవగాహన పొందుట.

DC0FJ

పరిచయము

ప్రస్తుత పాఠ్యభాగం ద్రవ్యం యొక్క పుట్టుక, అభివృద్ధి, ద్రవ్య విధులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క పాత్ర; విదేశీ మారకం, ద్రవ్య పరిణామాభివృది మరియు ఋణ విధానాలను గూర్చి తెలియజేయును మరియు ప్రస్తుత తరుణంలో సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి బ్యాంకింగ్ వ్యవస్థను ఏ విధంగా సులభతరం చేయుచున్నదో వివరించుచున్నది.

మానవులు ఉపయోగించే వస్తువులన్నియూ ద్రవ్య/నగదు విలువలతో లెక్కింపబడుచున్నది. దీనితో పాటు జీత భత్యాలు, సేవలు వంటివి నగదు రూపంలో నిర్ణయింపబడుచున్నది. పన్నులు, సుంకాలు వంటివి కూడా నగదు రూపంలోనే చెల్లింపబడుచున్నది. మన తల్లిదండ్రులు ప్రతీ నెలా కుటుంబ పద్దులను లెక్కించడం మనం చూస్తున్నాము. నెలసరి ఆదాయం, వ్యయం, పొదుపు, వడ్డీ చెల్లింపులు మొ।। అంశాలు లెక్కింపబడుచున్నది.

కుటుంబం మాత్రమే కాకుండా, దేశాలు, రాష్ట్రాలు కూడా తమ వార్షిక ఆదాయ వ్యయ ప్రణాళికలను నగదు రూపంలోనే రూపొందించుచున్నవి. ప్రభుత్వాలు, వైయక్తిక సంస్థలు మరియు కర్మాగారాలు తమ ఆర్థిక పరపతిని నగదు రూపంలోనే లెక్కించుచున్నది. ఈ విధంగా మన నిత్య జీవితాల్లో 'డబ్బు' విడదీయలేని, ప్రముఖ పాత్రను పోషించుచున్నది.

3.1 వస్తుమారకం (వస్తు మార్పిడి పద్ధతి)

"అనాది కాలంగా మానవుడు నగదును ఉపయోగిస్తున్నాడా?" అనే ప్రశ్నకు లేదు అనునదే సరైన జవాబు. మానవుల జీవితాల్లో 'ధనం' ఎలా ప్రవేశించినదో తెలుసుకుందాం.

ఆదిమానవులు వేటాడి ఆహారాన్ని సంపాదించారు. గుహలందు, అడవులందు నివసించారు. తర్వాతి కాలంలో వేటాడుటకు, ఆహారాన్వేషణకు ఆయుధాలను ఉపయోగించారు "అగ్ని"ని కనుగొన్నారు 'వ్యవసాయం' చేయడం నేర్చుకొన్నారు. మట్టితో ఇళ్ళు కట్టుకుని, స్థిర నివాసాన్ని ఏర్పరచుకొన్నారు. ప్రపంచాన్ని రూపొందించారు. పంటల దిగుబడి ఎక్కువగుటతో చేతిపనిముట్లు (హస్తకళాకృతులు) తయారుచేశారు. వ్యవసాయ దిగుబడులు, పనిముట్లు ఎక్కువగా తయారు చేసి కావలసిన వారికి వస్తు మారకం గావించారు. ఉదాహరణకు, ఆహార ధాన్యాలు ఎక్కువగా కల్గినవారు మట్టిపాత్రలు చేయువారికి ధాన్యాన్ని ఇచ్చి బదులుగా మట్టి

9th_Economics_Telugu_Unit_3.indd 325 16-08-2019 16:18:53

పాత్రలను తీసుకొనిరి. అధికంగా దిగుబడి వచ్చిన ధాన్యాన్ని ఇచ్చి, బదులుగా ఇంకో రకపు ధాన్యాన్ని పుచ్చుకున్నారు. ఈ విధంగా జరిగిన "వస్తు మార్పిడి పద్ధతి" "వాణిజ్యానికి తొలిరూపం" గా చెప్పబడుచున్నది

3.2 నాణెములు

నాగరిక సమాజాలందు వస్తుమార్పిడి పద్ధతి వ్యాపించియుండెను. ఈ పద్ధతి ఏదో ఒక నాగరిక సమాజంలో మాత్రమే కాకుండా, అన్ని నాగరికతలందునూ అనుసరింపబడుట చేత "విదేశీ వాణిజ్యానికి ప్రాథమిక రూపం"గా భావింపబడెను.

ఈజిప్టు మరియు ఇరాక్ (మెసపటోమియా) దేశాలందలి పురావస్తు త్రవ్వకాలందు, సింధులోయ నాగరికతకు చెందిన వస్తువులు బయల్పడినవి.



కొన్నేండ్ల తర్వాత వస్తు మార్పిడి పద్ధతి వలన పలు సమస్యలు ఏర్పడినవి. ఉదాహరణకు, అవసరమైన వస్తువుల మార్పిడిలో ఏర్పడు సమస్యలు. వరి ధాన్యాన్ని ఎక్కువగా కల్గిన ఒక వ్యక్తికి, పనిముట్లు అవసరం కాని, పనిముట్లు పాత్రలను కల్గియున్న వ్యక్తికి వరి ధాన్యం అవసరం లేదు. ఇలాంటి సమస్యల వలన ప్రజల అవసరాలు తీరలేదు. వస్తువుల నాణ్యతను, వస్తువుల కొలతను, మారక విలువను లెక్కించుట కష్టతరంగా మారెను.

ఇటువంటి సమస్యలను అధిగమించుట కొరకు, ప్రభావవంతమైన వస్తు మారకమునకు తోడ్పడు ఒక స్థిర విలువ కల్గిన సాధారణ మారక అంశాన్ని నిర్ణయించిరి. దీనిని 'లోహ' రూపంలో నిర్ధారించిరి. లోహాలు అరుదుగా లభించుట, చాలా కాలం మన్నిక కలిగి ఉండుట మరియు స్థిర విలువను కల్గియుండుటయే దీనికి ప్రధాన కారణం. కాబట్టి, లోహాలు "నగదు యొక్క తొలిరూపం"గా చెప్పబడుచున్నది.

మీకు తెలుసా?

షేర్ షా సూరి (1540-1546) పాలన కాలంలో ఏర్పరచిన నూతన పరిపాలనా మరియు సైనిక సంస్కరణలతో పాటు; 178 గ్రాములు బరువు కల్గిన 'రుపియా' వెండి నాణెమును ప్రవేశపెట్టెను. మొఘలు సామ్రాజ్యం, మరాఠా పాలనాయుగం మరియు బ్రిటిష్ ఇండియా ప్రభుత్వంలో కూడా 'వెండి నాణెములు', నగదుగా వినియోగింపబడెను.

మొట్టమొదట బంగారం, వెండి మరియు రాగి నాణెములు నగదుగా ఉపయోగింపబడుట వలన, ఈ లోహ నాణెములను "ప్రాచీన నగదు' గా పిలిచిరి. జంతు చర్మాలు, పూసలు, గవ్వలు, పొగాకు, ఉప్పు, మొక్కజొన్న మరియు బానిసలు కూడా వస్తు మారకానికి వినియోగింపబడినట్లు ఆర్థిక వేత్తలు అభిప్రాయపడిరి.

తరువాత చోళులు వర్తకులకు స్వంత సైనిక బలగాలను నిర్వహించుకొనుటకు అనుమతించిరి. చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం, ఆనాటి వర్తకులు, ఉత్పత్తి దారులు తమ ఎగుమతుల అవసరాల కొరకు తమిళ వర్తకులకు ఋణాలను ఇచ్చారు.

3.3 సహజ నగదు (సాధారణ ధనం)

బంగారం మరియు వెండి లోహాలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గిరాకీ ఉండెను. కావున, వస్తు మారకమునందు ఈ లోహాలు స్థిర విలువగా ఉపయోగింపబడెను. బంగారం మరియు వెండి నాణెములకు 'సహజ నగదు' అని పేరు.

3.4 కాగితపు నగదు

కాలక్రమేణా, బంగారం, వెండి లోహాలు తగినంతగా లభించకపోవుట వలన వాణిజ్య లావాదేవీలందు పలు సమస్యలు ఏర్పడసాగెను. గనులందు అల్పస్థాయిలో మాత్రమే ఈ లోహాలు లభించెను. తత్ఫలితంగా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషింపబడి తక్కువ విలువ కల్గిన లోహ నాణెములు వాడుకలోకి వచ్చెను. తక్కువ విలువలు కల్గిన వస్తు మారకానికి ఈ నాణెములు ఉపయోగింపబడెను. ప్రధానంగా ఈ నాణెములు "పేదల నగదు" గా వినియోగింపబడినది.

అయితే ఈ తక్కువ విలువ కల్గిన లోహ నాణెములు భారీ స్థాయిలో ముద్రింపబడినది. తదనంతర కాలంలో 'కాగిత నగదు' చలామణీలోకి తేబడినది. ఈ కాగితపు నగదును ప్రజలు బ్యాంకులందు పొదుపు చేయుటకు ప్రారంభించారు. ఆర్థిక మాంద్యం ప్రజల యెడ పొదుపు

9th_Economics_Telugu_Unit_3.indd 326 16-08-2019 16:18:54

ద్రవ్య చరిత్ర

1. వస్తు మార్పిడి పద్ధతి క్రీ.పూ (సా.శ.పూ) 9000

• ఈ కాలంలో వస్తు మార్పిడి పద్ధతి (బార్టర్ విధానము) ద్వారా వస్తువులను ఇచ్చి పుచ్చుకొనేవారు. ప్రజలు తమ దగ్గరున్న మిగులు వస్తువులను ఇచ్చి తమకు అవసరమైన వస్తువులను తీసుకొనెడివారు.

• ఆహారధాన్యము, పశువులు, ఉప్పు వంటి వాటిని మార్పిడి చేసుకొనేవారు.







2. నాణెములు క్రీ.పూ (సా.శ.పూ) 1100

• ఈ కాలంలో చైనీయులు చిన్న చిన్న నాణెములను ఉపయోగించిరి.

• ఈ నాణెములు కంచుతో తయారు చేయబడినవి.

• హిందూమహాసముద్ర సరిహద్దు దేశాలు గవ్వలను నగదు లావాదేవీల యందు ఉపయోగించిరి.





3. నగదు క్రీ.పూ (సా.శ.పూ) 600

• లిడియా రాజు అల్యాట్టీస్ వ్యాపారాలలో ప్రభుత్వ నగదును వినియోగించాలని అధికారికంగా ప్రకటించెను.

• ఈ నగదు లావాదేవీలు మధ్యదరా ప్రాంతమంతటా విస్తరించెను.



4. బంగారు నాణెము క్రీ.శ (సా.శ.) 1250

• ఫ్లోరిన్ అనే బంగారు పూత నాణాన్ని ఐరోపాలో విడుదల చేసిరి.



5. మార్కోపోలో క్రీ.శ (సా.శ.) 1290

• మార్కోపోలో యాత్రల ద్వారా కాగితపు నగదు వ్యాప్తి చెందినది.

6. ముద్రిత నగదు క్రీ.శ (సా.శ.) 1661

• స్వీడన్ నందు ముద్రించబడిన నగదు ఎక్కువగా ఆదరణకు నోచుకోలేదు.







7. ఎలక్ట్రానిక్ నగదు బదిలీ క్రీ.శ (సా.శ.) 1860

• టెలిగ్రామ్ ద్వారా ఎలక్ట్రానిక్ నగదు బదిలీ విధానం తీసుకురాబడినది.

8. క్రెడిట్ కార్డు క్రీ.శ (సా.శ.) 1946

• జాన్ బిగ్గిన్స్ క్రెడిట్ కార్డును పరిచయం చేసెను.

9. చరవాణి (మొబైల్) బ్యాంకింగ్ క్రీ.శ (సా.శ.) 1999

• ఐరోపా బ్యాంకులు చరవాణి బ్యాంకింగ్‌ను ప్రవేశ పెట్టిరి.



10. NFC క్రీ.శ (సా.శ.) 2008

• సమీప ప్రాంత సమాచార వ్యవస్థ (NFC) ను బ్రిటన్ నందు ప్రవేశ పెట్టిరి.



9th_Economics_Telugu_Unit_3.indd 327 16-08-2019 16:18:54

చేయు వాడుకను అలవరచినది.

నేడు మానవుల జీవితాలతో విడదీయలేని ఒక ప్రధానంశంగా 'డబ్బు' ప్రాముఖ్యతను, నేటి ఆర్థిక గమనంలో పలు క్రొత్త రూపులను సంతరించుకొంటున్నది. నేటి సాంకేతిక ప్రపంచంలో ద్రవ్య చలామణీ, పలు మార్గాలలో చేయబడుచున్నది.



3.5 విద్యుచ్ఛాలక ద్రవ్య పరివర్తనలు

ఒక వ్యక్తి బ్యాంకుకు వెళ్ళి, ఒక దరఖాస్తు లేదా బ్యాంకు చెక్ సమర్పించి తన ఖాతా నుండి కావలసిన డబ్బును తీసుకొనుట వాడుకలోని పద్ధతి.

ఇటువంటి ద్రవ్య నిర్వహణ పద్ధతి క్రమేపీ కనుమరుగైపోతున్నది. అదే సమయంలో తమకు కావలసిన మొత్తాన్ని నగదు బట్వాడా యంత్రం (ATM) నుండి debit card కార్డు నుపయోగించి సులభంగా తీసుకొను వెసులుబాటు కల్పించబడినది. ఎప్పుడైనా, ఎక్కడైనా, ATM యంత్రం నుండి ఖాతాదారులు డబ్బును పొందవచ్చు. బ్యాంకుకు వెళ్ళకుండానే ATM ద్వారా తమ ఖాతాలోకి డబ్బు జమ చేయవచ్చును.

- అదే విధంగా ఋణ కార్డు (credit cards) ఉపయోగించి, వస్తువులను 'అప్పు'గా తీసుకొని తర్వాత చెల్లింపవచ్చును.
- నేడు బ్యాంకు చెక్కులు లేదా డిమాండు డ్రాఫ్టులకు బదులుగా నెట్ బ్యాంకింగ్ విధానంలో 'అంతర్జాల ద్రవ్య పరివర్తన'లు అధిక స్థాయిలో జరుపబడుచున్నది. తద్వారా ప్రపంచంలోని ఏ మూలన ఉండే ప్రాంతానికైన సులభంగా నగదు బదిలీ చేయ వీలగుచున్నది.
- సాంకేతిక అభివృద్ధి ఫలితంగా చరవాణి బ్యాంకింగ్ ద్వారా విస్తృతంగా ద్రవ్య లావాదేవీలు నేడు జరుపబడుచున్నవి.



3.6 రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క పాత్ర

వ్యవస్థీకృత నగదు సరఫరా మరియు ద్రవ్య పరపతి విధాన పర్యవేక్షణకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉండును. ధనాన్ని అక్రమంగా దాచి పెట్టుట దేశ ఆర్థిక మాంద్యానికి దారితీయును. నగదును బ్యాంకులలో మాత్రమే దాచి ఉండవలెను.

బ్యాంకులందు పొదుపు చేయబడు పొదుపు మొత్తాలు ప్రధానంగా పరిశ్రమల అభివృద్ధికి, ఆర్థిక అభివృద్ధికి మరియు పేదల అభివృద్ధికైన సంక్షేమ పథకాలకు వినియోగింపబడును.



భారతదేశంలోని ప్రధాన బ్యాంకులన్నియూ 1969 లో జాతీయీకరణ చేయబడినవి. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశమంతటా నగదు సరఫరా మరియు నగదు పర్యవేక్షణను చేపట్టుచున్నది.

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా యొక్క కార్యకలాపాలు ఏప్రిల్, 1, 1949 లో జాతీయీకరణ గావింపబడెను. 85% ముద్రిత నగదు చలామణీలోకి తేబడెను.ఆగష్టు 2018, ఆర్థిక గణాంకాల ప్రకారం, 19 లక్షల కోట్లు నగదు చలామణిలో కలదు. (ఆధారం – రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా)

9th_Economics_Telugu_Unit_3.indd 328 16-08-2019 16:18:55

మీకు తెలుసా?

డా॥ బి.ఆర్ అంబేద్కర్ రచించిన "ది ప్రాబ్లమ్ ఆఫ్ రుపీ ఇట్స్ ఆరిజన్ అండ్ సొల్యూషన్" అను సంప్రదన గ్రంథం నుండి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1934 నకు మార్గదర్శకాలు స్వీకరింపబడెను.

3.7 నగదు మరియు ధరల మధ్య గల సంబంధం

చలామణిలోని నగదు పరిమాణం మరియు వస్తువుల ధరలకు మధ్య సన్నిహిత సంబంధం ఉండును. 90% సరుకులన్నియూ విక్రయం లేదా సేవా లక్ష్యాల కొరకే ప్రధానంగా తయారుచేయబడును. పలు పంటలు, ఉత్పత్తులు జీవన అవసరాల కంటే, వ్యాపార దృక్పథంతోనే ఎక్కువగా ఉత్పత్తి చేయబడుతున్నాయి. ఇట్టి అసాధారణ ప్రక్రియ విక్రయ సంత మరియు డబ్బు యొక్క ప్రాముఖ్యతను మరింతగా అధికరించుచున్నది.



ద్రవ్యం మరియు ధరల మధ్య గల సంబంధము "ఆర్థిక విధానముపై" ఆధారపడియుండును.

నగదు సరఫరా మరియు నగదు చలామణీ మధ్య సన్నిహిత సంబంధం ఉన్నది. ఒక దేశ ఆర్థిక నిలకడ యందు 'ధరల నియంత్రణ' ప్రధాన భూమికను పోషించుచున్నది. ఇట్టి ధరల నియంత్రణా చర్యలను భారతీయ సెంట్రల్ బ్యాంక్ మరియు RBI లు చేపట్టుచున్నాయి.

ఒక దేశ వస్తు మారకమునకు ప్రధాన మాధ్యమముగా ఉండునది నగదు. భారతదేశపు నగదును (Indian Rupee (INR) రూపాయి అని పిలుస్తారు. ఒక దేశంలోని విదేశీ నగదును 'విదేశీ మారకము" అని అంటారు.

ప్రపంచ దేశాల యొక్క కొనుగోలు శక్తిని అమెరికా దేశపు డాలర్ (ప్రామాణిక మారకం) విలువ ఆధారంగా నిర్ణయిస్తారు. ఈ విలువ ఒక్కో దేశానికి ఒక్కో రకంగా ఉంటుంది. అన్ని రకాలైన అంతర్జాతీయ వ్యాపారాలను డాలర్లలో నిర్వహిస్తారు.

కృత్యం

బ్యాంక్

- మీ తరగతి గదిని ఒక నమూనా బ్యాంకుగా రూపొందించుము.
- ఉపాధ్యాయుల సహకారంతో బ్యాంకు మేనేజరు, సహాయ మేనేజరు, క్యాషియర్, ఖాతాదారులు మొ॥ పాత్రలను పోషించుము.
- నగదు చెల్లింపు, జమ మొదలగు నకలు చెక్కులు, డ్రాఫ్టులు చలాన్ లను తయారు చేయండి.
- నమూనా బ్యాంకు కార్యకలాపాలను చేపట్టండి.

3.8 నగదు యొక్క విధులు

వస్తు మార్పిడి పద్ధతికి ప్రత్యామ్నాయంగా రూపొందిన నగదు వలన పలు ఆచరణాత్మక సమస్యలు పరిష్కరింపబడెను. నగదు ఒక ద్రవ్యమారక మాధ్యమంగాను, ఖాతాలకు ప్రమాణంగాను వినియోగింపబడుచున్నది. ఇది లావాదేవీలయందు ప్రముఖ పాత్ర పోషించుచున్నది.

డాలరు సమానమైన విదేశీ మారక విలువలు

దేశం	నగదు
ఇండియా	రూపాయి (రుపీ)
ఇంగ్లండు	పౌండు
ఐరోపా యూనియన్	యూరో
కెనడా	డాలర్
జపాన్	యెన్
చైనా	యువాన్
సౌదీ అరేబియా	రియాల్
ఆస్ట్రేలియా	డాలర్
మలేషియా	రింగిట్
పాకిస్తాన్	రూపాయి (రుపీ)
శ్రీలంక	రూపాయి (రుపీ)

9th_Economics_Telugu_Unit_3.indd 329 16-08-2019 16:18:55

కృత్యం

విదేశీ మారకం

ఉపాధ్యాయుడు భారతదేశ మరియు విదేశీ నగదు నకళ్ళను ముద్రించి విద్యార్థి బృందాలకు అందించాలి. విదేశీ మారకానికి సరితూగు భారతదేశ నగదు విలువను ఉపాధ్యాయుని వద్ద నుండి తీసుకొనుము. తరగతిలోని విద్యార్థి బృందాలన్నియూ ఇలాగే కృత్యాన్ని ఆచరించి ముగింపవలెను.

ద్రవ్య మారక మాధ్యమం

ఒక దేశంలో సరుకులు మరియు సేవలను సులభంగా వినియోగించుకొనుటకు 'నగదు' ప్రామాణిక పరివర్తనా మాధ్యమంగా తోడ్పడును.

ప్రామాణిక కొలత

ఒక దేశ స్థూల జాతీయోత్పత్తి, వస్తు వినియోగం కొనుగోలు మరియు చెల్లింపు సేవలకు ఒక సాధారణ ప్రామాణిక కొలతగా 'నగదు' వినియోగింపబడుచున్నది. ఉదాహరణకు; ఒక పుస్తకం వెల 50 రూపాయలు అనగా ఆ పుస్తకం వెల నగదు యొక్క 50 ప్రమాణాలకు సమానం అని అర్థం. ఆర్థిక లావాదేవీలకు ఋజువుగా, కొలత పరిమాణముగా నగదు ఉపయోగింపబడుచున్నది.

విలువ ఆధారిత నిధి

నగదు కొనుగోలు శక్తికి కేంద్రముగానున్నది. భవిష్యత్తు ఆర్థిక చెల్లింపులకు నగదు ఉపయోగింపబడుచున్నది.

తార్కిక ప్రశ్న

ఒక దేశము విదేశీ మారక నిల్వలు కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఏమిటి?

3.9 ఋణం

ఋతుపవన కాలమునందు రైతులు విత్తనాలను కొనుటకు, వ్యవసాయ పెట్టుబడికి ఇతర ఖర్చులకు గాను ఋణం చేయాల్సిన అవసరం ఏర్పడుచున్నది. వ్యాపారులు, కుటీర శ్రామికులు తమ అవసరాల నిమిత్తం ఋణం చేయుచున్నారు. భారీ పరిశ్రమలు కూడా నూతన కార్యకలాపాల విస్తరణకై ఋణాలను పొందుతున్నాయి.

ఋణం లభ్యమగు విధానం:

- జాతీయ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకులు మరియు సహకార బ్యాంకులు వంటి ప్రభుత్వాంగీకారం ఆర్థిక సంస్థలు.
- వ్యవస్థీకరింపబడని ఆర్థిక సంస్థలు
- స్వయం సహాయక బృందాల ద్వారా అందిచెడి సూక్ష్మ ఋణాలు.

జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు తక్కువ వడ్డీలకు వ్యవసాయ ఋణాలను అందించుచున్నాయి. తద్వారా వ్యవసాయ సాగుకు, వస్తూత్పత్తికి ఆర్థిక భరోసాను అందిస్తున్నాయి.

అవ్యవస్థీకృత ఆర్థిక సంస్థలు

సరళీకృత విధానాలతో వినియోగదారులకు సులభంగా అందుబాటులో ఉండే ఆర్థిక సంస్థలే అవ్యవస్థీకృత. ఆర్థిక సంస్థలు అయితే, అధిక వడ్డీ రేట్లు, కఠిన ఋణ వసూలు విధానం మరియు తగిన రక్షణ లేకపోవుట వంటి సమస్యలకు ఇవి నిలయాలు.

ఒక నిర్ణీత స్థలంలో జీవించెడి లేదా ఒక వృత్తిని ఆచరించెడి వ్యక్తులు ఒక బృందంగా ఏర్పడి, బ్యాంకులందు పొదుపు చేయుటయే 'స్వయం సహాయక బృందాలు' అనబడును. ఇట్టి బృందాలకు జాతీయ బ్యాంకులు సూక్ష్మరుణాలను అందించి, ఆర్థికాభివృద్ధికి తోడ్పడుచున్నవి. ఆచరణాత్మకంగా వ్యవహరించెడి చిరు వ్యాపారులు, శ్రామికులు, మత్స్యకారులు ప్రత్యేకించి మహిళలు మరియు పేదలకు స్వయం సహాయక బృందాల ద్వారా ఆర్థిక చేయూత అందింపబడుచున్నది.

తమిళనాడు రాష్ట్రంలో అన్ని బ్యాంకులకు చెందిన 10,612 శాఖలు కలవు. ఇవి ఒక ఆర్థిక సంవత్సరానికి దాదాపుగా 15 లక్షల కోట్లు రూపాయల ఆర్థిక లావాదేవీలను నిర్వహించుచున్నవి.(2017 – 2018)



9th_Economics_Telugu_Unit_3.indd 330 16-08-2019 16:18:56

భారతదేశ 'నగదు' ను ముద్రించుట ఎట్లు?

భారతదేశంలో ఒక రూపాయి మరియు రెండు రూపాయల కాగిత నగదును మొట్టమొదట 1917 లో ముద్రించారు. 1935 నుండి భారతదేశ నగదును రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారికంగా ముద్రించుచున్నది. 500 రూపాయల కాగితం తర్వాత ముద్రింపబడినది. 1940 లో ఒక రూపాయి కాగితాలను పునర్ముద్రించారు. 1947 వరకు కింగ్ జార్జ్ VI యొక్క చిత్రం కలిగియున్న నగదు ముద్రింపబడినది. స్వాతంత్ర్యానికి తర్వాత భారతదేశ ప్రభుత్వం నగదును ముద్రింపసాగెను.

1925 లో బ్రిటిషు ప్రభుత్వము మహారాష్ట్రలోని 'నాసిక్' నందు ప్రభుత్వ టంకశాలను (నగదు ముద్రణాలయం) స్థాపించి, తర్వాతి మూడేండ్ల పాటు నగదునుఉ ముద్రించెను. 1974 లో మధ్యప్రదేశ్ నందలి 'దేవాస్ నందు ఒక నగదు ముద్రాణాలయం (సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ప్రారంభింపబడెను. 1990 లో కర్ణాటకలోని మైసూరు, పశ్చిమ బెంగాలులోని సల్బోని అను రెండు చోట్ల నగదు ముద్రణాలయాలు ఏర్పరచబడెను.

ముద్రించాల్సిన నగదు పరిమాణం విలువను నిర్ణయించుట; నగదును ముద్రించి భద్రంగా బ్యాంకులకు చేరవేయుట రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ప్రధాన అధికార బాధ్యతలు.

గరిష్టంగా 10,000 రూపాయల నోటు వరకు ముద్రించెడి అధికారం RBI కి కలదు. ప్రస్తుతం ఇది గరిష్టంగా 2,000 రూపాయల నోటును ముద్రించియున్నది.

సారాంశము

- నాగరికతలు అభివృద్ధి చెందిన ప్రాంతాలలో వస్తు మార్పిడి పద్ధతి విరాజిల్లినది.
- బంగారం, వెండి, రాగి లోహాలను ప్రాచీన నగదు అందురు.
- మిరియాలు మరియు సుగంధ ద్రవ్యాలు ప్రధాన ఎగుమతులు.
- లోహ లభ్యత పరిమితం కావడంతో కాగితపు నగదు చలామణిలోనికి వచ్చినది.
- ప్రస్తుత రోజులలో చరవాణి (మొబైల్) బ్యాంకింగ్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నారు.
- ద్రవ్య సరఫరా క్రమబద్ధీకరణ మరియు విదేశీ ద్రవ్య చలామణిపై పూర్తి బాధ్యత ప్రభుత్వమే కలిగియున్నది.
- భారతదేశంలో అన్ని ప్రధాన బ్యాంకులు జాతీయం చేయబడినవి.
- ద్రవ్యమునకు, ధరకు మధ్య సహసంబంధం కలదు.

మూల్యాంకనము

4HZ38

I సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. ప్రాచీన కాలంలో _____ (బంగారం/ వెండి) వంటి కొన్ని లోహములను నగదు లావాదేవీలుగా ఉపయోగించెడివారు.
2. భారత రిజర్వు బ్యాంకు (RBI) ప్రధాన కార్యాలయము _____ (చెన్నై / ముంబాయి) నందు కలదు.
3. అంతర్జాతీయ వ్యాపారం _____ (అమెరికా డాలర్లు / పౌండ్లు) రూపంలో జరుగుచున్నది.
4. జపాను నగదు పేరు_____ (యెన్ / యువాన్)

II ఖాళీలను పూరింపుము.

1. వ్యాపారం నందు _____ పద్ధతిని మొదటి దానిగా పరిగణించిరి.

9th_Economics_Telugu_Unit_3.indd 331 16-08-2019 16:18:56

2. ద్రవ్య సరఫరా _____ గా విభజింపబడినది.

3. భారత రిజర్వు బ్యాంకు మొదటి ముద్రణాలయమును _____ వద్ద నెలకొల్పిరి.

4. నగదు లావాదేవీల క్రమబద్ధీకరణను _____ నిర్వహించును.

5. బి.ఆర్. అంబేద్కర్ ద్రవ్యంపై రచించిన పరిశోధనా గ్రంథము _____

III జతపరుచుము

1	అమెరికా డాలర్	- ఆటోమేటిక్ టెల్లర్ మిషన్
2	చలామణిలో నున్న నగదు	- ద్రవ్యమునకు ప్రత్యామ్నాయం
3	ATM	- అంతర్జాతీయ నగదు చెల్లుబాటు
4	ఉప్పు	- సౌదీ అరేబియా
5	రియాల్	- 85%

IV క్లుప్తముగా జవాబులిమ్ము.

1. ద్రవ్యము ఎందుకు రూపొందించబడినది?
2. ప్రాచీన ద్రవ్యము అనగానేమి?
3. ప్రాచీన కాలములో వస్తుమార్పిడిలో ఎటువంటి వస్తువులను ఉపయోగించిరి?
4. నగదు యొక్క మూడు ప్రధాన విధులు ఏవి?
5. సహజ ద్రవ్యము అనగానేమి?
6. తక్కువ విలువ గల నాణాలను ఎక్కువ పరిమాణంలో ఎందుకు ముద్రించిరి?
7. విదేశీ మారక ద్రవ్యం అనగానేమి?

V వివరముగా జవాబులిమ్ము.

1. డిజిటల్ ప్రపంచంలో నగదు లావాదేవీలు ఎలా జరుగుచున్నవో వివరింపుము.
2. భారతరిజర్వు బ్యాంకు పాత్రను వివరింపుము.
3. ద్రవ్య విధులను వివరముగా వాయుము.

VI సరియైన వివరణను ఎంచుకొనుము.

అ) 1. నాగరికతలు అభివృద్ధి చెందిన ప్రాంతాలలో వస్తు మార్పిడి పద్ధతి విరాజిల్లినది.

2. వ్యాపారంలో ఇదే మొదటి విధానము.

i) 1 సరి 2 తప్పు

ii) 1 మరియు 2 సరి

iii) 1 మరియు 2 తప్పు

iv) 1 తప్పు 2 సరి

ఆ) 1. అంతర్జాతీయ లావాదేవీలన్నియూ చాలావరకు అమెరికా డాలర్లలోనే కొనసాగుచున్నవి.

2. ప్రపంచ వ్యాప్తంగా అమెరికా తప్ప ఏ ఇతర దేశములు వ్యాపారం చేయుట లేదు.

i) రెండు వివరణలు సరైనవి

ii) రెండు వివరణలు తప్పు

iii) 1 సరి 2 తప్పు

iv) 1 తప్పు 2 సరి

VII ప్రయోగాత్మక కృత్యాలు

1. మీ సమీపంగా ఉన్న పురావస్తు శాఖలకు (మ్యూజియం) వెళ్ళి, అక్కడ ప్రదర్శించియున్న నాణెములను గూర్చిన వివరాలను సేకరించుము.

2. మీరు వాస్తుశిల్పశాస్త్రములో ఉన్నత విద్యకై విదేశాలకు వెళుతున్నారనుకోండి. దాని కొరకు విద్యాఋణాన్ని మంజూరు చేయమని బ్యాంకు మేనేజరు గారికి ఒక విజ్ఞాపన పత్రాన్ని (నమూనా) వ్రాయుము.

VIII జీవన నైపుణ్యము

1. 20 రూపాయల నోటును చూచి అందులో ఏమి వ్రాసి ఉన్నదో గుర్తించుము.

2. నెల వారీ కుటుంబ పద్దులను (బడ్జెట్) రూపొందించుము.

9th_Economics_Telugu_Unit_3.indd 332 16-08-2019 16:18:56

అధ్యాయము

4

తమిళనాడులో వ్యవసాయము



అభ్యసన లక్ష్యాలు

- తమిళనాడులోని వ్యవసాయ కార్యకలాపములను తెలుసుకొనుట.
- తమిళనాడులోని పంట భూముల వ్యాప్తిని గురించి తెలుసుకొనుట.
- వ్యవసాయమునకు నీరు మరియు నీటి పారుదల ప్రాముఖ్యతను అర్థము చేసుకొనుట.
- తమిళనాడులో పండించే వివిధ రకములైన పంటలను తెలుసుకొనుట.
- తమిళనాడులోని పంటల ఉత్పత్తిని విశ్లేషించుట.

V0NLQ

పరిచయము

స్వాతంత్ర్యమునకు పూర్వము మరియు స్వాతంత్ర్యము తరువాత నలభై సంవత్సరములు తమిళనాడులో అధిక సంఖ్యలో ప్రజలు వ్యవసాయముపై ఆధారపడియుండిరి. ఈ మధ్య కాలములో ఈ పరిస్థితులలో మార్పులు వచ్చినది. 2011 జనాభా లెక్కల ప్రకారం, గడిచిన పది సంవత్సరములలో రైతుల సంఖ్య తగ్గుట గుర్తించబడినది. అదే విధంగా ఈ కాలంలోనే వ్యవసాయ కూలీల సంఖ్యలోను తగ్గుదల కనిపించెను. 2001 వ సం॥ జనాభా లెక్కల ప్రకారము మొత్తం ఉద్యోగ జనాభాలో 49.3 శాతము వ్యవసాయపు పనులు చేయుచుండిరి. తరువాత పది సం॥లలో, ఇది 42.1 శాతముగా తగ్గినది. తమిళనాడులో 2011 వ సం॥ 3 కోట్ల 29 లక్షల కూలీలు వుండగా, అందులో వ్యవసాయ కూలీలు 96 లక్షలు.

2011 వ సం॥ సుమారు 55% స్త్రీలు వ్యవసాయములో భాగస్వాములై యుండిరి. అదే సంవత్సరం మూడింట ఒక భాగం (35.3%) పురుషులు వ్యవసాయములో పాలుపంచుకొనిరి.

4.1 వ్యవసాయ కార్యకలాపాలలో పాల్గొన్న ప్రజా వర్గాలు

వ్యవసాయ కార్యకలాపాలలో పాల్గొనిన వారిలో అధిక భాగము వ్యవసాయ భూములు లేని కూలీలు. రైతులందరూ ఒకే పరిమాణములో భూమిని కలిగి యుండరు. ఎక్కువ మంది ప్రజలు చాల తక్కువ భూమిని మరియు చాల తక్కువ సంఖ్యలో ప్రజలు ఎక్కువ భూమిని కలిగియుందురు.

తమిళనాడులో పంటలను సాగు చేసేవారు 2015-16 సం॥లో 79,38,000 మంది ఉండిరి. అయితే ఐదు సంవత్సరములకు ముందు 81,18,000 వ్యవసాయదారులు వుండిరి. అనగా ఐదు సంవత్సరములలో 1,80,000 వ్యవసాయదారులు తగ్గిరి. అదే సమయములో వ్యవసాయ సాగుభూములు 64.88 లక్షల హెక్టార్లు నుండి 59.71 లక్షల హెక్టార్లుకు తగ్గినది. తమిళనాడు రాష్ట్రములో గత ఐదు సంవత్సరములలో, సంవత్సరమునకు సుమారు 1,03,400 హెక్టార్ల సాగు చేయు భూమి తగ్గినది.

9th_Economics_Telugu_Unit_4.indd 333 16-08-2019 16:19:03



తమిళనాడులో వ్యవసాయదారులలో ఎక్కువ మంది సన్నకారు రైతులు. వీరు ఒక హెక్టారు కన్నా తక్కువ భూమిని సాగు చేయుచుందురు. మొత్తం వ్యవసాయదారులలో సన్నకారు రైతులు సుమారు 78% వుండిరి. ఈ సన్నకారు రైతులు సాగు చేయు భూములు సుమారు 36%. చిన్న రైతులు 1నుండి 2 హెక్టార్ల భూమిని సాగు చేయు చుండిరి. ఆ భూమి దాదాపు 14% కాగా, వారు వ్యవసాయము చేయు భూమి 26%.

తమిళనాడులో వ్యవసాయము చేసేవారిలో దళిత రైతుల సంఖ్య ఒక శాతం మాత్రమే వారిలో 96% చిన్న సన్నకారు రైతులు.

తమిళనాడు మాత్రమే కాకుండా భారతదేశములో వ్యవసాయము సాగు చేసే భూవిస్తీర్ణము వేగముగా తగ్గుచున్నది. సన్నకారు రైతుల సంఖ్య పెరుగుచున్నది. దానికి విరుద్ధముగా, తమిళనాడులో సన్నకారు రైతుల సంఖ్య తగ్గుచున్నది. దీని ద్వారా వ్యవసాయము చేయువారి సంఖ్య తగ్గుచున్నదని తెలియుచున్నది.

4.2 భూవినియోగ రకములు

తమిళనాడు యొక్క మొత్త భూవిస్తీర్ణము ఒక కోటి ముప్పై లక్షల ముప్పై మూడు వేల హెక్టార్లు. ఈ భూమిలో ఒక శాతము భూమి మాత్రమే సాగు చేయుచున్నారు (45,44,000 హెక్టార్లు). ఇందులో 17% వ్యవసాయేతర భూములు. సుమారుగా అదే పరిమాణం భూమిలో (2125 వేల హెక్టార్లు) అరణ్యములు విస్తరించియున్నవి. మొత్త విసీర్ణములో 4% భూములు నిరుపయోగమైనవి. పదింట ఒక భాగము బంజరు భూములు. ఇతర భూములు 13% కాబట్టి, సుమారుగా నాలుగింట ఒక భాగము బంజరు భూములుగా నున్నవి. దీని ద్వారా బంజరు భూములు అధికమగుచున్నవని తెలియుచున్నది. మొత్తం భూవిస్తీర్ణములో గడ్డి భూములు మరియు చెట్ల పెంపకము సుమారు 5% కన్న అధికముగా విస్తరించియున్నవి.

తమిళనాడులోని శాశ్వత పంటభూములు 45,44,000 హెక్టార్లు ఇది ప్రతి సంవత్సరము మారుచున్నది. సకాలములో తగినంత వర్షము పడినప్పుడు సాగు భూముల విస్తీర్ణము అధికమగును. వర్షపాతము లేకపోయినా లేక తగ్గినా ఈ సాగు భూమి తగ్గును. ఒక చిన్న సాగు భూమిలో ఒక సంవత్సరములో ఒకటి కన్నా ఎక్కువ సార్లు సాగు చేయుచున్నారు. ఈ విస్తీర్ణము ప్రతి సంవత్సరము మార్పు చెందుచుండును. వర్షపాతము లేనప్పుడు ఈ భూవిసీర్ణము 9 లక్షల హెక్టర్ల నుండి 6 లక్షల హెక్టార్ల వరకు తగ్గినది. ఎప్పుడయితే స్థిరమైన, నమ్మదగిన నీటి వనరులు లభించునో, అప్పుడు ఈ భూమి కొంచెం అటు ఇటు స్థిరముగా వుండును.

2012-13 వ సం॥లో మొత్తము సాగు భూమిలో, సుమారు 72% భూమిలో ఆహారపంటలను, మిగిలిన భూమిలో ఆహారేతర పంటలను సాగు చేసిరి.

4.3 వ్యవసాయ సాగునకు నీటి వనరులు

తమిళనాడులో జీవనదులు లేవు. తమిళనాడుకు అవసరమైన నీటి వనరులు ఈశాన్య మరియు నైరుతి ఋతుపవనముల నుండి వర్షము పొందుచున్నది. నైరుతి ఋతుపవన వర్షాలు అధికముగా పొందే కావేరినది నీటి పరివాహక ప్రాంతాలలోని కర్ణాటక ఆనకట్టలు నీటితో నిండిన పిమ్మట తమిళనాడులోని కావేరీ నదికి నీరు వచ్చిచేరును.

సాగుచేయబడు విస్తీర్ణములో నీటి ప్రవాహ విస్తీర్ణము 57%

తమిళనాడుకు ప్రధాన నీటి వనరులు ఈశాన్య ఋతుపవనములు (అక్టోబరు-డిసంబరు), ఈశాన్య ఋతుపవన వర్షపు నీటికి జలాశయములు, చెఱువులు మరియు సరస్సులలో నిల్వ చేసి వ్యవసాయమునకు ఉపయోగించుచున్నారు. తమిళనాడుకు కావలసిన నీరు కాలువలు, నదులు, సరస్సులు, బావులు మున్నగు వాటి ద్వారా లభించుచున్నది. తమిళనాడులో 2,239 కాలువలు సుమారు 9,750 కి.మీ. దూరము ప్రవహించుచున్నది. చిన్న సరస్సులు 7,985, పెద్ద సరస్సులు 33,142 ఉన్నవి. బావులు 15 లక్షలు ఉన్నవి. ఇవి కాకుండా 3,54,000 బోరుబావులు ఉపయోగించుచున్నారు. ఈ నీటి వనరుల ద్వారా తమిళనాడులో వ్యవసాయం సాగు చేయు చున్నారు.

సరస్సులు ద్వారా సాగుచేయు భూ విస్తీర్ణము చాల తక్కువ. సుమారు 3.68 లక్షల హెక్టార్ల భూమి చెఱువుల ద్వారా నీరు పొందుచున్నది. కాలువల ద్వారా 6.68 లక్షల హెక్టార్లు భూమికి నీరు లంభించుచున్నది. బోరు బావులు 4.93 లక్షల హెక్టార్లకు, బావులు 11.91 లక్షల హెక్టార్లు భూమికి సాగు నీరు అందించుచున్నవి.

తమిళనాడు వ్యవసాయము అధికముగా భూగర్భ జలాలపై ఆధారపడి యున్నది. వ్యవసాయానికి భూగర్భ జలాలను ఉపయోగించుట వలన అనేక సమస్యలు ఏర్పడు

9th_Economics_Telugu_Unit_4.indd 334 16-08-2019 16:19:03

చున్నవి. భూమి నుండి వెలికి తీసిన భూగర్భ జలాల పరిమాణం, వర్షాల ద్వారా భూగర్భములో చేరిన నీటి పరిమాణం సమానముగానున్న ఏ సమస్యా లేదు. దానికి బదులు భూమి నుండి తోడే నీటి పరిమాణం అధికమైన నీటి మట్టము క్రిందికి పోవును. దీని వలన ఆ నీరు ఎండిపోవును లేక వ్యవసాయమునకు ఉపయోగముకాని నీరుగా మారును.

దీని నుండి మనము గ్రహించినది ఏమనగా:

1. తమిళనాడు వ్యవసాయము భూగర్భజలాలపై ఆధారపడియున్నది.
2. భూగర్భజలాలను తక్షణమే క్రమబద్ధీకరించాల్సిన అవసరము ఉన్నది.
3. సారవంతమైన వ్యవసాయమునకు ఇది చాల ముఖ్యమైనది.

వాస్తవిక జలము (Virtual water)

"వాస్తవిక జలము" అను పదము "టోని అలెన్" అనునతడు 1990 వ సం॥లో పరిచయము చేసెను.

వ్యవసాయ ఉత్పత్తులకు లేక పరిశ్రమల ఉత్పత్తులకు వినియోగించు నీటిని "వాస్తవిక జలము" అని అందురు.

ఆహారము లేదా ఇతర వస్తువులు, ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతమునకు తీసుకెళ్ళి వర్తకము చేయునప్పుడు వాటితో పాటు వాటి ఉత్పత్తికి వినియోగించిన నీరు ఆ దేశమునకు వెళ్ళుచున్నది. దీనినే వాస్తవిక జలము అందురు ఉదా:- ఒక మెట్రిక్ టన్ గోధుమను ఉత్పత్తి చేయుటకు 1340 ఘ.మీ. నీటిని ఉపయోగించుచున్నారు. (ప్రపంచ సరాసరి ఆధారముగా) ఒక దేశమునకు ఒక మెట్రిక్ టన్ గోధుమను ఎగుమతి చేసిన యెడల, ఆ గోధుమను పండించుటకు ఉపయోగించు 1340 ఘ.మీ. నీటిని కూడా ఆ దేశమునకు ఎగుమతి చేసినట్లు అర్థము.

ప్రపంచములో భారతదేశము అధికముగా స్వచ్ఛమైన జలమును ఉపయోగించు దేశము. ఇది చాల పెద్ద హెచ్చరిక, భారతదేశం ప్రపంచములో ఐదవ అతిపెద్ద వాస్తవిక జల ఎగుమతి దారుగా నున్నది.



4.4 సాగుబడి మరియు పంటల రకములు

తమిళనాడులోని పంటలు

పండించు పంటలను ఆహారపు పంటలు మరియు ఆహారేతర పంటలు అని విభజింప వచ్చును. తమిళనాడులో ఆహారధాన్యాలు సాగు చేయు విస్తీరణం 57%. భూములు నీటి పారుదలను కలిగియున్నది. 2014-15 వ సం॥లో 59% ఆహారపు పంటలు మరియు 50% ఆహారేతర పంటలు నీటి పారుదల ద్వారా పండించుచున్నారు.

2014-15 వ సం॥న తమిళనాడులో సాగుబడి చేసిన మొత్తము భూవిస్తీర్ణము 59 లక్షల 94 వేల హెక్టార్లు. ఇందులో 76% భూవిస్తీర్ణములో ఆహారేతర పంటలను పండించిరి.

వరి పంటను 30% భూమిలో సాగుబడి చేయుచున్నారు. ఇతర ఆహార పంటలను 12% సాగుబడి చేయుచున్నారు. చిరుదాన్యాలను తక్కువ శాతము భూమిలో సాగుబడి చేయుచున్నారు. జొన్నలు 7%,సజ్జలు 1%,

సూక్ష్మ నీటి పారుదల

నీటిపారుదల కొరతను నివారించటానికి "సూక్ష్మ నీటిపారుదల సాంకేతికత" ఒక చక్కటి మార్గము. సాంప్రదాయ నీటి పారుదల పద్ధతుల కన్నా సాంకేతిక నీటిపారుదల పద్ధతి అధిక దిగుబడి ఇచ్చుచున్నది. సకాలములో తగినంత నీరు సరఫరా చేయుట వలన పంట ఉత్పత్తి పెరిగి,కూలీల ఖర్చు తగ్గి కలుపు మొక్కల పెరుగుదలను నివారించుచున్నది. సూక్ష్మనీటిపారుదల పద్ధతి ద్వారా ఎరువులను పిచికారి చేయుట ద్వారా ఎరువు ఉపయోగము పెరిగి పంట దిగుబడి అధికముగా ఉండును. తమిళనాడు వర్షాభావ రాష్ట్రముగా ఉన్నందున, సూక్ష్మ సాంకేతిక నీటి పారుదల పద్ధతి ద్వారా అవసరమైన నీటిని వ్యవసాయ పంటలకు అందించుటలో ప్రభుత్వము అనేక చర్యలు తీసుకొనుచున్నది.



9th_Economics_Telugu_Unit_4.indd 335 16-08-2019 16:19:04

వివిధ రకాల సాగు నీటి వనరులు

సాగుబడి విస్తీర్ణము



బావులు–62%



కాలువలు–24%



చెఱువులు–14%

రాగులు 1.7% భూమిలో సాగుబడి చేసిరి. 2014–15లో మిగిలిన చిరుధాన్యాలు 6 శాతము సాగుబడి చేసిరి.

వర్షపాతము, నీటి లభ్యత, వాతావరణము మరియు మార్కెట్ ధరలు వంటి అనేక కారకాల వలన సాగు భూమి ప్రతి సంవత్సరము మార్పు చెందుచున్నది

మీకు తెలుసా?

- దక్షిణ భారత దేశములో మూడవ పెద్దనది కావేరి, దీని పొడవు 765 కి.మీ.
- కావేరి నది తిరుచ్చిరాపల్లి, తంజావూరు, శ్రీరంగపట్టణం మరియు కుంభకోణం ద్వారా ప్రవహించుచున్నది.
- కావేరి నదికి అడ్డముగా తమిళనాడులో మేట్టూర్ మరియు కల్లనై ఆనకట్టలు నిర్మించబడియున్నవి.

4.5 గత పది సంవత్సరాలలో వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధి

2014–2015 వ సం॥ తమిళనాడులో ఉత్పత్తి చేసిన మొత్తము ఆహారధాన్యాలు ఒక కోటి 27లక్షల 35 వేల టన్నులు. వరి మాత్రము 80 లక్షల టన్నులు పండించబడినది.మొత్తము ఆహారధాన్యాలలో వరి పంట 62 శాతము, మొక్కజొన్నలు 20 శాతము, జొన్నలు 7 శాతము, రాగులు 3 శాతము ఇతర పంటలలో నల్ల మినుములు 3 శాతము, పండించబడినది. మిగిలిన ఆహార పంటలు చాల తక్కువ పండించబడినవి.

పంట సాగు చేయు భూవిస్తీర్ణములో మార్పు ఉన్నట్లే ఉత్పత్తి పరిమాణం కూడా మారుచుండును.

ఉత్పత్తి పంటల దిగుబడి

పంట ఉత్పత్తి పరిమాణం భూవిస్తీర్ణముపై మాత్రమే కాకుండా పంటల ఉత్పాదకతపైన కూడ ఆధారపడియున్నది.

2014–2015 వ సం॥ తమిళనాడులో వరి ఉత్పత్తి సామర్థ్యము ఒక హెక్టారుకు 4429 కి.గ్రా ఉన్నది. ఈ సామర్థ్యము 2010–2011 వ సంవత్సరము 3039 కి.గ్రా ఉన్నది. దీని ద్వారా వరి ఉత్పత్తి సామర్థ్య వృద్ధిని గమనించవచ్చును.

వరి తరువాత అధిక విస్తీర్ణములో సాగు చేయబడుచున్న మొక్కజొన్న ఒక హెక్టారుకు 8,824 కి.గ్రా దిగుబడితో రెండవ స్థానమును ఆక్రమించినది.

జొన్న ఒక హెక్టారుకు 2093 కి.గ్రా, సజ్జ 3077 కి.గ్రా, రాగులు 3348 కి.గ్రా దిగుబడి నిచ్చుచున్నది.

పప్పు రకాలలో అధికముగా సాగు చేసిన పంట నల్ల మినుములు. ఇది ఒక హెక్టారుకు 645 కి.గ్రా ఉన్నది. వరుసగా చెఱకు మరియు వేరుశెనగ ఒక హెక్టారుకు 107 టన్నులు మరియు 2753 కి.గ్రా పంట దిగుబడి నిచ్చుచున్నది.

పంటల ఉత్పత్తులు క్రమంగా వృద్ధి చెంది అధిక దిగుబడులను ఇచ్చుచున్నది. ఉదా:– వరి ఉత్పత్తి 1965–66 సం॥లలో ఒక హెక్టారుకు 1409 కి.గ్రా ఉన్నది. ఇది 1975–76 వ సం॥లలో 2029 కి.గ్రాను,1985–86 వ సం॥లలో 2372 కి.గ్రా.ను, ఒక దశాబ్దము తరువాత ఇది 2712 కి.గ్రాను పెరిగినది. 2014–15 వ సం॥లలో ఉత్పత్తి 4429 కి.గ్రా ఉన్నది. గడిచిన 50 సం॥లలో వరి ఉత్పత్తి మూడు రెట్లు పెరిగినది.

9th_Economics_Telugu_Unit_4.indd 336 16-08-2019 16:19:05





ఆహార ధాన్యాల ఉత్పత్తి సామర్థ్యమును గమనించినట్లయితే, 1965-1966 సం॥ మరియు 2014-2015 సం॥ల మధ్య కాలమున 3.5 రెట్లు ఉత్పత్తి పెరిగినది.

తమిళనాడులో ఉత్పాదకత మరియు ఆహార ఉత్పత్తి రెండును క్రమంగా వృద్ధి చెందుటను మనము గమనించవచ్చును. అయినప్పటికి, అదే సమయములో ఆహార ధాన్యాలు సాగు చేయు భూవిస్తీర్ణము తగ్గినది. పంట ఉత్పత్తి చేయు భూవిస్తీర్ణము తగ్గినప్పటికిని ఉత్పత్తి తగ్గకుండా ఉత్పాదకతను పెంచినది.

సారాంశము

- తమిళనాడులో వ్యవసాయములో భాగస్వాములైన వారి సంఖ్య మరియు సాగు చేయు భూ విస్తీర్ణము తగ్గుచూ వస్తున్నది.
- భారతదేశములో సన్నకారు రైతుల సంఖ్య పెరుగు చుండగా తమిళనాడులో ఈ సంఖ్య తగ్గు ముఖము పట్టినది.
- తమిళనాడు మొత్తం విస్తీర్ణములో ఒక శాతము భూమి మాత్రమే పంటలు పండించుటకు ఉపయోగించబడుతున్నది. నాల్గింటిలో ఒక భాగము బంజరు భూమిగా యున్నది.
- మంచి నీటి సౌకర్యము అధికముగా ఉన్న భూమిలో ఒక సంవత్సరమునకు రెండు లేక మూడు సార్లు పంట సాగు చేయవచ్చును.
- తమిళనాడు వ్యవసాయమునకు కావలసిన నీటి వనరులు నైరుతి మరియు ఈశాన్య ఋతుపవన వర్షపాతముపై ఆధారపడి యున్నది. కాబట్టి, తమిళనాడు వ్యవసాయము భూగర్భజలాలపై ఆధారపడియున్నది.
- పంటలను రెండు రకములుగా విభజించిరి. అవి ఒకటి ఆహారపు పంటలు, రెండవది ఆహారేతర పంటలు.
- తమిళనాడు ముఖ్య ఆహార పంటలు వరి, జొన్న, సజ్జ మరియు రాగులు. ఆహారేతర పంటలలో కొబ్బరి మొదటి స్థానమును ఆక్రమించియున్నది.
- తమిళనాడు వ్యవసాయ పంటల ఉత్పాదకత సుస్థిర వృద్ధిని సాధించుటను ఇటీవలి పరిశోధనలు తెలియజేయుచున్నవి.

మూల్యాంకనము

I. సరైన సమాధానమును ఎన్నుకొనుము

1. పంటసాగు భూవిస్తీర్ణములో నీటిపారుదల గల భూవిస్తీర్ణము
   అ. 27% ఆ. 57% ఇ. 28% ఈ. 49%
2. ఈ క్రింది వాటిలో ఏది ఆహారేతర పంట
   అ. సజ్జ ఆ. రాగి
   ఇ. జొన్న ఈ. కొబ్బరి
3. 2014-2015 వ సం॥లో వరి ఉత్పాదకత
   అ. 3039 కి.గ్రా ఆ. 4429 కి.గ్రా
   ఇ. 2775 కి.గ్రా ఈ. 3519 కి.గ్రా
4. తమిళనాడు వ్యవసాయ ఉత్పాదకత మరియు ఆహార ఉత్పాదకత రెండునూ
   అ. తగ్గినది ఆ. వ్యతిరేకముగా ఉన్నది
   ఇ. స్థిరముగా ఉన్నవి ఈ. వృద్ధి చెందినది
5. తమిళనాడు ఈశాన్య ఋతుపవన కాలము
   అ. ఆగస్టు – అక్టోబర్
   ఆ. సెప్టెంబర్ – నవంబర్
   ఇ. అక్టోబర్ – డిశంబర్
   ఈ. నవంబర్ – జనవరి

1NPR6

II. ఖాళీలను పూరింపుము

1. తమిళనాడు ప్రజల ముఖ్య వృత్తి _____
2. తమిళనాడు నీటి వనరులు _____, _____ ఋతుపవన వర్షాలపై ఆధారపడి యున్నది.

9th_Economics_Telugu_Unit_4.indd 337 16-08-2019 16:19:06

3. తమిళనాడు మొత్తం భూ విస్తీర్ణము _____ హెక్టార్లు.

III. జతపరచుము

1. ఆహారేతర పంటలు	-	79,38,000
2. పప్పు దినుసులు	-	ఒక హెక్టారు కన్నా తక్కువ సాగు భూమి
3. ఈశాన్య ఋతుపవనాలు	-	అక్టోబర్ – డిశంబర్
4. చిన్నరైతులు	-	ఉద్దులు, కందులు, పెసలు
5. 2015-2016 వ సం॥ రైతుల సంఖ్య	-	కొబ్బరి, చన్నా

IV. క్లుప్తముగా సమాధానమిమ్ము

1. ఆహార పంటలు మరియు ఆహారేతర పంటలకు రెండేసి ఉదాహరణలనిమ్ము.
2. పంట పండించు భూవిస్తీర్ణము మార్పు చెందుటకు గల కారణములను వ్రాయుము.
3. భూగర్భజలాల నాణ్యత మరియు పరిమాణము ఎవరిచే పర్యవేక్షింపబడుతుంది?
4. పంట సాగుబడి ఏయే అంశాలపై ఆధారపడియున్నది?
5. చిన్న మరియు సన్నకారు రైతుల మధ్య భేదములను తెలుపుము.

V. విపులముగా సమాధానమిమ్ము

1. తమిళనాడు నీటి వనరులను గురించి ఒక వ్యాఖ్యను వ్రాయుము.
2. వ్యవసాయమునకు భూగర్భజలాలను వినియోగించుట వలన ఏర్పడు సమస్యలను పేర్కొనుము.
3. వ్యవసాయమునకు వినియోగించు నీటి పారుదలను గురించి చర్చించుము.

VI. కార్యకలాపాలు

1. మీ గ్రామము లేదా మీరు నివసించు ప్రాంతములో పండు ఆహారపు పంటలు మరియు ఆహారేతర పంటలను గురించి విశ్లేషించుము..
2. తంజావూరు ఏ పంటకు ప్రసిద్ధి చెందినది? ఎందువలన? పరిశీలించుము.
3. తమిళనాడు "నెర్‌కలంజియమ్" (ధాన్యాగారము) అని పిలువబడే తంజావూరు జిల్లా వరి సాగుబడి గణాంకాలను సేకరించుము.

అంతర్జాల కృత్యములు

తమిళనాడు ప్రజల వ్యవసాయము

ఈ కృత్యము ద్వారా తమిళనాడు ప్రజల వ్యవసాయ విధానమును తెలుసుకొనవచ్చును



పద్ధతి

మెట్టు 1 బ్రౌజర్‌ను ఓపెన్ చేసి ఇవ్వబడిన URL ను టైపు చేయుము. లేదా QR కోడ్‌ను స్కాన్ చేయుము.

మెట్టు 2 "Vivasayam" అను పుట తెరపై కనిపించును.

మెట్టు 3 Search Options ను క్లిక్ చేయుట ద్వారా వ్యవసాయ వార్తలు మరియు ప్రభుత్వ ఋణములు వంటి వాటిని గురించి తెలుసుకొనవచ్చును.

మెట్టు 4 "Velanmai" ను క్లిక్ చేయుట ద్వారా తమిళనాడు వ్యవసాయ చరిత్రను గురించి తెలుసుకొనవచ్చును.

URL:

https://play.google.com/store/apps/details?id=nithra.tamil.vivasayam.agriculture.market&hl=en (or) scan the QR Code

*పటములు సూచన కొరకు మాత్రమే.

9th_Economics_Telugu_Unit_4.indd 338 16-08-2019 16:19:06

అధ్యాయము 5

వలసలు



అభ్యసన లక్ష్యాలు

- వలసల భావనను అర్థం చేసుకొనుట.
- భారతదేశము మరియు తమిళనాడులో వలసల వ్యాప్తిని తెలుసుకొనుట.
- వలసల అంతర్లీన కారకాలను విశ్లేషించుట.

7XW6S

పరిచయం

వలస భావన

ఏదేని నివాసిత గ్రామము లేదా పట్టణ జనాభాలో మార్పులు అక్కడి జనన మరణాలు మరియు వలసల కారణముగా ఏర్పడుచున్నవి. జనాభా మార్పులోని ఈ మూడు అంశాలలో జనన మరణాలను ఖచ్చితముగా లెక్కించుటకు వీలున్నది. అదే సమయములో వలసలు లెక్కించుటకు మరియు నిర్వహించుటకు అనేక క్లిష్ట సమస్యలు ఎదుర్కొనవలసియున్నది. ప్రతి ఒక్కరు ఏదో సమయములో ఒక ప్రాంతము వదలి మరియొక ప్రాంతమునకు తరలి వెళుచుండటం వలన ఇది ఎటువంటి వలస పయనాలో నిర్వచించి వర్గీకరించుట అంత సులభము కాదు.

భారత జనాభా గణనలో రెండు ప్రాథమిక అంశాల ఆధారంగా వలసలు లెక్కించబడుచున్నవి.

(i) **జననం ఆధారంగా** గణన చేయునప్పుడు పుట్టిన ప్రాంతము, నివాస ప్రాంతము రెండును వేరుగా నుండిన దానిని జీవితాంత వలస అని అందురు.

(ii) **ఆవాసం ఆధారంగా** గణన చేయునప్పుడు ప్రస్తుతము ఉన్న ప్రాంతము మరియు చివరిగా నివసించిన ప్రాంతము రెండును వేరువేరుగా నుండిన దానిని జీవనాధార ప్రాథమిక వలస అని అందురు.

5.1 భారతదేశము మరియు తమిళనాడులో వలస వ్యాప్తి

2011 జనాభా లెక్కల ప్రకారము భారతదేశములోని 121 కోట్లలో మొత్తము జనాభా వారి

9th_Economics_Telugu_Unit_5.indd 339 16-08-2019 16:19:14

చివరి నివాసిత ప్రాంతం ఆధారంగా, 45 కోట్ల జనాభా వలస వెళ్ళిన వారిగా పరిగణించారు. అదేవిధంగా 2011 జనాభా లెక్కల ప్రకారం తమిళనాడు మొత్తము జనాభా 7.2 కోట్లలో 3.13 కోట్ల ప్రజలు వలసదారులుగా పరిగణించబడ్డారు. ఆ విధముగా చూస్తే భారతదేశములో 37% గాను, తమిళనాడులో అధికంగా 43%గాను వలస ప్రజలు ఉన్నారు.

సాధారణంగా, వలసలు నగర ప్రాంతము వైపు మాత్రమే కనిపించేవి. అయినప్పటికి, భారతదేశము మరియు తమిళనాడులో వలస వ్యాప్తి నగర ప్రాంతము కన్నా గ్రామ ప్రాంతములలో అధికముగా కనిపించుచున్నది. 2011వ సం॥లో భారతదేశములోని గ్రామీణ ప్రజలు 37% వలస వెళ్ళినట్లు లెక్కింపబడినది. అదేసమయములో భారతదేశ నగర ప్రజల వలస పరిమాణము 27%గా ఉన్నది. తమిళనాడులో 41% గ్రామీణ ప్రజలు 35% నగరప్రాంతాల ప్రజలు వలస వెళ్ళినట్లు 2011 జనాభా లెక్కలు తెలియజేయుచున్నవి. ఆ విధముగా నగర ప్రాంతములకన్నా గ్రామీణ ప్రాంత ప్రజల వలసలు అధికముగా కనిపించుచున్నవి.

ఇంకనూ వలస సామర్థ్యము స్త్రీల కన్నా పురుషులలో అధికంగా కనిపించును. అయినప్పటికి, భారతదేశం మరియు తమిళనాడులో అధికశాతము వలసలు పురుషులకన్నా స్త్రీలు మాత్రమే వున్నట్లు ఒక దత్తాంశ పరిశీలన ద్వారా స్పష్టముగా తెలియుచున్నది. 2011 గణాంకాల ప్రకారము వలసల మొత్తములో 53% స్త్రీలు, 23% పురుషులు ఉన్నారు. తమిళనాడులోను వారి చివరి నివాస స్థలం ఆధారంగా సగానికి పైగా, అంటే 52% స్త్రీలు, 35% పురుషులు వలసదారులుగావున్నారని గణాంకాలు తెలుపుచున్నవి.

ప్రస్తుతం స్త్రీలు అధిక శాతము వలసపోవుటకు గల కారణమేమి? 2011వ సం॥ భారతదేశములో 70% మంది స్త్రీలు, తమిళనాడులో 51% మంది స్త్రీలు తమ వలసకు కారణము వివాహము అని తెలియచున్నది. భారతదేశము మరియు తమిళనాడులో వివాహము మరియు విహాహబంధంతో కూడిన పరిస్థితులు మహిళల ప్రవాసానికి ప్రధాన కారణముగా నున్నది. వృత్తి మరియు ఉపాధికి సంబంధించిన పయనాలు పురుషులను తప్పని పరిస్థితులలోనికి నెట్టి వలసలుగా మార్చుచున్నది. 2011 వ సం॥ భారతదేశములోని పురుషులు 28% మరియు తమిళనాడులో 26% మంది వారి వలసకు ముఖ్యకారణము వృత్తి అని తెలియుచున్నది.

మొత్తము మీద 2011 గణాంకాల ప్రకారము తమిళనాడులో ప్రతి ఐదుగురులో ఇరువురు వలసదారులుగా ఉన్నారు. ఇది గ్రామీణ ప్రాంతములలో ప్రత్యేకించి స్త్రీలలో వలసలు అత్యధికముగా కనిపించుచున్నది. వ్యాపారము వర్తకము, ఉద్యోగము వంటి అనేక కారణముల వలన తమిళనాడు ప్రజలు వివిధ దేశములకు వలస వెళ్ళుచున్నట్లు చరిత్ర చెప్పుచున్నది. వలస రాజ్యాల కాలములో కార్మికులు పనిని మరియు వేతనాలను కోరుతూ ఇతర కాలనీలకు (వలస రాజ్యాలకు) తరలిపోయారు. ఈ మధ్యకాలములో తమిళనాడు నుండి గల్ఫ్ దేశాలు, అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు ఆస్ట్రేలియా వంటి దేశములకు కార్మికులు అధిక సంఖ్యలో వలస వెళ్ళుచున్నారు.

2015 వ సం॥లో, తమిళనాడులో వలసల సంఖ్య, స్వభావము మరియు వలస విధానాన్ని అర్థము చేసుకొనుట కొరకు స్వతంత్ర పరిశోధన అధ్యయనం చేపట్టిరి.

ఈ పరిశోధన అధ్యయనం ద్వారా తెలుసుకొన్న కొన్ని ఆసక్తికరమైన విషయాలు క్రింద ఇవ్వబడియున్నవి.

- తమిళనాడులోని మొత్తము వలసదారులలో 65% మంది ఇతర దేశములకు, 35% మంది మన దేశములోనే ఇతర ప్రాంతములకు వలస వెళ్ళియున్నారు.
- చెన్నై జిల్లా, అధిక సంఖ్య వలసలతో ముందంజలో ఉన్నది. కోయంబత్తూరు, రామనాథపురం మరియు తిరుచ్చిరాపల్లి జిల్లాలు తరువాత స్థానాలను ఆక్రమించియున్నవి.
- కడలూరు, కరూర్, తిరువణ్ణామలై, వేలూరు, నామక్కల్, సేలం,దిండికల్, క్రిష్ణగిరి, నీలగిరి మరియు ధర్మపురి జిల్లాలలో చాలా తక్కువ మొత్తములో వలసల సంఖ్యలు నమోదైయున్నవి.

ఈ పరిశోధన ద్వారా అధ్యయనం తమిళనాడు నుండి వలస వెళ్ళిన వారి గమ్య స్థానము మరియు వలసల లింగభేదం గురించి మనకు కొంత సమాచారం తెలియుచున్నది.

- 2015వ సం॥ తమిళనాడు నుండి ఇతర దేశములకు వలస వెళ్ళిన వారి మొత్తము సంఖ్యలో సుమారు 20%సింగపూరుకు, 18% సంయుక్త అరబ్ ఎమిరేట్స్‌కు, 16% సౌదీ అరేబియాకు, 13% అమెరికా సంయుక్త రాష్ట్రాలకు మరియు మలేషియా, కువైట్, ఓమన్, ఖత్తర్, ఆస్ట్రేలియా మరియు ఇంగ్లాండు

9th_Economics_Telugu_Unit_5.indd 340 16-08-2019 16:19:14

దేశాలు వలసదారులకు ముఖ్య గమ్యస్థానములుగా ఉన్నవి.

- అంతర్జాతీయ వలసదారులలో 15% స్త్రీలు మరియు 85% పురుషులు ఉన్నారు.

2015వ సం॥ తమిళనాడు నుండి వలస వెళ్ళినవారి విద్యార్హతకు సంబంధించి 7% నిరక్షరాస్యులు, 30% పదవ తరగతి చదివినవారు, 10% పన్నెండవ తరగతి చదివినవారు, 15% వృత్తి విద్యా శిక్షణ పొందినవారు, 11% పట్టభద్రులు, 12% వృత్తిపరమైన విద్యార్హతలు సాధించినవారు, 11% స్నాతకోత్తర పట్టభద్రులు ఉన్నారని తెలియుచున్నది.

ఈ పరిశోధన వలసదారులు చేపట్టిన వృత్తి, ఉద్యోగాల స్థాయిని తెలియజేయుచున్నది. అత్యంత నైపుణ్యము కలిగిన వృత్తులలో ఒక వైపు, తక్కువ నైపుణ్యం కలిగిన వృత్తులలో మరోవైపు, అంతేకాక పాక్షిక నైపుణ్యము కలిగిన వృత్తులలో కూడా పనిచేయుచున్నారు.

5.2 వలసలకు అంతర్లీన కారకాలు

సమాజములో వలసల విస్తరణ మరియు స్వభావం ఆ సమాజం సాధించిన అభివృద్ధి ద్వారా నిర్ణయించబడుతుంది. ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం మరియు పరిశ్రమ రంగాలలో సాధించిన అభివృద్ధి వలసల విధానాన్ని నిర్ణయిస్తుంది.



భారతదేశము మరియు తమిళనాడులో వ్యవసాయం మరియు పారిశ్రామిక రంగాలు గత కొన్ని సంవత్సరాలుగా వృద్ధిచెందినప్పటికీ, ఈ పెరుగుదల విధానం ఆస్తుల మరియు ఆదాయ పంపిణీలకు సరిపడునంతగా లేకున్నది. కావున దేశంలో స్థానిక పేదరికం ఇంకనూ ప్రధాన సమస్యగా కొనసాగుచున్నది.

పెరుగుచున్న వలసల వలన వలసల ఆవాస ప్రదేశాలు పెరిగి తద్వారా ప్రాదేశిక అసమానతలు కూడా ఏర్పడుచున్నవి. భారతదేశము వంటి వృద్ధిచెందుచున్న ఆర్థిక సమాజంలో వలస విధానమునందు ఆర్థిక, సామాజిక, ప్రాదేశిక అసమానతలు కనిపించును. ఇవి అభివృద్ధి ప్రక్రియలో భాగంగా ఏర్పడుతుంది.

భారతదేశములో వలసలకు కారణములు



కాబట్టి ఏదేని వలస ప్రవాహాలలో విభిన్న వర్గాల విడి పయనాలు కనిపిస్తాయి. ఉదాహరణకు గ్రామీణ– నగర ప్రాంత వలస పయనాలను తీసుకొన్నట్లయితే అందులో గ్రామీణ పేదలు, ధనికులు ఉంటారు. పేదప్రజలు గ్రామాలలో వారి దయనీయ స్థితి నుండి బయట పడటానికి జీవనోపాధికై వలస మార్గాన్ని ఎంచుకొంటారు. అదేసమయంలో, కొంత ఆర్థిక స్థోమత వున్నవారు ఇబ్బందుల నుండి బయటపడేందుకు లేదా జీవనోపాధి కొరకు కాకుండా, వారి జీవన స్థితిని మెరుగుపరచుకొనుటకు వలస మార్గాన్ని ఎంచుకొంటారు.

తరువాత ప్రాదేశిక వలస వ్యాప్తిని గమనించినప్పుడు నగర ప్రాంతమైనా లేక గ్రామీణ ప్రాంతమైనా అభివృద్ధి చెందిన ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉంటారు.

వలస విధానము చాలా క్లిష్టమైనది. ఇందులో వలస ప్రవాహాల సంఖ్య ఇమిడి వుంటుంది.

మీకు తెలుసా?

- 2010 సం॥లో ప్రపంచంలోనే అతిపెద్ద వలసల నడవ (కారిడార్) మెక్సికో – అమెరికా సంయుక్త రాష్ట్రాల మధ్య వలస నడవగా గుర్తింపు పొందినది.
- ప్రపంచంలోని పక్షులన్నింటిలో అత్యంత సుదూరం వలస వెళ్ళు పక్షి 'ఆర్కిటిక్ టెర్న్'.

9th_Economics_Telugu_Unit_5.indd 341 16-08-2019 16:19:14

- గ్రామం నుండి గ్రామానికి, గ్రామం నుండి నగరానికి, నగరము నుండి గ్రామానికి, నగరము నుండి నగరానికి వలసలు
- స్వల్ప, మిత, సుదూర వలస ప్రవాహాలు
- దీర్ఘకాలం స్థిర నివాస వలసలు మరియు స్వల్పకాల వృత్తాకార వలస పయనాలు

ఈ వలస ప్రవాహాలలో వివిధ రకములైన వలసవాదులు (విభిన్న సామాజిక వర్గాల నుండి) వుంటారు. వలస వెళ్ళడానికి ప్రతి ఒక్కరికి ఒక సొంత కారణం ఉంటుంది. ఈ వలస ప్రవాహాల వ్యాప్తి మరియు స్వభావం ఈ క్రింది అంశాలపై ఆధారపడి వుంటుంది.

- వలస ప్రదేశాలలో ప్రజలు అనుభవించిన ఒత్తిడులు మరియు వారి ఆకాంక్షలు.
- వలస ప్రదేశాల వద్ద చలనాలపై విధించిన కట్టుబాట్లు
- వలస గమ్యస్థానము వద్ద లభించే అవకాశములు మరియు ఈ అవకాశాలకు సంబంధించి లభించు సమాచారము
- వలస వ్యయము



మనుగడ కోసం వలస

5.3 వలస విధానాలు

భారతదేశము వంటి అభివృద్ధి చెందుచున్న దేశాలలో వలసల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడిన విధివిధానాలు తప్పనిసరిగా క్రింది లక్ష్యాలను ఉద్దేశించబడినవి.

- వలసల పరిమాణమును తగ్గించుట: గ్రామాలలో నివసించు వివిధ వర్గాల ప్రజలు పెద్దసంఖ్యలో వలస వెళ్ళుటకు కారణము దారిద్ర్యము మరియు అభద్రతా భావం అని తెలియుచున్నది. కాబట్టి, గ్రామీణ ప్రాంతాలపై దృష్టిసారించవలసిన అవసరమున్నది. వలసలను తగ్గించుటకొరకై పేదరికం మరియు అభద్రతాభావాన్ని తగ్గించు విధంగా గ్రామీణాభివృద్ధి పథకములు రూపొందించవలసిన ఆవశ్యకత తప్పనిసరిగా ఉన్నది.
- వలస ప్రవాహములను దారి మళ్ళించుట : పెద్ద మహానగరాల నుండి వలస ప్రవాహాలను దారి మళ్ళించుట ఆహ్వానించదగ్గ ఒక మంచి విధానం. ఈ పథకం పట్టణీకరణను మరింత విడగొట్టు దృఢమైన ప్రణాళికలను వృద్ధిచేయడము వంటి సరియైన వ్యూహాల ద్వారా ప్రాదేశిక అసమానతలను తగ్గించుటకు సహాయపడుచున్నది.

సారాంశము

- జనన మరణాలు మరియు వలసల వలన జనాభాలో మార్పులు ఏర్పడుచున్నవి.
- వలస ప్రజల సంఖ్య నగర ప్రాంతాలకన్నా గ్రామ ప్రాంతాలలో అధికముగా నున్నవి.
- భారతదేశము మరియు తమిళనాడులో స్త్రీల వలసలకు ప్రధాన కారణము వివాహము
- భారతదేశములో పురుషుల వలసలకు ముఖ్యకారణము వృత్తి.
- ఏ సమాజంలోనైనా వలసల వ్యాప్తి మరియు స్వభావం, ఆ సమాజం సాధించిన అభివృద్ధి ద్వారా నిర్ణయించబడుతుంది.
- పేద ప్రజలు వారి మనుగడకోసం వలస వెళితే స్థోమత కలిగిన వర్గాలు వారి జీవన ప్రమాణాన్ని పెంచుకొనుట కొరకు వలస వెళ్ళుచున్నారు.

9th_Economics_Telugu_Unit_5.indd 342 16-08-2019 16:19:14

మూల్యాంకనము

NX6CY

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. 2011వ సంవత్సర జనాభా లెక్కల ప్రకారము భారతదేశంలో ఉన్న మొత్తము జనాభా_____

   అ) 120 కోట్లు ఆ) 221 కోట్లు
   ఇ) 102 కోట్లు ఈ) 100 కోట్లు

2. వలసల నమోదులో ముందున్న జిల్లా_____

   అ) రామనాథపురం ఆ) కోయంబత్తూరు
   ఇ) చెన్నై ఈ) వేలూరు

3. 2015వ సం॥లో తమిళనాడు నుండి వలస వెళ్ళిన నిరక్షరాస్యులు _____

   అ) 7% ఆ) 75%
   ఇ) 23% 9%

4. పేద ప్రజలు_____కొరకు వలస వెళ్ళుచున్నారు.

   అ) జీవన మనుగడ
   ఆ) జీవన ప్రమాణము పెంపొందించుకొనుట
   ఇ) సేవలు
   ఈ) అనుభవం పొందుట

II. ఖాళీలను పూరింపుము

1. వలస పయనాలు_____ మరియు _____ పై ఆధారపడియున్నవి.
2. వలస పయనాలు నగర ప్రాంతము కన్నా గ్రామీణ ప్రాంతములలో _____ గా నున్నది.
3. 2011వ సం॥ము జనాభా లెక్కలు ప్రకారం భారతదేశములోని గ్రామాలలో_____ శాతము ప్రజలు వలసదారులుగా లెక్కించబడిరి.
4. స్త్రీల వలసలకు ముఖ్య కారణము_____
5. ఏదేని వలస ప్రవాహాలలో_____విడి ప్రవాహాలు కనిపిస్తాయి.

III. జతపరుచుము

1. వలస విధానము	-	వృత్తి
2. స్త్రీల వలసలు	-	వలస వెళ్ళువారి సంఖ్య తక్కువ
3. చెన్నై	-	వలస వెళ్ళువారి సంఖ్య అధికము
4. స్థోమతవున్న వలసదారులు	-	వివాహము
5. సేలం	-	వలస పరిమాణం తగ్గించుట
6. పురుషుల వలసలు	-	జీవన ప్రమాణము పెంపొందించుకొనుట

IV. క్లుప్తముగా జవాబులిమ్ము

1. వలసలకు గల కారణములను పేర్కొనుము.
2. భారతదేశములో స్త్రీల వలసలకు ముఖ్యకారణములేవి?
3. తమిళనాడులో తక్కువ వలసల నమోదును కలిగిన నాలుగు జిల్లాల పేర్లను పేర్కొనుము.
4. పేద మరియు స్థోమత కలిగిన ప్రజలు వలస వెళ్ళుటకు గల కారణములను పేర్కొనుము.
5. తమిళనాడు నుండి వలస వెళ్ళేవారి శాతమును మరియు నాలుగు గమ్యస్థాన దేశములను వ్రాయుము.
6. వృత్తి పనులు చేపట్టిన వలసదారుల గురించిన అధ్యయనము ఏమి వెల్లడించుచున్నది?

V. విపులముగా సమాధానములిమ్ము

1. వలస పథకముల లక్ష్యాలను పేర్కొనుము.
2. వలస పద్ధతులను గురించి చర్చించుము.
3. తమిళనాడు వలసలలో ఆసక్తికర సమాచారమును వివరించుము.
4. 2015వ సం॥ తమిళనాడు వలసదారుల విద్యార్హతలను గురించి విశ్లేషించుము.

9th_Economics_Telugu_Unit_5.indd 343 16-08-2019 16:19:14

VI. సరియైన ప్రకటనను గుర్తించుము

1. ఈ మధ్యకాలంలో తమిళనాడు నుండి కార్మికులు ఆఫ్రికాకు వెళ్ళుచున్నారు.
2. తమిళనాడులో వలసల వ్యాప్తి, గ్రామాలతో పోల్చితే నగరములలో అధికంగా నున్నది.
3. ఏదేని వలసదారు ప్రవాహము ఒకేరకమైన వర్గవిడి ప్రవాహములను కలిగియున్నది.
4. ప్రతి పదిమందిలో ఇద్దరు వలసదారులుగా నమోదైయున్నారు.

VII. ప్రాజెక్టు మరియు కృత్యము

1. మీ తరగతి మరియు పాఠశాల సహచరులతో కలిసి పరస్పరము చర్చించి, ఎంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు వలస వెళ్ళియున్నారు అనే విషయమును, సాంఖ్యాక దత్తాంశమును తయారుచేయుము.
2. గ్రామం నుండి మరొక గ్రామానికి, గ్రామం నుండి నగరానికి, నగరము నుండి గ్రామానికి మరియు నగరము నుండి మరొక నగరానికి వలసవెళ్ళువారి చిత్రములను సేకరించి ఒక చిత్ర పుస్తకమును తయారుచేయుము.

VIII. జీవన నైపుణ్యములు

మీ తరగతిలో సహచరులు మాట్లాడుచున్న వివిధ రకములైన భాషల జాబితా సేకరించి, దానిని వృత్తాకార పటములో పొందుపరచుము.

పరిశీలనా గ్రంథాలు

1. Rajan S. Irudaya et. al. 2016. 'Non -Resident Tamils and Remittances: Results from Tamil Nadu Migration Survey 2015'. Centre for Development Studies, Thiruvananthapuram.

పదకోశము

Catchment areas	–	జలాశయ ఆయకట్టు
Census	–	దేశ జనాభా లెక్కలు
Colonial Period	–	వలసాధిపత్యకాలం
Commercial	–	వాణిజ్యపరమైన
Conserve	–	సంరక్షణ
Cultivator	–	రైతు
Deferred	–	వాయిదావేయడం
Depletion	–	తగ్గుదల; క్షయము
Embodied	–	కూర్పు
Entrepreneur	–	వ్యాపారవేత్త
Fallow	–	సాగుబడిలో లేని భూమి
Heterogeneous	–	వైవిధ్యత
Inequality	–	అసమానత

9th_Economics_Telugu_Unit_5.indd 344 16-08-2019 16:19:14

Micro credit	–	సూక్ష్మరుణం
Migration	–	వలస / ప్రవాసం
Migrants	–	ప్రవాసులు
Monetary	–	ద్రవ్య సంబంధిత
Occupation	–	వృత్తి; ఉద్యోగం
Perennial	–	జీవనది
Perspective	–	దృక్పథము
Pledged	–	ఋణ పూచీకత్తు
Population	–	జనాభా
Primary sector	–	ప్రాథమిక రంగం
Productivity	–	ఉత్పత్తి సామర్థ్యం
Replenish	–	పునర్నింపకం; భర్తీచేయుట
Reserve	–	పరిరక్షణ
Rural	–	గ్రామీణ ప్రాంతం
Secondary sector	–	ద్వితీయ రంగం
Semi-Skilled	–	కొంత నైపుణ్యం
Skilled	–	ఉపాధి నైపుణ్యం
Standard	–	ప్రమాణం
Subsistence	–	మనుగడ; స్వాలంబన
Sustainability	–	క్షయాన్ని అరికట్టుట
Tertiary sector	–	సేవారంగం
Thrive	–	వర్ధిల్లుట
Transaction	–	వస్తుమారకం
Urban	–	పట్టణప్రాంతం
Yield	–	ఉత్పత్తి

9th_Economics_Telugu_Unit_5.indd 345 16-08-2019 16:19:15

Social Science – Class IX (Telugu Medium)
List of Translators

Academic Advisor

Dr. P. Kumar
Joint Director (Syllabus),
TN SCERT, Chennai-6.

Coordinators

K. Chandrasekaran
Lecturer, DIET, Chennai.

M Ethirajulu
Assistant Proffesor, TN SCERT, Chennai-6

Translators

History

Dr. K.V.MadhusudhanaReddy, P.G.Asst.
S.K.P.D.H.S.S., Chennai.

V.Krishnaiah, P.G.Asst.
G.B.H.S.S., Podaturpet. Thiruvallur Dist.

P.Devarajulu, P.G.Asst.
G.B.H.S.S., Athimanjeripet. Thiruvallur Dist.

D.Jayaprakash, B.T.Asst.
G.B.H.S.S., Pallipet. Thiruvallur Dist.

M.Munisekhar, B.T.Asst.
G.H.S.S., P.M.Pakkam. Thiruvallur Dist.

V.Iyappa, S.G.Asst.
P.U.P.S., Medumuthukota. Krishnagiri Dist.

Geography

Ravooru Chandra Sekhar, B.T.Asst
P.U.M.S, Agalakotah, Thally, Krishnagiri Dist.

N.Kubendran, S.G.H.M
P.U.P.S, Ramasandram, Thally , Krishnagiri Dist.

Surekha, B.T.Asst.,
Chennai High School, Rayapuram, Chennai.

K.Venkatesulu , B.T.Asst.,
PUMS., Ulibanda, Thally, Krishnagiri Dist.

V.Iyappa, S.G.Asst.
P.U.P.S., Medumuthukota. Krishnagiri Dist.

Civics

M.Ethirajulu, Asst. Professor,
S.C.E.R.T., Chennai -06

Dr. K.V.MadhusudhanaReddy, P.G.Asst.
S.K.P.D.H.S.S., Chennai.

M.Munisekhar, B.T.Asst.
G.H.S.S., P.M.Pakkam. Thiruvallur Dist.

N.Narayanappa, B.T.Asst.
G.H.S.S.(Boys), Bagalur, Krishnagiri Dist.

R.Manjunath, B.T.Asst.
G.H.S.S., Bukkasagaram, Krishnagiri Dist.

R.Murali, B.T.Asst.
G.H.S., Onnalavadi, Krishnagiri Dist.

V.Iyappa, S.G.Asst.
P.U.P.S., Medumuthukota. Krishnagiri Dist.

Economics

Dr. K.V.MadhusudhanaReddy, P.G.Asst.
S.K.P.D.H.S.S., Chennai.]

K. Penchilarao, P.G.Asst.,
C.G.H.S.S, Rotter Street, Chennai.

P. Manjula, P.G.Asst.,
C.G.H.S.S, Rotter Street, Chennai.

V.Iyappa, S.G.Asst.
P.U.P.S., Medumuthukota. Krishnagiri Dist.

Art and Design Team

Illustration

V. Vinoth kumar

Layout

Santhiyavu stephen
P. Prasanth
Ashok
Selvakumar Manickam
Daniel
V. Sridhar

In-House

QC - Rajesh Thangappan
- Jerald Wilson, Arun

Co-ordination

Ramesh Munisamy

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.
Printed by offset at:

9th_Economics_Telugu_Unit_5.indd 346 16-08-2019 16:19:15